సమావేశము – VIII
నాల్గవ విడత సమాగమం
వాల్యూం – 1
నెం. 4

వెల : 88.00
9 ఫిబ్రవరి, 2023
గురువారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. ప్రశ్నోత్తరాలు ... 01

2. సభా సమక్షంలో ఉంచే పత్రం ... 40

4. 2023–2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్) ... 40

(a) 2023–2024 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై మొదటి రోజు ఓటింగ్

1. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు రిలీఫ్
2. రహదారులు మరియు భవనములు
3. రాష్ట్ర శాసన మండలి
4. సాంఘిక సంక్షేమం
5. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం
6. గిరిజన సంక్షేమం
7. మహిళా, శిశు మరియు వికలాంగుల సంక్షేమం
8. వెనుకబడిన తరగతుల సంక్షేమం
9. పౌరసరఫరాల నిర్వహణ
10. అబ్కారీ నిర్వహణ
11. క్రీడలు మరియు యువజన సేవలు
12. పర్యాటక, కళలు మరియు సంస్కృతి

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశపు నాల్గవ విడత సమాగమం: నాల్గవ రోజు)

గురువారం, ఫిబ్రవరి 09, 2023

(సభ ఉ.గం.10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

ప్రశ్నోత్తరాలు

మిస్టర్ స్పీకర్ :- అందరికీ నమస్కారాలు. ఇప్పుడు ప్రశ్నోత్తరాల సమయం కాబట్టి ఈ సందర్భంలో గౌరవ సభ్యులందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే ప్రశ్నలు అడిగే గౌరవ సభ్యులు గాని, ప్రశ్నలకు జవాబులు చెప్పే గౌరవ మంత్రి వర్యులు గాని సూటిగా సమాధానం చెప్పండి. ఎందుకంటే సమాధానం నిశదీకరించి పూర్తిగా చెబితే ఆలస్యమవుతుంది. ఈరోజు మనం 12 డిమాండ్లపైన సభలో చర్చ చేసుకోవాల్సి ఉన్నది, 10 ప్రశ్నలు ఉన్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రావాలంటే సభ్యులందరూ సహకరించాలి. కాబట్టి ప్రశ్నలు అడిగేవారు సూటిగా అడగండి, సమాధానం చెప్పేవారు కూడా సూటిగా సమాధానం చెప్పాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, మీరందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాను.

Now Question No.1097 Minister for Municipal Administration.

వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం

ప్రశ్న నెం.1097(1) సర్వశ్రీ కె.పి. వివేకానంద్, అరికెపూడి గాంధీ, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు. గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) జిహెచ్ఎంసి పరిమితులలో వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఆర్డిపి) చేపట్టిన పనుల సంఖ్య ఎంత;

(ఆ) ఇప్పటివరకు పూర్తయిన పనుల సంఖ్య ఎంత;

(ఇ) మిగిలిన పనుల పురోగతి ఏమిటి, ఎప్పటిలోగా సదరు పనులను పూర్తిచేయడమవుతుంది;

(ఈ) సదరు ఉద్దేశానికి ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

(ఉ) ఆ వివరాలేమిటి?

మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు) :- (అ) జిహెచ్ఎంసి పరిమితులలో వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డిపి) కింద (48) పనులను (జిహెచ్ఎంసి ద్వారా 42, హెచ్ఎండిఎ ద్వారా (1) పని, ఆర్ అండ్ బి/ఎన్.హెచ్ఎఐ ద్వారా 5 పనులు) చేపట్టడమయింది.

(ఆ) 34 పనులు (జిహెచ్ఎంసి ద్వారా (31) పనులు, హెచ్ఎండిఎ ద్వారా (1) పని, ఆర్ అండ్ బి ద్వారా (2) పనులు)లను పూర్తి చేయడమయింది.

(ఇ) 14 పనులు (జిహెచ్ఎంసి ద్వారా (11) పనులు, హెచ్ఎండిఎ ద్వారా (3) పనులు)వివిధ దశలలో

పురోగతిలో ఉన్నాయి.2023-24 ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలని ఆదేశించడమయింది.

(ఈ) ఎస్ఆర్డిపి 1వ దశ క్రింద సదరు 48 పనులపై రూ.8052.92 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

(ఉ) వివరాలను అనుబంధం రూపంలో జతపరిచి, సభా సమక్షంలో ఉంచడమయింది.

"వ్యూహాత్మక రోడ్లు అభివృద్ధి కార్యక్రమం"కి సంబంధించి శాసనసభ ప్రశ్న సెం.1097 (ఎస్)కి అనుబంధం

ఎ. ఎస్.ఆర్.డి.పి. క్రింద పూర్తయిన పనులు

వరుస సంఖ్య	పని పేరు	వ్యయం రూ.కోట్లలో
	జిహెచ్ఎంసి	
1	అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్ద వెహిక్యులర్ అండర్ పాస్ (వియుపి)	447.01
2	మైండ్ స్పేస్ జంక్షన్ వద్ద వెహిక్యులర్ అండర్ పాస్	
3	మైండ్ స్పేస్ జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్	
4	రాజీవ్ గాంధీ విగ్రహా ఫ్లై ఓవర్	
5	బయో డైవర్సిటీ ఫ్లై ఓవర్ లెవల్ - II	
6	బయో డైవర్సిటీ లెవల్ – I ఫ్లై ఓవర్	
7	కేబుల్ బ్రిడ్జితో కూడిన రోడ్డు సెం.45 నుండి దుర్గం చెరువు వరకు 4 లేన్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం.	164.57
8	దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్	184.00
9	ప్రస్తుత వంతెన సెం.215 సమీపాన హైటెక్ సిటీ రైల్వే స్టేషన వద్ద ఆర్.యు.బి. నిర్మాణం	59.09
10	7 టూంబ్స్ జంక్షన్, విస్పర్ వ్యాలీ కూడలిని దాటుతూ 6 లేన్ రెండు దారుల ఫ్లై ఓవర్ నిర్మాణం.	333.55
11	చింతలకుంట చెక్ పోస్ట్ కూడలి వద్ద వెహిక్యులర్ అండర్ పాస్	396.25
12	కామినేని ఎల్.హెచ్.ఎస్ ఫ్లైఓవర్	
13	ఎల్.బి.నగర్ ఎల్.హెచ్.ఎస్. ఫ్లై ఓవర్	
14	ఎల్.బి.నగర్ ఎల్.హెచ్.ఎస్. వెహిక్యులర్ అండర్ పాస్	
15	కామినేని ఆర్.హెచ్.ఎస్. ఫ్లైఓవర్	

వరుస సంఖ్య	పని పేరు	వ్యయం రూ.కోట్లలో
16	బైరామల్ గూడ ఆర్.హెచ్.ఎస్. ఫ్లైఓవర్	
17	ఎల్.బి.నగర్ ఆర్.హెచ్.ఎస్. అండర్ పాస్	
18	బైరామల్ గూడ ఎల్.హెచ్.ఎస్. ఫ్లైఓవర్	
19	నాగోల్ 6 లేన్ ఫ్లై ఓవర్	
20	బ్లాక్ స్పాట్ సవరణ కోసం పంజాగుట్ట స్మశానం (చట్నీలు) వద్ద బాటిల్ నెక్ ను విస్తరించడం.	5.95
21	తార్నాక వద్ద సికింద్రాబాద్ – ఖాజీపేట్ రైల్వే లైన్ల గుండా లాలాపేట్ ఆర్.ఓ.బి. పునరుద్ధరణ	5.85
22	ఉత్తంనగర్ ఆర్.యు.బి.	29.39
23	సికింద్రాబాద్ – మన్మడ్ సెక్షన్ పై మల్కాజ్ గిరి & సికింద్రాబాద్ స్టేషన్ మధ్యలో లాలాగూడ హాల్ట్ స్టేషన్ యార్డ్ లో 618/0-100 కి.మీ. వద్ద ఎల్.సి.నెం.256/ఇ వద్ద ప్రస్తుత స్థాయి క్రాసింగ్ గేట్ స్థానంలో తుకారాంగేట్ వద్ద నాలుగు లేన్ ఆర్.యు.బి. నిర్మాణం.	71.43
24	చట్నీస్ ఎదురుగా గల పంజాగుట్ట స్మశానంలోకి అక్సెస్ రోడ్డుని అభివృద్ధి చేయడానికి స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం, బంజారాహిల్స్ రోడ్డు నెం – 1 నుండి స్మశానానికి ఎగ్జిట్ రోడ్డు అభివృద్ధి.	17.00
25	ఉప్పుగుడ లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్.యు.బి., డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ఉప్పుగుడ లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్.యు.బి. కోసం గ్రావిటీ ద్వారా వరదనీటిని పంపడం.	22.86
26	ఒవైసీ ఆసుపత్రి కూడలి వద్ద ఫ్లైఓవర్ / గ్రేడ్ సెపరేటర్లు.	93.69
27	బహదూర్ పురా కూడలి వద్ద ఫ్లై ఓవర్లు / గ్రేడ్ సెపరేటర్లు.	107.14
28	చంద్రాయణగుట్ట కూడలి వద్ద ప్రస్తుత గ్రేడ్ సెపరేటర్ల విస్తరణ.	41.55
29	కొత్తగూడ, కొండాపూర్ కూడలి, బొటానికల్ గార్డెన్ వద్ద బహుళ స్థాయి ఫ్లై ఓవర్లు / గ్రేడ్ సెపరేటర్ల నిర్మాణం	271.50
30	బృహత్ ప్రణాళిక మొదటి దశ ప్రకారం ఎత్తైన కట్టడాల నిర్మాణంతోపాటు శిల్పా లే ఔట్, గచ్చిబౌలి నుండి గ్యాస్ కంపెనీ మీదుగా గచ్చిబౌలి జంక్షన్ వరకు 120	300.00

వరుస సంఖ్య	పని పేరు	వ్యయం రూ.కోట్లలో
	అడుగుల వెడల్పు గల రోడ్డు నిర్మాణం.	
31	నాలుగు లైన్ల క్యారేజ్ వే (ఖైతలాపూర్) నిమిత్తం హైటెక్ సిటీ, బోరబండ స్టేషన్ల మధ్య 170 / 40 – 42 కి.మీ.ల వద్ద అప్రోచ్ లతో పాటు ఆర్.ఓ.బి. నిర్మాణం.	83.06
ఇతర శాఖలు చేపట్టిన పనులు		
32	హైదరాబాద్ ఓఆర్ఆర్ నుండి మెదక్ సెక్షన్ కు పునరావాసం & స్థాయి పెంచడం.	426.52
33	బాలనగర్ క్రాస్ రోడ్స్ పై ఓవర్	387.00
34	ఆనంద్ బాగ్, మల్కాజ్ గిరి వద్ద ఆర్.యు.బి	39.64
	ఉప – మొత్తం	3487.05

బి. పురోగతిలో వున్న పనులు:

వరుస సంఖ్య	పని పేరు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	ఎప్పటిలోగా పూర్తి చేయడమౌతుంది.	పని ప్రస్తుత స్థితి
ఎ	జిహెచ్ఎంసి చేపట్టిన పనుల పురోగతి			
1	ఎల్.బి.నగర్ ఆర్.హెచ్.ఎస్. పై ఓవర్	371.33	2023 ఫిబ్రవరి	పని పూర్తయింది, అయితే దేవాలయ ఆస్తులను సేకరించలేదు. తద్వారా డౌన్ ర్యాంప్ తరువాత కేవలం రెండు లైన్ల వెడల్పు లభ్యంగా వుంది. దేవాలయ ఆస్తిని సేకరించేంత వరకు తాత్కాలికంగా పై ఓవర్ ను వినియోగంలోకి తేసుకురావడానికి 3 లైన్ల పై ఓవర్ పై రెండు లైన్ల ట్రాఫిక్ ను ప్రతిపాదిస్తూ, ట్రాఫిక్ మళ్ళింపు ప్రణాళికను ఇచ్చిన కాంట్రాక్టు సమర్పించారు. ఛద్రరా కన్సల్టెంట్ సూచించిన విధంగా క్రయల నిమిత్తం

వరుస సంఖ్య	పని పేరు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	ఎప్పటిలోగా పూర్తి చేయడమౌతుంది.	పని ప్రస్తుత స్థితి
				ఏర్పాట్లు పురోగతిలో వున్నాయి.
2	బైరామల్ గూడ ఎల్.హెచ్.ఎస్. లూప్ (క్లోవర్ -2)		2023 మార్చి	31.00 శాతం పని పూర్తయింది.
3	బైరామల్ గూడ ఆర్.హెచ్.ఎస్. లూప్ (క్లోవర్ -1)		2023 ఏప్రిల్	39.60 శాతం పని పూర్తయింది.
4	బైరామల్ గూడ 2వ లెవల్ ఫ్లై ఓవర్		2023 సెప్టెంబర్	38.40 శాతం పని పూర్తయింది.
5	ఇందిరా పార్క్ నుండి వి.ఎస్.టి వరకు నాలుగు లైన్ల ద్విముఖ ఫ్లై ఓవర్ (ఫేజ్ – 1), రామ్ నగర్ రోడ్డు నుండి బాగ్ లింగంపల్లి వరకు (ఫేజ్-2) మూడు లైన్ల ద్విముఖ ఫ్లై ఓవర్ 2వ స్థాయి ఫ్లై ఓవర్.	516.29	2023 జూన్	60 శాతం పనిని పూర్తి చేయడం జరిగింది.
6	ఫలక్ నుమా వద్ద ఆర్.ఓ.బి.	52.57	2023 జూన్	పరిధి మేరకు ప్రస్తుతం ఉన్న ఆర్.ఓ.బి. పని పూర్తయింది. 1200 ఎం.ఎం. డయా పైప్ లైన్ తరలింపును హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి పూర్తి చేసింది. రైల్వే భాగపు బ్రిడ్జి పనిని ప్రారంభించడానికి పాత పైప్ లైన్ ను కూల్చివేసే పనిని హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి చేపట్టవలసి వుంది.
7	బృహత్ ప్రణాళిక రెండవ దశ ప్రకారం ఎత్తైన కట్టడాల నిర్మాణంలోపాటు ఫిల్మా లే ఔట్, గచ్చిబౌలి నుండి గ్యాస్ కంపెనీ మీదుగా గచ్చిబౌలి జంక్షన్ వరకు	376.80	2023 సెప్టెంబర్	ఓఆర్ఆర్ వైపు పని సాధ్యత ప్రకారం జరుగుతుంది. గచ్చిబౌలి జంక్షన్ నుండి కొండాపూర్ వరకు పని లభ్యంగా లేదు. (ఎల్ఎ క్లియర్)

వరుస సంఖ్య	పని పేరు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	ఎప్పటిలోగా పూర్తి చేయడమౌతుంది.	పని ప్రస్తుత స్థితి
	120 అడుగుల వెడల్పు గల రోడ్డు నిర్మాణం.			
8	నల్గొండ X రోడ్స్ నుంచి ఓవైసీ జంక్షన్ వరకు ఫ్లై ఓవర్	527.37	2023 డిసెంబర్	మొత్తం మీద 11.6 శాతం పనిని పూర్తి చేయడం జరిగింది.
9	కాస్తేపురం వద్ద ఆర్.ఓ.బి.	95.52	2023 డిసెంబర్	మొత్తం మీద 12.21 శాతం పని పూర్తయింది. రైల్వే విభాగపు స్ట్రెచ్ వద్ద హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి. ద్వారా నీటి సరఫరా పైపులైన్లు తరలింపు కారణంగా జాప్యం ఏర్పడింది. మతపరమైన ఆస్తులను టిపి విభాగం పరిష్కరించవలసి ఉంది.
10	ఆరాంఘడ్ నుండి జూపార్క్ వరకు ఫ్లై ఓవర్	636.80	2023 డిసెంబర్	మొత్తం మీద 29.40 శాతం పని పూర్తయింది.
11	ఉప్పల్ ఫ్లై ఓవర్	311.00	2024 జనవరి	పని పురోగతిలో ఉంది. వినియోగితాలు తరలింపు కారణంగా పునాధులను చేపట్టడం కుదరలేదు.

బి	పనుల పురోగతి (ఇతర శాఖలు)	
1	అంబర్ పేట 6 నెంబర్ క్రాస్ రోడ్డు ఫ్లై ఓవర్ (ఎస్.హెచ్)	369.20
2	ఆరంఘడ్ నుండి శంషాబాద్ జంక్షన్ వరకు 6 లైన్లు (ఆర్ & బి)	488.00
3	ఉప్పల్ నుండి సిపిఆర్ఐ వరకు 6 లైన్ల ఎలివేటెడ్ కారిడార్ (ఆర్ & బి)	821.27
	ఉప మొత్తం	4565.87
	వెరసి మొత్తం	8052.92

శ్రీ కె.పి.వివేకానంద్ :- అధ్యక్షా, ఎస్ఆర్డిపి కింద నగరం నలువైపులా పనులు చక్కగా జరుగుతున్నాయి. కానీ సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి బోయిన్పల్లి చెక్పోస్టు వరకు వయా సిక్ విలేజ్పెగ్గా, ఇంకొకటి ప్యాట్నీ నుంచి కరీంనగర్ రోడ్డు వరకు డిఫెన్స్ భూములు ఉండటం వలన అక్కడ స్ట్రాటజిక్ డెవలప్మెంటు ప్రోగ్రాం కింద పనులు చేపట్టలేదని గతంలో విన్నాము. ఒకవేళ డిఫెన్స్ వాళ్లు పర్మిషన్ ఇవ్వకపోతే ఏ రకంగా దాని పర్మిషన్ తీసుకొని దాన్ని పొందుపర్చి అక్కడ ట్రాఫిక్ సమస్య పరిష్కరించబోతున్నామనేది మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. డిఫెన్స్ వాళ్లు పర్మిషన్ ఇవ్వనందుకు అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

రెండవది – మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మునిసిపల్ కార్పోరేషన్లో ప్రగతినగర్ నుండి జెఎన్టియు వైపు అంటే బాచుపల్లి, ప్రగతినగర్, మల్లంపేట ప్రాంతాలలో చాలా కమ్యూనిటీలు పెద్దఎత్తున వస్తున్నాయి. అక్కడ ఆల్టర్నేట్ రోడ్లు ఉన్నప్పటికీ ఈ రోడ్డునే ఎక్కువగా ఉపయోగిస్తారు కాబట్టి అక్కడ ఎస్ఆర్డిపి కింద పనులు చేపట్టి ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టినట్లైతే ప్రగతినగర్, బాచుపల్లి వంటి ప్రాంతాలకు వెసులుబాటు ఉంటుందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎస్ఆర్డిపి కింద పూర్తిచేసిన పనులు ఇప్పటికే బాలానగర్ ఫ్లైఓవర్ కానివ్వండి, బాచుపల్లి దగ్గర పనులు జరుగుతున్నాయి, మల్లంపేట ఓఆర్ఆర్ దగ్గర ఎగ్జిట్ ఎంట్రీ పనులు జరుగుతున్నాయి. రీసెంటుగా కూడా సుభాష్నగర్ పైపులైను రోడ్డులో స్టీల్ బ్రిడ్జి కింద 56 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. దీంతోబాటు మియాపూర్ నుంచి గండిమైసమ్మ గుడికి పెద్దఎత్తున పనులు జరుగుతున్నాయి. కొన్ని వందలు, వేల కోట్ల రూపాయలతో నా నియోజకవర్గంలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నందుకు మనస్ఫూర్తిగా మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఇంకొక చిన్న విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకురాదల్చుకున్నదేమంటే జిహెచ్ఎంసితోబాటు హెచ్ఎండిఏ పరిధిలోని ఓఆర్ఆర్ దగ్గర పెద్దఎత్తున హైరైజ్ కమ్యూనిటీలు వస్తున్నాయి. ఒక హైరైజ్ కమ్యూనిటీ వస్తే ఒక గ్రామం వచ్చినట్లుగా 5వేలు, 10వేల జనాభా రావడం జరుగుతుంది.

అదే విధంగా కొంపల్లి దగ్గర గ్రేటర్ ఐటి పార్కు వస్తున్నది కాబట్టి రాబోయే పది సంవత్సరాలలో ట్రాఫిక్ ఏ రకంగా ఉండబోతున్నదనేది సర్వేచేసి ముందుగానే జంక్షన్ల ఇంప్రూమెంట్ గాని రోడ్డు వైడ్నింగులు గాని లింకు రోడ్లు వంటివి ముందుగానే గుర్తించినట్లైతే సమస్య పరిష్కరించుకోవడానికి అవకాశముంటుంది. ఎస్ఆర్డిపి, ఎస్ఎన్డిపి రెండింటిని కలిపినట్లైతే భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా ఉంటుందనే అభిప్రాయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే పనులు పూర్తయి జనాభా వచ్చిన తరువాత ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయి. గండి మైసమ్మ దగ్గర రెండు సంవత్సరాల క్రితం అసలు ట్రాఫిక్ ఉండేది కాదు కానీ ఇప్పుడు హెవీ ట్రాఫిక్ ఉంటున్నది. పెద్ద ఎత్తున ఓఆర్ఆర్ చుట్టూ కమ్యూనిటీలు రాబోతున్నందున ఈ యొక్క రోడ్లను ముందుగానే మాస్టర్ ప్లాన్లో ఇంక్లూడ్ చేసినట్లైతే ఎవరైనా కమ్యూనిటీని డెవలప్ చేస్తే ఆ రోడ్డు వదిలిపెట్టడం గాని నాలాలు వదిలిపెట్టడానికి అవకాశముంటుందని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే దయచేసి ప్రశ్నకు సంబంధించి మాత్రమే మాడ్లాడండి. షార్ట్ డిస్కషన్లో మాట్లాడినట్లుగా విశదీకరించి మాట్లాడితే సమయం సరిపోదు కాబట్టి దయచేసి ప్రశ్నకు సమాధానం, సమాధానానికి సప్లిమెంటరీ ప్రశ్నను మాత్రమే అడిగి సహకరించండి.

శ్రీ అరికెపూడి గాంధీ :- అధ్యక్షా, శేర్లింగంపల్లి నియోజకవర్గంలో పది వర్కులకు గాను తొమ్మిది వర్కులు పూర్తిచేసి అగ్రగామిగా ముందుకు తీసుకెళుతున్న పరిస్థితులలో ఓఆర్ఆర్ నుండి కొండాపూర్ ఫ్లైఓవర్ పురోగతిలో ఉంది. అది ఎప్పటివరకు పూర్తి చేస్తారనేది తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా మియాపూర్ నుంచి బిహెచ్ఇఎల్ వరకు రోజూ కేంద్ర ప్రభుత్వ

అధికారుల సర్వే ప్రకారం లక్ష వాహనాలు ప్రతిరోజు తిరుగుతున్నందున ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కేవలం బిహెచ్ఇఎల్ చౌరస్తాను మాత్రమే 130 కోట్ల రూపాయలను వెచ్చించి ఒక్క చౌరస్తాను మాత్రమే పరిగణనలోనికి తీసుకున్నది. మియాపూర్, ఆల్విన్ చౌరస్తాల నుంచి ఒకే పిల్లర్ మీద మెట్రో కమ్ ఫ్లైఓవర్‌ను తీసుకెళ్లే విధంగా ప్రయత్నం చేయాలని గతంలో కోరాము. మెట్రో కమ్ ఫ్లైఓవర్ ఒకే పిల్లర్ మీద ఉండాలని ఎందుకు అడుగుతున్నామంటే ఎలాంటి భూసేకరణ గాని భవనాల కూల్చివేతలు లేకుండా ఉండేటట్లుగా నూతన విధానాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు, కేటీఆర్ గారు గతంలో ఇతర రాష్ట్రాలలోని కొన్ని ఫ్లైఓవర్లను చూపించి ఈ విధంగా చేద్దామనే ప్రపోజల్‌ను కూడా పెట్టినందున దీని మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాల్సిన అవసరమున్నది.

అదే విధంగా కుత్బుల్లాపూర్ నుంచి వచ్చే ట్రాఫిక్ ఇబ్బందులు మియాపూర్ నుంచి 200 ఫీట్ల కోసం 130 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణకు పెట్టారు గాని ఇది పెండింగులో ఉన్నది. ఇంకొకటి ప్రగతినగర్ నుంచి జెఎన్‌టియు, నిజాంపేట రోడ్డు, ఉషా ముళ్ళపూడి రోడ్డు అధిక రద్దీతో ఇబ్బంది పడుతున్నందున వీటిని పరిగణనలోనికి తీసుకొని ప్రత్యేకంగా వీటిమీద శ్రద్ధ పెట్టి మాకు సహకరించాలని కోరుతున్నాను. అదే మాదిరిగా అన్ని ప్రాంతాలలో కూడా పది గంటల వరకు కొంతమేర రద్దీ తగ్గుతున్నది. కానీ మా ప్రాంతంలో మాత్రం పది గంటల నుండి పన్నెండు గంటల వరకు సిటీ బస్సులన్నీ రావడం వలన పూర్తిగా రోడ్డు జామ్ అయ్యే పరిస్థితులు వస్తున్నందున ప్రత్యామ్నాయంగా ఒక బస్ టర్మినల్‌ను ఏర్పాటుచేసి ఆ ప్రాంతానికి ప్రైవేటు బస్సులన్నింటిని తరలించి ఈ రద్దీకి చెక్ పెట్టే కార్యక్రమాన్ని చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

10.10 ఉ. శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి :- అధ్యక్షా, హైదరాబాద్‌లోని ప్రజలందరికీ కూడా ప్రభుత్వం యొక్క ముఖ్యమైన ఛాలెంజెస్ ఏమిటంటే, ట్రాఫిక్ సమస్యను సులభతరం చేయడం. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం డ్రైనేజీ, మంచినీరు, ఇతరత్రా సమస్యలు తీర్చుకొంటూ ముందుకు పోతుంది. అదేవిధంగా ప్రభుత్వం ట్రాఫిక్‌ను కూడా సులభతరం చేయడం కొరకు దాదాపు 48 ఫ్లైఓవర్స్ మంజూరు చేసుకొని వాటిమీద ఇప్పటికే రూ.8052కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అందులో 42 జిహెచ్ఎంసి ద్వారా, 1 హెచ్ఎండిఏ ద్వారా, 5 పనులు రోడ్లు, భవనాల శాఖ ద్వారా చేయబడుతున్నాయి. అయితే, హైదరాబాద్‌లోని ఈ ఫ్లైఓవర్స్ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా అనేక ప్రార్థనా స్థలాలు అడ్డం వస్తున్నాయి. దేవాలయాలు గానీ, మసీదులు గానీ, స్మశానాలు గానీ ఇవన్నీ అడ్డం వస్తున్నాయి. గతంలో నరేంద్రమోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలా రోడ్లపై ఫ్లైఓవర్ల నిర్మాణ కార్యక్రమంలో అడ్డం వచ్చినటువంటి ప్రార్థనా స్థలాలపై ఒక చట్టం చేయడం జరిగింది. నేను కూడా పూజలు చేస్తాను, పూజ చేయనిదే వచ్చి మంచినీరు కూడా త్రాగను. కానీ, ట్రాఫిక్ ఇబ్బంది అవుతుంటే ఏ దేవుడైనా అలాగే మజీద్‌లో అల్లా కూడా సంతోషంగా ఉండలేరు. కాబట్టి, దీనిమీద ఒక చట్టం తీసుకురావాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దాంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపడితే ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

మాదగ్గర నాగోల్ ఫ్లైఓవర్ పూర్తయింది, కామినేని ఫ్లైఓవర్ పూర్తయింది, ఎల్‌బి నగర్ అండర్‌పాస్ పూర్తయింది. కాబట్టి, అల్కాపురి చౌరస్తా వద్ద ఇంకొక ఫ్లైఓవర్ మంజూరు చేస్తే మాకు అసలు ట్రాఫిక్ సమస్యనే ఉండదు. దాంతో రెడ్ లైట్ యొక్క అవసరం కూడా మాకు కలగదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ఈ రోడ్ల విస్తరణ కార్యక్రమం ప్రభుత్వం అద్భుతంగా చేపడుతోంది. దీనిద్వారా భావితరాలకు ట్రాఫిక్ సమస్యలేకుండా సులభతరం అవుతుంది. రేపు మరిన్ని కట్టడాలు వచ్చాక ఈ రోడ్లు వెడల్పు చేయాలంటే కుదరదు. కాబట్టి, ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తూ, హైదరాబాద్ రోడ్ల మీద ఉన్నటువంటి ప్రార్థనా స్థలాలన్నింటినీ ఎవరి మనోభావాలు హర్ట్ కాకుండా గౌరవ

ప్రదంగా ఆయా ప్రార్థనా స్థలాలను ఇతర ప్రాంతాలకు తరలించే కార్యక్రమం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, మొదటి దశ ఎస్ఆర్డిపి కార్యక్రమాన్ని రూ.8052కోట్లతో ప్రారంభించాం. 48 పనులుకి గాను, 11 మినహా ఇప్పటికే అన్నీ పూర్తి అయ్యాయి. ఈ సంవత్సరం మిగతావన్నీ కూడా పూర్తి చేస్తాం. హైదరాబాద్ ప్రజలకు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు పూరిస్థాయిలో ఎస్ఆర్డిపి ఫలాలు అందించే బాధ్యత మాది. రెండవ దశ పనులకి కూడా తొందరలోనే ఆమోదం ఇవ్వబోతున్నాం. దానికి రూ.4,305కోట్లు అవుతాయని అంచనా వేస్తున్నాం. దానికి కూడా పరిపాలనా అనుమతులిచ్చి ముందుకుపోతాం. మొదటి దశలో 48 పనులు తీసుకుంటే, రెండవ దశలో భాగంగా 36 పనులను చేపట్టాలని ఆలోచిస్తున్నాం. గౌరవ సభ్యులు వివేక్ గారు, గాంధీ గారు, సుధీర్ రెడ్డి గారు నివేదించిన దాదాపు ప్రతి ప్రాజెక్టు కూడా అందులో కవర్ అవుతాయని నేను అనుకుంటున్నాను. ఒకవేళ కాకపోతే తప్పకుండా మళ్లీ వారి దగ్గరినుండి విజ్ఞప్తులు తీసుకొని కూడా పరిశీలిస్తాం.

అధ్యక్షా, బాధాకరం ఏమిటంటే, వేగంగా పనులు పూర్తి కావాలి, వేగంగా ప్రజలకు ఈ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావడం వల్ల హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యను నివారించాలనే ప్రయత్నం మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంటే, గత ఎనిమిది, ఎనిమిదన్నర సంవత్సరాలుగా వరుసగా ప్రతి రక్షణ శాఖ మంత్రి గారిని కలిసి, ప్రధాన మంత్రి గారిని కూడా పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేశాం. అయినప్పటికీ కూడా వివేక్ గారు ప్రస్తావించిన డిఫెన్స్ అంశాలు ఏవైతే ఉన్నాయో, నిజంగా కూడా బాధాకరం. తమరు ప్రయాణించే నిజామాబాద్ వైపు వెళ్లేటువంటి నాగపూర్ హైవే ఏదైతే ఉందో అక్కడ ప్రధాన అవరోధం ఈ డిఫెన్స్ వారు. అట్లాగే అక్కడ ఫ్లైఓవర్ కట్టడానికి గానీ, ఒక స్కైవే కట్టడానికి గానీ ఎట్లా అయితే శ్రీ పి.వి. నర్సింహారావు ఎక్స్‌ప్రెస్ వే ఉన్నదో, అదే పద్ధతిలో ప్యాట్నీ నుంచి నుచిత్రా దాకా ఫ్లైఓవర్ కట్టడానికి, స్కైవే కట్టడానికి ప్రభుత్వం సుముఖంగా ఉన్నా, మా రోడ్లు , భవనాల శాఖా మాత్యులు, మేము గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు పలుమార్లు ఢిల్లీలో ప్రయత్నం చేశాం. దురదృష్టం ఏమిటంటే, ఎందుకో గానీ కేంద్ర ప్రభుత్వం సహకరించడానికి ముందుకు రావడం లేదు. ఇది నిజంగా కూడా ఒక రకంగా బాధాకరం, సిగ్గుచేటు కూడా. ఎందుకంటే, ప్రజలకు సంబంధించిన అవసరాలు, విషయంలో కూడా ఈరకమైన వివక్ష, కక్ష కేంద్ర ప్రభుత్వానికి కూడా మంచిది కాదు. ఎందుకో ఏడు, ఏడున్నర ఏండ్ల నుండి ఎన్ని విజ్ఞప్తులు చేసినా అరుణ్‌జైట్లీ గారు, మనోహర్ పారికర్ గారు, సుష్మా గారు, నిర్మలా గారు నలుగురు మంత్రులు మారారు. ఇప్పుడు ఎవరున్నారో వారు, అందరినీ అడిగాం అధ్యక్షా. కానీ, ఎందుకో వారికి మనసు రావడం లేదు. వారు ఇవ్వడానికి ఒప్పుకోవడం లేదు. అధ్యక్షా, కావాలంటే పంచాయతీ పెట్టవచ్చు. నిజానికి డిఫెన్స్ ల్యాండ్స్ ఏవైతే హైదరాబాద్‌లో ఉన్నాయో, ఇవేవీ కూడా alienate కాలేదు. నిజానికి ఇవి ఏవీ కూడా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి దఖలు పరచలేదు. కావాలంటే, న్యాయ పోరాటం చేయవచ్చు, మనం కూడా చిక్కులు పెట్టవచ్చు. కానీ, దేశ రక్షణకు సంబంధించిన ముఖ్యమైన మిలిటరీ అధికారులు కాబట్టి, వారిని అగౌరవించడం మన సంస్కృతి కాదు. వారిని గౌరవంగా చూసుకునే సంస్కృతి మా ముఖ్యమంత్రిది. కాబట్టే, కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా కక్షకట్టినట్లు వ్యవహారం చేస్తున్నా, మర్యాదపూర్వకంగానే అడుగుతున్నాం, ఇంకా కూడా అడుగుతాం. కానీ, వారు ఇకనైనా మనస్ఫూర్తిగా ముందుకు రావాలని కోరుకుంటున్నాను.

కేవలం ఒక నాగపూర్ మార్గమే కాదు అధ్యక్షా. ఇటు రామగుండం వెపు పోయే స్టేట్ హైవే కూడా ఉంది. అక్కడ కూడా అదే సమస్య. అక్కడ కూడా జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్‌పేట వరకు చక్కగా స్కైవే కట్టడానికి సిద్ధంగా ఉన్నాం. హెచ్ఎండిఏ, నిధులు కూడా సమకూర్చుకొని ఉంది. దురదృష్టం ఏమిటంటే, వారు ముందుకు రావడం లేదు.

అధ్యక్షా, సోదరుడు వివేక్ గారు ప్రగతినగర్, బాచుపల్లి, మల్లంపేట గురించి చెప్పారు. ఇప్పుడే వారు వారి మాటల్లోనే సమాధానం కూడా చెప్పారు. ఇప్పటికే,

బాచుపల్లిలో ఫ్లైఓవర్ కడుతున్నాం, దానిని తప్పకుండా ముందుకు తీసుకొనిపోతాం. మల్లంపేట దగ్గర ఒక ఓఆర్ఆర్ ఎగ్జిట్ ఎంట్రీ కూడా కడుతున్నాం. దాంతోపాటు ప్రగతి నగర్ నుండి మహదేవ్‌పురం వరకు రూ.30కోట్లతో లింక్ రోడ్డు కూడా కడుతున్నాం. కుత్బుల్లాపూర్‌లో మరొక రెండు రోడ్లు కడుతున్నాం. ఒకటి గోదావరి హోమ్స్ దగ్గర, మరోటి వెన్నెల గడ్డ దగ్గర రూ.11 కోట్లతో కడుతున్నాం. ఎఐఎస్ఆర్ కళాశాల వద్ద నుండి బాచుపల్లి వరకు కూడా మరొక రూ.28కోట్లతో తీసుకుంటున్నాం. అదేవిధంగా ఫేజ్-3లో అమీన్‌పూర్ నుండి హెచ్ఎంటి కాలనీ వరకు రూ.18కోట్లు, హనుమాన్ దేవాలయం నుండి అపర్ణా హిల్ పార్క్ వరకు మరొక రూ.14కోట్లతో ఆయా పనులు చేపడుతున్నాం. ఈ రకంగా ఒకవైపు లింక్‌రోడ్లు, మరొకవైపు ఫ్లైఓవర్ల కార్యక్రమాలు చేపడుతున్నాం. కుత్బుల్లాపూర్‌లో రాంరెడ్డి నగర్ నుండి ఫాక్స్ సాగర్ వరకు రూ.29కోట్లతో చేపడుతున్నాం. అదేవిధంగా ఓఆర్ఆర్ నుండి కొండాపూర్ వరకు కావాలని గాంధీ గారు అడిగారు దానిని కూడా ఆగస్టు 23 వరకు పూర్తి చేస్తాం. దాంతోపాటు బిహెచ్ఈఎల్ నుండి మియాపూర్, ఆల్విన్ మీదుగా మెట్రో వస్తుంది, దాంతోపాటుగా ఒక డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ వేసుకుంటే బాగుంటుందని గాంధీ గారు అడిగారు. తప్పకుండా దానిని పరిశీలిస్తాం. గతంలో కూడా ఈ డిఫెన్స్ వారు భూములు ఇవ్వనప్పుడు ఆ ప్రతిపాదన కూడా అక్కడ పరిశీలించాం. ఒకవేళ డబుల్‌డెక్కర్ వేసుకుంటే వాళ్ల ల్యాండ్ అవసరం లేకుండా అట్లా చేయవచ్చా, ఒక ఫ్లైఓవర్ కిందినుండి, ఒక ఫ్లైఓవర్ బైడైరెక్షనల్‌లో two levels లో చేద్దామని కూడా పరిశీలించాం. కాబట్టి, దీనిని కూడా తప్పకుండా పరిశీలిస్తాం.

సుధీర్ రెడ్డి గారు చాలా మంచి సూచన చేశారు. ఏవైతే మతపరమైన నిర్మాణాలు, దేవాలయాలు కావచ్చు, మసీదులు కావచ్చు, చర్చీలు కావచ్చు. ఎక్కడెక్కడైతే ట్రాఫిక్‌కి గానీ, ఇట్లాంటి రహదారుల విస్తరణకు అడ్డంకిగా ఉన్నాయో వాటి విషయంలో చట్టం చేయాలని కోరారు. తప్పకుండా పరిశీలిస్తాం. ఎందుకంటే, నిజంగా కూడా వారు చెప్పినట్లు ఏ దేవుడు కూడా దుమ్ము, ధూళిలో ఉండాలని భక్తులు కోరుకోరు, దేవుడు కూడా కోరుకోడు. కాబట్టి, తప్పకుండా పరిశీలిస్తాం. గుజరాత్‌లో కూడా చేశారని వారు చెప్పారు. ప్రధానమంత్రి గారు, గుజరాత్‌కి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక చట్టం చేసినట్లు మాకు కూడా తెలుసు. తప్పకుండా పరిశీలించి గౌరవ శాసనసభ దృష్టికి తీసుకువచ్చి ఆ కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకుపోతాం. అల్కాపురి చౌరస్తా గురించి వారు ప్రస్తావించారు. ఆ ప్రాంతం మొత్తం ఉప్పల్ నుంచి ఎల్‌బి నగర్ వరకు, అలాగే బైరామల్ గూడా వరకు మొత్తం ఫ్లైఓవర్స్, అండర్‌పాస్‌లు వేశాం. చాలా అద్భుతంగా ఆ ప్రాంతం మారింది. ఆ ప్రాంత ప్రజలకు తెలుసు, ఆ ప్రాంత శాసనసభ్యుడిగా సుధీర్ రెడ్డి గారికి కూడా తెలుసు. అల్కాపురి దగ్గర అండర్‌పాస్ వేయాలా? ఫ్లైఓవర్ వేయాలా అనే సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నాం. దానిని కూడా పరిశీలించి సభ్యుడికి, గౌరవ ప్రజలకు కూడా తెలియజేస్తాం.

గొర్రెల ఉత్పత్తి/సంఖ్యలో వృద్ధి

ప్రశ్న నెం.1166(02) సర్వశ్రీ నోముల భగత్, చల్లా ధర్మారెడ్డి, రవిశంకర్ సుంకె, ఎం.ఎల్.ఏ.లు, గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో గొర్రెల సంఖ్య గణనీయంగా పెరిగిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, రాష్ట్రంలో ప్రస్తుతం గొర్రెల సంఖ్య ఎంత ;

ఇ) గొర్రెల పెంపకాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ;

ఈ) సదరు ఉద్దేశ్యానికైఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత ;

ఉ) ఆ వివరాలేమిటి ?

గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్‌యాదవ్) అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలో ప్రస్తుతం 1.91 కోట్ల గొర్రెలు ఉన్నాయి.

ఇ) గొర్రెల యూనిట్లు (20 ఆడ గొర్రెలు + 1 మగ గొర్రె చొప్పున), 75శాతం సబ్సిడీపై గ్రాసం, మందులను సమకూర్చడం ద్వారా వారి ఆర్థిక ప్రమాణాలను పెంచాలనే

ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని గొర్రెల కాపరుల ప్రయోజనార్థం అమలు చేస్తున్నట్టి ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఒక కొత్త పథకాన్ని అంటే గొర్రెల పెంపక అభివృద్ధి పథకం (ఎస్ఆర్డిఎస్)ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

ఈ) 1వ దశ గొర్రెల పెంపక అభివృద్ధి పథకం (ఎస్ఆర్డిఎస్)ను అమలుపరచడానికి 75 శాతం సబ్సిడీ అంశంగా రూ.3751.15 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది.

ఉ) 75 శాతం సబ్సిడీగా రూ.3751.15 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయగా 25 శాతం వాటాగా రూ.1250.38 కోట్లను లబ్ధిదారులు చెల్లించారు. ఆ విధంగా, రాష్ట్రంలో గొర్రెల కాపరుల ప్రయోజనార్థం ఈ పథకం క్రింద మొత్తం రూ.5001.53 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయింది. ఇతర రాష్ట్రాల నుండి మొత్తం 82.64 లక్షల గొర్రెలను కొనుగోలు చేయగా, రాష్ట్రంలో ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సొసైటీలలోని 3,93,552 మంది సభ్యులకు పంపిణీ చేయడమయింది.

10.20 ఉ. శ్రీ నోముల భగత్:- అధ్యక్షా, రాష్ట్రంలో అభివృద్ధి, మరియు సంక్షేమం కొరకు కేంద్రం ఇస్తున్నటువంటి అవార్డులు కావచ్చు, మనం తీసుకువచ్చిన ఐదు రకాల రివల్యూషన్స్ కావచ్చు, అందులో ముఖ్యంగా ఈ పింక్ రివల్యూషన్ ఏదైతే ఉందో ఇందులో మనం 2014-15లో కేవలం 5.5 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్న మాంస ఉత్పత్తి నేడు అది 10.8 లక్షల మెట్రిక్ టన్నులు దాటిందంటే అది కేవలం మనం తీసుకున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం వల్లనే అని తమకు తెలియజేస్తున్నాను. మొదటి విడతలో యాదవ,కురుమ సోదరులకు ఇచ్చిన గొర్రెలు ఏవైతే ఉన్నాయో అది విజయవంతంగా సాధించడం జరిగింది. రెండవ విడతకి సంబంధించి తమరి ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే అది ఎప్పటివరకు ఇవ్వగలుగుతాము, ఏ పద్ధతిలో ఇస్తాం చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే సోషల్ మీడియాలో కావచ్చు, అటు విపక్షాలు కావచ్చు, లేనిపోని అపోహలు కల్పిస్తున్నారు కాబట్టి యాదవ, కురుమ సోదరులు అపోహలకి గురి కాకుండా తమరి ద్వారా మంత్రివర్యులను వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చల్లా ధర్మారెడ్డి :- అధ్యక్షా, ఈరోజు వాస్తవానికి తెలంగాణ ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు కుల వృత్తులను ప్రోత్సహించడానికి కులాలవారిగా ప్రయోజనాలు కల్పించడం అనేది దేశంలోనే నూతన అధ్యాయం. ఇందాక మంత్రిగారు చెప్పినట్లు మొదటి విడత 1.25 లక్షల రూపాయలతో, రెండవ విడత రూ.1.75 లక్షలతో ఇవ్వడం జరిగింది. మాంసం రేటు పెరగడం వలన లబ్ధిదారుడు కూడా చెల్లించవలసిన అవసరం ఏర్పడింది. మొదటి విడత పూర్తిచేసుకున్నాము. రెండవ విడత ఎన్ని రోజులలో పూర్తి చేయగలరో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. మేము గ్రామాలకు వెళ్లినప్పుడు చాలా సంతోషం అనిపిస్తుంది. ఏ గ్రామానికి వెళ్లినా ఆ గ్రామం నుండి రోడ్డు మీదకు రావడానికి మాకు ఇరవై నిమిషాలు పడుతుంది. గ్రామాలలోకి అన్ని మందలు ఇప్పటికే వచ్చాయి. గొల్ల కాపరిని ఇవి ఎవరి గొర్రెలు అని అడిగితే, ఇవి కేసీఆర్‌గారి గొర్రెలు సార్ అని వారు గర్వంగా చెప్పడం జరుగుతుంది. మా నియోజక వర్గంలోనే ఇప్పటి వరకు 8334 లబ్ధిదారులు ఉంటే, అందులో 4019 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయగలిగాము. ఇంకా 3915 మందికి ఇవ్వాల్సిన అవసరం ఉంది. తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఆల్‌రెడీ పెరిగిన రేటు ప్రకారంగా 986 మంది మా నియోజకవర్గంలో డబ్బులు కట్టి ఉన్నారు. ఇంకా డీడీలు తీయవలసిన వారు 2900 మంది వరకు ఉంటారు. కాబట్టి దీనిని వెంటనే ప్రాసెస్ చేసి, ఇప్పిస్తే కనుక మిగిలిన వారు కూడా డీడీలు కడతారు. ఎందుకంటే మా నియోజకవర్గంలో చాలా ప్రెజర్ వస్తున్నది. వెంటనే ప్రాసెస్ చేయించవలసిందిగా మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ నుంకె రవిశంకర్ :- అధ్యక్షా, మొదటి విడత విజయవంతం చేసుకున్నాము. రెండవ విడత గొర్రెల పంపిణీలో రాష్ట్ర వ్యాప్తంగా 43,750 మంది డీడీలు కట్టి ఉన్నారు. ఒక్క మా నియోజకవర్గంలోనే 4250 మంది గొర్రెల కాపరులు ఉంటే దాదాపుగా ఇప్పటివరకు 1928 మంది పంపిణీ వస్తుందా, రాదా అని గొల్ల, కురుమలు అడుగుతున్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండినటువంటి వారిని సభ్యులుగా చేర్చుకున్నాము. గొర్రెలు వస్తాయా, రావా

అనే మీమాంస వారిలో ఉంది. సమైక్య పాలనలో గొల్ల కురుమలను వెనక్కు నెట్టివేశారు. వీళ్ల జీవితాల్లో వెలుగులు నింపాలని ఒక అద్భుతమైన పథకాన్ని మన గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చారు. రాజస్తాన్ వంటి రాష్ట్రాల నుండి మాంసం దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి మన తెలంగాణ రాష్ట్రం ఎదిగింది. ఇదే సమయంలో మా గొల్ల, కురుమలు బీరప్ప దేవునిలో కేసీఆర్‌గారిని చూసుకుంటున్నారు. కనుక మా నియోజకవర్గంలో ఉండే సమస్యలతో పాటుగా, రాష్ట్రంలో ఉన్న 43,750 మంది లబ్ధిదారులు డిడిలు కట్టి ఉన్నారు కనుక వారికి రెండవ విడతలో ఇస్తారా అనేది తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. గత సమావేశాల సందర్భంగా కూడా ఇదే ప్రశ్న వచ్చినప్పుడు మా నియోజకవర్గంలో గొల్ల, కురుమలు చాలా ఎక్కువగా ఉన్నారు కనుక ఒక పైలెట్ ప్రాజెక్టు మా నియోజకవర్గానికి కేటాయించాలని మంత్రిగారిని అడగడం జరిగింది. ఇప్పటికైనా మా పైలెట్ ప్రాజెక్టు క్రింద మా నియోజకవర్గానికి గొర్రెల పంపిణీ చేసి, గొల్ల కురుమలకు ఉపాధిని కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య :- ధన్యవాదాలు అధ్యక్షా. గతంలో మేజర్ గ్రామ పంచాయతీలు నేడు మున్సిపాలిటీలు అయినాయి. మా సత్తుపల్లి నియోజకవర్గంలో గొర్రెల పంపిణీ కొరకు డిడిలు కట్టారు. ఇప్పుడు మున్సిపాలిటీగా మారింది కాబట్టి ఆ డిడిలను వెనక్కు ఇచ్చారు. మాది పూర్తిగా గ్రామీణ ప్రాంతం. నేడు అది మున్సిపాలిటీగా మారింది. అయినప్పటికీ మాది వ్యవసాయ నేపథ్యం ఉన్న ప్రాంతం కాబట్టి డిడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ అంశం పరిశీలించాలని ఒకటి, రెండు మా సత్తుపల్లి నియోజకవర్గంలో కూడా డిడీలు కట్టిన వారికి ఎప్పటిలోగా ఇస్తారనేది చెప్పవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు నోముల భగత్‌గారు, చల్లా ధర్మారెడ్డిగారు, సుంకె రవిశంకర్‌గారు మరియు సండ్ర వెంకటవీరయ్యగారు నలుగురూ కూడా అనేక అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక గొప్ప కార్యక్రమాన్ని రూపొందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమై కుల వృత్తుల మీద ఆధారపడిన వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఇందులో ప్రధాన ఉద్దేశం. మీకు తెలియని విషయం కాదు అధ్యక్షా. ఈ అంశం గురించి తమతో కూడా చర్చించడం జరిగింది. చరిత్రలో ఏ ప్రభుత్వాలు చేయని గొప్ప కార్యక్రమం ఇది. ఒక మానవతా దృక్పథంతో ఆలోచన చేసిన దాఖలాలు గతంలో లేవు. కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఆలోచన కూడా ఉండదు. ఎప్పుడైనాగాని వీళ్లు అడుక్కునే స్టేజిలో ఉండాలి, మేము ఇచ్చే స్టేజిలో ఉండాలి అని గత ప్రభుత్వాలు ఆలోచన చేశాయి. కాని మన గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ ఉద్యమ నేపథ్యంలోనే గ్రామీణ ప్రాంతంలో కుల వృత్తులను ఏ విధంగా ప్రోత్సహించాలని ఆలోచన చేశారు. అందులో భాగమే ఈ కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేసినప్పుడు మాతో చర్చించి, తీసుకున్న నిర్ణయం. అయితే ఈ కార్యక్రమం తీసుకున్నప్పుడు ఐదువేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టుని ఒక కమ్యూనిటీ కొరకు తీసుకోవడం, గొల్ల కురుమలు మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉండడం, ఇందులో సొసైటీలు కూడా చాలా తక్కువగా ఉండేవి. ముఖ్యమంత్రిగారు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఇస్తామనే సంకల్పంతో సొసైటీలను నమోదు చేయించుకోవడం, రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా ఎదురైనాయి.

ప్రాథమిక దశలో దీనిని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంలో చిన్నచిన్న సమస్యలువచ్చాయి. వాటిని అధిగమించగలిగాము. సభ్యులు రెండవ విడత కార్యక్రమం గురించి అడిగారు. అంతకుముందు కొన్ని విషయాల గురించి కూడా నేను ఇక్కడ చెప్పవలసిన అవసరం ఉంది. ఎందుకంటే పొరుగు రాష్ట్రాల నుండి సంపద తెచ్చుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన ఏమిటంటే ప్రతి నిత్యం మన తెలంగాణ రాష్ట్రంలో రాజస్తాన్‌గాని, మధ్యప్రదేశ్‌గాని వేల సంఖ్యలో లారీల్లో గొర్రెలు రావడం మనం చూశాము. దీనిని రూపుమాపి, మనమే ఎగుమతి చేసే స్థాయికి రావాలి, ఈ రాష్ట్రంలో ఉన్న గొల్ల, కురుమలకు మనం సంపద

సృష్టించి ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

10.30 ఉ. రాష్ట్రంలో ఉన్నటువంటి గొల్ల, కురుమలకు ఒక ఓరియంటేషన్ కార్యక్రమం – అమ్ముకోవడం కాదు, పెంచుకోవడం. ఎందుకంటే సంపద పెంచుకోవాలి, మన కుటుంబాలు బాగుండాలి అనే కార్యక్రమం తీసుకువస్తున్నాము కాబట్టి., మీకు తెలుసు అధ్యక్షా, కరోనా వైరస్ వచ్చినపుడు ఇమ్యునిటీని పెంచాలి అంటే బ్రహ్మాండంగా మటన్, చికెన్ తినాలని ఆరోజుల్లో టివిల్లో చాలా మంది చెప్పడం జరిగింది. తద్వారా మాంసం రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. కానీ రూ.1,25,000/– యూనిట్ కాస్ట్ ఉన్నటువంటి ఈ కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్దమనసు చేసుకుని దాన్ని రూ.1,75,000/–లకు పెంచడం జరిగింది. అందుకే ఎవరైతే గొల్ల, కురుములు ఉన్నారో వాళ్ళు ఇతర రాష్ట్రాలకు వెళ్ళినపుడు వాళ్ళకు కావలసినవి తెచ్చుకునే సదుపాయాన్ని కూడా కలిపించాము అధ్యక్షా. గతంలో జరిగినటువంటి పొరపాట్లు జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాము. డిడిలు కట్టినవాళ్ళే కాదు అందరితోనూ డి.డిలు కట్టమని చెపుతున్నాము. రాష్ట్రంలో ఉన్నటువంటి మిగిలిపోయిన గొల్లకురుమలందరికీ, వారు డి.డిలు కడితే తప్పకుండా మార్చి, ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రారంభించి నాలుగైదు నెలల్లో పూర్తిచేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

అల్పసంఖ్యాక వర్గాల వారికి బ్యాంకుల ద్వారా రుణాల మంజూరీ పథకం

ప్రశ్న నెం.1215 (3) సర్వశ్రీ అక్బరుద్దీన్ఒవైసీ, ముంతాజ్ అహ్మద్ఖాన్, మహ్మద్ మొజంఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, అహ్మద్బిన్ అబ్దుల్లా బలాల, కౌసర్ మొయినుద్దీన్, ఎం.ఎల్.ఏలు. గౌరవనీయులైన పెడ్యూల్డు కులాల అభివృద్ధి – మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా;

అ) 2016–17 నుండి 2021–22 ఆర్థిక సంవత్సరాల వరకు రాష్ట్రంలో మైనారిటీల కోసం బ్యాంకు ద్వారా పొందదగు రుణ పథకాల క్రింద ఎటువంటి దరఖాస్తులను కోరలేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) లేనట్లయితే, అందిన ధరఖాస్తుల సంఖ్య, మంజూరైన దరఖాస్తుల సంఖ్య ఎంత; మైనారిటీలకు బ్యాంకు ద్వారా పొందదగు రుణ పథకాల క్రింద సహకారాన్ని అందించడానికి గల స్థితి ఏమిటి;

ఇ) తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి గత 5 సంవత్సరాలలో పథకం వారీ బడ్జెట్ మంజూరీలు, వాస్తవ వ్యయ వివరాలు ఏమిటి?

పెడ్యూల్డు కులాల అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్) అ) లేదండీ.

ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

కానపత్ర ప్రశ్న నెం. 1215 (ఎన్) యొక్క భాగ (ఇ) కు అనుబంధం

తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ

డ్రైవర్ సాధికార కార్యక్రమం

వరుస సంఖ్య	సంవత్సరం	అందిన దరఖాస్తుల సంఖ్య	మంజూరైన లబ్ధిదారుల సంఖ్య
1.	2016-17	3500	409
2.	2019-20	14351	300

తెలంగాణ రాష్ట్ర డ్రైవర్ల మైనారిటీల ఆర్థిక సంస్థ

డ్రైవర్ సాధికార పథకం

వరుస సంఖ్య	సంవత్సరం	అందిన దరఖాస్తుల సంఖ్య	మంజూరైన లబ్ధిదారుల సంఖ్య
1.	2018-19 & 2021-22	503	218

బ్యాంకు ద్వారా పొందదగు రుణ పథకం

వరుస సంఖ్య	సంవత్సరం	ఆన్లైన్ రిజిస్ట్రేషన్ సంఖ్య	అనుమతించిన యూనిట్ల సంఖ్య	పర్యవేక్షణ విడుదలైన అర్హమైన దరఖాస్తుల సంఖ్య
1.	2019-20	3221	1000	113

శాసనసభ ప్రశ్న నెం. 1215 (ఎస్) యొక్క భాగ(సి)కు అనుబంధం

డైరెక్టర్ మైనారిటీ సంక్షేమ శాఖ & తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్

రూ. కోట్లలో

చేయుంపు వాస్తవ విడుదల మరియు వాస్తవ వ్యయం																					
		2018-19				2019-20				2020-21				2021-22				2022-23			
క్ర.సం.	పథకం	బడ్జెట్ కేటాయింపు	సవరించిన బడ్జెట్	వాస్తవ విడుదల	వాస్తవ వ్యయం	బడ్జెట్ కేటాయింపు	సవరించిన బడ్జెట్	వాస్తవ విడుదల	వాస్తవ వ్యయం	బడ్జెట్ కేటాయింపు	సవరించిన బడ్జెట్	వాస్తవ విడుదల	వాస్తవ వ్యయం	బడ్జెట్ కేటాయింపు	సవరించిన బడ్జెట్	వాస్తవ విడుదల	వాస్తవ వ్యయం	బడ్జెట్ కేటాయింపు	సవరించిన బడ్జెట్	వాస్తవ విడుదల	వాస్తవ వ్యయం
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20	21	22
1	పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ (ఎంబీసీ)	100.00	100.00	83.31	83.31	88.02	88.02	71.66	71.66	74.8176	74.8176	48.74	48.74	74.8176	74.8176	65.85	65.85	60.00	45.00	19.59	19.59
2	ఓవర్సీస్ స్కీమ్స్ ఫీజుల రీ-ఇంబర్స్‌మెంట్ (ఆర్‌బీవీఎస్)	248.00	248.00	236.71	236.71	243.41	243.41	224.76	224.376	206.9005	206.9005	136.99	136.99	206.9005	206.9005	204.99	204.99	200.00	150.00	79.589	79.589
3	మౌళ్యమంత్రుల విదేశీ స్కాలర్‌షిప్ పథకం	100.00	75.00	74.77	74.77	73.5724	73.57	71.82	71.82	62.5365	62.5365	58.93	58.93	72.54	72.54	71.04	71.04	100.00	75.00	74.51	74.51
4	షాదీ ముబారక్ పథకం	200.00	300.00	291.70	291.70	289.99	395.00	356.03	356.03	300.00	300.00	291.40	291.40	300.00	300.00	298.23	298.23	300.00	425.00	306.45	306.45
5	సీఎంఆర్ఎఫ్ గతంలో ఎంఎన్‌డిపి పథకం	90.00	22.50	22.50	22.50	32.45	54.74	39.24	39.24	100.00	249.20	109.09	109.09	70.00	70.05	62.79	62.79	67.00	0.00	2.35	2.35
6	టీఎంఆర్ఈఐఎస్ (మైనారిటీల రెసిడెన్షియల్ పాఠశాలలు)	735.00	330.75	312.25	312.25	470.75	470.75	408.56	408.56	561.15	479.58	331.07	331.07	649.98	630.71	440.85	440.85	774.40	594.55	563.39	563.39
7	టి.ఎస్. చెక్ బోర్డు	80.00	80.00	75.00	75.00	55.15	55.15	40.00	40.00	55.15	55.15	51.85	51.85	66.00	174.93	76.72	76.72	68.00	186.54	122.33	122.33
8	టి.ఎస్. ఉర్దూ అకాడమీ	40.00	16.00	8.60	8.60	8.5299	20.00	10.00	10.00	8.5299	7.26	2.05	2.05	8.5299	7.26	2.05	2.05	8.5299	30.16	14.05	14.05

క్రమ సంఖ్య	పథకం పేరు	2018-19				2019-20				2020-21				2021-22				2022-23			
		ప్రతిపాదించిన కేటాయింపులు	బడ్జెట్ అంచనాలు	సవరించిన అంచనాలు	వాస్తవ వ్యయం	ప్రతిపాదించిన కేటాయింపులు	బడ్జెట్ అంచనాలు	సవరించిన అంచనాలు	వాస్తవ వ్యయం	ప్రతిపాదించిన కేటాయింపులు	బడ్జెట్ అంచనాలు	సవరించిన అంచనాలు	వాస్తవ వ్యయం	ప్రతిపాదించిన కేటాయింపులు	బడ్జెట్ అంచనాలు	సవరించిన అంచనాలు	వాస్తవ వ్యయం	ప్రతిపాదించిన కేటాయింపులు	బడ్జెట్ అంచనాలు	సవరించిన అంచనాలు	వాస్తవ వ్యయం
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20	21	22
9	ఎ.ఎస్.సి.ఎల్ కమిటీ	4.00	1.80	1.80	1.80	1.3236	4.00	2.00	2.00	1.3236	1.3236	1.3236	1.3236	1.50	1.50	1.50	1.50	2.00	4.00	2.59	2.59
10	మైనారిటీ విద్యా & అభివృద్ధి పెట్టుబడి (సబ్‌ప్లాన్)	4.00	1.80	1.80	1.80	1.3200	2.00	1.00	1.00	1.3236	1.3236	1.3236	1.3236	1.50	1.50	1.47	1.47	2.00	1.50	1.30	1.30
11	భూమి సేకరణ ఖర్చు	15.00	7.50	3.75	3.75	6.515	15.00	3.75	3.75	5.515	4.136	0.27	0.27	5.515	4.136	0.011	0.011	3.788	2.64	0.39	0.39
12	తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్	8.00	3.60	2.00	2.00	1.47	4.00	2.00	2.00	1.47	1.47	1.28	1.28	2.00	2.00	1.73	1.73	2.50	1.880	1.30	1.30
13	సంక్షేమ పథకాలు	12.00	40.18	0.00	0.00	2.2060	6.60	3.00	3.00	2.2060	1.65	0.55	0.55	2.50	1.875	1.81	1.81	2.5751	1.931	1.90	1.90
14	తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు	33.00	33.00	33.00	33.00	33.00	33.00	33.00	33.00	33.00	33.00	0.00	0.00	33.00	33.00	21.42	21.42	33.00	33.00	33.00	33.00
15	ప్రోత్సాహక పథకం	33.00	33.00	16.58	16.58	33.00	33.00	28.24	28.24	33.00	0.00	0.00	0.00	33.00	33.00	22.50	22.50	33.00	33.00	23.61	23.61
16	తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్	145.60	50.14	25.89	25.89	28.31	9.25	9.22	9.22	28.31	15.00	14.33	14.33	28.31	6.36	...	...	28.31	58.00	...	...

ప్రభుత్వం నుండి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని దరఖాస్తులకు ఆమోదం తెలిపారు, ఎన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి, ఎన్ని దరఖాస్తులు తిరస్కరించారు, ఎన్ని దరఖాస్తులకు రుణాలు మంజూరు చేశారు, ఎన్ని దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయలేదు, ఎన్ని దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయాల్సి ఉంది, ఎన్ని దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయాల్సి ల

10.40 ఉ. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి కావడానికి ఇంకా 50 రోజుల సమయం ఉంది. ఇంకా రూ.150 కోట్ల నుండి రూ.200 కోట్ల వరకు నిధులు రిలీజ్ అవుతాయి. అంటే ఈ ఆర్థిక సంవత్సరం అడిషనల్ ఫండ్స్‌ని కలుపుకొని బడ్జెట్ రిలీజ్ మొత్తం కూడా రూ.2,000 కోట్లకు చేరుకుందని గౌరవ శాసన సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి మీరన్నట్లుగా ప్రతీ సంవత్సరం వందలాది మందికి ఈ స్కీమ్‌ని వర్తింపజేస్తున్నాం. ఈ ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ ద్వారా గాని, బ్యాంక్-లింక్డ్ సబ్సిడి స్కీమ్ ద్వారా గాని, ఓన్ యువర్ ఆటో స్కీమ్ ద్వారా గాని, డ్రైవర్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్‌లో గాని ఇవన్నీ 2015 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఎవరికీ ఇవ్వలేదనేది కరెక్టు కాదు. ఖచ్చితంగా ప్రతి సంవత్సరం వందలాది మందికి ఈ స్కీములను వర్తింపజేయడం జరుగుతోంది. ఈ బ్యాంక్-లింక్డ్ సబ్సిడీ స్కీమ్ ద్వారా వివిధ యూనిట్స్ వారికోసం అందజేస్తున్నాం. 2014-2015 సంవత్సరంలో 3,301 మంది లబ్ధిదారులకు రూ.27.70 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదేవిధంగా 2015-2016 సంవత్సరంలో 3,672 మంది లబ్ధిదారులకు రూ.34.49 కోట్ల వ్యయాన్ని అందజేయడం జరిగింది. అదే సంవత్సరంలో ఓన్ యువర్ ఆటో స్కీమ్ క్రింద 652 మంది లబ్ధిదారులకు ఆటోలు అందజేయడం జరిగింది. దీనికిగాను రూ.4.77 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2016-2017 సంవత్సరంలో 7,332 మంది లబ్ధిదారులకు రూ.61.20 కోట్లతో ఈ స్కీమ్‌ను అందజేయడం జరిగింది. అదే సంవత్సరంలో ఓన్ యువర్ ఆటో స్కీమ్ క్రింద 1064 మంది లబ్ధిదారులకు ఆటోలు అందజేశాం. దీనికిగాను రూ.7.79 కోట్లు ఖర్చు చేశాం.

2017-2018 సంవత్సరంలో 1,710 మంది లబ్ధిదారులకు రూ.14.54 కోట్ల రుణాన్ని అందజేయడం జరిగింది. ఇదే సంవత్సరంలో ఓన్ యువర్ ఆటో స్కీమ్ క్రింద 28 మంది లబ్ధిదారులకు ఆటోలు అందజేశాం. దీనికిగాను రూ.22 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. 2018-2019 సంవత్సరంలో 1,346 మంది లబ్ధిదారులకు రూ.7.70 కోట్లు అందజేయడం జరిగింది. ఇదే సంవత్సరంలో ఓన్ యువర్ ఆటో స్కీమ్ క్రింద 409 మంది లబ్ధిదారులకు ఆటోలు అందజేశాం. దీనికిగాను రూ.18.17 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2019-2020 సంవత్సరంలో 1,183 మంది లబ్ధిదారులకు రూ.9.22 కోట్ల సహాయాన్ని అందజేయడం జరిగింది. 2020-2021 సంవత్సరంలో డ్రైవర్ ఎంపవర్‌మెంట్ స్కీమ్ క్రింద 300 మంది లబ్ధిదారులకు కార్లను అందజేశాం. దీనికిగాను రూ.13.83 కోట్లు ఖర్చు చేశాం. వంద మందికి మోపెడ్స్ కూడా అందజేశాం. దీనికిగాను రూ.50 లక్షలు ఖర్చు చేశాం. 2021 సంవత్సరంలో కొవిడ్ ప్రభావం వల్ల Minorities Finance Corporation (MFC)కి సంబంధించిన లోన్స్‌కు ఎటువంటి ప్రోగ్రామ్స్ తీసుకోలేదు. 2014-2015 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ముస్లిం మైనారిటి ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 21,137 మంది లబ్ధిదారులకు ఈ ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగింది. దీనికిగాను రూ.200.10 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం పెద్ద మొత్తంలోనే దరఖాస్తులు రావడం జరిగింది. కాని ప్రస్తుతం ఒక 5,000 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగింది. అది కంటిన్యూ ప్రాసెస్‌లో ఉంటుంది. దానికోసం రూ.50 కోట్లు విడుదల చేయడం జరిగింది. దీనికోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. కమిటీల ద్వారా అది పూర్తవుతుంది. అంతేగాకుండా మరొక రూ.70 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలోనే విడుదల చేయడం ద్వారా మరొక 7,000 మంది లబ్ధిదారులకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే లబ్ధి చేకూరే అవకాశముంది. అదేవిధంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.270కోట్లను ప్రతిపాదించాం. దీనితో 27,000 మంది లబ్ధిదారులకు ఈ అవకాశం దక్కుతుంది. వచ్చే 10 నెలల కాలంలో మొత్తంగా 39,000 మందికి లబ్ధి చేకూరుతుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా Training Employment and Placement Programme ద్వారా మైనారిటి నిరుద్యోగులకు శిక్షణను అందజేసి, ప్లేస్‌మెంట్స్ కూడా ఇప్పించడం జరుగుతోంది. 2014-2015 సంవత్సరంలో

41,405 మందికి శిక్షణ ఇచ్చాం. దీనికిగాను రూ.27.56 కోట్లు ఖర్చు చేశాం. వీరిలో 21,634 మంది ఉద్యోగాలు పొందారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా 1,705 మంది మైనారిటీ యువతకు శిక్షణ ఇవ్వడానికి రూ.3.41 కోట్లు రిలీజ్ చేశాం. ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను మొదలు పెట్టడం కూడా జరిగింది. అదేవిధంగా మైనారిటీలలో ఉన్న ముస్లిం మహిళల కోసం కుట్ల మిషన్లను పెద్ద మొత్తంలో అందించడం జరిగింది. 2015 సంవత్సరం నుండి 2018 సంవత్సరం వరకు 10,072 కుట్ల మిషన్లను అందజేశాం. దీనికొరకు రూ.8.3 కోట్లు ఖర్చు చేశాం. ప్రస్తుతం 20,000 కుట్టు మిషన్లు అందజేయడానికి ప్రస్తుతం రూ.20 కోట్లు విడుదల చేశాం. ప్రస్తుతం MFC ద్వారా రాష్ట్రంలో 36 ట్రైనింగ్ సెంటర్లు, 13 ఉర్దూ లెబ్రరీలు ఏర్పాటు చేశాం. వీటిలో 142 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

صاحب! میں اس کے بارے میں بول چکا ہوں۔ یہ پورا تفصیلوں کے لئے ہے۔ میں نے already year-wise بول چکا ہوں۔

2014 సంవత్సరం నుంచి 2021 సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం నుంచి వివరంగా మీకు చెప్పాను.

میں already بول چکا ہوں۔ کیا پھر ایک بار بولوں؟ 2021-22 کا ابھی بولا۔ 2,16,000 درخواستیں وصول ہوئیں۔ ان میں سے ہم پانچ ہزار درخواستیں ابھی لے رہے ہیں۔ مزید 7,000 درخواستوں کو لینے کا ابھی پروگرام چل رہا ہے۔ ابھی تو بجٹ 120 کروڑ روپے آیا۔ اس میں سے 12,000 درخواستوں کو لیا جائے گا۔

ఈ రకంగా కార్యక్రమాలన్ని మైనారిటీల కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. గౌరవ సభ్యులకు ఇంకా ఏమైన వివరాలు కావాలంటే కూడా మేము సభా సమక్షంలో ఉంచడం జరిగింది.

MR.SPEAKER :- Question No. 1188 is postponed at the request of the Member. Now, we will take up Question No. 1168, Minister for Backward Classes Welfare.

కళ్యాణ లక్ష్మి పథకం

ప్రశ్న నెం.1168(5) శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి, శ్రీమతి హరిప్రియ బానోత్, శ్రీ దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్యేలు, గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు లబ్ధి పొందిన వ్యక్తులు/కుటుంబాల సంఖ్య ఎంత;

ఆ) జిల్లా వారీ వివరాలు ఏమిటి;

ఇ) సదరు పథకం కోసం ఇప్పటి వరకు ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత;

ఈ) ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ గంగుల కమలాకర్):-

అ) రాష్ట్రంలో కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు మొత్తం 12,19,045 మంది వ్యక్తులకు/ కుటుంబాలకు లబ్ధి చేకూరింది.

ఆ) జిల్లా వారీ వివరాలకు అనుబంధం I, II, III, IV రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ANNEXURE - I

BC WELFARE DEPARTMENT

DISTRICT WISE REPORT of KALYANALAKSHMI BC & EBC (Rs in Cr.)

Sno	District Name	2016-17		2017-18		2018-19		2019-20		2020-21		2021-22		2022-23		Total	
		No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred
1	ADILABAD	842	4.29	1442	9.74	1841	16.52	1388	13.66	1927	19.20	2274	22.77	1438	14.41	11152	100.60
2	BHADRADRI KOTHAGUDEM	536	2.73	1070	6.87	1337	11.33	1422	13.69	2573	25.56	2222	22.26	1416	14.18	10576	96.62
3	HANAMKONDA	657	3.35	1856	11.35	2212	18.48	1691	16.22	3576	35.64	3317	33.22	2069	20.72	15378	138.99
4	HYDERABAD	667	3.40	1776	11.12	4126	34.50	3096	29.99	5224	51.80	5700	56.91	2710	27.11	23299	214.82
5	JAGTIAL	998	5.09	2346	14.38	3547	28.38	3540	33.99	6402	63.75	6049	60.55	3574	35.81	26456	241.95
6	JANGOAN	440	2.24	1364	8.24	1715	13.75	1141	10.99	2788	27.75	2758	27.61	1367	13.69	11573	104.26
7	JAYASHANKAR BHUPALPALLI	291	1.48	1107	6.64	1242	10.05	888	8.50	1989	19.83	2091	20.93	1463	14.65	9071	82.08
8	JOGULAMBA GADWAL	377	1.92	1295	8.31	1410	11.98	1550	14.75	2823	28.10	3731	37.34	2186	21.89	13372	124.30
9	KAMAREDDY	1117	5.70	2263	14.20	3078	26.16	2602	25.44	6291	62.70	5411	54.18	2741	27.45	23503	215.84
10	KARIMNAGAR	889	4.53	2217	13.62	2825	23.01	3407	33.32	3877	38.62	5439	54.43	2631	26.36	21285	193.90
11	KHAMMAM	972	4.96	2438	15.65	3099	26.44	2341	22.99	4150	41.46	5593	56.01	2407	24.11	21000	191.61
12	KUMRAMBHEEM ASIFABAD	457	2.33	868	5.47	1347	11.22	1094	10.49	2316	23.07	2043	20.44	1382	13.84	9507	86.86
13	MAHABUBABAD	590	3.01	1314	8.31	1852	15.62	1382	13.27	3307	32.81	2543	25.45	1422	14.24	12410	112.70
14	MAHABUBNAGAR	845	4.31	1398	8.81	1841	15.26	2139	21.01	3415	33.98	3918	39.22	1756	17.58	15312	140.16
15	MANCHERIAL	252	1.29	2040	12.37	2132	17.86	1550	14.99	3407	34.02	3533	35.36	1768	17.71	14682	133.59
16	MEDAK	862	4.40	1876	11.75	2181	18.42	2043	19.98	4279	42.74	3947	39.52	2323	23.26	17511	160.07
17	MEDCHAL-MALKAJIGIRI	908	4.63	2125	13.45	4347	36.36	3715	36.37	5941	59.38	7875	78.80	4584	45.89	29495	274.88
18	MULUGU	168	0.86	553	3.34	688	5.78	516	4.99	1163	11.51	1126	11.29	536	5.37	4750	43.13
19	NAGARKURNOOL	609	3.11	1198	7.63	1722	14.41	1452	14.10	4051	40.34	4132	41.31	2371	23.72	15535	144.62
20	NALGONDA	1602	8.17	3173	20.52	4292	36.26	3493	33.99	6583	65.47	7074	70.77	4002	40.08	30219	275.27
21	NARAYANPET	602	3.07	1175	7.55	1841	15.33	1459	13.99	2838	28.08	3217	32.16	2129	21.31	13261	121.50
22	NIRMAL	772	3.94	1779	11.13	2359	19.53	996	9.46	2008	20.00	3993	39.96	2099	21.01	14006	125.03
23	NIZAMABAD	1212	6.18	3758	23.25	4165	34.94	3821	37.57	6725	67.24	7483	74.91	3303	33.08	30467	277.17
24	PEDDAPALLI	753	3.84	1812	11.10	2553	20.71	2578	25.08	3393	33.77	4176	41.78	1625	16.27	16890	152.56
25	RAJANNA SIRCILLA	580	2.96	1713	10.34	1975	16.14	2287	21.99	3131	31.28	2863	28.66	2261	22.63	14810	134.01
26	RANGA REDDY	1622	8.27	2801	18.05	3920	32.51	3642	35.46	7327	73.11	7974	79.80	3915	39.18	31201	286.38
27	SANGAREDDY	1534	7.82	2700	17.80	3315	28.87	2949	28.99	5047	50.43	5283	52.90	3109	31.13	23937	217.93
28	SIDDIPET	1455	7.42	2820	17.92	3567	29.87	4093	40.13	5608	56.07	6107	61.13	3113	31.16	26763	243.70
29	SURYAPET	936	4.77	2149	13.80	2854	24.54	1362	13.00	5321	52.76	4701	47.07	1771	17.74	19094	173.68
30	VIKARABAD	857	4.37	1839	11.68	2221	19.04	2201	21.37	4011	40.04	3447	34.49	1851	18.54	16427	149.54
31	WANAPARTHY	502	2.56	1116	7.27	1622	13.79	1545	15.00	2663	26.50	3260	32.60	1875	18.77	12583	116.50
32	WARANGAL	870	4.44	2135	12.99	2607	21.19	1999	19.42	4192	41.75	3954	39.58	2494	24.97	18251	164.33
33	YADADRI BHUVANAGIRI	1024	5.22	1959	12.19	2738	22.46	2048	19.98	4165	41.58	4038	40.42	2577	25.81	18549	165.65
	TOTAL	26798	136.67	61475	386.83	82571	690.73	71430	694.17	132511	1320.33	141272	1413.82	76168	763.69	592325	5406.23

ANNEXURE - II

TRIBAL WELFARE DEPARTMENT

District Wise Report of Kalyana Lakshmi SCHEDULED TRIBES (Rs in Cr)

Sl.No	District Name	2014-15		2015-16		2016-17		2017-18		2018-19		2019-20		2020-21		2021-22		2022-23		Total	
		No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure Incurred	No of Beneficiaries	Expenditure Incurred
1	ADILABAD	197	1.00	1452	7.61	1440	7.34	1749	11.73	1511	14.15	1460	14.30	1377	13.74	2141	21.43	1274	12.25	12382	103.56
2	BHADRADRI KOTHAGUDEM	303	1.55	2014	10.27	1480	7.55	1699	11.43	1803	16.15	2904	28.55	1591	15.90	2674	26.77	1561	15.64	16029	133.80
3	HANAMKONDA	18	0.09	75	0.38	92	0.47	113	0.69	90	0.78	80	0.77	172	1.71	112	1.12	122	1.22	874	7.24
4	HYDERABAD	9	0.05	86	0.44	48	0.24	127	0.83	124	1.02	214	2.09	128	1.27	135	1.35	139	1.39	1200	8.68
5	JAGTIAL	28	0.14	121	0.62	99	0.50	104	0.66	117	0.96	217	2.11	164	1.63	198	1.98	72	0.72	1120	9.33
6	JANGOAN	123	0.63	358	1.32	279	1.47	338	2.13	369	3.07	567	5.58	386	3.86	394	3.95	344	3.44	3658	35.39
7	JAYASHANKAR BHUPALPALLI	40	0.20	171	0.87	85	0.43	193	1.24	167	1.34	302	2.93	120	1.29	257	2.57	167	1.67	1512	12.96
8	JOGULAMBA GADWAL	3	0.02	43	0.22	46	0.23	16	0.09	32	0.29	11	0.10	64	0.64	41	0.41	52	0.52	308	2.51
9	KAMAREDDY	47	0.24	412	2.10	309	1.58	381	2.60	464	4.17	657	6.49	713	7.11	658	6.59	402	4.02	4043	34.90
10	KARIMNAGAR	12	0.06	45	0.23	38	0.19	43	0.27	27	0.23	74	0.73	61	0.61	71	0.71	35	0.35	406	3.38
11	KHAMMAM	130	0.66	1053	5.37	786	4.01	1244	8.53	944	8.71	1494	14.80	776	7.76	1815	18.18	875	8.76	9117	76.99
12	KUMRAMBHEEM ASIFABAD	82	0.42	614	3.13	620	3.16	658	4.37	844	7.42	1294	12.74	485	4.85	998	9.94	663	6.64	6253	52.87
13	MAHABUBABAD	239	1.22	1853	9.45	1553	7.92	1910	13.05	1826	16.44	2579	25.17	2020	20.15	2294	22.96	1344	13.46	15618	129.82
14	MAHABUBNAGAR	66	0.34	525	2.68	518	2.64	350	2.15	544	4.58	881	8.52	354	3.54	696	6.97	516	5.16	4450	36.69
15	MANCHERIAL	45	0.23	301	1.54	140	0.71	328	2.12	273	2.50	385	3.79	242	2.42	421	4.21	203	2.03	2338	19.55
16	MEDAK	61	0.31	479	2.44	306	1.56	388	2.57	352	3.19	697	6.90	367	3.67	398	3.98	372	3.73	3420	28.36
17	MEDCHAL-MALKAJGIRI	13	0.07	67	0.34	73	0.37	150	0.94	125	1.06	254	2.52	187	1.87	243	2.43	99	0.99	1211	10.59
18	MULUGU	66	0.34	484	2.47	250	1.28	370	2.36	283	2.46	476	4.68	413	4.10	526	5.27	262	2.62	3130	25.58
19	NAGARKURNOOL	75	0.38	594	3.03	404	2.06	420	2.82	465	4.13	674	6.58	649	6.47	851	8.51	543	5.42	4675	39.41
20	NALGONDA	108	0.55	1401	7.15	840	4.28	885	5.98	1045	9.20	1636	16.00	1232	12.29	1492	14.93	1220	12.21	9859	82.58
21	NARAYANPET	36	0.18	358	1.83	223	1.14	200	1.33	219	1.78	120	1.18	215	2.09	241	2.40	124	1.24	1736	13.17
22	NIRMAL	55	0.28	456	2.33	328	1.67	476	3.15	459	4.13	424	4.12	477	4.76	708	7.08	456	4.57	3839	32.09
23	NIZAMABAD	122	0.62	540	2.75	331	1.69	609	3.97	603	5.39	1006	9.94	716	7.16	1072	10.73	514	5.15	5519	47.41
24	PEDDAPALLI	18	0.09	74	0.38	54	0.28	62	0.39	80	0.69	120	1.18	81	0.80	87	0.87	86	0.86	662	5.54
25	RAJANNA SIRCILLA	34	0.17	120	0.61	105	0.54	124	0.77	162	1.36	248	2.41	120	1.20	112	1.12	191	1.91	1216	10.10
26	RANGA REDDY	70	0.36	495	2.52	537	2.74	498	3.26	504	4.41	926	9.16	714	7.15	988	9.89	431	4.32	5163	43.81
27	SANGAREDDY	52	0.27	744	3.79	494	2.52	575	4.00	576	5.41	917	9.16	630	6.31	652	6.53	560	5.61	4800	39.60
28	SIDDIPET	32	0.16	95	0.48	93	0.47	136	0.90	145	1.25	215	2.13	126	1.26	159	1.59	122	1.22	1123	9.47
29	SURYAPET	77	0.39	696	3.55	620	3.16	664	4.58	815	7.29	963	9.47	841	8.37	959	9.55	352	3.52	5981	49.89
30	VIKARABAD	92	0.47	678	3.46	429	2.19	582	3.74	577	5.14	1052	10.37	788	7.87	778	7.79	632	6.33	5608	47.35
31	WANAPARTHY	50	0.26	319	1.63	171	0.87	317	2.08	256	2.23	460	4.40	262	2.60	500	4.99	219	2.19	2564	21.13
32	WARANGAL	143	0.73	494	2.52	544	2.77	443	2.84	535	4.35	824	8.14	677	6.75	817	8.17	502	5.03	4969	41.31
33	YADADRI BHUVANAGIRI	36	0.18	196	1.00	181	0.92	173	1.11	178	1.52	373	3.63	218	2.16	320	3.20	207	2.07	1882	15.82
	Total	2482	12.66	17353	88.50	13516	68.93	16326	108.62	16500	146.79	24104	236.72	17376	173.39	23797	238.13	14611	146.28	146065	1220.08

ANNEXURE - III

MINORITY WELFARE DEPARTMENT

District Wise Report of Shaadi Mubarak (Rs in cr.)

Sno	District Name	2014-15		2015-16		2016-17		2017-18		2018-19		2019-20		2020-21		2021-22		2022-23		Total	
		No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	Total No of Beneficiaries	Expenditure incurred
1	ADILABAD	214	1.09	765	3.90	567	2.89	843	5.68	878	7.97	765	7.58	744	7.43	703	7.04	1016	10.18	6895	53.77
2	BHADRADRI KOTHAGUDEM	98	0.50	260	1.33	185	0.94	247	1.58	283	2.37	272	2.62	312	3.11	261	2.60	325	3.21	2239	18.25
3	HANAMKONDA	68	0.35	215	1.10	221	1.13	189	1.17	331	2.73	287	2.78	301	2.99	297	2.96	369	3.69	2278	18.89
4	HYDERABAD	1165	5.94	9272	47.29	8861	45.19	8942	57.68	13245	111.17	15331	149.49	10370	102.87	11421	113.53	9106	90.84	87713	724.01
5	JAGTIAL	116	0.59	508	2.59	381	1.94	450	2.87	615	5.22	492	4.82	543	5.41	492	4.91	801	8.02	4398	36.45
6	JANGOAN	34	0.17	82	0.42	79	0.40	70	0.42	144	1.18	93	0.91	125	1.25	92	0.92	90	0.90	809	6.58
7	JAYASHANKAR BHUPALPALLI	24	0.12	71	0.36	37	0.19	88	0.52	76	0.63	91	0.89	56	0.56	66	0.66	60	0.60	569	4.54
8	JOGULAMBA GADWAL	35	0.18	373	1.90	229	1.17	252	1.60	293	2.46	360	3.51	313	3.13	286	2.85	392	3.91	2533	23.71
9	KAMAREDDY	140	0.71	693	3.53	500	2.55	626	4.02	779	6.72	892	8.72	881	8.79	573	5.73	831	8.31	5915	49.09
10	KARIMNAGAR	147	0.75	587	2.99	369	1.88	484	3.22	456	3.93	490	4.78	521	5.17	449	4.49	602	6.02	4105	33.25
11	KHAMMAM	175	0.89	509	2.60	394	2.01	445	2.92	489	4.33	607	6.00	437	4.37	437	4.37	609	6.10	4102	33.58
12	KUMRAMBHEEM ASIFABAD	106	0.54	337	1.72	309	1.58	314	2.10	384	3.38	496	4.90	277	2.72	289	2.89	283	2.83	2768	22.67
13	MAHABUBABAD	32	0.16	123	0.63	123	0.63	129	0.85	162	1.40	184	1.89	117	1.16	120	1.20	174	1.74	1174	9.67
14	MAHABUBNAGAR	165	0.84	679	3.46	559	2.85	309	1.97	935	7.79	580	5.78	730	7.10	669	6.70	881	8.82	5488	45.32
15	MANCHERIAL	82	0.42	316	1.61	59	0.30	433	2.64	295	2.54	394	3.91	268	2.68	250	2.50	250	2.50	2347	19.09
16	MEDAK	84	0.43	315	1.61	233	1.19	256	1.71	324	2.83	358	3.55	223	2.23	248	2.48	263	2.63	2304	18.65
17	MEDCHAL-MALKAJGIRI	222	1.13	1333	6.80	1253	6.39	1689	11.18	1939	17.11	1730	17.10	2006	20.06	1902	18.99	1660	16.62	13734	115.37
18	MULUGU	31	0.16	65	0.33	52	0.27	56	0.36	82	0.67	59	0.58	59	0.57	48	0.48	34	0.34	486	3.75
19	NAGARKURNOOL	50	0.26	287	1.46	212	1.08	236	1.49	285	2.41	281	2.77	288	2.86	262	2.61	343	3.43	2244	18.38
20	NALGONDA	170	0.87	602	3.07	422	2.15	386	2.59	549	4.71	623	6.10	429	4.27	437	4.37	547	5.46	4165	33.58
21	NARAYANPET	66	0.34	296	1.51	216	1.10	206	1.31	398	3.30	283	2.78	379	3.77	310	3.10	346	3.46	2500	20.67
22	NIRMAL	199	1.01	916	4.67	803	4.10	715	4.82	1131	9.83	617	6.09	550	5.48	1132	11.34	670	6.71	6733	54.07
23	NIZAMABAD	588	3.00	2236	11.40	1751	8.93	2025	13.19	2721	23.47	3254	32.37	2331	23.33	2475	24.77	1867	18.91	20770	174.39
24	PEDDAPALLI	87	0.44	245	1.25	225	1.15	194	1.26	257	2.16	280	2.74	278	2.78	250	2.49	175	1.75	1991	16.01
25	RAJANNA SIRCILLA	32	0.16	125	0.64	85	0.43	101	0.61	175	1.45	130	1.27	143	1.43	121	1.21	140	1.39	1052	8.59
26	RANGA REDDY	339	1.73	2400	12.24	1962	10.01	1876	12.31	2598	21.76	3002	29.64	2340	23.38	2597	25.96	2386	23.89	19500	160.72
27	SANGAREDDY	242	1.23	1493	7.61	1371	6.99	1311	8.76	2008	17.75	1419	14.08	1665	16.65	1458	14.57	1648	16.50	12615	104.15
28	SIDDIPET	91	0.46	362	1.85	295	1.52	299	2.00	408	3.49	372	3.68	364	3.66	346	3.46	401	4.01	2946	24.15
29	SURYAPET	70	0.36	450	2.30	291	1.48	267	1.76	298	2.54	414	3.88	297	2.95	295	2.95	198	1.99	2580	20.30
30	VIKARABAD	304	1.55	869	4.41	667	3.40	724	4.63	638	7.07	1239	11.90	932	9.31	838	8.37	736	7.36	7135	58.02
31	WANAPARTHY	55	0.28	192	0.98	154	0.79	178	1.20	212	1.82	257	2.53	175	1.73	183	1.83	243	2.43	1649	13.60
32	WARANGAL	163	0.83	540	2.75	491	2.50	470	3.11	493	4.20	439	4.29	682	6.81	460	4.60	255	2.55	3593	31.65
33	YADADRI BHUVANAGIRI	49	0.24	179	0.91	161	0.82	143	0.94	143	1.21	212	2.04	141	1.40	124	1.28	141	1.42	1193	10.24
	TOTAL	5443	27.75	27695	141.24	23521	119.96	24944	162.26	34224	291.70	36311	356.04	29258	291.40	28887	298.24	29357	293.54	240640	1982.13

ANNEXURE - IV

SCD DEPARTMENT

District Wise Report of Kalyana Lakshmi SCHEDULED CASTES (Rs in Cr)

Sno	District Name	2014-15		2015-16		2016-17		2017-18		2018-19		2019-20		2020-21		2021-22		2022-23		Total	
		No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	No of Beneficiaries	Expenditure incurred	Total No of Beneficiaries	Expenditure incurred
1	ADILABAD	112	0.57	648	3.28	564	2.98	751	5.23	812	7.71	724	7.56	618	6.35	852	8.94	506	5.07	5640	47.09
2	BHADRADRI KOTHAGUDEM	113	0.58	877	4.47	531	2.71	513	3.57	668	5.87	889	8.70	671	6.71	266	7.67	592	5.92	5618	46.01
3	HANAMKONDA	218	1.11	849	4.33	654	3.34	818	5.28	853	7.50	960	9.45	895	8.95	1081	10.32	871	8.72	7143	58.99
4	HYDERABAD	127	0.65	965	4.92	761	3.88	1048	6.81	1284	11.10	1655	16.28	1375	13.72	1259	12.59	915	9.16	9389	79.11
5	JAGTIAL	215	1.10	872	4.45	807	4.12	698	4.49	932	8.10	1259	12.41	1102	11.01	1061	10.62	954	9.55	7900	65.68
6	JANGOAN	137	0.70	679	3.46	477	2.43	497	3.13	758	6.40	707	7.01	633	6.32	820	8.20	619	6.19	5317	42.14
7	JAYASHANKAR BHUPALPALLI	70	0.36	502	2.56	344	1.75	473	3.09	438	3.86	558	5.50	352	3.51	603	6.04	480	4.80	3820	31.45
8	JOGULAMBA GADWAL	22	0.11	1126	5.74	528	2.64	658	4.34	586	5.36	766	7.55	601	5.99	1056	10.56	633	6.34	5946	48.45
9	KAMAREDDY	180	0.92	772	3.94	615	3.14	719	4.67	983	8.91	1084	10.72	1151	11.51	1152	11.54	824	8.25	7878	63.60
10	KARIMNAGAR	290	1.48	878	4.48	869	4.43	894	5.71	1057	9.41	1172	11.61	1239	12.38	1017	10.18	692	6.94	8298	66.12
11	KHAMMAM	290	1.37	1920	9.79	1186	6.05	1605	10.80	1717	15.91	1624	16.21	1244	12.45	1319	13.24	1321	13.25	11568	108.86
12	KUMRAMBHEEM ASIFABAD	62	0.32	438	2.23	388	1.98	443	2.99	558	5.06	701	6.94	404	4.04	626	6.27	430	4.31	4050	34.15
13	MAHABUBABAD	101	0.52	617	3.15	474	2.42	569	3.69	738	6.59	743	7.27	753	7.49	709	7.11	492	4.93	5194	43.15
14	MAHABUBNAGAR	66	0.34	752	3.84	477	2.43	355	2.31	631	5.44	795	6.98	463	4.63	1005	10.06	379	3.79	5823	39.91
15	MANCHERIAL	236	1.20	1069	5.45	494	2.52	1201	7.60	1078	9.95	1064	10.55	864	8.63	1309	13.11	770	7.70	8085	66.75
16	MEDAK	153	0.78	661	3.37	550	2.81	528	3.49	743	6.70	982	9.77	715	7.16	870	8.71	560	5.61	5762	48.10
17	MEDCHAL-MALKAJGIRI	90	0.46	645	3.29	721	3.68	991	6.56	1203	10.82	1329	13.21	1380	13.80	1439	14.40	1033	10.34	8451	76.56
18	MULUGU	93	0.46	422	2.10	188	0.96	295	1.52	226	2.03	310	3.03	302	3.05	327	3.28	230	2.31	2421	18.95
19	NAGARKURNOOL	87	0.44	1268	6.47	732	3.73	682	4.54	867	7.80	1220	12.08	1099	10.97	1436	14.36	910	9.13	8301	69.51
20	NALGONDA	272	1.39	1962	10.01	1369	6.98	1446	9.68	1688	14.91	1999	19.69	1743	17.40	1899	19.02	1232	12.35	13610	111.43
21	NARAYANPET	17	0.09	977	4.98	452	2.31	264	1.66	440	3.69	333	3.27	506	5.06	712	7.12	442	4.42	4143	32.59
22	NIRMAL	142	0.72	588	3.00	510	2.60	556	3.68	772	6.97	533	5.23	390	3.89	1094	10.96	582	5.83	5177	42.87
23	NIZAMABAD	310	1.58	1033	5.27	802	4.09	1110	7.32	1250	11.20	1497	14.88	1454	14.53	1417	14.19	920	9.21	9793	82.28
24	PEDDAPALLI	245	1.25	706	3.60	578	2.95	638	4.12	728	6.30	895	8.23	735	7.35	942	9.40	431	4.32	5858	47.31
25	RAJANNA SIRCILLA	180	0.92	728	3.71	589	3.00	478	2.94	749	6.42	790	7.79	671	6.70	648	6.49	729	7.28	5562	45.25
26	RANGA REDDY	152	0.78	1493	7.61	1299	6.62	1285	8.62	1616	14.66	1862	18.45	1652	16.51	1870	18.72	1339	13.41	12418	109.79
27	SANGAREDDY	206	1.05	1448	7.38	1238	6.31	1287	8.59	1672	15.66	1728	17.26	1663	16.64	1842	18.44	1266	12.67	12759	114.00
28	SIDDIPET	323	1.64	1102	5.62	915	4.67	938	6.16	1347	10.43	1409	13.98	1229	12.29	1319	13.21	904	9.05	9237	77.05
29	SURYAPET	176	0.90	1373	7.00	914	4.66	1066	7.07	1258	11.20	1405	13.81	1350	13.47	1284	12.86	890	8.92	9516	77.89
30	VIKARABAD	109	0.56	1118	5.70	804	4.10	825	5.41	952	8.59	1306	12.87	1306	13.64	1121	11.23	774	7.76	8365	69.86
31	WANAPARTHY	57	0.29	630	3.21	375	1.91	384	2.58	613	5.43	615	6.09	524	5.24	847	8.47	466	4.67	4561	38.34
32	WARANGAL	148	0.75	796	4.06	632	3.22	668	4.20	833	7.31	849	8.33	767	7.66	935	9.36	642	6.44	6262	51.33
33	YADADRI BHUVANAGIRI	170	0.87	669	3.41	608	3.10	684	4.53	759	6.77	988	9.81	888	8.88	789	7.91	735	7.37	6290	51.64
	TOTAL	5105	26.04	30548	155.90	22455	114.52	25224	166.03	30607	274.07	34587	342.12	30868	308.39	34416	344.17	24185	242.19	240015	1983.83

ఇ) కళ్యాణలక్ష్మీ పథకం కోసం రూ. 10602.27 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమవుతున్నది.

(ఈ) వివరాలను క్రింద చూపడమయింది.

వరుస సంఖ్య	కేటగిరి	మొత్తం కోట్లలో									
		2014-15	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	2020-21	2021-22	2022-23	వరకు మొత్తం
1	ఎస్సీ & ఎస్టీ (ఎస్సీ సంక్షేమ శాఖ క్రింద)	0	0	136.67	386.83	690.73	694.17	1320.33	1413.82	763.68	5406.23
2	షెడ్యూల్డు తెగలు (గిరిజన సంక్షేమ శాఖ క్రింద)	12.66	88.50	68.93	108.62	146.79	236.72	173.39	238.19	146.28	1220.08
3	మైనారిటీ (మైనారిటీ సంక్షేమ శాఖ క్రింద)	27.75	141.24	119.96	162.26	291.70	356.04	291.40	298.24	293.54	1982.13
4	షెడ్యూల్డు కులాలు (ఎన్నికి శాఖ క్రింద)	26.04	155.90	114.52	166.03	274.07	342.12	308.39	364.57	242.19	1993.83
	వెరశి మొత్తం	66.45	385.64	440.08	823.74	1403.29	1629.05	2093.51	2314.82	1445.69	10602.27

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. కళ్యాణలక్ష్మీ అనేది ఒక అద్భుతమైన పథకం. ఈ పథకం దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నది. ముఖ్యంగా గౌరవ కేసీఆర్ గారు ఉద్యమం చేస్తున్న సందర్భంలో బాధాకరమైన ఒక అగ్ని ప్రమాద ఘటన ఈ పథకానికి శ్రీకారం చుట్టిందని చెప్పవచ్చు. ఒక చోట అగ్ని ప్రమాదం జరగడం వలన ఇంట్లో ఉన్న డబ్బులు కాలిపోతే, ఆ తల్లిదండ్రులు కూతురి పెళ్లి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు గౌరవ కేసీఆర్ గారు వారిని ఆదుకోవడం జరిగింది. డాక్యా తండాలో జరిగిన ఆ సంఘటన గౌరవ ముఖ్యమంత్రి గారి మనసును కలిచివేసింది. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పేదింటి తల్లిదండ్రులను ఆదుకోవాలి, వారికి భరోసా ఇవ్వాలి, పేదింటి ఆడబిడ్డ పెళ్లి చేయాలనే ఒక సంకల్పంతో ఆరోజే మనసులో భావించుకొని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఈ పథకానికి పురుడు పోసి ముందుగా రూ.51,000/-లతో మొదలు పెట్టి, కొద్దిగా ఆర్థిక పరిస్థితి మెరుగైన తర్వాత రూ.1,00116/-లు ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అడగండి.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి :- అడగుతున్నాను అధ్యక్షా, ఇంత మంచి పథకం గురించి చెప్పుకోకపోతే.. మా ఆడబిడ్డలందరూ ఎదురు చూస్తున్నారు. ఖచ్చితంగా ప్రశ్నలు కూడా అడుగుతాను. కల్పన అనే అమ్మాయి పెళ్లి అప్పుడు గౌరవ కేసీఆర్ గారు చేశారు. నాకు సంతోషమేందంటే, ఈ సభాముఖంగా చెప్పడానికి ఆ కల్పనకు పుట్టిన కూతురు చంద్రకళ కూడా ఈరోజు కళ్యాణలక్ష్మీ పథకానికి అర్హురాలై ఆ డబ్బులు తీసుకున్నది. ఇంత అద్భుతమైన పథకం. దీనికి విపక్ష లేదు అధ్యక్షా. పేదవారే లక్ష్యంగా ఈ పథకం పని చేస్తోంది. దీంట్లో విపక్ష లేదు, కుల, మత భావాలు లేవు. అందరికీ కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తుంది ఈ పథకం. ఈరోజు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు సంబంధించిన వారి పిల్లలు ఈ పథకానికి అర్హులైనారు. భారతదేశంలోని మిగతా రాష్ట్రాల్లో చూసుకుంటే కొన్ని కులాలకే పరిమితం చేశారు. అక్కడ విపక్ష ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ మనసులో కావచ్చు, ఎటువంటి విపక్ష లేకుండా ఈ కళ్యాణలక్ష్మీ పథకం కొనసాగుతోంది.

10.50 ఉ. అదే విధంగా గౌరవ మంత్రి గారు సరియైన సమాధానం ఇవ్వడం జరిగింది ఎందుకంటే ఇంతమంది ఆడబిడ్డల పెళ్లిల్లు చేశారంటే అది గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీర్వచనం అని మేము భావిస్తున్నాము. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మంత్రి గారు ఇచ్చిన సమాధానానికి సంతృప్తి చెందుతూనే ప్రతిపక్షాలు ఎక్కడ కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంత మంచి పథకాలను మెచ్చుకున్న దాఖలాలు లేవు. ప్రతిపక్షం వారు ఎప్పుడు కూడా కోడి గుడ్డు మీద ఈకలు ఏరే ప్రయత్నం చేస్తారు. మంచి పథకం, మంచి జరిగిందని ఎప్పుడూ మెచ్చుకోలేదు. మా ప్రభుత్వం, మా మంత్రిగారు, మా అధికారులు చక్కగా పని చేస్తూ ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు.

చివరగా నాది ఒక రిక్వెస్ట్. మైనారీటి, బిసీలకు కొంచెం కళ్యాణలక్ష్మి డబ్బులు రావడానికి ఆలస్యమవుతుంది కాబట్టి వారు కళ్యాణలక్ష్మికి అప్లై చేసుకోగానే తొందరగా డబ్బులు వచ్చేలా చూడాలి. ఎస్సీ, ఎస్టీలకు వెంటనే వస్తున్నాయి మైనారిటి, బీసీలకు కూడా అదేవిధంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతూ ఇంకా వేరే లోపాలు ఏమీ లేవని తెలియజేస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు మా పేదింటి ఆడబిడ్డల కోసం ఈ "కళ్యాణలక్ష్మి పథకం" ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూన్నాను.

శ్రీమతి బానోతు హరిప్రియ :- అధ్యక్షా, గతంలో కంటే ఎక్కువగా దాదాపు 460 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో పెట్టుకొని 3.210కోట్ల రూపాయలు "కళ్యాణలక్ష్మి పథకానికి" పెట్టుకొని బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాము. ఇప్పుడే మంత్రి గారు అన్నారు. ఒక వ్యక్తి వ్యక్తిగతంగా ఒకరికి సహాయం చేయవచ్చు కాని స్వయంగా ప్రభుత్వమే, స్వయంగా ముఖ్యమంత్రిగారే 12 లక్షల 19వేల 45 పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు చేయడమనేది చాలా గొప్ప విశేషంగా చెప్పవచ్చు. అయితే ఆడబిడ్డల పెళ్లిళ్లు చేసే క్రమంలో మేము వారిని చాలా క్వశ్చన్‌లు అడిగి చూశాము వారు దానికి చాలా ఆనందంగా ఆనందబాష్పాలతో, సంతోషంగా ఒక మేనమామగా కేసిఆర్ గారు పెళ్లిళ్లు చేస్తున్నట్లుగా వారు చెప్పడం జరిగింది. ఇంకా వారు కోరుకునేది ఏంటంటే పెళ్లి రోజునే కళ్యాణలక్ష్మి చెక్కు అందజేస్తే బాగుంటుందని చాలా మంది అడగడం జరిగింది. అంతేకాకుండా ఎస్సి, ఎస్టి, బిసిలకు వర్తింప చేస్తూ బిలో పావర్టి అనే లైన్ తీసుకున్నాము, అయినప్పటికి కొంతమందికి రెండు ఎకరాల ల్యాండ్‌ను చూపిస్తూ రిజెక్ట్ చేయడం జరుగుతున్నది కాబట్టి బిలో పావర్టీ లెవల్‌ను ప్రామాణికంగా చేసుకొని ఈ కళ్యాణలక్ష్మి చెక్కులను ఆమోదింపచేయాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డిగారు, గౌరవ హరిప్రియ గారు ఈ సభా సమక్షంలో ఈ పథకాన్ని అభినందించినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాను. ప్రభుత్వం తరఫున ఆడబిడ్డలు అభినందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ గౌరవసభ్యురాళ్లే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఈ పథకాన్ని ఎస్సి,ఎస్టి,బిసి మైనారిటీ పేదలకు సంబంధించి ఈ గొప్ప పథకాన్ని ఆడబిడ్డలందరూ అభినందించారు. భారతదేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా ఏ రాష్ట్రం కూడా ఇంత గొప్ప పథకం ప్రవేశపెట్టలేదు. తెలంగాణలో పుట్టిన ప్రతి ఆడబిడ్డను తెలంగాణ ఆడబిడ్డగా భావించారు గౌరవ ముఖ్యమంత్రిగారు నిరు పేదలకు ఎక్కడా ఆర్థికమైన ఇబ్బంది కలగొద్దనే లక్ష్యంతో ఈ కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారు. భారతదేశంలో ఎక్కడా ఈ పథకాన్ని ప్రవేశపెట్టలేదు. సాయంత్రం పద్దుల మీద మాట్లాడేటపుడు మొత్తం క్లియర్‌గా చెపుతాను.

గౌరవ సభ్యురాళ్లు ఇద్దరు రెండు విషయాలను అడిగారు. హరిప్రియ గారు కళ్యాణలక్ష్మి పథకం లేటవుతుందని అడిగారు. లేటు ఎందుకు అవుతుందంటే మా గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన ఏంటంటే పెళ్లి రోజే కళ్యాణమండపంలోనే చెక్కు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యం. కాని చాలా మంది పెళ్లైన తరువాత అప్లై చేసుకుంటున్నారు అప్లై చేసుకున్న తరువాత కనీసం 15 రోజులు పడుతుంది

వెరిఫికేషన్ కోసం. కాబట్టి అందరిని రిక్వెస్ట్ చేస్తున్నాను. లగ్న పత్రిక పెట్టుకున్న రోజు అప్లై చేసుకోమని. అలా చేసుకుంటే పెళ్లి రోజే చెక్కు ఇవ్వడానికి మాప్రభుత్వం సిద్ధంగా ఉంది. మళ్లీ రిక్వెస్ట్ చేస్తున్నాను. లగ్నపత్రిక పెట్టుకున్న రోజే అప్లై చేసుకోండి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పెళ్లి రోజే మండపంలో చెక్కు అందచేస్తాము. లేటు అవుతుందని అంటున్నారు అది ఇంపాజిబుల్, వాళ్లు అప్లై చేసుకున్నాక వెరిఫికేషన్ చేసి ఇస్తున్నాము కాబట్టి లేటు చేయకుండా లబ్ధిదారులతో వారు అప్లై చేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ పథకం నిరుపేదలకు సంబంధించినది. గ్రామీణ ప్రాంతాలలో కాని పట్టణాలలో గాని లక్షా యాభై వేలకు మించి ఆదాయం ఉండకూడదు. రెండు లక్షల పైన ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తించదు. ఆ లోపు ఉన్నవారిని ఈ పథకానికి అంగీకరిస్తాము. వారిని మాత్రమే నిరు పేదలుగా చెప్పవచ్చు ఆదాయం ఎక్కువగా ఉంటే మాత్రం అంగీకరించే అవకాశం లేదు. ధన్యవాదాలు

రాష్ట్రంలో ఎకో - టూరిజం

ప్రశ్న నెం.1206 (06) సర్వశ్రీ గువ్వల బాలరాజు, బాల్కసుమన్, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు. గౌరవనీయులైన మద్యనిషేధం, ఆబ్కారీ, పర్యాటక మరియు సాంస్కృతికశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇందుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఏమిటి ;

ఇ) రాష్ట్రంలో ప్రతిపాదించిన ఎకో-టూరిజం సర్క్యూట్ల సంఖ్య ఎంత ;

ఈ) ఇప్పటి వరకు అభివృద్ధిపరిచిన ఎకో-టూరిజం పార్కుల సంఖ్య ఎంత ;

ఉ) వాటి వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన మద్యనిషేధం, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు (శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్) అ) అవునండీ.

ఆ) ఎకో టూరిజం సామర్థ్యాన్ని కలిగి ఉన్న ప్రదేశాలలో ఎకో- టూరిజం ప్రాజెక్టులను గుర్తిస్తున్నది.

ప్రభుత్వ సొంత బడ్జెట్ లేదా పిపిపి విధానం ద్వారా ఎకో-టూరిజం స్థలాలుగా ఈ ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి చర్యలను చేపట్టడమవుతున్నది.

ఈసంవత్సరం కాళేశ్వరం ఎకో -టూరిజం సర్క్యూట్ కోసం రూ.750.00కోట్లను ప్రభుత్వం కేటాయించింది.

ఎకో-టూరిజం స్థలాలను అభివృద్ధి చేయడంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను పెట్టుబడిగా పెడుతున్నది.

ఇ) రాష్ట్రంలో ఎకో-టూరిజం సర్క్యూట్‌ల క్రింద డెస్టినేషన్లను ప్రతిపాదించడమయింది.

1. ఎకో - వెల్నెస్ థీమ్‌తో మెగా టూరిజం డెస్టినేషన్‌గా వికారాబాద్ జిల్లా, అనంతగిరి అభివృద్ధి చేయడం.

2. మంచిర్యాల జిల్లా, ఎకో-టూరిజం జోన్‌గా కవ్వాల్ వన్యప్రాణుల అభయారణ్యం అభివృద్ధి.

3. మిడ్ మానేరు

4. అన్నపూర్ణ రిజర్వాయర్

5. అప్పర్ మానేరు

6. కాళేశ్వరం సర్క్యూట్

అ) మేడిగడ్డ బ్యారేజి (లక్ష్మీ బ్యారేజి)

ఆ) అన్నారం బ్యారేజి (సరస్వతి బ్యారేజి)

ఇ) సుందిళ్ల బ్యారేజి

ఈ) యెల్లంపల్లి రిజర్వాయర్

ఉ) కన్నెపల్లి పంపు హౌజ్ (లక్ష్మీ పంప్ హౌజ్)

ఊ) అన్నారం నీటి కాలువ (కన్నెపల్లి నుండి అన్నారం 14 కి.మీ. స్ట్రెచ్)

ఎ) కాళేశ్వరం దేవాలయ ప్రాంతం మున్నగునవి.

ఈ) రాష్ట్రంలో 18 ఎకో-టూరిజం ప్రదేశాల గమ్య స్థానాల అభివృద్ధి ఈ క్రింది విధంగా వున్నాయి.

1. సోమశిలా రిజర్వాయర్	
2. సింగోటం రిజర్వాయర్	
3. అక్క మహాదేవి గుహలు	
4. ఈగల పెంట (శ్రీశైలం)	
5. మన్ననూర్ (ఫరహాబాద్)	నాగర్‌కర్నూల్ జిలా
6.మల్లెలతీర్థం	
7. ఉమామహేశ్వరం దేవస్థానం	
8. లక్నవరం	
9. మేడారం	
10. తాడ్వాయి	ములుగు జిల్లా
11. మల్లూరు	
12. బోగత జలపాతం	
13. పాకాల	వరంగల్ జిల్లా
14. అలీసాగర్	నిజామాబాద్ జిల్లా
15. జోడేఘాట్ కొమురం భీం మెమోరియల్ పార్క్	కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా
	సిద్ధిపేట్ జిల్లా
16. కోమటి చెరువు, సిద్ధిపేట్	మంచిర్యాల్ జిలా
17. జన్నారం ఎకో పర్యాటక కేంద్రం	నిర్మల్ జిల్లా
18. కడెం రిజర్వాయర్	

శ్రీ గువ్వల బాలరాజు :- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మా నియోజకవర్గానికివచ్చి కొన్ని గెస్ట్‌హౌజ్‌లు ప్రారంభించడం జరిగింది. తద్వారా మా దగ్గర ఉన్న బంజార, ఆదివాసీలకు, యువతకు కొంత ఉపాధి లభించింది. అదేవిధంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను మాది నల్లమల్ల ఫారెస్ట్ . One of the largest tiger forests in Asia . అంత గొప్ప టైగర్‌లు ఉండే నల్లమల్లలో ప్రభుత్వం కనుక దృష్టి సారించి టూరిజం డిపార్ట్‌మెంట్ నుండి ఇకో-టూరిజంను డెవలప్ చేసే విధంగా డే సఫారీ టైగర్ ఫారెస్ట్ కాబట్టి నెట్ సఫారీని ప్రమోట్ చేయడం కష్టం కాబట్టి డే సఫారీని డెవలప్ చేసే విధంగా చేయలని కోరుతున్నాను.

గతంలో అక్కడ నక్సలిజం ఉండేది. ఆ సమయంలో అక్కడున్న గెస్ట్‌హౌజ్‌ను నక్సలెట్‌లు పేల్చి వేయడం జరిగింది. పేల్చివేసిన గెస్ట్‌హౌజ్ ప్లేస్‌లో ఇకో-టూరిజం డెవలప్ చేయాలని కోరుతున్నాను. ఇక్కడకు వచ్చే టూరిస్ట్‌లను ఆకర్షించే విధంగా కావలసిన పూర్తి స్థాయి జాగ్రత్తలు తీసుకొని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కనుక అనుమతించి టూరిజంను ప్రోత్సహించినట్లయితే వెనుకబడ్డ మా అచ్చంపేట నియోజకవర్గంలో మా యువతకు ఉపాధి దొరకడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఫరహాబాద్ వ్యూ పాయింట్ అని ఉంటుంది అక్కడినుండి చూసినట్లయితే కింద ఉన్న నా బల్మూరు మండలం, బాణాల, చెంచుగూడెం , వెంకటగిరి, గుడిబండ అదేవిధంగా రసూల్ చెరువు అని నిజాం కాలం నాటి చెరువు ఉంటుంది.

11.00 ఉ. ఈ చెరువును పునరుద్ధరించే కార్యక్రమాన్ని ఇరిగేషన్ డిపార్టుమెంటు చేపట్టింది. అక్కడ టూరిజమును ప్రోత్సహించేవిధంగా, కావలసిన చర్యలు తీసుకున్నట్లైతే మా దగ్గర యువతకు ఉపాధి మెరుగవడానికి ఆస్కారం ఉంటుదని నా అభిప్రాయం. మంత్రివర్యులు కూడా టూరిజం గెస్ట్ హౌసెస్ నిర్మించారు, ఆలయాలను అభివృద్ధి చేశారు. గతంలో ఎమ్మెల్సి కవితగారితో కలిసి మల్లెలతీర్థం ప్రాంతానికి వెళ్లి సందర్శించినప్పుడు అక్కడి ప్రజలు అడిగిన సందర్భంలో మల్లెలతీర్థంను అభివృద్ధి చేశారు.. అందుకు మంత్రిగారికి, రాష్ట్రప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ రమావత్ రవీంద్ర కుమార్:- అధ్యక్షా, దేవరకొండ నియోజకవర్గం నేరేడుగొమ్ము మండలానికి సంబంధించిన వెజ్రోగ్‌కాలనీ ప్రాంతంలో నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌తో సెలవు దినాలలో, ఇతర రోజులలో చాలా పెద్ద ఎత్తున టూరిస్టులు వస్తున్నారు. గతంలో మన ప్రభుత్వం ఎకో - టూరిజం ప్రభుత్వం పరంగా చేపడతామని మంజూరు చేసి

పనులు ఆగిపోవడం జరిగింది. ఇప్పుడు ఎవరో ప్రైవేటు వ్యకులకు ఇచ్చినట్లుగా తెలిసింది. దానిని దయచేసి ప్రభుత్వ పరంగా టేక్‌అప్ చేసి వెనుకబడ్డ దేవరకొండ ప్రాంతానికి గుర్తింపు తెచ్చే పద్ధతిలో ఆ టూరిజం స్పాట్‌ను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన సమాధానం విన్న తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం కొరకు బాగా చర్యలు తీసుకుంటుందనేది సుస్పష్టం. మా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఇప్పటికే కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఏరియాను బాగా డెవలప్ చేస్తున్నారు. ఇంకా రెండు, మూడు ఉన్నాయి. ప్రాణహిత వైల్డ్ లైఫ్ శాంక్చువరీని కూడా బాగా డెవలప్ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా మా చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో శివ్వారం దగ్గర క్రొకడైల్ వెల్ఫేర్ లెప్రసీ శాంక్చువరీ (మొసళ్ల అభయారణ్య కేంద్రము) బహుశా తెలంగాణ రాష్ట్రంలో అది ఒకటే ఉంది అనుకుంటా.. దానిని కూడా డెవలప్ చేయాలని నేను కోరుతున్నాను. మన రాష్ట్రం నుంచి శ్రీ జి.కిషన్‌రెడ్డిగారు కేంద్రంలో మంత్రిగా ఉన్నారు. కేంద్రం నుంచి ఎకో-టూరిజం డెవలప్‌మెంటుకు గానీ, టూరిజం డెవలప్‌మెంటుకు గానీ మనకు ఎంతమేర సహకారం అందుతుంది, కేంద్రప్రభుత్వ సహకారం ఉన్నదా, ఈ మంత్రిగారు రాష్ట్రంలో టూరిజం డెవలప్‌మెంటుకు సంబంధించి ఏమన్నా కృషిచేస్తున్నారా అనే అటువంటి వివరాలు వుంటే తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను. చివరిగా కాళేశ్వరం సర్క్యూట్ గురించి మంత్రిగారు వారి సమాధానంలో చెప్పారు. కాళేశ్వరం సర్క్యూట్‌లో రెండు భాగాలు ఉన్నాయి, మేడిగడ్డకు అటువైపు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పెద్దపల్లి జిల్లా వస్తుంది, ఇటువైపు మా మంచిర్యాల జిల్లా వస్తుంది. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి ఇటువైపు కూడా కాళేశ్వరం సర్క్యూట్ లో భాగంగా టూరిజం డెవలప్‌మెంటుకు సంబంధించి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ఏమన్నా ప్రతిపాదించారా? ప్రతిపాదిస్తే ఎన్ని కోట్లతో ఆ ప్రతిపాదనలు రాష్ట్రప్రభుత్వం ముందుకు తీసుకువెళుతుంది, సవివరంగా మంత్రిగారు తెలియజేస్తే బాగుంటుంది.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి :- అధ్యక్షా, వరంగల్ పూర్వపు జిల్లాలో ఎకో-టూరిజం స్పాట్ మా నర్సంపేట నియోజకవర్గం పాకాల అభయారణ్యంకు సంబంధించి గతంలో టూరిజం డిపార్టుమెంటు వారు వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టినప్పటికి కూడా ఫారెస్ట్ కో-ఆర్డినేషన్‌తో చాలామంది టూరిస్టులకు అసౌకర్యం కలుగుతోంది. ప్రత్యేకంగా ఎకో- టూరిజం ప్లాన్‌లో భాగంగా మా దగ్గర రామ్ సాగర్ ప్రాజెక్టు ప్రపోజ్ చేయడం ద్వారా చిత్తడి నేలల ప్రాంతంగా పాకాల ప్రాంతానికి ఎలిజిబిలిటీ వచ్చే అవకాశం ఉంది. దానికి తగు ప్రతిపాదనలు డిపార్టుమెంటు ద్వారా కేంద్రానికి పంపిస్తే ఈ రాష్ట్రంలో చిత్తడి నేలల ప్రాంతంగా మొట్టమొదటిగా రామ్ సాగర్, పాకాలకు గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. అదే కాకుండా ప్రత్యేకంగా ట్రెక్కింగ్ ఏర్పాట్లు కానీ, టూరిస్టులను ఆకర్షించేందుకు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇది వరకు మా దగ్గర నైట్ క్యాంప్ ఫైర్ సౌకర్యం ఉండేది, ఈ మధ్య కాలంలో పులి సంచరిస్తున్న ఆనవాళ్లు గుర్తించడంతో ఆ సౌకర్యాలు కూడా నిలిచిపోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు రామప్ప నుంచి పాకాలకు రూ.350 కోట్లు వెచ్చించి, గోదావరి జలాలను నింపేటటువంటి ప్రాజెక్టుకు చర్యలు చేపట్టడంతో, పాకాల సరస్సు నిండుకుండలా 365 రోజులూ ఉంటోంది.

Mr. SPEAKER :- Please conclude.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి :- పాకాల అతి స్వచ్ఛమైన మంచినీటి సరస్సు కాబట్టి దీనిపైన ఎక్కువ ఫోకస్ చేయాలని, డెవలప్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మిమ్మల్ని క్వశ్చన్ అడగమంటే సుదీర్ఘ ఉపన్యాసం ఇస్తున్నారు, దయచేసి సహకరించండి. క్వశ్చన్ అడగండి, సమయం మనకు సేవ్ అవుతుంది.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ آج سیادت کے بارے میں یہ سوال رکھا گیا ہے۔ شہر حیدرآباد میں خاص طور سے میرے حلقہ کاروان میں گولکنڈہ قلعہ اور سات گنبد ہیں۔ گولکنڈہ میں ایک بہت بڑا کوہ دوش ہے۔ اس کو ترقی دینے کے لئے میں نے کئی مرتبہ محکمہ سیاحت اور اے ایس آئی سے نمائندگی کی ہے۔ وہاں پر ہمارے منسٹر صاحب اور دیگر عہدیداروں نے آکر inspection کیا۔ آج گولکنڈہ قلعہ، سات گنبد اور کوہ دوش میں کافی سیاح آرہے ہیں۔ خاص طور پر جنت اور اتوار کو کم از کم میں تا پچیس ہزار سیاح یہاں آتے ہیں۔ ان سیاحوں کے لئے وہاں پر کسی قسم کی کوئی سہولت نہیں ہے۔ ان سب چیزوں کے لئے میں حکومت کو بتانا چاہتا ہوں۔ شکریہ۔

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు గువ్వల బాలరాజుగారు అడినటువంటి ప్రశ్న. ఈ ఫరహాబాద్ వ్యూ పాయింట్‌ను కూడా మేము సందర్శించాము. త్వరలోనే వారి సక్షమంలోనే తగిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తాము.

టైగర్ రిజర్వాయర్ గురించి మా ఫారెస్ట్ మినిస్టర్‌గారు కూడా ఒక ప్రపోజల్ పెట్టి, ప్రైమరీగా కొంత ప్రారంభించడం జరిగింది. ఇది హైదరాబాద్‌కు చాలా దగ్గరగా ఉంటుంది, చాలా టూరిస్టులకు అనువైన ప్రాంతం. గతంలో కూడా ఫారెస్ట్ డిపార్టుమెంట్ వాళ్లతో అనుసంధానం చేసుకుంటూ ఏర్పాటు చేశాము. జిన్నారంలో ఎట్ల అయితే చేశామో.. అదే విధంగా ఇక్కడ కూడా ఫారెస్ట్ డిపార్టుమెంట్ సహకారంతో సఫారీ రైడ్‌ని నల్లమల్ల అడవుల ప్రాంతంలో కూడా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చేస్తాము.

గౌరవ సభ్యులు రవీంద్ర కుమార్‌గారు అడినటువంటి ప్రశ్నకు వైజాగ్ కాలనీని ప్రైవేట్ వ్యక్తుల ద్వారా చేయిస్తున్నాము, దానిని ఖచ్చితంగా పరిశీలించి సంబంధింత డిపార్టుమెంటుతో సంప్రదించి ఎట్లా చేయగలమో ఒకసారి వెళ్లి చూసి, రవీంద్ర కుమార్‌గారు చెప్పిన విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

గౌరవ సభ్యులు బాల్కసుమన్‌గారు అడినటువంటి ప్రశ్న.. దాదాపు రూ.750 కోట్లు గౌరవ ముఖ్యమంత్రిగారు కేటాయించడం జరిగింది. గతంలో కూడా వారు అడగడం జరిగింది, వారి ప్రపోజల్స్‌ను మేము ఏర్పాటు చేశాము. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కడెం, ఆసిఫాబాద్, నిర్మల్, బాసర మొన్ననే నిర్మల్‌లో కూడా ఒక ప్రపోజల్ వచ్చింది. కేంద్రానికి కూడా మేము పంపిచడం జరిగింది. కేంద్రం నుంచి ఏమాత్రం కూడా స్పందన రాలేదు, రాకపోయినా గానీ గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి విషయంలో కేంద్రం సహకారం లేకపోయినా తెలంగాణ నిధులతో అనేక రకాలుగా అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఖచ్చితంగా ఈ సంవత్సరం వారి ప్రాంతానికి వెళ్లి చూసి, అన్ని ప్రపోజల్స్ సిద్ధం చేస్తాము. వారు అడిగారు, కేంద్రప్రభుత్వం నుండి ఏమైనా సహాయం అందుతుందా అని.. కేంద్రం నుంచి ఎటువంటి స్పందన లేదు. రామప్ప ఆలయానికి అంతర్జాతీయ గుర్తింపు రావడానికి గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చిన తర్వాతనే జరిగింది. ఇది మన సహకారంతోనే వచ్చింది. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం నుంచి రూ.62కోట్లు, భద్రాచలంకు రూ.42 కోట్లు ఇవ్వడం జరిగింది. రామప్ప టెంపుల్ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కాటేజస్, దేవాలయాలను అభివృద్ధి చేయడానికి దాదాపు రూ.50 కోట్లుతో ప్రపోజల్స్ తయారవుతున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం రూ.750 కోట్లలో మంచిర్యాల దగ్గర శ్రీపాద ప్రాజెక్టు ఇంకా అనేక ప్రపోజల్స్ ఉన్నాయి. వాటన్నింటిని త్వరలోనే తయారు చేసి.. ముఖ్యమంత్రిగారు కేంద్రం సహాయం లేకపోయినా రాబోయే రోజుల్లో టూరిజానికి ఎక్కువ ప్రధాన్యతను ఇచ్చి ఎంప్లాయిమెంటు జనరేట్ చేయవచ్చు. కెసిఆర్‌గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ ఖ్యాతిని కూడా నేచురల్‌గా ఉండేటటువంటివి అడవులు, జలపాతాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ప్రతి రిజర్వాయర్‌ను కూడా ఒక టూరిజం స్పాట్ చేయాలనే ఆలోచన మన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి ఉంది. గౌరవ సభ్యులు అడిగినవన్నింటినీ నోట్ చేసుకోవడం జరిగింది. అవన్నీ కూడా అనువైన ప్రాంతాలే, ఆ ప్రాంతాలన్నింటిలో టూరిజంను డెవలప్ చేయడానికి మేము ప్రపోజల్ సిద్ధం చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

11.10 ఉ. అదే విధంగా గౌరవ కౌసర్ మోయినుద్దీన్ గారు గోల్కొండ అభివృద్ధికి సంబంధించి అడిగారు. ఇప్పటికే కుతుబ్‌షాహీ టూంబ్స్ అభివృద్ధి

చేయడంలోభాగంగా ఇంకా పనులు జరుగుతున్నాయి. గోల్కొండను అభివృద్ధి చేయాలంటే కేంద్ర ప్రభుత్వం అనుమతులు కావాలి. కచ్చితంగా వారు అడిగిన ఆ లేక్‌ను మరియు మిగతా వాటన్నింటిని అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయి కాబట్టి త్వరలోనే ఆ ప్రతిపాదనలను పరిశీలించి గౌరవ సభ్యులకు కూడా తెలియపరుస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Once again I am requesting the Members herein after single supplementary. Now, Question No.1179 Minister for R & B.

సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయాలు

ప్రశ్న నెం .1179(7) సర్వశ్రీ ఆరూరి రమేష్, నడిపెల్లి దివాకర్‌రావు, శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు. గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఇప్పటివరకు పూర్తయిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలు ఎన్ని;

ఆ) ప్రస్తుతం మిగిలిన జిల్లా కార్యాలయాల సముదాయాల నిర్మాణం ఏ దశలో ఉన్నవి;

ఇ) ఈ సముదాయాలలో కల్పిస్తున్న సదుపాయాలు ఏమిటి;

ఈ) ఇందుకోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

ఉ) వాటి యొక్క జిల్లావారీ వివరాలు ఏమిటి?

గౌరవ రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి) అ) ఇప్పటివరకు 17 (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలు) పూర్తయ్యాయి

ఆ) అనుబంధం-ఎలో వివరాలను సభకు సమర్పించడమైనది.

ఇ) అనుబంధం-బిలో వివరాలను సభకు సమర్పించడమైనది.

ఈ) రాష్ట్రంలో చేపట్టిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాల మొత్తం వ్యయం రూ.1581.62 కోట్లు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలపై ఖర్చు చేసిన మొత్తం ఇప్పటివరకు రూ.1008.53 కోట్లు.

ఉ) అనుబంధం-సిలో వివరాలను సభకు సమర్పించడమైనది.

అనుబంధం-ఎ

ప్రశ్న నెం.1179 యొక్క 'బి' సమాధానం

ప్రస్తుతం మిగిలిన జిల్లా కార్యాలయాల సముదాయాల నిర్మాణ దశలు ఈ క్రింద పేర్కొనడమైనది ;

వరుస సంఖ్య	జిల్లా పేరు	పనుల స్థితి
1	జోగులాంబ-గద్వాల్	ప్రధాన భవన పనులు పూర్తయ్యాయి. ఎలక్ట్రికల్ పనులు, ల్యాండ్‌స్కేపింగ్, ఫర్నిచర్, ఎ.సి.లు మరియు లిఫ్ట్‌ల పనులు కొనసాగుతున్నాయి.
2	నాగర్‌కర్నూలు	ప్రధాన భవన పనులు పూర్తయ్యాయి. పెయింటింగ్, కిటికీలు, ద్వారాలు మరియు హెలిప్యాడ్ పనులు పురోగతిలో ఉన్నాయి. ఫర్నిచర్ పని చేపట్టవలసివుంది.
3	నిర్మల్	ప్రధాన భవన పనులు పూర్తయ్యాయి. నీటి సరఫరా & శానిటరీ ఫిక్చర్‌లు, అంతర్గత రోడ్లు, కాంపౌండువాల్, ల్యాండ్‌స్కేపింగ్ మరియు ఎలక్ట్రికల్ ఫిటింగ్‌ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఫర్నిచర్, అప్రోచ్ రోడ్డు (పంచాయతీ రాజ్ శాఖ) పనులు చేపట్టవలసి ఉంది.
4	కొమరం భీం ఆసిఫాబాద్	ప్రధాన భవన పనులు పూర్తయ్యాయి. పెయింటింగ్, ఎ.సి.లు, బాహ్య ప్యానళ్ళు, వీధి లైటింగ్, ఎలక్ట్రికల్ ఫిక్చర్లు, ఫర్నిచర్, హెలిప్యాడ్, హెచ్‌టి పనులు మరియు బి.టి. రోడ్లు పురోగతిలో వున్నాయి. లిఫ్ట్‌లు మరియు ల్యాండ్‌స్కేప్ పనులు చేపట్టవలసి ఉంది.
5	మెదక్	ప్రధాన భవన పనులు పూర్తయ్యాయి. ఐయో-ఎస్‌టిపి, ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్‌లు మరియు ఎలక్ట్రిఫికేషన్ పనులు, ఫ్లాగ్ పోస్ట్, ప్లంబింగ్ పనులు, అప్రోచ్ రోడ్డు, కాంపౌండ్ వాల్, సి.సి.రోడ్లు, సెంట్రల్ మీడియన్, ల్యాండ్ స్కేపింగ్, పార్కింగ్ అభివృద్ధి, ఫుట్‌పాత్‌లు,

		బాహ్య లైటింగ్ మరియు ఫర్నిచర్ పనులు పురోగతిలో వున్నాయి.
6	మంచిర్యాల	ప్రధాన భవన పనులు పూర్తయ్యాయి. అప్రోచ్ రోడ్డు, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్, ఎలక్ట్రికల్ వైరింగ్ & హెలిప్యాడ్ పురోగతిలో వున్నాయి. ల్యాండ్ స్కేప్, లిఫ్టులు, ఫౌంటెన్, ఫ్లాగ్ పోస్ట్, కాంపౌండ్‌వాల్ మరియు ఫర్నిచర్ పనులు చేపట్టవలసి వుంది.
7	సూర్యాపేట	ప్రధాన భవన పనులు పూర్తయ్యాయి. పెయింటింగ్, ప్లంబింగ్, అంతర్గత ఎలక్ట్రికల్ పనులు, హెలిప్యాడ్ మరియు రోడ్డు పనులు పురోగతిలో వున్నాయి. లిఫ్టులు, ఫర్నిచర్, కాంపౌండ్‌వాల్, ఫౌంటెన్ ఫ్లాగ్ పోస్ట్ మరియు ల్యాండ్ స్కేప్ పనులు చేపట్టవలసి వుంది.
8	జయశంకర్ భూపాలపల్లి	ప్రధాన భవన పనులు పూర్తయ్యాయి. ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్, పెయింటింగ్, బ్రిక్‌వర్క్, సీటి సరఫరా మరియు శానిటరీ మరియు ఎలక్ట్రికల్ పనులు పురోగతిలో ఉన్నాయి. లిఫ్టులు, ఫర్నిచర్, హెలిప్యాడ్, ఫ్లాగ్ పోస్ట్, అంతర్గత రోడ్లు, ల్యాండ్ స్కేప్ మరియు అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టవలసి ఉంది.
9	కరీంనగర్	బ్లాక్ ఎ – గ్రౌండ్ ఫ్లోర్ కాలమ్‌లు బ్లాక్ బి – బ్రిక్ వర్క్ బ్లాక్ సి – గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ బ్లాక్ డి – బ్రిక్ వర్క్ పురోగతిలో ఉన్నాయి.
10	నారాయణపేట్	పునాది త్రవ్వకాలు పురోగతిలో ఉన్నాయి.
11	ములుగు	పునాది త్రవ్వకాలు పురోగతిలో ఉన్నాయి.

ఇంకా పనులు ప్రారంభం కావలసినవి (1 నెం.)

వరుస సంఖ్య	జిల్లాల పేర్లు	పనుల స్థితి
1	ఆదిలాబాదు	తేదీ 06-02-2023 నాడు బిండర్లు స్వీకరించవలసివుంది.

అనుబంధం-బి

శాసనసభ ప్రశ్న నెం.1179 యొక్క 'సి' సమాధానం

సదరు కాంప్లెక్సులలో సమకూరుస్తున్న సదుపాయాలు :

వరుస సంఖ్య	రూములు / శాఖలు	గదుల సంఖ్య / ప్రాంతం
1	స్పీకర్ ఛాంబర్	1
2	స్పీకర్ ఛాంబర్ కోసం స్టాఫ్ రూమ్ & వెయిటింగ్ హాల్	1
3	కలెక్టరు ఛాంబర్	1
4	అదనపు కలెక్టరు ఛాంబర్స్	2
5	కలెక్టరేట్ స్టాఫ్ హాల్ - 20 మంది వ్యక్తులు	1
6	స్టాఫ్ హాల్	1
7	వెయిటింగ్ హాల్స్	2
8	పరిపాలనాధికారి & స్టాఫ్	1
9	మీటింగ్ కాన్ఫరెన్స్ హాల్ - 25 మంది వ్యక్తులు	1
10	మీటింగ్ హాల్ (జిఎఫ్) - 250 మంది వ్యక్తులు	1
11	కాన్ఫరెన్స్ హాల్ - 32 మంది వ్యక్తులు	1 ప్రతి ఒక్క ఫ్లోర్‌లో
12	బ్లాక్-ఎ హాల్ - 8 వర్క్ స్టేషన్స్	6
13	బ్లాక్-బి హాల్ - 12 వర్క్ స్టేషన్స్	5
14	బ్లాక్-సి హాల్ - 24 వర్క్ స్టేషన్స్	9
15	బ్లాక్-డి హాల్ - 36 వర్క్ స్టేషన్స్	3
16	బ్లాక్-ఇ హాల్ - 52 వర్క్ స్టేషన్స్	5
17	రిసార్ట్ రూమ్	1
18	లంచ్ / పాంట్రీ రూమ్	1 ప్రతి ఒక్క ఫ్లోర్‌లో
19	స్ట్రాంగ్ రూమ్	1
20	బ్రెక్	1
21	పబ్లిక్ టాయిలెట్స్ (పురుషులు & స్త్రీలు)	1 ప్రతి ఒక్క ఫ్లోర్‌లో
22	విజిటర్స్ టాయిలెట్స్ (పురుషులు & స్త్రీలు)	2 ప్రతి ఒక్క ఫ్లోర్‌లో
23	ప్రమాణాల ప్రకారం స్టోర్/ఎలక్ట్రికల్ మరియు సర్వర్ రూమ్	1 ప్రతిదానికి ఒకటి చొప్పున
24	హెలిప్యాడ్	1
25	గ్రాండ్ డబుల్ హైట్ ఎంట్రీ	1
26	సెంట్రల్ కోర్టుయార్డ్	16,500 చ.అడుగులు
27	ఫౌంటైన్	1
28	బారియర్ ఫ్రీ డిజైన్ (యాక్సెస్ & టాయిలెట్స్)	2 ప్రతి ఒక్క ఫ్లోర్‌లో
29	స్టేషనరీ & ప్రింట్ స్టోర్	1 ప్రతి ఒక్క ఫ్లోర్‌లో
30	లిఫ్టులు	4
31	స్టెయిర్‌కేస్ (ఎమర్జన్సీతో పాటు)	4
32	పబ్లిక్ ఈవెంట్స్ కోసం లాన్ ఏరియా	1.0 ఎకరా
33	డ్రైవర్ల రెస్ట్ రూమ్	1
34	10' వైడ్ కారిడార్స్	
35	అటెండర్లు & విజిటర్స్‌కు దాహంతో స్థలం	
36	పార్కింగ్	150 కార్లు (సుమారు)

అనుబంధం-సి

శాసనసభ ప్రశ్న నెం.1179 యొక్క 'ఇ' సమాధానం

జిల్లావారీగా వాటి వివరాలు :

వరుస సంఖ్య	జిల్లా పేరు	ఖర్చు వివరాలు (కోట్లలో)
(1)	సిర్సిల్	38.08
(2)	మంచిర్యాల	27.09
(3)	కొమరంభీం (ఆసిఫాబాద్)	42.57
(4)	ఖమ్మం	38.30
(5)	భద్రాద్రి-కొత్తగూడెం	38.47
(6)	పెద్దపల్లి	45.01
(7)	సిరిసిల్ల-రాజన్న	60.82
(8)	జగిత్యాల	47.66
(9)	జనగాం	54.99
(10)	వరంగల్ (పట్టణ)	51.88
(11)	జయశంకర్-భూపాలపల్లి	19.13
(12)	ములుగు	34.41
(13)	గద్వాల్-జోగులాంబ	34.00
(14)	నాగర్‌కర్నూల్	31.09
(15)	వనపర్తి	43.20
(16)	మహబూబ్‌నగర్	42.70
(17)	నిజామాబాద్	53.71
(18)	కామారెడ్డి	54.04
(19)	మెదక్	26.83
(20)	సిద్దిపేట	47.18
(21)	మేడ్చల్	37.18
(22)	రంగారెడ్డి (శంషాబాద్)	37.15
(23)	వికారాబాద్	37.44
(24)	భువనగిరి-యాదాద్రి	45.84
(25)	సూర్యాపేట	16.25
(26)	కరీంనగర్	3.25

శ్రీ ఆరూరి రమేష్ :- అధ్యక్షా, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా విధానాలను రూపొందించడం, ప్రజల ఆత్మను ఆవిష్కరించుకోవడమే నిజమైనపాలన అని నిరూపించే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం మేరకు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో సాధించిన, సాధిస్తున్న ప్రగతికి అనేక సాక్ష్యాలు మన కళ్లముందున్నాయి. తెలంగాణ ఆలోచన ఈరోజు యావత్ భారతదేశానికినిదర్శనంగా మారింది. మన రాష్ట్రంలో బ్రహ్మాండమైన కలెక్టరేట్ భవనాల నిర్మాణం జరుగుతున్న సందర్భంలో మాకు మాట్లాడే అవకాశం వచ్చింది. యావత్ దేశానికే మార్గదర్శకంగా నిలిచిన పరిపాలనా వికేంద్రీకరణనే ప్రజల నిజమైన వికాసమని మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పదే పదే చెబుతారు. ఈ క్రమంలోనే డా.బి.ఆర్.అంబేద్కర్ గారి ఆలోచనా విధానాలకు అనుగుణంగా 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా మార్చి ప్రజలకు పాలననందించే ఒక గొప్ప కార్యక్రమం చేయడం జరిగింది. అందుకే ఈరోజు గడప, గడపకు సంక్షేమం గాని గ్రామ, గ్రామానికి అభివృద్ధి గాని ఎలాంటి మధ్యవర్తిత్వం, దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయి.

MR.SPEAKER :- Ramesh Garu, please ask question. How many times I have requested you. You ask question only.

శ్రీ ఆరూరి రమేష్ :- 33 జిల్లాలలో నిర్మించిన జిల్లా సమీకృత భవనాల సంఖ్య ఎంత, ఇంకా ఎన్ని జిల్లాలలో కలెక్టరేట్‌లు నిర్మించాలి, మా పూర్వ వరంగల్ జిల్లాలో భాగంగా ఇప్పటివరకు జనగాం ప్రారంభమైంది, హన్మకొండ ప్రారంభమైంది, మహబూబాబాద్ ప్రారంభమైంది కానీ మా వరంగల్‌లో స్థలానికి సంబంధించి కొంత ఇబ్బంది ఉండేది, అది కూడా ఇప్పుడు క్లియర్ అయింది. కాబట్టి వెంటనే వరంగల్ జిల్లా కేంద్రంలో జిల్లా సమీకృత కార్యాలయం నిర్మించాలని కోరుతూ ఈరోజు ప్రారంభం చేసిన హన్మకొండ జిల్లా సమీకృత కార్యాలయం కావచ్చు లేదా జనగాం, మహబూబాబాద్‌లకు ఒక పర్యాటక కేంద్రంగా భావించి ప్రజలు, యువకులు, విద్యార్థులు వచ్చి చూసివెళ్లే విధంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు బ్రహ్మాండమైన భవనం నిర్మించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, చిన్న రాష్ట్రమైనా అనతి కాలంలోనే అనేక కొత్త ఆలోచనలతో ఈ రకమైన పరిపాలనను అందించిన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ మా వరంగల్ కలెక్టరేట్ భవన నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి చేస్తారనేది గౌరవ మంత్రిగారు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎం.పద్మా దేవేందర్ రెడ్డి :- అధ్యక్షా, ముందుగా మా మెదక్ జిల్లాను ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెండవది ఇందిరాగాంధీ గారు ప్రాతినిధ్యం వహించిన మెదక్ కూడా గతంలో జిల్లా కాలేదు కాని గౌరవ కేసీఆర్ గారు మాత్రం మెదక్‌ను జిల్లాగా ఏర్పాటు చేసినందుకు వారికి మా జిల్లా వాసుల తరపున మేమందరం రుణపడి ఉంటాం. 17 సమీకృత కలెక్టరేట్‌లను పూర్తి చేశామని, ఇంకా 12 పెండింగులో ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. ఆ పెండింగులో ఉన్న కలెక్టరేట్ భవనాలలో మా మెదక్ జిల్లా కలెక్టరేట్ భవనం కూడా ఉన్నది. ఈ మధ్యనే అప్రోచ్ రోడ్డుకు, కాంపౌండుకు 9 కోట్ల రూపాయలు కావాలని అడిగితే వారు వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పనులు త్వరితగతిన జరుగుతున్నాయని మంత్రిగారు చెప్పారు. పెండింగులో ఉన్న సమీకృత భవన సముదాయాలు ఏవైతే ఉన్నాయో వాటి గురించి సంబంధిత అధికారులతో ఒక రెవ్యూను ఏర్పాటుచేస్తే వాటిని మార్చి మాసం లోపల పూర్తి చేసుకునే అవకాశమున్నందున అధికారులతో ఒకరెవ్యూను ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు జిల్లాలలో అధికారులంతా ఒకే గొడుగు కింద ఉంటే ఆ జిల్లా ప్రజలు పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చినప్పుడు ఒకే దగ్గరికెళ్లి అన్ని పనులను చేసుకోవడానికి వీలుండాలి, అట్లాగే కలెక్టర్ గారికి కూడా అన్ని విభాగాల

అధిపతులు వారికి అందుబాటులో ఉంటే పరిపాలనా సౌలభ్యం బాగుంటుందనే ఉద్దేశంతో ఒక వినూత్నమైన విధానంగా ఈ సమీకృత కలెక్టరేట్ భవనాలను నిర్మించడం జరుగుతున్నది. ఆరూరి రమేష్ గారు నేను చెప్పే సమాధానంలో సగం వారే చెప్పారు. 19 ఎకరాల నుంచి 54 ఎకరాల వరకు ఒక్కొక్క కలెక్టరేట్‌కు జాగ తీసుకోవడం జరిగింది. 1 లక్షా 20వేల స్క్వేర్ ఫీట్ నుంచి 1 లక్షా 50వేల స్క్వేర్‌ఫీట్ వరకు బిల్టప్ ఏరియా ఉంటుంది. ఒక్కొక్క కలెక్టరేట్ భవన నిర్మాణానికి 40 నుంచి 50 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. ఇందులో అన్ని రకాల అధికారులు ఒక దగ్గర ఉండటమే కాకుండా ముఖ్యమంత్రిగారు ప్రత్యేక దృష్టి పెట్టి దీంట్లో ఒక స్టేట్ ఛాంబర్‌ను ఏర్పాటు చేయించారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏ మంత్రి అయినా, అధికారులైనా ఆ జిల్లాకు వెళితే ఆ కలెక్టరేట్‌లోని వారి ఛాంబర్‌లోనే రెవ్యూ పెట్టుకునే విధంగా ఒక స్టేట్ ఛాంబర్‌ను ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు డిజైన్ చేయించారు, అది ఇంకా మంచి ఫలితాలను ఇస్తున్నది. ఈ మధ్యనే ఖమ్మం జిల్లా కలెక్టరేట్ భవనం ఇనాగ్యురేషన్‌కి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి మాన్, కేరళ ముఖ్యమంత్రి విజయన్ గార్లను ఆహ్వానిస్తే వారు ఆ భవనాన్ని చూసి చాలా ఆశ్చర్యపోవడమే కాకుండా మా దగ్గర స్టేట్ సెక్రటేరియట్ కూడా ఇంత గొప్పగా లేదు, మీరు చాలా గొప్పగా డిజైన్‌చేసి చాలా మంచిగా కట్టించారు, దీనిని మేం కూడా ఇంప్లిమెంటు చేసుకుంటామనే రీతిలో వారు మాట్లాడటం జరిగింది. మొత్తం 29 కలెక్టరేట్లకు గాను 1581 కోట్ల రూపాయలను మంజూరు చేసుకున్నాం, ఇప్పటికే 1050 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం కూడా జరిగింది. అట్లాగే ఇప్పటివరకు 17 కలెక్టరేట్ భవనాలను పూర్తి చేయగా ఇంకొక 11 భవనాలు లెన్‌లో ఉన్నాయి. సభ్యులు రమేష్ గారు అడిగినట్లుగా వరంగల్‌లో మొదట ఆజంజాహీ భూమిని కలెక్టరేట్ నిర్మాణానికి ఎంచుకోవడం జరిగింది. అది మొత్తం 25 ఎకరాలుగా ఉన్న దాంట్లో 6 ఎకరాల భూమి డిస్‌ప్యూట్‌లో ఉన్నది. ఆజంజాహీ ఎక్స్ ఎంప్లాయీస్ ఎవరైతే ఉన్నారో ఆ భూమిని వారికే ప్లాట్ల రూపంలో ఇవ్వాలని వారు కోర్టుకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంలో అక్కడి కలెక్టర్ గారు మరియు వారి జిల్లా యంత్రాంగం వారితో మాట్లాడి వారికి ప్రత్యామ్నాయ భూమిని చూపించి కోర్టులో పెండింగు ఉన్న సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ఉద్యోగులు కూడా ప్రత్యామ్నాయ భూమిని కేటాయిస్తామని చెబితే దానికి వారు ఒప్పుకున్నారు. కాబట్టి సమస్య తొందరలోనే పరిష్కారమవుతుందని భావిస్తున్నాను. వరంగల్ ఐడిఓసికి ఇప్పటికే 68 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. తొందరలోనే అక్కడ కూడా పనులు ప్రారంభమవుతాయని తమరి ద్వారా ఆరూరి రమేష్‌గారికి మనవి చేస్తున్నాను.

అలాగే పద్మా దేవేందర్‌రెడ్డి గారు కూడా మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని కలెక్టరేట్ భవనాన్ని కూడా తొందరలోనే పూర్తి చేయాలని కోరారు. పూర్తి కావడానికి పనులు కూడా దగ్గర పడ్డాయి. తప్పనిసరిగా మార్చి మాసం లోపలే మెదక్ ఐడిఓసిని కూడా పూర్తి చేసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా సభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డి గారికి మనవి చేస్తున్నాను.అధికారులతో ఒక రెవ్యూ మీటింగును ఏర్పాటు చేయాలని వారు కోరిన విధంగా తప్పకుండా గౌరవ ఎమ్మెల్యే గారి సమక్షంలో సంబంధిత అధికారులతో రెవ్యూ మీటింగును ఏర్పాటుచేసి ఆ పనులు తొందరలోనే పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోబడతాయని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

11.20 ఉ. ప్రపంచ ఆర్థిక వేదిక-2023

ప్రశ్న నెం.1202 (08) సర్వశ్రీ సైదిరెడ్డి శానంపూడి, కె.పి. వివేకానంద్, గువ్వల బాలరాజు, బిగాల గణేష్, ఎం.ఎల్.ఏ.లు., గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) స్విట్జర్లాండ్‌లోని దావోస్ వద్ద ఇటీవలే జరిగిన 2023 ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ ప్రభుత్వం భారీ పెట్టుబడులను ఆకర్షించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, రాష్ట్రంలో వివిధ సెక్టార్లలో పెట్టుబడులు పెట్టబోయే నిధుల పరిమాణం ఎంత ;

ఇ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ల (ప్రమోషన్స్) శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు)

అ) అవునండీ.

ఆ) తెలంగాణలో మొత్తం మీద డాటా సెంటర్లు, లైఫ్ సెన్సెస్, బ్యాటరీల తయారీ, ఎఫ్ఎంసిజి, జిసిసిలు వంటి అన్ని సెక్టార్లలో దాదాపు రూ.21,400కోట్ల విలువగల పెట్టుబడులను తెలంగాణ ఆకర్షించింది.

సి) 2023లో దావోస్ సందర్శన సమయంలో ఆకర్షించిన తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల వివరాలు క్రింది విధంగా వున్నాయి :

వరుస సంఖ్య	కంపెనీ పేరు	పెట్టుబడి రకం	పెట్టుబడి మొత్తం (రూ.కోట్లలో)
1	అలాక్స్ అడ్వాన్స్ మెటీరియల్స్	బ్యాటరీ తయారీ యూనిట్	750
2	మైక్రోసాఫ్ట్	డాటా సెంటర్	16000
3	వెబ్ పిటి	జిసిసి	150
4	యూరోఫిన్స్	ఫార్మా క్యాంపస్	1000
5	భారతీ ఎయిర్‌టెల్	నెక్స్ట్రా డాటా సెంటర్	2000
6	పెప్సీకో	జిసిసి విస్తరణ	1500 (దాదాపు)
7	ఇన్స్పైర్ బ్రాండ్స్	జిసిసి	
8	అపోలో టైర్స్	డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్	
మొత్తం పెట్టుబడి			21,400

ప్రపంచ వ్యాప్త కంపెనీల నుండి ఈ పెట్టుబడులకు అదనంగా, హైదరాబాద్‌లో ఆరోగ్య సంరక్షణ, లైఫ్ సైన్సెస్‌పై దృష్టి సారిస్తూ నాల్గవ పారిశ్రామిక విప్లవం కోసం ఒక కేంద్రాన్ని ప్రపంచ ఆర్థిక వేదిక ఏర్పాటు చేస్తుంది. ఈ కేంద్రం భారతదేశంలో సరికొత్త సాంకేతికతల అభివృద్ధి, స్వీకరణను సులభతరం చేయడంతోపాటు ముందుకు తీసుకువెళుతుంది, వేగవంతం చేస్తుంది.

శ్రీ శానంపూడి సైదిరెడ్డి :- అధ్యక్షా, దావోస్ ప్రస్తావన తీసుకుంటే, తెలంగాణకి పెట్టుబడులు వెల్లువగా వస్తున్నాయి. పెట్టుబడి రావడం అంటే, అదే వస్తుందిలే అనే ధోరణి ఉంది జనాలకి. ఇంతకుముందు World Economic Forumకి వెళ్తున్నారంటే, విజినరీ లీడర్స్ అని, లీడర్‌షిప్ అని అదో పెద్ద న్యూస్‌గా వస్తుండేది. కానీ, గత మూడు సంవత్సరాల నుండి ఆ World Economic Forumకి ఇండియాకే ఒక ఫేస్ అయ్యారు మన ఐటి శాఖా మాత్యులు. దాంట్లో భాగంగా లక్షలాది కోట్ల రూపాయలు 2014 నుండి 2022 వరకు దాదాపు నాలుగు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకురావడం గానీ, 22 లక్షల మందికి ఉద్యోగాల కల్పనలో గానీ చాలా మేజర్ పార్ట్ ఈ శాఖ నిర్వహిస్తుంది. ఇప్పటిదాకా మనం అనుకున్నది ఏమిటంటే, ఎవరు చెప్పినా ప్రతి ఒక్కటి కూడా. ఒక టీ షాప్ పెట్టాలంటే కూడా ఇది నడుస్తుందా, నడవదా, సెంటర్ ఎట్లా ఉంది, ఏమి చేయాలా, ఏమి కావాలా అని ఆలోచిస్తాం. కానీ, ఈరోజు పెద్ద, పెద్ద కంపెనీలు ఆ కంపెనీలు రావాలంటే ఏమి చేయాలి? ఈరోజు ఈ పెట్టుబడులలో కొన్ని వేల కోట్ల రూపాయలతో డాటా సెంటర్స్ అమెజాన్ గానీ, మెక్రోసాఫ్ట్ లాంటివన్నీ ఈరోజు వస్తున్నాయి. అయితే, ఆరు సంవత్సరాల ముందే డాటా సెంటర్స్ పాలసీలు, ఐటి పాలసీలు పెట్టడం జరిగింది. ఇవన్నీ మన విజినరీ నాయకత్వానికి, ఆలోచనకు ఇది నిదర్శనం. 2014 నుండి ఇప్పటివరకు ఇన్ని లక్షల కోట్ల రూపాయలు వచ్చాయి. అంటే, మనం ఒక ఎకో సిస్టమ్‌ను క్రియేట్ చేశాం. ఇంతకు ముందు సి.పి. గుర్నాని అని మహేంద్ర సిఈఒ గారు చెప్పారు. ఎక్కడో మధ్యప్రదేశ్‌లో పుట్టిన ఆయన దావోస్‌కి వెళ్లినప్పుడు సెంటర్ పెవీలియన్ దగ్గర ఫోటో తీసుకొని I am from Telangana అని పెట్టారంటే, మన ఐటి డిపార్ట్‌మెంట్‌కి నిజంగా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు యువత తరపున ఒక యువ నేత నాయకుడిగా ఉంటే, ఈరోజు మన రాష్ట్రానికి ఏమి చేయగలుగుతాం. ఈదేశం పేర్లు మేకిన్ ఇండియా అని పెట్టుకున్నా ఏ మాత్రం పెట్టుబడులను ఆకర్శించకుండా disinvestment అని పెట్టుబడుల ఉపసంహరించుకొని కొత్త, కొత్త శాఖలను వాళ్లు పెట్టుకుంటే, మనం లక్షలాది కోట్లను ఆకర్షిస్తున్నాం.

కాబట్టి, మంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, వీటన్నింటితోపాటు మా యువత తరపున యువత ఆకాంక్షలు నెరవేరే విధంగా పని చేస్తున్న మంత్రివర్యులకు, వారి డిపార్ట్‌మెంట్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇప్పటిదాకా దావోస్‌లో వచ్చిన పెట్టుబడులు, దాని కంపెనీలు, ఆ డేటా సెంటర్ పాలసీలు మొదలు ప్రారంభించినప్పుడు చాలామంది నవ్వారు. కానీ, ఈరోజు అవ్వే పాలసీలు అమెజాన్, మెక్రోసాఫ్ట్ లాంటి కంపెనీలు outside of America ఇంతపెద్ద కంపెనీలు పెట్టింది ఒక్క తెలంగాణలోనే. వాటన్నింటి గురించి వివరంగా తెలియజేయాలని కోరుతున్నాను. పెట్టుబడులు రావడానికి ఈ అవకాశాలు క్రియేట్ చేస్తున్నందుకు మరొక్కసారి వారిని అభినందిస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ భట్టి విక్రమార్క:- (మైకు లేకుండా..... సార్..... సార్....)

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, రేపు పద్దుల మీద ఎలాగూ చర్చ ఉంది. ఎందుకంటే, information technology and industries మీద భట్టి గారు వివరంగా మాట్లాడుతారు. వారు ఎలాగూ బాగా మాట్లాడుతారు. రేపు ఎట్లాగూ మాట్లాడనివ్వండి. తప్పకుండా అప్పుడు సవివరంగా చెబుతాం. ప్రశ్నోత్తరాల సమయం కాబట్టి ప్రశ్న, ఉత్తరం రెండే ఉండాలని తమరే చెప్పారు. ప్రశ్న సభ్యుడు అడిగాడు, ఉత్తరం నేను చెబుతాను.

అధ్యక్షా, దావోస్ గురించి, world economic forum గురించి అడిగారు. నిజానికి ఒక రకంగా మన ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలకు ఇదొక నంకేతంగా చెప్పవచ్చు. ఈరోజు భారతదేశంలో 28 రాష్ట్రాలుంటే, ఆ 28 రాష్ట్రాలకు గానూ తెలంగాణ తన ప్రత్యేకతను చాటుకుంటూ ప్రపంచ ఆర్థిక

వేదికలో, world economic forum లో చాలా చక్కగా తన ఫర్‌ఫార్మెన్స్‌ను కనబరుస్తూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్న మాట వాస్తవం. కేవలం ఈ క్రెడిట్ అంతా కూడా గౌరవ పెద్దలు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారికే దక్కుతుందన్న మాట నేను ఈ సందర్భంగా హృదయపూర్వకంగా సభ్యులకి అదేవిధంగా తమరిద్వారా ప్రజలకి తెలియజేస్తున్నాను.

ఎందుకంటే, Innovation, Infrastructure, Inclusive growth అనే ఒక కొత్త రకమైన విధానాన్ని తీసుకువచ్చి సరిపాలనా సంస్కరణలు, అవినీతి రహితంగా పరిపాలనా అనుమతులివ్వడం. తద్వారా ఇంత పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్శించడానికి అవకాశం లభించింది. మొన్న ఈ జనవరి మాసంలో రూ.21,400కోట్ల అంగీకారాలు చేసుకోవడం జరిగింది. దాంతోపాటు ఇప్పటివరకు ఐదుసార్లు గనుక చూసినట్లయితే మరొక రూ.30,000కోట్లు. మొత్తంగా చూసినట్లయితే రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు దాదాపు 47 Billion Dollors. అంటే 47 Billion Dollors investments ని ప్రైవేట్ పెట్టుబడుల ద్వారా, టిఎస్ఐపాస్ ద్వారా ఆకర్శించగలిగాం. రేపు సావధానంగా, పద్దుల సందర్భంగా అన్ని కూడా వివరంగా చెబుతాను. మరొక్కసారి గౌరవ సభ్యులకి, తమరికి ధన్యవాదాలు.

గనుల రాబడిలో పెరుగుదల

ప్రశ్న నెం.1177 (09) సర్వశ్రీ బాల్క సమన్, కోరుకంటి చందర్, రోహిత్ రెడ్డి, బిగాల గణేష్, ఎం.ఎల్.ఏ.లు., గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గనుల త్రవ్వక కార్యకలాపాల ద్వారా ప్రభుత్వ ఖజానాకి ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ;

ఆ) ఆ వివరాలేమిటి ;

ఇ) ప్రభుత్వ చర్యల మూలంగా, గనుల ఆదాయంలో గణనీయమైన పెరుగుదలను సాధించిన విషయం వాస్తవమేనా ;

ఈ) అయితే, సంవత్సరం వారీగా ఆ వివరాలేమిటి?

(గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున) గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, వాణిజ్య, సమాచార సాంకేతిక విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి(శ్రీ కె. తారక రామారావు)

అ) అవునండీ.

ఆ) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత చిన్నతరహా ఖనిజాల ద్వారా రాష్ట్ర ఖజానాకి ఆదాయాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం విధాన చొరవను తీసుకువచ్చింది

1. 2014, కొత్త ఇసుక గనుల త్రవ్వక విధానాన్ని ప్రవేశపెట్టడమయింది.

2. సీనరేజి ఫీజు, డెడ్‌రెంట్‌ను సవరించడం.

3. దరఖాస్తు రుసుంను పెంచడం.

4. పర్మిట్ ఫీజును విధించడం.

5. బదిలీ ఫీజును విధించడం.

6. పునరుద్ధరణ ఫీజును విధించడం.

7. ప్రస్తుత లీజులపై సెక్యూరిటీ డిపాజిట్‌ను విధించడం.

8. అంగీకార పత్రం (ఎల్ఓఐ) ఫీజును విధించడం.

9. చిన్నతరహా ఖనిజాల వేలాన్ని ప్రవేశపెట్టడం.

10. వేలం కాకుండా పట్టా భూములలో చిన్నతరహా ఖనిజాల రాయితీల గ్రాంటు కోసం కార్యవిధానం.

ఇ) అవునండీ.

ఈ)

వరుస సంఖ్య	సంవత్సరం	ఖనిజ ఆదాయ వసూళ్ళు (రూ. కోట్లలో)
1.	2014-15	1968.26
2.	2015-16	2369.71
3.	2016-17	3169.70
4.	2017-18	3704.38
5.	2018-19	4848.85
6.	2019-20	3609.77
7.	2020-21	3612.62
8.	2021-22	2381.55
9.	2022-23 (జనవరి, 2023 వరకు)	7008.17

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, రాష్ట్రానికి వచ్చిన గనుల ఆదాయంలో విపరీతంగా పెరుగుదల ఉందని మంత్రి గారు చెప్పారు, చాలా సంతోషం. తమరిద్వారా మంత్రివర్యులను మూడు ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నాను. ఒకటి – ఇసుకకు సంబంధించి రాష్ట్రంలో ప్రజానీకం కొన్ని, కొన్ని చోట్ల కొంత ఇబ్బంది పడుతున్నారు. స్థానికంగా పట్టా ఉన్నవాళ్లకి తొందరగా అనుమతులిచ్చి, ఇసుకను సాధ్యమైనంత మేర సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేవిధంగా District Level Committees(DLC)లో చర్చించి ఆ పాలసీని కొంత సింప్లిఫై చేసేందుకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. టిఎస్ఎండిసి ద్వారా జరిగే అమ్మకాల ద్వారా సామాన్య ప్రజానీకానికి ఎక్కువ మొత్తంలో రీచ్ కావడం లేదు. కాబట్టి, దానిని వీలైనంతమేర జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన సబ్జెక్టును సింప్లిఫై చేసి వీలైనంత ఎక్కువ మేర ఇసుకను సామాన్య జనానికి, ప్రభుత్వ అవసరాలకు అందుబాటులో ఉంచేట్లుగా చొరవ తీసుకోవాలని తమరిద్వారా కోరుతూ, దానికి సంబంధించి ప్రభుత్వం వద్ద ఏదైనా యాక్షన్ ప్లాన్ ఉందా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

రెండవది గనులకు సంబంధించి మన రాష్ట్రంలో

11.30 ఉ. సింగరేణి చాలా ప్రముఖమైనటువంటి సంస్థ. నేను ఆ కోల్ బెల్ట్ ఏరియా నుంచే వస్తున్నాను. సింగరేణిలో ఒకనాలుగు బొగ్గు బావులని కేంద్ర ప్రభుత్వం ఆక్షన్‌కు పెట్టింది. దానికి సంబంధించిన సర్వే యాక్టివిటీ పై సింగరేణి సంస్థ ఇప్పటికే కొంత డబ్బు ఖర్చు పెట్టినట్టుగా తెలుస్తుంది. అయినప్పటికీ కేంద్రం వేలానికి పెట్టడం, సింగరేణిని ప్రైవేటు వాళ్ళకి అప్పజెప్పడం లాంటి కార్యక్రమాలు నడుస్తున్నట్టు తెలుస్తుంది. ఈ కుట్ర నుంచి సింగరేణిని కాపాడటానికి రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలేంటని తమరి ద్వారా అడుగుతున్నాను.

మూడవది బయ్యారం ఫ్యాక్టరీ – ఎ.పి రీఆర్గనైజేషన్ యాక్టు ప్రకారం బయ్యారంలో కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారం పెట్టాలి. తొమ్మిది సంవత్సరాలు గడిచిపోయింది, ఇప్పటివరకు వాళ్ళు పెట్టలేదు. ఇంకో సంవత్సరం అయితే కేంద్ర ప్రభుత్వం గడువు కూడా అయిపోతుంది. కాబట్టి ఇప్పటినుంచి కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికి, బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలేంటి? ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రానట్టయితే, రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రత్యామ్నాయ యాక్షన్ ఉందా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. థాంక్యూ.

శ్రీ కె.తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బాల్క సుమన్ గారు మూడు విషయాలు ప్రస్తావించారు. అందులో మొదటది ఇసుక పాలసీని సులభతరం చేసి గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ళు కట్టుకునేవారికి గానీ, ఇతరత్రా కార్యకలాపాలకు గానీ వెసులుబాటు కలిగించాలని చెప్పారు. వాస్తవానికి గౌరవ సభ్యులు గుర్తించాలి, గ్రామస్థాయిలో అవసరాలు ఏమైతే ఉన్నాయో వాటి అనుమతులను జిల్లా స్థాయిల్లోనే ఇస్తున్నాము. అయితే వీటిని 1st, 2nd, 3rd order streams అంటారు. ఈ మూడిటికి కూడా జిల్లా

స్థాయిల్లోనే వారు చెప్పినట్టుగానే ఇస్తున్నాము. ఎక్కడన్నా చిన్న చిన్న లోపాలు ఉన్నట్టయితే, ఆ జిల్లా కలెక్టర్లకు సూచనలు చేస్తాము, చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నట్టయితే వాటిని సవరిస్తాము. అయితే వారు గుర్తించాల్సింది ఏంటంటే నిజానికి మన ఇసుక పాలసీ ద్వారా గతంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు 2004 నుంచి 2014 సం.వరకు, 10 సంవత్సరాలలో ఇసుకమీద అనాడు మొత్తం రాష్ట్రానికి వచ్చిన అదాయం రూ.39 కోట్ల 40 లక్షలు. అంటే సంవత్సరానికి నాలుగు కోట్లు కూడా రాలేదు. కానీ ఇప్పుడు యావరేజ్‌గా సంవత్సరానికి 800 కోట్లు ఆదాయం వస్తుందని గౌరవ సభ్యులు గుర్తించాలి. సరే గతంలో ఆదాయం ఎక్కడ పోయిందో, ఎవరేమి చేసుకున్నారో నేను దాని జోలికి పోను. నేనేమీ అనలేదు, ఎందుకు మీరు అప్పుడే (కాంగ్రెసు సభ్యులను ఉద్దేశించి).. గుమ్మడికాయల దొంగ అనే సామెత ఉన్నట్టుంది., నేనేమీ అననే అనలేదు, అప్పుడే మీరు ఆవేశపడితే ఎట్లా సార్. ఇసుక పాలసీని సులభతరం చేయడం వల్ల ఖజానాకీ డబ్బులు వస్తున్నాయి. దానితోపాటూ మన పాలసీని స్టడీ చేయడానికి పక్క రాష్ట్రం వారుకూడా వచ్చి మీ ఇసుక పాలసీ చాలా అత్యుత్తమంగా ఉంది దాన్ని మేము కూడా అడాప్ట్ చేసుకుంటామని ఆంధ్రప్రదేశ్ నుంచి ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన పాలసీ కాపీని తీసుకుని వెళ్ళి వారుకూడా అమలు చేస్తున్నారు.

సింగరేణి విషయంలో we are extremely concerned Sir, ఖచ్చితంగా సింగరేణి బొగ్గు గనుల విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రధాన మంత్రికి, అదేవిధంగా కేంద్ర మంత్రులకు కూడా ఉత్తరం రాశారు. ఉత్తరం రాసి, సింగరేణిలో ఉండే నాలుగు బొగ్గు గనులను ఏ రకంగా అయితే గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు నామినేషన్ పద్ధతిలో అక్కడ గనులను అలాట్ చేసినారో, అదే పద్ధతిలో మాకు కూడా ఇవ్వండి, మా సింగరేణి సంస్థలో మీవాటా కూడా ఉంది, మాది 51%, మీది 49%, ఖచ్చితంగా ఇవ్వండి అని కోరాము. కానీ కేంద్రప్రభుత్వం నిష్క్రియాపరత్వం వల్ల, వాళ్ళ వివక్ష వల్ల ఈరోజు ఆ నాలుగు బొగ్గు గనులను కూడా ఆక్షన్ పెడతాము, వేలంపాటలో మీరు కూడా పాల్గొనండని చాలా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. గౌరవ సభ్యులు బాల్క సుమన్‌గారు చెప్పింది వాస్తవం సార్. కుట్రపూరితంగా కేంద్ర ప్రభుత్వం సింగరేణిని కూడా సిక్ యూనిట్‌గా చేసి తన అనుయాయులకు, అస్మదీయులకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే సింగరేణికి కూడా గనుల కేటాయింపు లేకుండా చేసే ఒక కుట్ర చేసేట్టుగా మేము భావిస్తున్నాము. సింగరేణి కార్మికులందరికీ శాసనసభా వేదికగా ప్రభుత్వం తరపున మాటిస్తున్నాము. తప్పకుండా అవసరమైతే ఎంతదూరమైనా పోతాము, ఎవరితోనైనా పోరాటం చేస్తాము కానీ సింగరేణిని ప్రయివేటుపరం చేయాలనే కేంద్ర ప్రభుత్వ, బిజెపి కుట్రను ఛేదిస్తాం, తిప్పికొడతాం మొత్తం అవసరమైతే కార్మికులను కలుపుకొని, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ఉద్యమానికి కూడా శ్రీకారం చుడతాము. ఎందుకంటే ఉద్యమం నుంచి వచ్చిన సంస్థ మేము, ఉద్యమంలోనుంచే రాష్ట్రాన్ని సాధించుకున్నాము. కాబట్టి తప్పకుండా మాకు మా నాయకుడు కేసీఆర్ గారి వ్యూహం పైన ఆయన విశ్వసనీయత పైన కార్మికులకు కూడా నమ్మకం ఉంది. కాబట్టి తప్పకుండా ఆ విషయంలో వారు అనుమానపడేది ఏదీ లేదు. ప్రభుత్వం కమిటెడ్‌గా ఈ ప్రయత్నం నిర్విరామంగా చేస్తది., అనుమానం అక్కరలేదు.

బయ్యారం విషయంలో కూడా చాలా నిస్సిగ్గుగా కేంద్రం ఒకటి రెండు కాదు ఈ ఎనిమిదిన్నర సంవత్సరాలలో ఎన్నోసార్లు మాట తప్పింది, ఇచ్చిన మాటను కూడా ఈరోజు తుంగలో తొక్కుతావుంది. మొన్నటికిమొన్న కేంద్ర మంత్రిగారు కూడా చాలా దుర్మార్గంగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. అక్కడ ఐరన్ ఓర్ క్వాలిటీ లేదని, ఇంకొకటి ఇంకొకటని నిక్షేపంలా ఉన్న ప్రాంతాన్ని కూడా ఈరోజు తప్పుడు

ప్రచారాలు చేసి Steel Authority of India ద్వారా పెట్టాల్సిన ప్లాంటును తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీని గురించి నేను పద్దుల్లో రేపు వివరంగా చెపుతాను. కాకపోతే మనం ఇప్పటికే ప్రత్యామ్నాయంగా మొన్న వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కూడా జిందాల్ వాళ్ళతో, మిట్టల్ వాళ్ళతో ప్రాథమికంగా సంప్రదింపులు మొదలుపెట్టాము. కేంద్రప్రభుత్వం కనుక ముందుకు రాకపోతే ప్రైవేటు రంగం ద్వారా అయినా, లేదా సింగరేణి ద్వారా అయినా చేయాలనే ఆలోచన కూడా చేస్తావున్నాము సార్. తప్పకుండా మరిన్ని వివరాలను రేపు జరిగే పద్దుల్లో మరియు ఇతర మార్గాల్లో కూడా తెలియజేస్తాము.

MR.SPEAKER :- Question No.1112 is postponed at the request of the Member. Now, Question Hour is over. సహకరించినటువంటి సభ్యులందరికీ ధన్యవాదాలు.

All papers included in the agenda are laid on the Table of the House.

PAPER LAID ON THE TABLE:

11.40 ఉ. Sri Guntakandla Jagadish Reddy, Minister for Energy to lay on the Table a copy of **the Annual Report of the Telangana State Power Generation Corporation Limited for the Year, 2021-22,** as required under Section 394 of the Companies Act, 2013.

వాయిదా ప్రతిపాదనలు

శ్రీ మల్లు భట్టివిక్రమార్క గారు మరియు ఇతరులు ఇచ్చినటువంటి... రాష్ట్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేలా 24 గంటలపాటూ త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయడం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

శ్రీ ఎం. రఘునందన్‌రావుగారు... తెలంగాణ రాష్ట్రంలో ఎస్సై, మరియు కానిస్టేబుల్ అభ్యర్థులపై దాఖలు చేసిన కేసులు మరియు ఫిర్యాదుల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2023-2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్)

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2023-24:

FIRST DAY of voting of Demands for Grants for 2023-24:

Now, I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the Demand No. V (5) - Revenue, Registration and Relief.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2379,44,82,000/- under Demand No. V(5)-Revenue, Registration and Relief."

MR.SPEAKER:- Now, I request the Minister for Roads & Buildings and Legislative Affairs to move the Demand No. XI (11) – Roads and Buildings and Demand No. I(1)-State Legislature."

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS & BUILDINGS AND LEGISLATIVE AFFAIRS) :- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.18606,41,76,000/- under Demand No. XI (11)-Roads and Buildings."

"That the Government be granted a sum not exceeding Rs. 162,09,19,000/- under Demand No. I(1)-State Legislature."

MR. SPEAKER:- Now, I request the Minister for Scheduled Castes Development, Minority Welfare, Disabled Welfare and Senior Citizens Welfare to move the Demand No. XXI(21)-Social Welfare and Demand No.XXIV(24)-Minority Welfare.

SRI KOPPULA ESHWAR (MINISTER FOR SCHEDULED CASTES DEVELOPMENT, MINORITY WELFARE, DISABLED WELFARE AND SENIOR CITIZENS WELFARE) :- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.34475,31,26,000/- under Demand No.XXI(21)-Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.2200,33,67,000/- under Demand No.XXIV(24)-Minority Welfare."

MR. SPEAKER: Now, I request the Minister for Scheduled Tribes Welfare and Women & Child Welfare to move the Demand No. XXII(22)-Tribal Welfare and Demand No.XXV(25)-Women, Child and Disabled Welfare.

SMT. SATYAVATHI RATHOD (MINISTER FOR SCHEDULED TRIBES WELFARE AND WOMEN & CHILD WELFARE) :- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.14388,06,84,000/- under Demand No.XXII(22)-Tribal Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.2059,75,49,000/- under Demand No.XXV (25)-Women, Child and Disabled Welfare".

11.40 ఉ. **MR.SPEAKER** :- I request the Minister for BC Welfare, Food Supplies, and Consumer Affairs to move the Demand No.XXIII (23) – Backward Classes Welfare and Demand No. XXXVIII (38) – Civil Supplies Administration.

SRI GANGULA KAMALAKAR (MINISTER FOR BC WELFARE, FOOD SUPPLIES, AND CONSUMER AFFAIRS):-

Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 6229,20,72,000.00 under Demand No. XXIII (23) – Backward Classes Welfare."

Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1996,44,33,000.00 under Demand No. XXXVIII (38) – Civil Supplies Administration."

MR. SPEAKER:- I request the Minister for Prohibition and Excise, Sports and Youth Services, Tourism and Culture and Archaeology to move the Demand No. VI (6) – Excise Administration, Demand No. XV (15) – Sports and Youth Services and Demand No. XXXVII (37) – Tourism, Art and Culture.

SRI V. SRINIVAS GOUD (MINISTER FOR PROHIBITION & EXCISE, SPORTS & YOUTH SERVICES, TOURISM & CULTURE AND ARCHAEOLOGY) :- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 482,78,32,000.00 under Demand No. VI (6) – Excise Administration."

Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 235,66,48,000.00 under Demand No. XV (15) – Sports and Youth Services"

Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 881,77,74,000.00 under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture."

DEMANDS FOR GRANTS FOR THE YEAR 2023-2024 CUT MOTIONS.

DEMAND NO. V REVENUE, REGISTRATION AND RELIEF

1. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Failure of the Government in maintaining the problems of village Revenue Assistant (VRAs) in the State.

2. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move :

To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Failure of "DHARANI PORTAL" there by causing lot of problems in maintaining the Land Records.

3. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Regarding non issue of tenancy Certificate and also implementation under Section 38-A.

4. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move :

To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Large amount of Lands worth thousands of crores of rupees are being grabbed by the Ruling party (TRS) Leaders ex:Acres 10.00 Guntas is grabbed by creating fake documents which is situated at Shamshabad near Rajiv Gandhi International Airport. No action by the Government.

5. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Large scale irregularities have taken place in allotment of Bhoodan Lands in the State. Several prominent leaders of Ruling Party are involved. No action taken by Government.

DEMAND NO. XI - ROADS AND BUILDINGS

6. Sri Bhatti Vikramarka Mallu:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక జిల్లాలలో జిల్ల పరిపాలనా కేంద్రం నుండి మారుమూల గ్రామాలకు సరైనా రోడ్డు మార్గాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

7. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

భద్రాచలం వద్ద గోదావరి నదిపై వంతెన నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతున్నందుకు నిరసనగా.

8. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

రాష్ట్రంలోని పలు మండల గ్రామ రహదారుల అస్తవ్యస్తంగా తయారైనప్పటికి సరైన చర్యలను తీసుకొనందుకు నిరసనగా.

9. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కారణంగా నిర్వాసితుల ప్రయోజనాల పరిరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

10. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాల కొరత ఉన్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXI - SOCIAL WELFARE

11. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by Rs. 100/-.

State Government has failed in implementing the S.C. Sub-plan in the State.

12. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by Rs. 100/-.

Government has announced to extend "Dalith Bandhu Scheme" to 1500 beneficiaries in each Constituency, but failed to provide even to 200 beneficiaries.

13. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by

Rs. 100/-.

Government has announced to allot Acres 3,00 guntas Agriculture Lands to poor S.C's but failed in providing.

14. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by

Rs. 100/-.

Lakhs of people are eagerly waiting for allotment of Double Bed Room Houses. But Government has failed to allot Double Bed Room Houses to SC's.

15. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by

Rs. 100/-.

Thousands of SC Students have not been provided with Fee Reimbursement there by the poor SC Students are facing lot of problems.

DEMAND NO. XXIV - MINORITY WELFARE

16. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by

Rs. 100/-.

ముస్లిం మైనారీటీలకు 12% శాతం రిజర్వేషన్ కల్పించనందుకు.

17 Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by

Rs. 100/-.

ముస్లిం యువతకు స్వయం ఉపాధికి అవసరమైన నిధులను విడుదల చేయనందుకు.

18. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by

Rs. 100/-.

వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నందుకు.

19. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by

Rs. 100/-.

ఉర్దూ భాష వ్యాప్తికై ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు.

20. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by

Rs. 100/-.

నిరుపేద ముస్లిం కుటుంబాల వారికి సొంత గృహాలను నిర్మించి ఇవ్వలేనందుకు.

DEMAND NO. XXII - TRIBAL WELFARE

21. Sri Duddilla Sridhar Babu :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by

Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక గిరిజన తండాలలో సరైన మౌలిక సదుపాయాలను కల్పించనందుకు.

22. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by

Rs. 100/-.

పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనుల హక్కులను పరిరక్షించ లేకపోతున్నందుకు.

23. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by

Rs. 100/-.

సమీకృత గిరిజన సంక్షేమ సంస్థ (ఐ.టి.డి.ఏ) యొక్క నిర్దేశిత లక్ష్యాలను సాధించలేకపోతున్నందుకు.

24. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by

Rs. 100/-.

ఆదివాసీల పోడు భూములకు పట్టాలు మంజూరు చేయడంలో విఫలం అయినందుకు.

25. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by Rs. 100/-.

రాష్ట్రంలోని గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో విఫలం అవుతున్నందుకు.

DEMAND NO. XXV - WOMEN, CHILD AND DISABLED WELFARE

26. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

Day by day atrocities on women are increasing like rapes, domestic violence, eve teasing and others. Government is not able to take proper measures to curb these atrocities.

27. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

Large number of children are forced to beg in various important circles in the city of Hyderabad. Government is not able to protect these innocent Children.

28. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

There are thousands of people in the State with various type of disabilities. the concerned authorities are creating lot of problems while issuing the Disabled Certificates.

29. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

Crores of rupees are pending to Abhaya Hastam which belongs to women groups. Government has failed to repay the said amount.

30. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

Thousands of women are staying single in the State without having any sort of support. Government has failed to extend support and help these single women in the State.

DEMAND NO. XXIII - BACKWARD CLASSES WELFARE

31. Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు పెంచే ప్రస్తావన లేనందుకు.

32. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

B.C. కార్పొరేషన్ ద్వారా సబ్సిడి రుణాలకోసం చేసిన దరఖాస్తులను పరిష్కరించనందుకు.

33. Sri Duddilla Sridhar Babu :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

జనాభా నిష్పత్తి ప్రకారం B.C. ఫేడరేషన్లకు తగినన్ని నిధులు కేటాయించనందుకు.

34. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

కాలేజి కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజులు రీయింబర్స్‌మెంట్ చేయనందుకు.

35. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

B.C. జనాభా నిష్పత్తి ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయింపు చేయనందుకు.

DEMAND NO. XXXVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

36. Sri Bhatti Vikramarka Mallu :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Failure of the Government in controlling the severe price hike in essential commodities in the State.

37. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Previous Government has supplied 9 Commodities through Public Distribution System (Ration Shop). But Government has reduced to one item that is only Rice.

38. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Government has assured to supply the Fine Rice (Sanna Biyyam) through Fair Price Shops But actually bad quality of rice is being supplied.

39. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Rice which is supplied through Fair Price Shops is being re-cycled and also transported to other States illegally.

40. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Government is not able to supply the Ration Commodities to the Fair Price Shops in time there by causing lot of problems to the Consumers.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

41. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల ప్రార్థనా మందిరాలు మరియు విద్యా సంస్థలకు సమీపంలోనే లిక్కర్ షాపులను ఏర్పాటు చేస్తున్నప్పటికీ సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

42. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపుల దందాలను నియత్రించ లేక పోతున్నందుకు నిరసనగా.

43. Sri Bhatti Vikramarka Mallu :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా లిక్కర్, సారాయి విక్రయాల సంఘటనలను నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

44. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక పబ్‌లలో మైనర్లకు లిక్కర్ సరఫరా ఘటనలు జరుగుతున్నప్పటికి నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

45. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో మద్యం దుకాణదారులు సమయ వేళలను పాటించనప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

46. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

There are thousands of youth who are self trained in various sports. Due to lack of facilities and encouragement, these sports persons could not able to project themselves.

47. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

Government has promised to construct Stadium in each Assembly Constituency. But till now the Government has not initiated the completion of the promise.

48. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

Women sports persons are facing lot of sexual harassment from their Coaches. Government has failed take neessary measures in this regard.

49. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

Number of Indore and Outdoor Stadiums in the State are in most dilapidated conditions. There is no proper maintenance, thereby the youth are not able to practice their respective games.

50. Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

The Selectors and Coaches are indulging in most corrupt practices in selection of the Sports persons to participate in the State level, National level games. Thereby the real sports persons are loosing the chances.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

51. Sri Bhatti Vikramarka Mallu :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 881,77,74,000/- for Toursim, Art and Culture by Rs. 100/-.

Hundreds of Guest Houses pertaining to Tourism Department in various Tourist spots are in most dilapidated conditions and are not properly maintained, thereby Tourists are facing lot of problems.

52. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 881,77,74,000/- for Toursim, Art and Culture by Rs. 100/-.

Thousands of wonderful toursist spots like old Temples, Water falls Forest areas, Hills are in various places in Telangana which are neglected by the Tourism Department. Though hundreds of crores Budget is allocated, Government failed to develop them into Tourist spots.

53. Sri Turupu Jayaprakash Reddy :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 881,77,74,000/- for Toursim, Art and Culture by Rs. 100/-.

Tourism Department has provided a package tour to Tirumala and Srisailam. Similarly it has failed to extent the Tourism packages to other tourist Centers in the State.

54. Sri Podem Veeraiah :- Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 881,77,74,000/- for Toursim, Art and Culture by Rs. 100/-.

Government of Telangana has failed in encouraging Artists in various fields.

MR. SPEAKER :- Demands are moved. Cut Motion Nos.1 to 54 are deemed to have been moved. Now, tea break.

(The House then adjourned for Tea Break at 11.42 AM)

(టీ విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.41 గంటలకు పున:ప్రారంభమైనది.)

12.40 మ.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు.)

MR.SPEAKER :- Please resume your seats. గౌరవ సభ్యులదరికీ విజ్ఞప్తి ఈరోజు మనం 12 డిమాండ్లను మూవ్ చేసుకున్నాం. 12 పైన మీరు మాట్లాడాలి, 12 పైన మంత్రులు సమాధానమివ్వాలి, 12 మనం పాస్ చేసుకోవాలి. కాబట్టి మీకు ఇచ్చినటువంటి సమయాన్ని సద్వినియోగపరచుకోవలసిందిగా కోరుతూ, అందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ముందుగా గౌరవనీయులు శ్రీ రసమయి బాలకిషన్ గారు మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ (మానకొండూరు):- ధన్యవాదాలు అధ్యక్షా. మీరు చెప్పినటువంటి మాటను తప్పకుండా మేము పాటిస్తాం కాని పద్దులలో అన్నింటికన్నా అత్యధిక ప్రాధాన్యమైన పద్దు సాంఘిక, సంక్షేమం గురించి కాబట్టి దీనిపట్ల మీ పారదర్శకతతో ఉండాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైనది కాబట్టి. సాంఘిక, సంక్షేమం గురించి మాట్లాడుకోవడమంటేనా గురించి నేను మాట్లాడుకున్నట్లుగా నేను గర్వపడుతున్నాను. ఎందుకంటే, దేశ ప్రయోజనం పట్ల నిబద్ధత కలిగి ఉండేటటువంటి ప్రభుత్వం మనకు కావాలి, మన బానిసత్వ వేర్లను, శాఖలను కూకటివేళ్లతో పెకిలించి వేయడంలో ఎదురయ్యే ఆటంకాలను ఎదిరించి ముందుకు సాగే సమర్థత ఉన్న నాయకుడు కలిగిన ప్రభుత్వం మనకు కావాలని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చెప్పారు.

అలాగే సమాజంలో వెనుకబడిన వర్గాలను వెనుకనే ఉండిపోతే అభివృద్ధి అనే మాటకు అర్థమే లేదు, చట్టబద్ధత అంతకన్నా లేదు ఇది నా దృఢమైన విశ్వాసమని ఈనాడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్నారు. అందుకే అంబేద్కర్ గారు ఊహించినటువంటి సమర్థత, నిబద్ధత కలిగిన నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. దేశమంతా దళితులు సంక్షోభంలో ఉంటే మన ముఖ్యమంత్రి పాలనలో దళితులంతా సంక్షేమంలో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా మీకు నేను గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే, నాకు ఇప్పుడు 50 సంవత్సరాలు పడ్డాయి. నా చిన్నతనంలో 3 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడే నాకు చిన్నచిన్నగా బుద్ధి వచ్చింది. మా తాతను చూసిన, మా అయ్యను చూసిన, మా వాడలను చూసిన అధ్యక్షా. చాలా మందిని నేను చూశాను. అప్పుడు అనేక ప్రభుత్వాలున్నాయి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గతంలో ఉన్నా కూడా దళితులకు మేము ఇది చేశాం, అది చేశామని దళితుల వాడలకు వచ్చి, దళితుల వెంట్రుకలకు మేము బ్యాణీలు పంచాం, పుచ్చిపోయిన వాళ్ల పాత ఇనుప సామాన్లు కొన్నాం, వాళ్లఇంట్లో పాలి పోయిన ప్లాస్టిక్ బిందెలకు ఉల్లిగడ్డలు ఇచ్చామని వాడలకు తిరుగుతూ ఓరబ్బయ్యో, ఓరన్నయ్యో అని పీచు మిఠాయి తినిపించినటువంటి సందర్భాలను గత ప్రభుత్వాలలో మనం చూశాం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు కనబడేది. మొన్ననే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల వజ్రోత్సవాలను కూడా మనం జరుపుకున్నాం. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కొంత మార్పు మనం చూస్తున్నాం.

దరిద్రం ఎక్కడ ఉందంటే దళిత వాడలను చూపించేవాళ్లు. ఇక్కడ ఏ పల్లెకు వెళ్లినా అంటరానితనం ఎక్కడుందంటే దళితుల వైపు వేళ్లు పోయేది. అందుకే ఈ భారతదేశ జనాభా 130 కోట్లైతే 40 కోట్ల మంది కలిగిన జనాభా దళితులు, గిరిజనులు. మన తెలంగాణ రాష్ట్రంలోనే సుమారుగా 50 లక్షల వరకు దళితులుంటారు. దేశానికి గాని, జాతికి గాని సంఖ్యాబలం ఒక్కటే సరిపోదు. ఆ జాతి విద్యావంతులై ఆత్మ గౌరవంతో జీవించినప్పుడే ఆ జాతి

బాగుపడుతుంది కాబట్టి ఆ జాతిని బాగుచేయాలంటే ఊరికి ఆమడ దూరంలో విసిరేయబడ్డ జాతులు ఊర్లోకి రావాలంటే కత్తులు, కటారులతో కాదు వాళ్లు జ్ఞానంతో రావాలి, అక్షర జ్ఞానంతో రావాలని దళితుల విప్లవం పట్ల విశ్వాసం చూపించిన మహనేత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. అందుకే ఇవ్వాళ రెసిడెన్షియల్ పాఠశాలలు అధ్యక్షా, ముందుగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చెబుతుంటారు. దళితులు అభివృద్ధిలోకి రావాలంటే వాళ్లు విద్యాపరంగా ఎదిగితే ఆర్థికంగా ఎదుగుతారని అంబేద్కర్ గారు చెప్పినట్లుగా వాళ్లను విద్యా కోణంలో నుంచి తీసుకురావాలని ఆలోచన చేసిన మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు.

గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు ఎలా ఉండేవో మీకు తెలుసా అధ్యక్షా. గతంలో ఒకటో, రెండో, మూడో ఉంటే ఎక్కువగా కనబడేటివి. ఈ సువిశాల భారతదేశంలో ఎక్కడా కూడా ఈ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడీ గారి సొంత గుజరాత్ రాష్ట్రంలో లేనటువంటి రెసిడెన్షియల్ పాఠశాలలు తెలంగాణ రాష్ట్రంలో 268 ఉన్నాయి. దళితుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఇక్కడ నెలకొల్పుకున్నామనేది మనం గుర్తు పెట్టుకోవాలి. రెసిడెన్షియల్ పాఠశాలలు ఏదో పేరుకు పెట్టినవి కాదు, నా మానకొండూర్ నియోజకవర్గంలో 6 మండలాలుంటే 5 రెసిడెన్షియల్ పాఠశాలలున్నాయి. అప్పుడప్పుడు మీరు కూడా ఆ రెసిడెన్షియల్ పాఠశాలలోని పిల్లల దగ్గరకి పిలిస్తే పోతుంటారు కదా అధ్యక్షా. నేను కూడా మొన్న ఇల్లంతకుంట మండలంలో ఓ రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లాను. నిజంగా నా కళ్లలో నీళ్లు వచ్చాయి. ఆ పిల్లలను చూస్తుంటే నాకు ఏడుపొచ్చింది. రెసిడెన్షియల్ పాఠశాలలంటే ఇలా కూడా ఉంటాయా అనిపించింది. ఎందుకంటే అందులో చదువుకునే పోరగాళ్లకు బట్టలు సరిగా ఉండేటివి కావు, కాళ్లకు చెప్పులు కూడా ఉండేటివి కావు, ఆ రెసిడెన్షియల్ పిల్లలు బ్యాండ్ తీసుకొచ్చి కొడుతూ కాళ్లకు బూట్లు వేసుకున్నారు, టైకట్టుకున్నారు, టక్ వేసుకొని మా పిలగాల్లు ఇంగ్లీషు మాట్లాడుతూ మా మల్లయ్య కొడుకు, మా పోషయ్య కొడుకు, మా రాజయ్య కొడుకు how are you బాబాయ్ అని నా దగ్గరకు వచ్చారు. ఆ పిల్లలు మాట్లాడుతుంటే పాలు పొంగుతున్నట్లుగా అనిపించింది. అది రెసిడెన్షియల్ పాఠశాలల యొక్క సృష్టి నేడు ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో ఉంది.

ఇవ్వాళ రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లలు ఎట్లా తయారయ్యారో మీకు తెలుసు. "చెట్టులెక్కగలవా ఓ నరహరి గుట్టలెక్కగలవా, చెట్టుమీద చిటారి కొమ్మను తెచ్చి ఇవ్వగలవా" అని రేడియోలో చిన్నతనంలో మీరు పాటలు వినేవారు. చిటారి కొమ్మ గురించి ఆలోచించారు తప్ప ఈరోజు చదువుకున్న మా రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లలు ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి, ఆ శిఖరాన్ని కాళ్ల క్రింద తొక్కేటట్లు చేశారు మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ఇదిగో ఇది అధ్యక్షా, తెలంగాణలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల యొక్క చదువు. ఆ పిల్లల ఎదుగుదల ఎలా ఉందనేది ఉదాహరణగా నేను మీకు చెప్పాను అధ్యక్షా. ఆ ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి పట్టిన గిరిజన బిడ్డ కూడా మీ జిల్లా అధ్యక్షా. ఇవ్వాళ మనం అక్కడికే ఆగిపోలేదు. రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టగానే అయిపోయిందా, ఆ పిల్లలందరూ అక్కడే చదువుతున్నారా, సంక్షేమ హాస్టళ్ల సంగతేందని నేను మాట్లాడిన తర్వాత కూడా కొంతమంది మాట్లాడుతారు. రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటుగా సంక్షేమ హాస్టళ్లకు కూడా ప్రత్యేకమైన దృష్టి పెట్టిన మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారి గురించి నేను చెప్పాలి. ఎందుకంటే, నేను చిన్నప్పుడు హాస్టల్స్‌లో చదువుకున్నాను. సుమన్ కూడా హాస్టల్‌లో చదువుకున్నారు. నేను మూడవ తరగతి చదవిటేప్పుడు సిద్దిపేట సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లో ఉన్నాను. బువ్వ తిందామంటే దొడ్డు బువ్వ. కిచిడి పెడతారు, పచ్చిపులుసు పోస్తారు. అవి తింటే చేతులకు పుండ్లు, పెదవులు పగిలిపోయేటివి. తినడానికి ఒక గిన్నె, పరుచుకోవడానికి ఒక చద్దరు, కప్పుకోవడానికి ఒక చద్దరు ఇచ్చేది. ఇరిగిపోయిన కిటికీలు ఉండేవి. పాయఖానకు పోవాలంటే డబ్బా పట్టుకొని చెట్ల కాడికి ఉరికేవాళ్లం. బోరింగ్ కొట్టి కొట్టి చివరికి ఆ బోరింగ్ పాడైపోతే ఆరోజు స్కూల్ బంద్ అయ్యేది. అటువంటి పరిస్థితి నుంచి సంక్షేమ హాస్టళ్లలో మా పిల్లలు దొడ్డు బియ్యం తినొద్దు, సంక్షేమ హాస్టళ్లలో కూడా రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకునే

విద్యార్థుల్లాగా సన్న బువ్వపెట్టి వాళ్లకు కూడా మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా వారానికి రెండు గుడ్లు పెట్టి, చికెన్, మటన్ పెడుతూ అద్భుతమైన ఇంగ్లీషు చదువు చెప్పించే అవకాశాన్ని కూడా ఈరోజు సంక్షేమ హాస్టళ్ల ద్వారా మనం పొందుతున్నాం.

12.50 మ. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను, ఎందుకంటే గతంలో దళిత పిల్లలు ఎలా ఉండేదో మనం చూశాం కాని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళిత పిల్లలను చూస్తే రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలతోబాటుగా ఇప్పుడు విదేశాలకు వెళ్లే విద్యార్థులను కూడా చూస్తున్నాం. డా.బి.ఆర్ అంబేద్కర్ గారు విదేశాలలో చదువుకోడానికి వెళ్లి అక్కడ చదువుకున్న ఆ విజ్ఞానాన్ని తిరిగి భారతదేశానికి తీసుకొస్తానని చెప్పి తనకు బయటిదేశాలకు వెళ్లడానికి అవకాశమివ్వాలని కోరుతూ తొక్కని గడప లేదు, మొక్కని మనిషి లేడు. ఇంత పెద్ద చదువు చదువుకున్న అంబేద్కర్ గారికి ఆ సమయంలో ఈ దేశంలో ఒక్కరు కూడా సహాయం చేయలేదు. ఆయన బరోడా రాజు గారి సహాయంతో విదేశాలకు వెళ్లి చదువుకొని తిరిగి స్వదేశానికి వచ్చారు. ఈబరోడా రాజు ఒక కండిషన్ పెట్టి పైసలు ఇవ్వడం జరిగింది. ఆ కండిషన్ ఏంటంటే విదేశాలలో చదువుకొని వచ్చి మళ్లీ ఇదే కొలువులో పనిచేస్తా అని రాసిస్తేనే పైసలు ఇస్తాననే కండిషన్‌తో బాబాసాహెబ్ అంబేద్కర్‌ని విదేశాలకు పంపడం జరిగింది.

కానీ ఈ రోజు మా అంబేద్కర్ కేసిఆర్ మాదళిత పిల్లలను గాలి మోటార్ ఎక్కిస్తున్నారు. నిజంగా నా చిన్నతనంలో పైన గాలి మోటరు పోతుంటే కింద నీడ పట్టుకొని గాలి మోటరు, గాలి మోటారని ఉరికేవాళ్లం. అలాంటి పరిస్థితుల నుంచి ఇప్పుడు మా పిల్లలు 20లక్షల రూపాయల టిక్కెట్టు వేసి విమానం ఎక్కిపోతుంటే...

(ఈ దశలో అధికారపక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ఇది అధ్యక్షా. మా కేసిఆర్ గారు కూడా మా పిల్లలు దొరల పిల్లలు చదివే విదేశాలలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో, మా పటేల్ కొడుకు చదివిన యూనివర్సిటీలో మా దళిత మల్లయ్య పాలేరు కొడుకు కూడా చదవాలనే ఆలోచన చేశారు. పటేల్ కొడుకు ఎక్కడ చదివిండో మా పాలేరు మల్లయ్య కొడుకు కూడా అక్కడే చదవాలనే ఆలోచన చేసారు. ప్రపంచంలో ఉన్న ఆస్ట్రేలియా, రష్యా , లండన్, అమెరికా, చైనా, న్యూజిలాండ్ వంటి దేశాలకు పోతవా, ఎక్కడికి పోతవు నీ ఇష్టం ఎక్కడికి పోయైనా చదువుకో చదువుకొని అక్కడే గొప్పగా బతుకుమని చెప్పారు తప్ప బరోడా రాజు మాదిరిగా విదేశాలలో చదవుకొని వచ్చి తిరిగి కొలువు చేయమని మన ముఖ్యమంత్రిగారు ఆలోచించలేదు. మనం ఇంతటితో ఆగిపోలేదు చాలా మంది గుర్తు చేస్తున్నారు. సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూల్స్, విదేశాలతోనే ఆగిపోలేదు మన పిల్లల చదువులు ఇక్కడ చదువుకొని ఇక్కడే ఉద్యోగం చేసుకునే వారికి స్టడీ సర్కిల్స్ పెట్టాలనే ఒక గొప్ప ఆలోచన చేసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు. ఇంతకుముందు ఒక్క స్టడీ సర్కిల్ ఉండేది సమైక్యాంధ్రలో ఉన్నప్పుడు. అందులో తెలంగాణ పిల్లలకు సీటు దొరకాలంటే పెద్ద పైరవీ చేయాల్సి వచ్చేది, పైరవీ చేసినా సీటు దొరకడం కష్టంగా ఉండేది. మన తెలంగాణ పిల్లలు ఆ స్టడీ సర్కిల్‌ను చూసుడేగాని అందులో చదువుకున్న పాపాన పోలేదు. కాని మా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మా కేసిఆర్ గారు 10 స్టడీ సర్కిల్‌లను ఏర్పాటు చేశారు. ఇవాళ స్టడీ సర్కిల్‌లో చదువుకొని మా దళితపిల్లలు గ్రూప్ -I, గ్రూప్-II, IAS,IPS ఆఫీసర్స్ అవుతున్నారు. గతంలో ఫలానా పిలగాడు డాక్టరు అంటే చాలా పెద్ద కథ ఉండేది, ఫలానా రాజయ్యకొడుకు డాక్టర్ అంటే డాక్టర్ వచ్చిండు ఎట్లా ఉంటడని అందరు పోయి చూసి వచ్చేది. ఇప్పుడు తెలంగాణలో జిల్లాకొక మెడికల్ కాలేజీ పెట్టాక ఇంటికొక డాక్టరు, ఇంటికొక ఇంజనీరు, ఇంటికొకరు IIT కాలేజిలో చదువుతున్న సందర్భం కనపడుతోంది.

దళిత విజ్ఞాన కేంద్రాలు, కేటిఆర్ గారు చెప్పినట్టు పారిశ్రామికరంగంలో కూడా దళితులను అత్యున్నత స్థానానికి చేర్చాలనే ఉద్దేశంతో డిక్కి సంస్థ ద్వారా వారికి రాయితీలు ఇస్తున్నాము. టీ ప్రైడ్‌ను పారిశ్రామిక రంగంలో మౌళిక

వసతులు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను. ఒక వైపు విద్యారంగం, ఒకవైపు సాంకేతిక రంగం, మరొకవైపు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసుకుంటూనే దళితులను కూడా వ్యవసాయరంగంలో అభివృద్ధి చేయాలనే ఆలోచన గతంలో ఎవరికీ రాలేదు. పారంబోకు భూములు, గుట్టల భూములు, ఇనాం భూములు రాసిచ్చి మేం భూములు రాసిచ్చి మేం పంచాము, మేము దళిత జనోద్ధారకులం అని ఓట్లు అడిగిన వారు కూడా గతంలోఉన్నారు. కానీ అవి దున్ని వ్యవసాయం చేసుకున్న పాపాన పోలేదు, ఆ భూములు చూసిన పాపాన పోలేదు. కానీ మా ముఖ్యమంత్రి కేసిఆర్ గారి ప్రభుత్వం వచ్చాక దళితులను వ్యవసాయ రంగంలో కూడా పైకి తీసుకురావలనే ఆలోచనతో మొదటిసారి దళితులకు మూడెకరాల భూమి అనే పథకం తెచ్చారు. ఈ పథకం పట్ల చిత్త శుద్ధితో పనిచేశాము. మానియోజకవర్గం మానకొండూరులో 1250 ఎకారాల భూమిని దళితులకు పంచిపెట్టడంతోబాటుగా 100శాతం సబ్సిడీ ద్వారా రాయితీల ద్వారా బోర్లు వేసి పెట్టుబడి పెట్టి వారిని వ్యవసాయరంగంలోకి తీసుకొచ్చిన విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను. చాలా మంది పెట్టుబడి ఎవరికి ఇస్తున్నారని మాట్లాడుతున్నారు కాని మా దళితులకు ఇస్తున్నామని చెబుతున్నాను. మీకు అవసరం లేకపోవచ్చు? నేను నా చిన్న తనంలో నా తండ్రి వ్యవసాయానికి పెట్టుబడి లేక మా అమ్మ మెడలో ఉన్న నల్లపూసల గొలుసు కుదవపెట్టి పెట్టుబడి పెట్టిన సందర్భాన్ని నా కళ్లారా చూశాను. విత్తనాలు కొనాలంటే , ఎరువులు తేవాలంటే పైసలు లేక పాస్‌పుస్తకాలు కుదవపెట్టి పైసలు తెచ్చుకున్నాం అధ్యక్షా. ఇప్పుడు ఆ అవసరం నాకు లేకుండా పోయింది, ఎందుకంటే ముందే ఎకరానికి 5వేల రూపాయలు పెట్టుబడిగా వస్తున్నాయి. మా నాన్నకు ఫోన్ చేసి పైసలు కావాలా అని అడిగితే ఏ బిడ్డా.. నిన్ననే రైతుబంధు పైసలు పడ్డవి పైసలు నీకేమైనా కావాలా రెండువేలున్నని, మూడు వేలు ఖర్చైనవి అని అంటున్నారు. ఎందుకంటే ఇప్పుడు దళితన్నలకు పెట్టుబడి వస్తున్నది. నేను 100 శాతం చెబుతున్నాను డబ్బున్న వాళ్లకు ఎంతవరకు రైతుబంధు ఉపయోగపడుతుంతో గానీ ఐదు లక్షల రూపాయల రైతు బీమా పథకం మాత్రం మా దళితన్నలు చనిపోయినపుడు ఆ వాడలకు ఒక ఎమ్మేల్యేగా పోయినపుడు ఆతల్లి, పిల్లలను తీసుకొని వచ్చి రెండు కాళ్లమీద ఆ పిల్లలను పడేసి అన్నా ఎట్లా బతుకాలి, ఆ దేవుడింట్ల పీనుగెల్ల ఆయనను తీసుకుపోయిండు, నన్ను కింద పెట్టిండు,నన్ను తీసుకుపోయి ఆయనను ఉంచినా బాగుండు అని ఏడుస్తుంటే కన్నీళ్లు ఆగలేదు అధ్యక్షా. కానీ ఏం ఇస్తము 500, 1000 రూపాయలు జేబులో పెడతాం, కానీ మా కేసిఆర్ గారు అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం నుంచి ఐదు లక్షల రూపాయల రైతు బీమా వారి కుటుంబానికి అందచేయడం గొప్ప వరంగా భావించవచ్చు.

మనం ఇంకా చాలా విషయాల గురించి చర్చించుకోవాలి. నేను ఒక ముఖ్య విషయాన్ని గుర్తు చేస్తాను. మీరు కూడా చిన్నప్పుడు విద్యార్థి దశలో ఉన్నప్పుడు చాలా వేదికల మీద విని ఉంటారు. భారతదేశం కోనుమీరా,పాడిపంటలకు కొదువలేదురా, బంగారు పంటలు పండే భూములున్నవి, సాపులెరగని జీవనదులురా, సకల సంపదలు గల దేశంలో దరిద్రమెట్లుందో నాయనా, మూడు కాలాలు, ఆరు ఋతుపులు గల సువిశాలమైన భారతదేశంలో అత్యంత శాతం భూమి కలిగిన భారతదేశంలో తిండి కోసం అల్లాడిపోయినటువంటి దరిద్రమెట్లా ఉంది అని ఆలోచన చేసి ఆ దరిద్రం పోవాలంటే దేశానికి ఆర్థిక వ్యవస్థకు పరిపూర్ణమైన నిటారు గుంజలాగా పనిచేసి దేశంలో దళితులను వ్యవసాయంలో పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో దళిత బందు పథకాన్ని తెచ్చారు కేసిఆర్ గారు. అది దళిత బంధు కాదు మా దళితుల ఆత్మబంధువు. పది లక్షల రూపాయలు ఎన్నడైనా చూసినమా? లక్ష రూపాయలు ఎన్నడన్న మా కళ్లతో చూశామా? అలాంటిది మా దళితుల కోసం దళిత బంధు కింద 10లక్షల రూపాయలను ఇస్తుంటే చాలా సంతోషంగా ఉంది. మా దళితులు మంచిగా ఉంటే చూడనోల్లు , మంచి అంగి తొడుక్కుంటే చూడలేరు, బండిమీద తిరిగెతే ఓర్వ లేనోళ్లున్నరు, వచ్చినయా పది లక్షలు అని నవ్వినవాళ్లున్నరు,

రాకపోయినవి అని అన్నవాళ్లున్నరు, వస్తాయి పదిలక్షలు ఇప్పుడు వచ్చినవి కదా? ఇప్పుడు మాట్లాడండి చూస్తా?చాలా మంది మాట్లాడినారు ఎన్ని అవమానాలు పడ్డామో అవి తలుచుకుంటే ఏడుపు వస్తుంది. ఒకవైపు రూపాయి దొరకని పరిస్థితిలో మాకు పదిలక్షల రూపాయలు ఇస్తే తాగుతరు తందనాలడుతారు, ఒకవేళ కారు ఇస్తే వీళ్లు నడుపుతరా అన్నరు. గత పాలకులకు ఇవ్వ చేతకాకపాయె, ఇచ్చినవాళ్లను విమర్శిస్తారు. మాకు ఇన్ని అవమానాలా? మాకు దళితబందు పథకం వస్తే నేను హుజూరాబాద్ పోయి నేను కూడా 100 మందికి ఇచ్చినాను. మాఊర్లో ఉన్న బంజరుపల్లి మల్లయ్యకు ఒక ట్రాక్టరు ఇచ్చిన, ఒకప్పుడు మల్లారెడ్డి దగ్గర పాలేరుగా ఉన్న మల్లయ్య మల్లారెడ్డి వెనుక దున్నుతుంటే మా మల్లయ్య ముందు దున్నుతున్నాడంటే ఇవాళ ఇది సామాజికమైన విప్లవం.

కార్లలో తిరుగుతున్నరు, బండ్లు కొనుక్కుంటున్నరు, వ్యవసాయం చేసుకుంటున్నరు, కోళ్ల పరిశ్రమ పెట్టుకుంటున్నరు, పెట్రోలు బంకులు పెట్టుకున్నరు, మా రామన్న పెట్రోలు బంకు ఇప్పించిండు . మా సిరిసిల్లలో ఒక హోటల్‌లో దేవమ్మ అని ఒకామె దగ్గర టిఫిన్ తిని వచ్చిండు మన రామన్న. ఆమె రోజుకు ఐదువేల రూపాయలు సంపాదిస్తుంది. మాకు చేతకాదా బతకడం ? మాకు ఉపాయం లేదా? పదిలక్షల రూపాయలు ఎవరైనా ఉత్తగా ఇస్తారా? గతంలో యాభైవేలు కావాలంటే అంజుమన్ బ్యాంకుల దగ్గరికి పోతే ఏం కుదువ పెడతవు మల్లయ్య అని అడిగేది. ఏం పెడతరు ? నేనే ఉన్న, ఉంటే నీ దగ్గరకు ఎందుకు వస్తా, ఏం పెడతరు పేదవారు వాళ్ల చుట్టు తిరిగి, తిరిగి కాళ్ల చెప్పులు అరిగేవి అధ్యక్షా. అంజుమన్ బ్యాంకులో పైసలు తెచ్చుకొని కట్టకపోతే పంట నష్టం వచ్చి బ్యాంకులో డబ్బు కట్టలేదని ఇంటి దర్వాజలు గుంజుకుపోతే పరువు పోయి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయిన సందర్భాలు ఎన్ని చూశాము. ఎన్ని గ్రామాలలో దళితన్నల చావులు చూశాం, అట్లాంటి గ్రామాలలో ఈరోజు ఒక్క రూపాయి అవసరం లేకుండా నువ్వు బ్యాంకు దగ్గరికి పోకుండా బ్యాంక్ వాళ్లే నీదగ్గరకు వచ్చి ఏం కావాలి పోశన్న, నీవు ఏం వ్యాపారం పెట్టుకుంటవు పోశన్న అని పదిలక్షల రూపాయలను ఇచ్చిన మొనగాడు ఎవరైనా ఉన్నారా అధ్యక్షా . దళిత బంధు పథకం వచ్చిన తరువాత దళితులు చాలా గొప్పగా బతుకుతున్నరు. కొన్ని రాజకీయ పార్టీలు దీనిని కూడా ఉసిగొల్పుతున్నరు చూడలేక మనం ఎల్లకాలం బతుకుతామా? గ్రామాలలో విచిత్రమైన మనుషులు ఉన్నరు. ఈ మధ్య ఇప్పలపల్లి అనే ఒక గ్రామానికి వెళ్లినప్పుడు అక్కడ ఒక కుమ్మరమ్మను కొన్ని రాజకీయ పార్టీల నాయకులు దళితబంధును ఒక్క దళితులకే ఇస్తారా, మీకు ఇవ్వరా అని అడుగు అడుగు అని ఉసి గొల్పుతుంటే దానికి ఆ కుమ్మరమ్మ దళితబంధును వాళ్లకే ఇవ్వాలి, వాళ్లు నా బిడ్డ పెళ్లికి డప్పు కొట్టిరు, నా కాళ్లకు చెప్పులు తొడిగిరు సార్ ,ముందు వాళ్లకే ఇవ్వండి తరువాత మాకు ఇద్దురు అని చక్కగా సమాధానం చెప్పింది.

ఈ రోజు గ్రామాలలో సబ్బండ కులాలన్నీ దళితులకు మద్ధతు ఇస్తున్నాయి. దళితులు ఎదుగుతుంటే చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సంతోషపడని పార్టీల వారు ఇక్కడ ఉన్నరు అధ్యక్షా, దళితుల కళ్లల్లో ఆనందాన్ని చూడని కుసంస్కారమైనటువంటి పార్టీలు కొన్ని ఉన్నవి . ఊర్లల్లో ఉన్న ప్రజలను ఉసి గొల్పుతున్నారు, అవి ఏ రాజకీయ పార్టీలో మీకు తెలీదా? ఇక్కడ ఉన్నవే రెండు పార్టీలు ఒకటి బిజేపి, మరొకటి కాంగ్రెస్. గ్రామాలకు పోయి ఇతర వర్గాల వారిని రెచ్చగొట్టే విధంగా మిగతా కులాల మధ్య చిచ్చు పెడుతున్నరు. గ్రామాలలో సబ్బండ సకల కులాలు పిట్టగూడు వలె బతుకుతుంటే వారి మధ్య చిచ్చు పెడుతున్నారు. ఈరోజు ముఖ్యంగా మా దళితులను, బహుజనులను గ్రామాలలో అక్కున చేర్చుకున్న బాంధవ్యులందరికీ కూడా నేను చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ఇంతేగాక దళితబంధు అందరికి వస్తదా అని అంటున్నారు? అందరికి వందశాతం వస్తది, గత ప్రభుత్వాల హయాంలో మాదిరిగా సగం అమలు చేసి మధ్యలో విడిచిపెట్టవు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

1.00 మ. మా ముఖ్యమంత్రిగారు మొదలు పెట్టిననాడే చెప్పారు, తెలంగాణ ఉద్యమం సమయంలో వెయ్యి మైళ్ల నడక ఒకేసారి సాగలేదు, ఒక్క అడుగుతో మొదలు పెట్టిండు, వెయ్యి మైళ్ల తీరాన్ని చేరి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. దళితబంధు కూడా రూ.17,700 కోట్లతో మొదలుపెట్టాము, వందకు వంద శాతం ఈ తెలంగాణలో సంపూర్ణంగా ప్రతి దళితుడు లబ్ధిపొందే వరకు కూడా ఈ దళితబంధు కొనసాగుతుందనే విషయాన్ని మీ ద్వారా నేను స్పష్టం చేస్తున్నాను.

నేను మొన్న ఒక క్రికెట్ మ్యాచ్ చూశాను. క్రికెట్ మ్యాచ్ ఎక్కడ జరుగుంది అంటే గుజరాత్‌లో జరుగుతుంది అంట. దేశంలోనే అతి పెద్ద స్టేడియం నరేంద్ర మోదీ స్టేడియం అని అన్నారు. ఆయన ఉన్నాడు కదా ఉన్నవాళ్ల పేర్లుకూడా పెట్టుకుంటారా.. అతి పెద్ద స్టేడియానికి ఆయన పేరు పెట్టుకున్నారు. ఎందుకంటే చాయ్‌వాలా ప్రధానమంత్రి అయ్యారు. పెట్టుకోవాలి కానీ ఆ చాయ్‌వాలా ప్రధానమంత్రి కావడానికి కారణం రాజ్యాంగం రాసిన బాబాసాహెబ్ అంబేద్కర్ దేవుడు రాసిండు కదా. లేకుంటే చాయ్‌వాలా, రిక్షావాలాలు, బండివాలాలు ప్రధానమంత్రి అవుతారా? కారు కదా. మరి ఆయన రాశాడు ఆయన పేరు పెట్టవచ్చు కదా! ఇంత కృతజ్ఞత లేకపోతే ఎట్లా? నిన్ను ప్రధానమంత్రిని చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరు ఈ దేశంలో ఉన్నటువంటి అతిపెద్ద స్టేడియానికి ఎందుకు పెట్టలేదని నేను అడుగుతున్నాను? స్టేడియంకు అంబేద్కర్ పేరు పెట్టకుంటే పెట్టకపోతివి, ఆ పార్లమెంటు ఎక్కడి నుంచి వచ్చింది? ఈ పార్లమెంటు వ్యవస్థ రూపొందించింది ఎవరు? అందులో ప్రధానమంత్రి, ఉప ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఎంపీలు ఉండాలని, అందులో రిజర్వేషన్ పద్ధతులు ఉండాలని చెప్పి రాసిన బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును పార్లమెంటు భవనానికి పెడితే నీకు వచ్చే నష్టమేమిటని అడుగుతున్నాను? ఇక్కడ ఉన్న మా సచివాలయానికి ఎవ్వరూ అడగకముందే మా తెలంగాణ పాలన దళిత సంక్షేమ పాలన, అంబేద్కర్ పాలన అని చెప్పి తెలంగాణలో ఉన్నటువంటి సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నాము. గర్వపడాలి.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వనులు)

మహారాష్ట్రలో ఒక సర్కారు ఉన్నది, గుజరాత్‌లో ఒక సర్కారు ఉన్నది, కానీ మహాత్ముడు, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు పుట్టిన మహారాష్ట్రలో కూడా అంబేద్కర్ విగ్రహాన్ని ఆకాశమంత ఎత్తు పెట్టడానికి ఎవరికీ మనసు రాలేదు. మా ముఖ్యమంత్రిగారు భారతదేశంలోనే 125 అడుగులుగా ఆకాశమంత ఎత్తు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని తీసుకుపోయే విధంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఇక్కడ మనవము చేసుకుంటున్నాము. ఇది ప్రపంచంలోనే ఎత్తైన అంబేద్కర్ ఆలోచన, ఆశయాన్ని మేము కొనసాగిస్తున్నాము. ఒక రెండు విషయాలు మనం గుర్తుపెట్టుకోవాలి ఎందుకంటే కొంతమందికి బాధ కలుగుతుండవచ్చు.. రసమయికి మైకు దొరికింది, మనకు ఇస్తాడా అని. రసమయికి మైకులో కొన్ని వేల, లక్షల సార్లు మాట్లాడిండు. ఆ రోజు వేదికమీద మాట్లాడినా.. ఇవాళ మనసుతోని మాట్లాడుతున్నాను. ఇది వాస్తవమో కాదో మీలో నిజాయతీ ఉంటే.. మీరు కూడా మాట్లాడండి.

ఇంకొక విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. చట్ట సభల్లో కష్ట జీవులకు, మట్టి మనుషులకు నరైన ప్రాతినిధ్యం ఉన్నప్పుడే అసలైన ప్రజాస్వామ్యం అన్నాడు బాబాసాహెబ్ అంబేద్కర్. రసమయి బాలకిషన్ మట్టి బిడ్డ, రావురూకుల రాజయ్య, మైసవ్వ కొడుకు, సచ్చిపోయిన ఎద్దు కూర తిని పెరిగిండు. డప్పు కొట్టుకుంటూ స్టేజిల మీద ఆడిండు, గోచి గొంగడి వేసుకొని "పుడితే ఒక్కటి సత్తె రెండు – రాజన్న ఓ రాజన్న ఎత్తుకో తెలంగాణ జెండా" అని ఎగిరెగిరి దుంకిన రసమయి బాలకిషన్ ఈ అసెంబ్లీలో నిలబడి బాబాసాహెబ్ అంబేద్కర్, ముఖ్యమంత్రి కెసిఆర్ గారి సాంఘిక, సంక్షేమం గురించి మాట్లాడే అవకాశం వచ్చిందని అంటే వస్తదా? చాలా మంది వచ్చారు తండ్రుల వారసత్వం తీసుకొని కొంతమంది దళితులు వాళ్ల గురించి నేను మాట్లాడడంలేదు. ఎందుకని అంటే వాళ్లకు అవకాశాలు వచ్చాయి కావచ్చు, నాలాంటి మనసుమన్ ఉన్నాడు. నీరెడి నరేష్ బిడ్డ, నీరెడితనం చేసిన నరేష్

బిడ్డ, మా బాల్క సుమన్‌ను పార్లమెంటుకు పంపిచాడు మా ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు. మా కిషోర్ ఉన్నాడు, అక్కడ చూస్తున్నాడు విద్యార్థి పొల్లగాడు. అతడిని ఇక్కడికి తీసుకొని వచ్చారు. మా గువ్వల బాలరాజు ఉన్నాడు, జర్నలిస్టు క్రాంతి ఉన్నాడు. ఒక్కల పేర్లు చెప్పరాదు అటునుంచి నిలబడి వీళ్లు ఉన్నారని. వీళ్లు అసెంబ్లీలోకి రావాలి, ఇట్లాంటి నిరుపేదలైనటువంటి బిడ్డలు, బండికొట్టిన బాలయ్య కొడుకు అసెంబ్లీలో మాట్లాడాలి, నీరెడితనం చేసిన సురేష్ కొడుకు అసెంబ్లీలో మాట్లాడాలని చెప్పి ఈ పిల్లలను యాదికి పెట్టుకొని అసెంబ్లీలో తీసుకువచ్చిన చరిత్ర ఎవరికన్నా ఉన్నదా? బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినడు. కాన్షీరామ్‌గారు చెప్పినరు, అద్భుతంగా పని చేశారు. ఒక రాష్ట్రంలో ఒక దళిత స్త్రీని ముఖ్యమంత్రిని చేశాడు, ఆ తర్వాత చనిపోయాడు. ఆయన ఆశయం చచ్చిపోయింది. కానీ ఆయన ఆశయం ఎక్కడ ఉంది అంటే ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఆయన ఆశయానికి ప్రతిఫలంగా మార్కెట్ వ్యవస్థలల్లో, లోకల్ బాడీలల్లో రిజర్వేషన్ తీసుకొచ్చుకున్నాము.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వనులు)

అసలు ఈ ఆలోచన ఎట్లా వచ్చింది నాకు అర్థంకాదు కానీ, నిన్న మొన్నటిదాకా మార్కెట్‌లల్ల కల్లం ఊడ్చిన అవ్వ. నేను కరీంనగర్ పోయిన మా గంగుల అన్న ఇక్కడే ఉన్నాడు. మొన్న ఇనాగురేషన్ వెనకేసుకొని పోతాడు అప్పుడప్పుడు. ఇది వాస్తవంగా జరిగిన విషయం. ఆయన అంతకుముందు బస్తాలు మోసేటోడు మా సాయిలు. ఎస్సీ రిజర్వేషన్ వచ్చింది చైర్మన్ అయిపోయిండు. ఆయన కూర్చున్నాడు, మా రాజిరెడ్డి పటేల్ వచ్చి ఏమోయ్ మల్లయ్య నా వడ్లు జోకుతావోయ్ అంటున్నడు. నిన్న మొన్నటిదాకా పటేలా నా వడ్లు జోకు, పటేలా నా వడ్లు జోకు అనే వాడిని, ఇప్పుడు నా వడ్లు జోకుతాపోయ్ అని సాయిలుని అడుగుతున్నాడు. ఆత్మగౌరవాలు అనేటివి అక్కడలేవు, ఆత్మగౌరవాలు కల్లం ఊడ్చే అవ్వకు కూడా అవకాశం వస్తే పాలితురాలైతదని చెప్పే మార్కెట్ వ్యవస్థలో కూడా రిజర్వేషన్ కల్పించని సందర్భాన్ని ఇవాళ మనం గుర్తుపెట్టుకోవాలి. గిరిజన గూడాలు మా సీతక్కను అప్పుడప్పుడు చూస్తా ఉంటాను, నాలాగనే పొద్దుగాల లేచి పల్లెలపొంటి ఉరుకుతా ఉంటుంది. గిరిజన గూడాలను చూశాము, తండాలను చూశాము, ఊరికి దూరంగా ఉన్నటువంటి దళిత పల్లెలను చూశాము. దళిత పల్లెలను మా దగ్గర గుండారం దగ్గర పెరకబండ ఉంటుంది, ఒక ఆరువందల జనాభా ఆ గుండారం గ్రామానికి దూరంగా ఉంటుంది. ఆరు వందల మంది ఉన్న ఊరు కూడా గ్రామ పంచాయతీ కాకపాయె వీళ్లకు ఎట్లా అని చెప్పి దళిత పల్లెలకు కూడా ఆత్మగౌరవం కావాలంటే వాటిని పంచాయతీలు చేయాలని చెప్పి గోండు, గిరిజన గూడాలు, దళిత పల్లెలను పంచాయతీలు చేయాలని ఆలోచన చేసిన తర్వాత నల్లగొండ దగ్గర బాలాయపల్లి ఒక ఊరు ఉంటుంది. ఇది వాస్తవం. నాకు కల్పితాలు రావు, రసమయి వాస్తవాలే చెబుతాడు. ఒకామె బాలమ్మ అని ఉన్నది, నల్లగొండలో అంతకుముందు నర్సింగరావు అనే ఆయన దగ్గర ఆ బాలమ్మ పనిచేసేది. ఆ బాలాయపల్లి నల్లగొండ నుంచి వేరుపడ్డ తర్వాత గ్రామపంచాయతీ అయింది. ఒకరోజు ఎమ్మెల్యే పోతే అందరు సర్పంచులు వచ్చారు. ఆమె కూర్చోమంటే మొహమాట పడుతోంది. నిన్న మొన్నదాక ఆడ పని చేసిన కుర్చీలో కూర్చుంటానా అన్నది. కానీ అక్కడ ఉన్నటువంటి నర్సింగరావు లేచి వెళ్లి అమ్మా నిన్న మొన్నటిదాక నువ్వు నా ఇంట్లో పనిచేశావు, ఇవాళ నాతో సమానంగా నువ్వు సర్పంచ్ అయినవని చెప్పి ఆమెకు దండవేసి, శాలువా కప్పి కుర్చీమీద కాలుమీద కాలువేసుకొని కూర్చుండ పెట్టిండు. ఈ ఆలోచన గతంలో ఉన్నటువంటి వాళ్లకు ఎందుకు రాలేదని మనము ఆలోచించుకోవాలి. ఇదే ఆత్మగౌరవం అంటే. ఒక పాలనలో ఆత్మగౌరవం ఎంత గొప్పగా ఇమిడిపోయి ఉంటదో ఆలోచన చేసిన మన నేత ముఖ్యమంత్రిగారు. నేను ఇంకొక విషయాన్ని కూడా వంద శాతం గుర్తు చేయాలి ఎందుకంటే అంటరాని తనాన్ని కళ్లారా చూసినవాణ్ణి, అనుభవించినవాణ్ణి, ఆ ఆవేదన ఎట్లా ఉంటదో, ఆ బాధ ఎట్లా ఉంటదో నాకు తెలుసు. మాది రావురూకుల కుగ్రామం. వాస్తవంగా మాది ఊరికి కొంచెం దూరంగా ఉంటుంది. మాకు నీళ్లకోసం పోవాలంటే బాయిల

వెంట ఉరుకుతుండే, అక్కడికిపోతే ముట్టుకోకండి ఉరకండి అని, ఇంకోదగ్గరకి పోతే అక్కడా ఉరుకుతుండే, కుండలు పట్టుకున్నామో లేదో ఎవడో దయదలచి తీసుకుపో అంటే లటుక్కున కరెంటు పోయేది, అక్కడ మురికినీళ్లను తెచ్చుకొని బువ్వ వండుకొని నీళ్లుతాగి బతికినటువంటి దళితవాడలకు కూడా మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన మంచినీళ్లను అందిస్తున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి ఒక దళిత బిడ్డగా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఇట్లాంటివి చాలా ఉన్నాయి. ఇవ్వాళ మనం తప్పకుండా ఒక విషయాన్ని గుర్తుచేసుకోవాలి..

నీళ్లతోనే మనం ఆగిపోలేదు. కళ్యాణలక్ష్మి, చాలామంది క్వశ్చన్ అవర్‌లో చెప్పారు లక్ష నూటపదహార్లు ఇస్తున్నారని. అది లక్ష నూటపదహార్లు కాదు, అది ఒక సామాజికవిప్లవం, కళ్యాణలక్ష్మి ఒకసామాజికవిప్లవమని నేను చెబుతుంటాను. ఎందుకని అంటే గ్రామాలల్లో నేను చూశాను. బిడ్డలకు లగ్గాలు చేయలేక, పెళ్లి ఈడు వచ్చినా పిల్లలకు లగ్గాలు చేసే స్తోమత లేక దేవుని పేర విడిచిపెట్టి, ఆ దేవునికి లగ్గం చేసి విడిచిపెట్టిన ఘటనలు మనకు కనిపిస్తూ ఉంటాయి మన నేములవాడ దగ్గర. మా రమేష్ అన్న ఇక్కడ ఉన్నాడు. జోగిని వ్యవస్థ వచ్చింది, ఏం చేయాలి ఎక్కడ నుంచి చేయాలి, పెళ్లి చేసే స్తోమత లేదని వాళ్లకు దేవుని పేరు పార్వతవ్వ, రాజవ్వ అని పేర్లు పెట్టి దేవునికి అప్పజెప్పి కాలం వెళ్లదీసిన సందర్భాన్ని నేను కళ్లారా చూశాను. మా మేనత్తనే ఉన్నది. లగ్గం చేసుకోలే అరవై ఏండ్లు అయిపోయింది. అత్తా నువ్వు ఎందుకు ఇలా అయ్యావని నేను అడిగితే, నాకు కూడా బతకాలని ఉండె బిడ్డ, కానీ నాకు మా అయ్య లగ్గం చేయలే, తిండికే లేకపాయె, లగ్గమే చేయకపాయె దేవునికి విడిచిపెట్టిండు అని చెప్పినప్పుడు చాలా బాధ కలిగింది. అంతేకాదు తెలంగాణ పల్లెల్లో మనం చూశాము, ఆడబిడ్డలు పెరిగితే పెళ్లి చేయాల్సి వస్తదని పండ్లు అమ్ముకున్నట్లు ఫ్లై ఓవర్ బ్రిడ్జీల దగ్గర విడిచిపెట్టిన తల్లుల దు:ఖాన్ని మనం చూశాము. తెలంగాణ ధూంధాం జరుగుతున్నప్పుడు మా మధుప్రియ పాటపాడేది. "ఆడపిల్లనమ్మా నేను ఆడపిల్లను" అని పాడితే లక్షలాది కన్నీళ్లు పెట్టిన సందర్భాన్ని మనం చూశాము. నిండు అమావాసనాడు ఓ లచ్చా గుమ్మాడి ఆడ పిల్ల పుట్టినాదే ఓ లచ్చా గుమ్మాడి బట్టలల్ల చుట్టుకొని బాయిలల్లో పడేయడానికి పోతే గంగమ్మ కొంగుచాపి నాకు ఇవ్వండి, చంపకండి అనే దు:ఖాన్ని ఎల్లకెక్కిన తెలంగాణ గడ్డను మనం చూశాము.

1.10 మ. ఆ బిడ్డల గురించి ఆలోచించినవాడు, ఆడపిల్ల పుట్టిందంటే అయ్యో అనొద్దు, ఆడపిల్ల పుట్టిందంటే మా వాడలలో అదృష్టలక్ష్మి పుట్టిందనే ఒక భాషన కలిగించాలనే ఆలోచన చేసి "కళ్యాణలక్ష్మి" పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ "కళ్యాణలక్ష్మి" పథకాన్ని గురించి ఇందాక మా మంత్రి గారు లగ్గాలు అయినంకనే చెక్కులు ఇచ్చే దాని గురించి చర్చ చేశారు. కానీ "కళ్యాణలక్ష్మి"అనేది డబ్బుల పథకం కాదు, ఆడపిల్ల ఆత్మ గౌరవంతో బ్రతకాలంటే వాళ్లకు ఒక భరోసా కావాలనే దానికి ఒక ప్రతినిధిగా నిలబడిన పథకం "కళ్యాణలక్ష్మి" ఈ పథకం వలన బాల్య వివాహాలు ఆగిపోయాయి. గతంలో దళిత కుటుంబాలలోని ఆడపిల్లలకు పదవ తరగతిలోనే పెళ్లి చేస్తే పద్నాలుగు సంవత్సరాలకే పిల్లల్ని కని ఎంతో మంది అమ్మాయిలు రక్త హీనతతో చనిపోయిన సందర్భాలను మనం చూశాం. ఎవ్వరి దగ్గరికైనా వెళ్లి పటేలా నా బిడ్డ పెళ్లి పెట్టుకున్నాను, పది వేల రూపాయలు ఇవ్వమని అడిగితే వాటిని మళ్లీ తిరిగి ఎలా చెల్లిస్తారని గతంలో అడిగిన సందర్భాలున్నాయి. అదే "కళ్యాణలక్ష్మి" పథకం వచ్చిన తరువాత పటేలా నా బిడ్డ పెళ్లి పెట్టుకున్నాను, పది వేల రూపాయలు ఇవ్వమని అడిగితే పది వేల రూపాయలెందుకు ఇరవై వేల రూపాయలు తీసుకో, "కళ్యాణలక్ష్మి " పథకం డబ్బులు వచ్చిన తరువాత తిరిగి ఇవ్వమని చెప్పే నమ్మకాన్ని నిలబెట్టిన పథకం "కళ్యాణలక్ష్మి" పథకం అని తెలియజేస్తున్నాను.

సంక్షేమం గురించి చెప్పాలంటే చాలా ఉన్నాయి. తెలంగాణ సంక్షేమమే దళిత బహుజనుల సంక్షేమంగా నేను

భావించుకుంటున్నాను. సంక్షేమం అనేది ఒక పెళ్లి దగ్గరే ఆగిపోలేదు. ఇవ్వాళ "కేసీఆర్ కిట్" లాంటి పథకం వచ్చింది. వాస్తవానికి ఇక్కడ చాలా మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దళితుల ఇండ్లలో పిల్లలు పుడితే పాత బట్టలను తీసుకొచ్చి పుట్టిన పిల్లలకు కడితే ఆ పిల్లలు గోక్కుంటుంటే ఎల్లమ్మ తల్లి వచ్చిందని కోడి కోసి, సాక పోసి మళ్లీ ఇంత ఖర్చు పెట్టుకునేవారు కాబట్టే వాళ్ల గురించి ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి "కేసీఆర్ కిట్"ను ప్రవేశపెట్టడం జరిగింది. ధనవంతులకు ఈ పథకం వల్ల ఎలాంటి ఉపయోగం ఉన్నదో నాకు తెలియదు గాని పేదవాళ్లకు మాత్రం ఈ పథకం తల్లిఒడి లాంటిదని నేను భావించుకుంటున్నాను.

దళితులకు సంబంధించి గర్భవతులైన నా దళిత తల్లులకు తినడానికి కూడా సరైన తిండి లేని పరిస్థితులను గతంలో మనం చూశాం. ఇవ్వాళ నన్ను కూడా చాలా మంది ఏమయ్యా నువ్వు ముత్తెమంత ఉన్నవ్ అని అడుగుతుంటారు. నిజంగా ఆనాడు కూడా కేసీఆర్ లాంటి ఒక నాయకుడు ఉండి నా తల్లి కూడా అంగన్‌వాడీల ద్వారా దినాం ఒక కోడి గుడ్డు, గ్లాసెడు పాలు తాగితే నేను కూడా ఆరడుగులు ఉండేవాడినని నాకు ఇప్పుడు అనిపిస్తుంటుంది. అప్పట్లో అమ్మకే సరిగా బువ్వ ఉండేది కాదు కాబట్టి తను ఎలా తింటుంది, నేనెట్లా దృఢంగా కడుపులో పెరుగుతాను. ఏదో కడుపులో నుంచి వచ్చానంటే వచ్చాను. కానీ మన ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా ఒకకొత్తసమాజాన్ని సృష్టిస్తూ గర్భిణీలకు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా రోజూ ఒక కోడిగుడ్డు, గ్లాసెడు పాలను ఈ ప్రభుత్వం అందజేస్తున్నది. వీటితోబాటు 9 నెలలు గర్భం పూర్తయిన వెంటనే ప్రభుత్వానుపత్రికి ఆ గర్భిణిలను డెలివరీల కోసం తీసుకెళ్లి మగ పిల్లవాడు పుడితే 12వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే 13వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా పుట్టిన పిల్లలకు "కేసీఆర్ కిట్" ద్వారా ఆ పిల్లోడు పడుకోవడానికి పరుపు, తుడ్చుకోవడానికి తువ్వాల, రుద్దుకోవడానికి సబ్బు,పెట్టుకోవడానికి కాటుక, అమ్మకు రెండు చీరలు, ఒక దోమతెరతోబాటు ఒక చిన్న బొమ్మను కూడా పెట్టి ఒక కిట్ రూపంలో మా దళిత అక్కలకు అందజేస్తున్నారు. ఇలాంటి ఆలోచన గతంలో ఎప్పరికీ రాలేదు, అందుకే నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఒక మానవీయ కోణంలో, ఒక సామాజికమైన, సాంఘికమైన బాధ్యతను గుర్తు పెట్టుకొని దళితుల ఎజెండానే తెలంగాణ ఎజెండాగా పెట్టుకొని దళిత సంక్షేమమే తెలంగాణ సంక్షేమంగా గుర్తు పెట్టుకొని ఇవ్వాళ అనేకమైనసంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ గారి పరిపాలనలో లగ్గాలెతే "కళ్యాణలక్ష్మి " ఇచ్చిన తరువాత బ్రహ్మాండమైన ఆట పాటలతో భరోసా తీసుకుంటున్నారు. ఇవ్వాళ రాముడేలినటువంటి రాజ్యం నాది, మేం ఇక్కడ రాము నందిరం కడుతున్నాం, అయోధ్యాపురి పట్టణాన్ని ఏలుతున్నాం అనేటటువంటి ఆ అయోధ్యాపురి పట్టణాలను ఏలుతున్న రాష్ట్రాలలో కూడా దళితులు లగ్గాలు చేసుకుని పోతుంటే కొన్ని చోట్ల రేపులు చేసి చెట్లకు ఊగులాడదీసి హత్యలు చేసిన సందర్భాలు మనకు కనబడుతున్నాయి. చాలా రాష్ట్రాలలో భద్రత లేదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం మా దళితులకు భరోసాను ఇచ్చింది తెలంగాణ రాష్ట్రప్రభుత్వ అధినేత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, మా దళిత బిడ్డలందరి తరపున వారికి మా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ, ఓ మహాత్మా, ఓ ఫూలే మిమ్మల్ని మేం చూడలేదు, ఓ అంబేద్కరా మిమ్మల్ని మేం చూడలేదు కానీ మీ ఆలోచనలను చూశాం, మీ ఆశయాలను చదివాం, మీ ఆలోచనలు, మీ ఆశయాలు కలబోతగా మీరు కలలు కన్నటువంటి సమ సమాజాన్ని సాధించాలి అనే అకుంఠిత దీక్ష కలిగిన మా ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటి నాయకుడికి నేనొక దళిత బిడ్డగా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ, నిండు పున్నమి చంద్రుని పాలనలో అంబేద్కర్ గారి ఆలోచనలు, ఆశయాలు చూస్తామని విశ్వసిస్తూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు

హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు(మంథని) :- అధ్యక్షా, ఈరోజు గౌరవ సభాపతి గారికి ఒక మనవి ఏమిటంటే ప్రధానమైన డిమాండ్లు, అతి పెద్ద బడ్జెట్. డిమాండ్లకు సంబంధించి చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాల్సిన ధర్మం ట్రెజరీ బెంచెస్ పెన్న ఉన్నా మీరు ఒక్కరోజే 12 డిమాండ్లను చర్చకు చేపట్టకుండా ఈ సమావేశాలను కొద్ది రోజులు ఎక్స్‌టెండ్ చేసి అందరికీ మాట్లాడే అవకాశం కల్పించినట్లైతే చాలా మందికి వారి, వారి అభిప్రాయాలను చెప్పే అవకాశముంటుంది. కాబట్టి మరొక్కసారి శాసనసభ సభాపతి గారిని కోరేదేమంటే 12వ తారీఖు వరకే ఈ శాసనసభా సమావేశాలను జరపాలని అనుకున్నారో ఆ విధంగా కాకుండా సమావేశాలను వారం, పది రోజులు పెంచి ప్రతి ఒక్క సభ్యుడు వారి, వారి ప్రాంతాలకు సంబంధించిన సమస్యల గురించి గాని లేదంటే బడ్జెట్‌పై కూడా మాట్లాడే అవకాశం దొరుకుతుందనే నేపథ్యంలో నేను శాసనసభా వ్యవహారాల మంత్రిగారిని, శాసన సభాపతిగారిని కోరేదేమంటే సమావేశాల గడువును పెంచితే బాగుంటుంది గనుక ఆ రకంగా నిర్ణయం తీసుకోవాలని మరొక్కసారి కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, శ్రీధర్‌బాబు గారి సూచన మంచి సూచననే. కానీ ప్రస్తుత పరిస్థితులలో మా సమయాన్ని తగ్గించుకుంటాం, వారిని చెప్పమనండి కానీ కన్‌స్ట్రక్టివ్‌గా మంచి సూచనలు ప్రజల కోసం చేస్తే వాటిని స్వీకరించడానికి మేం సిద్ధంగా ఉన్నాము. వారిని మేం తక్కువ సమయం మాట్లాడుమని చెప్పడం లేదు కాని కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడమనండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- దన్యవాదాలు మంత్రిగారూ. కన్‌స్ట్రక్టివ్, డిస్ట్రక్టివ్ అని కాదు. Sometimes what happens you know కన్‌స్ట్రక్టివ్ సూచనలు ఇస్తూ, ఇస్తూ ఏ విధంగా పాలసీ నిర్ణయాలలో డిస్ట్రక్షన్ కూడా ఉన్నదని చెప్పడానికి అస్కారమివ్వాలి. నేను ఎక్కువ చర్చలకు పోకుండా ఈరోజు మీరు నాకిచ్చిన అవకాశం గురించి గౌరవ సభాపతి గారిని కోరుతున్నదేమంటే తప్పనిసరిగా whatever best I can, I will try to produce in a right form. కాబట్టి సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

రెవెన్యూ పద్దుకు సంబంధించి డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌ను ఏ విధంగానైతే సభలో చర్చకు పెట్టారో అందులో ప్రధానమైనది ధరణి పోర్టల్. ధరణికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో ఈ పాలసీ అంశాన్ని ప్రత్యేకంగా చెప్పినప్పుడు మన రాష్ట్రంలో రెవెన్యూ పరంగా ఉన్న అన్ని సమస్యలు ఈ ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారమవుతాయని, ఈ ధరణి పోర్టల్ సర్వరోగనివారిణి అని ప్రధానంగా చెప్పడం జరిగింది. ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలు ఒకటి కాదు, రెండు కాదు అనేకంగా ఉన్నాయి. అనేక సందర్భాలలో అనేక పత్రికల ద్వారా ఇక్కడ ఉన్న గౌరవ శాసన సభ్యులు వారి, వారి నియోజకవర్గాలలో ప్రతినిత్యం పొద్దున లేవగానే ధరణికి సంబంధించిన సమస్యలను పరిష్కారం చేయాలని తహసీల్దారు, కలెక్టరు, సిసిఎల్ఏ అధికారులతో మాట్లాడాలని ప్రతిరోజు ఈ విధమైన రెప్రజెంటేషన్‌లు ఉంటాయో లేదో గౌరవ సభ్యులను అడగాలి. ధరణి పోర్టల్‌కు సంబంధించిన చాలా సమస్యలకు పరిష్కారమొస్తుందని ప్రజలు వేచి చూస్తున్న సందర్భంలో రాష్ట్రంలో చాలాచోట్ల అధికారుల తప్పిదాలతో భూములు అమ్ముకున్న యాజమాన్యుల పేర్లు ధరణి పోర్టల్‌లో ప్రత్యక్షమవ్వగా వాటిని కొనుగోలు చేసి ఏండ్లుగా సాగు చేసుకుంటున్న రైతుల పేర్లు మాత్రం ధరణి పోర్టల్‌లో కనిపించడం లేదని ఆ రైతులు తహసీల్దారు దగ్గరికి వెళితే ఇది మా సమస్య కాదు కలెక్టరు గారి దగ్గరికి వెళ్లాలని సూచిస్తున్నారు. కలెక్టరు నుంచి సిసిఎల్ఏ వరకు బాధితులు వెళితే మాకు ఇంకా అప్రూవల్ రాలేదని చెబుతున్నారు. ప్రజలు ఈ రకంగా సమస్యలు ఎదుర్కొంటున్నారు, దయచేసి ఆ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన తరువాత చాలా మందికి హక్కు పత్రం లేక 4లక్షల మంది రైతు సోదరుల దరఖాస్తులు (మీ సేవలో తీసుకున్నవి) పెండింగులో ఉన్నాయి. ఈ సమస్యను

పరిష్కరించడానికి ఏం చర్యలు చేపట్టారని అడుగుతున్నాను. రాష్ట్రంలో ల్యాండ్ సీలింగ్ యాక్టు అమలులో ఉన్నప్పటికీ ఒక వ్యక్తి పేరు మీద వందల ఎకరాల భూమిని చూపెట్టడాన్ని చూస్తే ధరణి పోర్టల్‌కు ఇది నిదర్శనమనిపిస్తున్నది.

1.20 మ. అనేక సందర్భాల్లో చెబుతున్నాం, ఎప్పుడో అమ్ముకున్న వారి భూములను పేదవారు కొనుగోలు చేసి ఆ భూములను పేదవారు దున్నుకుంటున్నప్పటికీ, పేదవారి పేర్లు కనిపించకుండా ఇంకనూ అమ్ముకున్న వారి పేర్లు మాత్రమే దర్శనమిస్తున్నాయి. మేము భూములు కొనుగోలు చేసుకొని మా భూములు మేము దున్నుకుంటున్నప్పటికీ ధరణి పోర్టల్‌లో మా పేర్లు కనిపించడం లేదని కలెక్టర్ల వద్దకు వెళ్లి అడిగితే, సిసిఎల్‌ఏ నుండి మాకు అప్రూవల్ రాలేదని కలెక్టర్లు చెబుతున్నారు. కాబట్టి, ఈ సమస్యలపై ప్రభుత్వం ఆలోచన చేయాలని మీద్వారా వారిని కోరుతున్నాను. ధరణి అమలులోకి వచ్చిన తరువాత చాలామందికి హక్కు పత్రం లేకదాదాపు నాలుగు లక్షల దరఖాస్తులను ప్రభుత్వానికినివేదిస్తే వాటిని కూడా ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఇటువంటి సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో తెలియజేయాలని కోరుతున్నాను. Land Ceiling Act ఉన్నప్పటికీ ఒక వ్యక్తి పేరిట వందలాది ఎకరాలు చూపెట్టడమనేది ధరణి పోర్టల్‌లోని లోటుపాట్లకి ఇది నిదర్శనం. మొన్ననే నల్గొండలో చూశాం, అప్పుడెప్పుడో Land Ceiling Act లో వారి భూములు పోయినా ఈరోజు కూడా వారి పేర్లు ధరణి పోర్టల్‌లో కనపడడం వల్ల వారికి వచ్చే నష్టపరిహారం వారికి అందడం లేదని చాలామంది బాధపడుతున్నారు. మ్యుటేషన్ గానీ, పార్టిషన్ గానీ, ఫౌతీ గానీ, పేర్ల తప్పులు, ఖాతాల నవీకరణ, డబుల్ ఖాతాలను తొలగించడం, వ్యవసాయేతర భూముల గుర్తింపు, ప్రభుత్వ భూముల గుర్తింపు రికార్డులను నవీకరించి కొత్త పాస్‌బుక్‌లను మంజూరు చేశామనే మాట చాలావరకు నిజం లేదు. కాబట్టి వీటి గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ధరణిలో వారి భూమి వివరాలు కనిపించకపోవడంతో ఈ ఏడాదిలోనే నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు, ఒకరు గుండెపోటుతో చనిపోయారు. ఈవిధంగా వెలుగులోకి రాని అనేక అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలు ఆందోళనలు, ఆత్మహత్యలకు దారితీస్తే ఈరోజు ఏకంగా ఘర్షణలకు, ఆత్మహత్యలకు దారితీస్తుంది. ముందుగా కొనుక్కున్న వారికి - కొత్తగా కొనుగోలు చేసుకున్న వారికి మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయి. ఉద్రిక్త పరిస్థితులు అనేక చోట్ల చోటుచేసుకుంటున్నాయి. రిజిస్ట్రేషన్స్‌కి సంబంధించిన డేటాను చెక్ చేయాల్సిన తహసిల్దార్లు ఇవన్నీ ఏమీ పట్టించుకోవడం లేదని అనేక సందర్భాల్లో మన దృష్టికి వచ్చాయి. భూములు అమ్మిన పాత రైతుల పేర్లమీద కొత్త పాస్‌బుక్‌లు జారీ అయ్యాయి. దీనిని ఆధారంగా చేసుకొని వారు తిరిగి ఇతర కొత్త వ్యక్తులకు అమ్మేస్తున్నారు. ధరణిలో వివిధ గ్రీవెన్స్ సెల్స్ ద్వారా తీసుకున్న దరఖాస్తులు ఐదు లక్షల వరకు పెండింగ్‌లో ఉన్నాయని మా అంచనా.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, మొన్న గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో కూడా మిత్రులు ధరణి గురించి కొంత మాట్లాడారు. ఆరోజు కూడా ప్రభుత్వం తరఫున చాలా స్పష్టంగా, చాలా వివరంగా లెక్కలతో సహా, ఆధారాలతో సహా చెప్పడం జరిగింది. మళ్లీ గౌరవనీయులు ప్రశాంత్‌రెడ్డిగారు కూడా వివరంగా చెబుతారు. రాష్ట్రంలోని భూముల విషయంలో, భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ధరణి అనే ఒక కానుకను రైతులకు అందించిన తరువాత, నేను మొన్న కూడా చెప్పాను, ఆరేళ్లల్లో 30 లక్షల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అయితే, subject to correction 32 లక్షలు అనుకుంటా, సంవత్సరంన్నరలోనే 23.92లక్షల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్స్ అయ్యాయి. వాల్యూమ్ పరంగా చూస్తే ధరణి ముందు కంటే కూడా ఇంకా ఎక్కువ అయినాయని చెప్పి మొన్న చెప్పడం జరిగింది.

ఇప్పుడు వారు చెబుతున్న ఉపన్యాస ధోరణి ఎట్లా ఉందంటే, అసలు రాష్ట్రంలో మొత్తం వ్యవస్థంతా కకావికలం

అయిపోయింది, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నట్లు ఉంది. వాస్తవం ఏమిటంటే, ప్రపంచం ఎట్లా తయారైంది అంటే, అన్నీ సవ్యంగా జరిగితే ఎవరూ మాట్లాడరు. ఎక్కడో ఒక చిన్న లోపం ఉంటే దానిని మాత్రం భూతద్దంలో పెట్టి వ్రాయడం ఈమధ్యన ప్రసార మాధ్యమాలకు అది ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. మనిషిని కుక్క కరిస్తే వార్త కాదు, కుక్కను మనిషి కరిస్తే వార్త అన్నట్లు. అంతా బాగుంటే ఎవరూ మాట్లాడరు. ఎక్కడనో ఒకటో, రెండో లోపాలు ఎక్కడో అసాధరణంగా జరిగితే దానిని భూతద్దంలో పెట్టి మొత్తం రాష్ట్రమంతా గందరగోళంలో ఉంది, అసలు ఏమీ జరగడం లేదు అనే పద్ధతిలో ఆయన ఉపన్యాస ధోరణి ఏదైతే ఉందో, ఊకదంపుడు ఉపన్యాసం అని మొన్ననే భట్టి గారు చెప్పారు. ఊకదంపుడు ఉపన్యాసం అంటే ఏమిటో ఇప్పుడు మాకు అర్థం అవుతున్నది శ్రీధర్‌బాబు గారూ. ధరణిని రద్దు చేస్తాం అని వారి పార్టీ అధ్యక్షుడు బయట చెబుతున్నాడు. అది వారి పార్టీ విధానమా? చెప్పమనండి, ధరణిని రద్దు చేయడమనేది పార్టీ విధానమే అయితే పార్టీ విధానంగా చెప్పమనండి సార్. ధరణివల్ల రైతులకు ఏ లాభం లేదు, మేం రద్దు చేస్తామని చెప్పమనండి వారిని. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎట్లాగైతే లంచాలకు రిజిస్ట్రేషన్ చేస్తూ, లంచం ఇవ్వకపోతే రిజిస్ట్రేషన్స్ కాకుండా, లంచం ఇవ్వకపోతే మ్యుటేషన్ కాకుండా రైతులను రాక్షసంగా, కర్కశంగా పీడించుకున్నారో అదే కరెక్ట్, అదే పద్ధతిని తీసుకువస్తామని శ్రీధర్ బాబు గారు చెప్పదలచుకున్నారా? చెప్పమనండి. కాంగ్రెస్ విధానమే అది, రైతులను పీడించడమే మా విధానం, రైతులను తొక్కడమే మా విధానం, రైతులపట్ల కర్కశంగా వ్యవహరించడమే మా విధానం, రెవెన్యూ వ్యవస్థలో లంచగొండితనం ఉండాలి అనేది వాళ్ల విధానమైతే అదే స్పష్టం చేయమనండి. కానీ, let the Member not making sweeping remarks. ఎందుకంటే, ఇంత చక్కగా జరుగుతున్న వ్యవస్థలో నిందారోపణలు చేసే విధంగా, అది కూడా ఆధారం లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడటం మంచిది కాదు. గౌరవనీయులు వారు శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులుగా పని చేసిన పెద్దలు. కాబట్టి, శాసనసభని అదేవిధంగా ప్రజల్ని తప్పుదోవ పట్టించేవిధంగా మాట్లాడవద్దని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి.

శ్రీ డి.శ్రీధర్ బాబు :- అధ్యక్షా, మా స్టాండ్ ఏమిటనేది చెప్పాలని గౌరవ మంత్రివర్యులు అన్నారు. ధరణికి సంబంధించి అంతకు పూర్వం రెవెన్యూ చట్టంలో అనేక కాలమ్స్ ఆ భూములకు సంబంధించి, భూములను దున్నుతున్న వారికి సంబంధించి, భూములు కలిగి ఉన్నవారికి సంబంధించి, న్యాయపరంగా adverse possession కింద ఉన్న అనేక కాలమ్స్ ఏవైతే తీసివేయబడ్డాయో .. మా అధ్యక్షుల వారిది గానీ, పార్టీపరంగా గానీ ఈరోజు అసలుదారు ఎవరైతే ఉంటారో, కౌలు దారు ఎవరైతే ఉంటారో. కౌలుదారుకి -అసలుదారుకి సంబంధించిన కొన్ని కాలమ్స్ తీసివేశారు. కనుక ఈ కాలమ్స్ అన్నీ కూడా రెస్టోర్ చేసే క్రమంలో, ప్రజలు ఆందోళనకు గురవుతున్న సందర్భంలో ఈరోజు ఆ కాలమ్స్ అన్నీ కూడా తిరిగి తీసుకువచ్చి ఎవరికీ కూడా అన్యాయం జరగకుండా చూడటానికి ఆలోచన చేసే ప్రక్రియనే మా నాయకుడు చెప్పింది.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, వీరి ధోరణి ఎట్లా ఉందంటే, వీళ్లకి వీళ్ల అధ్యక్షుడికి నుతి ఉందో లేదో మాకు తెలియదు. వారి అధ్యక్షుడేమో ధరణి రద్దు చేస్తా అంటారు. ఇక్కడున్న శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ మా అధ్యక్షుడు అట్లా అనలేదు అంటారు. కావాలంటే నాదగ్గర ప్రెస్ క్లిప్పింగ్స్ ఉన్నాయి, వారికి చూపిస్తాను. ఇంకా అరాచకం ఏమంటే, వారి పార్టీ వ్యక్తులు ఎట్లా తయారయ్యారంటే, వీళ్లను ప్రజలెవ్వరూ పట్టించుకోవడం లేదు. పోటీ చేసిన ఏ స్థానంలో కూడా డిపాజిట్లు రావడం లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆఖరికి ఎక్కడికి దిగజారిపోయారంటే, వారి అధ్యక్షుడు బయట ఎక్కడో పాదయాత్ర చేస్తూ మాట్లాడుతున్నాడు. గౌరవ ముఖ్యమంత్రి గారి అధికారిక కార్యాలయమైన ప్రగతి భవన్‌ను పేల్చేయాలని మాట్లాడే ఒక దుర్మార్గమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. దానిని సమర్థిస్తూ ఇక్కడ ఉన్న వాళ్ల సభ్యులు మాట్లాడుతారు. వీళ్లు వచ్చి ఇక్కడ

శాసనసభలో మాకు నీతులు చెబుతారు.

అధ్యక్షా, మేము ఒకటే అడుగుతున్నాం. వారి పార్టీకంటూ ఒక వెఖరి ఉందా, లేదా? వాళ్ల అధ్యక్షుడికి, వారికి ఏమైనా గ్యాప్ ఉంటే మాకు సంబంధం లేదు. ధరణిని ఎత్తివేయడం వారి ఉద్దేశమా? ప్రగతిభవన్‌ను బద్దలు కొట్టడం, ప్రగతిభవన్‌ను బాంబులతో పేల్చేయాలని అనడం ఒక సిద్ధాంతమా? ఇది కాంగ్రెస్ పార్టీ వైఖరా? ఇదేనా కాంగ్రెస్ పార్టీ యొక్క విధానం? ఒక బాధ్యత కలిగిన పార్లమెంట్ సభ్యుడు ఇంత అరాచకంగా, ఇంత దుర్మార్గంగా, ప్రజాస్వామ్యంలో ఇట్లా అడ్డగోలుగా మాట్లాడవచ్చా అధ్యక్షా? ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న పార్టీకి సంబంధించిన అధ్యక్షుడు ఈ రకంగా మాట్లాడవచ్చా? దానిని సమర్థిస్తూ వాళ్ల సభ్యురాలు మాట్లాడవచ్చా? వ్యవస్థలో ఎవరూ శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి ఎవరైతే వారు అక్కడ ఉంటారు. కానీ, ముఖ్యమంత్రి గారి అధికార నివాసాన్ని పేల్చి వేయాలి, ధరణిని రద్దు చేయాలని మాట్లాడుతుంటారు. ఒక్కటైనా పాజిటివ్ మాట వస్తుందా వారి నోటి వెంబడి. ఎప్పుడు ఇది తీసేయాలి, అది ఎత్తేయాలి, అది పేల్చేయాలి తప్ప, ఒక్క పాజిటివ్ మాట చెప్పరు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎక్కడా కాకుండా పోతుంది. ఇకనైనా వాళ్ల వెఖరి మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, ధరణి పోర్టల్‌కి సంబంధించి చూస్తే దాంట్లో అనేక లోటుపాట్లు ఉన్నాయి, వాటిని రద్దు చేయాలన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచన మేరకే మేము ఈరోజు చెబుతున్నాం. అనేక కాలమ్స్ పోయాయి, అనేకమంది ఇబ్బంది పడుతున్నారు. మీసేవ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించిన అయిదు లక్షల అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. అందుకోసమే చెప్పాం. ఈరోజు మంత్రి గారు దానిని డైవర్ట్ చేసే కార్యక్రమంలో అందులోని సమస్యలను డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇంకో మాట కూడా నేను మనవి చేస్తున్నాను. ధరణి పోర్టల్‌కి సంబంధించి అనేక అంశాలు మీ దృష్టిలో కూడా ఉన్నాయి అధ్యక్షా. అనేకమార్లు రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలు ఏవిధంగా కలెక్టర్లకు, తహసిల్దార్లకు చెబుతున్నారో మీకు కూడా తెలుసు, ఇక్కడున్న శాసనసభ్యులకు తెలుసు.

1.30 మ. ఈరోజు ఒక తహసీల్దారు హత్య చేయబడ్డారు. ఎందుకు, you have to look out the real cause for it. నేనేమంటున్నాను ధరణి సంబంధించి ఈరోజు సమస్యలు ఏర్పడ్డప్పుడు దాని తరువాత కూడా హత్యాయత్నాలు జరిగాయి. దెబ్బలు కొట్టారు. పత్రికల్లో వచ్చిన వార్తలు సరైనవి కాదని చెప్పడం సరికాదు. మొన్న నల్గొండలో వేలాది ఎకరాలకు సంబంధించిన అంశంలో వచ్చింది., పత్రికల్లో వచ్చిన వార్తలు సరికాదు అని చెప్పడం సరికాదు..

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్ ఎప్పుడో, ఎక్కడో వచ్చిన వార్తలను తప్పని చెప్పడం సరికాదు. ఆ పత్రికలు ఎలా రాశాయో మాకు తెలవదు. ఆ పత్రికల అజెండా ఏంటో, ఎవరు చెపితే రాస్తున్నారో ఈలోకంలో అందరికీ తెలుసు. వారేదో ఒక పత్రికలో వచ్చిన మాట చెపుతున్నారు. ధరణి వల్ల 24 లక్షల మంది ఈ రాష్ట్రంలో లావాదేవీలు చేసుకున్నారు. ఆ 24 లక్షల మంది సంతోషంగా ఉన్నారు. మేము రిజిస్ట్రేషన్ చేసుకుని 10 నిమిషాల్లోనే మ్యుటేషన్ అయిపోయి, ఇంకో ఐదు నిమిషాల్లో ఈ-పాస్ బుక్ వారి కళ్ళ ముందు ఉంది, వారి చేతుల్లోకి ఇస్తే వారి మొహంలో ఆనందం కనిపిస్తున్నది. ఇంతకుముందు వీరు చెప్పిన ఆ రెవెన్యూ వ్యవస్థలో ఒక రైతు తన భూమిని రిజిస్టరు చేసుకుని ఆ భూమి ఆయన పేరుమీద ఎక్కడానికి మ్యుటేషన్ కోసం సంవత్సరాలు పాటూ లంచాలు ఇచ్చుకుంటూ ఆఫీసుల చుట్టూ తిరిగారు సార్. అప్పుడు చనిపోయారు సార్ చాలా మంది. అప్పుడు చనిపోయారు రైతులు ఇప్పుడు కాదు. ముఖ్యమంత్రిగారు ఆ పద్ధతిని తీసేసి ఈరోజు 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషను, మ్యుటేషను, ఈ-పాస్ బుక్కును నయా పైసా లంచం లేకుండా రైతు చేతిలో పెట్టి ఇంటికి పొమ్మని పంపిస్తున్నారు. ఈరోజు 24 లక్షల మంది సంతోషపడ్డారు. ఒకళ్ళిద్దరి సంగతి సభలో చెప్పి, ఈ సభను అటుదిక్కే తీసుకువెళ్ళి ఏదో మాట్లాడదామని ప్రయత్నం చేయొద్దు అధ్యక్షా. ఏమైనా మీ సలహాలు ఉంటే ఇవ్వండి.

అంతే కానీ పేపర్లలో వచ్చాయి, టి.విలలో చూశాము., ఈ టి.విలు, పేపర్లు సంగతి మనకి తెలియందా అధ్యక్షా. ఎవడెటు మాట్లాడుతున్నాడు, ఎవడెటు చూపిస్తున్నాడు ఇవన్నీ కూడా ప్రజలకు అర్థం అవుతున్నాయి. రైతులంతా ధరణి పోర్టల్‌తో చాలా సంతోషంగా ఉన్నారు.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- సార్ నేను సమస్యలని వారి దృష్టికి తీసుకువస్తుంటే కూడా .. సమస్యలను కూడా దృష్టికి తీసుకురావద్దా? డిమాండ్లకు సంబంధించి సమస్యలన్నిటినీ కూడా .. I am speaking with evidence. I have all the papers. నేను ఎవిడెన్సుకి సంబంధించి వివరంగా చెపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మీరు మాట్లాడతా అంటే మేము వద్దంటలేము. కానీ మాట్లాడేటువంటి పద్ధతి., తమరు కూడా సీనియర్ సభ్యులు, తమకి తెలవంది కాదు, ఇంతకు ముందు అధికార పార్టీలో ఉన్నారు, మంత్రిగా ఉన్నారు., కాబట్టి మీరు మాట్లాడటంలో అభ్యంతరం లేదు కానీ మీరు మాట్లాడే టువంటి అంశాలను కరెక్టుగా సభ దృష్టికి తీసుకురండి.

SRI D.SRIDHAR BABU :- I respect your suggestion, that is not an issue Sir. ఇప్పుడు నేనేమంటున్నాను. మాకో అభిప్రాయం ఉంది. మీ అభిప్రాయం సరికాదు అని చెప్పే ఆస్కారం వారికి ఉందికదా సార్. మా అభిప్రాయాన్ని చెప్పకుండా ఉండాలి అంటే ఎలా., ఆ విధంగా కూడా వారు మా నోరు నొక్కుతుంటే ఎలా. లెజిస్లేటివ్ మంత్రిగారు మా నోరునొక్కుతున్నారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- శ్రీధర్‌బాబుగారూ, ఇద్దరు మంత్రులు కూడా తమరికి చెప్పారు., మీ స్టాండ్ ఏమిటి., ఒకవేళ లోపాలు ఉంటే ధరణి వద్దంటారా? ఒక మాట చెప్పేయండి కదా.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- అది రద్దుచేయాలని కోరుతున్నాము సార్. దానిలో ఇంకేమీ స్టాండ్ లేదు. మేము ఈరోజు కూడా చెపుతున్నాము, ఆ స్టాండుకు సంబంధించిన విషయంలో మా పార్టీకి కానీ, మేము ఇక్కడ మాట్లాడేదానికి కానీ బేధాభిప్రాయాలు లేవు. ఈరోజు క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై డిమాండ్ల పరంగా మీ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈరోజు నేనుకూడా చెబుతున్నాను..

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, శ్రీధర్ బాబుగారు కూడా ధరణి మీద వారి పార్టీ అభిప్రాయాన్ని, ధరణిని రద్దు చెయ్యాలని చెప్పారు. ప్రజలే నిర్ణయం చేస్తారు. మరి మళ్ళీ ఆ పాతరోజులు, అ వ్యవస్థ, ఆ పోవడాలు, ఆ లంచాలు ఇవ్వడాలు, కాళ్ళకు వేసుకున్న చెప్పులు అరిగిపోయేలా తిరగడాలు., అవన్నీ వారు కావాలి అనుకుంటున్నారేమో, అది వాళ్ళ విజ్ఞతకు వదిలేస్తాము. అలాగే ఇంకో విషయంలో కూడా వారి స్టాండు చెపితే సంతోషిస్తాము. వారి పార్టీకి సంబంధించిన ఒక ముఖ్య నాయకుడు ప్రగతి భవన్‌ని బాంబులు వేసి బద్దలు కొడతాం అన్నారు సార్ వారి పార్టీ అధ్యక్షుడు. మరి దానిమీద కూడా వారి స్టాండు చెపితే, వారి గురించి ప్రజలకు ఇంకా అన్నీ విషయాలు అర్థం అవుతాయి. ఆ విషయంలో కూడా తమరి స్టాండు చెప్పమని నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ధరణి అనే వ్యవస్థలో . . మీరడిగిన స్టాండే చెపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారు మీరు మాట్లాడతారా లేదా శ్రీధర్‌బాబు గారు మాట్లాడతారా? శ్రీధర్ బాబు గారూ, మీరు మాట్లాడుతున్నారుగా, మీరు కంటిన్యూ చేయండి. ఇది ఇద్దరి మధ్యన జరిగేది కాదు కదా? Please I request Sridhar Babu to continue.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, డిమాండ్ల మీద శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతున్నారు, వారినే కంటిన్యూ చేయమనండి. ఒకవేళ భట్టిగారు మాట్లాడాలి అనుకుంటే వారి అధ్యక్షుడు ప్రగతి భవన్‌ని బాంబులు వేసి బద్దలు కొడతా అన్న దానిమీద స్టాండు చెప్పాలి అనుకుంటే సి.ఎల్.పి నాయకుడు కరెక్టుగా సూట్ అవుతారు సార్. మరి

వారన్నదానికి ఇప్పుడు స్టాండు చెప్పాచ్చు, మాకేమీ అభ్యంతరం లేదు. ధరణి మీద మాత్రం శ్రీధర్‌బాబుగారు కంటిన్యూ చేస్తారు.

మిస్టర్ స్పీకర్ :- శ్రీధర్‌బాబు గారు.. అయ్యా భట్టి గారూ, ధరణి మీద శ్రీధర్‌బాబు గారు కంటిన్యూ చేస్తున్నారు., let him continue, let him say.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) :- సార్ ఒక్కటే నిమిషం. ధరణిలో సమస్య తీవ్రంగా ఉన్న మాట వాస్తవం. ఎందుకు తీవ్రంగా ఉందనే అంశం తప్పనిసరిగా మీద్వారా రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మీరు వాటిని రెక్టిఫై చేస్తారా? లేదా అనేది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:- సరే చెప్పండి ఏమి చెప్పదలచుకున్నారో.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సార్ నేనే మంటున్నానంటే తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్య అంతా కూడా భూమి గురించే. ఇక్కడ జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూనే జరుగుతున్నాయి. 70వ దశకంలో వచ్చినటువంటి నక్సల్బరి ఉద్యమం కానీ, అంతకు ముందు జరిగిన పోరాటం కానీ అన్నీ భూమికోసమే కదా సార్. ఆ భూమికోసం జరిగినటువంటి పోరాటంలో భూస్వాముల చేతుల్లో ఉన్నటువంటి వేలాది ఎకరాలు ప్రజలకు అందుబాటులో లేనపుడు అటువంటి సమయంలో ఒత్తిడి, తీవ్రత, అరాచకం, అక్రమాలు, ఉత్పత్తి రంగం అంతా కొంతమంది గుత్తాధిపత్యం చేతుల్లో పెట్టుకున్నప్పుడు, ఒక వ్యవస్థ ఫెయిల్ అయినపుడు .. నేను చాలా సందర్భాలలో చెపుతున్నాను. ఆ భూమి పంపిణీ గురించి మీకు కూడా తెలియంది కాదు. మీరు కూడా మంత్రిగా ఉన్నారు. మంత్రిగా మీరు జిల్లాల పర్యటన చేసేటప్పుడు పరిస్థితులు ఎంత ఉద్భతంగా ఉండేవి. ఒకానొక సందర్భంలో మీరుకూడా నాకు చెప్పారు. ఆరోజుల్లో ఇదే ఉద్యమాల ద్వారా జెండాలు పాతి లక్షలాది ఎకరాల్లో భూపంపిణీ చేశారు. ఎలాగో పంచారు కదా అని ఆ భూస్వాములు తెల్లకాగితాల మీద రాసి వదిలేశారు. ఇప్పుడు సమస్య ఎక్కడ వచ్చిందంటే ..

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారు, మీరు ఒక్క నిమిషం అన్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సార్, ధరణిదే సార్, నేను ఎక్కడా పోవడం లేదు.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- సార్, భట్టిగారు మళ్ళీ స్వీపింగ్ రిమార్కులు చేస్తున్నారు. అలాకాదు సార్, స్పెసిఫిక్‌గా ఈ గ్రామంలో, ఇగో ఇక్కడ ఈ సమస్య ఉంది. పాతవాళ్ళు మళ్ళీ వచ్చి ఉన్నారు. లేకపోతే దున్నుకునేవాళ్ళని దున్ననియ్యడం లేదు అనే సమస్య ఉంటే స్పెసిఫిక్‌గా చెప్పమనండి. తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. డిమాండు మీద శ్రీధర్‌బాబుగారు మాట్లాడకపోతే వేరే వారికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- శ్రీధర్‌బాబు గారు, Please Sridhar Babu garu, otherwise I will call others. I am calling Sridhar Babu garu. మీరే ఒక్క నిమిషం అంటారు, ఐదు నిమిషాలు మాట్లాడతారు. మళ్ళీ సమయం ఇవ్వలేదు అంటారు. మీకు బాగా అది అలవాటై పోయింది. సమయం తీసుకుంటారు, సమయం ఇవ్వలేదు అంటారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు మీతోని మాట్లాడినా అంటారు, ఎక్కడ మాట్లాడానో నాకు తెలవదు. శ్రీధర్‌బాబు గారూ.. Let him continue Batti gaaru, let him continue. మీరు ఒక్క నిమిషం అన్నారు ఐదు నిమిషాలు అయింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ధరణికి సంబంధించి కాస్తు కాలంలో కొన్ని దశాబ్దాలుగా ఉన్నటువంటి వారు వారి హక్కు కోల్పోయారు. వారందరూ పేద, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన వాళ్ళే. 40, 50 ఏళ్ళ క్రితం భూస్వాములు ఆ భూములను వదిలిపోయినా పట్టా కాలంలో వారిపేర్లే ఉన్నాయి కాబట్టి తిరిగి భూములన్నీ వారిచేతికి పోయాయి. దీనివల్ల తెలంగాణలో ఉన్నటువంటి అనేకమంది బడుగు, బలహీన వర్గాల వారికి నష్టం జరిగింది కాబట్టి ధరణిలో

తీసేసిన కాలమ్స్ అన్నిటినీ మళ్ళీ తిరిగి పొందుపరుస్తామని మేము చాలా స్పష్టంగా చెపుతున్నాము, మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా డిమాండు చేస్తున్నాము. ఆ కాలమ్స్ అన్నీ పెట్టండి లేకపోతే పేద ప్రజలకు నష్టం చేసినవాళ్ళం అవుతాము. ఇవాళ లీగల్‌గా, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ప్రభుత్వం విఫలం అయితే ఇంకొక వ్యవస్థ పుట్టుకొని వస్తుంది. ఆ వ్యవస్థ పుట్టుకొని రావడం కూడా మంచిది కాదు. కాబట్టి విఫలం కాకుండా ఉండాలంటే తొలగించిన కాలమ్స్ అన్నీ కూడా మీరు పొందుపరచి ధరణిని రెక్టిఫై చేయాల్సిందే, ఆ కాలమ్స్ తొలగిస్తే న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

1.40 మ. **శ్రీ డి. శ్రీధర్ బాబు** :- అధ్యక్షా, ధరణి పోర్టల్‌కి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై గౌరవ ముఖ్యమంత్రిగారు నివేదికను కోరడం జరిగిందని మేము చూశాము.

మిస్టర్ స్పీకర్ :- తమరు 12 సబ్జెక్టులకిగాను అప్పటి నుండి ఒక సబ్జెక్ట్ పైనే మాట్లాడుతున్నారు. ఈ ఒక్కదానికే స్టికాన్ కావాలనుకుంటున్నారా? అన్ని సబ్జెక్టులపైన మాట్లాడాలనుకుంటే, సమయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలి కదా? I cannot give hours together. There are so many Members. They also want to speak. మీ సంఖ్యను బట్టి సమయం ఉంటుంది. దయచేసి అర్థం చేసుకోండి. నా కంటే ఎక్కువ సీనియర్ మీరు. అర్థం చేసుకోండి. వందమందికి అంతే సమయం, ఐదుమందికి అంతే సమయం ఇవ్వమని వ్యవస్థలో ఎక్కడా లేదు. కాబట్టి మీకు ఇచ్చిన సమయాన్ని బట్టి మాట్లాడండి. 12 డిమాండ్స్ ఉన్నాయి. లేదు నేను ఒక్కదానికే మాట్లాడుతానంటే, అలాగే మాట్లాడి, కూర్చోండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో సమస్యలు ఎదురవుతున్నాయని, దాని మీద ఒక నివేదికను కోరిన విషయం మా దృష్టికి వచ్చింది. ప్రత్యేకంగా ఒక రెండు,మూడు అంశాలు. మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు వీటికి పరిష్కారం ఏ విధంగా చేస్తారనేది చెబుతారనుకుంటున్నాను. మనం ఈ మధ్యలో చూశాము. ఎక్కువ మంది రైతులు సర్వే నెంబర్లు తప్పుగా నమోదు కావడం, ఒకరికి బదులుగా మరొకరి పేరు ఉండడం, యజమాని పేరు తప్పుగా రావడం వంటి సమస్యలు మనం చూశాము. కొత్త పాస్‌బుక్కులలో విస్తీర్ణత విషయంలో కూడా నమోదైన విస్తీర్ణతలో కూడా తేడాలు ఉంటున్నాయి. ఒకరికి ఒక ఎకరం మాత్రమే ఉంటే, ధరణిలోకి వచ్చింది ఇరవై గుంటలు, ముప్పై గుంటలు. దాని సవరణకి సంబంధించిన అంశాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రధానంగా మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమర యోధుల గురించి ఇచ్చిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని చెప్పడం జరిగింది.

ఈరోజు నేను సభ దృష్టికి ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. నా సిఎల్‌పిలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సోదరుడు శ్రీకాంత్‌గారి తండ్రికి ఇచ్చిన భూమి గురించి అనేక సందర్భాలలో గౌరవ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చాను. మంత్రిగారు కూడా క్రింది స్థాయిలో మాట్లాడినట్లు మా సోదరులు చెప్పారు. కాని అక్కడ తహసీల్దార్‌గారు ఈనాటికి కూడా పని చేయకపోవడం వలన ఈ విధమైన సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉండడం అనే ప్రస్తావన ఈరోజు తీసుకురావడం జరిగింది. ఇలాంటివి అనేక సమస్యలు ఉన్నాయి. స్వాతంత్ర్య సమర యోధులు మరియు మాజీ సైనికులకు చెందిన భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయి. ఆ సమస్యలు ఏ విధంగా పరిష్కారం అవుతాయి? భూమికి ఆధార్ నంబర్ అనుసంధానం కాకముందే, ఎవరైనా రైతు చనిపోయి ఉంటే, ఆ భూమి వివరాలు ధరణిలో నమోదు కావడం లేదు. అదే విధంగా అసైన్డ్ భూముల విరాసత్‌కు అవకాశం ఇచ్చినా, సాఫ్ట్‌వేర్‌లో సమస్యల వలన హక్కుల మార్పిడి జరగడం లేదు.

అదేవిధంగా ఆధార్ అనుసంధానం చేస్తున్న సందర్భాలలో కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతున్నాయి. లింక్ డాక్యుమెంట్‌లో ఒక పేరు, ధరణిలో మరొకరి పేరు వస్తున్నది. దానికి సంబంధించి అనేక ఇష్యూస్ ఏర్పడుతున్నాయి.

యాజమాన్యం విషయంలో ఒకరి భూమి మరొకరి ఖాతాలోకి పోతున్నది. కుటుంబ యజమాని తన భూమిని ఒకరి కంటే ఎక్కువగా గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటే, ఒకే డాక్యుమెంట్ ద్వారా ఇచ్చే అవకాశం లేదిప్పుడు. సో నేను ఏమంటున్నానంటే ఒకే డాక్యుమెంట్ ద్వారా ఇచ్చే అవకాశాన్ని సాఫ్ట్‌వేర్‌లో పెట్టే అవకాశం ఉంటే ఈజీగా ఉంటుంది. ఏదెనా ఒక సర్వే నెంబర్‌లో కొంత భూమి న్యాయ వివాదంలో ఉంటే, ఆ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమి కూడా నిషేధిత జాబితాలోకి పోతున్నది. ఉదాహరణకి మా భూమి కూడా ఆ విధంగానే పోయింది.

భూసేకరణలో భూమిని కోల్పోయిన రైతుల భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చారు కుుక ఆ నిస్తీర్ణత తక్కువగా నమోదై, దరఖాస్తు చేసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోతున్నది. కొన్ని సర్వే నెంబర్లలో ప్రభుత్వానికి, ప్రైవేటు వ్యక్తులకి చెందిన భూమి ఉన్నట్లు గతంలో, ఊర్లలో కొన్ని చోట్ల ఇటువంటి వాటిని సున్నా అని గుర్తించారు. వారు లేరు అని రికార్డులలో ఇవ్వడం వలన, అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ముఖ్యంగా భూమి పట్టాదారుకి సంబంధించిన విషయంలో. ధరణికి సంబంధించిన విషయంతోపాటు, ఈరోజు అసైన్డ్ భూములకి సంబంధించి ఇంతకుముందే మా సోదరులు చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీ హయాంలో 24 లక్షల ఎకరాలను ఎసైన్డ్ చేసినట్లు మీరే చెబుతా ఉన్నారు. మేము కోరుతా ఉన్నాము ఎవరికైతే అసైన్డ్ చేశామో పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించి అసైన్డ్ భూములను ఆక్షన్‌లో పెట్టకూడదని..

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, ఇక్కడ విషయం ఏమిటంటే 24 లక్షల ఎకరాలు అసైన్ చేసినట్లు మేము చెప్పలేదు. ఈ ధరణి పోర్టల్ ద్వారా మొత్తం 24 లక్షల డాక్యుమెంట్స్, అంటే ఇరవై నాలుగు లక్షల లావాదేవీలు జరిగినాయి ధరణి పోర్టల్ ద్వారా అని చెప్పినాము. ఈ ఏడాదిన్నర కాలంలోనే. అంటే ధరణి పోర్టల్ అంత పర్‌ఫెక్ట్‌గా, అంత పారదర్శకంగా జరుగుతున్నది కాబట్టే 24 లక్షల లావాదేవీలు చేయడం జరిగింది. జరిగిన లావాదేవీలకు సంబంధించి ఎటువంటి గ్రీవెన్స్‌స్ కూడా లేవు. ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పడమే మా ఉద్దేశం.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, 24 లక్షలు కాకుంటే ఆ నాటి ప్రభుత్వంలో 22 లక్షలు అనుకోండి. వారు అసలు ఏ గ్రీవెన్సు లేదని అంటున్నారు. చాలా ఊర్లలో ఈరోజు పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ క్రింద మీరు హరిత హారం కార్యక్రమంగాని, కలెక్టర్ ఆఫీసులకు గాని, స్మశాన వాటికల కొరకు గాని అనేక సందర్భాలలో ఈ అసైన్డ్ భూములను తీసుకుంటున్నారు. ఈరోజు ఆ భూములను వెనుకకు తీసుకోవడం వలన చాలా మంది పేదవారికి ఇబ్బంది జరిగిన మాట వాస్తవం. దానిని తిరిగి వారికి ఇచ్చే కార్యక్రమం చేయాలని కోరుతున్నాను. ఈ విషయం నేను గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా చెప్పాను. దళితులకు చెందిన భూములను హరితహారం కార్యక్రమం కొరకు తీసుకుంటున్న మాట మాత్రం వాస్తవం. ఈ విధంగా జరుగుతా ఉన్న సందర్భంలో హైదరాబాద్ రంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో అసెన్డ్ భూములకు సంబంధించి నేను గౌరవ మంత్రివర్యులను కోరుతా ఉన్నాను ఇక్కడ అసైన్ చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి తిరిగి ఆక్షన్ చేయవద్దని నేను కోరుతా ఉన్నాను. వారు ఆ జీ.ఓ. ప్రకారం ఇల్లు కట్టడం చేయలేదో, లేకుంటే వారు ఉపయోగించలేదో, పబ్లిక్ పర్పస్ క్రింద వెనుకకు తీసుకునే విధంగా జీ.ఓ. లో ఉంటుంది. కాని not for public auction. మీరు పబ్లిక్ ఆక్షన్ చేస్తా ఉన్నారు. ఈ రోజు అక్కడ ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి రంగారెడ్డి జిల్లాలో, ఈ ఆక్షన్‌కి సంబంధించి లెక్కలు తీసుకుని, గౌరవ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. వాటిని కూడా చూడాలని కోరుతున్నాను. ఈరోజు ఫార్మాసిటీకి సంబంధించి కూడా Government is not a private entrepreneur. మీరు ఫార్మాసిటీ కొరకు ఎకరం [1]**** చొప్పున తీసుకుంటున్నారు, ప్రైవేట్ కంపెనీ యాజమాన్యాలకు [2]***అమ్ముతున్నారు. ఈరోజు నేను చెబుతా ఉన్నా అధ్యక్షా, ఆ విధంగా చేయకుండా, ఆ పేద రైతుల...

1*** Expunged as ordered by the Chair.
2*** Expunged as ordered by the Chair.

SRI K.TARAKA RAMA RAO :- My friend Sridhar Babu garu is a learned and well-educated man, Post-Graduate from Hyderabad Central University. He worked as Higher Education Minister and also Legislative Affairs Minister. మంచి మిత్రుడు సార్. కాకపోతే దురదృష్టకరం ఏమిటంటే రాజకీయాల్లో విమర్శ కోసమే విమర్శ, అబద్దాన్ని అసత్యాన్ని అందంగా, వినసొంపుగా చెబితే అది నిజమైపోతుందనుకున్నట్లు వారు మాట్లాడేస్తున్నారు. ఎంత స్వీపింగ్ రిమార్క్స్, ఎంత అడ్డగోలుగా మాట్లాడుతున్నారంటే Can Sridhar Babu prove to me that we paid only Rs.8 Lakhs to Pharma city farmers? ఎనిమిది లక్షలకు కొన్నారు, కోటీ ముప్పై లక్షలకు అమ్మినట్లు చెప్పారు. ఒక్క ఎకరం కాదు, ఒక్క సెంటు కేటాయించినట్లు ప్రూవ్ చేస్తారా శ్రీధర్ బాబుగారు? Will you withdraw your words? Will you tender apology to the Government? ఇంత అడ్డగోలుగానా? బయట రాజకీయ వేదికల మీద అడ్డగోలుగా మాట్లాడతారు. దీనినే సావాస దోషం అంటారు అధ్యక్షా. పాపం శ్రీధరన్న మంచోడు, విద్యాధికుడు. మా భట్టన్న కూడా మంచోడు.

1.50 మ. సావాస దోషమేందంటే, వాళ్ల పార్టీకి ఒక అధ్యక్షుడిని పెట్టుకున్నారు. ఆయన పేరు, ఆయన గురించి నేను చెప్పను గాని ప్రగతి భవన్‌ను బాంబులతో బద్దలు కొడతాం, బయట బ్లాక్‌మెయిల్ చేస్తాం, Right to Information Act ని route to income గా మార్చుకుంటాం, ఆర్‌టిఐ పేరిట అడ్డగోలుగా బ్లాక్‌మెయిల్ దందాలు చేస్తాం... అధ్యక్షా అందరికీ తెలుసు. వారు రంగారెడ్డి జిల్లా గురించి చెప్పారు, నేను కూడా అదే సబ్జెక్ట్ గురించి మాట్లాడుతాను. రంగారెడ్డి జిల్లా భూములు,హైదరాబాద్ భూములు వీటన్నింటి గురించి మీ పార్టీలో దఫ్తర్ నడుస్తోంది మీ పార్టీ అధ్యక్షుడి దగ్గర. ఆ దఫ్తర్ సపరేట్ ఆఫీసులో రిటైర్డ్ తహశీల్దారులతో సహా కొంతమందిని కూర్చోబెట్టుకొని ప్రభుత్వాన్ని, ప్రయివేటు వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేసి కోట్లాది రూపాయలను వసూలు చేసే వాళ్లకి ధరణి వల్ల ఇబ్బంది ఉంటుంది సార్. శ్రీధర్‌బాబు గారికి ఉండకూడదు. శ్రీధర్‌బాబు గారికినా విజ్ఞప్తి ఏమిటంటే, ఫార్మాసిటీలో ఇంతవరకు ఒక ఎకరం కాదు, అర ఎకరం కాదు, ఒక గజం కూడా కేటాయించలేదు. మీకు తెలియకపోతే తెలుసుకోండి. రేపు పరిశ్రమల పద్దు ఉంది, అందులో వివరంగా మాట్లాడండి. కాని మిస్‌లీడ్ చేసే విధంగా సత్యదూరమైన మాటలు మాట్లాడుతూ, ప్రభుత్వం మీద అడ్డగోలు ఆరోపణలు చేయడం మంచిది కాదు. Please tender an apology. ఎందుకంటే మీరన్నారు, ఫార్మాసిటీలో 3*** ఇచ్చారని అన్నారు. మీరు రుజువు చేయగలుగుతారా? ఒక గజమైనా ప్రభుత్వం అమ్మిందా? ఇట్లా సత్యదూరంగా ఎందుకు మాట్లాడుతారు? Let him withdraw those words otherwise you have to expunge from records. ఎందుకంటే, సత్యదూరమైన మాటలు మాట్లాడి ప్రభుత్వం మీద బదనాం పెట్టి, బదనాం చేసి ఏదో రాజకీయంగా లబ్ధి పొందుదామని ప్రయత్నమేదో వారు చేస్తున్నారు. దయచేసి విజ్ఞులైన శ్రీధర్‌బాబు గారు ఉపసహరించుకోవాలి, లేదా మీరైనా తొలగించాలని నేను కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. If my statistics or my price or what I have been quoted is wrong then correct it. But the point here is మీరు ఎంత ఇస్తున్నారో చెప్పమనండి అధ్యక్షా. ఎంత ఇస్తున్నారు, ఎంతకు అమ్మబోతున్నారో....

మిస్టర్ స్పీకర్ :- శ్రీధర్‌బాబు గారు, బయట మీరు రాజకీయంగా ఏం మాట్లాడుతున్నారో అది బయటకు తెలుసు. This is House. పవిత్రమైన సభ. ఇందులో వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడటం మీలాంటి వాళ్లకు తగదు. ఎందుకంటే మీరు చాలా highly qualified man. కాబట్టి మాట్లాడేటప్పుడు మీరు కూడా కొన్ని అసత్యాలు మాట్లాడితే అందరికి బాధాకరంగా ఉంటుంది. బయట మాట్లాడటం వేరు, రాజకీయంగా మాట్లాడటం వేరు. కాని సభలో మాట్లాడటం మంచి పద్ధతి కాదు. Kindly withdraw your word.

SRI. D. SRIDHAR BABU:- Sir, I stand corrected if I am not right. నేనేమి అడుగుతున్నాను సార్, రైతులు ఇబ్బంది పడుతున్న సందర్భంలో consent awardకి సంబంధించిన అంశం వచ్చింది. ఇది రెవెన్యూకి

3*** Expunged as ordered by the Chair.

సంబంధించిన అంశం. Consent award ఇవ్వకుండా ఈరోజు general award తయారు చేసే కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి... ఎందుకంటే మా దగ్గర అనేక భూములకు సంబంధించిన ప్రాజెక్టు పనులు నడుస్తున్న సందర్భంలో మీరు మొదలు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకి సంబంధించి general award నడుస్తున్న దానిని consent award ఇచ్చినందువల్ల ఇబ్బంది పడుతున్నారు. ఈరోజు రెవెన్యూకి సంబంధించి నేను చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మినిస్టర్ గారు స్పెసిఫిక్‌గా ఆ ఇష్యూ గురించి అడిగారు. ఆ విషయంలో నేను అడుగుతున్నాను, kindly withdraw that word. ఆ స్పెసిఫిక్ ఇష్యూ గురించి మాట్లాడినప్పుడు విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ కె. తారక రామారావు:- స్పెసిఫిక్‌గా ఆరోపణలు చేసి 4*** అమ్ముతున్నారని ఆధారాలు లేకుండా అడ్డగోలుగా ఆరోపణలు చేసి, I stand corrected అని అందరికి ఇంగ్లీషులో చెబితే ఎట్లా సార్. I stand corrected ఏంది సార్, చేసింది తప్పుడు ఆరోపణ. ఉపసంహరించుకోవడానికి భేషజం ఎందుకు? తప్పుడు మాటలు మాట్లాడటమెందుకు, భేషజమెందుకు? Sir, I request you that if the Member is not withdrawing, please expunge from the records.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- నేను ఏమంటున్నాను. ఎందుకు తీసుకుంటున్నారో చెప్పమనండి సార్. లేకుంటే తీసుకున్న ల్యాండ్స్ వాపసు ఇచ్చేయమనండి. If I am wrong, it is for the Chair to expunge or keep it.

మిస్టర్ స్పీకర్:- మీరు సీనియర్ సభ్యులు, విత్‌డ్రా చేసుకుంటే మాట్లాడనిస్తాను.

(అంతరాయం)

శ్రీధర్‌బాబు గారూ, నిరాధారమైన ఆరోపణ మంచిది కాదు If you want to withdraw that word then I will allow.

4*** Expunged as ordered by the Chair.

(అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- తమరి ద్వారా గౌరవ శ్రీధర్‌బాబు గారికి విజ్ఞప్తి, దయచేసి రాజకీయ కోణంలో ఇక్కడ మాట్లాడకుండా వారు ఇప్పటికే చాలా విషయాలు చెప్పారు. అవన్నీ నేను నోట్ చేసుకున్నాను. అన్ని వారు చెప్పినవే సార్. ధరణి మీద చెప్పినవన్నీ నేను నోట్ చేసుకున్నాను. ఇంకా ఏమైనా ఉంటే తొందరగా కంక్లూడ్ చేయమనండి. దయచేసి ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడేది ఉంది. కాబట్టి తొందరగా కంప్లీట్ చేయమనండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- ల్యాండ్ సర్వేకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి దాదాపు రూ.83కోట్లు....

మిస్టర్ స్పీకర్ :- మీరు విత్‌డ్రా చేసుకోవడం లేదు కాబట్టి రికార్డు నుంచి ఆ వర్డ్స్‌ను తొలగిస్తున్నాను. కంటిన్యూ చేయండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, మొత్తం రాష్ట్రంలో ఉన్న భూములకు సంబంధించి సర్వే చేయాలని రూ.83కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చాయి. కాని ఇప్పటి వరకు కూడా ఆ పనులు మొదలు కాలేదు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం ల్యాండ్ సర్వే పూర్తయింది. గౌరవ మంత్రి గారిని ఇంకో విషయం అడిగాం. ఈరోజు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కావాలంటే ప్రభుత్వం బాధ్యతాయుతంగా Land Title Guarantee Act పాస్ చేయాలని కోరడం జరిగింది. దానిపైన గౌరవ ముఖ్యమంత్రి గారు పరిశీలన చేస్తామని ఆ రోజు ధరణి పోర్టల్‌కి సంబంధించిన అంశం వచ్చినప్పుడు చెప్పడం జరిగింది. ఈరోజు మేము చెబుతున్నాం. దయచేసి మంత్రిగారిని కోరుతున్నాను. Assigned lands, tenant lands కి సంబంధించిన ఇష్యూస్‌లో ఒక ఆల్ పార్టీకి కమిటీని కాన్‌స్టిట్యూట్ చేస్తే మా దృష్టికి వచ్చిన సమస్యలను కూడా తీసుకువచ్చి, అక్కడున్న అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను పరిష్కారం చేయడానికి ఆస్కారముంటుందని మా ఆలోచన. ఈ మధ్యలో మేము చూశాం అధ్యక్షా. నేను ఎందుకు చెబుతున్నానంటే, 2013లో మా భూపాల్‌పల్లి జిల్లా

కేంద్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన భూముల్లో కలెక్టరేట్ కడుతున్నారు. కలెక్టరేట్‌కి ముందు ఉన్న భూముల్లో ఈ స్థలాలు ఆరోజు కేటాయింపు చేయడం జరిగిందని, ఆ స్థలాలు రోడ్డు వేయడానికి ఇబ్బందవుతుందని కలెక్టర్ గారు క్యాన్సిల్ చేయాలని ఆర్డర్ ఇచ్చారు. అక్కడున్న చాలా మంది జర్నలిస్టు సోదరులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఈ ఇష్యూని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆనాడు 2013లో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలను పరిరక్షించాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా రెవెన్యూకి సంబంధించిన అనేక అంశాలు ఉన్నా మీరు సమయం తక్కువగా ఉందని చెబుతున్నారు.

(మైక్ కట్)

మిస్టర్ స్పీకర్ :- ఒక్కనిమిషం, రసమయి బాలకిషన్ గారికి ఇచ్చిన సమయం అర్థగంటే. తమరికి అంతకంటే ఎక్కువ సమయమిచ్చాం. Please conclude.

2.00 మ. **శ్రీ డి. శ్రీధర్‌బాబు** :- అధ్యక్షా, వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి వచ్చేసరికి, ట్రైబల్ వెల్ఫేర్ గాని, ఎస్.సి, ఎస్.టి మైనారిటీలకు సంబంధించి మీరు కేటాయింపులు చేసిన పద్దులను 2018-19, 2019-20, 2020-21 సంవత్సరాలకు గాను కేటాయింపులు చేసిన దాంట్లో బడ్జెటరీ ఎస్టిమేషన్స్‌కు సంబంధించి బడ్జెటరీ యాక్చువల్స్‌కి సంబంధించి కేటాయింపులు ఏవిధంగా ఉన్నాయో చెపుతున్నాను అధ్యక్షా. మంత్రిగారు కేటాయింపులు ఎక్కువగా పెద్దస్థాయిలో చూపిస్తున్నారు కానీ ఆవిధంగా ఖర్చు జరగడం లేదు.

సమయం లేదు కాబట్టి ఉదాహరణకు ఒక్క ట్రైబల్ వెల్ఫేర్ సంస్థ గురించి చెబుతాను. 2019-2020వ సంవత్సరానికి మీరు కేటాయింపులు చేసిన దానిలో 16శాతం ఖర్చు చేశారు. 2020-2021 35శాతం తక్కువ ఖర్చు అయ్యింది. 2021-2022 సంవత్సరానికి 26శాతం తక్కువ ఖర్చుఅయింది కాబట్టి ఈ సారి కూడా మీరు కేటాయింపులలో లెక్కలు చూపించారు. మీరు ఏదైతే చూపించారో ఆవిధంగా ఖర్చు చేయడం జరగడం లేదు. కాబట్టి మీరు ప్లాన్ చేసిన బడ్జెట్ ఏవిధంగా ఖర్చు చేస్తారు? ఏవిధమైన ప్రయత్నం చేస్తారనేది వివరంగా చెప్పాల్సిందిగా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను. ఎక్స్‌పెండీచర్ విషయానికి వచ్చేసరికి ఆవిధంగా ఉంది. బీసీ వేల్ఫేర్ విషయానికి వస్తే తెలంగాణ రాష్ట్రంలో జనాభాలో 50శాతం పైన బలహీనవర్గాలు ఉన్నాయి. ఉన్న బలహీన వర్గాలకు సంబంధించి కేవలం ఆరు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఈ బడ్జెట్ ప్రతిపాదనలో పెట్టడం జరిగింది. ఈ బలహీన వర్గాలకు సంబంధించి కేటాయింపును 20 వేల కోట్ల రూపాయలకు సవరణ చేయాల్సిందిగా కోరుతున్నాను. అప్రాప్రియేషన్ బిల్లు వచ్చేవరకు సవరణ చేసి వారు అడుగుతున్న అనేక అంశాల మీద బడ్జెట్ సవరణ చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఫెడరేషన్‌లు ఏర్పాటు చేశారు. మొత్తం 11 ఫెడరేషన్‌లు ఏర్పాటుచేసి గత మూడు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బలహీనవర్గాలకు సంబంధించిన ఫెడరేషన్‌లకు ఇప్పటివరకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు. మేము కోరుతున్నదేమంటే ఫెడరేషన్‌లను బలోపేతం చేయడానికి కావలసిన నిధులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కావలసిన అధికార బృందాన్ని ఇచ్చి వారు అనుకున్న లక్ష్యాలను చేరుకునే దిశలో సహకరించే కార్యక్రమాలను ప్రభుత్వం చేయాలని కోరుతున్నాము. 11 ఓబిసికి సంబంధించిన ఫెడరేషన్స్‌తోబాటు, మున్నూరు కాపుకు సంబంధించి అనేక రోజులుగా డిమాండ్ ఉంది. మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, ఈ కార్పోరేషన్‌కు సంబంధించి నిధులు ఇవ్వాలని, స్థలం ఇవ్వాలని, ఆత్మగౌరవ భవనానికి స్థలం ఇవ్వాలని, ఇంతేగాక ప్రతిజిల్లాలో విద్యార్థిని, విద్యార్థులకు భవన వసతులు కల్పించాలని అధిక సంఖ్యలో ఉన్న వారిని గుర్తించాలని గౌరవముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము. నేను ఇంకొక విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మైనారిటీ రిజర్వేషన్‌కు సంబంధించి సుప్రీంకోర్టులో ఉన్న అంశం ఆనాడు కాంగ్రెస్ పార్టీ

హాయంలో 4 శాతం ఉన్న రిజర్వేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం 12శాతం చేస్తామని ఇప్పటివరకూ చేయలేదు ఇంకా ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉంది. ఇమామ్ మౌజమ్‌ల గౌరవ వేతనం విషయానికి వస్తే రూ.5000లు ఇస్తున్నారు. ఇప్పుడు పెరుగుతున్న ధరలకు సరిపోవడం లేదు. ఇమామ్ మౌజమ్‌కు సంబంధించి కొత్తగా 16వేల అప్లికేషన్‌లు వచ్చాయి, వీటిని కూడా పరిశీలన చేయాలని కోరుతూ, వారికి కూడా గౌరవ వేతనం ఇవ్వాలని, అదే విధంగా ఆ గౌరవవేతనం కూడా పెంచాలని మంత్రిగారిని కోరుతున్నాను. అనేక మైనారిటీ స్కూల్స్‌లో, సంక్షేమ విభాగాలలో పనిచేస్తున్న, కంప్యూటర్ సైన్స్ విభాగాలలో అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వారందరిని రెగ్యులరైజ్ చేయాలని పదే పదే గౌరవ మంత్రివర్యులకు గుర్తు చేస్తున్నాను. అంతేగాకుండా ట్రైబల్‌వెల్ఫేర్‌కు సంబంధించి పోడు భూముల విషయం ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉంది. ఈ సమస్యను పరిష్కారం చేసే దిశలో లేకపోతే అటవీశాఖలో ఉన్న అధికారులకు చాలా ఇబ్బంది ఉంది. అటవీ ప్రాంతంలో దుక్కిదున్ని వ్యవసాయం చేసుకుని బ్రతికే పేద, గిరిజన, ఆదివాసీలకు, బలహీన వర్గాలకు సంబంధించి రైతు సోదరులకు న్యాయం చేయాలని కోరుతూ వేచి చూస్తున్న రైతు సోదరులకు పోడు భూముల సమస్య పరిష్కారం చేయాలని మీ తరపున ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

మాప్రాంతంలో మహాదేవ్‌పూర్‌లో ఇంతకుముందు మాడా ఏరియా అప్రోచ్ ప్రోగ్రామ్ ఆఫీసు ఉండేది, దానిని కూడా ఇప్పుడు తీసేయడం జరిగింది. మాప్రాంతంలోని గిరిజనులు ఐటిడిఏని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కనీసం మాడా ఆఫీసునైనా ఎక్కడుందో అక్కడ తిరిగి ప్రారంభోత్సవం చేయాలని కోరుతున్న సందర్భాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఐటిడిఏ ఆఫీసు, మాడా ఆఫీసు ఏర్పాటు చేయాలని మాప్రాంతవాసుల తరఫున మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా సోషల్‌వెల్ఫేర్‌కు సంబంధించి డా.బి.ఆర్ అంబేద్కర్ గారు మనందరికి ప్రధానంగా ఆదర్శంగా చెప్పవచ్చు. మంత్రి గౌరవ కేటిఆర్ గారు కూడా ఇక్కడే ఉన్నారు. మా సీనియర్ నాయకుడు హనుమంత్ రావుగారు పంజాగుట్టలో అంబేద్కర్ గారి విగ్రహానికి సంబంధించిన అంశం మీదృష్టిలో ఉంది. పంజాగుట్టలో అంబేద్కర్ సంఘాలకు చెందిన వారు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే కొంత మంది అధికారులు అర్ధరాత్రి విగ్రహాన్ని తీసుకుపోయి పోలీస్‌స్టేషన్‌లో పెట్టారు. ఆ అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. తప్పిదం జరిగిందని అక్కడ స్పష్టంగా కనపడుతుంది. కోర్టు కూడా డైరక్షన్ ఇచ్చింది. Please try to solve the problem our request is .... I don't want to dispute it Sir. నేను ఆ సమస్య పరిష్కారం చేయమని కోరుతున్నాను, ఒకటేమో సెక్రటేరియట్ అంటారు? మరొకటి 120 అడుగులని అంటారు? what is this Sir? పాజిటివ్ వే లో ఆలోచన చేయమని కోరుతున్నాను. పంజాగుట్టలో పెట్టడానికి ఇబ్బందేముంది. సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చింది ఈ విషయంలో సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నాము. ఈవిషయానికి సంబంధించి సమాధానం చెప్పమని మీ ద్వారా వారిని కోరుతున్నాను. సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి చాలా అంశాలున్నాయి దయచేసి మీరు సమయం ఎక్కువ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- శ్రీధర్‌బాబుగారూ, మీరు సమయం ఇచ్చినా కూడా ఇవ్వలేదు అంటున్నారు.

శ్రీ డి.శ్రీధర్ బాబు :- సమయం ఇవ్వలేదని అనడం లేదు సార్, కొద్దిగా ఎక్కువ సమయం కేటాయించమని అడుగుతున్నాను. మీరు మమ్మల్ని తప్పు పడుతున్నారు. మీరు ఇస్తున్నారు ఇంకా కొద్దిగా ఇవ్వమని కోరుతున్నాము.

MR. SPEAKER :- Kindly please conclude.

SRI D.SRIDHAR BABU :- Sir, I would like to pass on this representation about the statue

of Baba Saheb Ambedkar. సివిల్ సప్లైస్ అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించి కనీస మద్ధతు ధర ఇవ్వాలని అనేక సందర్భాలలో చెప్పాము. ఇంతకుముందు కూడా ప్రస్తావించాము. గౌరవ మంత్రి కమూలాకర్ గారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి మళ్లీ ఒకసారి ప్రస్తావిస్తాను. రైస్ మిల్లర్ చేతిలో రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణం చూస్తున్నాము ట్రిప్ షీట్, ఎమ్ఎస్ కొనుగోలు కేంద్రాలు ఏడు వేలు ఏర్పాటు చేశామని మంత్రిగారు చెప్పారు. ఈ ఏడు వేల కేంద్రాల దగ్గరికి రైతులు ధాన్యం ఎప్పుడైతే కొనుగోలుకు తీసుకువస్తారో ఆ అమ్మకం తూకం అయిన తరువాత ట్రిప్ షీట్ రైతుకు అక్కడే ఇవ్వాలి, ట్రిప్ షీట్ ఇవ్వడంలేదు మీ దృష్టికి తీసుకువస్తున్నాము.

2.10 మ. ట్రిప్ షీట్ ఇవ్వకుండా ఆ రైతు, లారీ వెంటనే వెళ్లి రైస్ మిల్లర్ల దగ్గర కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. ఆ రైస్ మిల్లర్ దయాదాక్షిణ్యాలతో ఇన్ని క్వింటాళ్లే వచ్చాయి, బస్తాకు 4 కేజీలు కట్ చేస్తాము అంటే ఆ పరిస్థితిలో రైతు ఇంత దూరం వచ్చాము గనుక ఏదో ఒకటి ఒప్పుకుందామని పోయి ఈ రోజు క్వింటాలుకి ఏడు నుంచి ఎనిమిది కిలోల తరుగు పేరిట రైస్ మిల్లర్లు రైతును ఇబ్బంది పెడుతున్న తరుణాన్ని గౌరవమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటి వరకు కూడా ఈ వానాకాలంలో కొనుగోలు చేసిన ధాన్యానికి మూడు వందల కోట్ల రూపాయలు రైతులకు ఇంకా చెల్లించలేదు. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం నుంచి కార్పొరేషన్‌కి ఇరవై వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. సరైన సమయంలో ప్రభుత్వం ఈ కార్పొరేషన్లకు డబ్బులు ఇవ్వకుంటే రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటకు డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. మీరు ఒకసారి ఆలోచన చేయండి, గత సంవత్సరం మూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను అలాట్ చేశారు. కానీ కేవలం ఆరు వందల కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది. దాని వల్ల కార్పొరేషన్ ఇబ్బందుల్లో ఉంది. దానిని చూసే కార్యక్రమం చేయాలి.

రేషన్ కార్డులు, yesterday my learned friend was also telling about this. కొత్త రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం కేవలం ఎన్నికల వరకే పరిమితమవుతున్నాయి. దయచేసి కొత్త రేషన్ కార్డులను అర్హులైన నిరుపేదలకు ఇచ్చే కార్యక్రమం చేయాలి. ఎందుకంటే కొత్తగా మ్యారేజ్ చేసుకున్న వారికి, కుటుంబంలో మరొకరు జన్మిస్తే వారి పేరును యథావిధిగా రేషన్‌కార్డులో నమోదు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంటది గనుక పేర్లు నమోదు కావడంలేదు, రాష్ట్రంలో ఎనిమిది లక్షల అప్లికేషన్లు పెండింగులో ఉన్నాయి.

ఈ రోజు ఎవరైతే పేద రేషన్ కార్డు హోల్డర్స్ ఉన్నారో వారికి కేవలం బియ్యం మాత్రమే దొరుకుతుంది. రేషన్ షాపు బియ్యం షాపు అయిపోయింది. మా ప్రభుత్వ హయాంలో "అమ్మహస్తం" పేరిట తొమ్మిది వస్తువులు రూ.185 ఇచ్చి ఆనాడు పెరిగిన ధరలకు సంబంధించి పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలని "అమ్మహస్తం" కార్యక్రమం ప్రారంభించాము. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ఆ విధమైన కార్యక్రమం చేపట్టి రేషన్‌కార్డు హోల్డర్లకు నిత్యావసర వస్తులు ఇవ్వాలని నేను గౌరవ మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఆర్ అండ్ బికి సంబంధించి గౌరవ మంత్రిగారు కె.తారక రామారావుగారు చెప్పారు. మా ప్రాంతం అంతా కూడా ఇసుకరవాణా జరిగే ప్రాంతం. ఇసుకమాఫియా న్యాయపరంగా మీకు వచ్చే ట్యాక్సులతోపాటు మీ కనుచూపు మేరల్లో, లేదా మీకు కనిపించకుండా ఒక లారీ రవాణా చేస్తే పది లారీలు అక్రమ రవాణా జరుగుతున్నాయి, ఆ సందర్భంలో రోడ్లన్నీ చెడిపోయాయి. మీరు ఒక్కసారి మా ప్రాంతానికి విజిట్ చేయండి. మొత్తం మా ప్రాంతానికి సంబంధించి ఇసుక రవాణా వల్ల, ఇసుక మాఫియా వల్ల మొత్తం రోడ్లన్నీ కూడా పూర్తి స్థాయిలో చెడిపోయాయి. దయచేసి నేను మంత్రిగారిని కోరుతున్నాను, ప్రత్యేక నిధులిచ్చి రోడ్లను బాగుచేయాలని కోరుతున్నాను. డిఎమ్ఎఫ్‌టి నిధులు మా ప్రాంతానికి ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు ఇచ్చే కార్యక్రమం జరుగుతూ ఉంది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- ఆయన సమస్య పరిష్కారం కావాలా? రాజకీయం కావాలా? శ్రీధర్‌బాబు గారికి. ఇసుక లారీలు నడుస్తున్నాయి, రోడ్లన్నీ చెడిపోయాయి, ఆర్ అండ్ బి మంత్రిగారు వినాలి అన్నారు నేను వింటున్నాను. రోడ్లు చెడిపోతే దానిని చేయించే ప్రయత్నం చేస్తాము. అది సమస్య పరిష్కారం. ఇందులో మళ్లీ మాఫియా అంటున్నారు, మాఫియా ఎక్కడ నుంచి వచ్చింది? మాఫియాకు రోడ్డుకు ఏంటి సంబంధం? కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాఫియా ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇసుక మీద మనకు వచ్చే ఆదాయం వంద నలభై కోట్ల రూపాయలు మొత్తం సంవత్సరానికి, పది ఏండ్లల్లో నలభైకోట్లు అప్పుడు మాఫియా. ఇప్పుడు మా ఆదాయం ఎంత, ఎనిమిది వందల కోట్లు వస్తున్నది. పర్‌ఫెక్ట్‌గా చేస్తున్నాము గనుక ఎనిమిది వందల కోట్లు వస్తున్నాయి. ఎందుకు ప్రతిదానికి పాలిటిక్స్, సమస్య పరిష్కారం కావాలంటే రోడ్డు చెడిపోయింది రోడ్డు వేయండి ఇసుక లారీలు తిరుగుతున్నాయి అది పద్ధతి.

(మాట్లాడే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ సభ్యులు)

శ్రీ బానోతు శంకర్ నాయక్ (మహబూబాబాద్):- అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చిన మా స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సభకు నమస్కారం. ఇప్పటివరకు వరకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైంది. ఏ పాలకులు, ఏ ప్రభుత్వాలు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సబ్బండ జాతుల గురించి ఆలోచించలేదు. మా ప్రియతమ నాయకులు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మన సున్న మహారాజు, జన హృదయ నేత, బంగారు తెలంగాణ అభివృద్ధి ప్రదాత గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారు ఇవాళ మా వెనుకబడిన ప్రాంతం, ట్రైబల్ ప్రాంతం. దయచేసి ఆగండి అన్నా.. నాకు రాకరాక అవకాశం వచ్చింది, ఒకటే ఇబ్బంది పెడుతున్నారు. ఒక గిరిజనునికి అవకాశం వస్తే ఇంత ఇబ్బంది పెడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు గిరిజనులు ఆత్మగౌరవంతో భవిష్యత్తు మీద భరోసాతో ఉన్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనులను పట్టించుకున్న పాలకుడు లేడు. గిరిజన సంక్షేమానికి ఒక విధానం అంటూ లేదు.

(మైక్ లేకుండా మాట్లాడే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ సభ్యులు డి.శ్రీధర్‌బాబు)

MR.SPEAKER :- Please conclude within one minute.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- గౌరవ శాసనసభాపతి గారికి ఈ రోజు మేము కోరుతున్నాము. మీరు సమయం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. దానితోపాటు డిమాండ్స్ సంబంధించిన అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఆ ప్రస్తావనకు సంబంధించి మేము కూడా కోరుతున్నాము మీరు ఇచ్చే రిప్లైలో ప్రతి ఒక్క అంశంలో రిప్లై దొరుకుతుందని, ఆ రిప్లైలో ఇచ్చేటప్పుడు, మాకు ఏమన్నా ఇబ్బంది ఉంటే క్లారిఫికేషన్‌కు సమయం ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాము. ఇంకా రెండు, మూడు సబ్జెట్లు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ :- మీకు వన్ మినట్ టైమ్ ఇచ్చానండి, మీరు గంటా, రెండు గంటలు మాట్లాడతాను అంటే దానికి ఎవరు సమాధానం చెప్పాలి. కాదండీ వన్ అవర్ పైనే అయింది. రసమయి బాలకిషన్ అర గంట మాట్లాడారు, ఇంకా పదిమంది మాట్లాడాలి.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- లాస్ట్ సబ్జెక్ట్. గౌరవ మంత్రిగారు ఎక్సైజ్ మినిస్టర్‌గారికి అదేవిధంగా క్రీడలకు సంబంధించి, ఎక్సైజ్ ఆదాయం పెంచాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. ఆ క్రమంలో బెల్టు షాపులు పెద్ద ఎత్తున ప్రతి గ్రామంలో ఉండడం వలన సమాజానికి సంబంధించిన అనేక రుగ్మతలు ఏర్పడుతున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకోవాలని

కోరుతున్నాను. బెల్టు షాపులను రద్దు చేయండి. కాదంటే అడగండి, ప్రతి కిరాణాషాపు బెల్టు షాపు అయిపోయింది. బెల్టుషాపులకు సంబంధించిన అంశం వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రతి ఒక్కరికి సంబంధించి ప్రధానమైన సోషల్ ప్రాబ్లమ్. దానిని దృష్టిలో పెట్టుకొని మీరు కేవలం రెవెన్యూ పరంగా ఆలోచన చేయకండి. ఎక్సైజ్ అడ్మినిస్ట్రేషన్ అంటే కేవలం రెవెన్యూ పెంచాలి అనే ఆలోచనే కాకుండా, గీత కార్మికులకు సంబంధించి నీరా పాలసీని మీరు పెట్టడం జరిగింది. నీరా పాలసీతోపాటు వారికి సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయి, కొత్త సొసైటీస్ అప్లికేషన్లు ఉన్నాయి. దానికి తోడు అనేక అంశాలు, చెట్ల నుంచి కిందపడిపోయి చనిపోయిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచాలని, మెడికల్‌కు సంబంధించిన అనేక అంశాలు మా దృష్టికి తీసుకువచ్చారు, మేము సభ దృష్టికి, గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువెళుతున్నాము.

స్పోర్ట్సుకు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో ఒకటో, రెండో స్పోర్ట్స్ స్టేడియంలు కట్టాలని ఆలోచన చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ప్రతి నియెజకవర్గంలో ఈ సంకల్పం చేస్తున్న సందర్భంలో మీకు ఇచ్చిన నిధులతో గతంలో కూడా తప్పకుండా చేస్తామని చెప్పారు. మా నియోజకవర్గానికి సంబంధించి మంథని, మహదేవపూర్, కాటారంకు సంబంధించి ప్రతిపాదనలు మీ ముందు ఉన్నాయి. వెంటనే వాటిని మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతూ మన రాష్ట్రానికి సంబంధించిన అనేకమంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో పేరుగాంచారు. వారందరికీ సంబంధించి మీరు ఏవిధంగా ఇతర క్రీడలకు సంబంధించి క్రికెట్, లాన్ టెన్నీస్ గానీ కొంత మంది ఈ మధ్యలో చెస్‌కు సంబంధించి కూడా గ్రాండ్‌మాస్టర్స్ అయిన తరుణంలో ప్రభుత్వం పరంగా పూర్తి స్థాయిలో ప్రోత్సాహక కార్యక్రమాలు చేస్తున్న సందర్భంలో అన్ని క్రీడలకు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన వారందరికీ కూడా ప్రోత్సాహకరమైన కార్యక్రమాలు చేయాలని కోరుతూ.. గౌరవ సభ్యులు జగ్గారెడ్డి గారు సంగారెడ్డిలో స్టేడియం ఏర్పాటు చేయాలన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నడు.

2.20 ప.మ. వీటన్నింటిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గౌరవ సభాపతి గారు మాకు సమయం ఇచ్చినందుకు చాలా కృతజ్ఞతలు తెలియజేయడంతోబాటు మరొక్కసారి శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రిగారిని, మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఈ శాసనసభ సమావేశాలను మరికొన్ని రోజులు పెంచి శాసనసభను నడిపించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బానోతు శంకర్ నాయక్ :- అధ్యక్షా, ముందుగా మా ప్రియతమ నాయకుడు కేసీఆర్ గారు మాకు కొత్తగా జిల్లాను ఇచ్చారు, మెడికల్ కళాశాలను, నర్సింగ్ కళాశాలను ఇచ్చారు, వెనుగుర్తి మండలాన్ని ఇచ్చారు, జనవరి 12వ తేదీనాడు పెద్ద మనసుతో జెఎన్‌టియూ నుంచి ఒక కళాశాలను కూడా ఇచ్చారు. మొన్న 6వ తేదీనాడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేరా నెం.159, పేజి నెం.54 నందు మహబూబ్‌నగర్‌కు బదులుగా మహబూబాబాద్ అని చెప్పడం మర్చిపోవడం జరిగింది. మహబూబాబాద్‌కు జెఎన్‌టియూ నుంచి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయడమే కాకుండా అన్ని విధాలుగా మాకు సహకరిస్తున్నందుకు మా ప్రియతమ నాయకుడు కేసీఆర్ గారికి హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన పథకాలతో నేడు గిరిజనులు ఆత్మ గౌరవంతో, భవిష్యత్తు మీద భరోసాతో ఉన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనులను పట్టించుకున్న పాలకులు లేరు,

ప్రభుత్వాలు లేవు. ఎస్.సి, ఎస్.టి, బి.సి సబ్బండ జాతులను ఓటు బ్యాంకుగానే వాడుకున్నారు తప్ప మా గురించి ఆలోచించిన పాపాన పోలేదు. గతంలో గిరిజన సంక్షేమానికి విధానమంటూ లేదు, కానీ మన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గిరిజనుల సంక్షేమంతోబాటు వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నది.

గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కార్యదక్షతతో నేడు గిరిజనులు వ్యాపారులుగా, రాజకీయంగా మరియు అన్ని విధాలుగా మాకు అవకాశం కల్పించిన మహనీయుడు మా ప్రియతమ నాయకుడు కేసీఆర్ గారని తెలియజేస్తున్నాను. గతంలో ఎస్.టి సబ్‌ప్లాన్‌ను వారి ఇష్టమొచ్చినట్లుగా వాడుకునేవారు. కానీ మా నాయకుడు కేసీఆర్ గారి నాయకత్వంలో సబ్‌ప్లాన్ కింద కేటాయించిన నిధులను వారికే ఉపయోగించాలని చెప్పి తరతరాలుగా వివక్షకు గురవుతున్న సామాజిక వర్గాలలో ఎస్.టిలు ప్రధానంగా కనిపిస్తారు. ప్రధాన స్రవంతికి దూరంగా అడవులు, కొండలు, గుట్టల్లో జీవించే గిరిజనులను జన, జీవన స్రవంతికి తీసుకురావాలనే ఒక రాజ్యాంగ రచయిత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశీస్సులతో ముందుకు సాగుతున్న మన ప్రియతమ నాయకుడు కేసీఆర్ గారు. ఎస్.టిల కోసం ప్రత్యేక ప్రగతినిధిని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఎస్.టిల కోసం అత్యధిక నిధులను కేటాయించి, నిబంధనలను పటిష్టంగా అమలుపర్చే విధంగా సబ్‌ప్లాన్ నిధులను గడచిన ఎనిమిదిన్నర సంవత్సరాలలో 42వేల 858.34 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ఇండస్ట్రీ రంగంలో ఎస్.టిలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం టి.ఎస్ ప్రైడ్ అనే పథకాన్ని అమలులోకి తేవడం జరిగింది. ఇందులో భాగంగా 264 ఇండస్ట్రీలను ప్రారంభించిన విషయం అందరికీ తెలుసు. మన ప్రియతమ నాయకుడు కేసీఆర్, కేటీఆర్ గార్లు అన్ని విధాలుగా మాకు సహాయ సహకారాలు అందిస్తున్న విషయం అందరికీ తెలుసు. అందుకోసం 639.24 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది.

ఎస్.టిలు గతంలో కరెంటు మీటర్లు లేక ఇండ్లలో ఎప్పుడో వచ్చే కరెంటు కోసం వైర్లను మెయిన్ లైన్‌లకు పెట్టుకుంటూ ఆ వైర్లను పెట్టడానికి వెళ్లినప్పుడు, కరెంటు మోటర్లు పెట్టడానికి వెళ్లినప్పుడు కరెంటు షాక్‌తోనో లేదంటే పాము కాటుతోనే మరణించిన దాఖలాలు ఎన్నింటినో మనం చూశాము. కానీ ఇప్పుడు మా ప్రియతమ నాయకుడు కేసీఆర్ గారు ఎస్.టిలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించడమే కాకుండా కొండల్లో, కోనల్లో జీవించే గిరిజనులకు రోడ్లు, త్రాగునీరు, సాగునీరు వంటి తదితర అభివృద్ధి కార్యక్రమాలతోబాటు అన్ని రకాల మౌలికవసతులను కల్పించే ఏకైక నాయకుడు భారతదేశంలో మా ప్రియతమ నాయకుడు కేసీఆర్ గారు. ఇవ్వాళ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ఎస్.టిల గృహావసరాల కోసం 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నది. ఈ విధానం ద్వారా 1 లక్షా 942 ఎస్.టి గృహాలకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నది. ఇందుకోసం 2014 నుంచి నేటివరకు 192 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ఇదే సందర్భంలో 221 కోట్ల రూపాయలను ఖర్చుచేసి 3వేలా 433 గిరిజన ఆవాసాలలో విద్యుత్తు వాడకం కోసం మోటర్లు, మిల్లులు తదితర ఇండస్ట్రీల కోసం త్రీ ఫేజ్ కరెంటును కూడా కేసీఆర్ గారి ఆశీస్సులతో ఇవ్వడం జరిగింది.

గిరిజనులకు ప్రత్యేకంగా ఆత్మ గౌరవ భవనాన్ని నిర్మించడం కోసం ప్రభుత్వం నిర్ణయించింది. బంజారాహిల్స్ బంజారులదని గతంలో మా ప్రొఫెసర్ డా.భద్రూ నాయక్‌గారు రాశారు. ఇవ్వాళ మా గొడ్లు, ఆవులు మేపుకోవడానికి

బంజారాహిల్స్ అని పేరు పెట్టడం జరిగింది. అలాంటి బంజారాహిల్స్‌లో రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కేంద్రాలైన ఐటిడిఎలు గిరిజన కేంద్రాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో విస్తరించిన మొత్తం 12 ఎస్.టి అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్మిస్తున్న 7వేలా 200 చదరపు అడుగుల గిరిజనుల భవనాలకు ఒక్కొక్క భవనానికి కోటి రూపాయల చొప్పున మంజూరు చేయడం జరిగింది. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 82వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 121 కోట్ల 50 లక్షల రూపాయలతో మా ఆదివాసీ సోదరులకు కొమరం భీమ్ ఆదివాసీల ఆత్మ గౌరవం సాగేలాగ ఒక పెద్ద భవనాన్ని నిర్మించడం అందరికీ తెలుసు.

ఇంకొకటి మా గిరిజన సోదరుల కోసం 61వెయ్యి 544 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2171 కోట్ల రూపాయలతో సంత్ సేవాలాల్ భవనాన్ని అత్యద్భుతంగా మేం కలలో కూడా ఊహించని విధంగా భవనాన్ని కట్టించినందుకు మా ప్రియతమ నాయకుడు కేసీఆర్ గారికి మా బంజారా బిడ్డల తరఫున, మా ఆదివాసీల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో ఏ కార్యక్రమమైనా జరుపుకోవాలంటే మాకు ఎలాంటి సదుపాయం ఉండేది కాదు. కానీ ఇప్పుడు రాజధానిలో ఇంత పెద్ద భవనాన్ని మాకు ఇచ్చినందుకు మరోసారి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధికారికంగా ఆదివాసీ పండుగలను రాష్ట్రప్రభుత్వం గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల గురించి గతంలో ఏ పాలకులు పట్టించుకోలేదు. ఇప్పుడు సేవాలాల్ జయంతి కావచ్చు, కొమరం భీమ్ జయంతి కావచ్చు, జంగోభాయ్ జాతర కావచ్చు, నాచారం జాతర కావచ్చు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలకు సంబంధించి అన్ని విధాలుగా సహకరించిన కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం రెండేళ్లకొకసారి వచ్చే మేడారంలో జరుపుకునే సమ్మక్క సారలక్క జాతర కోసం 354 కోట్ల రూపాయలను ఈ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి గారికి మా గిరిజనుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎస్.టిల రిజర్వేషన్‌కు సంబంధించి సెప్టెంబర్ 17వ తేదీనాడు అద్భుతంగా ఇదే శాసనసభలో 10 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి పంపిస్తే దున్నపోతు మీద నీరు గారినట్లు ఆ ఫెల్డ్‌ను పక్కన పడేయడం జరిగింది. మా ప్రియతమ నాయకులు కేసీఆర్ గారు పెద్ద మనసు చేసుకొని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి రాజ్యాంగం దామాషా ప్రకారం అధికారికంగా ఆదివాసీ పండుగలను రాష్ట్రప్రభుత్వం గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల గురించి గతంలో ఏ పాలకులు పట్టించుకోలేదు. ఇప్పుడు సేవాలాల్ జయంతి కావచ్చు, కొమరం భీమ్ జయంతి కావచ్చు, జంగోభాయ్ జాతర కావచ్చు, నాచారం జాతర కావచ్చు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలకు సంబంధించి అన్ని విధాలుగా సహకరించిన కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

2.30 నుండి 2.50 మ.

రాజ్యాంగ హక్కులను అమలు చేయాలనే దృఢ సంకల్పంతో ఎస్టీలకు విద్య, ఉద్యోగ రంగాలలో ప్రస్తుతం అమలవుతున్న 6 శాతం రిజర్వేషన్‌ను 10శాతానికి పెంచి దేశానికే ఆదర్శంగా నిలిచింది మా రాష్ట్ర ప్రభుత్వం. అదే సందర్భంలో ఎస్సీ/ఎస్టీ బిసి, మైనారిటీల రిజర్వేషన్లను కూడా రాష్ట్రాలు తమ, తమ జనాభాను అనుసరించి పెంచుకునేలా అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాలు పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. మద్యం దుకాణాల్లో గానీ, మార్కెట్ యార్డ్‌లో గానీ, కాంట్రాక్ట్ అంశాల్లో గానీ రిజర్వేషన్లు కల్పించాలని గత ప్రభుత్వాలకు ఆలోచన ఏమీ రాలేదు. కానీ, మా ప్రియతమ నాయకుడు కెసిఆర్ గారు వాటిలో కూడా రిజర్వేషన్లు కల్పించి 31మంది ఎస్టీలకు రిటైల్ మద్యం దుకాణాలు కేటాయించడం జరిగింది.

మా చిన్నప్పుడు, మేము చదువుకునే రోజుల్లో తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని, మా తండాలో మా రాజ్యం కావాలని లంబాడి హక్కుల పోరాట సమితి కావచ్చు, విద్యార్థులుగా మేము చాలాసార్లు పోరాడాము. కానీ, ఎస్సీ/ఎస్టీ, బిసి, మెనారిటీ సబ్బండ జాతులను గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయి గానీ తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా చేయలేదు. కానీ పెద్ద మనసు చేసుకొని తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత మా ప్రియతమ నాయకులు కెసిఆర్ గారిది. 500 జనాభా కలిగిన 2471 తండాలను, గూడాలను నూతనంగా గ్రామ పంచాయతీలుగా చేసి ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించిన ఘనత కెసిఆర్ గారిది.

మా తండా, గూడాల్లోని రోడ్లను గత పాలకులు ఎవరూ పట్టించుకోలేదు. పాతవి 675 గ్రామ పంచాయతీలు మరియు కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలను కలుపుకొని మొత్తం 3,146 తండాలు, గూడాలకు గిరిజన సోదరులను సర్పంచ్‌లుగా, ఉప సర్పంచ్‌లుగా, వార్డ్ మెంబర్లుగా, ఎంపిపి, జడ్‌పిటిసిలుగా చేసిన ఘనత మా కెసిఆర్ గారిది. వారికి మేము జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. గ్రామ పంచాయతీలుగా మారడం వల్ల తద్వారా వేలాది ఆదివాసి, లంబాడి గిరిజన యువతీ, యువకులను సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా రాజకీయ అధికారంలో కూర్చోబెట్టిన నాయకులు మా ప్రియతమ నాయకులు కెసిఆర్ గారు. అలాగే ఎస్టీ పారిశ్రామికవేత్తలుగా అన్ని హంగులతో మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న మా ప్రియతమ నాయకుడు కెసిఆర్ గారు. ఎంఎస్ఎంఈ ద్వారా 58 యూనిట్లను అర్హులైన వారికి అందించి, అందుకు గాను రూ.10.32కోట్లను వెచ్చించింది ఈ ప్రభుత్వం. Farmer Organisation విషయంలో 64 యూనిట్లకు రూ.15.46కోట్లను ఖర్చు చేసింది ఈ ప్రభుత్వం. సిఎం వికాస్ పథకం కింద 18,967 మంది అర్హులైన ఎస్టీలకు రూ.93.67కోట్లను ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది. Economic Support Scheme (ESS) కింద 79,222 మంది లబ్ధిదారులకు రూ.422.66కోట్లను ఖర్చు చేసింది. ట్రైకార్ పథకం ద్వారా 3888మంది లబ్ధిదారులకు రూ.97.68కోట్లు ఖర్చు చేసింది. ఇలా మా అభివృద్ధికి అన్ని విధాలా సహకరించిన ఈ ప్రభుత్వానికి మా తండా, గూడాల గిరిజనులు ఎల్లప్పుడు రుణపడి ఉంటారని మనస్ఫూర్తిగా తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అయ్యా ఏదైతే మీరు దళితులకు దళితబంధు అని ప్రకటించి అమలు చేస్తున్నారో, అలాగే అర్హులైన గిరిజనులకు కూడా గిరిజన బంధు పథకాన్ని అందించాలని ఈ సభాముఖంగా మా ప్రియతమ నాయకులు కెసిఆర్ గారిని వేడుకొంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayangutta):- Hon'ble Speaker Sir, I take this opportunity to speak on the first batch of 12 Demands pertaining to key departments such as Revenue, Registration and Relief, Roads and Buildings, State Legislature, Social Welfare, Minorities Welfare, Tribal Welfare, Women, Child and Disabled Welfare, B.C.Welfare, Civil Supplies Administration, Excise Administration, Sports and Youth Services, Tourism, Art and Culture. To begin with, Revenue, Registration and Relief

اسمبلی میں داخل ہوا تھا تو اس وقت چاہے وہ بی جے پی کی حکومت ہو یا کانگریس حکومت ہو، اقلیتی بجٹ کا جو بجٹ خرچ ہوتا تھا وہ single digit میں تھا۔ لیکن ہم نے جدوجہد کی، ایوان میں بار بار اٹھ کر اقلیتوں اور مسلمانوں کے حق کے لئے لڑائی لڑی۔ میرے پاس پورے گنمبرس ہیں جن کے ذریعہ میں بتا سکتا ہوں۔ جب میں 2004 میں ایم آئی ایم کا فلور لیڈر بنا، اس وقت اقلیتوں کا بجٹ صرف 36 کروڑ روپئے تھا۔ ہماری مسلسل جدوجہد کا نتیجہ ہے کہ آج ریاست تلنگانہ میں اقلیتوں کا بجٹ 2,200 کروڑ روپئے تک پہنچ گیا۔ یہ ہماری جدوجہد ہے۔ اس کے ساتھ ہی ساتھ میں کہوں گا کہ تلنگانہ ریاست کی بی آر ایس، جو سابقہ میں ٹی آر ایس تھی، اس حکومت کی دیانت داری کی ایک نشانی اور اس کا ایک ثبوت ہے کہ وہ مسلمانوں کی بھی ترقی اور خوشحالی چاہتی ہے۔ یہ بھی ایک حقیقت ہے کہ مرکزی حکومت اپنے بجٹ میں اقلیتوں کا بجٹ بڑھانے کے بجائے اس کو چالیس فیصد کم کر دیتی ہے۔ میں یہ کہنا چاہتا ہوں کہ مجھے جو لوگ اس آنکھ سے دیکھتے ہیں کہ میں مسلمان ہوں تو میں ان سے کہنا چاہتا ہوں کہ میں مسلمان ہوں، لیکن میں ہندوستانی ہوں، میں بھارت کا شہری ہوں۔ کوئی ملک، ریاست، شہر، گاؤں، گلی یا کالونی اس وقت تک ترقی یافتہ نہیں کہلائی جا سکتی جب تک کہ اس ملک و ریاست میں رہنے اور بسنے والے ہر شہری کو ترقی کا حصہ دار نہ بنایا جائے، ہر شہری کو خوشحالی میں شامل نہ کیا جائے اور ہر شہری کو اپنی جان اور اپنے مال کی حفاظت کا اطمینان نہ دلایا جائے۔ آج اگر ایک طرف مرکزی حکومت اقلیتوں کے بجٹ کو کم کرتی ہے تو دوسری طرف اقلیتیں خود کو اس ملک میں غیر محفوظ محسوس کرتی ہیں۔ نہیں معلوم کہ کب ان کو فوج لیا جائے گا، نہیں معلوم کہ کب ان کو مارا جائے گا، نہیں معلوم کہ کب ان کو پیا جائے گا، نہیں معلوم کہ کب ان کے گھروں کو بلڈوزروں کے ذریعہ منہدم کر دیا جائے گا اور نہیں معلوم کہ کب ان کی عزت و عصمت کو بازاروں میں نیلام کر دیا جائے گا۔ لیکن آج میں یہ کہہ سکتا ہوں کہ ایم آئی ایم، بی آر ایس اور کے سی آر صاحب جیسے ہی ایم کی وجہ سے مسلمان یہاں محفوظ ہیں، ان کو فکر نہیں ہے، نہ اپنے گھر کی فکر ہے اور نہ اپنے بچوں کے مستقبل کی فکر ہے۔ ہمارے پاس لا اینڈ آرڈر ہے۔ یہاں پر حکومت سب کو ایک نظر سے دیکھتی ہے چاہے کوئی ہندو ہو، مسلمان ہو، سکھ ہو یا عیسائی ہو۔ میں مسلم لیڈر ہوں اور مسلمانوں کے مسائل اٹھاتا ہوں، لیکن اس کا مطلب یہ نہیں ہے کہ میں میرے ہندو بھائیوں کے مسائل کو نہیں اٹھاؤں گا، نہیں، مجلس سب کے مسائل کو اٹھاتی ہے۔ مجلس ایس سی، ایس ٹی اور بی سی وغیرہ کے مسائل کو بھی اٹھاتی ہے۔ میں یاد دلانا چاہتا ہوں کہ ابھی مجھ سے پہلے انک صاحب نے تقریر کی اور بنجارہ بچون کے تعلق سے کہا۔ محترم اسپیکر صاحب! میں سب سے پہلا شخص تھا جس نے اس ایوان میں کھڑے ہو کر کہا کہ ہمارے پاس بنجاروں کے نام پر بنجارہ ہلز ہے، بنجارہ ہلز میں بنجاروں کا بھی ایک بھون بننا چاہئے۔ مجلس نے یہ کہا تھا۔ ہم نے سی ایم صاحب کے پاس جا کر کہا کہ آپ لال دروازہ کی مندر کے لئے بیس کروڑ روپئے دیجئے۔ یہ مجلس ہی ہے جس نے جب عید کے اگلے دن تعطیل کا اعلان کیا گیا تھا تو کہا کہ ہمارے ہندو بھائیوں کی شیواراتری کے موقع پر تعطیل دینی چاہئے۔ اس کے باوجود ہمیں یہ کہہ کر بدنام کیا جاتا ہے کہ ہم صرف مسلمانوں کی بات کرتے ہیں۔ نہیں، ہم سب کی بات کرتے ہیں۔ ہاں، مسلمان کی بات اس لئے کرتے ہیں کیونکہ گوپال سنگھ کمیشن ہو یا رنگناتھ مشرا کمیٹی ہو یا سندر کمیٹی ہو یا سچر کمیٹی ہو، سب نے کہا کہ مسلمان پچھڑا ہوا ہے، سب سے پیچھے اور آخر میں ہے۔ ایک عوامی نمائندہ اور ایم ایل اے کی حیثیت سے یہ میری ذمہ داری ہے کہ جو پیچھے ہے، میں اس کو آگے لاؤں۔ جب مسلمان آگے آ جائے گا تو اگر کوئی پسماندہ طبقہ یا کوئی ہندو،

صاحب! میں یہ بات آپ سے کہنا چاہتا ہوں کہ جب ہم ریزرویشن اور رجسٹریشن کی بات کرتے ہیں تو اس حقیقت سے کوئی انکار نہیں کر سکتا کہ سب سے زیادہ اگر کسی کی زمینات گئی ہیں تو وہ مسلمانوں کی زمینات گئی ہیں۔ آزادی کے بعد سے لے کر آج تک چاہے وہ Urban ہو یا Agricultural Land Ceiling Act ہو، Jagir Abolition Act ہو یا Inam Abolition Act ہو یا Land Ceiling Act ہو، ان سارے قوانین کے ذریعہ ہزاروں نہیں، بلکہ لاکھوں ایکڑ زمینات سے مسلمان محروم ہوئے اور ایسے تباہ و برباد ہوئے کہ جو شخص کل تک جاگیردار یا امعاند ار کہلاتا تھا صبح کا سورج نکلا تو اس کی جاگیریں لٹ گئیں، اس کے منصب لٹ گئے، انعام لٹ گئے، محلات لٹ گئے اور وہ سیکل رکشا چلانے یا بنڈی ڈھکیلنے پر مجبور ہو گیا۔ ان حالات کے بعد مسلمان اٹھنے کی کوشش کرتے رہے اور مجلس اتحاد المسلمین نے اپنی موثر نمائندگی کے ذریعہ مایوسی کے شکار مسلمانوں کے دلوں سے مایوسی کو مٹانے کی ایک بھرپور کوشش کی۔ ایوانوں میں وہ ان کے حق کے لئے جدوجہد کرنے لگی اور ان کی ناانصافی پر آواز اٹھانے لگی۔ مجلس اتحاد المسلمین کی اپنی ایک تاریخ ہے کہ اس نے نہ کبھی اظہار حق سے منہ موڑا اور نہ کبھی بھی اپنی ذمہ داریوں سے منہ نہیں موڑا۔ اس نے اس بات کی پرواہ نہیں کی کہ اس کو کیا ملتا ہے، لیکن اپنی جدوجہد کو جاری رکھا اور یہی جدوجہد تھی کہ میرے مرحوم صدر اور میرے والد جناب سلطان صلاح الدین اویسی صاحب آندھرا پردیش کی اسمبلی میں 1960ء کے دہے میں تنہا داخل ہوئے تھے۔ ان کی جدوجہد اور کوششیں تھیں کہ آج ایم آئی ایم کے سات اراکین اسمبلی تلنگانہ اسمبلی میں مسلمانوں کے مسائل کی نمائندگی کر رہے ہیں اور اقتدار تک مسلمانوں کے مسائل کو پہنچانے کی ایک بھرپور کوشش کر رہے ہیں۔ یہ صرف زبانی جمع خرچ نہیں بلکہ ایک حقیقت ہے کہ ہم کوشش کر رہے ہیں۔

جب میں ریزرویشن اور زمینات کی بات کرتا ہوں تو اسپیکر صاحب! میں حکومت کی توجہ اس بات پر ضرور لانا چاہتا ہوں کہ آج کئی اوقافی زمینات تباہ و برباد ہو رہی ہیں۔ ایم آئی ایم بار بار اوقافی زمینات کی تباہی کے بارے میں ذکر کرتی رہی۔ خیر وہ ایک لمبی بحث ہے۔ میں اس طویل بحث میں گئے بغیر صرف مختصراً یہ کہوں گا کہ کئی موقوفہ جائیدادوں کا تنازعہ وقف بورڈ اور محکمہ ریونیو کے درمیان ہے۔ اس تنازعہ کی وجہ یہ ہے کہ محکمہ اقلیتی بہبود کا قیام 1980ء کے دہے میں عمل میں آیا۔ اس سے پہلے ساری زمینات چاہے وہ انڈومنٹ کی ہوں یا وقف کی ہوں، محکمہ ریونیو ان کو دیکھتا تھا۔ 1980ء کے دہے کے بعد جب مندروں کی زمینات انڈومنٹ کو دی گئیں اور درگاہوں وغیرہ کی زمینات وقف بورڈ کے حوالے کی گئیں تو اس وقت جو entries کی جانی چاہئے تھیں، وہ برابر نہیں ہوئیں۔ اس کی وجہ سے کئی اوقافی زمینات اور درگاہوں کی زمینات و سرکاری زمین کہا جاتا ہے۔ تو میں حکومت سے پرزور اپیل اور مطالبہ کروں گا کہ سرکاری زمینات اور اوقافی زمینات کا جو تنازعہ ہے اس کے لئے آپ متعلقہ افراد کو بٹھا کر کوئی تصفیہ کیجئے۔ سرکاری زمینات declare ہونے کے بعد 1980ء سے آج تک اوقافی جائیدادوں پر کئی سرکاری دفاتر یا آ گئے یا کمپنیاں آ گئیں یا حکومت نے ان کو کوئی فیشل کمپنیوں کو الاٹ کیا ہے اور انہوں نے اپنی سرگرمیوں کا آغاز کیا ہے۔ تو میں ہرگز اور قطعی یہ مطالبہ نہیں کروں گا کہ ان سرگرمیوں کو روکا جائے یا ان سے زمینات واپس لی جائیں یا پھر انہیں جو دیا گیا ہے، اس پر روک لگا دی جائے، بلکہ میں یہی کہوں گا کہ کوئی قابل قبول حل تلاش کیا جائے اور اس حل کے ذریعہ جو کچھ بھی ہوتا ہے، چاہے وہ رقم ہو یا اس کا کچھ حصہ ہو، وہ اگر وقف بورڈ کے حوالہ کیا جاتا ہے تو وقف بورڈ بھی اچھی طرح کام کر سکے گا۔ میں یہ مطالبہ

ہم یہی چاہتے ہیں کہ جس طریقہ سے ایس سیز اور ایس ٹیز کے طلبہ کو saturation تک دیتے ہیں، آپ مسلم طلبہ کو بھی دے دیجئے۔ سی ایم صاحب نے فوراً اسی وقت اعلان کیا کہ 10,000 rank نہیں، ایک لاکھ کے رینک کے طالب علم کو بھی اگر داخلہ ملتا ہے تو اس کی فیس بھی حکومت دے گی۔ آج ہندوستان میں کہیں پر بھی ڈاکٹر، انجینئر، آرکٹکٹ، فارماسسٹ اور لایر وغیرہ بننے والے کو حکومت اس طرح سے فیس نہیں دیتی۔ اس طرح کے اور بہت سارے کورسس ہیں۔ ان کی ساری کی ساری فیس حکومت کی جانب سے ادا ہوتی ہے۔ کیا کسی اور ریاست میں یہ ہو رہا ہے؟ یہ ہندوستان میں کہیں نہیں ہے۔ آج ہم فخر سے کہتے ہیں کہ ہاں، ہماری نمائندگی اور ہمارے سی ایم صاحب کی وجہ سے ریاست تلنگانہ میں یہ کام ہو رہا ہے۔ نہ صرف یہ۔۔۔۔

Sir, if we have to see, it was Majlis-e-Ittehadul Muslimeen and myself who had requested Hon'ble Chief Minister

کہ ہمارے بچے باہر جا کر پڑھنا چاہتے ہیں۔ سی ایم صاحب نے اسی وقت اعلان کیا کہ اوورسیز اسکالرشپ کے تحت بیس لاکھ روپے دئے جائیں گے۔

This House would be happy to know that almost 2,500 Muslim students have gone to USA, UK, Australia, etc. and pursuing their Masters studies.

پیپن کا ٹکٹ، ہاسٹل کے پیسے اور فیس وغیرہ، آپ بتائیے کہ کیا یہ سب کسی اور ریاست میں ہے؟ آج مجلس پھیل رہی ہے۔ ہمارے ایم ایل ایز بہار اور مہاراشٹرا میں ہیں۔ جب ہم وہاں جا کر کہتے ہیں کہ ہمارے پاس یہ اسکیمس ہیں تو لوگ حیرت سے پوچھتے ہیں کہ کیا یہ سب آپ کے پاس ہیں؟ ہم ان سے یہی کہتے ہیں کہ ہاں، ایم آئی ایم اور کے سی آر صاحب کی وجہ سے یہ اسکیمس ریاست تلنگانہ میں ہیں۔ یہ کوئی معمولی بات نہیں ہے۔ نہ صرف تعلیم کے میدان میں، چاہے وہ اوورسیز اسکالرشپ وغیرہ ہو، ایک غریب پریشان ہوتا ہے اپنی بیٹی کی شادی کے لئے، وہ قرض لیتا ہے، سودی قرض لیتا ہے اور پھر پریشان ہوتا ہے۔ تو ایم آئی ایم کی نمائندگی پر سب سے پہلے کانگریس کے دور میں جب ڈاکٹر راج شیکھر ریڈی صاحب آندھرا پردیش کے سی ایم تھے، بچیوں کی شادیوں کیلئے اجتماعی شادیوں کے سلسلہ کا آغاز ہوا تھا۔ میں ایک کمیٹی میں رکن تھا، ہم راجستھان کو گئے تھے۔ وہاں ہم نے دیکھا کہ اجتماعی شادیاں ہو رہی تھیں۔ میں نے واپس آنے کے بعد سی ایم صاحب کو بول کر اس اسکیم کو یہاں پر شروع کیا تھا۔ اجتماعی شادیوں میں ایک دلہا اسٹیج پر بیٹھنے سے شرماتا تھا۔ تلنگانہ کے قیام کے بعد ایم آئی ایم نے نمائندگی کی اور کہا کہ اجتماعی شادیاں نہیں، ہم چاہتے ہیں کہ غریبوں کو اپنی لڑکیوں کی شادیوں کے لئے کچھ پیسہ دیا جائے۔ آج کلیانہ لکشمی اور شادی مبارک کے تحت ہر شادی کے لئے ایک لاکھ روپے سے زائد دئے جاتے ہیں۔ شادی مبارک کے تحت دو لاکھ افراد کو فائدہ پہنچانا کوئی معمولی کارنامہ نہیں ہے۔ یہ بہت بڑی کامیابی ہے۔ کلیانہ لکشمی کے تحت بھی لڑکیوں کی شادیاں کی گئیں۔ اے مجلس پر الزام لگانے والو! مجلس نے کام کیا ہے، اس ایوان میں وقت کو ضائع نہیں کیا ہے۔ ہم نے مسلمانوں کے مسائل کے لئے لڑا ہے۔ آج انیس الغرباء کی اتنی بڑی عمارت تعمیر ہو رہی ہے۔ حکومت اور کے چندر شیکھر راؤ صاحب کا شکریہ۔ لیکن انیس الغرباء کی لڑائی میں کب سے لڑ رہا سکھ یا عیسائی پیچھے رہے گا تو اکبر الدین اویسی کی زبان ہے کہ اکبر الدین اویسی مسلمان کے لئے نہیں لڑے گا بلکہ وہ پیچھے رہنے والے ہندو کے لئے لڑے گا، عیسائی کے لئے لڑے گا اور سکھ کے لئے لڑے گا اور ان کو آگے بڑھانے کی کوشش کرے گا۔ ہم یہ چاہتے ہیں۔ ہمارا یہ کام ہے۔ محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ یہ بات بھی ضرور کہنا چاہتا ہوں کہ آج اقلیتوں کا بجٹ 2,200 کروڑ روپئے ہے۔ سال 2022-23 میں 1,724.69 کروڑ روپئے کا اعلان budget estimates میں ہوا۔ مجھے اس پر فخر ہے۔ جو لوگ کہتے ہیں کہ مجلس نے کیا کیا، میں ان سے کہہ رہا ہوں اور فخر کے ساتھ میں حکومت کا شکریہ ادا کروں گا کہ budget estimates میں وہ 1,724.69 کروڑ روپئے تھا لیکن آج کی تاریخ تک expenditure 1,826 crores ہو چکا ہے۔ میں اس کے لئے حکومت کا شکریہ ادا کرتا ہوں۔ ایم آئی ایم لڑتی ہے اور جھگڑتی ہے۔ ہم لڑیں گے تو کس سے لڑیں گے؟ ہم آپ کو اپنا سمجھتے ہیں، اس لئے آپ سے لڑتے ہیں اور اچھے کام کے لئے تعریف بھی کرتے ہیں۔ جب آندھرا پردیش تھا تو اس وقت اقلیتوں کا بجٹ 350 کروڑ روپئے تھا۔ 2014ء میں تلنگانہ کی تشکیل ہوئی تو 1,030 کروڑ روپئے سے اقلیتوں کے بجٹ کا آغاز ہوا۔ آپ بتائیے کہ 2004ء میں کیا تھا؟ 2004ء میں 34 کروڑ روپئے تھا۔ پھر دس سال میں تلنگانہ کی تشکیل کے بعد 1,030 کروڑ روپئے ہوا۔ 2015-16 میں 1,160 کروڑ روپئے، 2016-17 میں 1,200 کروڑ روپئے، 2017-18 میں 1,226 کروڑ روپئے، 2018-19 میں 1,973 کروڑ روپئے، 2019-20 میں 1,344 کروڑ روپئے، 2020-21 میں 1,513 کروڑ روپئے اور 2021-22 میں 1,606 کروڑ روپئے اور پھر اس سال اب تک جو خرچ ہوا، وہ 1,826 کروڑ روپئے اور آنے والے سال میں 2,200 کروڑ روپئے۔ مجھے یقین ہے کہ یہ 2,200 کروڑ روپئے بھی خرچ ہوں گے۔ میں یہ بھی ضرور بتانا چاہوں گا کہ 2004ء میں جب میں ایم آئی ایم کا فلور لیڈر بن کر آیا تو اس وقت ایس سیز، ایس ٹیز اور بی سیز کو اسکالرشپ تھی جو 2,000 روپئے تھی۔ آپ کو سن کر حیرت ہوگی کہ کانگریس کے دور میں مسلم طلبہ کی اسکالرشپ صرف 41 روپئے، 61 روپئے اور 71 روپئے تھی۔ یہی مجلس تھی جس نے کھڑے ہو کر لڑتے ہوئے کہا کہ ہمارے طلبہ کے اسکالرشپس کو بھی آپ بی سیز کے برابر کیجئے۔ اس لڑائی کا نتیجہ تھا کہ اقلیتوں کو بھی بی سیز کے برابر اسکالرشپس دئے جانے لگے۔ یہ ہماری ہی جدوجہد کا نتیجہ تھا کہ ہم نے کھڑے ہو کر کہا کہ سچر کمیٹی کے بشمول ہر کمیٹی یہی کہتی ہے کہ مسلمان پسماندہ ہیں، ان کو on par with SCs and STs مراعات دی جانی چاہئیں۔ میں شکریہ ادا کرنا چاہتا ہوں سی ایم کے سی آر صاحب کا کہ انہوں نے ہمارے مطالبہ پر ایوان میں کھڑے ہو کر اعلان کیا کہ ہم مسلمانوں کی اسکالرشپ کو on par with SCs and STs کرتے ہیں۔ 2004ء میں جب میں ایم آئی ایم کا فلور لیڈر بن کر آیا تو ایم بی بی ایس، انجنئرنگ اور قانون کے طلبہ کے لئے کوئی اسکالرشپ نہیں تھی، ہم نے لڑ کر اس اسکالرشپ کو حاصل کیا۔ لیکن ایک رینک تھا جس کے بعد وہ اسکالرشپ نہیں دی جاتی تھی۔ مجھے یاد ہے کہ تلنگانہ کی تشکیل کے بعد جب کے سی آر صاحب سے میری اور میری پارٹی کے صدر اسد الدین اویسی صاحب کی پہلی ملاقات ہوئی تو میں نے کے سی آر صاحب سے کہا کہ صاحب! ایک بڑا مسئلہ ہے کہ ہمارے بچوں کو 10,000 rank کے بعد اسکالرشپ نہیں دی جا رہی ہے چاہے وہ ایم بی بی ایس ہو، انجنئرنگ ہو، آرکٹکچر ہو یا فارماسی ہو تو سی ایم صاحب نے پوچھا کہ اکبر، آپ کیا چاہتے ہیں؟ میں نے کہا کہ صاحب!

(Panel Speaker, Sri Hanmanth Shinde in the Chair)

Hon'ble Panel Speaker Sir, but there is one concern which I want to raise and I hope that the Government would make a note of this. Sir, Rs.1,700.00 crores were allocated for Minorities Welfare, out of that, Rs.1100.00 to Rs.1200.00 crores are spent towards minority residential schools and Rs.400.00 crores are spent towards Shaadi Mubarak scheme. Overseas scholarship, pre-matric and post-matric scholarships, bankable schemes and trainings, all these are suffering.

صاحب! میں آپ کے ذریعہ کہنا چاہوں گا کہ اتنا پیسہ خرچ ہونے کے بعد بھی شکایت اور شکوہ کیوں ہے کہ proper management نہیں ہے۔

Proper management needs to be done. All amounts should be equally spent. Bankable schemes for the last 5 years...

بنڈ میں نہیں دی گئیں۔ اس سے پہلے درخواستیں طلب کی گئیں تو ڈیڑھ لاکھ درخواستیں آئیں۔ اب درخواستیں طلب کی گئیں تو 2,16,000 درخواستیں آئیں۔ تو ان سب درخواستوں کو clear کرنے کے لئے 2,000 کروڑ روپے کی ضرورت ہے۔ اگر میں غلط ہوں تو آپ بول دیجئے کہ میں غلط ہوں۔ اگر آپ ہر سال تھوڑے تھوڑے دیتے ہوئے آتے اور proper management کرتے تو آج 2,000 کروڑ روپے کی ضرورت نہ ہوتی۔ اس کے لئے میں حکومت سے کہوں گا کہ آپ نے اقلیتی مالیاتی کارپوریشن کو 120 کروڑ روپے دیے۔ میں مطالبہ کروں گا کہ آپ اس کو مزید 200 کروڑ روپے دیجئے۔ دونوں اور ڈیڑھ سو ملا کر 350 کروڑ یا 400 کروڑ روپے مل جائیں گے تو کم از کم ہم تقریباً 50,000 لونس کی درخواستوں کو clear کر سکیں گے۔ اگر ہم 50,000 درخواستوں کو clear کریں گے تو کم از کم وہ لوگ تو خوش ہو جائیں گے۔ اگر نہیں کریں گے تو پھر ہم سے شکایت رہے گی اور شکوہ رہے گا۔

Hon'ble Panel Speaker Sir, I am requesting the Government and demanding that Minorities Finance Corporation should have a tie-up with NAC and NIFT. We can train the Muslim women in the field of fashion designing. We can train the Muslim youth under the NAC. Why are we not doing this? No finances are required. We only have to have a tie up with them. We can have a centre of NAC and NIFT. Hon'ble Panel Speaker Sir, if there is no space, I am coming forward to give them the space.

میرے 114 اسکولس ہیں جہاں پر 15,000 بچوں کو میں فری پڑھا رہا ہوں۔ وہ لوگ پوچھتے ہیں کہ مجلس کیا کر رہی ہے بالخصوص وہ بی جے پی والے پوچھتے ہیں کہ مجلس کیا کر رہی ہے تو میں بی جے پی کے اس پوچھنے والے آدمی سے کہنا چاہتا ہوں کہ میں 15,000 بچوں کو فری پڑھا رہا ہوں۔ کیا تمہارا موہن اپنی جیب سے ایک بچہ کو بھی فری پڑھا رہا ہے؟ نہیں، میں پڑھا رہا ہوں۔ آؤ میں چیلنج کرتا ہوں، میں بتاتا ہوں اور دکھاتا ہوں کہ 15,000 بچے فری تعلیم حاصل کر رہے ہیں۔ کوئی ہے ہندوستان میں؟ پوچھتے ہیں کہ مجلس نے کیا کیا۔ مجلس نے بہت کچھ کیا۔ ہم نے نفرت کے نام پر ووٹ حاصل نہیں کیا۔ سوسائٹی کو بانٹ کر حاصل نہیں کیا۔ ہم نے کام کیا ہے۔

Hon'ble Speaker Sir, I am coming forward to lend my school buildings for vocational trainings. Intermediate education has skill and vocational training centres. I will give you my space. When the NAC had come to old city, NAC never had a building. At that time, I gave my school building for National Academy of Construction to function at my school and gave 3 floors of my school building for them without taking any rent and without taking a single paisa from them.

اگر آپ اقلیتی مالیاتی کارپوریشن سے بھی آنا چاہتے ہیں تو آئیے، ہم آپ کو جگہ دیں گے۔ ہم بول رہے ہیں کہ آپ نئی پاس میں مسلمانوں کو حصہ دیجئے۔ انکی بیڑیں ہیں، اسٹارٹ اپس ہیں...

give an opportunity to the Muslims. We want this. I hope that the Government would make a serious note of the Demands which I am making.

صاحب! اس کے ساتھ ہی ساتھ میں آپ سے اوقافی جائیدادوں کے تعلق سے بھی ضرور کہوں گا کہ اوقافی جائیدادیں تباہ و برباد ہو رہی ہیں۔

Hon'ble Panel Speaker Sir, through you, I would like to request the Government to please call for the information pertaining to the last two years. How many cases has the Waqf Board lost, the reasons for losing them and how many Waqf lands have been taken away from the Waqf Board? Sir, I am happy to say that on MIM's demand, Hon'ble Chief Minister Sir had agreed for conducting CBCID enquiry on Waqf Board

and Waqf Board's lands. It has been almost three years. Sir, I would like to know what is the progress of the CBCID enquiry. How many lands or how many districts were covered by CBCID? What are the findings of the CBCID and when is the CBCID going to come with the report?

میں اوقافی زمینات کو لوٹنے والے لٹیروں کے ہاتھوں میں ہتھکڑیاں اور پیروں میں بیڑیاں دیکھنے کے لئے بے چین ہوں، اور بے چین ہوں ان کو جیل میں جاتا ہوا دیکھنے کے لئے۔ انہوں نے بہت ہی بے دردی کے ساتھ اوقافی زمینات کو لوٹا۔ اگر آج اوقافی زمینات بچی ہوتیں اور باقی رہتیں تو ہمیں کسی کی مدد کی ضرورت نہ ہوتی، ہم خود اپنے پیروں پر کھڑے ہو کر ہماری غربت اور مفلسی کا خاتمہ کر سکتے تھے۔ آندھرا والوں نے تو لوٹا ہی لوٹا اور چلے گئے۔ اب سی بی سی آئی ڈی کے ذریعہ لٹیروں کی نشاندہی ہونی چاہئے۔ وہ کب ہوگی؟

Hon'ble Panel Speaker Sir, on the representation of MIM, a G.O. was issued to all the District Collectors asking them to protect the waqf lands, and almost all the districts have constituted the Waqf Protection Committee. SPs, Collectors and the Members are supposed to give a report every 15 days to the Minorities Welfare Department.

3.10 మ. Sir, through you I would like to ask the Hon'ble Minister for Minorities Welfare, Sir, have you called for the report from all the Districts? If not, kindly call for the report from all District Collectors. It is required, so that we may know how many encroachments are happening and how many cases we are losing. Hon'ble Panel Speaker Sir, through you, in that G.O., I want one amendment. Sir, you should also include one sentence saying that the Collectors should also review the monthly rentals of waqf properties.

صاحب! وہ لوگ وقف کی زمینات پر بیٹھے ہوئے ہیں، لیکن 10,10 سال سے کرایہ ادا نہیں کئے ہیں۔ اور پھر وہ کرایہ کتنا ہے؟ ایک سو روپئے، دو سو روپئے، یہ بھی نہیں دیتے۔

I request through you Panel Speaker Sir, the Minister saheb and the Government should give directions to the Collectors that every month they should give a report and also monitor the rents which are supposed to be collected. Sir, I am coming up with good suggestions. One more thing Sir. Waqf Board has an Accounts Officer. Who is supposed to appoint the Accounts Officer? The Finance Department. Every two to three years they are supposed to be transferred. That Accounts Officer is sitting there for the last 15 years. Sir, we have to have an Accountant in Waqf Board from where? Finance Department. The one who has the knowledge of finance, TA, DA, allowances, everything, he can see.

صاحب! وقف بورڈ میں ایک چپراسی اور ڈرائیور کی تنخواہ پچاس ہزار روپئے سے بڑھ کر ہے۔ یہ کیا ہے آپ بتائیے۔ سرکاری ملازمین کی ایسی تنخواہیں جو تنخواہ وقف بورڈ کے ملازمین کی ہے۔ میں بار بار کہہ رہا ہوں کہ وقف کا پیسہ کس کا پیسہ ہے، کس کی جاگیر ہے، یہ کسی کے باپ کی جاگیر نہیں، یہ اللہ کی جاگیر ہے، اللہ کی امانت ہے، اور یہ لوگ وہاں پر بیٹھ کر لوٹتے ہیں اور این او بیز دے دیتے ہیں۔ آپ انکوائری کیجئے صاحب۔ میں تڑپ رہا ہوں کیونکہ اوقافی جائیدادیں تباہ و برباد ہو رہی ہیں۔ کیا تلنگانہ میں ایک بھی ایماندار آدمی نہیں ہے جو ان لٹیروں کا گریبان پکڑ سکے؟ ہمیں یہ کام کرنا ہے صاحب۔ اگر نہیں کریں گے تو نہیں ہوگا۔ وقف بورڈ میں Digitilization of waqf records نہیں ہوا۔ آپ وہ کب کریں گے؟

Sir, we have an Archives Department which has all the details of temple lands, details of masjid lands, details of dargah lands and details of Matt or Mutt lands. Everything is there. All the Farmans, all the orders and all the Muntakhabs of those days before Independence are in Persian.

فارسی زبان میں ہیں۔

Sir, all the officials in the Archives Department who know Persian are retiring. Sir, through you I request the Government to kindly issue an order to translate all the Persian records of Mosques, Temples, Mutts and Dargahs in Telugu, Urdu or English. If we lose those people we will lose the documents. That is very important. Kindly take a serious note of this demand which I am making. It's a very serious issue. Sir, I am coming up with constructive suggestions.

یہ بہت ضروری ہے۔ میں امید کروں گا کہ آپ میری اس بات پر ضرور غور کریں گے اور اوقافی جائیدادوں کا تحفظ کریں گے۔

Sir, finally I am coming towards my conclusion, and before concluding, once again I would like to thank the BRS Government and the Chief Minister, KCR saheb.

محبت ہے۔ آپ اردو کو مسلمانوں کی زبان کی نظر سے نہ دیکھیں۔ اردو میٹھی زبان ہے اور سب کی زبان ہے۔ اردو کو دوسری سرکاری زبان کا موقف دیا گیا۔ میں ایم صاحب کا شکریہ ادا کروں گا کہ مجلس کی نمائندگی پر ہمارے گلفر میں ہنسری کی پیشیوں میں اور ہر جگہ انہوں نے اسی وقت اردو مترجمین کے تقرر کا اعلان کیا اور اس کا جی او نکالا۔ شکریہ۔ پنیل اسپیکر صاحب! آپ نے یہ کیا اس کے لئے آپ کا شکریہ۔ لیکن جس طریقہ سے ہمارے پاس Official Language Commission ہے، ویسے ہی دوسری سرکاری زبان کی عمل آوری کے لئے آپ ایک کمیشن بنائیے...

so that the said Commission can monitor and ensure the proper implementation of Urdu. This is very important.

we have an Official Language Commission. We already have Official Language Commission which ensures that Telugu is implemented in all walks of life and in all offices.

آپ اسی Official Language Commission میں ایک اردو داں کو ممبر کے طور پر لے آئیے اور Official Language Commission کو بول دیجئے کہ...

you have to ensure that Telugu and Urdu both together are implemented in the State.

آپ یہ بھی کر سکتے ہیں۔

Sir, through you I would like to make a request. Sir, we have Public Service Commission. Earlier we had a Muslim representation there. Today, there is no Member in the Public Service Commission.

آپ اس میں ایک مسلمان کو ڈال دیجئے۔

Sir, Minorities Commission needs to be constituted. I hope that Minorities Commission will be constituted and Urdu Academy also needs to be constituted.

آپ اردو اکیڈیمی کو constitute کیجئے۔ صاحب! آپ اپنی پارٹی کے لوگوں کو ہی nominate کر دیجئے۔ آپ کس کو بھی موقع دیجئے۔ اگر آپ موقع دیں گے تو یہ vacancies پُر ہوں گی۔

Sir, Higher Education Council is there. Sir, there are two Vice Chairmen in Higher Education Council. We can have one Vice Chairman as a Muslim. If not as a Vice-Chairman, have a Muslim as a Member in Higher Education Council. Sir, these are the demands which will bring in a good name to the Government. No financial requirement is needed for this.

تو ہم آپ کے سامنے یہ مطالبے رکھ رہے ہیں۔ آپ اردو کے ساتھ انصاف کیجئے۔ آپ نے اردو کی جائیدادوں کو ڈی ایس سی کے ذریعہ سیٹیلڈ اور de-reserve کرنے کا وعدہ کیا تھا لیکن وہ کام نہیں ہوا۔ آپ اس کو کیجئے۔ ہمارا مطالبہ کیا ہے؟

Sir, there are posts which are identified in Urdu Schools for SCs, STs and BCs. They are non-Urdu speaking people. SCs, STs and BCs do not know writing Urdu. They do not know reading Urdu. So we have to de-reserve those posts, bring them in open category and fill up those vacancies. Because of not filling up of those vacancies the Urdu medium is suffering. I will go more broad on this subject when I speak on the Demands for School Education and Higher Education. I will speak on this Sir.

یہ ایک اہم مسئلہ تھا تو جاتے جاتے میں نے اس مسئلہ کو آپ کے سامنے رکھنے کی ایک کوشش کی ہے۔ صاحب! حضرت جہانگیر پیراں کی درگاہ کی ترقی کے تعلق سے بھی میں یاد دلانا چاہتا ہوں کہ اس کا بھی اعلان کیا گیا تھا لیکن وہ کام نہیں ہوا۔ مقامی افراد اپنی زمینات دینا نہیں چاہتے۔ ٹھیک ہے صاحب۔

We should have a meeting and we should sit together.

کچھ گے، کچھ بیچے، کچھ کم، کچھ زیادہ، پورے پراجیکٹ میں اگر کچھ کمی کرنا ہے تو آپ کم کیجئے، مگر آپ حضرت جہانگیر پیراں کی درگاہ کے اس پراجیکٹ کو implement کیجئے۔

Sir, earlier we had made a request in this House for construction of a new Haj House. Land was also allotted Sir. During the Congress regime in United Andhra Pradesh, Rs.30 crores were sanctioned for construction of a new Haj House. Sir, this House and Hon'ble Minister saheb knows that when Hajis come over here,

they are facing lot of difficulties. Almost the entire building is half or more than half occupied by the Offices. It is very less. Either you construct a new Haj House or if not, Hon'ble Panel Speaker Sir, in this House, Hon'ble Chief Minister had promised and said that

3.20 మ.

حج ہاؤز کے بازو جو بلڈنگ ہے، ہم اس بلڈنگ کو بنائیں گے۔ لیکن آج تک وہ کام نہیں ہوا۔

Myself, Mr.Mahmood Ali saheb and the concerned Minister, we all have visited and inspected the site. It is still there.

وہ بلڈنگ کمزور ہو رہی ہے۔ آپ اس بلڈنگ کی تعمیر کو مکمل کروائیے۔ میرا آپ سے یہ مطالبہ اور درخواست ہے۔ میں امید کرتا ہوں کہ حکومت اس پر بھی ضرور غور کرے گی۔ میں اپنی تقریر ختم کرتے ہوئے حکومت سے یہ بھی درخواست کروں گا کہ اقلیتی نوجوان بالخصوص خواتین کی ٹریننگ کے لئے روزگار سے مربوط اگر ٹریننگ کے پروگرامس ہوں تو وہ ان کو منعقد کرے۔ ایسے ہی آئی اے اس اور آئی پی ایس کی ٹریننگ کے لئے بھی محکمہ نے نمائندگی کی تھی۔ وہ ٹریننگ دی جارہی ہے۔ پینل اسپیکر صاحب! میں آپ کے ذریعہ مطالبہ کروں گا کہ سیول سروسیس competitive exams کی ٹریننگ کے سنٹرس پرانے شہر اور ہر ضلع میں آنے چاہئیں۔

Every district has to have it. Sir, now we have come up with the Overseas Scholarship. Minorities Finance Corporation can have a Centre wherein they train the students for appearing in IELTS exams, TOEFL exams, GRE exams. Why are we not doing it? We can do that. We have sufficient funds.

صاحب! میں آگے بڑھتے ہوئے یہ بھی ضرور کہوں گا کہ افضل گنج کی مسجد کے لئے آپ نے جو پیسہ منظور کیا ہے، اس کے لئے میں آپ کا بہت بہت شکریہ ادا کرتا ہوں۔

This is the G.O Sir. Earlier, I was not able to find this G.O. This G.O. is dated 19.02.2016 of the District Waqf Protection and Coordination Committee. Through you I would like to send this G.O. to the Hon'ble Minister so that he can include one point in it that the Collectors will monitor and send a report every month to the Minorities Welfare Department and they will monitor the rents of the properties as well.

Sir, another important point which I wanted to bring to the notice of the Government is about Social Welfare, Tribal Welfare and Backward Classes Welfare.

صاحب! سوشیل ویلفیئر میں جو الاٹمنٹ ہوا ہے، اگر ہم اس کو دیکھتے ہیں تو وہاں پر پیسہ خرچ بھی ہو رہا ہے۔

Hon'ble Speaker Sir, I would like to bring to the kind notice of the Government about the B.Cs.

بی سیز کا بہت برا حال ہے۔ اگر ہم بی سیز کیلئے allocation of funds کو دیکھتے ہیں تو آٹھ سال میں...

The budget allocation has been Rs. 6,607.48 crore and the expenditure is Rs.417.57 only. The expenditure is very low. Telangana State Backward Classes Co-operative Finance Corporation Limited expenditure is Rs.230.00 crore during the last eight years, Telangana State Most Backward Classes Development Corporation expenditure is Rs.7.08 crore, Telangana Washermen Co-operative Societies Federation Limited expenditure is Rs.31.28 crore, Construction of Dhobi Ghats expenditure is Rs.14.85 crore.

We have Telangana Toddy Tappers Co-operative Finance Corporation Limited, Telangana State Vaddera Co-operative Societies Federation Limited, Telangana Sagara (Uppara) Co-operative Societies Federation Limited, Telangana Valmiki Boya Co-operative Societies Federation Limited, Telangana Krishna Balija/Poosala Co-operative Societies Federation Limited, Telangana Bhattraja Co-operative Societies Federation Limited, Telangana Kummari Shalivahana Co-operative Societies Federation Limited, Telangana Medara Finance Corporation Limited and Telangana Vishwabrahmin Co-operative Societies Corporation Limited.

صاحب! اگر ہم یہاں پر دیکھتے ہیں تو۔۔۔

it is only 6.32. I hope the Government makes a note of this. I have a list of many federations of BCs where the allotment is zero. BCs' voice needs to be heard. I stand and scream for Minorities. But now I think the time has come for MIM to stand here and scream for BCs. BCs are being neglected. They need attention from the Government. They need funds

to be released. BCs are screaming and shouting. They want to be heard. Kindly listen to the BCs. Kindly release the amounts of Backward Classes. The amount has not been released to these federations right from 2014 to 2023. The total allocation was Rs. 6,607.48 crore but the expenditure has been only Rs. 417.57 crore i.e. 6.32%. I hope and pray that the BC leaders rise to the occasion and make a demand to the Government that B.C. funds are released. There is a category by name BC-E. BC Corporation is not spending for BC-A, BC-B, BC-C and BC-D. So, I can understand that they will not spend for BC-E also. I hope the Government will make a note of this also.

Sir, I have already made a request to the Government for appointment of a Muslim member in Telangana State Public Service Commission. In Telangana State Council of Higher Education also I had made a request for appointment of a Muslim as Vice Chairman or Member. Once again I am requesting for the same Sir. I had made a request for appointment of an Urdu knowing Member in Official Language Commission. I also made a request for starting a Scheme for Muslim Entrepreneurs of the State. I requested to promote Urdu language. I also request to establish Urdu School of Excellence in each district in collaboration with Maulana Azad National Urdu University. I want to come on record and say that the prestigious Dairatul Maarif is a renowned Arabic institution of the Muslim world internationally recognized for its work. I request the Government to enhance the grant- in-aid for Dairatul Maarif. Sir, one important point I want the Hon'ble Minister to please make a note is to develop Wakf properties in Build, Operate and Transfer mode. The Government shall establish the State Wakf Development Corporation on par with National Wakf Development Corporation by allocating Rs.500 crores for this. At least we can develop the Wakf properties. I request to provide livestock to Muslim community on par with Backward Classes. I request to distribute land to Muslim farmers as many of them are either landless or working as farm labourers to earn livelihood. Sir, Dalit Bandhu Scheme is being implemented in the State. My party welcomes Dalit Bandhu. It is one of its kind. I request the Government that on the same lines, please have BC Bandhu, Minorities Bandhu/Muslim Bandhu. If not that much amount at least give them Rs. 4 lakhs or Rs.5 lakhs.

اگر یہ بھی نہ ہو سکے تو قرضوں کے لئے اقلیتوں کی جو دو لاکھ درخواستیں وصول ہوئی ہیں، فی الحال ان سب کو تو دے دیجئے۔ لوگ کہہ رہے ہیں کہ دلتوں کو آپ بیس لاکھ روپئے دے رہے ہیں اور یہاں پر دو لاکھ درخواستوں کیلئے نہیں دے رہے ہیں۔ تو میں امید کروں گا کہ آپ اس پر بھی غور کریں گے۔

3.30 మ. Sir, provide free power up to 250 units to Muslim Barbers and Muslim Dhobis. Construct community halls and training centres on par with B.Cs. to Muslims also. Provide benefits to BC-E category of Muslims under the schemes of B.C. Welfare Department. Sir, I have made a request and once again I want to bring to the kind notice of the Government...

پرانے شہر کے بنڈلہ گوڑہ میں آپ ایک رجسٹریشن آفیس کو لائیے، اردو اکاڈیمی کو constitute کیجئے، اقلیتی کمیشن کو consititute کیجئے اور سی بی سی آئی ڈی کی انکوائری کو جلدی ختم کروائیے۔ میں یہ بات کہتے ہوئے اپنی تقریر کو ختم کرتا ہوں کہ جب ہم یہاں آتے ہیں تو صرف تنقید کرنے نہیں آتے۔ نہ ہم کسی سے مرعوب ہوتے ہیں اور نہ ڈرتے ہیں بلکہ صرف اظہار حق کو بیان کرتے ہیں۔ حق اس لئے کہ مسلمان پچھڑا ہوا ہے، مسلمان پسماندہ ہے اور مسلمان کمزور ہے۔ اس کو آگے بڑھانا ہر حکومت کی ذمہ داری ہے۔ کوئی ملک یا ریاست اس وقت تک ترقی یافتہ ہونے کا دعویٰ نہیں کر سکتی جب تک کہ اس ملک یا ریاست میں رہنے، بسنے والے ہر شہری کو ترقی کا حصہ دار نہ بنایا جائے۔ مجلس مسلسل نمائندگی کر رہی ہے۔ اس کی کامیابیوں کی ایک بڑی فہرست ہے۔ ہر حکمران اور حکومت کے سامنے ہم نے بے باکی سے مسائل کو رکھا۔ نہ صرف رکھا بلکہ لڑا اور جدوجہد کی اور کامیابیاں حاصل کیں۔ آنے والے کل میں بھی ہم یہاں آتے رہیں گے، حق کے لئے لڑتے رہیں گے اور ہم کو سننے اور ہمارے مسائل کو حل کرنے کے لئے حکومتوں کو مجبور کریں گے۔

Hon'ble Panel Speaker Sir, I thank you very much for giving me this opportunity. Thank you very much Sir.

శ్రీ నన్నపనేని నరేందర్(వరంగల్-ఈస్ట్):- అధ్యక్షా, బి.సి సంక్షేమం గురించి మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, ఫాదర్ ఆఫ్ తెలంగాణ, పెద్దలు మహనీయులు రాష్ట్ర

ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారికి, సంబంధిత శాఖామాత్యులు పెద్దలు గంగుల కమలాకర్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. దేశంలో బి.సి జనాభా అత్యధికంగా ఉన్నది, రాష్ట్రంలో కూడా బి.సి జనాభా అత్యధికంగానే ఉంటుంది కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బి.సిలకు జరిగిన అభివృద్ధి శూన్యం. నాడు ప్రతీ అవసరానికి దేహీ అని ప్రభుత్వానికి అర్జీ పెట్టుకునే పరిస్థితి ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కేసీఆర్ గారి నాయకత్వంలో బి.సిల జీవితాల్లో అనూహ్య మార్పులు సంభవించాయి. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులలోని ప్రతి కులానికి ప్రత్యక్ష ప్రయోజనాలను చేకూర్చే విధంగా ప్రవేశపెట్టిన పథకాల వలన బి.సి కులాల వారికి గుణాత్మకమైన మార్పులకు దోహదపడ్డాయి.

గౌరవ కేసీఆర్ గారి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల వలన నేడు బి.సిలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. కులవృత్తులను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు ప్రతీ పల్లె, ప్రతీ పట్టణం స్వయం సమృద్ధిని సాధించి పల్లెల ప్రగతి పట్టణ ప్రగతికి పట్టుకొమ్మలనే నానుడిని నిజం చేస్తున్నాయి. కానీ చాలా రాజకీయ పార్టీలు మేం బీసిలం, బహుజనుల పక్షాన ఉన్నాం అని, బహుజనుల ఓట్లు దోచుకున్నారు కానీ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని శాసనసభలో బహుజనులకు సంబంధించిన సంక్షేమ పద్దును పెట్టేటప్పుడు ఈ సభలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు సభలో లేరు, అదే విధంగా నేను బీసీనని చెప్పుకునే ఒ.సి ఆయన కూడా ఈ సభలో లేరు. ఈ రాష్ట్రంలో బహుజనుల పట్ల ఈ ప్రతిపక్ష పార్టీలకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటని మీద్వారా వారిని అడుగుతున్నాను. బహుజనుల సంక్షేమం కోరుకునే వ్యక్తులైతే ఈరోజు ఈ పద్దు కోసం వారు ఈ సభలో ఉండాలి. కానీ బహుజనుల పద్దు కోసం స్వయంగా ముఖ్యమంత్రిగారే ఈరోజు సభకు వచ్చినందుకు వారికి శతకోటి వందనాలు తెలియజేస్తున్నాను. కానీ బీ.సిలని చెప్పుకునే వాళ్లకు ఈరోజు మేం చెబుతున్నదేమంటే బీ.సిలు అనుకునే వ్యక్తులకు వారి వారి కుటుంబాల పరంగా కుటుంబం నుంచి బి.సిల పట్ల ప్రేమను చూపించాలి, కుటుంబ బాంధవ్యాల పట్ల ప్రేమ చూపించాలి, సమాజం పట్ల కూడా ప్రేమ చూపించాలని తమరు చెప్పడం జరుగుతుంది.

గతంలో బీ.సిలపై అసమానతలు ఎక్కువ, ఆత్మ గౌరవం తక్కువగా ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గౌరవ కేసీఆర్ గారి నాయకత్వాన నేడు అసమానతలు తగ్గించి బి.సిలకు ఆత్మ గౌరవం పెంచింది మా నాయకుడు, మా దేవుడు కేసీఆర్ గారని తెలియజేస్తున్నాను.

అదే విధంగా గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఫెడరేషన్‌లను ఏర్పాటు చేసేవి కాని ఎన్నికలైన తరువాత ఏనాడూ అవి అమలుకు నోచుకోలేదు, అని నాను మాత్రంగా కూడా మొదలు కాలేదు. గతంలో బి.సి కులానికి చెందిన మల్లన్నను ఓ మల్లిగా అని పిలిచే రోజుల నుంచి నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ గారి నాయకత్వాన అమలయ్యే సంక్షేమ రంగాలు అవి విద్యా రంగం గాని, ఇతర రంగాలలో గాని, అభివృద్ధి చెందిన తరువాత మల్లన్న అని పిలిచే పరిస్థితికి తీసుకొచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారికి శతకోటి వందనాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా రాష్ట్రంలో బి.సిల సంక్షేమానికి, కుల వృత్తులను పెంపొందించడానికి గ్రామీణ వృత్తులకు జవసత్వాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోయాలనే ఒక సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు 75 శాతం సబ్సిడీ కింద గొర్రెలను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు కాబట్టి వారు గొల్ల, కురుమలకు దేవుడు. అదే విధంగా గొల్ల, కురుమలకు 75 శాతం సబ్సిడీ ఇవ్వడమే కాకుండా 1 లక్ష 25వేల రూపాయలు 20 గొర్రెలకు ఖర్చు అయితే 93వేల 750 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద ఇవ్వగా 31వెయ్యి 250 రూపాయలను గొల్ల, కురుములు ఖర్చు పెట్టుకోవాల్సి ఉంటుంది. ఈ వృత్తి మీద, గొల్ల కురుములు గాని, యాదవులు గాని కురుమ కులస్తులు గాని ఆధారపడి లక్షలల్లో జీవనం కొనసాగిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం మాంసం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్ వన్ స్థాయికి వచ్చి ఈరోజు గొల్ల, కురుమలు నిలబడ్డారంటే ఇది కేసీఆర్ గారి దయవల్లనే జరిగిందని వారికి యాదవుల తరఫున, గొల్ల, కురుమల తరఫున శతకోటి వందనాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా బెస్త, ముదిరాజులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ఈ రంగంపై ఆధారపడిన దాదాపు 4 లక్షల మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా ఈ రంగంపై ఆధారపడి పరోక్షంగా ఉపాధి కల్పించే ప్రభుత్వం వారికి ఉచితంగా వంద శాతం సబ్సిడీతో చేప పిల్లలను ఇచ్చి వారి వారి ప్రాంతాలలోని చెరువులలో వదిలిపెడుతున్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టడమే కాకుండా వారందరికీ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్లను కట్టించి వారికి ఉపాధి కల్పన కల్పించి మా ముదిరాజులకు, మా బెస్త కులస్థులకు ఇంత గొప్ప అవకాశమిచ్చి వారి యొక్క ఉపాధి కల్పనను నిలబెట్టినందుకు మా బెస్త, ముదిరాజుల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను.

బి.సిల ఆత్మ గౌరవ భవనాల కోసం ఈరోజు 10 కోట్ల రూపాయలను వెచ్చించి అయిదెకరాల స్థలంలో బి.సిల ఆత్మ గౌరవ భవనాలను కట్టుకోవడం జరిగింది. గీత, చేనేత, మత్స్య కార్మికులకు ప్రమాద బీమాను గౌరవ కేసీఆర్ గారి నాయకత్వాన బి.సిలకు అమలు చేయడం జరుగుతున్నది.

3.40 మ. వృత్తినే జీవనాధారంగా చేసుకొని జీవనం కొన సాగిస్తున్న ఆయా వర్గాలకు రాష్ట్రప్రభుత్వం ప్రమాద బీమాను కూడా కల్పిస్తున్నది. దానిలో భాగంగానే గొర్రెల పెంపకందారులకు, మత్స్య కారులకు, చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు ఆరు లక్షల చొప్పున ప్రమాద బీమాను మానవీయత కోణంలో అందిస్తున్నందుకు మా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి బిసిల అందరి తరఫున శతకోటి వందనాలు తెలియజేస్తున్నాను.

సొసైటీ పేరిట నమోదు చేసుకున్న సభ్యులందరికీ బీమా ఏర్పాటు చేయడం జరుగుతోంది. తెలంగాణలో కల్లుగీత ప్రధాన వృత్తి. ఆ వృత్తిని కాపాడుకునేందుకు ప్రాణహాని కలగని మద్యం, స్వచ్ఛమైన కల్లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని హైదరాబాద్‌లో కల్లు దుకాణాలను పునరుద్ధరించి గీత కార్మికులను కాపాడుకునే దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సెప్టెంబర్ 9, 2018న ఉత్తర్వులు జారీ చేశారు. కాబట్టి, ముఖ్యమంత్రి గారికి మా గౌడన్నల తరఫున శతకోటి వందనాలు.

హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో ఐదెకరాల నిలువైన స్థలాన్ని కేటాయించి గీతభవన్ నిర్మాణానికి రూ.5కోట్ల నిధులు మంజూరు చేసి గౌడన్నలకు పెద్దపీట వేసినటువంటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. దేశ చరిత్రలోనే అంత విలువైన భూమిని గౌడన్నల కొరకు కేటాయించిన ప్రభుత్వం ఎక్కడా లేదని తెలియజేస్తున్నాను. నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే గాక రాష్ట్ర వ్యాప్తంగా handloom survey నిర్వహించి చేతిద్వారా స్వయంగా నేతపని చేసే 21,580 మంది కార్మికులకు అలాగే 43,104 పవర్‌లూమ్ ద్వారా చేసే కార్మికులను గుర్తించి వారికి జియో ట్యాగింగ్ నంబర్లు ఇవ్వడం జరిగింది. తద్వారా ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు నిజమైన చేనేత కార్మికులకు ప్రయోజనాలు చేకుర్చే విధంగా, లబ్ధిదారుల్లో పారదర్శకతతో బదిలీ చేయడానికి మార్గం సులభతరం అయిందనీ తెలియజేస్తున్నాను. చేనేత మిత్ర బృందం సబ్సిడీ నూలు, రసాయనాలకు, ముడిసరకులు అందిస్తున్నటువంటి ప్రభుత్వం మన ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. నూలు, సిల్క్, ఉన్ని, డైరసాయనాల కొనుగోలుకు ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీని 20 శాతం నుండి 40శాతానికి పెంచినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి చేనేత కార్మికుల తరఫున శతకోటి వందనాలు.

చేనేత రంగాన్ని ఒకవైపు, మరోవైపు మత్స్యకారులను అభివృద్ధి చేసుకొంటూ, రాష్ట్రంలోని విద్యకు సంబంధించి అనేక

గురుకుల పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ గురుకుల పాఠశాలలు చాలా తక్కువగా ఉండేటివి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అదనంగా బిసి పిల్లల కొరకు దగ్గర, దగ్గరగా 310 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా బిసి పిల్లలు చదువుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. వారికి ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్‌ని ఏర్పాటు చేసి వారు ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడే విధంగా చేయూతనిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు.

బిసిల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మా పిల్లలు ప్రపంచవ్యాప్తంగా గొప్పగా స్థిరపడుతున్నారు. అభివృద్ధికి సంబంధించిన సంక్షేమ పథకాలు గానీ, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగంలో గొప్పగా అవకాశాలు కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా రాజకీయంగా స్థానిక సంస్థల్లో గానీ, నామినేటెడ్ పోస్టుల్లో గానీ బిసిలకు రిజర్వేషన్లు కల్పించినటువంటి చరిత్ర మన రాష్ట్రముఖ్యమంత్రి గారిది, వారికి శతకోటి వందనాలు. మా నాయకుడు, మా ముఖ్యమంత్రి గారు చెప్పింది చేస్తారు. చాలామంది కూడా వారి, వారి నాయకుడు మాకు దేవుడు అని చెబుతారు. కానీ, దేవుడు అని చెప్పిన వారు ఈరోజు ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. కానీ, మా నాయకుడు తాను ప్రజలకు ఏదైతే మాట ఇచ్చారో, ఆ మాట ప్రకారం బిసిలను అగ్రభాగాన నిలబెట్టి ఈరోజు మా ముఖం తెలివిగా ఉండేందుకు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు శతకోటి వందనాలు.

అదేవిధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో 17,200 రేషన్ దుకాణాలు ఉన్నాయి. సమైక్య రాష్ట్రంలో ప్రజా పంపిణీ విధానంలో ఒక్కొక్కరికీ నాలుగు కిలోల బియ్యం చొప్పున గరిష్టంగా ఇరవై కిలోలు మాత్రమే ఇస్తుండేవారు. కానీ, తెలంగాణ ప్రభుత్వం అవతరించి ఏ పేద కుటుంబం ఆకలితో అలమటించవద్దని, కనీస ఆహార భద్రతలో భాగంగా మన ప్రభుత్వం ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి రేషన్ బియ్యం అందజేస్తున్న ప్రభుత్వం మన ప్రభుత్వం. బహిరంగ మార్కెట్‌లో ఆ బియ్యాన్ని కిలోకి రూ.29.24/-చొప్పున కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కిలోకి రూ.1/- చొప్పున అందజేస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి గారికి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. అందులో భాగంగా ఈ ప్రజాపంపిణీ వ్యవస్థలో కొత్తగా electronic point of sale ఏర్పాటు చేసి బయో మెట్రిక్ విధానాన్ని అమలు పరచి, ఈ వ్యవస్థను కట్టుదిట్టం చేసినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

తెలంగాణ ఉద్యమంలో పాల్గొని మనతో అడుగులు వేసిన రేషన్ డీలర్స్ ఉన్నారు. వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్వింటాలుకు రూ.20/- కమీషన్ ఉంటే, తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత దానిని క్వింటాలుకు రూ.70/-కి పెంచిన ప్రభుత్వం మన ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

17,200 రేషన్ డీలర్లు ఉంటే, అందులో 10,198 రేషన్ కార్డులు 59.5శాతంతో మెజారిటీగా రేషన్ డీలర్స్ మాత్రమే ఉన్నారు. కానీ, ఇందులో చెప్పదగిన అంశం ఏమిటంటే, వారికి లక్షమంది కుటుంబ సభ్యులుంటారు.

అదేవిధంగా కోటిమందిని వీరు ప్రత్యక్షంగా ప్రతినెల కలుసుకోవడం జరుగుతోంది. కానీ, పదివేల పైచిలుకు ఉన్నటువంటి రేషన్ డీలర్లకు రూ.11,400/- రాబడి వస్తే రూ.9,700/- ఖర్చు వస్తుంది. రూ.6,000/- డీలర్ ఖర్చు వేసుకుంటే, Labour Act ప్రకారం రూ.18,000/- రావాలి. కానీ రూ.6,000/- వేసుకున్నా వారికి రూ.12,000/- వాస్తవ లెక్క వస్తుంది. కానీ, వారికి తిరిగి రూ.16,000/- నష్టం వస్తోంది. అదేవిధంగా 4,159 రేషన్ కార్డ్ హోల్డర్స్ 24.5 శాతం ఉంటే, వారు కూడా నష్టాల్లోనే ఉన్నారు.

80శాతం మెజారిటీ రేషన్ డీలర్స్ ఇబ్బందుల్లో ఉన్నారు. కాబట్టి, వారికి కనీస అవుట్‌సోర్సింగ్ వేతనం అయినా లేదంటే వారికి కమీషన్ పెంచడమైనా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరోనాను లెక్క

చేయకుండా ఉద్యోగం చేయడం వల్ల 41 మంది రేషన్ డీలర్స్ కూడా చనిపోవడం జరిగింది. ప్రతిపక్షాలకు మా బీసిల పట్ల ఎలాగూ సోయి లేదు. కానీ మా నాయకుడు బీసిల కొరకు చేస్తున్నటువంటి పనులను చెప్పుకునే అవకాశం కల్పించారు మీరు. కాబట్టి, మీకు ప్రత్యేకంగా శతకోటి వందనాలు తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారికి పాదాభివందనాలు తెలియజేసుకొంటూ ముగిస్తున్నాను.

3.50 మ. **శ్రీ ఎం. రఘునందన్ రావు(దుబ్బాక)**:- అధ్యక్షా, పద్దులపై మాట్లాడే అవకాశం కలిగించినందుకు తమరికి ధన్యవాదాలు. మొదటిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చినటువంటి ధరణి వల్ల గౌరవ మంత్రివర్యులు చెప్పినట్టు అనేక చోట్ల అప్పటికప్పుడు రిజిస్ట్రేషనై పాసుబుక్కులు అందడం వల్ల కొంతమంది సంతోషపడుతున్నా, ఇంకా ధరణి వల్ల గ్రౌండు లెవెల్లో వస్తున్నటువంటి ఇబ్బందులను మీ ద్వారా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

నేను పూర్వం మెదక్ జిల్లా, ప్రస్తుతం సిద్దిపేట జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. గతంలో ఈదేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్‌గారు ఉన్నప్పుడు మా మెదక్ జిల్లాలో నాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ఒక పెద్ద కార్యక్రమం పెట్టి భూమిలేని పేదలందరికీ కూడా భూముల పంపిణీ అనే కార్యక్రమాన్ని చేపట్టి పట్టాలిచ్చారు. సాక్షాత్తు దేశ ప్రధాని పట్టాలిచ్చి పోయినటువంటి ఆ భూములల్లో ఈరోజు వరకు రైతులకు పాసుబుక్కులు కానీ, ధరణిలో వారిపేరు నమోదు కావడం కానీ జరగడంలేదు. దుబ్బాక మండలం, హాకారం గ్రామపంచాయితీ పరిధిలో ఆరోజు పట్టాలిచ్చినటువంటి రైతులందరూ కూడా ఇప్పటివరకు పాసుబుక్కులురాక, ధరణిలో పేర్లు రాక ఇబ్బందికలుగుతుంది. అదేవిధంగా శివాజినగర్ తాండా అనేటువంటి ఇంకొక తాండాకి సంబంధించి ఇదేరకమైన అవస్థ వస్తావుంది. నిర్మాణాత్మకమైన సూచనలను ఇచ్చినపుడు గౌరవ సభ్యులు వినాల్సిన అవసరం ఉంది. This is not a criticism on the part of the Government. ఇకపోతే పోతారెడ్డిపేటలో మన్మోహన్ సింగ్‌గారికంటే ముందు ఇచ్చిన 20 మంది రైతుల పట్టాలకు కూడా పాసుబుక్కులు రాక ఈరోజు వరకు 48 సార్లు ప్రజావాణికి వెళ్ళినప్పటికీ కూడా ఈరోజు దాకా వారికి కొత్త పాసు బుక్కులు రాలేదు. తమద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకురాదలచుకున్నాను. ఒక పెద్ద గ్రామం - ఈ గ్రామం మొత్తంలో అందరికీ కూడా పొరపాటున జరిగిందని అధికారులు కూడా అంగీకరించినారు. గ్రామంలో ఉన్నటువంటి సుమారు 1827 ఎకరాలు మొత్తం 1200 మంది రైతులకు సంబంధించినటువంటి మొత్తం భూమి కూడా యజమాని పేరు అడవిగా రాయడం జరిగింది. దీనికి సంబంధించి సాక్షాత్తు గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే వారు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కూడా ఈగ్రామంలో ఇంకా ధరణి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ఈ గ్రామంలో మొన్న మొన్న మాడ్యూల్ 33 క్రింద ఇస్తే రెక్టిఫికేషన్ జరుగుతుందని కలెక్టరుగారు చెప్పారు. మాడ్యూల్ 33 క్రింద ఇచ్చినప్పటికీ కూడా ఈ 1827 ఎకరాల భూమి 1200 మంది రైతులకు సంబంధించినటువంటి భూమి ఇంకా ధరణిలో ఎంట్రీ కాకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు దఫాలుగా ఇచ్చినటువంటి రైతుబంధు ఈ గ్రామంలో ఉన్నటువంటి ఏ ఒక్క రైతుకు అందలేదు. కాబట్టి దయవుంచి మహబూబాబాద్ జిల్లాకు సంబంధించినటువంటి కె.సముద్రం మండలం, నారాయణపురం గ్రామంలో ఉన్న ఈ మొత్తం రైతులు జిల్లా కలెక్టరుగారిని, సి.సి.ఎల్.ఎ గారిని, రెవెన్యూ మంత్రిగారిని, గౌరవ ముఖ్యమంత్రిగారిని కూడా పలు దఫాలుగా కలిశారు. ఇటీవల వచ్చినటువంటి టి-33 మాడ్యూల్‌లో 1820 ఎకరాలు దయచేసి ఈ గ్రామంలో ఉన్నటువంటి రైతులకు త్వరలో ధరణిలో కొత్త ఎంట్రీలు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా ఖమ్మం జిల్లా అశ్వరావుపేట మండలంలో ఉన్న కన్నాయిగూడెంలో, రామన్నగూడెంలో రైతులకు పాత అసైన్మెంటు పత్రాలు ఇచ్చిన భూములకు ఇంకా కొత్త పాసుబుక్కులు కానీ ధరణిలో ఎంట్రీలు కూడా

లేవని కొన్ని విజ్ఞప్తులు కూడా వస్తున్నాయి. దయచేసి వీటిని గమనంలోకి తీసుకోవాలని విజ్ఞప్తి. అదేరకంగా ఇప్పటిదాకా పెండింగు వున్నటువంటి దాదాపు ఒకటిన్నర లక్షల సాదా బైనామా దరఖాస్తులు సి.సి.ఎల్.ఎ దగ్గర జిల్లా కలెక్టర్ల దగ్గర పెండింగులో ఉన్నాయి. వీటిని కూడా సాధ్యమైనంత త్వరలో క్లియర్ చేయడానికి కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము. గతంలో పాసుబుక్కులు ఉండి లావణి పట్టాలు, పోరంబోకు భూములు, కారీజు ఖాతాలు వివిధ ఖాతాల క్రింద ప్రభుత్వం అసైన్ చేసినటువంటి మాకున్న సమాచారం మేరకు 1,75,000 దరఖాస్తులు వివిధ కలెక్టర్ల కార్యాలయాలల్లో ఉన్నట్టు ఆయా జిల్లాల నుంచి మేము తీసుకున్న సమాచార హక్కు చట్టం ద్వారా తెలిసింది. సాధ్యమైనంత త్వరగా దీన్ని కూడా పరిష్కరించవలసిందిగా తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

హైద్రాబాదు మరియు దాని చుట్టూ, అదేవిధంగా అర్బనైజ్ అవుతున్న అనేక మునిసిపాలిటీల చుట్టూ చాలా సర్వే నెంబర్లని 22-ఎ క్రింద పెట్టి రిజిస్ట్రేషన్లు ఆపేయడం జరిగింది. వీళ్లకు కూడా పాత పాసుబుక్కులే వున్నాయి. కొత్తగా మునిసిపాలిటీలు ఏర్పాటు చేస్తున్నప్పుడు, చుట్టుప్రక్కలున్న గ్రామపంచాయితీలను మునిసిపాలిటీలలో కలుపుతున్న సందర్భంగా లావణి పట్టాలని, కారీజు ఖాతాల పేరిట ఆపినారు. దయచేసి 22-ఎ క్రింద నూతనంగా ఏర్పాటైనటువంటి మునిసిపాలిటీల చుట్టూ ఉన్నటువంటి గ్రామపంచాయితీ ల్లో పెండింగు ఉన్నటువంటి దరఖాస్తులని సాధ్యమైనంత త్వరగా క్లియరు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లయితే ఆ ప్రాంతంలో ఉన్నటువంటి రైతన్నలు ధరణి ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువస్తున్నాను.

సాంఘిక సంక్షేమం విషయానికి వచ్చినపుడు అనేక రకాలైనటువంటి హాస్టళ్ళను ఏర్పాటు చేసి పిల్లలను, పేద పిల్లలను, దళితగిరిజన బిడ్డలను ఆదుకుంటున్నటువంటి ఈ రాష్ట్రప్రభుత్వానికి మీద్వారా ఒక విజ్ఞప్తి అధ్యక్షా. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు గుర్తుంది. అనాధ పిల్లలు ఎవరైతే ఈ రాష్ట్రంలో ఉన్నారో, రోడ్లమీద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర కనపడుతున్న అనాధ పిల్లల సంఖ్య కూడా లక్షల్లోకి పెరిగినట్టు గణాంకాలు చెపుతున్నాయి. దయచేసి వీరి సంక్షేమం కోసం ఒక నిధి ఏర్పాటు చేసి ఈ అనాధ పిల్లలందరికీ మంచి నాణ్యమైన ఆహారంతోపాటూ మంచి విద్యను అందించే విధంగా దళితులకి, గిరిజనులకి, బి.సిలకు ఏవిధంగా అయితే సంక్షేమ హాస్టళ్ళని పెడుతున్నారో అదే రకంగా ఈ అనాధ పిల్లలందరినీ కూడా ప్రభుత్వం సేకరించి, వీరందరినీ సేదతీర్చి ఒక మంచి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వీరికి చదువు చెప్పే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గత శాసన సభ సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు., ఈ పోడు భూములకు సంబంధించి చాలా కాలంగా గిరిజనులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, ఈ సమావేశాలు ముగిసిన వెంటనే నెలరోజుల్లో ఎక్కడికక్కడ జిల్లా కలెక్టర్లు, ఎం.ఎల్.ఎలు అందరూ కలిసి పోడు భూములకు సంబంధించిన సర్వే ఒకటి నిర్వహించి వెంటనే ఈ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. దీనికి సంబంధించి కొన్ని గ్రామాలలో సర్వే జరిగింది. ఆ సర్వేలో మా మెదక్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపూర్, చెట్ల నర్సంపల్లి, నర్సంపల్లిలాంటి తాండాలలో ఉన్న భూములన్నీ కూడా అటవీ భూముల క్రింద నమోదు చేసి గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నారు. దయచేసి మెదక్ కలెక్టరుగారికి దీనిపై సరైన ఆదేశాలు ఇచ్చి ఈ పోడు భూముల సమస్యని సాధ్యమైనంత తొందరగా పరిష్కరించేందుకు కృషిచేయాలని నేను తమరిద్వారా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రోడ్లు భవనాలకు సంబంధించి గత సమావేశాల్లో కూడా నాకు అవకాశం దొరికినపుడు తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకువచ్చాను. మల్లన్నసాగర్ రిజర్వాయర్ కట్టిన సందర్భంలో మా నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి రోడ్లన్నీ కూడా 10,20

టన్నుల కెపాసిటీ ఉన్న వాహనాలను నడపడానికి వేసిన రోడ్లన్నీ కూడా 80,100 టన్నుల లారీలు తిరగడం వల్ల పూర్తిగా విధ్వంసానికి గురైనాయి. కాబట్టి నేను గతంలో విజ్ఞప్తి చేసినటువంటి రోడ్లన్నీ కూడా మంత్రిగారు పెద్దమనసు చేసుకుని DMFT నిధులతో లేదా ప్రత్యేక SDF నిధులతోనో చేగుంట నుంచి గజ్వేల్, ముఖ్యమంత్రిగారి నియోజకవర్గ కేంద్రానికి అదేరకంగా హుందీపూర్ నుంచి మా దగ్గర ఉన్న నర్సింహస్వామి దేవాలయం వరకు డబుల్‌రోడ్లను మంజూరుచేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. గత సమావేశంలో నేనడిగిన తరువాత గౌరవ మంత్రిగారు సి.ఆర్.ఎఫ్ క్రింద రెండు రోడ్లను మంజూరు చేసినారు. వారికి మీ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేరకంగా హుజూరాబాద్ నియోజకవర్గపరిధిలోని వావిలాల, జమ్మికుంట రోడ్డు కూడా పూర్తిగా విధ్వంసానికి గురైందని తమరిద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాము. ఇసుక లారీల విషయాన్ని ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఆ ఇసుక లారీలు ఓవర్ లోడ్‌తో వెళ్ళడం వల్ల డ్యామేజీ అవుతున్నాయి కాబట్టి దయచేసి ఆ రకంగా నష్టపోయిన రోడ్లను కూడా వెంటనే మరమ్మత్తులు చేయించాలని నేను తమరి ద్వారా రోడ్లు భవనాల మంత్రిగారికి సూచిస్తున్నాను.

ఈ రాష్ట్రంలో గతంలో అంత్యోదయ కార్డులను ఇచ్చేవారు. ఏ అంత్యోదయ కార్డులనైతే గతంలో ఇచ్చి ప్రస్తుతం నిలిపివేయబడ్డాయో తిరిగి వాటన్నిటినీ పునరుద్ధరించడం వల్ల నేత కార్మికులకు న్యాయం జరుగుతుంది కాబట్టి దయచేసి సివిల్ సప్లైస్ అధికారులు వాటిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా నేను సివిల్ సప్లైస్ మంత్రిగారిని కోరుతున్నాను.

4.00 సా. అధ్యక్షా, నేను విమర్శలకి పోకుండా, కొన్ని సూచనలు మాత్రం చేయదలచుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గంలో మల్లన్నసాగర్ రిజర్వాయర్‌ను ప్రారంభించడానికి వచ్చినప్పుడు మల్లన్న సాగర్ అనేది ప్రపంచంలో ఒక అద్భుతం, దీనిని ఒక మంచి టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి చేద్దాం, అందుకుగాను గజ్వేల్ దగ్గర నుండి మల్లన్న సాగర్ వరకు ఒక ఫోర్ లేన్ రోడ్డు, రాజీవ్ రహదారి దుద్దెడ దగ్గర నుండి మల్లన్న సాగర్‌కి మరొక ఫోర్ లేన్ రోడ్డు, మల్లన్న సాగర్ నీటి లోపల ఒక ఐలాండ్ లాంటి చిన్న ద్వీపం ఉంది, దాన్ని కూడా పర్యాటకకేంద్రంగా డెవలప్ చేద్దాం అని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోజు జరిగినటువంటి బహిరంగ సభలో ప్రకటించడం జరిగింది. నేను మీ ద్వారా పర్యాటకశాఖ మంత్రిగారికి చేస్తున్నటువంటి అప్పీల్– ఆ రోడ్లమంజూరుతో పాటు, మల్లన్న సాగర్ ప్రాజెక్టు లోపల ఆ రోజు ముఖ్యమంత్రిగారు ప్రకటించినటువంటి ఐలాండ్ డెవలప్‌మెంట్‌తో పాటు, ప్రపంచంలో ఎక్కడా లేనంత గొప్పగా మల్లన్న సాగర్‌ని టూరిస్ట్ స్పాట్‌గా డెవలప్ చేస్తామన్నారు. అందుకొరకు అవసరమైన నిధులను మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

ఎక్సైజ్ శాఖకు సంబంధించి ప్రభుత్వం తన ఆదాయ మార్గాలను పెంచుకునే కోణం లోపల కొంతవరకు liberalisation of excise policy తీసుకురావడం వలన ప్రతి గ్రామంలోపల, ప్రతి కిరాణా దుకాణంలో, I am sorry to say, దాదాపు అన్ని కిరాణా దుకాణాలు బెల్టు షాపులుగా మారినట్లు, దాని వలన కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. సాయంత్రం కాగానే గ్రామాలలో కొన్ని ఇబ్బందులు వస్తున్నట్లు తెలుస్తున్నది. ఆదాయం పెంచుకోవడానికి మేము వ్యతిరేకం కాదు గాని, ఆ తాగిన మత్తులో జరుగుతున్న నేరాలను అదుపుచేయవలసిన బాధ్యత కూడా మన మీదనే ఉంటది కాబట్టి అవకాశం ఉంటే ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆదాయం పెంచుకోవాలి. తెలంగాణలో ఇతరత్రా వనరులు చాలా ఉన్నాయని నిన్ననే గౌరవ మంత్రిగారు సభ ముందు ఉంచినారు కాబట్టి దయచేసి గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులను రద్దు చేయడానికి గల అవకాశాన్ని పరిశీలించి, గ్రామాల్లో జరుగుతున్న నేరాలను కంట్రోల్ చేయడానికి ఎక్సైజ్ శాఖ ఆ దిశగా కృషి చేయాలని తమరి ద్వారా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

దివ్యాంగులకు సంబంధించి క్యాంపులు నిర్వహించి, వారికి అవసరమైన వాహనాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే రకంగా సదరమ్ క్యాంపులు పెడుతున్న సందర్భంగా దివ్యాంగులకి ఐడెంటిఫికేషన్ ఇవ్వడం, ప్రతి సంవత్సరం, రెండు సంవత్సరాలకు వారి సర్టిఫికెట్లు రెన్యువల్ విషయంలో కొంత ఇబ్బంది జరుగుతున్నది. ఈ దివ్యాంగుల శాఖను చూస్తున్న మంత్రిగారికి నేను చేసే సవినయమైన అప్పీల్ ఏమిటంటే బ్యాటరీ ద్వారా చార్జింగ్ చేసుకునే వాహనల కొరకు గ్రామాల్లో విజ్ఞప్తి పెరుగుతున్నది. Those who are disabled వారికి కొందరికి కాళ్లు సరిగా పని చేయడం లేదు, కొందరికి చేతులు పని చేయడం లేదు. కాబట్టి దయచేసి జిల్లా వ్యాప్తంగా లేదా నియోజకవర్గాల స్థాయిలో ఒక క్యాంపు నిర్వహించి, ఎంతమంది దివ్యాంగులు ఉంటే వాళ్లందరికీ కూడా చార్జింగ్ వెహికిల్స్‌ని మంజూరు చేయించాలని నేను తమరి ద్వారా సంబంధిత మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరగా రెండు సూచనలు అధ్యక్షా. జనాభాలో దాదాపు సగంగా ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాల వారికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటైన తరువాత అనేక కొత్త ఫెడరేషన్లని ఏర్పాటు చేశారు. కాని వీటికి మంజూరు చేస్తున్న నిధుల విషయంలో - గత 9 సంవత్సరాలుగా గమనంలోకి తీసుకున్నట్లయితే జనాభాలో సగం ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాల వారికి ఆశించిన రీతిలో ఈ ఫెడరేషన్లు ఖర్చు చేయడం లేదని ఒక ఆరోపణ వస్తున్నది. సబ్బండ వర్గాల వారు కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణలో మాకేదో అన్యాయం జరుగుతున్నది అనేటటువంటి బాధ ఎవరికీ ఉండొద్దని, ఈ సంవత్సరం కేటాయించిన రూ.6,607 కోట్లను కనీసం మరొక ముప్పై వేల కోట్ల రూపాయలకి పెంచాలని, జనాభాలో సగం ఉన్న బీసీల సంక్షేమం కొరకు తగు కేటాయింపులు జరపాలని ఈ సందర్భంగా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

స్పీకర్‌గారు సమయం ఇచ్చినట్లయితే కేంద్రం ఏమిచ్చింది, ఎన్ని మంత్రి పదవులు ఇచ్చింది అనే వివరాలు చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. But I don't want to confront. I want to give some positive constructive suggestions to the Government in a positive manner అనే ఉద్దేశంతోటే చెబుతున్నాను. It is not my intention to criticize somebody else. జనాభాలో సగంగా ఉన్న వీరికి ఏర్పాటు చేసినటువంటి ఫెడరేషన్లు అన్నింటిని దయచేసి మరింత యాక్టివ్‌గా చేయండి. ముఖ్యంగా ఎంబిసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పుడు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించినట్లు ప్రకటించినారు. నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను అధ్యక్షా, ఇప్పటిదాకా అయినటువంటి ఖర్చు ఎంత, దాని వలన ప్రయోజనం పొందిన లబ్ధిదారులు ఎంతమంది అనేది తెలియజేస్తే మరింత బాగుంటుందని నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరిగా - మేము సొంతంగా మా స్కూళ్ల నుండి 15 వేల మంది విద్యార్థులకి చదువు చెప్పిస్తున్నాము, భారతీయ జనతా పార్టీ ఏమి చేస్తోందని మమ్మల్ని విమర్శిస్తున్న మిత్రులు అడిగినారు. సరస్వతీ శిశు మందిర్‌ల పేరిట, భారతీయ విద్యాభవన్‌ల పేరిట, ఏకలవ్య పాఠశాలల పేరిట ఈ దేశంలో సుమారు కోటిమంది బడుగు, బలహీన, అనాధ పిల్లలకి విద్య నేర్పిస్తుంది భారతీయ జనతా పార్టీ. నేను వ్యక్తుల గురించి, వ్యక్తిత్వాల గురించి విమర్శలకు దిగకుండా చాలా స్పష్టంగా చెబుతున్నాను. మమ్మల్ని విమర్శిస్తున్నటువంటి మిత్రులకి నేను ఎవరినీ కూడా....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, వారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు..వారు చెప్పిన విద్యాసంస్థలు భారతీయ జనతా పార్టీవి కావు. వాటిని ఆ పార్టీ నడిపించడం లేదు. అందులో చాలామంది సభ్యులున్నారు. వేరే పార్టీల వారు కూడా ఉన్నారు. సరస్వతీ శిశు మందిర్ కావచ్చు, మరొకటి కావచ్చు. ఏకలవ్య పాఠశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తాయి. ఎందుకు వాటిని వివాదంలోకి తీసుకుపోతారు? మాట్లాడాలంటే మేము చాలా మాట్లాడతాము. సరస్వతీ శిశు మందిర్‌కు భారతీయ జనతా పార్టీ ఫండింగ్ ఇస్తున్నాదాండీ? అది బీజేపి పార్టీకి ఎలా చెందుతుంది? వారు సభను ఎందుకు మిస్‌లీడ్ చేస్తున్నారు? చెప్పాలి ఆన్సర్. బీజేపి పార్టీ సరస్వతీ

శిశు మందిర్‌కు ఫండ్ ఇస్తున్నదా? డబ్బులిస్తున్నదా? ఎందుకు అనవసరంగా...

మిస్టర్ స్పీకర్ :- ఇప్పటికే 15 నిమిషాలు అయింది. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఎం. రఘునందన్ రావు:- అధ్యక్షా, గిరిజన తండాలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ పాఠశాలలు లేవు. గతంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలు, ఆర్ఎస్ఎస్, భారతీయ జనతా పార్టీ అనుబంధ సంఘాలు కలిసి ఏకోపాధ్యాయ పాఠశాలల పేరిట నడిపించాము అధ్యక్షా. ఇప్పుడు భారత ప్రభుత్వమే దాన్ని అడాప్ట్ చేసుకుని, మంత్రిగారు చెప్పినట్లు.....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- మళ్లీ ఆ సబ్జెక్టులోకి ఎందుకు పోతున్నారు సార్ ఆయన? డిమాండ్ దేనిమీద ఉంది, ఆయన దేని గురించి మాట్లాడుతున్నారు? నాకు అర్థం కావడం లేదు. క్రిస్టియన్ మిషనరీ వాళ్లు చాలా స్కూల్స్ నడిపిస్తున్నారు. అందుకని ఇలా చెప్పుకుంటూ పోతారా?ఎందుకండీ ఆ మాటలన్నీ? సరస్వతీ శిశు మందిర్‌ల మీద సొసైటీలో చాలా మంచి అభిప్రాయం ఉన్నదండీ. దానికి మతం రంగు ఎందుకు పూస్తారండి? సార్ దయచేసి, డిమాండ్ మీద తప్ప, వేరే ఏదీ అనుమతించొద్దని మా విజ్ఞప్తి సార్. లేకపోతే వేరే సభ్యుడికి అవకాశం ఇవ్వండి సార్.

4.10 సా. డా. మెతుకు ఆనంద్ (వికారాబాద్):- ధన్యవాదాలు అధ్యక్షా. మహిళ మరియు శిశు సంక్షేమం మీద మాట్లాడటానికి నాకు అవకాశం కల్పించిన తమరికి, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవనీయులు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మహిళల గురించి ఒక మంచి మాట చెప్పడం జరిగింది. అదేమిటంటే, I measure the progress of a community by the degree of the progress which women have achieved. అంటే ఒక కమ్యూనిటి లోపల ప్రగతి ఎంత ఉంది అని తెలుసుకోవడానికి ఆ కమ్యూనిటీలో ఉన్న మహిళలు సాధించిన ప్రగతి తెలుసుకుంటే చాలు అనే విధంగా డా. బి.ఆర్. అంబేద్కర్ గారు మాట్లాడిన మాటను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. వారు రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21, 23, 24 ప్రకారం మనకు కల్పించబడిన ప్రాథమిక హక్కులు ఏవైతే ఉన్నాయో అవి Right to live, Right to develop, Right to participate, Right to be protected. అంటే జీవించడానికి హక్కు, డెవలప్ కావడానికి హక్కు పాల్గొనే హక్కు రక్షణ పొందడానికి హక్కు అనేవి ఏవైతే ఉన్నాయో జీవించడమంటే ఏ గుడ్డివాడిగానో, గూనివాడిగానో, ఎడ్డోని గానో కాకుండా ఒక నాణ్యమైన జీవితాన్ని గడపాలి, పౌష్టికాహారాన్ని తీసుకోవాలి, స్వచ్ఛమైన నీరు, ఆహారం, వాతావరణం ఉండాలనేది దాని అర్థం.

అలాగే డెవలప్ కావడానికి హక్కు అంటే, శారీరకంగా గాని, మానసికంగా గాని డెవలప్ కావాలంటే ఒక విద్య కావచ్చు లేకపోతే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటవుతున్న క్రీడా ప్రాంగణాలు కావచ్చు దీనికి దోహదం చేస్తాయనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అదేవిధంగా పాల్గొనే హక్కు అంటే, Right to Information Act గాని, లేకపోతే నిర్ణయాలు తీసుకోవడం గాని, లేకపోతే సభలు, సమావేశాల్లో పాల్గొనే హక్కు అనే విషయాన్ని నేను తెలియజేస్తున్నాను. ఇక రక్షణ విషయానికి వస్తే లైంగిక వేధింపుల నుంచి రక్షణ గాని, శారీరక, లేదా మానసిక హింస నుంచి, మాదక ద్రవ్యాల నుంచి రక్షణ పొందే హక్కు ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించింది. మరి మనుషులు డెవలప్ అయ్యారా, కాలేదా తెలుసుకోవాలంటే, ఒక దేశం డెవలప్ అయిందా, లేదా తెలుసుకోవాలంటే జిడిపి ఏ విధంగా ఉపయోగిస్తారో, లేదా ఒక రాష్ట్రం డెవలప్ అయిందా, లేదా తెలుసుకోవాలంటే జిఎస్‌డిపిని ఏ విధంగానైతే వాడుతారో మనుషుల డెవలప్‌మెంట్ గురించి Human Development Index అనేటువంటిది వాడతారు. దాంట్లో విద్యకు సంబంధించి literacy rate, అలాగే ఆరోగ్యానికి సంబంధించి Maternal Mortality Rate, Infant Mortality, life expectancy, Per capita income అనేది మనం మెజర్ చేస్తుంటాము.

మిస్టర్ స్పీకర్ :- ఆనంద్ గారు, ఇంకా మంత్రులు జవాబులివ్వాలి, kindly conclude within five minutes.

డా. మెతుకు ఆనంద్ :- సరే అధ్యక్షా. లిటరసీ అంటే, when do you say a person is literate? అంటే 7 సంవత్సరాలు నిండిన తర్వాత if a person is able to read and write in at least one language. అప్పుడు అతన్ని మనం లిటరేట్‌గా నిర్ణయిస్తాం. లిటరసీని పెంచడానికి విద్య మీద రెసిడెన్షియల్ పాఠశాలలు కావచ్చు, మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రం తీసుకోవడం జరిగింది. Maternal Mortality Rate అంటే ఒక లక్షకు లెక్క పెడతారు ఇది. అదేమిటంటే, డెలివరీ సమయం నుంచి 42 రోజులు లేదా 6 వారాల వరకు puerperium period అని అంటారు. ఈ పీరియడ్‌లోపల ఎప్పుడైతే తల్లి చనిపోతుందో దాన్ని మెటర్నల్ డెత్ క్రింద కన్సిడర్ చేస్తారు. మనకు తెలుసు, ఇండియాలో సగటున 70 ఉంటే మన తెలంగాణ రాష్ట్రంలో 43కు వచ్చిందనే విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

Infant Mortality Rate (IMR) అంటే పుట్టినప్పటి నుంచి 28 రోజుల వరకు న్యూబోర్న్ అంటారు, ఒక సంవత్సరం వరకేమో ఇన్‌ఫ్యాంట్ అంటారు. ఇది 1000 birthsకి లెక్క పెడతారు. 1000 birthsకి ఒక సంవత్సరంలోపు పిల్లలు ఎంతమంది చనిపోయారనేది లెక్క పెడతారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు 21 మాత్రమే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మాత్రం 39 ఉండేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. Life expectancy పెరగాలంటే ఆషామాషీ కాదు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం అవలంబిస్తున్న అన్ని ఉద్యోగ నియామకాలు కావచ్చు, ఆశావర్కర్ల జీతాలను పెంచడం కావచ్చు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డాక్టర్లు, ప్రతి జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ ఇవన్నీ చేస్తేనే ఇటువంటి life expectancy కావచ్చు. MMR, IMR తగ్గుతున్నాయనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

తలసరి ఆదాయం అంటే దేశానికి గాని, రాష్ట్రానికి గాని ఆ రాష్ట్రంలో ఆదాయం ఎంత వస్తుంది, ఉన్నటువంటి ప్రజల చేత డివైడ్ చేస్తే వచ్చేది తలసరి ఆదాయం. మన దేశ సగటు తలసరి ఆదాయం రూ.1,70,620/- ఉంటే మన రాష్ట్ర సగటు తలసరి ఆదాయం రూ.3,17,115/-లు అనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఎక్కడైనా రాష్ట్రాల్లో ఏమి చెప్పుకుంటారు, మేము ప్రవేశపెడుతున్న పథకాలు పుట్టినప్పటి నుంచి, చనిపోయే దాకా ఉన్నాయనే విషయాన్ని చెబుతారు. కాని నేను గల్లా ఎగురవేసి చెప్పేదేమంటే, తెలంగాణ రాష్ట్రంలో పుట్టినప్పటి నుండి చనిపోయే వరకే కాదు పుట్టక ముందు నుంచి చనిపోయిన తర్వాత కూడా పథకాలున్నాయనే విషయాన్ని నేను తెలియజేస్తున్నాను. పుట్టకముందే పథకాలు ఎట్లా వర్తిస్తాయంటే, ఆరోగ్యలక్ష్మీ రూపంలో గాని, అమ్మఒడి రూపంలో గాని, న్యూట్రిషన్ కిట్ రూపంలో గాని, TIFFA Scanning రూపంలో గాని వర్తిస్తాయనే విషయాన్ని తెలియజేస్తున్నాను. చనిపోయిన తర్వాత ఎట్లా వర్తిస్తాయనుకుంటే రైతుబీమా రూపంలో కావచ్చు. ఎందుకంటే భర్త చనిపోతే భార్య అకౌంట్‌లో డబ్బులు పడతాయి. అదేకాకుండా పరమపద వాహనాలు మనం ఇవ్వడంతోపాటు వైకుంఠధామాలు కూడా ఏర్పాటు చేయడం ద్వారా చనిపోయిన తర్వాత కూడా పథకాలు వస్తున్నాయనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

TIFFA Scanning గురించి కొద్దిగా చెప్పాలి అధ్యక్షా. ఎందుకంటే, Targeted Imaging for Foetal Anomalies అని అంటారు. దీని గురించి గౌరవ మంత్రి హరీష్ అన్న నిన్ననే 50 TIFFA స్కానింగు మెషిన్లు తెలంగాణ రాష్ట్రంలో పెట్టారని చెప్పడం జరిగింది. ఒక డాక్టర్‌గా, ఒక ఎమ్మెల్యేగా నేను చెప్పేదేమంటే, ఈ TIFFA స్కాన్‌ల ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఉపయోగమవుతుంది. ఎందుకంటే, ఇది చేయడం ద్వారా గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్యంగా పెరుగుతుందా, లేదా, పెరిగితే ఎటువంటి కండిషన్‌లో ఉంది, మంచిగా ఉందా, లేదా, గర్భంలో శిశువు ఉన్నప్పుడు మనం ఏమైన చర్యలు తీసుకోవచ్చా, లేకపోతే డెలివరీ కాగానే వెంటనే తీసుకోవచ్చా, అసలు ఆ పిండం ఫలిస్తుందా, లేదా మొత్తం తీసేయాలా అనే విషయాలు దీని ద్వారా తెలుస్తాయి.

నేను ఒక రెండు ఉదాహరణలు చెబుతాను. పిండం డెవలప్ అవుతున్నప్పుడు ఛాతి, కడుపు ఈ రెండింటి మధ్యలో diaphragm అనే ఒక మజిల్ ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఈ మజిల్స్ సరిగా డెవలప్ కానందుకు diaphragmatic hernia అనే కండీషన్ వస్తుంది. దీని లోపల abdomen లో ఉన్న Organs, intestines, liver ఇవన్నీ కూడా లంగ్స్ ఉండాల్సిన ప్లేస్‌లోకి వస్తే, లంగ్స్ డెవలప్ కాదు. కాబట్టి ఈ కండిషన్‌ను ఒకవేళ ముందుగానే గుర్తిస్తే In utero surgery చేస్తారు. అప్పుడు ఆ diaphragm ని మంచిగా చేస్తే, ఆ బిడ్డ బతకడానికి అవకాశముంటుంది. అట్లా కాకుండా కొన్ని కండిషన్స్ ఉంటాయి. గుండెకు సంబంధించిన డిఫెక్ట్‌ని మనం గుర్తిస్తే డెలివరీ కాగానే వెంటనే వాటికి ఆపరేషన్ చేసినట్లయితే ఆ బిడ్డ బతకడానికి అవకాశముంటుంది. ఇంకా కొన్ని కండిషన్స్ ఉంటాయి. Anencephaly down syndrome లాంటి వ్యాధిని ముందే గుర్తిస్తే ఈ పిండం ఏ విధంగా పనికిరాదు కాబట్టి medical termination of pregnancy చేయాల్సిన అవసరముంటుందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఆనంద్ గారు, మీరు వేరే సబ్జెక్ట్‌కి పోతున్నారు.

డా. మెతుకు ఆనంద్ :- నేను సబ్జెక్ట్ గురించే మాట్లాడుతున్నాను సార్. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అనే కొత్త కిట్ వచ్చింది. ఇది మహిళలకు సంబంధించింది. డెలివరీ సమయంలో ఇచ్చే కేసీఆర్ కిట్ ఏ విధంగా ప్రగతి సాధించిందో, ఏ విధంగానైతే సక్సెస్ అయిందో వందకు వంద శాతం ఈ కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ కూడా ప్రగతి సాధిస్తుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఒక్కొక్క కిట్ రూ.1,960/-ల వర్త్ కలిగి ఉంటుంది. దీంట్లో ఏముంటున్నాయంటే, తల్లికి ఇచ్చే హార్లిక్స్ ఉంటుంది. ఎందుకంటే తల్లికి ప్రోటీన్స్‌తోపాటు శక్తి అవసరం. దాంతోపాటు మూడు ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్స్ ఉంటున్నాయి. మనం చాలా సందర్భాలలో చూస్తున్నాం, తల్లికి రక్తహీనత రావడం ద్వారా డెలివరీ సమయంలో లోపల రక్తం ఎక్కించడం జరుగుతుంది. ఒక్కోసారి ఆపరేషన్ చేసేటప్పుడు రక్తం దొరకక ఇబ్బంది పడిన పరిస్థితులను మనం చూశాం. రక్తహీనత తక్కువ ఉన్న 9 జిల్లాలలను సెలెక్ట్ చేసిన వాటిలో మా వికారాబాద్ జిల్లా కూడా ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. హిమోగ్లోబిన్‌ను పెంచడానికి ఖర్జూరం, నెయ్యితో పాటు Albendazole tablet కూడా ఉంటుంది. ఈ ట్యాబ్లెట్‌తో ఏమవుతుందంటే, ఒకవేళ ఆ గర్భవతి కడుపులో నట్టలు ఉంటే మనం ఎంత ఆహారం ఇచ్చినా గాని నట్టలు దొడ్డుగా అయితాయి గాని మనిషి మాత్రం దొడ్డుగా కారు. కాబట్టి ఈ నట్టలను నివారించాలనే ఉద్దేశ్యంతో Albendazole tablet పెడుతున్నారు.

4.20 సా. మన ముఖ్యమంత్రిగారు చాలా డీప్‌గా ఆలోచన చేసి పథకాలను ప్రవేశపెడుతున్నారు. దీనికి ఒక్కటే ఉదాహరణ ఏంటంటే అప్పుడప్పుడు పెదవి చీరుకుపోయి ఉండి cleft lip అని చూస్తూ ఉంటాము. దీనికి ఊర్లలో ఏమి అనుకుంటారంటే.. ఈమె చెబితే వినలేదు గ్రహణం పట్టినప్పుడు ఈమె కత్తి పీటతో వంకాయలు కోసింది, అందుకే పెదవి చీరుకుపోయిందని అంటారు. ఊర్లల్లో గ్రహణం సమయంలో గర్భవతులను ఎక్కడకు పోనివ్వకుండా కాళ్లు చేతులు కదపకుండ వెల్లకిలా పడుకోమని చెపుతారు. ఇవేగాక మూఢనమ్మకాలు కూడా ఉంటాయి. ఇటువంటి సమయంలో మందులు వాడితే ఇవన్ని తగ్గించుకోవచ్చు అన్న ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కిట్ న్యూట్రిషన్ కిట్ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కేసీఆర్ కిట్ గురించి నిన్న మా హరీష్ అన్న చాలా క్లియర్‌గా చెప్పారు కాబట్టి నేను ఒకటి రెండు విషయాలు మాత్రమే చెబుతాను.

మనం క్రీస్తు పూర్వం , క్రీస్తు శకం (బి ఫోర్ క్రైస్ట్, ఆఫ్టర్ క్రైస్ట్) అని ఏవిధంగా చెప్పుకుంటామో ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్‌కి వచ్చేసరికి కూడా బిఫోర్ కేసీఆర్ కిట్, ఆఫ్టర్ కేసీఆర్ కిట్ అని జరుగుతున్నది. 30.5శాతం ఉన్న ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు ఒకేసారి డబుల్ అయ్యి 61శాతానికి పెరిగిన ఘనత మన కేసీఆర్ గారిది మా ఆర్థిక శాఖ మంత్రిగారిదని తెలియజేస్తున్నాను. కేసీఆర్ కిట్ వచ్చిన

తరువాత నా స్నేహితులు చాలా మంది మెటర్నిటీ ప్రాక్టీస్ ఉన్నవాళ్లు ఈ ప్రాక్టీస్ వదిలేసి గవర్నమెంట్ జాబ్‌లలో చేరారు. మనం చూస్తున్నాం కేసిఆర్ కిట్‌లో తల్లికి పిల్లకి కాకుండా పిల్ల ఏడిస్తే ఆడుకోడానికి గిలక కూడా పెడుతున్నారు. ఈ కాంగ్రెస్ వాళ్లు, బిజేపి వాళ్లు కనీసం గిలక ఇచ్చిన సందర్భాలు కూడా లేవని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మీరు గంటల తరబడి మాట్లాడితే ఎట్లా ఉంటది? ముత్తిరెడ్డి యదగిరి రెడ్డి గారూ మీరు మాట్లాడండీ... please conclude.

డా.మెతుకు ఆనంద్ :- అధ్యక్షా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్‌లకు సంబంధించి రెండే విషయాలు మాట్లాడుతాను. మన వాళ్లందరూ చెప్పారు కాబట్టి ఒకే విషయం తెలియజేస్తాను. కేసిఆర్ కిట్ ఇచ్చినపుడు ఆడపిల్ల పుడితే పన్నెండు వేల రూపాయలకు వెయ్యి కలిపి పదమూడు వేలు ఇస్తున్నారని మనందరికి తెలుసు. అదే విధంగా కళ్యాణలక్ష్మి కూడా ఆడపిల్ల వివాహానికి మాత్రమే ఇస్తున్నారు. ఈ రోజులలో కూడా ఒక డాక్టరుగా ఎన్నో సందర్భాలలో కొంతమంది మహిళలను ఎన్నో కాన్పు అని అడిగితే ఐదో కాన్పు అని చెప్పిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఎందుకమ్మ అని అడిగితే మగ పిల్లాడికోసం అని చెప్పిన సందర్భాలను ఎన్నో చూశాం. ఇలాంటి వివక్ష పోగొట్టడం కోసం మన కేసిఆర్ గారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. సైంటిఫిక్‌గా ఏం జరుగుతుందనే ఒక విషయాన్ని చెప్పి నేను ముగిస్తాను what happens during fertilization, అంటే ఫలదీకరణం జరిగేటపుడు ఏం జరుగుతుందంటే తల్లి నుంచి ఒక క్రోమోజోమ్ వస్తది, తండ్రి నుండి ఒక క్రోమోజోమ్ వస్తది. మనం చాలా సార్లు పేపర్‌లో చూస్తూనే ఉంటాము రెండుసారి ఆడపిల్ల పుట్టిందని భార్యను కొట్టిన భర్త, మూడవ సారి ఆడపిల్ల పుట్టిందని భార్యను ఇంటినుండి గెంటేసిన భర్త రోజు చూస్తుంటాం. కానీ సైంటిఫిక్‌గా చూస్తే తల్లిలో xx క్రోమోజోమ్ లుంటాయి, తండ్రిలోపల మాత్రం x మరియు y రెండు క్రోమోజోములుంటాయి. తల్లి నుండి ఎప్పుడైనా x క్రోమోజోమ్ వస్తుంది. తండ్రి నుండి xఅయినా రావచ్చు, y అయినా రావొచ్చు. తండ్రి నుండి x , తల్లి నుండి x వస్తే. xx కలిసి ఫిమేల్ అవుతుంది. తండ్రి నుండి y తల్లి x నుండి వస్తే, ఆ yx కలిసి మేల్ అవుతుంది. y క్రోమోజోమ్ రావట్లేదు అంటే ప్రాబ్లమ్ ఎక్కడ ఉంది అధ్యక్షా, ఆడపిల్ల పుడుతుందంటే ఎవరిని కొట్టాలి? తప్పు ఎవరిది? ఫాల్ట్ మగవారిలో ఉంది కాబట్టి మగవారిని కొట్టాలి, ఇంటి నుండి ఎవరిని గెంటేయాలి? తమరి ద్వారా సొసైటీకి తెలియజేస్తున్నాను. అదేవిధంగా మిషన్ భగీరథ గురించి ఒక పాయింట్ చెపుతాను. ఒక్కనిమిషంలో కంప్లీట్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్ :- ఈ రోజు మిషన్ భగీరథ సబ్జెక్ట్ కాదు. మీరు సహకరించాలి ఆనంద్ గారు ఇలా చేస్తే ఎలా ? please conclude .

డా.మెతుకు ఆనంద్ :- మా వికారాబాద్‌ను జిల్లా చేశారు. అంతేకాకుండా మా వికారాబాద్‌కు మెడికల్ కాలేజీని ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు గౌరవ మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా జిల్లాకు ఒక నర్సింగ్ కాలేజి కూడా ఇవ్వాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. దానితోబాటు మా వికారాబాద్‌లో అనంత పద్మనాభస్వామి దేవాలయం ఉంది. దాన్ని డెవలప్ చేసి అనంతగిరిని టూరిజం స్పాట్ చేయాలని కోరుతున్నాను. వికారాబాద్‌కు స్టేడియం గతంలోనే ఇస్తామని ప్రకటించారు. దానితోబాటు మర్పల్లిలో ఒక మినీ స్టేడియం కట్టించాల్సిందిగా కోరుతున్నాను. వికారాబాద్‌లో కరెంటు సమస్యలు అధికంగా ఉన్నాయి కాబట్టి వికారాబాద్‌లో 32KVA సబ్‌స్టేషన్‌ను మోమిన్‌పేట్, బంట్వారం మధ్యలో పెడితే బాగుంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఆర్ అండ్ బి మంత్రిగారికి సంబంధించిన విషయాలు చాలా ఉన్నాయి కానీ నేను రెండు, మూడు విషయాలు చెబుతాను. దారూర్ లోపల రోడ్ మధ్యలో డివెడైర్‌తోబాటు సెంట్రల్ లెటైంగ్ చేయాలని, బార్వాదు, మాలసోమారం మధ్యలో ఒక బ్రిడ్జ్ కట్టాలని, మోమిన్‌పేట్ మండలం టేకులపల్లిలో ఒక బ్రిడ్జ్ కట్టాలని, మర్పల్లి టౌన్ లోపల ఉన్న రోడ్ చాలా పాడైపోయింది కాబట్టి అక్కడ

రోడ్ విత్ సెంట్రల్ లైటింగ్ డివైడర్ చేయాలని కోరుతున్నాను. వికారాబాద్, గోధుమగూడ, నాగారంకు సంబంధించిన రోడ్లు, వికారాబాద్, మైలార్‌దేవరపల్లి , జిన్నారంకు సంబంధించిన రోడ్లను డబుల్ రోడ్లు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ "ఓం స్వస్తి ప్రజాభ్యాం, పరిపాలయన్తాం న్యాయేన మార్గేన మహిం మహీశా: తెలంగాణేభ్య శుభమస్తు నిత్యం భారత్ సమస్తా సుఖినో భవన్తు" జై తెలంగాణ, జై భారత్, జై కేసిఆర్.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి(జనగాం):- అధ్యక్షా, చివరగా నాకు మాట్లాడే అవకాశం దొరికినందుకు ధన్యవాదాలు. నాకు రెవెన్యూ పద్దుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. రెవెన్యూ అనగానే ఒకప్పుడు మాల్ గుజారి, ఉమర్ గుజారి అని ఉండేది, ఏదైనా సమస్య ఉంటే జీవితాంతం నడిచేది. అలాంటిది మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చాక మన గౌరవ ముఖ్యమంత్రిగారు క్షేత్రస్థాయిలో పక్కాగా ఆలోచన చేసి ఇవన్నీ తొలగించి రికార్డు ప్రక్షాళన చేసి కొత్త పాస్‌పుస్తకాలు ఇచ్చే ప్రక్రియ ద్వారా చాలా సమస్యలు పరిష్కారం కావడం జరిగింది. ఇప్పుడు కూడా కొంతమంది మాట్లాడుతూ, ధరణిలో లోపాలున్నాయని, దాన్ని తొలగించాలని, ధరణిని రద్దు చేయాలని ఒక అపవాదు మోపే ప్రయత్నం చేశారు. అది నూటికి నూరుపాళ్లు తప్పు అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో కొన్ని భూనివాదాలు, కొన్ని ఘట్ నెంబర్‌లు ఉండేవి, అది పంపకాలలో వందలు, వేల ఎకరాలు ఉండి, పంపకాలు సరిగా కాక, బౌండరీస్ సరిగా లేక లిటిగేషన్‌లో కొన్ని ఉండేవి. పంపకాలలో తెగని కేసులు కొన్ని ఉన్నాయి. ఓవర్‌ల్యాపింగ్ కేసులు కొన్ని ఉన్నాయి. పైన చెప్పిన విధంగా కొన్ని క్యారీ అయినవి తప్ప మిగతా 95.6 శాతం క్లియర్ అయ్యాయని చెప్పవచ్చు. దాదాపు 65లక్షల కుటుంబాలకు రైతుబంధు పడుతుందంటే ఇవన్నీ క్లియర్ అయినవి కాబట్టి పడుతున్నాయి. ఒకప్పుడు ధనవంతులందరూ అర్బన్ ఏరియాలో ఉండేవారు. కానీ ప్రస్తుతం అందరూ భూముల కొనుగోలు వెపు మళ్లారు. గతంలో కొనుగోలు చేసిన భూమికి రిజిస్ట్రేషన్ చేస్తే వాళ్లవారసులు ఇబ్బంది పెట్టేవారు. రిజిస్ట్రేషన్ చేసి డబ్బు ఇచ్చిన తర్వాత మళ్లీ ఇబ్బందులు ఉండకూడదు. ఆయనకు డబ్బు ముట్టింది, పరిష్కారమయింది. డీల్ అయిపోయినప్పటికీ మ్యుటేషన్ కావాలంటే మళ్లీ తిరిగి ఆయన సంతకం చేయాలి, వాళ్లవారసులు సంతకం చేయాలి, వాళ్ల కుటుంబంలో సోదరులు చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా భూ కొనుగోలు దారులను చాలా ఇబ్బంది పెట్టేవారు. ధరణి మూలంగా ఇలాంటి సమస్యలు లేకుండా పోయినందున చాలా మంది అర్బన్ ఏరియా వాళ్లు రూరల్ ఏరియాలో ఫామ్ హౌస్‌లు, వ్యవసాయక్షేత్రం క్రింద భూములను కొనుగోలు చేయడం ద్వారా డబ్బులకు ఇబ్బంది లేకుండా, ధరలు కూడా పెరిగాయి, నీటి సౌకర్యం, కరెంటు లభ్యత లభిస్తున్నది. దీని మూలంగా అర్బన్ ఏరియాలోని డబ్బు లభ్యత చెంది గ్రామాలకు ఆరోగ్యకరంగా తయారవుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వం పరిపాలనాపరంగా ఇంకా మంచి పరిపాలన జరగాలని కొత్త జిల్లాల ఏర్పాటు చేసి కలెక్టరేట్‌ల నిర్మాణం జరగడం వలన పరిపాలన అందుబాటులోకి రావడమే కాకుండా అధికారులు అందుబాటులోకి వచ్చారు. దీనికి కావాల్సిన హంగులన్నీ సమకూర్చిన కారణంగా మన దేశంలోని ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయి.

4.30 సా. ఒక నాడు తెలంగాణకు సంసారమే సరిగ్గా చేసుకోడానికి రాదు అని హేళన చేసిన వాళ్లు, ఈ రోజు మంచి పరిపాలన దక్షతతో ముందుకు సాగుతుంటే, తాగునీరు, సాగునీరు అన్ని రంగాలలో ముందుకు పోతుంటే కేంద్రం నుంచి ప్రశంసలు వస్తున్నాయి, కానీ ఫండ్స్ మటుకు రిలీజ్ కావడంలేదు. నేను చాలా ఎక్స్‌పెక్ట్ చేశాను. ప్రతిపక్షాలు అనేక ఆరోపణలు చేసే ప్రయత్నం చేసినవిగానీ, ఇవాళ కేంద్రం ఇచ్చిన ప్రశంసాపత్రాల గురించి ఒక్కరు కూడా ఉచ్చరించలేదు. ఈ రాష్ట్రం తాగు నీటి రంగంలో, సాగు నీటిరంగంలో, పరిపాలన రంగంలో, పట్టణాభివృద్ధి రంగంలో, పారిశ్రామిక రంగంలో ఎంతో పురోగమించింది. కానీ ఏ ఒక్క విపక్ష నాయకుడు దాని గురించి ఎక్కడా ఉచ్చరించలేదు. ఇవాళ పొరపాటున అలాంటి

తప్పగా అటు కాంగ్రెస్ నుంచి ఇటు బిజెపి నుంచి ఒకరో ఇద్దరో ఎంపీలు గెలిచారు. నేను ఊహించాను తెలంగాణ కొరకు మేమంతా కొట్లాడినం, తెలంగాణ ఇచ్చింది మేమే అని కాంగ్రెస్ అంటుంది. ప్రతిపక్షంలో ఉండి తెలంగాణ కోసం కొట్లాడామని బిజెపి అంటుంది. మా రాజేందర్ అన్న బాగా మాట్లాడతారేమోనని అనుకున్నాను, గతంలో టిఆర్ఎస్‌లో ఉండి చాలా బాగా మాట్లాడారు, ఇప్పుడు ఏమన్నా మాట్లాడతారేమో అనుకున్నా, ఆ యావతో, అదే సోయితో ఉంటాడేమో అని అనుకున్నాను. కానీ టిఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బాగానే కొట్లాడిండు, మా హరీష్ అన్న కూడా వినిపించారు. లక్షణంగా ఆయన ఏం ఏం కొట్లాడిండు, తెలంగాణ గురించి ఏమేమి మాట్లాడారనేది మనకు వినిపించారు. కానీ బిజెపిలో చేరగానే ఒక్కసారే కేంద్రం వైపు మళ్లిపోయారు. తెలంగాణ గురించి ఒక్క అక్షరం మాట్లాడలేదు, ఒక్కరూపాయి గురించి కూడా మాట్లాడలేదు.

అదే కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినా నీతి ఆయోగ్ (ఆనాడు ప్లానింగ్ కమిషన్ అని ఉండేది) సంస్థ సభ్యులు మన రాష్ట్రంలో పర్యటించి ఈ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న తాగు నీటి, సాగునీటి పథకాల తీరును ప్రశంసించి, ఈ పథకం భారతదేశం మొత్తం అమలు చేయాలని, ఈ పథకానికి దాదాపు రూ.20,000 కోట్లు ఇస్తే ఈ రాష్ట్రానికి సహాయం చేసేవాళ్లమని కాకుండా, దేశమంతా అమలు చేయాలని, ఈ పథకం దేశానికి అవసరమని ప్రశంసాపత్రాలు ఇచ్చారు. ఈటల రాజేందర్‌గారు చాలా కాలం టిఆర్ఎస్‌వైపు ఉండి కొట్లాడిండు, ఇప్పుడు భారతీయ జనతా పార్టీలో చేరారు.. ఆ పార్టీలో ఇద్దరు ఎంపీలు ఉన్నారు. కేంద్రం నుంచి మనకు వచ్చే నిధుల గురించి ఏదైనా ప్రస్తావిస్తాడేమోనని, కొట్లాడి కొట్లాడి ఉన్నాడు కదా అని చెప్పి ఆశించాను, కానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

అట్లాగే మైనర్ ఇరిగేషన్–గతంలో కాకతీయ రెడ్డి రాజులు నిర్మాణం చేసిన గొలుసుకట్టు చెరువుల గురించి, నీతి ఆయోగ్ సంస్థ సభ్యులు గ్రామాలన్నీ తిరిగి గొలుసుకట్టు చెరువుల స్థితిని చూసి కెసిఆర్ చేపట్టిన మిషన్ కాకతీయ ద్వారా జరిగిన డెవలప్‌మెంట్‌కు నాలుగు, ఐదు వేల కోట్ల రూపాయలు ఇవ్వాలి. మైనర్ ఇరిగేషన్ బాగా అభివృద్ధి చేశారు, ఆ కారణంగా ఇవాళ బాయిలల్లో, బోర్లల్లో నీళ్లు రీ చార్జ్ అవుతున్నాయి, చెరువుల నీటి సామర్థ్యం పెరిగింది. కాబట్టి తెలంగాణకు ఐదు వేల కోట్లు ఇవ్వాలని చెప్పి కేంద్రానికి వెళ్లి అడుగుతారు, ఢిల్లీ నుంచి నిధులు తీసుకువస్తారు, ఇక్కడ భర్తీ చేస్తారని ఈ రాష్ట్రం కొరకు కొట్లాడిన వాళ్లు నిధులు తెస్తారని ఆశించాను. ఆ మాట కూడా ఒక్కటి మాట్లాడలేదు. కేంద్రం మన దగ్గర నుంచి తీసుకెళ్లిన నిధులను వేరే రాష్ట్రాలకు ఉపయోగిస్తుంటే, ఏ కారణం చేత విపక్షాలు మాట్లాడటంలేదో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్, బిజెపి పక్షాల నుంచి బయట ఇంకా ఎక్కడైనా ఎవరైనా మాట్లాడినా గాలి మాటలు ఒక్కొక్కరు చాలా గొంతెత్తి మాట్లాడారు.

కెసిఆర్‌గారి విజ్ఞతతో, మేధస్సుతో ఈ రాష్ట్రాన్ని రీ డిజైన్ చేసి, నీటి వ్యవస్థను రీ డిజైన్ చేసి, ఇంజినీరింగ్ వ్యవస్థకే ఇంజినీరింగ్ చీఫ్‌గా ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచారు ఈ రాష్ట్రం నుంచి. పారే నదిని తిరిగి పారించిన ఘనత మన కెసిఆర్‌గారికి దక్కింది. ఇవాళ ప్రపంచ దేశాలు ఇక్కడికి వచ్చి అధ్యయనం చేస్తున్నాయి. మన చరిత్రలో భగీరథుడి గురించి విన్నాము, చదివాము, కానీ నేటి కలియుగ భగీరథుడిగా కెసిఆర్ అవతరించి వారి మేధస్సు నుంచి పుట్టి అంత పెద్ద నదికి అడ్డుకట్టు కట్టి కాళేశ్వరం ప్రాజెక్టును అతి త్వరలో పూర్తి చేసి నదిని తిరిగి పారించి, కరువున్న ప్రాంతంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ నిర్మాణం చేసి కరువు ప్రాంతంలో నీరు పారిస్తుంటే దాంట్లో వెతికి దేని కొరకు నిర్మాణం చేశారు. దాంట్లో నుంచి తీస్తాము, ఏరుతాము, మిమ్మల్ని జైల్లో పెడతాము. ఇదా వీళ్లు మాట్లాడేది. బండి సంజయ్ ఒకసారి మా జనగామకు వచ్చారు. మేము అనుకున్నాము, రాష్ట్రబిజెపి అధ్యక్షుడు తెలంగాణ పక్షాన వస్తున్నాడు ఏదైనా తెస్తారేమోనని ఆశించాము కానీ వచ్చి చౌరస్తాలో నిలబడి ఏం చెప్పాడు, ఆ ముత్తిరెడ్డిమా అంగి చింపిండు, మా లాగు చింపిండు తీసుకెళ్లి జైల్లో పెడతాము. ఈ చౌరస్తాను బాగా వెడల్పు చేసిండు,

రోడ్లను బ్రహ్మాండంగా వెడల్పు చేస్తుండు, డివైడర్లు కడుతున్నాడు, బ్రహ్మాండమైన కలెక్టరేట్ నిర్మాణం చేసిండు అని చెప్పలేదు. దీంట్లో కూడా ఎంక్వైరీ చేస్తాము, తీసుకెళ్లి జైల్లో పెడతాము, ఇదా వాళ్లు చెప్పేది.

MR. SPEAKER :- Please Conclude.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి :- ఆ ప్రాంతంలో సర్వాయి పాపన్న నడయాడి, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసిండు. అక్కడికి వచ్చి బండి సంజయ్‌గారు అన్నా.. అయ్యా.. మా సర్వాయి పాపన్న కొరకు ఎంత పెట్టారు. ఆయనకు జ్ఞానం, సోయి ఉంటే సర్వాయి పాపన్న పక్షాన, ఆ వీరుడి పక్షాన చిత్తశుద్ధి ఉంటే వంద కోట్లు తీసుకొచ్చి ఇవ్వాలి. ఆ మాటలు మాట్లాడరు, ఆయన జేబులోకెళ్లి ఇచ్చేది కాదు. తెలంగాణ రాష్ట్రం సొమ్ము, తెలంగాణ చెమట, తెలంగాణ నెత్తురు, అవి తెచ్చివ్వడానికి చేతకాదు. రాష్ట్రంలో అనేక గురుకుల పాఠశాలల నిర్మాణం నీటి, ఆలయాల నిర్మాణం జరిగింది. అవి ప్రాజెక్టులు కావు నీటి ఆలయాలు.

మిస్టర్ స్పీకర్ :- యాదగిరిరెడ్డి గారూ, ఇది బడ్జెట్ స్పీచ్ కాదు. ఇంకా సబ్జెక్ట్స్ ఉన్నాయి, సబ్జెక్ట్స్‌పైన మాట్లాడండి, ఆరుగురు మంత్రులు 12 సబ్జెక్ట్స్‌పైన రిప్లై ఇవ్వాలి, ఇప్పటికే 4.30 గంటలు అవుతుంది. మీరు బడ్జెట్‌కు వెళ్లిపోయారు, బడ్జెట్ స్పీచ్ ప్రకారం చేస్తున్నారు. దయచేసి ఈ ఎజెండా మీద మాట్లాడండి, ముగించండి.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి :- ఇవాళ సెక్రటేరియట్ నిర్మాణం జరుగుతోంది. తెలంగాణకే షాన్ బన్ రహా హై సెక్రటేరియట్. ఇవాళ అది తెలంగాణకు కీర్తి కిరీటం. మా కెసిఆర్‌గారి మేధస్సుకు, పరిపాలనా దక్షతకు నిదర్శనం. రాత్రి సమయంలో ట్యాంకుబండ్ నుంచి వస్తున్నప్పుడు చూడండి వెలుగులు, జిలుగులు. భారతదేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది ఇవాళ మా తెలంగాణ. ఒక్కరన్నా మాట్లాడారా ఎందుకు వాళ్లకు ఆలోచన లేదా, నెత్తురు చచ్చిపోయిందా, తెలంగాణ పట్ల యావ లేదా, సోయి లేదా, దేనికి మాట్లాడరు. ఇన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నా ఒక్కదానికి ఒక్క రూపాయి తీసుకొస్తామని ఒక్కరు కూడా మాట్లాడరు.

అధ్యక్షా, ఒక చిన్ని సలహా మనవి చేయదలచుకున్నాను. ఆనాడు రెవెన్యూలో చాలా మంది చెప్పారు, నేను మళ్లీ చెప్పడం భావ్యం కాదు, సమయం తీసుకోవడం భావ్యం కాదు. గతంలో రెవెన్యూ వ్యవస్థలో జమీందార్లు, జాగీర్‌దార్లు, మక్తదార్లు, సికిందార్లు, నవాబులు, దేశాయిలు, సర్‌దేశాయిలు ఇలా అనేక మంది ఉండేవారు. ఆ కారణంగా వందేళ్ల క్రితం సర్వేలు అయ్యాయి. వందలాది ఎకరాల గట్ నెంబర్లు ఉండేవి. ఇవన్నీ క్రమేపి కుమతాలుగా మారిపోయి పంపేటికం అయి, భూస్వాములు మారి, చిన్న చిన్న కుమతాలుగా మారిపోయాయి. అవన్నీ భూ ప్రక్షాళన కాగితపరంగా అయిపోయింది. సంశయమే లేదు. ఒకటి, అర కేసులు ఉన్నాయి అవి అయిపోతాయి, అది విషయమే కాదు. ఇంకా మిగిలిందల్లా మా కెసిఆర్‌గారు చాలాసార్లు ఆలోచన చేశారు. పరిపాలనను, నీటి వ్యవస్థను ఎట్లా అయితే రీ డిజైన్ చేశారో, ఎట్లైతే ఈ రాష్ట్రాన్ని రీ డిజైన్ చేసి ఈ రూపానికి తెచ్చి ఈ దేశానికి ఆదర్శంగా నిలిపారో, అదేవిధంగా ఒక చిన్న సర్వే చేయాల్సిన అవసరం ఉంది, కెసిఆర్‌గారి ఆలోచనలో ఉంది. గతంలో మహారాష్ట్ర వాళ్లు సర్వే చేశారు, మ్యాపులు తయారు చేశారు, అవన్నీ శిథిలమైపోయాయి. నక్ష తయారు కావాలంటే భూ మధ్య రేఖ మాదిరి ముద్రికల ఆధారంగా ఒక రేఖ ఉండేది, దానిని టిప్పన్ చేయడానికి కరోనన్ అని ఒక రేఖ ఉండేది.

4.40 సా. అవన్నీ లైన్‌లు చిరిగి పోయాయి. టిప్పన్లు పోయాయి, పట్టా బుక్కులు పోయాయి, ప్రతి బుక్కులు పోయాయి, ఏమైనా ఇప్పుడు తెల్లటి మిషన్‌తో మ్యాపులు పెట్టుకొని ఫిక్స్ చేస్తున్నది. టెక్నికల్‌గా కంప్యూటరైజ్ చేసి కుమతాలన్నింటిని రీ-సర్వే చేసి, బౌండరీస్ ఫిక్స్ చేసి కొత్తగా పాస్ పుస్తకాలు ఇచ్చినందున ఆ పాస్ పుస్తకాల ప్రకారం, ఇప్పుడు జరుగుతున్న కుమతాల ప్రకారం బౌండరీస్ ప్రకారం రీ సర్వే చేయడం ఒకటే పెండింగు ఉన్నది. అవి కూడా తొందరగా చేయాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉన్నది. కాబట్టి త్వరలోనే దానిని టేకప్ చేసి కొత్త సర్వే సిస్టం ప్రకారం, ధరణి ప్రకారం వారు ఎంజాయ్ చేస్తున్న

పొజిషన్ ప్రకారం రీసర్వే చేసి మ్యాప్స్ అన్నీ కంప్యూటరైజ్ చేయాలని మనవిచేస్తూ, నాకు ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను. జై తెలంగాణ, జై కేసీఆర్, జై భారత్!

MR.SPEAKER :- Discussion on Demands for Grants is over. Now replies by the Ministers. Now, I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to give reply to the Demands for Grants on Revenue, Registration and I also request him to give reply to the Demands for Grants on Roads and Buildings and State Legislature.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి(బాల్కొండ) :- అధ్యక్షా, ఈరోజు రెవెన్యూ పద్దు, రోడ్లు మరియు భవనాల పద్దు, లెజిస్లేచర్ పద్దులపై జరిగిన చర్చలో గౌరవ సభ్యులు రసమయి బాలకిషన్ గారు, శ్రీధర్‌బాబు గారు, శంకర్ నాయక్ గారు, అక్బరుద్దీన్ ఒవైసీ గారు, నన్నపనేని నరేందర్ గారు, రఘునందన్‌రావు గారు, మెతుకు ఆనంద్ గారు, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గారు మాట్లాడుతూ వారి అమూల్యమైన సలహాలు, సూచనలు చేసినందుకు వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇక మొదటగా రెవెన్యూకు సంబంధించి తమరికి తెలియనిది కాదు. రెవెన్యూ శాఖ అనేది the oldest Administrative Wing of this State. ఇది ప్రభుత్వానికి నోడల్ డిపార్టుమెంటుగా పనిచేస్తుంది. ఈ డిపార్ట్‌మెంటు వైడ్ నెట్‌వర్క్ కలిగిన డిపార్టుమెంటు. Right from the Village to State Capital వరకు నెట్‌వర్క్ కలిగి ఉంటుంది. ఈ డిపార్టుమెంటుకు సంబంధించిన వికేంద్రీకరణ గురించి మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంకా ప్రజల వద్దకు పాలన పోవాలి, ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు ప్రజల ముంగిట్లోకి చేరాలి, పారదర్శకంగా పరిపాలన జరగాలి, ఇంకా త్వరగా పరిపాలన జరగాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 10 జిల్లాలను 33 జిల్లాలుగా చేసుకున్న సంగతి తమరికి తెలుసు. అట్లాగే 43 రెవెన్యూ డివిజన్లను 74 రెవెన్యూ డివిజన్లుగా, 459 మండలాలుగా ఉన్న వాటిని 611 మండలాలుగా చేసుకొని 10వేల 942 రెవెన్యూ గ్రామాలుగా కలిగి ఉన్నాయి.

ఈ రెవెన్యూ డిపార్టుమెంటు డ్యూటీస్ కూడా మనందరికీ తెలుసు. రెవెన్యూ డిపార్టుమెంటు రికార్డులను భద్రపరచడం, అప్‌డేట్ చేయడంతోబాటు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన కొత్త విధానంలో వ్యవసాయానికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లను రెవెన్యూ డిపార్టుమెంటుకు అప్పగించడం జరిగింది. అలాగే వివిధ ప్రాజెక్టుల కోసం కావలసిన భూసేకరణ విషయాలే కాకుండా ప్రభుత్వం అమలుచేస్తున్న ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ అంటే అది మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలతోబాటు ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలన్నింటికి ఈ రెవెన్యూ డిపార్టుమెంటు భాగస్వామ్యం, వారి సేవలు ఉంటాయి.

ప్రత్యేకంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కూడా ఈ డిపార్టుమెంటే ముందుండి పనిచేస్తుంది. కాబట్టి ఓవరాల్‌గా Revenue Department is said to be a Nodal Department for the State Government. ఇంకా మీ సేవ కూడా ఈ రెవెన్యూ డిపార్టుమెంటు పరిధిలోనే పనిచేస్తుంది. మీ సేవలో అనేక రకాలైన అంటే ఇన్‌కమ్ సర్టిఫికేట్లు, కమ్యూనిటీ సర్టిఫికేట్లు, క్యాస్టు సర్టిఫికేట్లు వంటిని జారీ చేయడం జరుగుతుంది.

అలాగే ఈ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలలో భాగంగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో వారి నివాసం ఏర్పరచుకొని వారు జీవనం సాగిస్తున్న సందర్భంలో పేద ప్రజలకు సహాయం చేయాలి, అది ప్రభుత్వ భూమి కదా అని వాళ్లను వెళ్లగొట్టకుండా వారికి ఒక నివాస సౌకర్యం కల్పించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ఒక ఉదాత్తమైన మనసుతో ఈ ప్రభుత్వం జి.ఓ.నెం. 58, 59, 92, 118,76 వంటి రక, రకాల జి.ఓల ద్వారా పేదలకు సేవ చేసే కార్యక్రమం కూడా చేస్తున్నాము. జి.ఓ.నెం.58 ద్వారా 125 గజాలలోపు స్థలంలో పేదలు నివాసం ఏర్పరచుకుంటే వారికే ఆ స్థలాన్ని ఇచ్చేటట్లు చేయడం జరిగింది. ఇప్పటివరకు జి.ఓ.నెం.58

ద్వారా 2014లో 3 లక్షల 44,226 మంది దరఖాస్తులిస్తే 1లక్షా 25వేల 864 మందికి రెగ్యులరైజ్ చేశాము. అదే విధంగా 2022లో మరో 20వేల మందికి అంటే సుమారు 1 లక్షా 50వేల మందికి జి.ఓ.నెం.58 ద్వారా ప్రభుత్వ స్థలాలను గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒక్కరూపాయి ఖర్చు లేకుండా పేదలకు ఇవ్వడం జరిగింది. అలాగే ఎవరైతే ఆల్‌రెడీ ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారో వారికి కూడా జి.ఓ.నెం.59 ద్వారా 2014లో 18వేల మందికి 2022లో ఇంకొక 18వేల మందికి అంటే మొత్తం 36వేల మందికి నామమాత్రపు ప్రభుత్వ రుసుము చెల్లించబడివాళ్లకు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా దాదాపు 2లక్షల మంది ప్రభుత్వ భూముల్లో నివాసం ఏర్పరచుకున్న వారికి ఈ రాష్ట్రప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దయతో పేదలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో వారందరినీ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. అలాగే జి.ఓ.నెం.92 ద్వారా యుఎల్‌సీ భూములు ఏవైతే ఉన్నాయో సర్‌ప్లస్ భూములు ఏవైతే ఉన్నాయో దాని రెగ్యులరైజేషన్ కింద కూడా 1248 మందికి రెగ్యులరైజ్ చేయడం జరిగింది.

అలాగే సింగరేణిలో కూడా జి.ఓ.నెం.76 ద్వారా గౌరవ సంబంధిత ఎమ్మెల్యేల కోరిక మేరకు ఎవరైతే కార్మికులు సింగరేణి భూముల్లో నివాసం ఏర్పరచుకొని ఉన్నారో వాళ్లందరికీ ఇండ్ల పట్టాలివ్వాలనే పెద్ద నిర్ణయం తీసుకొని చాలా పెద్దఎత్తున అంటే కేవలం సింగరేణి నుంచే 20వేల మందికి రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాం ఇంకా కంటిన్యూ అవుతూనే ఉన్నది. ఇంకొక జి.ఓ.నెం.118 ద్వారా మా గౌరవ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గారి కోరిక మేరకు, నగర శాసనసభ్యుల కోరిక మేరకు మరీ ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎక్కువగా 44 కాలనీలు ఏర్పడ్డాయి, అవి కూడా 3 అంతస్తులు, నాలుగు అంతస్తులతో నిర్మాణాలు చేసుకున్నారు. వీరికి కూడా ప్రభుత్వం నామ మాత్రపు రుసుము చెల్లించే విధంగా సానుకూల నిర్ణయం తీసుకొని వారికి కూడా జి.ఓ ఇవ్వడం జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గానికి సంబంధించి నగరంలోని ఇంకొన్ని నియోజకవర్గాలకు సంబంధించి ఈ జి.ఓ.నెం.118 ద్వారా 44 కాలనీల వాళ్లందరికీ రెగ్యులరైజ్ చేయడం జరుగుతున్నది.

అట్లాగే ఇందాక సభ్యులు రఘునందన్‌రావు గారు సాదా బైనామాల గురించి మాట్లాడారు. సాదా బైనామాల గురించి తమరికి తెలియనిది కాదు. గ్రామీణ ప్రాంతాలలో భూములు అమ్మడం, కొనడం అనేది మన తాతల కాలం నుంచి కాగితం మీద రాసుకుంటే సరిపోతుందనేది ఒక నమ్మకం. గ్రామాలలో ఆ కట్టుబాట్లు ఎవరు కూడా అతిక్రమించరనే ఉద్దేశంతో అదొక ఆనవాయితీగా వస్తున్నది. ఆ తదనంతరం కాలక్రమేణా భూముల ధరలు పెగడం కావచ్చు, మనుషుల అవసరాలు పెరగడం కావచ్చు, మనుషుల అవసరాలు పెరిగి బ్యాంకులలో రుణాల కోసం వెళ్లడం కావచ్చు లేదంటే వారి అవసరాల నిమిత్తం అమ్ముకోవడం కావచ్చు ఇది జరిగినప్పుడు ఆ తెల్ల కాగితాలకు విలువ లేకుండా పోతున్నది. పెపైచ్చు వీళ్లు తెల్ల కాగితాల మీద క్రయ, విక్రయాలు చేసుకున్నారు కాబట్టి రికార్డులలో కూడా వారి పేర్లు రాలేదు. అవి వాళ్ల తాతల కాలంలోవి అంటే ఇప్పుడు మూడవ జనరేషన్ కూడా నడుస్తున్నందున రికార్డులలో వారి పేర్లు రాలేదు. ఇప్పుడు భూముల ధరలు పెరిగినందున అయ్యా భూమి మాదే గాని మా పేరు మీద రికార్డులలో లేదనే బాధ, భూమికి సంబంధించి ఒక డాక్యుమెంటు లేదని భయపడుతూ రైతులు అభద్రతా భావంతో అంటే ఇన్ సెక్యూర్డ్‌గా ఫీల్ అవుతూ వారు ఎన్నో నిద్రలేని రాత్రులను గడుపుతున్నారు. ఇది చాలా కాలం నుంచి వస్తున్న డిమాండు కాబట్టి వీరికొక పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు సాదా బైనామాల కింద అంటే ఎప్పుడో ఇచ్చారు మళ్లీ మధ్యలో ఇవ్వలేదు. అయితే దీనికి మళ్లీ 2016లో సాదాబైనామా కింద రెగ్యులరైజ్ చేద్దామనే నిర్ణయం తీసుకొని అప్లికేషన్‌లను కాల్‌ఫర్ చేస్తే 11లక్షల 11వేల అప్లికేషన్‌లు వస్తే 6లక్షలా 18వేల అప్లికేషన్‌లను పరిశీలించి వాళ్లందరికీ పట్టాలివ్వడం జరిగింది.

4.50 సా. జి.ఓ.58, 59 ద్వారా రెండున్నర లక్షల మంది పేదలకు ముఖ్యమంత్రి గారు ఎలాగైతే సహాయం

చేశారో, అదేవిధంగా తెల్ల కాగితాల మీద క్రయ-విక్రయాలు చేసుకున్న వారందరికీ కూడా ఈ రాష్ట్రంలో సాదా బైనామా ద్వారా 6 లక్షల మందికి సహాయం చేయడం జరిగింది. వారందరు కూడా పేద రైతులే. తరువాత ఇంకా కొంతమంది ఉన్నారు, వారికి కూడా సహాయం చేయాలని డిమాండ్ వచ్చింది. దాంతో తెల్ల కాగితాల మీద క్రయ-విక్రయాలు చేసుకున్న వారు ఇంకా ఎవరైనా ఉంటే, నెల రోజుల సమయం ఇచ్చి రెగ్యులరైజ్ చేయడానికి 6.10.2020 నుండి 10.11.2020 లోపు దరఖాస్తు చేసుకోవాలని 2020లో మళ్లీ కాల్‌ఫర్ చేయడం జరిగింది. దాంతో దాదాపు తొమ్మిది లక్షల దరఖాస్తులు రావడం జరిగింది. తొమ్మిది లక్షలు అనేది పెద్ద నెంబర్ కదా ఎలా చేద్దాం అని అనుకొని, అందులో ఏవి సరైనవో , ఏవి సరైనవి కావో తెలుసుకోవాలని వాటి పూర్వపరాలు తీసుకోవాలని ఎంక్వైరీ చేస్తున్న సందర్భంలో కోర్టు కేసు పడ్డది. కోర్టు కేసు స్టే ఉండడం మూలానా సాదాబైనామా అంశం ప్రస్తుతం పెండింగ్‌లో పెట్టడం జరిగింది. దీనిని సభ్యులు శ్రీ రఘునందన్ రావు గారు దయచేసి గమనించాలని నేను కోరుతున్నాను. సాదాబైనామా ద్వారా ఇప్పటికే 6,18,000 మందికి దీనినుండి విముక్తి కలిగించారని తమరిద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

తదనంతరం, Land Records Updation Programme(LRUP) అని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సాహసోపేతమైన మంచి నిర్ణయం తీసుకున్నారు. ఇది కూడా అదే కారణం. ఈ సాదాబైనామాలు, వారి పేరుమీద లేకపోవడం, పేర్లు తప్పుపడడం, extent తప్పు పడడం, రికార్డుల్లో అప్పుడున్న పటేల్, పట్వారి వ్యవస్థలు ఉన్నటువంటి విషయం మనందరికీ తెలుసు. ఆ వ్యవస్థల్లో ఒకరిది ఒకరికి వ్రాయడం లాంటివి చేయడం మూలంగా రైతు ఎప్పుడు కూడా insecured గా, అభద్రతా భావంతో ఉంటున్నాడని once for all ఒక నిర్ణయం తీసుకోవాలని అనుకొని రాష్ట్రమంతా Land Records Updation Programme (LRUP) అని తీసుకోవడం జరిగింది. అప్పుడు ఫిజికల్‌గా ఏమి చేయకుండా, ఉన్న రికార్డుల్లోనే తప్పు-ఒప్పులు ఏమైనా దొర్లితే, పేర్లు మారిపోయేటువంటివి అన్నీ కూడా చేయడం జరిగింది. అప్పుడు మన రాష్ట్రంలో దాదాపు రెండు కోట్ల నలభై ఎనిమిది లక్షల ఎకరాల భూమి ఉందని తేల్చారు. అందులో కోటీ నలభై ఎనిమిది లక్షల ఎకరాలు ప్రైవేట్ ల్యాండ్ అని తేలగా, 78లక్షల ఎకరాలు ప్రభుత్వ భూమి, ఇంకొక 20 నుండి 22లక్షల ఎకరాలు కోర్టు కేసుల్లో గానీ, వివాదాల్లో (disputes) ఉన్నవని గానీ తేల్చడం జరిగింది. Almost 90 per cent LRUP కింద అప్‌గ్రేడేషన్ జరిగింది.

రైతులు భూములు కొనడం లేదా అమ్ముతుంటారు. ఒక రైతు ఒక భూమి కొనుగోలు చేసినప్పుడు ఆ భూమి ఆ రైతు పేరు మీదకి మారాలంటే రెండు, మూడు సంవత్సరాలు కాళ్లా వేళ్లా తిరిగి, లంచాలు ఇచ్చుకొని ఘోరమైన యాతన పడినా కూడా ఈ భూమి నాది, సామాజికంగా, రికార్డు పరంగా మొత్తం కూడా నాకు ఇబ్బంది ఏమీ లేదు అనే ఫీలింగ్‌లో రైతు లేని పరిస్థితులు వచ్చేశాయి. గతంలో. అయితే సాధారణంగా ఎవరూ సాహసం చేయరు. అటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ఉదాత్తమైన, సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. రైతు అనేవాడు భూమి కొన్నా, భూమి అమ్మినా, కొన్న వారికి గానీ, అమ్మిన వారికి గానీ ఆ పది నిమిషాల్లోనో, అర్ధ గంటలోనో ఆ విషయం సెటిల్ అయిపోవాలని, నేను కొంటాను నా పేరు మీద రిజిస్ట్రేషన్ కావాలి, రిజిస్ట్రేషన్ అయిన తరువాత వెంటనే నా పేరు మీద మ్యుటేషన్ కావాలనే పద్ధతిలో ఒక one stop solution ఉండాలని, ఒకగంటలోనే ఇవన్నీ జరిగిపోవాలని ఇటువంటి వ్యవస్థను తీసుకురావాలి, ఇటువంటి వ్యవస్థకు నాంది పలకాలి, రైతు అమ్మినప్పుడు అమ్మిన వాడిదాంట్లో మైనస్ కావాలి, కొన్నవాడి దాంట్లో ప్లస్ కావాలి. నా దాంట్లో నుండి పోయింది, నీదాంట్లో వచ్చింది అని అప్పటిదప్పుడు కంప్యూటర్లో ఈ-పాస్‌బుక్ ప్రింట్‌లో రావాలి. అటువంటి వ్యవస్థ జరగదా? రైతుకు తన యొక్క టైటిల్‌మీద, తన యొక్క హక్కుమీద ఒక పరిపూర్ణమైన విశ్వాసం కలుగదా అని చెప్పి ఒక కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. దానిపేరే ధరణి అని పెట్టుకున్నాం.

నేను ఇంతకుముందు తమరికి చెప్పినట్లు, LRUP లో తీసుకున్నప్పుడు, ఏదైతే రికార్డ్స్ అప్‌గ్రేడ్ చేసినప్పుడు ఏదైతే ఉన్నదో, దాని తరువాత కూడా చాలా రికార్డులు అప్‌గ్రేడ్ అయ్యాయి. ఉదాహరణకు అప్పుడు 78లక్షలు ప్రభుత్వ భూమి అని తేలింది. ధరణిలో ఆ grievances అన్నీ పరిష్కరిస్తూ పోతే 76లక్షలు అని తేలింది. అంటే, కొన్ని ప్రైవేట్ వారివి కూడా prohibited list లో పడిపోయి ఇవి ప్రభుత్వ భూమి అని పడ్డాయి. అంటే, ఒకనర్వే నెంబర్‌లో వంద ఎకరాల భూమి ఉంటే అందులో ఒక 5 ఎకరాలు ప్రైవేట్ వారివి ఉండి 95 ఎకరాలు ప్రభుత్వానివి ఉంటే, ఈ 5 ఎకరాలు కూడా ప్రభుత్వానివే అని పడ్డాయి. అటువంటివన్నీ కూడా corrections చేసుకొంటూ పోతే రెండు లక్షల ఎకరాలు మళ్లీ ప్రైవేట్ వారికి వచ్చాయి.

అలాగే, కోటీ నలభై ఎనిమిది లక్షల పట్టా భూములు ఎల్ఆర్‌యుపి ప్రోగ్రాం కింద ఉంటే, ధరణిలో ఇప్పుడు అన్నీ corrections చేసిన తరువాత పట్టా భూములు కోటి డెబ్భై నాలుగు లక్షలకు వచ్చింది. అంటే revenue, forest disputes కావచ్చు, ఇంకా వేరే, వేరే departments తో disputes కావచ్చు. పరిష్కారం కాకుండా కోర్టు కేసుల్లో ఉన్నవి కావచ్చు. ధరణిలో 30లక్షల పట్టా భూములు పెరిగాయి. ఇంతకుముందు నేను చెప్పినట్లుగా ఎల్ఆర్‌యుపి చేసినప్పుడు 22 లక్షలు ఉండేటివి. ధరణిలో ఆ సమస్యలు సాల్వ్ చేయడం వల్ల 19 లక్షలకు వచ్చింది. ఈమధ్య కాలంలో గ్రామాల వారీగా డ్రైవ్ పెట్టి ప్రొహిబిటెడ్ లిస్ట్‌ను వెరిఫై చేసి ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరిస్తున్నాం. 33 మాడ్యూల్స్ ఇచ్చాం. 33 మాడ్యూల్స్ ఇవ్వడం వల్ల చాలా సమస్యలు పరిష్కరించుకోగలిగాం. ఈ రెండు సంవత్సరాల కాలంలో ధరణి మీద 13 లక్షల grievances వస్తే, 12 లక్షలు పరిష్కరించడం జరిగింది. ఇంకొక లక్షనే పెండింగ్‌లో ఉన్నాయి. చాలా గొప్పగా ముందుకు పోతున్నాం. ఇప్పుడున్నదల్లా సమస్య ఏమిటంటే రాజకీయ నాయకులు, ప్రతిపక్షాలు రెవెన్యూ సమస్యలు కూడా ధరణి సమస్యలుగా చిత్రీకరిస్తున్నారు. రెవెన్యూ సమస్యలు అది ధరణి ఉన్నా ఉంటాయి, ఇంకా వేరేది ఏది ఉన్నా ఉంటాయి. ఈ రెవెన్యూ సమస్యలను ధరణి సమస్యలుగా చిత్రీకరించి ధరణి బాగా లేదన్న మాట మాట్లాడుతున్నారు. అది absolutely wrong. నిజంగానే, ధరణిలో తప్పు ఉంటే, ఒకవేళ ధరణియే తప్పు అయితే. ధరణి ద్వారా తీసుకున్న రికార్డుల ప్రకారమే హైదరాబాద్ నుండి రైతులకు రైతుబంధు సహాయం వేస్తున్నాం. ఒకవేళ ధరణి తప్పుగా ఉంటే, హైదరాబాద్ నుండి వేసినటువంటి రైతుబంధు సహాయం అక్కడి రైతులకు పోయి టింగ్, టింగ్‌మని మెస్సేజ్‌లు వచ్చి, బ్యాంకులల్లో డబ్బులు పడి, డబ్బులు తీసుకుంటున్నారు. ఇది తప్పు అయి ఒకరి డబ్బులు ఒకరికి పోతే గ్రామాల్లో యుద్ధాలు వస్తాయి. నిజంగానే వారు చెప్పినట్లుగా సమస్య అక్కడ ఉండి ఉంటే, అంతమందికి ఇబ్బంది ఉండి ఉంటే అక్కడ యుద్ధాలు వస్తాయి. Yes ఇంకా ఏమైనా చిన్న, చిన్న సమస్యలు ఉండి ఉంటే ఉంటాయి. ఉదాహరణకు పేరు మార్చిడి ఉండేది, అది ఇప్పుడు సెట్ అయిపోయింది. extent కి సంబంధించి correction ఉండె, అది మాడ్యూల్లో సెట్ అయిపోయింది. Only software. ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యంలో ఏమాత్రమైనా ఇది లేదు. ఆ కార్యక్రమాన్ని సాఫ్ట్‌వేర్‌కు మలచడంలో కాస్త సమయం పట్టింది. ఆ సాఫ్ట్‌వేర్ ఇష్యూస్ ఏమైనా ఉంటే మెల్లమెల్లగా సాల్వ్ చేసుకుంటూ పోతున్నాం. Almost ఇప్పుడు దగ్గరిదాకా వచ్చాయి, అంత పెద్దగా ఏమి లేవు. ఇంకా ఉన్నా గానీ, చేసిపెడతాం.

కానీ, ఈ సందర్భంగా చాలా ఆశ్చర్యంగా... నేను కూడా మొదటి నుండి ఉద్యమంలో ఉన్నప్పటికీ, 2010 నుండి యాక్టివ్‌గా పాలిటిక్స్‌లో ఉన్నాను. నేను కూడా రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనవాడిని. అయితే, ప్రస్తుతం సభ్యులు శ్రీ డి.శ్రీధర్‌బాబు గారు సభలో లేరు. కానీ, వారు సభలో అన్న ఒక మాట నన్ను నిజంగా కూడా ఆశ్చర్యానికి గురి చేసింది. వాళ్ల పక్ష నాయకుడు, వారి పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని అన్నాడు. ఇవ్వాళ ధరణి మీద శ్రీధర్‌బాబు గారు మాట్లాడేటప్పుడు, మీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

మాట్లాడుతూ, అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని అంటున్నాడు కదా, మీ వైఖరి కూడా అదేనా, మీ వెఖరి ఏమిటని మేము శ్రీధర్‌బాబు గారిని అడగడం జరిగింది. ఆయన కూడా కొద్దిసేపు తటపటాయించి ఏమనుకున్నాడో, ఏమో అవునూ మా వైఖరి ధరణిని రద్దు చేస్తామన్న మాట మాట్లాడారు శ్రీధర్‌బాబు గారు.

5.00 సా. ఆయన చదువుకున్న మనిషి, ఆ మాట ఎట్లా మాట్లాడగలిగిండో అర్థం కావడం లేదు. అంటే వారి ఉద్దేశ్యం ఏందన్నట్టు? మళ్ళీ పాతపైరవీకారులు రావాలన్నట్టా? ధరణి వ్యవస్థను రద్దు చేస్తే, మళ్ళా పాత పైరవీకారులు రావాలి, రైతుల రక్తాలు త్రాగే లంచగొండులు రావాలి, పటేల్ పట్వారీ వ్యవస్థ మళ్ళీ రావాలని శ్రీధర్‌బాబు గారి ఉద్దేశ్యమా? రైతుల రక్తాలు త్రాగే లంచగొండులు మళ్ళీ రావాలనా శ్రీధర్‌బాబుగారి ఉద్దేశ్యం. ఒక్క పైసా లంచం లేకుండా 15 నిమిషాలలో రిజిస్ట్రేషన్లు అయిపోయి రైతులు ఇంటికి పోతుంటే శ్రీధర్‌బాబుగారికి, వారి కాంగ్రెసు పార్టీకి ఇష్టం లేదు. నచ్చట్లేదు వాళ్లకి. రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత తన పేరుని పాసుబుక్కులలో ఎంట్రీ చేపించుకోవడానికి సంవత్సరాలు, సంవత్సరాలు చెప్పులు అరిగేలా తిరిగేవాళ్ళు. రైతుల రక్తం పీల్చేవాళ్ళు. ఇక్కడ ఉన్నవాళ్ళందరూ దాదాపు రైతుబిడ్డలే. అందరికీ అనుభవమే ఇది. శ్రీధర్‌బాబుకి కూడా అనుభవమే. ఎందుకు ఆమాట మాట్లాడాడో అర్థం కావడంలేదు. కాంగ్రెసు పార్టీ ఉద్దేశ్యం ఏంటి అధ్యక్షా. అంటే మళ్ళీ రైతులు కాళ్ళు అరిగేలా తిరగాలా ఇప్పుడు. వాళ్ళ పేర్లు రికార్డులల్లో నమోదు చేసుకుని పాసుబుక్కులల్లో ఎక్కించుకోవడానికి చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేది రెతులు. వాళ్ళ భూమి వీళ్ళ పేరుమీద, వీళ్ళ భూమి వాళ్ళ పేరుమీద .. శ్రీనివాసరెడ్డిగారి పేరుమీద భూమి ఉంటే, మీమీద ఆయనకి కోపము ఉంటే ప్రశాంత్‌రెడ్డి పేరుమీద ఆ భూమిని రాసేది. అలా ఇష్టం వచ్చినట్టు ట్యాంపర్ చేసుకుంటూ, ఎవరిపేరు మీదంటే వారి పేరుమీద రాసుకుంటూ గ్రామాల్లో గందరగోళం సృష్టించే ఆ వ్యవస్థ మళ్ళీ వీళ్ళకు కావాలా? ఇప్పుడు ఎంత హాయిగా ఉంది. ఎవరిపేరు మీద వస్తే వారికే ఆ భూమి. ధరణిలో నా పేరు వస్తే నాకే.. ఈరోజు భూములు కొనేవాళ్ళు నేను ఇంత భూమిని నీకు అమ్ముతాను అంటే ధరణిలో ఆ వివరాలు ఉన్నాయా అని అడుగుతున్నారు. ధరణిలో ఉన్నదా అనే మాట మాట్లాడుతున్నారు. అంటే ధరణిలో ఉన్నదంటే సేఫ్. అదీ అధ్యక్షా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఈరోజు చేసింది. గత 50-60 సంవత్సరాలుగా ఎవరన్నా ప్రాపర్టీ అమ్ముకోవాలంటే ఇన్నిన్ని పేపర్లు, వకీళ్ళ దగ్గరకు పోవుడు, లీగల్ ఒపీనియన్లు, లింక్ డాక్యుమెంట్లు .. ఈరోజు వాటన్నిటినీ ఒకే గొడుకు క్రిందకు తీసుకువచ్చి ధరణి అనే కార్యక్రమాన్ని పెట్టి ఒక కొత్త పాసుబుక్కు ఇచ్చి రైతుకు ఎంత సురక్షితంగా .. ధరణి పాసుబుక్కు చేతిలో పెట్టుకుంటే, భూమి ఆయన చేతిలో ఉన్నట్టు ఫీలవుతున్నాడు రైతు . నేను కూడా అధ్యక్షా, మా గ్రామంలో ఒకసారి అమ్మినాను, ఒకసారి కొన్నాను. 15 నిమిషాల్లో నాకు రిజిస్ట్రేషన్ అయిపోయి, ఇంకో పది నిమిషాల్లో ఈ-పాసుబుక్కు నా చేతిలోకి వస్తే నేను ఆశ్చర్యపోయాను. నేను 20,30 సం.లు హైదరాబాదులో రియల్ ఎస్టేట్ చేశాను. నేను బెంజుకారులో వెళ్ళి, బూట్లను కారులోనే వదిలేసి మామూలు చెప్పులు వేసుకుని రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్ళేవాడిని. ఎంత లంచం అడుగుతాడో ఏమిటో అని భయపడేవాడిని. సాదా బట్టలు, ఒట్టి చెప్పులు వేసుకుని కారు దూరంగా ఆపమని నడుచుకుంటూ వెళ్ళేవాడిని. ఆ పాతరోజులు కావాలా ఇప్పుడు వీళ్ళకు? ధరణి ద్వారా రైతులెవ్వరూ కూడా ఇబ్బంది పడటంలేదు కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు, వారి నాయకులు తప్ప. వాళ్ళ అధ్యక్షుడు ప్రైవేటుగా ఆఫీసు పెట్టుకుని ఆర్.టి.ఐ ద్వారా వివరాలు తెప్పించుకుని ఏ భూమికి ఏ లింకులు పెట్టాలో ఆలోచించి డబ్బులు సంపాదించే రకం అధ్యక్షా. ఇప్పుడు అలా లింకులు పెట్టడం వాళ్ళ నాయకుడికి కుదరడం లేదు. ఇప్పుడు ట్యాంపర్ చేసుడు లేదు, ఎవ్వరి చేతిలో ఏ అధికారం లేదు. ఈరోజు ధరణి పాసుబుక్కే సుప్రీం. అందుకే వాళ్ళ బాధ అధ్యక్షా. మళ్ళీ పాతరోజులు రావాలి., రికార్డులు మార్చాలి, పాసుబుక్కులు మార్చాలి. వాళ్ళు ఆ కోరికతో ఉన్నారు, అందుకే ధరణిని రద్దు చేస్తామంటున్నారు. ఇంతకుముందు బ్యాంకులో

లోన్లు తీసుకోవాలనుకుంటే ఇ.సిలు, లింకు డాక్యుమెంట్లు, లీగల్ ఒపీనియన్.. పేపర్లు తేవడానికి రెండు నెలలు పట్టేది. ఇప్పుడు ధరణి పాసుబుక్కు ఉన్నదంటే చాలా సింపుల్‌గా బ్యాంకు లోన్లు వస్తున్నాయి. ధరణి పాసుబుక్కు ఒక్కటున్నదంటే చాలు బ్యాంకు లోను మంజూరు అవుతుంది. ధరణి రిజిస్ట్రేషన్ నెంబరు కొట్టగానే అన్ని వివరాలు వస్తున్నాయి. లోను వెంటనే మంజూరు అవుతుంది. తెలంగాణ రైతాంగానికి గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా ప్రొటెక్షన్ అందించారు. ఆ ప్రొటెక్షన్‌ని తీసేయాలని కాంగ్రెసుపార్టీ నాయకులు ధరణిని రద్దు చేస్తామంటున్నారు. I am very sorry on Sridhar Babu garu. పాపం ఆయన అటువంటి వాడు కాదు. కానీ వాళ్ళ అధ్యక్షుడికి లొంగి, వాళ్ళ అధ్యక్షుడు మాటన్నాడు కదా అని నేను వెనుకకు పోతే బాగోదనుకున్నాడో లేకపోతే ఆయనకు కూడా అదే అలవాటు ఉన్నదో నాకు అర్థం కావడంలేదు అధ్యక్షా. ఇది చాలా అన్యాయం. మళ్ళీ పాత పటేల్, పట్వారీలు, మళ్ళీ పాత లంచగొండులు, పాత పైరవీకారులు, కబ్జాలు, దాదాలు, గుండాలు మళ్ళీ వీళ్ళందరినీ చూడాలనుకుంటున్నారా ఈ జనం. కాంగ్రెసుపార్టీకి తెలంగాణ ప్రజలు బాధలు పడాలని ఉన్నదా. అది వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాము. అందుకే కాంగ్రెసు పార్టీ రోజు రోజుకీ దిగజారిపోతావుంది. ఇటువంటి ప్రజా వ్యతిరేక ఆలోచనలు, ప్రజాకంటక ఆలోచనలు వాళ్ళు కలిగి ఉన్నారు కాబట్టే వాళ్ళకు రోజురోజుకీ ఆదరణ తగ్గుతావుంది. ఇప్పటికైనా కాంగ్రెసుపార్టీ వైఖరి మార్చుకోవాలి. ధరణి రద్దు అనే ఆలోచనని మార్చుకోవాలి. అప్పుడే వాళ్ళకు పుట్టగతులు ఉంటాయి., లేకపోతే వాళ్లకి పుట్టగతులుండవు. అధ్యక్షా, ఇలా చాలా రకాలుగా .. ఇదొక విప్లవాత్మక నిర్ణయం, రైతులకు ఒక ఫ్రెండ్లీ కార్యక్రమం ఇది. ఇటువంటిదాన్ని రైతులందరూ హర్షిస్తున్నారు. రెండు సంవత్సరాలలో 24 లక్షల ట్రాన్జాక్షన్లు అయ్యాయి. మామూలు విషయం కాదిది. 24 లక్షల మంది సంతోషంగా ఉంటుంటే ., ఒక్కరికో ఇద్దరికో ఇబ్బందులు జరుగుతాయి, అవి చెప్పొచ్చు, ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చు. అది పరిష్కరించుకుంటాము. కానీ మొత్తం ధరణినే రద్దు చేయాలంటే దాని వెనుక కుట్ర ఉన్నది. వీళ్ళు మళ్ళీ కబ్జాదారులను, పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకు వస్తారు. మళ్ళీ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆ వ్యవస్థ క్రింద నలగాలి అన్న కుట్ర కాంగ్రెసు పార్టీ వెనుకాల దాగి వున్నది. అది వాళ్ళ విధానంగా చెప్పడం మాత్రం సిగ్గుచేటు.

ఈ పద్దుల్లో రిజిస్ట్రేషన్లు కూడా ఉన్నాయి. కేసీఆర్ గారి జనరంజక పాలన, వారి విధానాలు రూరల్ ఎకానమీకి ఈరోజు బూస్ట్. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చాలా పటిష్టంగా తయారైంది. అలాగే కేటిఆర్ గారు ఐటి సెక్టార్‌ని ఆకర్షించి పెట్టుబడులను ఇక్కడ తీసుకురావడం వల్ల ఇక్కడ ఉద్యోగావకాశాలు జనరేట్ అయ్యాయి. చాలా గొప్పగా ఇక్కడ కొనుగోలు శక్తి పెరుగుతావుంది. ఈ రాష్ట్రంలో తలసరి ఆదాయంలో we are No.1 in the Country. దాని అర్థం ఏమిటంటే మన కొనుగోలు శక్తి, మన ఆదాయం పెరిగిందని. మంచి లా అండ్ ఆర్డర్, మంచి ట్రాన్స్‌పరెన్సీ గవర్నమెంటు, ముఖ్యమంత్రిగారు మంచి ఇరిగేషన్ ప్రాజెక్టులను కట్టడం వల్ల మన వ్యవసాయ ఉత్పత్తి మూడింతలు, కల్టివేషన్ రెండింతలు పెరిగింది. అన్ని రకాలుగా ప్రజలయొక్క జీవన స్థితిగతులు మారి, కొనుగోలు శక్తి పెరిగి ఈరోజు బ్రహ్మాండంగా క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. వివిధ డిపార్టుమెంటులలో టెక్నాలజీని ఉపయోగించడం వల్ల.. వ్యవసాయ భూముల కోసం గ్రామాలలో ఎం.ఆర్.ఒ ఆఫీసులలో రిజిస్ట్రేషన్ ఆఫీసులు పెట్టడం వల్ల రిజిస్ట్రేషన్ ఆఫీసుల సంఖ్య 141 నుంచి 715కు పెరిగాయి. ముఖ్యమంత్రిగారి జనరంజక పాలన వల్ల ఈరోజు వ్యాపార లావాదేవీలు పెరిగాయి.

5.10 సా. అధ్యక్షా, 2014-15లో 8.26 లక్షల లావాదేవీలు జరిగితే, 2022-23లో ఇప్పటికే, ఇంకా నెల టెమ్మింది, 16.55 లక్షల లావాదేవీలు జరిగినాయి. ఇంకొక లక్ష లావాదేవీలు ఈ నెలలో జరుగుతాయి. అంటే అప్పటికీ, ఇప్పటికీ డబుల్ కంటే ఎక్కువ. ఈ విధంగా దస్తావేజుల సంఖ్య పెరిగింది. డిపార్టుమెంట్ చాలా బ్రహ్మాండంగా పనిచేస్తున్నది.

This is the third biggest revenue earning department in the State. రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్ ద్వారా మూడవ పెద్ద ఆదాయం మనకు సమకూరుతున్నది.

గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబుగారు ఇప్పుడు సభలో లేరు. వారు చాలా విషయాలు అడిగినారు. వారు ధరణి పోర్టల్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటివరకు ధరణి ద్వారా 24 లక్షల లావాదేవీలు జరిగినాయి. దాదాపు 14 లక్షల గ్రీవెన్సెస్ ఉంటే, వాటిలో 12 లక్షల గ్రీవెన్సెస్ క్లియర్ చేశాము. అంటే 90 శాతం కంప్లయింట్స్ పూర్తిగా పరిష్కరించాము. ప్రొహిబిటెడ్ లిస్ట్ కూడా గ్రామాల వారీగా చేశాము. అది కూడా మొత్తం పరిష్కారం అయిపోయింది.

అలాగే జర్నలిస్టులకి కేటాయించిన భూములను భూపాలపల్లిలో స్వాధీనం చేసుకోవడం అన్న అంశం గురించి– ప్రస్తుతం ఇది కోర్టు పరిధిలో ఉంది. కాని ఏదైనా జర్నలిస్టులకి అన్యాయం జరగనివ్వము. ఒకవేళ అటువంటి పరిస్థితి ఉంటే వారికి ప్రత్యామ్నాయంగా వేరే ల్యాండ్ చూపించి, తప్పకుండా వారికి వేరే పరిష్కారం చూపుతాము. అలాగే అసెన్డ్ టెనెన్సీ భూముల్లో ఎదురవుతున్న సమస్యలకు గాను అన్ని పార్టీలతో కమిటీ వేయాలని కోరారు. విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, పరిశీలిస్తామని తెలియజేసుకుంటున్నాను. అలాగే అసైన్డ్ ల్యాండ్ తీసుకుని పబ్లిక్ పర్పస్ కొరకు వాడుతున్నారని వారు చెప్పారు.అటువంటివి మా దృష్టికి రాలేదు. అలాంటిది ఎక్కడన్నా జరిగితే, దానిని మా దృష్టికి తీసుకువస్తే వారికి తగిన విధంగా న్యాయం చేస్తామని తమరి ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

అలాగే గంగారం అనే గ్రామంలో land was acquired by Government and used for pubic purpose అనే అంశం గురించి చెప్పారు. తప్పకుండా నివేదిక తెప్పించుకుని, పరిశీలిస్తాము. అలాగే రంగారెడ్డి జిల్లాలో ఎకరం భూమిని 8 లక్షల రూపాయలకు కొని, కోటి ముప్పై లక్షలకు ప్రభుత్వం అమ్ముకున్నది అని కూడా వారు చెప్పారు. తప్పు అధ్యక్షా. అది కరెక్టు కాదు. ఇప్పటివరకు అలా ఎవరికీ అమ్మలేదు. ఫార్మాసిటీలో ఒక ఎకరం కూడా వేరే వాళ్లకి ఇవ్వలేదు. కోటి లేదు, ఏమీ లేదు.

అలాగే వారి నియోజకవర్గంలో చిన్న కాళేశ్వరం, మహదేవ్ పూర్ ప్రాంతాల్లో గోదావరి బ్యాక్ వాటర్ వచ్చి, భూములకి ఇబ్బంది జరుగుతున్నదని చెప్పారు. ఆ భూములకు ఇబ్బంది జరగకుండా చూడడమా, లేకపోతే వారి భూములను తీసుకోవడమా ఏదో ఒకటి గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి, సమస్య పరిష్కరింపబడే విధంగా చూస్తాము.

గౌరవ సభ్యులు అక్బర్‌గారు వక్ఫ్ ల్యాండ్స్ గురించి మాట్లాడారు. ప్రతి సభలో వారు ఈ అంశం గురించి మాట్లాడుతుంటారు. వారికి ఆ కన్‌సర్న్ ఉంది. నూటికి నూరు శాతం అది జెన్యూన్ కన్‌సర్నే. తప్పకుండా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వక్ఫ్ ఆస్తులను పరిరక్షించే విధంగా ప్రయత్నం చేస్తున్నది. Legal process has been initiated. ఎలా చేయాలి, ఏం చేయాలనేది తయారైపోయిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే వారు కబరస్తాన్‌కి 33 ఎకరాలు ఇచ్చినారు, మిగిలిన 18 ఎకరాలు ఇవ్వలేదు అని ఒక మాట అన్నారు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి, మిగిలిన 18 ఎకరాలు కూడా ఇప్పించే ప్రయత్నం చేస్తామని మనవి చేసుకుంటున్నాను. అలాగే బండ్లగూడ రిజిస్ట్రేషన్ ఆఫీసు గురించి లాస్ట్ టైం కూడా అడిగినారు. నేను ఇంతకుముందే మా ఆఫీసర్స్‌కి చెప్పి ఉన్నాను. ప్రాసెస్ జరుగుతున్నది. తప్పకుండా అక్కడ రిజిస్ట్రేషన్ ఆఫీసు కడతాము, త్వరలోనే ఆ పని టేకప్ చేస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అలాగ్ వక్ఫ్ ప్రాపర్టీస్‌కి సంబంధించిన అద్దెలను కరెక్ట్ మానిటర్ చేయాలని చెప్పారు. తప్పకుండా దీని కొరకు ఒక సిస్టంను క్రియేట్ చేసి, వాటిని మానిటర్ చేసే విధంగా చర్య తీసుకుంటాము.

అలాగే రఘునందన్‌రావు గారు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలో కొన్ని గ్రామాలలో పాత అసైనీల పేర్లు

ధరణిలో నమోదు కాలేదని చెప్పారు. ఈ భూములలో కొంత వివాదం ఉన్నట్లు మాకు రిపోర్టు వచ్చింది. తప్పకుండా దాన్ని క్లియర్ చేసి, వారందరికి సహాయం చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటాము. సాదా బైనామా గురించి కూడా ఇప్పుడే చెప్పాను. 22 A Prohibited List, Hyderabad in and around placesలో చాలా భూములు 22-A లో పెట్టారని చెప్పారు. కొన్ని అలా జరిగినాయి. అయితే ఇప్పుడు దానికి కూడా సొల్యూషన్ వచ్చింది. 22 A Provisional Listలో పెట్టినవన్నీ కూడా క్లియర్ చేసేందుకు మా యంత్రాంగం సిద్ధంగా ఉంది. పని జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యుడికి మనవి చేస్తున్నాను.

అలాగే ఇబ్రహీంపూర్ తాండలో ఫారెస్ట్, రెవెన్యూ వివాదం ఉందని వారు చెప్పారు. పోడు సమస్య పరిష్కరించే సమయంలో అవి అన్నీ కూడా క్లియర్ అవుతాయి. త్వరలోనే ఆ అంశాన్ని కూడా పరిష్కరిస్తామని తెలియజేసుకుంటున్నాను. అలాగే దుబ్బాక మండలం కాటారం, శివాజినగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో గతంలో అసైన్డ్ పట్టాదారులు ప్రస్తుతం ధరణిలో నమోదు కాలేదన్నారు. నాకొచ్చిన రిపోర్టు ప్రకారం ఈ భూమల్లో పిఓటి కేసులున్నాయి. వాటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. అలాగే నారాయణ్‌పురం గ్రామం, మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం మండలంలో 1825 ఎకరాలు12 మంది రైతులకు సంబంధించిన భూమి ధరణిలో నమోదు కాలేదని వారు చెప్పారు. ఆ ప్రాసెస్ మొదలైంది. ఇప్పటికే టిఎం 33 మాడ్యూల్ ద్వారా 788 ఎకరాలు ధరణిలో చేర్చబడింది. మిగతావి కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి. అవి కూడా క్లియర్ అయిపోతాయి. ఇవి అన్నీ కూడా సభ్యులు శ్రీ రఘునందన్‌రావు గారు ప్రస్తావించిన అంశాలు.

ఆర్ అండ్ బి :

ఇకపోతే అధ్యక్షా, తమరు అనుమతిస్తే ఆర్ అండ్ బి గురించి కూడా చెబుతాను. మనందరికీ తెలుసు రోడ్లు అంటే అభివృద్ధికి సూచిక. ఎక్కడైతే రోడ్డు వేయబడుతుందో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ఆ రకంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో అక్కడ నివసించే ప్రజల నాగరికత కూడా పెరుగుతుంది. కాబట్టే గౌరవ ముఖ్యమంత్రిగారు గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా రోడ్డు వేయడాన్ని ఒక పాలసీగా తీసుకున్నారు. ఏదో మొక్కుబడిగా ఇష్టం వచ్చినట్లు వేయడం కాకుండా ఒక పాలసీగా తీసుకుని ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి బిటి రోడ్డు ఉండాలి, ప్రతి మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు ఉండాలి, అలాగే జిల్లా కేంద్రం నుండి రాజధాని నగరం హైదరాబాద్‌కి ఫోర్ లేన్ రోడ్డు ఉండాలి అని ఒక పాలసీగా తీసుకుని ఈ రోడ్ నెట్ వర్క్ ఇంప్రూవ్ చేయబడుతున్నది. ఇందుకోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబడుతున్నాయి. మన రాష్ట్రం మొత్తంలో 32,717 కిలోమీటర్ల రోడ్లు ఉంటే, ఇందులో స్టేట్ రోడ్లు వచ్చి 27 వేల కిలోమీటర్లు, అలాగే నేషనల్ హైవేలు 5 వేల కిలోమీటర్లు. అలా మొత్తం 32 వేల కిలోమీటర్ల రోడ్ నెట్‌వర్క్ మన రాష్ట్రంలో ఉంది.

5.20 సా. మన రాష్ట్ర రహదారులలోని రోడ్లు 27,000 కిలోమీటర్లు ఉంటే, అందులో ఫోర్‌లేన్ రోడ్లు 1,154 కిలోమీటర్లు, డబుల్ లేన్ రోడ్లు 12,060 కిలోమీటర్లు, సింగిల్ రోడ్లు 14,520 కిలోమీటర్లు ఉన్నాయి. అయితే, దీంట్లో మనం గమనించాల్సిన విషయమేమిటంటే, తెలంగాణ రాకముందు 60 సంవత్సరాలలో మొత్తం ఫోర్‌లేన్ రోడ్లు 669 కిలోమీటర్లు ఉండేది. కేవలం ఈ ఎనిమిది సంవత్సరాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో వేసిన ఫోర్‌లేన్ రోడ్లు 485 కిలోమీటర్లు. అంటే 60 సంవత్సరాలలో 669 కిలోమీటర్లయితే ఈ ఎనిమిది సంవత్సరాలలో 485 కిలోమీటర్లు ఫోర్‌లేన్ రోడ్లు వేయడం జరిగింది.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

డబుల్ లేన్ రోడ్లు 12,060 కిలోమీటర్లకు సంబంధించి తెలంగాణ రాకముందు డబుల్ లేన్ రోడ్ల నిడివి 6,093 కిలోమీటర్లు. 6,093 kilometres out of 12,060 kilometres before Telangana. తెలంగాణ వచ్చిన

తర్వాత నేషనల్ హెవేస్‌కి ఇచ్చినవి కలుపుకొని లెక్కవేస్తే 8,439 కిలోమీటర్ల వరకు డబుల్ లేన్ రోడ్లను ఏర్పాటు చేసుకున్నాం.

تلنگانہ میں 60 سالوں میں 6,093 کلومیٹر کی ڈبل لین روڈ بنائی گئی تھی جبکہ ان 8 سالوں میں 8,439 کلومیٹر کی ڈبل لین روڈ بنائی گئی۔

This is more than double. ఇదీ ముఖ్యమంత్రి గారి పాలసీ. వారు ఏదెత్తే కమిట్‌మెంట్‌తో ఉన్నారో దానికి ఇది ఉదాహరణ. మా శాఖ సమర్థతకు కూడా ఇది నిదర్శనం. 60 సంవత్సరాల్లో చేసిన పనిని ఒక 8 సంవత్సరాల్లో దానికంటే డబుల్ పని చేయడం జరిగింది. మొత్తంగా ఈ రోడ్లు, బ్రిడ్జీలు కావచ్చు, అట్లాగే రెన్యువల్స్ కోసం కావచ్చు, కొత్త రోడ్లు కావచ్చు, RoB, RuB, Left Wing Extremists ఏరియాలో రోడ్లు వేయడం కావచ్చు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేయడం కావచ్చు, అలాగే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం కలిసి వేసే CRF రోడ్లు కావచ్చు. ఈ 8 సంవత్సరాల కాలంలో మొత్తంగా ప్రభుత్వం ఖర్చు పెట్టింది రూ.20,047 కోట్లు. అంటే ప్రతి సంవత్సరానికి రూ.2,500 కోట్లు ఖర్చు పెట్టింది. ఇంతకు ముందు సమైక్య పాలనలో తెలంగాణ రాష్ట్రానికి ఆర్ అండ్ బి శాఖ రోడ్లను వేయడానికి సంవత్సరానికి రూ.300 కోట్లు, రూ.400 కోట్లు, రూ.500 కోట్లు ఖర్చు పెట్టి ఉంటే ఎక్కువ. కేవలం రోడ్ల విషయంలో మాత్రమే భవనాల విషయంలో కాదు. దీంట్లో హైలైట్స్ ఏంటంటే, తెలంగాణ రాకముందు గోదావరి, మంజీర, కృష్ణా వంటి పెద్ద పెద్ద నదుల మీద 60 సంవత్సరాల కాలంలో 12 బ్రిడ్జీలు మాత్రమే ఉండేవి. గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఈ 8 సంవత్సరాల కాలంలో 12 బ్రిడ్జీలు కట్టడం జరిగింది. అంతకుముందు 60 సంవత్సరాల కాలంలో ఎన్ని బ్రిడ్జీలు కట్టారో, ఇప్పుడు అన్ని కట్టాం అధ్యక్షా. అలాగే 60 సంవత్సరాల కాలంలో RuB and RoB లు మొత్తం 32 కడితే, ఈ 8 సంవత్సరాల కాలంలో 23 కట్టడం జరిగింది.

రైల్వే లైన్ విషయానికి వస్తే, జనరల్‌గా రైల్వేస్ అనగానే కేంద్రం అని అంటారు. మన దగ్గర మొబిలిటి ఇబ్బందిగా ఉందని చెప్పి, ఏదో లేదని చెప్పి అంటే, లేదు మనకు కూడా రైల్వే లైన్ కావాలని అక్కన్నపేట, మెదక్, మనోహరాబాద్ రైల్వే లైన్‌కు సంబంధించి మన ప్రభుత్వం రూ.774 కోట్లు రైల్వే శాఖకు ఇచ్చింది. అలాగే కొత్తగూడెం, సత్తుపల్లి రైల్వే లైన్‌కి సింగరేణి కాలరీస్ నుంచి రూ.618కోట్లు ఇవ్వడం జరిగింది. రైల్వే శాఖకు కూడా తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.1400 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇట్లా రోడ్డు కనెక్టివిటీ విషయంలో గాని, మొబిలిటి విషయంలో గాని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా ఇవ్వాళ ఈ రాష్ట్రంలో నెట్‌వర్క్... అందుకోసమే చాలా మంది మహారాష్ట్రనుంచి వచ్చే వాళ్లు అంటుంటారు. తమరికీ కూడా తెలుసు, తమరు జుక్కల్ బార్డర్‌లో ఉన్నారు. మనం దాటగానే తెలిసిపోతుంది మహారాష్ట్రలోకి వచ్చామా అంటారు. అటు కర్ణాటకపోయేవారు కూడా మన బార్డర్ దాటగానే కర్ణాటకలోకి పోయామా అంటారు.

అలాగే భవనాల విషయానికి వస్తే, ఈ 8 సంవత్సరాల కాలంలో 195 భవనాలను కట్టుకోవడానికి రూ.3,140కోట్లను మంజూరు చేసుకున్నాం. అంటే గౌరవ ముఖ్యమంత్రి గారికి ఇది ప్యాషన్. మంచి భవనాలు ఉండటం ప్రాస్‌పరిటికి, డెవలప్‌మెంట్‌కు, నాగరికతకు చిహ్నం అని వారు భావిస్తారు. అంటే మన అవసరానికి తగినట్లు భవనాలు ఉండాలనేది వారి ఆలోచన. దాంట్లో భాగంగానే ఈ రాష్ట్రంలో ఎన్నో ఐకానిక్ బిల్డింగ్స్ మనం కట్టుకుంటున్నాం. నభూతో న భవిష్యత్. అరవింద్ కేజ్రీవాల్ గారు, పంజాబ్ సిఎం భగవంత్‌సింగ్ మాన్ గారు మన డిస్ట్రిక్ట్ కలెక్టరేట్‌ని చూసి ఇంత పెద్దదా డిస్ట్రిక్ట్ కలెక్టరేట్ అని అంటే,

ہمارے پاس جیسے دلچن رہتے، آپ لوگ اتنی بڑی اچھی عمارت بنا لئے۔

చూశారు. అంటే ప్రభుత్వ అధికారుల సమర్థత రెండింతలు, మూడింతలు పెరిగేటట్లు మన భవనాలుండాలి, మన యాక్టివిటీ ఉండాలని ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తారు. ఊరికే దుబారగా ఏదో కట్టినాడు కదా, అట్లా కాదు అధ్యక్షా. దాని వెనుక చాలా పరమార్థముంటుంది. ఖచ్చితంగా మనకు మంచి

స్థలం ఉంటే, మంచి ఫెసిలిటి ఉంటే పని చేసే వాళ్లతో రెండింతలు పని ఎక్కువవుతుంది. దానివల్ల ప్రజలకే మేలు జరుగుతుంది. అల్టిమేట్‌గా ఆ లాభం, ఆ ప్రతిఫలం పొందేది ప్రజలే. ఇవ్వాళ అటువంటి భవనాలు చాలా కట్టడం జరిగింది. తమరు అనుమతిస్తే ఒకటే నిమిషంలో దానికి సంబంధించిన ఫొటోలు చూపిస్తాను. (ఫొటోలను చూపిస్తూ) మీరందరు చూస్తున్నది సెక్రటేరియేట్. ఫిబ్రవరి 17వ తారీఖున దీని ఇనాగరేషన్ జరుగబోతుంది.

(అధికార పార్టీ సభ్యులు హర్ష ధ్వానాలతో "జై కేసీఆర్" అంటూ నినాదాలు చేశారు)

ఇదంతా దీని ఎంటైర్ లేఅవుట్ అధ్యక్షా. ఈ ఫొటోలో చూపిస్తున్నట్లుగా, మా ఇంజనీర్ల కృషి వల్ల as it isగా వస్తున్నది. ఈ సెక్రటేరియట్ గురించి ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏమిటంటే మినిస్టర్స్ ఒక దగ్గర, సెక్రటరీ ఒక దగ్గర, సచివాలయ ఉద్యోగులు ఒక దగ్గర ఉండకూడదు అందరూ ఒకే దగ్గర ఉండాలి, కంటిన్యూగా ఉండాలి అని వారు ఆలోచన చేసి మినిస్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ అందరూ ఆ సెక్షన్స్‌లో అక్కడే ఒకటే ఫ్లోర్‌లో ఆనుకొని ఉన్నట్లయితే సమర్థత పెరుగుతుందనే ఉద్దేశ్యంతో కట్టించడం జరిగింది. సచివాలయ భవనం మొత్తం10 లక్షల స్క్వేర్ ఫీట్‌లు కలిగి ఉన్నది. అలాగే ఇంకొక ఐకానిక్ కట్టడం, ఇది మా అందరికీ తెలంగాణ ఉద్యమకారులుగా బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు స్ఫూర్తినిచ్చే విధంగా, గొప్పగా, తెలంగాణ రాష్ట్ర అవతరణలో, ఈ రాష్ట్ర ఏర్పాటులో చాలా మంది తమ ప్రాణాలను బలి చేసుకున్నారు. వారందరినీ మననం చేసుకునే విధంగా వారికి ఘనమైన నివాళులు అర్పించే విధంగా, వారి స్ఫూర్తిని ఖండాంతరాలు చాటే విధంగా, వారి యొక్క త్యాగం ఎల్లప్పుడూ మా మదిలో, మా గుండెల్లో వెలుగుతూనే ఉంటుంది అని చెప్పే విధంగా దీపం, వెలుతురు ఆకారంలో తెలంగాణ అమరవీరుల స్మారకం కోసం నెక్లెస్‌రోడ్‌లో ఒక కట్టడం కడుతున్నాము. దాన్ని కూడా వచ్చే నెలలో ఇనాగ్యురేషన్ చేస్తున్నాము. ఆల్‌మోస్ట్ పూర్తయింది. ఇది అప్పటి ఫొటో కాదు లెవ్ ఫొటో అధ్యక్షా. రియల్ ఫొటో. దీని స్పెషాలిటీ ఏందంటే, ఇదంతా కూడా స్టేన్‌లెస్ స్టీల్. ఇటువంటి భవనాలు ప్రపంచంలో మనది గాక రెండే రెండు ఉన్నాయి. ఒకటి చికాగో నగరంలో ఉన్న Bean (Cloud Gate). మరొకటి దుబాయ్‌లో మొన్న మొన్ననే కట్టారు. ఇదేంటంటే జాయింట్స్ లేకుండా స్టేయిన్‌లెస్‌గా మొత్తం ఒకటే షీట్‌లాగ కనిపిస్తుంది. ప్రపంచంలో అతి పెద్ద stainless, seamless structure ఇవ్వాళ మన తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం.

5.30 సా. (అధికార పార్టీ సభ్యుల హర్ష ధ్వానాలు)

గౌరవ ముఖ్యమంత్రి గారి మదిలో నుంచి, సొంతంగా వారి ఆలోచనతో ఈ మొత్తం డిజైన్‌ని దగ్గరుండి చేయించారు. నిజంగా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంత గొప్పగా దేశవిదేశాల నుండి ఏ డిగ్నిటరీ వచ్చినా తెలంగాణ అమరవీరుల స్మారకచిహ్నాన్ని స్మరించుకుని నివాళులు అర్పించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాము. అక్కడ ఒక మ్యూజియమ్ అలాగే లోపల థియేటర్ కూడా ఏర్పాటు చేస్తున్నాము. అమరవీరుల గురించి కొన్ని డాక్యుమెంటరీస్ తయారు చేయాలని చూస్తున్నాము. తెలంగాణ అమరవీరుల యొక్క త్యాగం ప్రతి ఒక్క తెలంగాణ పౌరుని గుండెలో నిలిచిపోయే విధంగా ఈ నిర్మాణం రూపుదిద్దుకుంటుందని నేను భావిస్తున్నాను. చాలా చక్కగా వచ్చే నెలలో ఇది పూర్తవుతుంది. (సభలో చిత్రపటాన్ని చూపిస్తూ) ఇది నాకు బాగా నచ్చింది. నేను మంత్రి కాకముందే ఈ డిజైన్ రెడీ అయింది. ఇది "అసీస్ ఉల్ గుర్బా" అనాథ శరణాలయం ప్రస్తుతం కట్టిస్తున్నారు.

یہ آپ ہی نے select کیا ہوگا۔ یہ as it is آ رہا ہے۔ میں نے پرسوں review کیا تھا۔ وہ بھی as it is آ جائے گا۔ Almost قریب آ گیا ہے، وہ بھی پورا ہو جائے گا۔ اس کا design آپ ہی نے بنایا ہے۔ یہ بہت اچھا ہے۔

గతంలో నాంపల్లిలో అనాధ శరణాలయం ఉండేది వాళ్ల కోసం ముఖ్యమంత్రిగారు చాలా గొప్పగా నిర్మాణం చేయించడం జరుగుతుంది. దీని డిజైన్ ముఖ్యమంత్రిగారు, అక్బర్ గారు సెలెక్ట్ చేశారు కాబట్టి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇదొకటి

کو ایک اور فوٹو دکھاتا ہوں۔

(చిత్రపటాన్ని చూపిస్తూ) ఇది "సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్" అని దీన్ని కూడా ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. (మరో చిత్రపటాన్ని చూపిస్తూ) ఇది బోరబండలో కడుతున్నాము ఇంతకుముందు బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహం చిన్నది ఉంది, ఇంకొకటి పెద్దది పెడుతున్నాము. (చిత్రపటాన్ని చూపిస్తూ) సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఇది కంప్లీటెడ్ పిక్చర్. జామియాన్ నిజామియా ఆడిటోరియం (చిత్ర పటం చూపిస్తూ) ఇది కూడా చాలా బాగుంది ఇది పూర్తయింది. ఇంకొక పెద్ద స్ట్రక్చర్ ఐకానిక్ డా.బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం 125 ఫీట్ విగ్రహం, అందులో కూడా మ్యూజియం వస్తున్నాయి. గౌరవ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారి పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఏప్రిల్ 14 అంబేద్కర్ గారి జన్మదినం రోజు వరకు పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఇది కూడా చాలా బాగా వస్తున్నది. ఇలా ఎన్నో ఐకానిక్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేస్తున్నాము.

ఇవేగాక కమాండ్ కంట్రోల్ సెంటర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వారిది. ఇది కూడా మేమే ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ మా ఇంజనీర్లు ఎగ్జిక్యూట్ చేశాము. దేశంలోనే వన్ ఆఫ్‌ది బెస్ట్ స్ట్రక్చర్స్ ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ అని చెప్పవచ్చు. ఈ విధంగా అన్నీ చరిత్రకెక్కుతాయని చెప్పవచ్చు. అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్, అమరవీరుల స్మారక చిహ్నాలు, బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్, అనీస్ ఉల్ గుర్బా, జామియా నిజామియా, యాదాద్రి దేవస్థానం, భద్రకాళి టెంపుల్ ఇవన్నీ కూడా చరిత్రకెక్కే కట్టడాలే. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇవన్నీ ప్రజలకు చాలా అందుబాటులో తెచ్చారు. ఈ కట్టడాలన్నీ ప్రజలకు ఉపయోగపడేవిగా చెప్పవచ్చు. ఇక్కడ కంపారిజన్ ఉంది చెబితే I should feel proud about my Roads and Buildings Department. ముఖ్యమంత్రి గారి దయవల్ల, ముఖ్యమంత్రిగారు అవకాశం ఇవ్వడం వల్ల మా ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ చాలా బ్రహ్మాండంగా పనిచేస్తోంది. ఇంకొక ముఖ్యమైన విషయం సెక్రటేరియట్ భవనానికి ముఖ్యమంత్రిగారు బి.ఆర్.అంబేద్కర్ గారి పేరు పెట్టి దేశంలోనే ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మన ముఖ్యమంత్రిగారు మార్గదర్శకంగా నిలిచారు. ఆ మహనీయుడు, మేధావి, గొప్ప వ్యక్తి యొక్క పేరును రాష్ట్ర పరిపాలనా భవనానికి పెట్టడం ఆయన గొప్పతనానికి మంచి విలువ నిచ్చే విధంగా మన కేసిఆర్ గారు చేశారు. దీన్ని చాలా మంది పాటిస్తారని, ఫాలో అవుతారాని మేము భావిస్తున్నాము.

అలాగే పాత సెక్రటేరియట్‌లో ఒక దేవాలయం, మసీదు, ఒక చర్చి ఉండేది. ఈ మూడింటిని అంతకంటే గొప్పగా కడుతున్నాము. ఇవి తొందరలో పూర్తవుతాయి ఈవిధంగా ముఖ్యమంత్రిగారు సర్వమత సమానత్వం ఎక్కడ ఎవరికి ఏం తేడా లేకుండా సమానంగా అన్నీ వారే చూసుకొని చేస్తున్నారు. ఈసందర్భంగా మరొక విషయం చెప్పదల్చుకున్నాను. తెలంగాణ రాకముందు ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ ద్వారా కట్టబడిన స్ట్రక్చర్స్ వాటి యొక్క వైశాల్యం, వాటి యొక్క ఏరియా సూమారు 30లక్షల చదరపు అడుగులు ఉండేది. అంటే 60సంవత్సరాలుగా ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ కట్టింది కేవలం 30 లక్షల చదరపు అడుగుల బిల్డింగ్‌లు . కేవలం ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో 80లక్షల చదరపు అడుగుల బిల్డింగ్‌లు పూర్తి చేశాం. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ కట్టిన బిల్డింగ్‌ల ఏరియా కోటి పన్నెండు లక్షల చదరపు అడుగులు అయ్యింది.

30 లక్షల చదరపు అడుగులు ఉండేది కోటి పన్నెండు లక్షల చదరపు అడుగులు అయింది. ఇది పూర్తయినవి. ఇంకా కోటి చదరపు అడుగులు ఉన్నవి నడుస్తున్నవి. ముఖ్యమంత్రిగారి దయతో వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్‌లో ఎల్‌బినగర్, సనత్‌నగర్, అల్వాల్ ఏరియాలలో ఉన్న మూడు సూపర్ మల్టీ స్టెషాలిటీ హాస్పిటల్స్, అలాగే ఎనిమిది మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు ఇవన్నీ కూడా కట్టుకుంటే కోటి చదరపు అడుగులు అవుతుంది. అది కూడా ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటే చేస్తున్నది. ఇంకా కొన్ని లైన్‌లో ఉన్నాయి, కొన్నింటికి స్లాబ్స్ అయిపోయాయి. కొన్ని కాలమ్స్‌లో ఉన్నాయి అలా అన్ని లైన్‌లో ఉన్నాయి. అంటే 60 సంవత్సరాలలో 30 లక్షల చదరపు అడుగులలో కట్టిన ఆర్‌అండ్‌బి డిపార్ట్‌మెంట్, ఇప్పుడు 8 సంవత్సరాలలో 80లక్షల చదరపు అడుగులు కట్టింది ఇంకా కోటిలక్షల చదరపు అడుగులు కట్టడానికి మొత్తంగా ఆన్ ప్రాసెస్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు మా డిపార్ట్‌మెంట్ మీద నమ్మకం, బాధ్యత ఉంచినందుకు మా డిపార్ట్‌మెంట్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా మా డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ప్రతి ఇంజనీరుకు, ఏఇ నుంచి ఇఎన్‌సిల వరకు, సెక్రటరీ గారికి, అధికారులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇంకా గొప్ప విషయం ఏంటంటే ముఖ్యమంత్రిగారు డిపార్టుమెంట్‌కు బాధ్యత పెరిగిందని డిపార్టుమెంటులో రీ-ఆరనైజేషన్ చేపట్టడం జరిగింది. ఇంత ధైర్యం కూడా ఎవరూ చేయరు. వారే స్వయంగా పిలిచి మీకు ఎక్కువ పని ఉన్నది కదా ఇంకా ఇంజనీర్స్‌ని నియమించుకోండి. ఇంకా ఎస్‌ఇలను పెంచండి, ఇఇ లను పెంచండి, అని చెప్పి వారే ఇనిషియేట్ తీసుకుని ఒకరోజు మా డిపార్ట్‌మెంట్‌తో సెమినార్ పెట్టుకోవడం జరిగింది. మూడు చీఫ్ ఇంజనీర్స్, పది సర్కిల్స్‌ని ఎస్ఇ లను పెంచడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను పదమూడు డివిజన్స్ పెంచడం జరిగింది, 79 డిప్యూటీ ఇంజనీర్స్ డివిజన్లను పెంచడం జరిగింది. 124 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లని ఇలా మొత్తంగా 472 పోస్టులు కొత్తగా ఆర్‌అండ్ బి డిపార్టుమెంట్‌కి ఇవ్వడం జరిగింది. మరొక్కసారి గౌరవ ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఎలక్ట్రికల్ వింగ్ పెట్టుకున్నాము, ఇంతకు ముందు ఎలక్ట్రికల్ వింగ్ చాలా తక్కువ ఉండేది , ఎలక్ట్రికల్ , క్వాలిటీ కంట్రోలు ఇలా విభాగాలన్నీ కూడా బాగా పటిష్టం చేసుకొని ముందు ముందు మన రాష్ట్రానికి పేరు తెచ్చేవిధంగా మా డిపార్ట్‌మెంట్ కట్టడాలు ఉంటాయని మీ ద్వారా సభ్యులకు, మరియు ప్రజలకు తెలియజేస్తున్నాను. మొత్తంగా ఆర్‌అండ్ బి తీసుకుంటే..... ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగారు 32వేలకోట్ల రూపాయలు శాంక్షన్స్ ఇచ్చారు. ఇప్పటికే 22వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. 8 సంవత్సరాలలో 20 వేల కోట్ల రుపాయలు ఖర్చు చేసేంత పని చేశాము. కొన్ని పత్రికల వాళ్లు ఈ మధ్య ఇలా రాయడం జరిగింది. బిల్స్ ఇవ్వడం లేదు, పెండింగ్ బిల్స్ ఉన్నాయి, పనులు కావడం లేదు అనే వ్రాతలు వ్రాస్తున్నారు. కొంతమంది తెలంగాణపై కక్షతో తెలంగాణ యొక్క ప్రగతి, మన పెరుగుదల జీర్ణించుకోలేని వారు ఈ విధంగా అడ్డమైన రాతలు రాస్తున్నారు. ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌లో 19,556 కోట్ల రూపాయలు ఈ రోజుకు చెల్లించింది. ఈ రోజుకి పెండింగులో ఉన్న బిల్స్ మొత్తం 642కోట్ల రూపాయలు. మనం చెల్లించిన డబ్బులో ఇది మూడవ శాతం.

5.40 సా. ఇవి కూడా ఇస్తాము, ఇవ్వమని కాదు. కానీ పేపర్లు, నచ్చని కొన్ని మీడియా సంస్థలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయి. దయచేసి అవి మానుకోవాలి, మంచిది కాదు. ఎందుకంటే నిజం నిజమే సెక్రటేరియట్ బిల్డింగ్, అమరవీరుల స్థూపం అందరికీ లేస్తే కనిపిస్తుంది. ఎవరు వద్దనుకున్నా ఆగదు. ఎవరికైనా సరే అంత అక్కసు పనికిరాదు. జరుగుతున్న అభివృద్ధి అందరి కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. కేవలం రూ.642 కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయి, రూ.19,556 కోట్లు ఇప్పటికే కాంట్రాక్టర్లకు ఇచ్చాము. మిగతావి కూడా ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఇచ్చి ఇంకా పనులు

వేగవంతం చేయడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

అట్లానే దీని కొనసాగింపుగా ఆర్ అండ్ బిలో రెండే రెండు ఉన్నాయి. బలాలా గారు గుర్తు చేశారు ఆర్ అండ్ బి డిపార్టుమెంటు గురించి. బలాలగారి వలక్‌పేట నియోజకవర్గంలో ఐటీ టవర్ కోసం టిఎస్ఐఐసికి 10.18 ఎకరాలు గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశం ప్రకారం ఇవ్వడం జరిగిందని చిట్టీ పంపించారు, Thank you so much. తొందర్లోనే అక్కడ ఒక మంచి ఐటీ టవర్ రావాలని, అక్కడ ఉన్న పేద ప్రజలు, పేద విద్యార్థులకు దానితో లాభం జరగాలని మనస్ఫూర్తిగా నేను కోరుకుంటున్నాను.

శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో గోదావరి నది నుంచి ఇసుక తీసుకురావడం వలన, లారీలు తిరగడం వలన రోడ్లు చెడిపోతున్నాయి, బాగు చేయాలని అన్నారు. తప్పకుండా తొందర్లోనే అటువైపు దృష్టి సారించి ఎక్కడెక్కడ రోడ్లు చెడిపోయాయో పరిశీలిస్తాము. ఇప్పటికే మేము చాలావరకు రోడ్లు వేశాము. మంథని నియోజవకర్గంలో ఇప్పటికే వంద కోట్ల రూపాయలతో అక్కడ రోడ్లు బాగు చేశాము. మళ్లీ 20 కోట్ల 29 లక్షలతో రెన్యూవల్స్‌మీద 13 రోడ్లు కూడా టేకప్ చేశాము. ఎక్లాస్‌పూర్ టు కమ్మంపల్లి, ఓదేడు టు కమ్మంపల్లి ఈ రెండు రోడ్లు కూడా డ్యామేజ్ అయ్యాయి. వీటిని కూడా తొందర్లోనే రీస్టోర్ చేస్తామని చెప్పి తమరి ద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను.

రఘునందన్‌రావుగారు అడుగుతూ.. వారు కూడా అదే విషయం చెప్పారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు ఉంది, ఆ ప్రాజెక్టుకు లారీలు తిరుగుతున్నాయి, రోడ్లు చెడిపోతున్నాయని అన్నారు. ఇప్పటికే అక్కడ రోడ్లను బాగు చేశాము, రిన్యువల్స్‌లో రూ.12.40 కోట్లు ఇప్పటికే ఇచ్చాము, రూ.5.87 కోట్ల రూపాయలతో వానిళ్ల దగ్గర అక్కడ కూడా ఒకటి మంజూరు చేశాము. అలానే అన్ని కూడా చేస్తున్నాము, ఇంకా ఏదైనా మిగిలి ఉంటే అని తప్పకుండా చేస్తాము, అక్కడ ఏ పార్టీ ఎమ్మెల్యే ఉన్నా సరే అక్కడి దుబ్బాక ప్రజలు మా ప్రజలే, తెలంగాణ ప్రజలే కాబట్టి ప్రజలకు ఇబ్బంది జరగకుండా అన్ని పనులు జరుగుతాయని చెప్పి తమరి ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

డబుల్ బెడ్ రూం హౌస్ పథకాన్ని కొనసాగిస్తాము. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం ఒక నోబుల్ కార్యక్రమం. చాలామంది ఏదో ఆషామాషీగా తీసుకుంటున్నారు కానీ, ముఖ్యమంత్రిగారు దీనిని ఆషామాషీగా అనుకోలేదు. ఒక పేదవాడు కూడా సౌకర్యవంతంగా సొంత ఇంట్లో ఉండి, ఆత్మగౌరవంతో జీవనం కొనసాగించాలని ఒక నోబుల్ కాజ్, ఉదాత్తమైన ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే ఇది.

మొట్టమొదటగా ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమం తీసుకునేటప్పుడు 2,92,000 ఇండ్లు మంజూరు చేసుకున్నాము, దాదాపు రూ.19,000 కోట్ల బడ్జెట్‌తో. దాంట్లో 2,38,000 లక్షల ఇండ్లు మొదలయ్యాయి. ఈ ఇండ్లలో దాదాపు 1,38,000 ఇండ్లు ఇప్పటికే పూర్తి అయ్యాయి. ఇంకా 45,000 ఇండ్లు 90 శాతం పూర్తయ్యాయి, ఇంకా 35,000 ఇండ్లు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి, అట్లా జరుగుతున్నది. అయితే ఈ ఇండ్లలో ఒక యూనిట్ కాస్ట్ రూ.5,04,000 రూరల్‌లో, మునిసిపాలిటీలో రూ.5,30,000, జిహెచ్ఎంసీ లిమిట్లు ఉండి ఐ టవర్స్ పెట్టుకోవాలి కాబట్టి రూ.5,70,000 నుంచి రూ.5,90,000 ఆ రకంగా ఇండ్ల కాస్ట్ నిర్ణయించబడి కడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఇప్పుడు కట్టిస్తున్న ఒక్కడబుల్ బెడ్ రూం ఇళ్లు ఇంతకు ముందు ప్రభుత్వాలు తీసుకున్న ఇళ్ల కంటే నాలుగింతలు ఎక్కువ, 560 Sft. ఒక్క ఇళ్లు, ఇంతకు ముందు 150 Sft. ఉండేది, నాలుగింతలు ఎక్కువ. నా ఉద్దేశమేమిటంటే ఇది ఆషామాషీది కాదు, చాలా పెద్ద స్కీమ్. చాలా బరువుతో కూడినటువంటి స్కీమ్. అయినా సరే పేదలకు కోసం భరిద్దాము, చేద్దామని ముఖ్యమంత్రిగారు ముందుకుపోతున్నారు.

అయితే ఇంకా దీంట్లో ఎక్కువ డీటైల్స్‌కు పోను.. దీంట్లో ఒక ఫైండింగ్ ఏమిటంటే, మొత్తం ఈ ఇండ్ల స్కీమ్ బలహీన

آپ نے دیکھا ہے کہ اس کی پوری تفصیلات آ چکی ہیں۔ Overall یہ ہے۔ ہر اسمبلی حلقہ میں دو ہزار افراد کو مستفید ہونے کا موقع دیا جائے گا۔ اس کے سارے modalities بھی آ گئیں گے۔ ہم اس کو جلدی شروع کریں گے۔

వర్గాల ఇండ్ల పథకం 1983లో గౌరవ స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు ఉన్నప్పటి నుంచి మొదలైంది. అప్పటి నుంచి వివిధ రకాలుగా రూ.6,000 నుంచి మొదలై 6,000, 12,000, 70,000 ఇట్లా రకరకాలుగా వస్తున్నది. 1983 నుంచి 2023 వరకు ఈ 40 సంవత్సరాల కాలంలో బలహీన వర్గాల ఇండ్ల కోసం ఖర్చు పెట్టింది 10,500 కోట్ల రూపాయలు. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న 2 BHK మీద మన ప్రభుత్వం ఖర్చుపెట్టింది రూ.11,639 కోట్లు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వనులు)

అన్ని ప్రభుత్వాలు, అందరు ముఖ్యమంత్రులు అన్ని సంవత్సరాలుగా చేసిన ఖర్చు రూ.10,500 కోట్లు అయితే, ఒకే ఒక ముఖ్యమంత్రి, ఒకే ఒక ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలలో గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు ఖర్చు పెట్టింది రూ.11,640 కోట్లు. ఇది ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు చేస్తున్న పనికి నిదర్శనమని నేను భావిస్తున్నాను. అట్లాగే దీంట్లో ఇంకొక గమ్మత్తు కూడా ఉంది. అదేంటంటే, మోదీ డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం పైసలు ఇస్తున్నారు, ముఖ్యమంత్రి కెసిఆర్ డైవర్ట్ చేస్తున్నారని చాలా మంది మాట్లాడుతున్నారు బయట, బిజెపి వాళ్లే. మోదీ ఇండ్లు కట్టమని కెసిఆర్‌కు పైసల్ పంపిస్తే, కెసిఆర్ ఆ పైసలను వేరేదానికి వాడుతున్నాడని మాటలు మాట్లాడుతున్నారు. ఇక్కడ ఈ నిజాలు తెలియాలి I am on record now. నేను ఒక మంత్రిగా, హౌసింగ్ శాఖ మంత్రిగా బాధ్యతతో నేను ఈ మాటలు మాట్లాడుతున్నాను. ఈ మొత్తం నేను ఇప్పుడు చెప్పిన రూ.11,639.29 కోట్లు ఇప్పటికి ఖర్చు అయింది ఈ రోజుకి. రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.10,327.79 కోట్లు, అంటే 89 శాతం, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి మనకు ఇచ్చింది రూ.1,311 కోట్లు మాత్రమే. ఇంక ఆయన ఎక్కడికి పైసలు పంపించారు, ఎటు డైవర్ట్ చేస్తిమి? ఇంకా గమ్మత్తు చెప్పాలంటే, కేంద్రప్రభుత్వం ప్రై మినిస్టర్ ఆవాస్ యోజన అని ఒక కార్యక్రమం పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు కడితే రూ.72,000 ఇస్తారు, పట్టణ ప్రాంతాల్లో ఇళ్లు కడితే 72,000 చొప్పున కేంద్రం ఇవ్వాల్సింది నాలుగు, ఐదు వందల కోట్ల రూపాయలు. వాళ్లు ఇవ్వాల్సిన రూ.72,000 కూడా మనకు ఇవ్వడంలేదు. అన్ని రాష్ట్రాలకు ఒక యూనిట్‌కు రూ.72,000 ఇస్తున్నారు, అవి కూడా మనకు ఇవ్వడంలేదు. మళ్లీ వాళ్లు పంపిస్తున్న డబ్బులను మనం డైవర్ట్ చేస్తున్నామనే మాట మాట్లాడుతున్నారు. బాధ్యత ఉన్నవాళ్లే. రూరల్‌లో మనం ఖర్చు పెట్టిన దాంట్లో రూ.72,000 చొప్పున రూ.381 కోట్లు మనకు ఇవ్వాలి, వాళ్లు ఇచ్చింది రూ.190 కోట్లు. అర్బన్‌లో మనం నిర్మాణం చేపట్టిన ఇండ్లకు కేంద్రం ఒక్క యూనిట్ రూ.1,50,000 చొప్పున రూ. 2,390 కోట్లు ఇవ్వాల్సి ఉంటే, మనకు ఇచ్చింది రూ.1,120 కోట్లు, అంటే ఇవ్వాల్సిన దాంట్లో సగం కూడా ఇవ్వలేదు.

5.50 సా. ఇంకా వాళ్ల పైసలు మనమేదో డైవర్ట్ చేస్తున్నామనే మాట మాట్లాడుతున్నారు. దయచేసి మీద్వారా గౌరవ సభ్యులు మరియు రాష్ట్ర ప్రజలు గమనించాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు మనం కడుతున్న డబుల్ బెడ్రూం పథకానికి సంబంధించి కేంద్రప్రభుత్వమే మమ్మల్ని పిలిచి అవార్డులను ఇచ్చింది. కానీ మన రాష్ట్రంలోని బిజెపి పార్టీ నాయకులు మాత్రం మోడీ గారు పైసలు పంపిస్తే వాటిని ఇండ్ల నిర్మాణాల కోసం ఉపయోగించకుండా కేసీఆర్ గారు వేరేవైపు డైవర్ట్ చేస్తున్నారని అబద్ధాలు చెబుతున్నారు. మనకు ఇవ్వాల్సిన దాంట్లో సగం కూడా ఇవ్వలేదు. కానీ అవార్డులు మాత్రం ఇస్తున్నారు. అవార్డులు ఇవ్వడానికి లెక్కలు ఉంటాయి కాబట్టి తప్పనిసరై ఇస్తున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించి మన రాష్ట్రానికి అవార్డు వచ్చింది. 2018, 2019లో హడ్కో అవార్డు మన రాష్ట్రానికి వచ్చింది. హడ్కో అనే సంస్థ మనం చేపట్టిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాల కోసం రుణాలు ఇస్తున్నది. అలాంటి సంస్థనే మనం ఇండ్ల నిర్మాణాలు మంచిగా చేస్తున్నామని ఆ సంస్థ మనకు అవార్డులు ఇస్తున్నది. రుణం ఇచ్చిన సంస్థనే అవార్డు ఇవ్వడమంటే ఇది చాలా గొప్ప విషయం.

అలాగే మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అనే అర్బన్ అఫైర్స్ చూసేది ఉంటుంది. వాళ్లు 2022లో మన రాష్ట్రానికి the best scheme కింద తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలను చక్కగా నిర్మిస్తున్నారని అవార్డు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వారే మనకు డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాల గురించి 4 అవార్డులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నేను మా హౌసింగ్ స్కీములో పనిచేస్తున్న ఏజెన్సీస్‌కు, మా ఇంజనీర్లకు, మా అధికారులందరికీ నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే 2లక్షలా 30వేల ఇండ్లు అంటే ఇందులో హైదరాబాదులో లక్ష ఇండ్లు అంటే ఆల్‌మోస్టు హైదరాబాదులో ప్రైవేటు బిల్డర్లు ఎంతెత్తే ఏరియా కడుతున్నారో ఒక్క తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం అంత ఏరియా బిల్డింగులు కడుతున్నదంటే ఇది మామూలు విషయం కాదు. దీని వల్ల it is contributing to our GDP. మన దేశ జిడిపికి, రాష్ట్ర జిడిపికి, రాష్ట్ర తలసరి ఆదాయానికి ఇవ్వాళ డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం కాంట్రిబ్యూట్ చేస్తున్నదని సంతోషంగా తెలియజేస్తున్నాను. దీనివల్ల సిమెంటు ఫ్యాక్టరీలు, స్టీల్ ఫ్యాక్టరీలతోబాటు ఎంప్లాయ్‌మెంటు జనరేట్ అవుతున్నది. అందుకే మరొక్కసారి గౌరవ ముఖ్యమంత్రి గారికి నా పక్షాన, మా డిపార్టుమెంటు పక్షాన నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు డబుల్ బెడ్రూం పథకానికి సంబంధించి ఇంకొక వెసులుబాటు కూడా కల్పించారు. సొంత జాగా ఉన్నవారికి 3 లక్షల రూపాయలనిచ్చి వారు ఇండ్లు కట్టుకునే విధంగా అవకాశం కల్పించడానికి నిర్ణయం తీసుకున్నారు. అది కూడా ప్రతి నియోజకవర్గానికి 2వేల ఇండ్లకు తగ్గకుండా ఈ రాష్ట్రంలో 4లక్షల మంది లబ్ధిదారులకు తగ్గకుండా పేదవారికి 3 లక్షల రూపాయలు తగ్గకుండా సహాయం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారని చాలా సంతోషంగా ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కూడా తెలియజేస్తున్నారు. ఈ డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం కింద మనం మంజూరు చేసుకున్న 2లక్షలా 90వేల పథకం యధావిధిగా నడుస్తుంది, దానికి బ్రేకేం ఉండదు. అవి కాకుండా ఇంకొక 4 లక్షల ఇండ్లు సొంతంగా జాగ ఉన్నవారు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టుకుంటే వారికి 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. ఈ రకంగా మొత్తం ఆరున్నర, ఏడు లక్షల మంది పేదలకు కేసీఆర్ గారి ప్రభుత్వం పేదలు ఇండ్లు కట్టుకునేందుకు సహాయపడుతున్నందుకు, అది కూడా మా డిపార్టుమెంటు నుంచి కడుతున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నది.

[illegible] Overall [illegible] modalities [illegible]

ఇక లెజిస్లేచర్ పద్దుకు సంబంధించి ఇది సభాపతి గారి ఆధ్వర్యంలోనిది, ఈ సభ చాలా అర్థవంతంగా, ఫలప్రదంగా, క్వాలిటేటివ్‌గా కేవలం పని దినాలు ఎన్ని అని కాకుండా పని గంటలు ఎక్కువ చేసుకొని ప్రభుత్వ ఖర్చుని మనం ఆదా చేస్తూ, పని గంటలు ఎక్కువ చేస్తూ సమావేశాలు చాలా గొప్పగా జరుగుతున్నాయి. శాసనసభలో, శాసన పరిషత్తులో సమావేశాలు చాలా చక్కగా జరుగుతున్నాయి. అలాగే ఆర్థిక శాఖ మంత్రిగారి సహాయంతో ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంతకు ముందు లెజిస్లేటర్స్, ఎక్స్‌లెజిస్లేటర్స్ ట్రీట్‌మెంట్లకు సంబంధించి కేవలం లక్ష రూపాయలు మాత్రమే వచ్చేది. అవి సరిపోకవారు మళ్లీ ముఖ్యమంత్రి గారికి రిక్వెస్టు పంపేది. ఇప్పుడు ఆ పద్ధతి లేకుండా వాళ్ల ట్రీట్‌మెంటుకు ఎంత ఖర్చయితే అంత రీయింబర్స్‌మెంటు ఇచ్చే విధంగా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంకా భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి గారు మమ్మల్ని ఏం ఆదేశించారంటే రీయింబర్స్ చేయడమంటే ఇబ్బంది అవుతుందేమో, ఎందుకంటే చాలామంది పేద శాసనసభ్యులు కూడా ఉంటారు

కాబట్టి రీయింబర్స్‌మెంటు కాకుండా డైరెక్టుగా ఏ హాస్పటల్‌కి వెళ్లినా వారికి వెద్యం చేసే విధంగా చేసే కార్యక్రమం ఉంటే దానిని వెరిఫై చేయాలని ఆదేశించారు. నేను, ఆర్థిక శాఖ మంత్రి గారు కలిసి దానిమీద వర్కవుట్ చేస్తున్నాము. తొందరలోనే ఎక్స్ ఎమ్మెల్యేలకు, ప్రజెంట్ ఎమ్మెల్యేలకు రీయింబర్స్‌మెంటు కాకుండా నేరుగా ఏ హాస్పిటల్‌లోనైనా ట్రీట్‌మెంటు పొందే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేస్తున్నాను.

అలాగే మీ ఆధ్వర్యంలో మంచి మోడ్రన్ లైబ్రరీ తయారైంది కాబట్టి లైబ్రరీని కూడా మంచిగా ఉపయోగించుకోవచ్చని సభ్యులకు మనవిచేస్తున్నాను. అలాగే రీసెర్చ్ సెక్షన్‌కు సంబంధించి దానిని కూడా మోడ్రనైజ్ చేయడం వలన అది కూడా చాలా బాగున్నది. దానిని కూడా వాడుకోవాలని నేను సభ్యులకు మనవి చేస్తున్నాను. అలాగే ఈ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఈ శాసన వ్యవస్థకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మొదటి నుంచి కూడా ఉదారంగా బడ్జెట్‌ను మంజూరు చేస్తున్నారు. శాసన వ్యవస్థకు 2014-15లో 51 కోట్ల రూపాయల బడ్జెట్ ఉంటే 2023 24లో ఆర్థిక శాఖ మంత్రిగారి సహకారంతో ముఖ్యమంత్రిగారి దిశా నిర్దేశంలో 168 కోట్ల రూపాయలను ఈ బడ్జెట్‌లో శాసన వ్యవస్థకు కేటాయించడం జరిగింది. దీంట్లో ఎక్కువగా మన గౌరవ సభ్యుల మెడికల్ ఖర్చులకే ఉపయోగపడుతున్నాయి. మన సభ్యుల ఆరోగ్య విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంత ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నందుకు వారికి మనందరి పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇక రోడ్లు మరియు భవనాలు మరియు డబుల్ బెడ్రూం పథకానికి కలిపి 18 లక్షల 6వేల 6వందల కోట్ల రూపాయలు కేటాయించగా దీంట్లో నాన్‌ప్లాన్ కింద 4వేల 894, ప్లాన్ 13వేల 711 కాగా ఇందులో 8వేల 828 కోట్ల రూపాయలు రోడ్లకు పెట్టడం జరిగింది.

6.00 సా. ఇక్కడికి వస్తే ఈ మొత్తంలో 13,427 కోట్లు ఇండ్ల పథకానికి, దాంట్లో 1427 establishment and loan repaymentకి, రూ.12,000కోట్లు ఇండ్లు కట్టడానికి, ఇప్పటికే existingలో ఉన్న రెండు పడక గదులను కట్టుకోవడానికి, అలాగే నాలుగు లక్షల ఇండ్లకి మూడు లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయడానికి పెట్టడం జరిగింది. అన్ని విషయాలు అందరికీ సవివరంగా మనవి చేశాను. కాబట్టి, ఏమైనా కట్‌మోషన్స్ ఉంటే విత్‌డ్రా చేసుకొని Roads and Buildings including 2BHK,Revenue and Legislature. ఈ మూడు పద్దులను ఆమోదించాల్సిందిగా తమరిద్వారా గౌరవ సభ్యులను కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్) :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదారంగా 125 గజాలు ఉన్నవారికి జి.ఓ.నెం.58 కింద ఉచితంగా పట్టాలు ఇప్పిస్తామని గతంలో ప్రకటించడం జరిగింది. వాటికి జూన్ 2, 2014 డెడ్‌లైన్ పెట్టడం జరిగింది. అప్పుడు కోర్టు కేసులు ఉన్నాయని, కొన్ని భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆపారు. కానీ, ఇప్పుడు ఆ కోర్టు కేసులు క్లియర్ అయ్యాయి. అలా మిస్ అయినటువంటివి సూరారంలోని 107 సర్వే నెంబర్‌లో కొన్ని, గాజుల రామారం, రాజీవ్ గాంధీ నగర్ 79 సర్వే నెంబర్‌లో కొన్ని పట్టాలు ఇవ్వకుండా పెండింగ్‌పడ్డాయి. మళ్లీ జి.ఓ.నెం.59 కింద పట్టాలు ఇవ్వాలని చాలా స్పష్టంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కానీ, జి.ఓ.నెం.59 కింద 10శాతం రుసుము కట్టాల్సి వస్తుంది. అయినప్పటికీ, 2014 సంవత్సరం ధర కాకుండా లేటెస్ట్ ధర వేస్తున్నారు. అది కూడా వెంటనే చెల్లించాలని కలెక్టర్ కార్యాలయం నుండి గానీ, తహసిల్దార్ కార్యాలయం నుండి గానీ చాలా ప్రెజర్ వస్తుంది. ఇది డబ్బుల గురించి కాదు, ఇది ఎప్పుడో ఒకప్పుడు తెగిపోవాలి పెండింగ్‌లో పెట్టవద్దని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కాబట్టి, జి.ఓ.నెం.59 కింద ఇస్తే, వారు బ్యాంకు లోన్ తీసుకోవడానికి గానీ, వారి పిల్లలకు మళ్లీ ట్రాన్స్‌ఫర్ చేయడానికి, గిఫ్ట్ డీడ్ ఇవ్వడానికి పనికి వస్తుందని చాలామంది పేద ప్రజలు దీని గురించి ఎదురు చూస్తున్నారు. గౌరవ మంత్రి వర్యులకు కూడా ఈ సమస్య మీద అవగాహన ఉంది.

ఎందుకంటే, జిహెచ్ఎంసి ఎన్నికల్లో వారు మా ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. కాబట్టి, దీనిపై గౌరవ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి ఈ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేయాలి.

అదేవిధంగా, గాజుల రామారంలో సర్వే నెంబర్ 329, కుత్బుల్లాపూర్‌లోని సర్వే నెంబర్ 348కు సంబంధించిన కొన్ని రెవెన్యూ ఇష్యూస్, మరికొన్ని వక్ఫ్‌బోర్డ్‌కు సంబంధించిన సమస్యలు కూడా ఉన్నాయి, అదేవిధంగా శ్రీరాం నగర్‌కు సంబంధించి కొన్ని డిఫెన్స్‌కి సంబంధించిన సమస్యలున్నాయి. కాబట్టి, ఈ అంశాలపై ఉన్నతస్థాయి రెవెన్యూ అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లయితేనే ఈ సమస్యలకు పరిష్కారం వస్తుంది. డిఫెన్స్ వారితో చాలా సమస్య ఉంది. శ్రీరాంనగర్‌లో కొంతమంది ప్రజలు ఎప్పుడో ఇండ్లు నిర్మించుకొని అక్కడ నివాసముంటున్నారు. గతంలో కూడా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్ద ఒక సమావేశం ఏర్పాటు చేశారు. కానీ, అప్పుడు ఈ సమస్యలు పరిష్కారం కాకుండా అలాగే పెండింగ్‌లో ఉన్నాయి. వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన కాలనీలు చాలా వచ్చాయి. వాటిపై ఒక గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. కానీ, అందులో క్లారిటీ లేదు, సర్వే నెంబర్స్ లేవు. దానిమూలానా వీటిని ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో పెట్టడం జరిగింది. కాబట్టి, ఈ రెండు, మూడు అంశాలపట్ల గౌరవ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి ఉన్నత స్థాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారమయ్యేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించిన విఆర్ఏల సమస్య అధ్యక్షా. వారందరు ఎమ్మెల్యేలను కలిసి దరఖాస్తులు పెట్టుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించినటువంటి పేస్కేల్ జి.ఓ.ని అమలు చేయాలని కోరుతూ, వారి వారసులకు ఉద్యోగాలతోపాటు, అర్హత కలిగినవారికి పదోన్నతులు మరియు ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని విఆర్ఏలు కోరుతున్నారు. వీరి సమస్య పట్ల గౌరవ మంత్రివర్యులు సానుకూలంగా ఆలోచన చేసి ఆదేశాలు జారీచేసే విధంగా ఈ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ వివేక్ నంద్ గారు వారి నియోజకవర్గంలోని ఈ జి.ఓ.నెం.58 మరియు 59 కింద భూముల క్రమబద్ధీకరణ గురించి అడిగారు. కలెక్టర్‌కి ఆదేశాలిచ్చి తప్పకుండా వెంటనే వాటిపై ఎగ్జామిన్ చేపిస్తాము. అదేవిధంగా గాజుల రామారంలో సర్వే నెంబర్ 329, కుత్బుల్లాపూర్‌లోని సర్వే నెంబర్ 348 గురించి అడిగారు. వాటిపై కూడా వెంటనే ఎంక్వైరీ చేపించి అక్కడ ఉండే ప్రజలకు తగు న్యాయం చేసేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి నివేదిక సమర్పిస్తాము. అలాగే విఆర్ఏల గురించి వారు ప్రస్తావించారు. ఈ అంశం గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉన్నది. కాబట్టి, వారు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారమయ్యేవిధంగా చర్యలు తీసుకుంటాం.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్(నిజామాబాద్–రూరల్):- అధ్యక్షా, రోడ్లు, భవనాల శాఖ ద్వారా రోడ్లు వేసేందుకు దాదాపు రూ.21,000కోట్లు మంజూరు చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు రోడ్లు, భవనాల శాఖా మాత్యుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్‌టిసికి ఎలాంటి నష్టం కలగకుండా, మెకానికల్ ట్రబుల్ కాకుండా రోడ్లమీద ఆర్‌టిసి వాహనాలు సాఫీగా నడుస్తున్నాయి, చాలా సంతోషం దానివల్ల మాకు నష్టం కూడా రావడం లేదు. కానీ ఒక విషయం ఏమిటంటే, ముఖ్యంగా మా ప్రాంతంలో నిజామాబాద్ గానీ, మరికొన్ని జిల్లాల్లో పంచాయతీ రోడ్లు గానీ, ఆర్ అండ్ బి రోడ్లను గానీ వేల కోట్లు వెచ్చించి కొత్త రోడ్లు వేయడం గానీ, ఉన్న రోడ్లను రెన్యువల్ చేయడం గానీ జరుగుతోంది. ఆయా రహదారుల్లో కొంతమంది ట్రాక్టర్లతో Cage wheels పెట్టుకొని నడిపిస్తుంటే, ఒకే సంవత్సరంలో రోడ్లు చెడిపోతున్నాయి. కొంతమంది నిర్లక్ష్యం వల్ల ఆయా రోడ్లపై వెచ్చించిన వేలాది కోట్ల ప్రభుత్వ ధనం వృథా అవుతుంది. దానివల్ల, ప్రభుత్వం ఎన్నికోట్లు వెచ్చించి రోడ్లను బాగు

చేసుకున్నా, ఈ రోడ్లు చూడండి, ఈ రోడ్లు చూడండి అని ఇతరులకు ప్రభుత్వాన్ని విమర్శించే అవకాశం దొరుకుతుంది. ఈ రోడ్లమీద Cage wheels తిరిగితే రూ.10,000/- జరిమానా అని సెన్సే బోర్డులు కూడా పెడుతున్నాం. ఇన్ని పెట్టినా కంట్రోల్ కావడం లేదు. కాబట్టి, కేజ్ వీల్స్ తయారు చేసేటువంటి సంస్థ వాళ్లకు గానీ, లేదు టెర్లు వేసుకున్న తరువాతనే రెత్తు దున్నుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. కాబట్టి, దీనిపై ప్రభుత్వం ఒక మంచి పాలసీ తీసుకువచ్చి Cage wheels రోడ్లమీదకు రాకుండా చేస్తే బాగుంటుంది. దానివల్ల ప్రభుత్వానికి లాభం, మంచిపేరు వస్తుంది. ఎందుకంటే, ఫారెస్ట్ ఏరియాలో పదేండ్లకింద వేసిన కొత్తరోడ్లు కూడా ఇంకా అద్దంలాగా కనిపిస్తున్నాయి. కాబట్టి, దీనిపై ప్రభుత్వం తీవ్రమైన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ గారికి రోడ్లమీద ఉన్న కన్సర్నికినా హృదయపూర్వక ధన్యవాదాలు. అందరికీ కూడా నిజంగా ఇదొక ఛాలెంజింగ్ సమస్యే ఉంది. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు పెట్టి రోడ్లు వేయడం జరుగుతుంది. అవగాహనా లోపం వల్ల రోడ్లకు నష్టం జరుగుతుంది. జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులతో మరియు మా డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి కోఆర్డినేట్ చేసుకొని Cage wheels రోడ్ల మీదకు రాకుండా కృషి చేస్తాం. అలాగే, ఇంకో పక్కన గౌరవ శాసనసభ్యులందరికీ మనవి చేస్తున్నాను. వారు, తమ తమ నియోజకవర్గాల్లో ఉన్నటువంటి రెవెన్యూ, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్ ఈ మూడు డిపార్ట్‌మెంట్స్‌తో సమన్వయం చేసుకొని శ్రద్ధ తీసుకుంటే ఖచ్చితంగా ఇది కట్టడి అవుతుంది. ఇంకా రాష్ట్రస్థాయిలో కూడా ప్రభుత్వ పరంగా ఏమి చేద్దాం, ఎలా చేద్దామని ఆలోచన చేద్దాం. తప్పకుండా మన రోడ్లను మనందరం కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంటుంది. కాబట్టి, బాజిరెడ్డి గారి సూచనలను నేను అంగీకరిస్తూనే తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత(ఆలేరు) :- అధ్యక్షా, ఇందాక గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా మా నియోజకవర్గంలో ఉన్న రోడ్లపై 20 మెట్రిక్ టన్నులు తీసుకువెళ్లాల్సిన క్రషర్స్, 60 టన్నులు తీసుకుపోవడం వల్ల వేసిన రోడ్లు వేసినట్లుగానే ఆరు మాసాల్లోనే పాడైపోతున్నాయి. అనేకసార్లు మా జిల్లా అధికారులతో ఈ విషయం మీద మాట్లాడి నియంత్రణ చేయాల్సిందిగా కోరడం జరిగింది. అయినప్పటికీ, ఆ వాహనాలు అదేఅధిక బరువుతో రోడ్లపై వెళ్తున్నాయి. కాబట్టి, వాటిని నియంత్రించగలిగితే రోడ్లను కాపాడుకునే అవకాశం ఉంటుంది. దానికి తగ్గట్లుగా చర్యలు చేపట్టాల్సిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్ ఇక్కడికి ఇంక ముగిస్తే మంచిది. ఇంకా మూడు డిమాండ్లు మీద మాట్లాడేది ఉంది..

శ్రీ ఈటల రాజేందర్(హుజూర్‌నగర్) :- స్పీకర్ సార్, వివేకానంద గారు లేవనెత్తిన అంశం ఏదైతే ఉందో అది వారి ఒక్క నియోజకవర్గానికి సంబంధించిందే కాకుండా అనేక నియోజకవర్గాలలో కూడా ఇప్పటి ధర పే చేయమని ఒత్తిడి చేస్తున్నారో దానివల్ల ఇబ్బందులు వచ్చేటువంటి ఆస్కారం ఉంది. 20 ఏళ్ళ క్రితం ఆక్రమించుకున్న వారికి ఇప్పటి రేటు అంటే కష్టమయ్యే అవకాశం ఉంది కాబట్టి మొత్తం తెలంగాణలో ఎక్కడైతే ఈ సమస్య ఉందో దాన్ని పరిష్కరించాలి.

రెండవది.. 1,30,000 పై చిలుకు ఇళ్ళు కట్టామని చెప్పారు, దీనికొరకు ఒక కార్యక్రమం చేపట్టి ఎప్పటిలోగా పంచుతారో చెప్పాలి. ఎందుకంటే తలుపులు, కిటికీలు పీక్క పోతున్నారు, అక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, కట్టినటువంటి ఇళ్ళను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు., ఇది రెండవది. ఆనాడు పెద్దఎత్తున పెట్టుబడిపెట్టి గృహకల్ప పేరిట కట్టినటువంటి ఇళ్ళన్నీ.. ముఖ్యమంత్రిగారు గతంలో చాలాసార్లు వీటిని ఉద్యోగులకే ఇవ్వాలనే ఆలోచన కూడా చేశారు. ఇంతపెద్ద అస్సెట్ ఎక్కడో ఒక దగ్గర ఉపయోగపడాలి కాబట్టి దానిమీద కూడా చర్య తీసుకోవాలని

కోరుతున్నాను. సరే ఇది చిన్న విషయం అని మీరు కొట్టేస్తున్నారు కానీ .. ధరణిలో ఏ సమస్యలు అయితే ఉన్నాయో 22-ఎ లేకపోతే, ఒకరి పేరిట ఇంకొకరికి వచ్చిందా అనేది ఒకపాయింట్ పెట్టండి. దానివల్ల ఏమవుతుందంటే వారిపై భూమి రిజిస్టరై లేదు కాబట్టి చనిపోతే వారికి డబ్బులు రావడం లేదు, వారికి రైతుబంధు వచ్చే ఆస్కారం లేదు. అనేక రకాల ఇబ్బందులై చాలా మంది కోర్టుకు వెళ్ళే స్థోమత లేక. .. ఇష్యూ ఇక్కడ ఎవరు ప్రస్తావించారనేది ఇంపార్టెంటు కాదు కానీ ధరణి వల్ల వచ్చిన సమస్యలకి తొందరగా పరిష్కారం చేసే ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమరిద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.భాస్కర్ రావు(నల్గొండ) :- అధ్యక్షా, నాగార్జునసాగర్ క్రింద భూమిని తీసుకుని నాలుగవ తరగతి ఉద్యోగులకు క్వార్టర్లను నిర్మించడం జరిగింది. వాళ్ళు 58,59 జి.ఒ అమలు చేసుకున్నారు. నాగార్జున సాగర్‌లో ఇచ్చినట్టే వూ మిర్యాలగూడలో ఉన్న వారికి జి.ఒ నెం.58,59 అమలు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రమావత్ రవీంద్రకుమార్(దేవరకొండ) :- అధ్యక్షా, దేవరకొండ నియోజకవర్గంలోని చెన్నంపేట మండలం కంబాలపల్లి, పాగిళ్ళ గ్రామాల పరిసరాలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేసినపుడు .. పునరావాస గ్రామాలవి. కంబాలపల్లిలో ఫారెస్టు పట్టాభూములకు సంబంధించి సమస్య ఉండటం వల్ల 1700 ఎకరాలు, పాగిళ్ళలో కూడా ఒక 1200 ఎకరాలు రైతులకు సంబంధించిన భూములు పి.ఒ.పిలో వేశారు. ఎన్నిరోజుల నుంచి ప్రయత్నం చేస్తున్నా అది ఓపెన్ కావడం లేదు. వారికి రైతుబంధు కూడా రావడం లేదు. ఇది చాలా పెద్ద సమస్య, చాలా సార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయాము., కానీ సమస్య పరిష్కారం కావడంలేదు. కాబట్టి దయచేసి సంబంధిత అధికారులకు చెప్పి ఆ సమస్యను పరిష్కరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, మా నియోజకవర్గానికి సంబంధించి గుంజపడుగును కొత్త మండల కేంద్రంగా, కాటారంని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని చాలా సార్లు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అవి తప్పకుండా మంజూరు చేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, ఈటెల రాజేందర్‌గారు మాట్లాడుతూ, వివేక్‌గారు ప్రస్తావించిన రేట్ల విషయం గురించి మాట్లాడారు. తప్పకుండా ప్రభుత్వం దానిపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది. అంటే మరీ 20 ఏళ్ళ క్రితం రేటు ఉండదు, మరీ ఇప్పటి రేటు ఉండదు., న్యాయమైన ఒక రేటు నిర్ణయం చేసి ముందుకుపోతాము. ఇళ్ళ విషయంలో దాదాపు 1,35,000 ఇండ్లు పూర్తయ్యాయి. అందులో ఇప్పటికే 40 వేల ఇండ్లు హ్యాండోవర్ చేశాము. ఈ మధ్యనే మేము కలెక్టర్ల కాన్ఫరెన్సు పెట్టి నేనే అందరినీ మానిటర్ చేస్తున్నాను. తొందరగా ఇండ్లు హ్యాండోవరు చేసే కార్యక్రమంలో ఉన్నాము. ధరణి విషయంలో నేనదేది ఒకటే, మళ్ళీ మొదటికి పోతున్నాము.. అదంతా వద్దు కానీ ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో తప్పకుండా మీరు చెప్పినవన్నీ కూడా గత రెండు నెలల నుంచి పరిష్కారం అవుతున్నాయి. ఇది సాఫ్ట్‌వేర్ ఇస్యూస్ కాబట్టి అన్నీ ఒక్కరోజులో అవ్వడం లేదు. ప్రొహిబిటరీ విషయంలో గ్రామాల వారీగా నెలరోజులు డైమేట్టి అన్నీ క్లియరు చేశాము. మెల్లమెల్లగా అన్నీ కూడా క్లియర్ అవుతున్నాయి. ఇంకా ఏమన్నా ఇబ్బందులు ఉన్నా వాటిని తొందరలోనే క్లియరు చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఈ ధరణి గొప్పతనం ఏంటంటే, ఒక్కసారి ఇందులోని ఇబ్బందులన్నీ తొలగిపోయాయంటే రైతులకు చాలా భరోసా ఉంటుంది. ఎవ్వరి దగ్గరకి తిరిగే అవసరం లేకుండా, ఈ ప్రాపర్టీ నాది, నేను దీన్ని ఏమైనా చేసుకోవచ్చనే గుండె ధైర్యాన్ని ఈరోజు ముఖ్యమంత్రిగారు ధరణి ద్వారా ఇచ్చారని నేను చెప్పగలను. రెవెన్యూ ఇష్యూలు ఒక భాగం. సాఫ్ట్‌వేర్ ఇష్యూలు ఒక భాగం. రెవెన్యూ ఇష్యూలు నడుస్తూనే ఉంటాయి. దీన్ని పరిష్కరించుకోవాల్సిందే. సాఫ్ట్‌వేర్ విషయంలో యాక్టివేట్ అవుతున్నాము, ఇప్పటికే 95-96 శాతం అయిపోయాము.

శ్రీధర్‌బాబుగారు అప్పుడు లేరు. దాదాపు 13 లక్షల గ్రీవెన్సులు వస్తే, 12 లక్షల గ్రీవెన్సులు క్లియరు చేశాము. ఇంకొక లక్ష ఉన్నాయి, అవి కూడా తొందరలోనే క్లియరు చేస్తాము. ఇప్పటికే ఎవరైతే 24 లక్షల లావాదేవీలు చేసుకున్నారో, ఎవరైతే 60 లక్షల పాసు బుక్కులు పొంది ఉన్నారో వాళ్ళందరికీ కూడా ధరణి ఒక దేవుడు ఇచ్చిన వరం లాంటిది. ధరణి అనేది ఒక గొప్ప భద్రతతో కూడి వున్నది. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు వస్తే వాటిని కూడా పరిష్కరిస్తామని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే భాస్కర్‌రావు గారు ప్రాజెక్టు ఏరియాలో 58,59 జి.ఒ అమలుచేయాలని అడిగారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి తప్పకుండా పరిశీలిస్తాము. రవీందర్‌నాయక్‌గారు దేవరకొండలో, కంభాలపల్లిలో పి.ఒ.టి ఇస్యూలు ఉన్నాయని అడిగారు, తప్పకుండా సంబంధిత కలెక్టరుగారికి ఆదేశాలు ఇస్తాము. మా అధికారులకు కూడా ఆ రిపోర్టులు తెప్పించుకోమని అదేశాలు ఇస్తాము. శ్రీధర్‌బాబుగారు కుంజపడుగు మండలం కావాలని, కాటారం రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నారు, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రపోజల్ ఉంటే ముఖ్యమంత్రిగారికి తమరి కోరికను తెలియజేస్తాను, థ్యాంక్యూ. అయితే నేను అన్నీ క్లారిఫికేషన్లు ఇచ్చాను కాబట్టి, మరొక్కసారి గౌరవ సభ్యులందరినీ ఈ మూడు పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker :- I request the Minister for Scheduled Castes Development and Minorities Welfare to give reply to Demand for grants Social Welfare and also the Demand Minorities Welfare.

శ్రీ కొప్పుల ఈశ్వర్(ధర్మపురి) :- అధ్యక్షా, ఈరోజు ఎస్.సి డెవలప్‌మెంట్ పద్దు పైన గౌరవ శాసన సభ్యులు సర్వశ్రీ రసమయి బాలకిషన్, శ్రీధర్‌బాబు, రఘునందన్‌రావు, నన్నపనేని నరేందర్, అక్బరుద్దీన్ ఒవైసీ, శంకర్‌నాయక్, డాక్టర్ ఆనంద్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గార్లు చర్చలో పాల్గొని పలు విషయాలు ప్రస్తావించి ప్రభుత్వానికి అనేక సూచనలు సలహాలు కొన్ని విమర్శలు కూడా చేయడం జరిగింది. తప్పకుండా వారు చేసినటువంటి సూచనలు ఇచ్చిన సలహాలతో పాటూ చేసిన విమర్శలను సద్విమర్శలుగా తీసుకుని ముందుకుపోదామని తెలియజేస్తున్నాను.

6.20 సా. సిఎం కేసీఆర్‌గారి మార్గ నిర్దేశకత్వంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ఏదైతే ఉందో అది కచ్చితంగా జనరంజకంగా ఉందని చెప్పవచ్చు. ఇది ప్రజల ఆశలను, ఆశయాలను ప్రతిబింబించే విధంగా కేసీఆర్‌గారి ఆలోచనలు, వారి దూరదృష్టి, పక్కా ప్రణాళిక మరియు వ్యూహ రచన ద్వారా వారికి ఉన్నటువంటి అపారమైన అనుభవం ద్వారా ఒక క్రమశిక్షణతో కూడిన పాలనాదక్షత ఇవి అన్నీ కూడా ఈ బడ్జెట్‌లో మనకు కనబడుతుంటాయి. సంక్షేమం మరియు అభివృద్ధి విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్‌మోడల్. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సహాయసహకారాలు అందించకపోయినప్పటికీ 9 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతున్నది అనడంలో ఎటువంటి సందేహం అవసరం లేదు.

అవినీతి రహితంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ, శాంతి భద్రతలు కాపాడుతూ, కుల మతాలకు అతీతంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నటువంటి తరుణంలో, కేంద్ర ప్రభుత్వం ఒక వైపు రాష్ట్రానికి రావలసిన నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెడతున్న తరుణంలో కూడా ఇంత అభివృద్ధిని సాధించుకోవడం అనేది మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క గొప్పతనం. ఈ సందర్భంగా ఇంత మంచి పరిపాలన అందిస్తున్నప్పటికీ, అన్ని వర్గాలకు మేలు చేస్తున్నప్పటికీ, ఇక్కడేదో జరగరానిది జరుగుతున్నట్లు అనేకరకమైన విమర్శలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. మతాల పేరిట, కులాల పేరిట ఈ రాష్ట్రంలో ఒక విచ్ఛిన్నకరమైన ధోరణిలో విమర్శలు చేయడం జరుగుతున్నది. ఇది చాలా దురదృష్టకరమని ఈ సందర్భంగా మనవి చేస్తూ, ముఖ్యంగా ఈ 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఎస్సీలకు సంబంధించిన అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వాలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ అవి కేవలం

మాటలుగా మాత్రమే మిగిలిపోయినయి తప్ప, ఎస్సీలైన పేద వర్గాలకు ఎటువంటి మార్పు కలగలేదు. వారి జీవితాల్లో ఆర్థికమైన పరిపుష్టిసాధించలేకపోయారని ఈ సందర్భంగా మనం తెలుసుకోవచ్చు.

వా ప్రభుత్వం ఎస్సీల సంక్షేమం కోసం అంకితభావంతో, చిత్తశుద్ధితో పని చేస్తోందని చెప్పవచ్చు. అదే విధంగా పరిపాలకులకు, కేసీఆర్‌గారి లాంటి నాయకులకు ప్రజల పైన, ప్రాంతం పైన, అభివృద్ధి పైన శ్రద్ధ ఉన్నట్లయితే ఎంత కఠినమైన సమస్యకైనా ఒక పరిష్కారం చూపిస్తూ, ముందుకు నడిపించవచ్చని గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన అభివృద్ధిని చూసి మనం తెలుసుకోవచ్చు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మనం ఈరోజు వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో అత్యంత పేదరికాన్ని అనుభవిస్తున్న వర్గం ఏది అనంటే ఎవరిని అడిగినా, ఎక్కడ చూసినా, ఏ గ్రామానికి వెళ్లినా ఎస్సీలైనటువంటి ప్రజలే నిరుపేదలు, కడుపేదలు అని ఏ నివేదిక అయినా చెబుతుంది. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎస్సీల అభివృద్ధి కొరకు గొప్ప ప్రయత్నం చేశారు. అంతకు ముందు ఉన్న పరిస్థితి చూసినట్లయితే కేవలం కొన్ని పథకాలు ఇచ్చి, వారికి ఒక 20 శాతం సబ్సిడీ ఇచ్చి ఆ స్కీంకి బ్యాంక్ లింక్ ఉండడం వల్ల ఎవరికీ కూడా ఉపయోగకరంగా లేనటువంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ 20 పర్సెంట్ సబ్సిడీ ఏదైతే ఉందో, దానిని కొన్ని స్కీంలకు 60 శాతం, మరికొన్ని పథకాలకు 70 శాతం, ఆఖరికి కొన్ని స్కీంలకు 90 శాతం సబ్సిడీలు ఇచ్చిన సందర్భాలున్నాయి. అయినప్పటికీ ఈ బ్యాంకుతో లింకు ఉండడం వల్ల , వాళ్లకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేకపోవడం వల్ల, బ్యాంకు షూరిటీ ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకం కూడా నూటికి నూరు శాతం సక్సెస్ కావడంలో విఫలమయింది. అందుకే దళితులైన ఎస్సీ వర్గాలకు గత ప్రభుత్వాల కాలంలో న్యాయం జరగలేదని చెప్పవచ్చు.

అందుకే ఈ దళితబంధు పథకాన్ని ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఆలోచించడం కూడా అందులో భాగమే. తెలంగాణ రాష్ట్రసాధన కొరకు ఉద్యమం జరుగుతున్న సందర్భంలో ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఏ విధమైన సమస్యలున్నాయి, వాటిని ఏ విధంగా అధిగమించవచ్చు, వారి కోసం ఏ రకమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి అనేటటువంటి విషయాలను ఆనాడే చర్చించిన మన ముఖ్యమంత్రిగారు గతంలోనే వారు సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అక్కడ ఉన్న దళితుల కొరకు ఒక మంచి కార్యక్రమం తీసుకుని, వారికి న్యాయం చేయాలి అనే ఉద్దేశంతో ఆనాడే దళిత చైతన్య జ్యోతి అనే కార్యక్రమం తీసుకుని, ఆనాడే ఈ ప్రయత్నానికి నాందీ పలికారని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాబట్టి తెలంగాణ రాష్ట్రం సాధించి, తనే ముఖ్యమంత్రి అయి, ఈ రాష్ట్రంలో ఉన్న దళితుల కోసం ఆనాడు దళిత చైతన్య జ్యోతిలో ఏ విధమైన పరిణామాలు తీసుకువచ్చారో, ఆ విధంగానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళితుల ఉద్ధరణ కోసం, వారిని ఆదుకోవడం కోసం, వారి పేదరికాన్ని నిర్మూలించడం కోసం ఈ దళితబంధు కార్యక్రమాన్ని గొప్పగా ఆలోచించి తీసుకురావడం జరిగింది. తరతరాలుగా అంటరానితనాన్ని అనుభవిస్తూ, ఆర్థికంగా చితికిపోయి, ఆసిపాస్తులు లేకకేవలం రోజు కూలి పై ఆధారపడి బతికే లక్షలాది మంది నిరుపేదలైన ఎస్సీ వర్గాలను ఆదుకోవడం కోసమే ఈ దళితబంధు పథకాన్ని తీసుకురావడం జరిగింది.

ప్రతి ఒక్కరికీ మేలు చేయాలన్నదే వారి యొక్క ఉద్దేశం. అందుకే ఇంత మంచి ఆలోచన చేశారు. దేశంలో ఎన్నో రాష్ట్రాలు ఉన్నప్పటికీ, కేంద్రంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చి,వెళ్లినప్పటికీ ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రికి, ఏ ప్రధానమంత్రికి రానటువంటి ఒక గొప్ప ఆలోచన ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రిగారికి రావడం గర్వకారణం అని, ఎస్సీ వర్గాలకు ఎంతో ప్రయోజనకరం అని ఈ సందర్భంగా మనవి చేస్తా ఉన్నాను. దేశ చరిత్రలో

ఇటువంటి పథకాన్ని ఇదివరకు ఎవరూ కూడా అమలు చేసి ఉండరని కూడా నేను తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే ఒక కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎటువంటి షూరిటీ లేకుండా, బ్యాంకు లింకు లేకుండా తిరిగి చెల్లించకుండా, ఆ కుటుంబం పూర్తి స్థాయిలో బాగుపడే విధంగా ఈ పథకం రూపొందించబడిన దళితబంధు కార్యక్రమం ఈరోజు ప్రారంభమైంది. ఏదైనా కారణంతో దళితబంధు స్కీంను తీసుకున్న సభ్యులు నష్టపోయినట్లయితే, వారిని ఆర్థికంగా తిరిగి నిలబెట్టడం కోసం ఈ పథకంలో ఒక మంచి ఆలోచన చేయడం జరిగింది. అదే దళిత రక్షణ నిధి. ప్రభుత్వం ఇస్తున్న పది లక్షల రూపాయలలో సభ్యుడి యొక్క కాంట్రిబ్యూషన్ పదివేల రూపాయలైతే, ప్రభుత్వం దానికి మరొక పదివేల రూపాయలు కలిపి ఈ దళిత రక్షణ నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. దీనితో వారికి ఒక ధైర్యాన్ని కలిగించే విధంగా, అంటే ఎట్టి పరిస్థితుల్లో నేను ఈ ప్రయత్నంలో ఫెయిల్‌కాను అనే ఒక భరోసా ఆ లబ్ధిదారుడికి కలిగే విధంగా ఈ దళిత రక్షణ నిధి ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా ఈ దళితబంధు కార్యక్రమం ద్వారా పేదలు ఎన్నో ఆలోచనలు, ఆశయాలు ఉన్నప్పటికీ, ఏమీ చేయలేని స్థితిలో ఉండి, ఆర్థికంగా ఎదుగుదల లేనటువంటి వారికి ఈరోజు అనేక కార్యక్రమాలు ఏర్పాటుచేసుకోవడం జరుగుతా ఉంది.

6.30 సా. మిని డెయిరీలు కావచ్చు, గొర్రెలు, మేకల పెంపకం కావచ్చు, సెంట్రింగ్ యూనిట్స్ కావచ్చు, అదేవిధంగా టెంట్ హౌజ్‌లు, ఫొటో స్టూడియోలు కావచ్చు, సరుకులను రవాణ చేసే ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్స్ కావచ్చు, హార్వెస్టర్లు, జెసిబిలు, డిసిఎంలు, కార్లు కావచ్చు ఇవన్నీ కూడా ఎన్నడూ చూసి ఎరుగనటువంటి వర్గాలు. ఈరోజు ఈ కార్యక్రమాలు వివిధ జిల్లాల్లో పంపిణీ జరుగుతున్న సందర్భంలో వారి యొక్క కళ్లల్లో వెలుగు చూస్తున్నాం. వారియొక్క గుండెల్లో ఆనందాన్ని చూస్తున్నాం. ఆరోజు పంపిణీ చేస్తున్న సందర్భంలో లబ్ధిదారుడు పక్కకు నిలబడి నేను ఈ హార్వెస్టర్‌కి ఓనర్‌ను, నేను ఈ ట్రాక్టర్‌కు ఓనర్‌ను ఇప్పటి వరకు ఒక హార్వెస్టర్‌కో, ఒక ట్రాక్టర్‌కో డ్రైవర్‌గా ఉన్న సామాన్య వ్యక్తి ఈరోజు దళితబంధు కార్యక్రమం ద్వారా ఒక ఓనర్‌గా చేయగలిగిన ఒక మంచి కార్యక్రమం ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో మనం అమలు చేసుకోవడం జరుగుతోంది. ఈ దళితబంధు కార్యక్రమంపైన దేశం మొత్తం ఆలోచించే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే, దేశంలో అనేకమంది దళితులున్నారు. వారి యొక్క ఆలోచనలను రేకెత్తించే విధంగా ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచించే విధంగా ఈ కార్యక్రమం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న దళితబంధు అనే ఒక మంచి కార్యక్రమాన్ని మా రాష్ట్రంలో ఎందుకు అమలు చేయరని ప్రశ్నించే పరిస్థితి ఈరోజు దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఆలోచన జరుగుతోంది.

గౌరవ ముఖ్యమంత్రి గారు సాచ్యురేషన్ పద్ధతిలో ఒక ఎక్స్‌పెరిమెంటల్ ప్రోగ్రామ్ క్రింద మొదట హుజూరాబాద్‌లో తీసుకొని అక్కడున్న మొత్తం కుటుంబాలకు ఈ దళితబంధు కార్యక్రమాన్ని అమలు చేసే విధంగా ప్రారంభించడం జరిగింది. అలాగే వాసాలమర్రి, చింతకాని, తిరుమలగిరి, చారగొండ, నిజాంసాగర్ వీటితోపాటు గత సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి వంద యూనిట్ల చొప్పున ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా దాదాపుగా అనేకమంది లబ్ధి పొందడం జరిగింది. హుజూరాబాద్‌లో కొన్ని సక్సెస్ స్టోరీస్ ఉన్నాయి. ఒక్కొక్కరు ఈ కార్యక్రమం ద్వారా బాగుపడి, ఆర్థికంగా ఎదిగి, సమాజంలో చాలా గొప్పగా మళ్లీ వెనక్కి తిరిగి చూడకుండా ఉన్నటువంటి అనేక సక్సెస్ స్టోరీస్ ఉన్నాయి. హుజూరాబాద్‌లో వ్యవసాయం చేసుకునే శ్రీమతి పెరిక హేమలత మరియు అన్నారం అరుణ ఈ ఇద్దరూ కలిసి దళితబంధు కార్యక్రమం క్రింద రూ.18 లక్షలతో ఒక బస్సును కొనుగోలు చేసి ఆర్‌టిసి డిపోలో అద్దెకు ఇవ్వడం వల్ల నెలకు రూ.80,000 సంపాదించే పరిస్థితి ఈరోజు ఏర్పడింది.

అదేవిధంగా యాదాద్రి జిల్లా వాసాలమర్రి గ్రామానికి చెందిన శ్రీమతి బొట్టు ఎల్లమ్మ గతంలో కూలి పని చేసుకునేది. వారి ఇంట్లో చదువుకున్నటువంటి కొడుకు ఉండటం వల్ల

దళిత బంధు డబ్బులతో డయాగ్నస్టిక్ సెంటర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్న సందర్భంలో నెలకు రూ.30,000లను సంపాదిస్తూ ఈరోజు గర్వంగా వాళ్లు జీవనం గడుపుతున్నారు. అలాగే జడ్చర్లలోని ఉదండాపూర్ గ్రామంలో వ్యవసాయ కూలీగా పనిచేస్తున్న నార్తరి నరేష్ అనే యువకుడు దళితబంధు ద్వారా మిని డెయిరీ ఏర్పాటు చేసుకొని నెలకు రూ.45,000లు స్వయంగా సంపాదించుకునే పరిస్థితి దళితబంధు కార్యక్రమం ద్వారా ఏర్పడింది. అందుకే ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో లబ్ధిదారుల్లో ఆనందం, ఉత్సాహం, ఒక ధైర్యం, ఒక నమ్మకం ఏర్పడిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటి వరకు ఈ కార్యక్రమం క్రింద 38,328 మంది లబ్ధిదారులకు రూ.4,191.8 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. దీనికోసం బడ్జెటులో ఈ సంవత్సరం రూ.17,700 కోట్లను కేటాయించడం జరిగింది. ఇంతటి మహోత్తరమైన పథకాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

ఎస్సీల కొరకు SCSDF అనే కార్యక్రమం గతంలో కూడా ఉండేది. కాని వీటి అమలులో అనేక అవకతవకలు ఉండేది. పేరుకే ఎస్సీల కోసం ఈ SC Special Development Fund ప్రోగ్రామ్ ఉన్నా కూడా దాన్ని ఇతర కార్యక్రమాలైన రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణాలకు, ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించడం జరిగేది. SC Special Development Fund పేరుకు మాత్రమే ఉండి, దాంట్లో పూర్తి స్థాయిలో ఖర్చు జరుగకపోవడం వల్ల ఎస్సీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు SC Special Development Fund పూర్తి స్థాయిలో ఎస్సీల అభివృద్ధి కోసమే ఉపయోగపడాలని దీంట్లో ఎటువంటి లోపాలు జరుగకూడదని, దీంట్లో ఎటువంటి డైవర్షన్ కావద్దని పూర్తి స్థాయిలో ఆలోచించి ఒక చట్టాన్ని తీసుకురావడం జరిగింది. SC Special Development Fundగా యాక్ట్‌తీసుకువచ్చి ఈరోజు ఆ ఎస్సీల నిధులు నూటికి నూరుపాళ్లు ఒక్క పైసా కూడా డైవర్ట్ కాకుండా ఈరోజు వారి యొక్క అభివృద్ధి కోసం ఖర్చు పెట్టడం జరుగుతోంది. అందుకే SCSDF క్రింద రూ.36,750 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది.

అదేవిధంగా మారుమూల ప్రాంతాల్లో జీవించే ఎస్సీ వర్గాలకు సంబంధించిన మహిళలు కావచ్చు, పురుషులు కావచ్చు అనేక సంవత్సరాలు చదువుకు దూరంగా ఉన్నారు. ఎందుకంటే, ఆనాడు చదువుకునే అవకాశాలు లేవు. కాని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాలనే ఆలోచనతో కేజి టు పీజి వరకు ఉచిత విద్యను అందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించారు. ఈ రోజు వీటిని ఎంత గొప్పగా అమలు చేయడం జరుగుతుందో కొన్ని ఉదాహరణల ద్వారా మనం చెప్పుకోవచ్చు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చెప్పినట్లు ప్రతి ఒక్కరూ విద్యావంతులైతే ఆత్మ గౌరవంతో, ఆత్మ విశ్వాసంతో జీవించవచ్చని, దాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడం కోసం ఈ యొక్క విద్యావ్యవస్థను తీర్చిదిద్ది, అన్ని వర్గాలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈరోజు గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో కూడా గురుకుల పాఠశాలలు ఉండేవి. కాని అందులో ఎటువంటి సౌకర్యాలు లేక, కనీసం అడ్మిషన్ తీసుకోవడానికి కూడా ఇష్టపడనటువంటి పరిస్థితులు ఆనాడు ఉండేవి. ఈరోజు మన గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ కోసం క్యూ కడుతున్నారు. వేలాది దరఖాస్తులొస్తున్నాయి. అందులో అడ్మిషన్ దొరికే పరిస్థితి లేదు. కారణం ఏదైతే 268 గురుకుల పాఠశాలలు ఉన్నాయో, అందులో 238 జూనియర్ కళాశాలలు, 30 మహిళా డిగ్రీ కళాశాలలున్నాయి. గతంలో ఈ మహిళా డిగ్రీ కళాశాలలు లేవు. ఈ మహిళా కళాశాలలను తీసుకురావడానికి ప్రధానమైన కారణమేందంటే ఎస్సీ వర్గాల నుంచి వచ్చే మహిళలు కొద్ది దూరం వరకే చదువుకొని అవకాశం లేకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్లిపోవడం వల్ల చదువు ఆగిపోయి భవిష్యత్తు అక్కడికే అంధకారమైపోయి, పెళ్లి చేసుకొని సామాన్యమైన జీవితం గడిపే పరిస్థితుల్లో ఉన్నారనే

విషయాన్ని గమనించి తక్షణమే ఒకేసారి 30 డిగ్రీ కళాశాలలు నెలకొల్పిన ప్రభుత్వం మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ రెసిడెన్షియల్ స్కూళ్లలో కేవలం, చదువు మాత్రమే కాకుండా చదువుకు సంబంధించిన అనేక ఒకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. అందులో ప్రధానంగా సైనిక్ స్కూల్స్. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఒకే ఒక సైనిక్ స్కూల్ ఉండేది, అది కూడా కోరుకొండ సైనిక్ స్కూల్. కాని ఈరోజు సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటి వెల్ఫేర్, ఎస్టీ వెల్ఫేర్ ఇలా అన్ని వెల్ఫేర్‌లలోని గురుకుల పాఠశాలలో సైనిక్ స్కూల్స్ రావడం జరిగింది. Fine Art Sports, Film Technology, Sports Academy, National Colleges తోపాటు CoE (Center of Excellence) లాంటి ప్రత్యేకమైన స్కూళ్లను కూడా నిర్వహించడం జరుగుతోంది.

6.40 సా. తల్లిదండ్రులపైన ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఇబ్బంది లేకుండా 5th క్లాస్‌లో ఒకసారి అడ్మిషన్ దొరికితే వారికి డిగ్రీ పూర్తయ్యేవరకు కూడా ఏరకమైన ఇబ్బంది లేకుండా ఆ విద్యార్థులు చదవుకునే అవకాశం ఈ గురుకుల పాఠశాలల వలన కలిగింది. ఈ గురుకు పాఠశాలలో చదువుకునే ఒక్కొక్క విద్యారిపైన దాదాపుగా సంవత్సరానికి లక్షా ఇరవై ఐదు వేల రూపాయల ఖర్చు చేయడం జరుగుతుంది. ఇటీవల నేను హైదరాబాద్‌లో ఒక ప్రోగ్రాం అటెండ్ చేయడం జరిగింది. "జాతీయ పుస్తక ప్రదర్శన" కార్యక్రమానికి వెళ్లినపుడు అక్కడ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు కొంతమంది రచయితలుగా రావడం జరిగింది. ఆ పుస్తక ప్రదర్శనలో వారియొక్క రచనలు చూస్తే నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించాయి. గొప్ప రచనలతో ఊహించని రచనలతో వారు అక్కడకు రావడం జరిగింది. అంతేకాకుండా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు క్రీడా రంగంలో కూడా ఇంటర్నేషనల్ స్థాయిలో మన రాష్ట్రానికి మూడు మెడల్స్ తీసుకురావడం జరిగింది, నేషనల్ స్థాయిలో 94 మెడల్స్ సాధించారు, రాష్ట్రస్థాయిలో లెక్కలేనన్ని మెడల్స్ మన పిల్లలు సాధించడం జరిగింది. అదేవిధంగా డైట్ చార్జీలను కూడా ఈ మధ్య పెంచడం జరిగింది. మళ్లీ మూడు నాలగు సొసైటీలకు సంబంధించి మంత్రులందరూ కలిసి సమావేశమై డైట్ చార్జీలను పెంచాలనే ఒక ఆలోచన చేయడం జరిగింది దీనిపై గౌరవ ముఖ్యమంత్రిగారి నుండి మంచి నిర్ణయం వస్తుందని ఆశిద్దాం .

స్కూల్ బిల్డింగ్స్‌కు సంబంధించి మనకు పర్మినెంట్ బిల్డింగ్స్ 165 ఉన్నాయి. రెంటెడ్ బిల్డింగ్స్ 103 ఉన్నాయి, అవి పర్మినెంట్ అయినా, రెంటెడ్ అయినా విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించే ప్రయత్నం చాలా గొప్పగా జరుగుతుంది. ఇంతేకాకుండా మనం ఇంకొక ఇన్‌స్టిట్యూట్ నిర్వహించడం జరుగుతుంది హైదరాబాద్ నగరంలో కుల, మతాలకతీతంగా 900మంది అనాధ బాలబాలికల కోసం ప్రత్యేకంగా విక్టోరియా మెమోరియల్ హోమ్ అనే రెసిడెన్షియల్ స్కూల్‌ను మా డిపార్టుమెంట్ ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఇందులో అనేకమంది తల్లి, తండ్రి లేని పిల్లలను ఆదరించి వారికి గొప్ప భవిష్యత్తును ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడమే కాకుండా, అనేక కోర్సులలో మంచి ఫలితాలు సాధిస్తూ వారి ప్రతిభను చూపిస్తున్నారు. ఇప్పటివరకూ 650మంది విద్యార్థులు మెడిసిన్‌లో, ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి ఎయిమ్స్‌లో, 88 మంది బిడియస్‌లో, 595 మంది విద్యార్థులు NIT లో , IITలో 958 మంది విద్యార్థులు, మరి ఇలాంటి ఫలితాలు సాధించడమే కాకుండా దేశంలో ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలలో సీట్లు సాధించి సెలక్ట్ కావడం జరుగుతుంది. ఇప్పటికి 2993 మంది విద్యార్థులు వివిధ ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలలో అవకాశం పొందడం జరిగింది. వీరిని మరింతగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో డిపార్ట్‌మెంట్‌పరంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు వారికి కావలసిన ల్యాప్‌టాప్‌లుగాని, ఆర్థిక సహాయం అందించాలనే ఉద్ధేశంతో వారికి యాభైవేల నగదు అందించడం జరుగుతుంది. ఇలాంటి ప్రోత్సాహం వల్ల

విద్యార్థులలో మరింత ఉత్సాహం పెరిగి వారు మరింత ముందుకు పోయే అవకాశం ఉంటుంది. ఈ విధమైన కాంపిటీటివ్ పరీక్షలలో సీట్లు సాధించి జీవితంలో చాలా ఉన్నతంగా స్థిరపడే అవకాశమే కాకుండా కొంతమంది విదేశాలలో కూడా మంచి ఉద్యోగాలలో స్థిరపడుతున్న వారిని మన గురుకుల పాఠశాలల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో చూడడం జరుగుతుంది.

రాష్ట్రవ్యాప్తంగా చదువుతున్నటువంటి పిల్లలందరి కోసం ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, రాజీవ్ విద్యాదీవెన ద్వారా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివే విద్యార్థులకు, ఐదు లక్షల నలభై ఏడు వేల మంది విద్యార్థులకు 335 కోట్ల రూపాయల ఖర్చుతో వీరికి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందచేయడం జరుగుతోంది. అదేవిధంగా పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు కూడా 19 లక్షల పదకొండువేల మంది విద్యార్థులకు 3647 కోట్లరూపాయల ఖర్చు పెట్టి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను కేటాయించడం జరుగుతుంది.

మన తెలంగాణ రాష్ట్రంలో చాలా హాస్టల్స్ ఉన్నాయి. దాదాపు 854 హాస్టల్స్ నిర్వహించబడుతున్నాయి. గతంలో హాస్టళ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉండేవి. ఈహాస్టల్స్‌లో దాదాపు ఆరు లక్షల పద్నాలుగు వేల మంది విద్యార్థులున్నారు. మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పద్దెనిమిది వందల కొంభై రెండు కోట్ల రూపాయలతో మంచి వసతి, భోజనం, వౌలిక సదుపాయాలు, డైట్ చార్జీలు పెంచుతూ హాస్టళ్లలో కూడా చాలా మంచి డైట్ తో సన్నబియ్యం అన్నం పెడుతూ, దగ్గరలో ఉన్న స్కూల్‌లో చదువుకునే విధంగా ఈ హాస్టల్ లో ఉండే పిల్లలకు అవకాశం కలిగింది.

ఇవేకాకుండా ఎస్‌సి స్టడీ సర్కిల్స్.. ఇవి చాలా అద్భుతమైన అవకాశంగా చెప్పవచ్చు. ఎందుకంటే సమైక్యాంధ్ర ఉన్నప్పుడు ఒకటే స్టడీ సర్కిల్ ఒక హైదరాబాద్ నగరంలో ఒకటి ఉండేది అందులో తెలంగాణ ప్రాంత పిల్లలకు అరకొర సీట్లు వచ్చేవి. మన తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఒక అద్భుతమైన విషయం ఏంటంటే మన గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యపట్ల, మన ఎస్‌సి వర్గాలపట్ల, అన్ని వర్గాల పట్ల ఎంతగా ఆలోచిస్తారనేది దీన్నీ బట్టి ఆలోచించవచ్చు. ఆనాడు ఉన్న పది జిల్లాలలో పది స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా అనేకమంది పిల్లలు గ్రూప్-I,గ్రూప్-II, గ్రూప్-III, గ్రూప్-IV, బ్యాంకింగ్ ఉద్యోగాలకోసం శిక్షణ పొందాలనుకునే పిల్లలకు ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. ఇప్పటివరకు మన రాష్ట్రంలో పదమూడు వందల పద్నాలుగుమంది పిల్లలు వివిధ పోస్ట్‌లలో సెలెక్ట్ అయ్యారు. 414 మంది ప్రిలిమ్స్‌లో, 900 మంది విద్యార్థులు ఎస్ఐ, కానిస్టేబుల్, మెయిన్ పరీక్షలకు సెలెక్ట్ అయ్యే అవకాశం ఈ యొక్క స్టడీ సర్కిల్స్ పొందడం జరిగింది. పేదవర్గాలలో ఉన్న ఎస్‌సిల పిల్లలు ఏనాడు కూడా ఊహించి ఉండరు నేను ఈ దేశంలోనే కాకుండా విదేశాలలో చదువుకుంటామని వాళ్లు కాని, వారి తల్లిదండ్రులు కానీ ఊహించి ఉండరు.

6.50 సా. విద్యా విషయంలో క్వాలిటీ పెరిగిన తర్వాత మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఎస్సీ విద్యార్థులు గొప్ప చదువులు చదువుకోవాలన్న ఆలోచన వచ్చిన తర్వాత వాళ్లకు తగిన సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో గతంలో మొక్కుబడిగా ఉన్న ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ రూ.10 లక్షలు ఉండేదో, తెలంగాణ రాష్ట్రం వచ్చాక దీన్ని రూ. 20 లక్షలకు పెంచుకొని, విద్యార్థులకు కావలసిన వీసా తోపాటు విమాన చార్జీలు కూడా ప్రభుత్వమే భరిస్తూ. విదేశీ విద్యను అభ్యసించడంలో విద్యార్థులను ప్రోత్సహించి గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. ఇందుకోసం ఇప్పటివరకు 953 మంది విద్యార్థులకు ఈ అవకాశం కలిగింది. దానికోసం రూ.168 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఎందరో విద్యార్థులు కొంతమంది చదువుకొని విదేశాలల్లోనే సెటిల్ అయిన వాళ్లు ఉన్నారు, కొంతమంది మంచి ఉద్యోగాలల్లో సెటిల్ అయిన వాళ్లు ఉన్నారు, విదేశీ విద్య ద్వారా పేద విద్యార్థులయిన ఎస్సీ విద్యార్థులకు ఎంత గొప్పగా అవకాశం కలిగిందనేది ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ తొమ్మిదేండ్లలో ఇంకా అనేక కార్యక్రమాలు ఎకనామిక్ సపోర్ట్

స్కీమ్స్ ఎస్సీ వర్గాల కోసం నిర్వహిస్తున్నాము. ఇప్పటివరకు ఈ స్కీమ్ ద్వారా రూ.29 కోట్లతో 60,044 మందికి సబ్సిడీ ద్వారా ఋణాలు అందించడం జరిగింది. 17,240 మందికి రూ.104 కోట్లతో వివిధ వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

పేద వర్గాలలో ఉన్న ఆడ పిల్ల పెళ్లి సందర్భంలో కళ్యాణలక్ష్మి కార్యక్రమం ఏదైతే ఉందో గౌరవ ముఖ్యమంత్రిగారి మానస పుత్రిక. ఇది ఎంతో ఆలోచన చేసి మానవీయకోణంతో తీసుకువచ్చిన పథకం, ఈ రోజు ఎస్సీ వర్గాలకు ఒక వరమయింది. ఇంట్లో ఒక చిన్న పెళ్లి జరగాలంటే అనేక కష్టాలు ఉండేటివి. ఈ రోజు ప్రభుత్వం ఇచ్చే రూ.1,00,116 తోనే పెళ్లిళ్లు చేసే అనేక కుటుంబాలు ఉన్నాయి. వారికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఈ రాష్ట్రంలో 12,00,469 మందికి లబ్ధిచేకూరినప్పటికీ ఎస్సీ వర్గాలల్లో 2,00,288 ఎస్సీ ఆడపడుచులకు రూ.1986 కోట్లు ఖర్చు చేసి కళ్యాణలక్ష్మి సౌకర్యాన్ని అందించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క కళ్యాణలక్ష్మి పథకం ఏదైతే ఉందో ఎస్సీ వర్గాలల్లో ఒక బంధువై వారికి కష్టసమయంలో ఆడపిల్ల పెళ్లి చేసే సమయంలో ప్రభుత్వమే అండదండగా ఉండాలని ఒకగొప్ప కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించి అమలు చేస్తున్న పథకమే కళ్యాణలక్ష్మి పథకం. ఈ పథకాన్ని గౌరవసానసభ్యులు, ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో పారదర్శకంగా జరుగుతుంది. ఈ స్కీమ్‌లో ఎటువంటి దరఖాస్తుగానీ, ఎవరి రిక్వెస్ట్ గానీ లేకుండా నేరుగా పెళ్లి అయిన తర్వాత వారు దరఖాస్తు పెట్టుకున్నట్టు అయితే ఒకసారి ఎమ్మెల్యేగారితో ఫార్వర్డ్ చేయించుకున్నట్లు అయితే వెంటనే కళ్యాణలక్ష్మి కార్యక్రమం ద్వారా రూ.1,00,116 వాళ్ల అకౌంట్‌లోకి రావడం జరుగుతుంది. దీంతో బాల్య వివాహాలు కూడా తగ్గిపోయాయి. గతంలో ఎస్సీ వర్గాలల్లో గ్రామాలల్లో పదిహేను, పదహారు సంవత్సరాల వయసు రాగానే పెళ్లి చేసే ఆలోచనలు ఏవైతే ఉన్నాయో అవి కూడా తగ్గిపోయి, 18 సంవత్సరాలు ఉంటే తప్ప కళ్యాణ లక్ష్మి పథకం వర్తించదు అనే ఉద్దేశంతో, ఎస్సీ వర్గాలలో ఈ బాల్య వివాహాలు కూడా తగ్గిపోయాయి. కులాంతర వివాహాల కోసం ఎస్సీ వర్గాలలో ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతూ ఉంది. కులాంతర వివాహం చేసుకున్నట్లైతే రూ.2,50,000 ప్రోత్సాహకంగా అందించడం జరుగుతూ ఉంది. ఇప్పటికే 6,231 జంటలకు రూ.58,70,00,000ల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.

గతంలో ఎస్సీ కాలనీలల్లో వాళ్లు వాడుకున్న విద్యుత్తు 50 యూనిట్లు ఫ్రీగా ఉండేది. మన రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తున్నాము కాబట్టి ఎస్సీ వర్గాలకు కూడా దీనిని పెంచాలన్న ఉద్దేశంతో 101 యూనిట్లకు పెంచుకున్నాము. ఇప్పటివరకు 19,30,435 కుటుంబాలకు రూ.253 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

సమాజంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు వేధింపులకు, సాధింపులకు గురవుతున్నారన్న ఉద్దేశంతో మన రాష్ట్రంలో దీన్ని నిరోధించేందుకు Prevention of Atrocities Act (POA) ను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతోంది. అదే విధంగా Protection of Civil Rights (PCR Act) కూడా సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుంది. ఇంత గొప్పగా అమలు చేస్తున్నప్పటికీ ఇంకా ఎవరైతే దీని ద్వారా బాధితులు ఉన్నారో వాళ్లకి ఆర్థికసాయం అందించే కార్యక్రమం ఇందులో ఉంది కాబట్టి ఇప్పటికే 9,100 మంది బాధిత కుటుంబాలకు పరిహారం అందజేయడం జరిగింది.

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు, ప్రపంచ మేధావిగా గుర్తించబడి దేశంలో ఉన్న అన్ని వర్గాలకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు, దళిత వర్గాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కోసం ప్రత్యేకంగా జీవితకాలం పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. వారు రూపొందించిన రాజ్యాంగంలో 3(ఎ) ఆర్టికల్ రాష్ట్రాల విభజన కోసం రూపొందించిన ఈ ఆర్టికల్ ద్వారా, తెలంగాణ ఉద్యమం సమయంలో ఈ ఆర్టికల్ లేనట్లైతే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం కష్టమయ్యే పరిస్థితి ఉండేది. అందుకోసమే

ఈ ఆర్టికల్ 3(ఎ) రాజ్యాంగంలో ఉండడం వల్ల తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకునే అవకాశం మనకు కలిగింది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో గొప్పగా, ఎన్నో సందర్భాలల్లో చెప్పారు. అంబేద్కర్ 125 జన్మదినం సందర్భంగా ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఖచ్చితంగా 125 అడుగుల ఎత్తుతో నిర్మించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దానికికావాల్సిన అన్ని హంగులు ఆ బిల్డింగులో ఒక పీస్ సెంటర్, మీటింగ్ హాల్, వచ్చే పర్యాటకులకోసం అన్ని రకాల సౌకర్యాలతో ఈ బిల్డింగ్ యాభై అడుగుల ఎత్తుతో నిర్మాణం చేయబడుతోంది, ఆ యాభై అడుగులపైన అంబేద్కర్‌గారి విగ్రహం 125 అడుగుల ఎత్తు ఉండడం వల్ల ఇది మొత్తంగా 175 అడుగుల ఎత్తుతో ఈ యొక్క విగ్రహం హైదరాబాద్ నగరంలో నిర్మాణం జరుగుతుంది. తొందర్లోనే గౌరవ ముఖ్యమంత్రిగారి చేతులమీదుగా ఈ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇది ఎస్సీ వర్గాలకు గర్వకారణమైన విషయం. ఎస్సీ వర్గాలతోపాటు అన్ని వర్గాల కోసం ఆలోచించి రాజ్యాంగాన్ని రూపొందించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి విగ్రహం దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి ఎత్తైన విగ్రహాన్ని మన హైదరాబాద్ నగరంలో నిర్మాణం చేసుకోవడం మనందరికీ గర్వకారణమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రాష్ట్రానికే తలమానికంగా నిర్మించబడుతున్నటువంటి సచివాలయం. ఇంతకు ముందే మన ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు ఆ యొక్క బిల్డింగ్ సంబంధించిన పటాన్ని చూపించడం జరిగింది. అది ఒక అద్భుతమైన కట్టడం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అనేక కట్టడాలకు మన ముఖ్యమంత్రిగారు రూపకల్పన చేశారు. అందులో సెక్రటేరియట్ ఒకటి. రాష్ట్రం యొక్క కీర్తిని ప్రతిష్టింప చేసే సెక్ర టేరియట్. దానితోపాటు ఇంకా అనేక కార్యక్రమాలు ఆలోచించినప్పటికి సెక్రటేరియట్ నిర్మాణం మాత్రం రూపుదిద్దుకుంటుంది. సెక్రటేరియట్ నిర్మాణం అన్ని రకాల సౌకర్యాలకు అందుబాటులో ఉండే విధంగా మంత్రులు, సెక్రటరీలు దానికి సంబంధించిన అధికార యంత్రాంగం అంతా ఒకే దగ్గర అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ఒక గొప్ప నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది.

7.00 రా. నిర్మాణం చేపట్టడమే కాకుండా ఈ నిర్మాణానికి ఎంత గొప్పగానో ఆలోచించి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పేరు ఈ నూతన సచివాలయ భవనానికి పెట్టడమనేది దళిత జాతితోబాటు అన్ని వర్గాలకు కూడా గర్వకారణమని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు దళిత జాతి ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా అన్ని రంగాలలో ప్రజలందరి అభివృద్ధే సమగ్రాభివృద్ధి నిజమైన అభివృద్ధి అని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలే కేంద్రంగా అన్ని రంగాలు గొప్పగా అభివృద్ధి చెందుతూ దేశమంతా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వైపు చూస్తున్నది. పాలకులు వస్తుంటారు, వెళుతుంటారు కానీ చరిత్ర చెబుతున్న సత్యమేమంటే వాళ్లు ఉన్నప్పుడు ఎంత గొప్ప నిర్ణయాలు తీసుకున్నారు, అవి ప్రజలకు ఏ రకంగా ఉపయోగపడ్డాయి అనే విషయాల పట్ల ఎవరైతే గొప్పగా ఆలోచిస్తారో వాళ్లే మహోన్నతమైన వ్యక్తులుగా నిలిచిపోతారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో తీసుకుంటున్న ఒక్కొక్క నిర్ణయం ఒక చారిత్రాత్మక నిర్ణయం. ఆ నిర్ణయాల వెనుక ఒక అర్థమున్నది. ఆ నిర్ణయాల వెనుక ఒక ఆవేదన, ఒక మానవీయ కోణం ఉన్నదనే విషయాలను మనం గుర్తించవచ్చు. ఆ నాయకులే మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. వారు దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అనేకమైన ఆలోచనలను తెలంగాణ రాష్ట్రంలో రూపొందించి ఈరోజు దేశంలోనే ప్రకంపనలు పుట్టే విధంగా మన యొక్క పథకాలు, అభివృద్ధి గురించి దేశంలోనే ఒక చర్చాంశంగా మారిన సంగతిని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈ పద్దుపైన గౌరవ సభ్యులు చాలామంది వారి యొక్క అనుమానాలను వ్యక్తం చేయడం జరిగింది. వీటన్నింటిని మైనారిటీ వెల్ఫేర్ పద్దు తరువాతనే వాళ్లకు సమాధానం చెప్పడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ప్రతిపాదించిన కట్ మోషన్స్‌ను కూడా వారు ఇవ్వడం జరిగింది. వారి అనుమానాలను కూడా ఖచ్చితంగా ప్రభుత్వపరంగా సమాధానం చెప్పడం జరుగుతుంది కాబట్టి ఈ కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని 2023-24 షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిమాండు నెం.21 కింద 34వేల475 కోట్ల 31 లక్షల 26వేల రూపాయల పద్దును ఆమోదించాలని కోరుకుంటూ ఈ షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంటుకు సంబంధించిన అనేక విషయాలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అదే విధంగా అవకాశమిస్తే మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి కూడా ఒకేసారి సమాధానం చెప్తాను.

అన్ని మతాలు, అన్ని వర్గాల అభివృద్ధే మా ప్రభుత్వ లక్ష్యం, ధ్యేయం, మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అని నమ్మే ప్రభుత్వమే తెలంగాణ ప్రభుత్వం. గతంలో హైదరాబాదు నగరంలో ఎప్పుడు చూసినా మత ఘర్షణలు, మత కల్లోలాలు, కర్ఫ్యూలు వంటి అనేకమైన డిస్టర్బెన్సెస్‌తో ఉండేది. అటువంటి పరిస్థితి నుంచి 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఒక కర్ఫ్యూ కాని, ఒక మత ఘర్షణ కాని, ఒక అలజడి గాని లేకుండా గడచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో కనీసం ఒక్కటి కూడా మనం చూడటానికే వీలు లేకుండా ప్రభుత్వ పరిపాలన శాంతియుతంగా జరుగుతున్నది. శాంతిభద్రతలు అంత గొప్పగా ఇక్కడ అమలు జరుగుతున్నాయి. ప్రస్తుతం మన రాష్ట్రంలో ముస్లింలు అదే విధంగా క్రైస్తవులు, సిక్కులు, జైన్‌లు అందరూ కలిసిమెలిసి ఒకసోదరభావంతో జీవించేటటువంటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు మన రాష్ట్రంలో సేఫ్టీ, సెక్యూరిటీ ప్రజలకు సంతృప్తికరంగా ఉన్నాయని అన్ని వర్గాలు ఒప్పుకుంటున్నాయి. ఇతర రాష్ట్రాలలో చూసినట్లైతే మైనారిటీలపైన దాడులు జరుగుతున్నాయి, ఎస్.సిలపైన, ఎస్.టిలపైన దాడులు జరుగుతున్నాయి, కాని ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రశాంతంగా సహజీవనం జరుగుతున్న ఈ తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఈ రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వాన్ని నడుపుతూ అన్ని వర్గాల యొక్క సేఫ్టీ, సెక్యూరిటీని, వారి హక్కులను పరిరక్షించే విధంగా ఒక గొప్ప పరిపాలన ఈ రాష్ట్రంలో జరుగుతున్నది.

రాష్ట్ర ప్రజలు తమ మతాలకు, కులాలకు అతీతంగా మతసామరస్యంగా మెలగాలన్నదే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి, పోయాయి గాని మైనారిటీల ఆర్థికాభివృద్ధి, ఎడ్యుకేషన్, హెల్త్ వంటి ఏ రకమైన అభివృద్ధికి నోచుకోకపోవడమే కాకుండా కేవలం వాళ్లను ఓటు బ్యాంకుగానే చూశారు తప్ప వాళ్లు కూడా సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆలోచన మాత్రం గత పాలకులు చెయ్యలేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వారి నిరక్షరాస్యతను, పేదరికాన్ని చూసిన వాడిగా మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసే ప్రయత్నం చేశారు. వారికి ఈ బడ్జెట్ కేటాయింపుల్లో కూడా గతంలో అంతంతమాత్రం కేటాయింపులే ఉండేవి కానీ మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో మైనారిటీల కొరకు మా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ముందుకు నడుస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత ప్రభుత్వాలు 10 సంవత్సరాల కాలంలో మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కోసం 2వేల 219 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసింది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రతి సంవత్సరం అంతకన్నా ఎక్కువ ఖర్చు చేస్తున్నాము. గడిచిన 9 సంవత్సరాల కాలంలో వివిధ కార్యక్రమాల ద్వారా 8వేల784 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. మైనారిటీల అభివృద్ధి కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పడానికి ఆశ్చర్యం లేదు.

7.10 రా. అదేవిధంగా ముస్లిం మైనారిటీల కోసం ప్రత్యేకంగా షాదీ-ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఆడపిల్లల పెళ్లిల్ల సమయంలో వాళ్లు ఎంత ఇబ్బంది పడుతారో

గమనించిన ముఖ్యమంత్రి గారు ఈ పథకం పేరే షాదీ ముబారక్‌గా ప్రకటించడం జరిగింది. అందుకే ఈ ప్రోగ్రామ్‌ని కెసిఆర్ యొక్క మానస పుత్రికగా చెబుతుంటాం. ఇందులో భాగంగా ఇప్పటివరకు మైనారిటీ మహిళల కోసం ఒక్కొక్కరికీ రూ.1,00,116/- చొప్పున 2,36,643 మందికి రూ.1942.28కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ప్రస్తుత బడ్జెట్‌లో పథకం కోసం అదనంగా మరొక రూ.150కోట్లు ప్రతిపాదించడం జరిగింది. ఇటువంటి పథకం భారతదేశంలోని మరే రాష్ట్రంలో లేదని తెలియజేస్తున్నాను. అస్సాం రాష్ట్రంలో బాల్య వివాహాలకు సంబంధించిన అనేక గొడవలు, అరెస్ట్‌లు, కేసులు జరుగుతున్నటువంటి తరుణంలో, మన రాష్ట్రంలో మాత్రం ఈ పథకం వల్ల ముస్లిం వర్గాల్లో బాల్య వివాహాలు పూర్తిగా రూపుమాపబడ్డాయి. ఈ పథకం నిరుపేద ముస్లిం మైనారిటీ వర్గాలకు ఒక వరమని తెలియజేస్తున్నాను. పేదలు ఆనందంగా పెళ్లి చేసుకొనే అవకాశం కల్పించింది ఈ పథకం. ఇది సమాజానికి ఎంతో మంచి పరిణామమని తెలియజేస్తున్నాను.

మనందరికీ తెలుసు, మైనారిటీ వర్గాలు విద్యకు చాలా సంవత్సరాలు దూరంగా ఉన్నారు. విద్య అవకాశాలు లేకపోవడం ఒకవైపు అయితే, మహిళలకు విద్యనభ్యసించాలనే ఆసక్తి లేకపోవడం కూడా ఒక కారణంగా మనం చెప్పుకోవచ్చు. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అరకొర వసతులతో 12 మైనారిటీ గురుకుల పాఠశాలలు ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రం అవతరించిన అనంతరం వాటిని ఏకంగా ఒకటేసారి 204 మైనారిటీ గురుకుల పాఠశాలలుగా పెంచుకోవడం జరిగింది. ఇందులో క్రిస్టియన్స్ గానీ, ముస్లింలు గానీ, అదేవిధంగా 25శాతం ఇతరుల కోసం ఈ 204 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం అనేది ఒక సాహసోపేతమైన నిర్ణయమని తెలియజేస్తున్నాను. ఈ నిర్ణయం వెనుక ఎంత గొప్ప ఆలోచన ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్కొక్క పాఠశాలలో దాదాపు 640 మంది విద్యార్థులు మంచి విద్యను అభ్యసిస్తున్నారు. వీటన్నింటినీ జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. కార్పొరేట్ విద్యా సంస్థలకు మించి విద్యను అందించడంతోపాటు వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతోంది.

అంతే కాకుండా ఒకేషనల్ కోర్సెస్ ద్వారా స్వయం ఉపాధి లభిస్తోందని వీరికి ఒకేషనల్ కోర్సెస్ కూడా ప్రవేశపెట్టడం జరిగింది. మైనారిటీ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 1,25,218. దీంతో బాలికల్లో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరిగింది. బాల్య వివాహాలు కూడా తగ్గిపోయాయి. ప్రభుత్వం చొరవ తీసుకొని గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం వల్ల ఇది సాధ్యం అయింది.

ఈమధ్య కాలంలో All India Survey of Higher Education అనే సర్వేలో అనేక విషయాలు బయటకు వచ్చాయి. మైనారిటీ విద్యార్థుల నమోదు శాతం తెలంగాణ రాష్ట్రంలో 5.8 శాతంతో బ్రహ్మాండంగా పెరుగుతుంటే, ఇతర రాష్ట్రాలైన బీహార్‌లో 6శాతం, మహారాష్ట్రలో 9.3శాతం తగ్గింది. అదేవిధంగా ఉత్తరప్రదేశ్‌లో 16శాతం నమోదు శాతం తగ్గడం అనేడిది మనం గమనిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో 5.8 శాతంతో మనం భారతదేశంలో అత్యంత పెరుగుదల శాతంతో ముందున్నాం. తెలంగాణలో ప్రైవేటు పాఠశాలల నిర్వహణ కంటే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ గొప్పగా ఉందని ఈయొక్క సర్వేలో తెలియజేయడం జరిగింది. మైనారిటీ విద్యలో మన రాష్ట్రం దేశం మొత్తానికి రోల్‌మోడల్ అని చెప్పుకోవచ్చు.

తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివినటువంటి విద్యార్థులు చాలా గొప్ప ఫలితాలను సాధించడం జరిగింది. 64 మంది ఐఐటి, 150 మంది నీట్, 977 మంది ఎంసెట్ ఇంజనీరింగ్, 839 మంది ఎంసెట్ అగ్రికల్చర్, 269 మంది పాలిసెట్ సీట్లు సంపాదించారు. భవిష్యత్తులో ఇంతకంటేమెరుగైన ఫలితాలను సాధించేవిధంగా మా గురుకుల పాఠశాలలు పనిచేస్తున్నాయి.

క్రీడా రంగంలో కూడా మైనారిటీ విద్యార్థులు అనేక మెడల్స్ సాధిస్తున్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించి దాదాపు 54 కొత్తభవనాలు మంజూరయ్యాయి.

అందులో ఒక్కొక్క భవనానికి రూ.20కోట్లు వెచ్చించి సకల సౌకర్యాలతో, బ్రహ్మాండమైన డిజైన్స్‌తో నిర్మాణం చేయడం జరుగుతోంది. వాటిలో 11 భవనాల నిర్మాణం పూర్తయింది, 19 భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి, మిగతావి కూడా త్వరలో పూర్తి చేయడం జరుగుతుంది. అవి కొత్త భవనాలైనా, అద్దె భవనాల్లో ఉన్నా ఉన్నత మైన విద్యనందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నది ఈ ప్రభుత్వం.

మైనారిటీ విద్యార్థుల కోసం పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ అందజేస్తున్నాము. ఇందులో దాదాపు 13,78,852 మంది మైనారిటీ విద్యార్థుల కోసం రూ.455కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇంటర్ నుండి ప్రొఫెషనల్ పి.జి. కోసం చదివే 9,31,853 మంది విద్యార్థులకు రూ.1607కోట్లు ట్యూషన్ ఫీజ్ అందించడం జరిగింది. విదేశాలకు వెళ్లి చదువుకోవాలనే ఉద్దేశ్యం ఉన్నటువంటి మైనారిటీ విద్యార్థులను ప్రోత్సహించాలనే మంచి ఆలోచనతో సిఎం ఓవర్‌సీస్ స్టడీ పథకాన్ని తీసుకురావడం జరిగింది. దీనికింద ఒక్కో విద్యార్థికి రూ.20లక్షలు అందించడం జరుగుతుంది. వారికి సంబంధించిన వీసా గానీ, ఎయిర్ టికెట్స్ గానీ అవసరమైన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. దీనికింద ఇప్పటివరకు 2197 మంది విద్యార్థులు లబ్ధి పొందారు. ఇందుకు గాను రూ.434కోట్లు ఖర్చు చేయడం జరిగింది. పలువురు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఇప్పటికే విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు.

అదేవిధంగా మైనారిటీ వెల్ఫేర్ కింద స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ స్టడీ సర్కిల్స్ ద్వారా ఇప్పటివరకు 7,025 మంది విద్యార్థులు శిక్షణ పొందడం జరిగింది. దీనికొరకు రూ.15.65కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మైనారిటీలకు ప్రత్యేకంగా గ్రూప్-1 కోచింగ్ ఇవ్వగా, 49 మంది ప్రిలిమ్స్‌లో అర్హత సాధించారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఉర్దూ భాషను గౌరవించాలనే ఉద్దేశంతో ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో గతంలోనే ఉర్దూ చాలా ప్రాంతాల్లో మాట్లాడే వారు, ఉర్దులో చదువుకున్న వారు ఉన్నారు. కాబట్టి, రాష్ట్రం అవతరించిన తరువాత ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా గుర్తించి, అందులో 66 మంది ఉర్దూ అధికారులను నియమించి, మైనారిటీ విద్యార్థులకు సౌకర్యంగా టిఎస్‌పిఎస్‌సి ఎగ్జామినేషన్‌లో కూడా ఉర్దూ మీడియంలో పరీక్ష వ్రాసే అవకాశం కల్పించడంతోపాటు, ఉర్దూ భాషలో స్టడీమెటీరియల్ కూడా అందించడం జరుగుతోంది. ప్రస్తుత బడ్జెట్‌లో ఉర్దూ అకాడమీకి రూ.8,300కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

మైనారిటీ కార్పొరేషన్స్‌కి సంబంధించిన లోన్స్ గురించి గౌరవ సభ్యులు ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగింది. 2021-22 సంవత్సరానికి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎకనామిక్ సపోర్ట్ స్కీం కింద రుణాలిచ్చేందుకు రూ.50కోట్లు ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. ఇంకా రూ.70కోట్లు ఈ సంవత్సరమే విడుదల చేయడం జరుగుతుంది. దీనిద్వారా 12,000 మంది లబ్ధికి జరుగుతుంది. 2015 నుండి 2018 వరకు 10,072 మందికి ఈ అవకాశాన్ని కల్పించడం జరిగింది.

7.20 రూ. మహిళలకు 20,000 కుట్టు మిషన్లు అందించడం జరుగుతుంది. రూ.3 కోట్ల 41 లక్షలు ఖర్చు చేస్తూ 1705 మంది నిరుద్యోగులకు వృత్తి నైపుణ్య శిక్షణను ఇస్తున్నాము. చాంద్రాయణగుట్ట దగ్గర ఉన్న న్యాక్ సెంటర్లో ట్రైనింగ్ కూడా ప్రారంభించాము.

ఈ సంవత్సరం మైనారిటీ వెల్ఫేర్ కోసం రూ. 270 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించడం జరుగుతుంది. ఇస్లామిక్ సెంటరును ఏర్పాటు చేయడం కోసం 10 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. దీనికోసం గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.40 కోట్లను ప్రకటించడం జరిగింది. త్వరలోనే దీన్ని కూడా పూర్తి చేస్తాము. మసీదుల్లో పనిచేస్తున్నటువంటి దాదాపు 10,000 మంది ఇమాం మౌజంలకు నెలకు ఐదువేల చొప్పున రూ.5 కోట్లు విడుదల చేయడం జరుగుతుంది. 340 మైనారిటీ ఒంటరి మహిళలకు రూ.5 కోట్ల 29 లక్షల ఫైనాన్సియల్ అసిస్టెన్స్ ఇవ్వడం జరిగింది. రూ.39 కోట్లతో నాంపల్లిలో ఉన్నటువంటి

అనీస్–ఉల్–గుర్బా మల్టీపర్పస్ కాంప్లెక్సు పనులు 95 శాతం పూర్తిచేసుకుని రంజాన్ పండగ నాటికి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. అజ్మీర్‌లో ఒక గెస్ట్‌హౌస్ కట్టాలని ముఖ్యమంత్రిగారు ఆరోజు ఆకాంక్షించారు. దానికి సంబంధించిన భూసేకరణ జరిగింది. అక్కడున్నటువంటి అజ్మీర్ డెవలప్మెంట్ అథారిటీకి పర్మిషను కోసం పెట్టడం జరిగింది. తొందరలోనే దానికి సంబంధించిన పనులు ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. మక్కామసీదు రెనోవేషన్ కొరకు రూ.9 కోట్లను మంజూరు చేశాము, పనులు పూర్తయ్యేదశలో ఉన్నాయి. రంజాన్ మాసానికి దానిని ప్రారంభించుకోవచ్చు. పహాడీషరీఫ్, మౌలాలి దర్గాల మరమ్మత్తులు జరుగుతున్నాయి. వీటిని కూడా తొందరలో పూర్తి చేస్తాము.

మతసామరస్యం వెల్లివిరిసేలా ప్రతిసంవత్సరం రంజాన్, క్రిస్టమస్ పండగలకి వారి వారి కుటుంబాలకి కొత్తబట్టలు ఇచ్చే కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకోవడం జరిగింది. దీని ద్వారా రంజాన్ సందర్భంగా 13 లక్షల మందికి క్రిస్మస్ సందర్భంగా 9 లక్షల మందికి తోఫా గిఫ్టులను అందజేయడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు క్రిస్టియన్ సమాజం కోసం ఒక క్రిస్టియన్ భవన్‌ని హైద్రాబాదులో ఏర్పాటు చేయాలనే ఆలోచనపై ఉప్పల్‌లో క్రిస్టియన్ సోదరుల కోసం క్రిస్టియన్ భవనం నిర్మాణం జరుగుతోంది. అది కూడా తొందరలో పూర్తి చేస్తాము.

అదే విధంగా బరియల్ గ్రౌండ్ల విషయం– చాలా సీరియస్ విషయం. హైద్రాబాదులో ఒక మనిషి చనిపోతే దహనం చేయడమనేది ఒక పెద్ద సమస్యగా మారిపోయింది. దాదాపు నాలుగు జిల్లాలల్లో 42 ఎకరాల భూమిని సేకరించి దాని అభివృద్ధికోసం కమిటీలు ఏర్పాటు చేసి, హెచ్.ఎం.డి.ఎ ద్వారా దాదాపు 10 కోట్ల రూపాయలు బరియల్ గ్రౌండ్ల కొరకు కేటాయించడం జరిగింది. వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అన్ని రకాల మైనారిటీల సంక్షేమం కోసం ఒక ప్రణాళికతో ముందుకు వెళుతూ వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నటువంటి ఈ ప్రభుత్వాన్ని తప్పకుండా అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు మైనారిటీలకు సంబంధించిన విషయంలో ప్రభుత్వం చేపడుతున్నటువంటి అన్ని కార్యక్రమాలపై చాలా పాజిటివ్‌గా మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి ఎల్లవేళలా అండదండగా ఉంటామని వారు చెప్పడం జరిగింది. వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వక్ఫ్‌బోర్డు భూములపై ప్రభుత్వాన్ని చాలా సీరియస్‌గా అడిగారు. తెలంగాణ స్టేట్ వక్ఫ్ ట్రిబ్యునల్ 2014 సం.లో ఏర్పాటు అయింది. ఇది వక్ఫ్ ప్రాపర్టీలను పరిరక్షిస్తుందని మనందరికీ తెలుసు. ఈ భూములు ఇతరులకు బదిలీ కాకుండా ప్రొహిబిటెడ్ ఫర్ రిజిస్ట్రేషన్‌ని ఆటోలాక్‌తో అమలు చేస్తున్నాము. కాబట్టి వక్ఫ్ ప్రాపర్టీలు ఎవరికీ ట్రాన్స్‌ఫర్ కావు. డి.ఎస్.పి ఇతర పోలీసు అధికారులతో కలిపి టాస్క్‌ఫోర్స్‌ని కూడా ఏర్పాటు చేస్తున్నాము. కలెక్టరు ఆధ్వర్యంలో డిస్ట్రిక్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటుచేయడం జరిగింది.

డిజిటలైజేషన్ ఆఫ్ రికార్డ్స్ గురించి వారు అడిగారు. దానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమై 40% పూర్తి చేసుకోవడం జరిగింది. జె.పి.దర్గా గురించి అడిగారు, ఇందుకొరకు భూసేకరణ విషయంలో కొన్ని సమస్యలు ఉన్నాయి. తప్పకుండా వాటిని కూడా అధిగమించి జె.పి దర్గా పనులను కూడా ప్రారంభిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చాంద్రాయణగుట్టలో ఉన్న నాక్ సెంటరుని కూడా త్వరలో ప్రారంభం చేస్తాము.

గౌరవ సభ్యులు రఘునందన్‌గారు అనాధపిల్లల విద్య గురించి అడిగారు. వారికి హైద్రాబాదు వి.ఎం.హోంలో 900 మంది విద్యార్థులతో రెసిడెన్షియల్ స్కూలును నడుపుతున్నాము. అనాధ పిల్లలకు అందులో మంచి అవకాశం ఉంది. అందులో మనం ఆ పిల్లలకు అడ్మిషన్లు ఇప్పించే అవకాశం ఉంది. ఈ అనాధపిల్లల చదువు విషయమై ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారిస్తుంది. వికలాంగులకు కావలసిన ఉపకరణాలు పూర్తి స్థాయిలో ఉచితంగా అందించడం జరుగుతుంది. ఇప్పటివరకు దాదాపు 52107 మందికి 75 కోట్ల 26 లక్షలు వెచ్చించడం జరిగింది.

ఇందులో 6వేల బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్ళు కూడా ఇచ్చాము. ఇవన్నీ వికలాంగులకోసం చేయడం జరుగుతుంది.

రఘునందన్‌రావుగారు సదరమ్ క్యాంపులను అన్ని జిల్లాలలో నిర్వహించాలని కోరారు. అక్కడ సర్టిఫికెట్ల విషయంలో కూడా కొంత అన్యాయం జరుగుతుంది. వాస్తవంగా అర్హులైనా వాళ్లకు సర్టిఫికేట్లు రావడం లేదని చెప్పారు. దానిపైన కూడా దృష్టి సారిస్తామని తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు శ్రీధర్‌బాబు గారు ఇమాం మౌజంలకు సంబంధించిన ఆనరోరియం పై మాట్లాడుతూ, ఇంకా 7000 మంది అప్లికేషన్లు పెట్టుకున్నారు, వారికి కూడా ఆనరోరియం ఇవ్వాలనే విషయాన్ని ప్రస్తావించారు. తప్పకుండా ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం రూ.5000లను ఆనరోరియంగా ఇస్తున్నాము, తప్పకుండా దానిని పెంచే విషయం కూడా ఆలోచిస్తామని చెపుతున్నాను.

7.30 రా. అధ్యక్షా, పైన చెప్పిన పథకాలన్నీ కూడా దివ్యాంగుల కొరకు అమలు చేయడం జరుగుతున్నది. గౌరవ సభ్యులు శ్రీ రఘునందన్ రావుగారు మరికొన్ని విషయాలు ప్రస్తావిస్తూ, జిల్లాల్లో పెట్టేటటువంటి క్యాంపులు అన్ని జిల్లాల్లో నిర్వహించాలని వారు కోరారు. అక్కడ సర్టిఫికెట్ ఇచ్చే విషయంలో కూడా కొంత అన్యాయం జరుగుతున్నది, కొంతమందికి సర్టిఫికెట్లు రావడం లేదని చెప్పారు. దాని పైన కూడా దృష్టిసారిస్తామని తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా గౌరవసభ్యులు శ్రీధర్‌బాబు గారు ఇమాం మౌజంలకు సంబంధించి ఆనరోరియం పది వేల మందికి ఇస్తున్నారు, ఇంకా కొంతమంది దరఖాస్తులు పెట్టుకుని ఉన్నారని, వాళ్లు ఒక ఏడువేల మంది వరకు ఉంటారని, వారికి కూడా ఆ విధంగా ఆనరోరియం ఇవ్వాలని కోరారు. తప్పకుండా ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకుని, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు తగు నిర్ణయం జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఆనరోరియం ఐదువేల రూపాయలు ఇస్తున్నాము.

కాబట్టి గౌరవ సభ్యులు ప్రతిపాదించిన కట్ మోషన్స్ గురించి పైన సమాధానంలో వివరించాను కావున, గౌరవ సభ్యులు వారు ప్రతిపాదించిన కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకుని, 2023-24వ సంవత్సరానికిమైనారిటీ సంక్షేమ శాఖకు సంబంధించి గౌరవ సభ్యులు కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకుని 2023-24వ సంవత్సరానికిగాను డిమాండ్ నెం.24 మైనారిటీ సంక్షేమ శాఖ క్రింద కేటాయించిన రూ.223,36,7000/- మంజూరును సభ ఆమోదించవలసిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుకుంటూ, నాకు ఈ సదవకాశం ఇచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ ماضی میں اسی ایوان میں ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے سی ایم صاحب کو بتایا تھا کہ اوقافی جائیدادوں پر جو بلڈنگس کے جارہے ہیں اور اس کے لئے سی پی آئی ڈی اتھارٹی کا مطالبہ کیا تھا۔ میں سمجھتا ہوں کہ اس کو ڈیڑھ سال ہو چکے ہیں مگر آج تک وہ رپورٹ ہاؤز کے سامنے نہیں پیش کی گئی۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرنا چاہتا ہوں کہ آپ اس رپورٹ کو ہاؤز کے سامنے رکھے۔ وہ اتھارٹی کہاں تک ہوئی اس ہاؤز کو بتانے کی ضرورت ہے۔

శ్రీ కొప్పుల ఈశ్వర్ :- అధ్యక్షా, తప్పకుండా. గౌరవ సభ్యులు అక్బరుద్దీన్‌గారూ, మీరు తెలియజేసినట్లుగా జిల్లాలో ఉన్నటువంటి వక్ఫ్ ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ కమిటీలు ఏవైతే ఉన్నాయో, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కనీసం మూడు నెలలకు ఒకసారైనా సమీక్షించి, వక్ఫ్ ఆస్తులపైన రావలసిన డబ్బులు కావచ్చు, వాటి రక్షణ కావచ్చు, తప్పకుండా పరిశీలించి, నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, రెండే విషయాలు. గౌరవ మంత్రిగారు కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్లకు ఇస్తున్న రూ.2.5 లక్షలు ఏదైతే ఉందో అవి గత రెండు సంవత్సరాలుగా రావడం లేదని దరఖాస్తుదారులు చెబుతున్నారు. దయచేసి ఈ విషయం పరిశీలన చేయమని కోరుతున్నాను. రెండవ అంశం- ఈ వక్ఫ్ ప్రాపర్టీల విషయంలో ఆ ఆస్తులను తప్పకుండా కాపాడవలసిందే. అందులో ఎటువంటి బేధాభిప్రాయం లేదు. కాని ఇరువై, ముప్పై

సంవత్సరాల క్రితం ఎక్కడైతే కాలనీలు వెలిసాయో ఆ కాలనీలకు అధికారులు ఇప్పుడొచ్చి, ఇవి వక్ఫ్ ఆస్తులని అమ్ముకోవడం, కొనుక్కోవడం, రిజిస్ట్రేషన్లు మొత్తం నిషేధించడం వలన ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు కాబట్టి, అలాంటి వాటికి ఏదైనా పరిష్కారం చూపవలసిన అవసరం ఉందని మరొక విషయం ఏమిటంటే ఈ దళితబంధులో ఒకేసారి మొత్తం మందికి ఇచ్చే ఆస్కారం లేదు కాబట్టి, ఉన్న బడ్జెట్‌లో poorest of the poorకి ఏదైనా లాటరీ సిస్టం పెట్టి ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అలాగే దళితులకు ఇచ్చిన అసైన్‌మెంట్ భూములు ఏవైతే ఉన్నాయో, సరే, వాటిని ప్రభుత్వ అవసరాల కొరకు తీసుకున్నారంటే కొంత మేరకు సమంజసంగా భావించొచ్చు. కాని 350, 400 గజాలు ఇచ్చి మీరు మా భూములను వాపసు చేయండని చెప్పడం బాగాలేదు. ఎందుకంటే ముఖ్యమంత్రిగారే స్వయంగా చెప్పారు- 15 ఏళ్లకో, 20 ఏళ్లకో వాళ్లకు అమ్ముకునే హక్కు ఉండాలని. కాని దానికి విరుద్ధంగా హైదరాబాద్‌కి చుట్టుపక్కల విలువైన భూములను తీసుకుంటున్నారు. దయచేసి దళితులకిచ్చే 3 ఎకరాల భూమి దేవుడెరుగు గాని, ఉన్న భూములన్నా వాళ్లకు ఉండాలని కోరుతూ ఉన్నా. మీకు తెలుసు. సంగారెడ్డిలో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. గౌరవనీయులు హరీష్‌రావు గారికికూడా ఈ విషయం తెలుసు కాబట్టి దయచేసి దళితుల భూములను ప్రభుత్వ అవసరాలకు కావాలంటే తీసుకోవడం వేరు. ఎవరూ వ్యతిరేకించరు. కాని రియల్ ఎస్టేట్ కొరకు తీసుకునే పద్ధతి మాత్రం బాగలేదు. దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజేందర్‌గారు సభను కొంచెం తప్పు దోవ పట్టించే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడా కూడా ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం భూములు బలవంతంగా తీసుకోవడం లేదు. జీ.ఓ.లోనే చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది. వాళ్లంతట వాళ్లు ముందుకు వచ్చి, స్వచ్ఛందంగా ప్రభుత్వానికి భూమి ఇవ్వదలచుకుంటే ఇవ్వొచ్చు. దాన్ని Land pooling అంటారు. వాస్తవానికి ఈ అసైన్డ్ భూములు పహాన్‌చెరువు ప్రాంతంలో అప్పుడు రాళ్లు, రప్పలు, గుట్టలు, వ్యవసాయానికి వీలుకాని భూమిని గతంలో ఇవ్వడం జరిగింది. ఐతే ఆ సాగు కానటువంటి భూమి ఏదైతే ఉందో, ఎక్కడైతే వ్యవసాయం జరగడం లేదో దాని వలన వారికి ఏ రకమైన ప్రయోజనం కలగడం లేదు. ల్యాండ్ పూలింగ్‌లో వాళ్లంతట వాళ్లు స్వచ్ఛందంగా ప్రభుత్వం దగ్గరకు వచ్చి, దరఖాస్తు పెడితే దాన్ని ల్యాండ్ పూలింగ్‌లో అభివృద్ధి చేసి ఆయా దళిత కుటుంబాలకు, కొంతమందికి ఎకరానికి 70 లక్షలు, 80 లక్షలు, కోటి రూపాయల వరకు వారు లబ్ధి పొందుతా ఉన్నారు. వాళ్లు ఎంతో సంతోషంగా ముందుకు వచ్చి, మాకు ఇది లాభమయితున్నది, ఒక్కొక్క దళిత కుటుంబానికి 70, 80 లక్షలు, కోటి రూపాయల వరకు లబ్ధి చేకూరడం వలన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, వాళ్లు ఎంతో సంతోషంగా ఉన్నారు.

అయితే విపక్షాలు రాజకీయంగా ఏదో కుట్ర. ఈ ప్రభుత్వానికి ఇంకా ఆదాయం పెరిగితే, దళిత కుటుంబాలు బాగుపడితే వాళ్లకిష్టముండదు. మా ముఖ్యమంత్రిగారి పాలసీ ఏంది అధ్యక్షా? సంపద పెంచండి, పేదలకు పంచండి. ప్రభుత్వానికి వచ్చిన ప్రతి పైసా కళ్యాణ లక్ష్మి రూపంలోనో, ఆసరా పెన్షన్ రూపంలోనో, కేసీఆర్ కిట్ రూపంలోనో, దళితబందు విషయంలోనో, బీసి బంధు విషయంలోనో, గిరిజనుల విషయంలోనో ప్రతి పైసా కూడా పేదలకు పంచే ప్రభుత్వం ఈ ప్రభుత్వం.అందువల్ల ఎక్కడా కూడా ప్రభుత్వం బలవంతంగా భూములను తీసుకునే ప్రశ్నే లేదు.అటువంటిది మీ దృష్టికి తీసుకువస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. తప్పకుండా మేము తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ వుల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, ఎస్సీ డెవలప్‌మెంట్ మంత్రిగారి దృష్టికి నేను మొన్న ఒక విషయం తీసుకువచ్చాను. ఫిషింగ్‌రైట్స్ గురించి. రాష్ట్రంలో ఉన్నటువంటి చెరువుల్లో చేపలు వేటాడ్డానికి ఎస్సీలు, ఎస్టీలు, మిగిలిన వారిని సభ్యులుగా తీసుకోవడం లేదు. దానికి సంబంధించి అడిగితే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న జీ.ఓ. ఏదో చూపిస్తా ఉన్నారు.

అందులో చూపించే కమ్యూనిటీస్ అన్ని ఆంధ్రాకు వెళ్లిపోయినయి. ఇక్కడ లేవు. దయచేసి అనాదిగా ఉన్నటువంటి వాళ్లని, కొన్ని గ్రామాల్లో వాళ్లు తప్ప, వేరే వాళ్లు లేరు. only tribes మాత్రమే ఉంటారు. వాళ్లకి సభ్యత్వం ఇవ్వడానికి వీల్లేదని చెబుతున్నారు. దయచేసి దీని మీద వెంటనే తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే ఉదయం మా సభ్యులు గౌరవనీయులు శ్రీధర్‌బాబుగారు మాట్లాడేటప్పుడు కూడా దళిత, గిరిజనులకి, otherwise even poorer sectionsకి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పంపిణీ చేసినటువంటి అసెన్డ్ ల్యాండ్స్‌కి సంబంధించి ప్రభుత్వం వచ్చిన తరువాత మనం భూములు పంచుతామని చెప్పాం కాని పంచకపోగా ఉన్నవి తీసుకుంటున్నారు. ఇది కరెక్టు కాదు. వాళ్లవి వాళ్లకు ఇచ్చేసెయ్యండి. తక్కువ ధరకు తీసుకుని, ఎక్కువ ధరకు అమ్ముతున్నారని చెప్పారు. ఫార్మా సిటీ దగ్గర దాదాపు ఏడు నుండి ఎనిమిది వేల ఎకరాలు ఎసైన్ చేసిన ఎస్సీ, ఎస్టీ ల్యాండ్స్ వెనక్కు తీసుకున్నారు. ఇది వాస్తవం. దయచేసి దీనిని పరిశీలన చేసి, ఎలాగూ బయట వాళ్లకు అమ్ముకోలేదని సభా ముఖంగా గౌరవ మంత్రిగారు చెప్పారు కాబట్టి వాళ్ల భూములు వాళ్లకు ఇచ్చేస్తే కనీసం వాళ్లు పెరిగిన రేట్లతో ధనవంతులు అవుతారు. మనం ఇవ్వకపోయినా పాత వాళ్లు ఇచ్చిన భూములతో ధనవంతులు అవుతారు. దయచేసి ఆ కార్యక్రమాన్ని చూడవలసిందిగా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అలాగే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తుర్కయాంజాల్‌లో నలబై ఎకరాల అసైన్డ్ ల్యాండ్ నుండి కొంత సబ్ స్టేషన్ కొరకు తీసుకున్నారు, we can understand. HMDA Layout చేసేసి 1954 నుండి ఆక్యుపేషన్‌లో ఉన్న భూములను వెనక్కు తీసుకుని HMDA Layout చేశారు. అలాగే మునగనూర్ సర్వే నెం. 67లో అరవై ఎకరాలు, దళిత కుటుంబాలకు సంబంధించినది 1954 నుండి వారు ఆక్యుపేషన్‌లో ఉన్నారు. 15 ఎకరాలు డబుల్ బెడ్‌రూం కోసం తీసుకున్నారు, నరేమేము అర్థం చేసుకోగలం. 40 ఎకరాలు HMDA Layout చేసి, అమ్మకానికి పెట్టారు. కొంత అమ్మేసారని కూడా చెబుతా ఉన్నారు.

తొర్రూరు గ్రామంలో 110 ఎకరాల అసైన్డ్ భూములు HMDA Layout చేసి, ప్లాట్లుగా మార్చి, అమ్మేశారు కూడా. ఎలిమినేడులో ఏరో స్పేస్ క్రింద అక్కడ కూడా వెయ్యి ఎకరాల పేద దళిత, గిరిజన కుటుంబాలకు ఇచ్చిన అసైన్డ్ భూములను తీసుకుని ఏరో స్పేస్ కొరకు ఇవ్వాలని డెవలప్ చెయ్యాలని ఆలోచన చేస్తున్నారు. గౌరవ మంత్రిగారికి నేను చెబుతున్నదేమంటే దయచేసి ఈ భూములన్నీ కూడా నిరుపేదలైనటువంటి కుటుంబాలకు ఆనాటి ప్రభుత్వాలు ఇచ్చాయి కాబట్టి, ఇప్పుడు హైదరాబాద్ చుట్టూ పెరుగుతున్న భూముల ధరలతో నైనా వాళ్లు ధనవంతులుగా మారి సమాజంలో గౌరవంగా బతకడానికి అవకాశం ఉంటుంది కాబట్టి కరెక్టుగా ధర పెరిగి, వాళ్ల చేతికి వచ్చే సమయంలో మనం వెనక్కు తీసుకుని, వారిని ఏమీ లేనటువంటి వాళ్లుగా చేయడం న్యాయబద్ధంగా లేదు. దయచేసి ప్రభుత్వం ఆలోచన చేసి, వాళ్ల భూములు వాళ్లకి ఇవ్వవలసిందిగా నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను. అలాగే మూడువేల రూపాయలు మెస్ బిల్లు వస్తుంటే, 1500 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. దానికి కూడా సమాధానం రాలేదు. పోడు భూములకు సంబంధించి పట్టాలు మొదలుపెడతామన్నారు. మంత్రిగారు తమ సమాధానంలో దీని గురించి చెబుతారని ఆశిస్తున్నాము.

7.40 p.m. సార్, సజెషన్ చేస్తున్నాను, ఫీజు రీయింబర్స్‌మెంట్ వల్ల, ఎక్కువ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండటం వల్ల పెద్దమొత్తంలో చదువుకున్న యువతీ, యువకులు ఉద్యోగాలు లేక గ్రామాల్లో సప్లయర్స్‌గానో, లేక అక్కడక్కడ కొన్ని చోట్ల సుతారి పనులకో పోతున్నారు. ఒక ఊర్లో ఎంబీఏ చేసిన ఒక అబ్బాయి, నేను సుతారి పనికి పోతున్నాను సార్, నాకు పెళ్లయింది, బాబు కూడా ఉన్నాడు కాబట్టి పోషించుకోవాలి, తప్పడం లేదు అని చెప్పాడు. నేను ఏమంటున్నానంటే, సరే, Davos వెళ్లాం, వేల కోట్ల పెట్టుబడులు తీసుకొని వస్తున్నామని చెబుతున్నారు. ఎస్సీ డెవలప్‌మెంట్, ఎస్టీ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ప్రిన్సిపల్ సెక్రటరీ గారు వివిధ సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్‌తో మాట్లాడి వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో టైఅప్ చేయించి జిల్లాల్లో soft skills training

ఇప్పించి రిక్రూట్‌మెంట్ చేయించగలిగితే పెద్ద ఎత్తున వారికి ఉద్యోగాలు కల్పించిన వారమవుతాం. దానివల్ల బిటెక్, ఎంబిఏ చేసిన విద్యార్థులు సప్లయర్స్‌గా పని చేయకుండా ఉంటారు. కాబట్టి దయచేసి ఆ పని చేయవలసిందిగా I am making a suggestion. గత ఉమ్మడి ప్రభుత్వం ఉన్నప్పుడు మేమ కొంత ప్రయత్నం చేశాం, ఈ లోపల రాష్ట్ర విభజన జరిగి, ఆగిపోయింది. దీన్ని టేకప్ చేయవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ ماضی میں اسی ایوان میں ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے سی ایم صاحب کو بتایا تھا کہ اوقافی جائیدادوں پر ناجائز قبضے کئے جا رہے ہیں، اور اس کے لئے سی بی سی آئی ڈی انکوائری کا مطالبہ کیا تھا۔ میں سمجھتا ہوں کہ اس کو ڈیڑھ سال ہو چکے ہیں مگر آج تک وہ رپورٹ ہاؤز کے سامنے نہیں پیش کی گئی۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرنا چاہ رہا ہوں کہ آپ اس رپورٹ کو ہاؤز کے سامنے رکھئے۔ وہ انکوائری کہاں تک ہوئی، اس ہاؤز کو بتانے کی ضرورت ہے۔

శ్రీ కొప్పుల ఈశ్వర్ :- గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన fishing rights గురించి అడిగారు. ఈ అంశాలను మా సంబంధిత మంత్రి గారితో పరిశీలించి తగు నిర్ణయం తీసుకునే ప్రయత్నం చేస్తాం. ఒకవేళ మీరు అన్నట్లుగా ఎక్కడైన పర్టిక్యులర్‌గా ఎస్సీలు గాని, ఎస్టీలు గాని ఉంటే అక్కడ మనం పూర్తిగా మంచి నిర్ణయం తీసుకునే అవకాశముంది. అదేవిధంగా మీరు చెప్పినట్లు, ఎస్సీలకు కేటాయించిన భూములను తిరిగి తీసుకోవడం జరుగుతోంది, దీనిపట్ల ఆలోచించాలని కోరడం జరిగింది. కాకపోతే కొన్ని ఇబ్బందులేమవుతున్నాయంటే, ఎస్సీలకు ఇదివరకు ఇచ్చిన భూములను వారు ఉపయోగించుకోకుండా, ఏ రకమైన రికార్డ్స్ లేకుండా ఉండటం వల్ల అక్కడక్కడ వాటిని ప్రభుత్వ అవసరాల కోసం తీసుకుంటున్నటువంటి విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. కాని వాళ్లకు అన్ని రకాల హక్కులు ఉంటే మాత్రం ఎక్కడా కూడా తీసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఏవైనా మీ దృష్టికి వచ్చి ఉంటే రాసి పంపించండి, తప్పకుండా పరిశీలిద్దాం.

అదేవిధంగా స్కిల్ డెవలప్‌మెంటుకు సంబంధించి CSR (Corporate Social Responsibility) క్రింద Mass Mutual International వారికి సంబంధించి 200 మందికి ప్లేస్‌మెంట్ ఇచ్చే అవకాశం చేస్తే బాగుంటుందన్నారు. తప్పకుండా దీన్ని కూడా పరిశీలిస్తాం. అలాగే మిత్రులు అక్బరుద్దీన్ ఓవెసీ గారితోపాటు గౌరవ సభ్యులు ఈ CIDకి సంబంధించిన విషయంలో పురోగతి ఏందని అడగడం జరిగింది. ఇప్పటి వరకు దాదాపు 33,929 ప్రాపర్టీస్ ఎంక్వైరీ చేసి అందులో 13,457 ఇప్పటికే పూర్తి చేశారు. తర్వాత దీన్ని అడిషనల్ డిజితో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి, ఇంకా దీనికి సంబంధించిన వివరాలను మీకు తెలియజేయడం జరుగుతుంది.

అదేవిధంగా గౌరవ సభ్యులు రాజేందరన్న ఈ ఇంటర్‌క్యాస్ట్ మ్యారేజీలకు సంబంధించిన ఇన్సెన్‌టీవ్స్ పెండింగులో ఉందని చెప్పారు. 2021-2022 సంవత్సరానికి సంబంధించి పూర్తిగా క్లియరైపోయింది. 2022-2023 సంవత్సరానికి గాను ఒక 342 మందికి ఇన్సెన్‌టీవ్స్ ఇచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పనిసరిగా ఇవ్వడం జరుగుతుంది, ధన్యవాదాలు అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER :- Now, I request the Minister for Scheduled Tribes Welfare, Women and Children Welfare to give reply to the Demands for Grants for Tribal Welfare and also to the Demands for Grants for Women, Children and Disabled Welfare.

శ్రీమతి సత్యవతి రాథోడ్ :- థాంక్యూ అధ్యక్షా. గిరిజన సంక్షేమం మరియు మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించి పద్దుల మీద గౌరవ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ గారు, శ్రీధర్‌బాబు గారు, శంకర్‌నాయక్ గారు, అక్బరుద్దీన్ ఓవెసీ గారు, నన్నపునేని నరేందర్ గారు, రఘునందన్‌రావు గారు, మెతుకు ఆనంద్ గారు, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గార్లు అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు, అలాగే కొన్ని విమర్శలు కూడా చేశారు. తప్పకుండా వాటిని స్వీకరిస్తూ, నేను నా సమాధానంలో రిప్లై ఇస్తానని

తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ ఎనిమిదిన్నర ఏళ్లకాలంలో గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి పాలన గిరిజన సంక్షేమానికి ఒక స్వర్ణయుగమని చెప్పవచ్చు. గిరిజనుల అస్తిత్వాన్ని గుర్తించి, వారి దశాబ్దాల డిమాండ్ అయిన తండాలను, గూడెంలను గ్రామ పంచాయతీలుగా చేసి, వారిని పాలకులుగా చేసి, ప్రతి నివాసాన్ని వెలుగుతో నింపి, ప్రతి ఆవాసానికి రహదారులు వేసి, ఆత్మ గౌరవ భవనాలతో ఆకాశమంత ఎత్తులో నిలిపి, గిరిజన ఆదివాసి సంస్కృతులు, సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పి, గిరిజన పండుగలు, జాతర్లను అధికారికంగా నిర్వహించి, జనాభా శాతం కంటే అధికంగా నిధులు కేటాయించడంతోపాటు గిరిజన రిజర్వేషన్ 6 నుంచి 10 శాతానికి పెంచి, గిరిజన సంక్షేమానికి, అభివృద్ధికి ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి సంబంధించి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ.1,824కోట్ల అధిక మొత్తాన్ని మా జాతి సంక్షేమానికి కేటాయించినందుకు తద్వారా ఈ జాతి బిడ్డల పట్ల వారికి ఉన్న ప్రేమను, చిత్తశుద్ధిని చాటిన మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారికి, గౌరవ ఆర్థికశాఖామాత్యులు హరీష్‌రావు గారికి నేను జాతి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రగతి రథానికి సారథ్యం వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గిరిజనులకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, వాటి ఫలాలను గిరిజనుల అనుభవంలోకి తీసుకొచ్చారు. అందులో భాగంగానే అనేక రోజులుగా గిరిజనులు కలగంటున్న, ఆందోళన చేస్తున్న "మా తండాలో మా రాజ్యం" "మా గూడెంలో మా రాజ్యం" అనే కలను సాకారం చేస్తూ 2,471 తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి, అంతకంటే ముందున్న మొత్తం 3146 గ్రామ పంచాయతీల్లో మా గిరిజన బిడ్డలు ఆత్మ గౌరవంతో పరిపాలించే అవకాశమిస్తూనే, పోయిన బడ్జెట్‌లో రూ.20 లక్షల చొప్పున అన్ని గ్రామ పంచాయతీలకు నూతన పరిపాలన భవనాలను ఇచ్చి, ఈ సంవత్సరం రూ.600 కోట్లతో వాటికి మంజూరు ఇచ్చినందుకు మా గౌరవ సర్పంచ్ యువకులందరి తరఫున నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అలాగే మారుమూల గిరిజన ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 1,682 గిరిజన ఆవాసాలకు రూ.1,276కోట్లు వెచ్చించి బి.టి. లింక్ రోడ్లు గతంలో నిర్మించినా మధ్యలో కొవిడ్ వచ్చి కొంత ఆగిపోయినప్పటికీ పోయిన బడ్జెట్‌లో అప్పుడు రూ.1,276 కోట్ల కంటే రూ.1500కోట్లు ఎక్కువగా మంజూరు ఇచ్చి అన్ని తండాల బి.టి. రోడ్లు, కనెక్టివిటి రోడ్లకు మంజూరు ఇచ్చి మా గిరిజనులు ఎక్కడా కావడిలు మోయకుండా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న వాళ్లను జనజీవన స్రవంతిలో అందరితో కలిసి జీవించే ఒక గొప్ప అవకాశమిస్తూ, ఈ బడ్జెటులో కూడా మిగిలిపోయిన వాటికి రూ.600కోట్లు కేటాయించినందుకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల తర్వాత కూడా అనేక గిరిజన ఆవాసాలకు సరిగా కరెంటు లేక, ఉంటే త్రీ ఫేస్ కరెంటు లేకుండా ఉండకూడదని ఎన్నింటికి సహజంగా ఇవ్వగలుగుతారో ఇవ్వండి మిగిలిన వాటికి సోలార్ విధానంతోనైనా ఇవ్వాలని గత రెండు బడ్జెటులో రూ.220 కోట్లు వెచ్చించి దాదాపు 467 ఆవాసాలకు సింగిల్ ఫేస్, త్రీ ఫేస్ కరెంటునిచ్చి రాని వాటికి సోలార్‌తో ఇచ్చి వాళ్ల చీకటి బతుకులో వెలుగు నింపిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఎక్కడైనా మిగిలిపోయి ఉంటే ఈ బడ్జెటులో రూ.65కోట్లతో వాటిని కూడా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినందుకు, అలాగే గౌరవ మంత్రివర్యులు ఇందాకే చెప్పినట్లు ప్రతి గిరిజన కుటుంబానికి 101 యూనిట్లు ఉచితంగా విద్యుత్తును ఇవ్వడం కోసం రూ.192కోట్లు ఇప్పటికే వారి కోసం వెచ్చించి పనులు పూర్తి చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

7.50 రా. ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో లిటరసీ రేటు చాలా తక్కువగా ఉండేది అందులో గిరిజన ఆడబిడ్డలు

చాలా తక్కువగా ఉండేవారు. కానీ ఈ రాష్ట్రం సిద్ధించక ముందు ఈరాష్ట్రంలో 75 సంవత్సరాలలో 91 గురుకుల పాఠశాలలుండేవి. కానీ మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన ఎనిమిదేండ్లలో 93 గురుకుల పాఠశాలలు ఇచ్చింది, మొత్తం 187 గురుకుల పాఠశాలలు నడుస్తున్నవి. ఈ గురుకుల పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం అందిస్తూ ముందుకు పోతున్నాయి. అవకాశం ఇవ్వాలే గాని ఆకాశమే హద్దుగా మన బిడ్డలను ప్రోత్సహిస్తూ వారిని ముందుకు తీసుకువెళ్లడం కేసిఆర్‌గారి నాయకత్వంలో మనం చూస్తున్నాం.

అలాగే మన రాష్ట్రంలో 183 ప్రీ మెట్రిక్ హాస్టళ్లు, ఉన్నాయి వీటి ద్వారా 19,782 విద్యార్థులు ఉచితంగా విద్యతోబాటు వసతులు కూడా పొందుతున్నారు. వీటితో బాటు వారికి కావలసిన యూనిఫార్మ్స్, కాస్మోటిక్స్ చార్జీలు కూడా అందచేస్తున్నాము. అంతేకాకుండా 163 పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్ల ద్వారా 24,896 మంది విద్యార్థిని, విద్యార్థులకు వసతులు ఏర్పాటు చేశాము. ఇవేకాకుండా 1432 గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల ద్వారా 20,238 మంది విద్యార్థులకు గిరిజన సంక్షేమ శాఖ విద్యను అందచేస్తుంది. ఈ శాఖలన్నింటికి కూడా మా ప్రభుత్వం 900కోట్ల రూపాయలు వెచ్చించడం జరుగుతుంది. మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో బిల్డింగ్‌లు, కొన్ని వసతులు సరిగా లేవని ఈ సంవత్సరం 200 కోట్ల రూపాయలను కేటాయించి కొన్ని కొత్త బ్లాక్‌లను నిర్మించాలని నిర్ణయించడం జరిగింది. భారతదేశంలో గురుకుల విద్యలో ఎక్కడా లేని విధంగా గిరిజన సంక్షేమ శాఖలో ఒక ఇంటిగ్రేటెడ్ లా కాలేజీ ఉందన్నా, ఒక సైనిక పాఠశాల ఉందన్నా, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు గానీ , ఒక ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సు,ఫోటోగ్రఫీ కోర్సు, కానీ ఇలాంటి ఎన్నో కోర్సులు ప్రవేశ పెట్టి రాష్ట్రంలో 808 పాఠశాలల ద్వారా 1,87,992 మంది విద్యార్థులకు గాను ఈ మొత్తం బడ్జెట్‌లో 1280కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగింది. దీనిద్వారా ఇప్పుడు గిరిజనులు అంటే తూ తూ మంత్రంగా కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివేవారి ఉత్తీర్ణతా శాతం కంటే గిరిజన పాఠశాలలో చదువుతున్న వారి ఉత్తీర్ణతా శాతం sscలో 96శాతంగా ఉంది, ఇంటర్‌మీడియట్‌లో 85శాతం, అలాగే ఇటీవల మన రాష్ట్రపతి గారు తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించినపుడు పివిటీజీస్‌లో కొలాం పిల్లలు NITలో, IITలో డాక్టర్లుగా చదువుతున్న వారిని చూసి అబ్బురపడి వారందరిని అభినందించి వారిని సన్మానించడం మరిచిపోలేని సంఘటనగా చెప్పవచ్చు . అవేకాకుండా రాష్ట్రంలో తెలంగాణ వచ్చాక గిరిజన సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించి చెప్పినప్పుడు వాటి ద్వారా గిరిజన విద్యార్థులు సాధించిన ఫలితాలు చూసి మాశాఖను, మా సెక్రటరీగారిని, మా ఎంటైర్ టీమ్‌ను వారు మనస్ఫూర్తిగా అభినందించడం మాకు చాలా సంతోషాన్ని కలిగించిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ సంవత్సరం దాదాపు IITలో 565 మందికి NIT, IIITలో కలిపి 374 మంది విద్యార్థులకు, మెడికల్‌లో 194 మందికి వివిధ యూనివర్సిటీలలో మాగురుకుల విద్యార్థులు చదువుతున్నారని చెప్పడం చాలా గర్వకారణంగా ఉంది. సెంట్రల్ యూనివర్సిటీలలో 273 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మొత్తం 1307 మంది విద్యార్థులు అడ్మిషన్‌లు పొంది అవకాశం ఇస్తే ఎవరికి తీసిపోని విధంగా వారు వారి సత్తా చాటుతున్నారు ఈ సందర్భంగా వారందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ విధంగా గురుకుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మన రాష్ట్రంలో ఉన్న అనేక గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపిన మన గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గత ఏడాది సెప్టెంబర్ 17న గౌరవ ముఖ్యమంత్రిగారు హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న ఆత్మగౌరవ భవనాలు, సంత్ సేవాలాల్ బంజారా భవన్‌ను గానీ , ఆదివాసీ యోధుడు కొమరం భీం భవన్‌ను గానీ ప్రారంభం చేసి లక్షలాది మంది మాగిరిజన బిడ్డలను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించి 10శాతం రిజర్వేషన్‌ను కూడా ఇస్తానని ప్రకటించడం ద్వారా ఈ సంవత్సరం ఎంసెట్‌లో, నీట్‌లో వచ్చిన విద్యార్థులకు ఆరు శాతం నుండి, పది శాతం పెంచడం

ద్వారా 3195 మంది ఇంజనీరింగ్ సీట్లు, 189 మంది మెడికల్ సీట్లు పొందడం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం అన్ని జిల్లాలకు స్టడీసర్కిల్స్‌ను పెట్టమనడం జరిగింది. ఆమాట ప్రకారం స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. గిరిజన విద్యార్థులు చదువు పూర్తి చేసిన తరువాత వారిని రోడ్ల మీద వదిలేయవద్దని గిరిజన సంక్షేమ శాఖలు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్‌ను నిర్వహించుకోవాలని వాటి ద్వారా చదువు పూర్తి చేసిన వారు ఉద్యోగాలు రాబట్టడమే ప్రామాణికంగా ఆ సర్కిల్స్ పని చేయాలని చెప్పడం జరిగింది. ఇంతేకాకుండా రికార్డు స్థాయిలో 123 మంది గిరిజన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారంటే ఇది చాలా గర్వంగా ఉంది. ఇది చాలా గొప్ప అవకాశంగా భావిస్తున్నాము. మన ముఖ్యమంత్రిగారు రిజర్వేషన్ పెంచడం ద్వారా మన రాష్ట్రంలో 91వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ రావడం, ఈ రిజర్వేషన్ రావడం విద్యార్థులకు బాగా కలిసి వచ్చిందని తెలియజేస్తున్నాను. ఈ రిజర్వేషన్ వచ్చి ఉండకపోతే కేవలం 6 వేల మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చిఉండేవి రిజర్వేషన్ మూలంగా తొంభై వేలకు పది శాతం అంటే తొమ్మిదివేల విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది. అంటే అదనంగా నాలుగు వేల మంది కుటుంబాలలో వెలుగు నిండిందని చెప్పవచ్చు. కేసీఆర్ గారు ఇంత నేరుగా రిజర్వేషన్ ఇవ్వడమనేది మేము జీవితంలో మర్చిపోలేని సంఘటన ఈ రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా విద్య, ఉద్యోగాలలో, ప్రమోషన్‌లు వస్తాయి. నిజంగా 2022వ సంవత్సరం మా గిరిజనబిడ్డలకు ఒక సువర్ణ అవకాశంగా చెప్పవచ్చు. ఈమధ్య అడ్వాన్స్ JEE మెయిన్స్ రిజల్ట్ వచ్చాయి అందులో గిరిజన సంక్షేమ శాఖలో చదువుకునే విద్యార్థులు 467 మంది ఉత్తీర్ణత సాధించారు, ఇది నిజంగా పెద్ద రికార్డు అనిచెప్పవచ్చు. గతంలో ఎక్కడో ఒకటి అర రిజల్ట్ వచ్చేవి. మా ప్రభుత్వం పోటీ పరీక్షలకు సన్నద్ధత చేస్తున్న తరువాత వారు సాధించే ఫలితాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఇదేవిధంగా భవిష్యత్తులో ఇంజనీరింగ్‌లో, మెడిసిన్‌లో అనేక మంది గిరిజన బిడ్డలు మంచి ఉత్తీర్ణతతో సీట్లు సాధిస్తారని తెలియజేస్తున్నాను. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎక్కడ చదువుకున్నా గాని మనం ఫీజు రీయింబర్స్ చేస్తాం దేశంలోనే కాదు విదేశాలలో చదువుకునే గిరిజన బిడ్డలకు ఇచ్చే అంబేద్కర్ ఓవర్‌సీస్ ద్వారా ఈ రాష్ట్రంలో ఇప్పటికే 350 మంది గిరిజన విద్యార్థులు బయటకు పోయి చదువుకుంటున్నారు. వారి కోసం 55కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగింది. గిరిజన సంక్షేమ శాఖ పటిష్టంగా పని చేయాలంటే గతంలో 10 జిల్లాలుగా ఉన్నది 33 జిల్లాలుగా ఏర్పడింది కాబట్టి మాశాఖలో కూడా 1650 ఉద్యోగాలను కూడా భర్తీ చేసుకోబోతున్నామని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారి ఆలోచన ప్రకారం గిరిజన విద్యార్థులంటే ఉద్యోగాలు మాత్రమే కాదు ఒకరి దగ్గర ఉద్యోగం చేయడమే కాకుండా వారే పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయిలో ఉండాలని వాళ్లను కూడా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని తీసుకున్న నిర్ణయం సీఎం ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అని ఈ రాష్ట్రంలోనే కొత్త కార్యక్రమం.

8.00 రా. దేశంలో ప్రతిష్టాత్మకమైన, మన రాష్ట్రంలో ఉన్న ఐఎస్‌బీలో శిక్షణ ఇచ్చి ఎస్‌బీఐ లాంటి బ్యాంకులకు టైఅప్ చేయడం ద్వారా ఇప్పటికే ఆ పిల్లలకు దాదాపు రూ.50 కోట్ల సబ్సిడీగా ఇచ్చాము. ఈ సంవత్సరం 300 మందిని ఎంపిక చేసుకున్నాము. ఇప్పటివరకు ఈ స్కీం మొదలైనప్పటి నుంచి 300 మందికిగాను పరిశ్రములు పెట్టకోడానికి రూ.103 కోట్లు సబ్సిడీగా వెచ్చించడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం కూడా 200 మందిని ఎంపిక చేసుకొని వాళ్లకు శిక్షణ ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే గిరిజన బిడ్డలు, చదువుకొని ఊళ్లల్లో ఉండి వాళ్ల జీవనోపాధిని చూసుకునే వారికోసం ఎకనామిక్ సపోర్ట్ స్కీం ద్వారా ఇప్పటికే అనేక మంది లబ్ధి పొందారు. ఈ సంవత్సరం రూ.260కోట్లు కేటాయించి, 25,000 కుటుంబాలను వృద్ధిలోకి తీసుకురావాలని ఆలోచిస్తున్నాము. గతంలో 22,000 మంది గిరిజన యువకుల కోసం రూ.323 కోట్లు కేటాయించామని తెలియజేసుకుంటూ ఈ రోజు గిరిజనులకు రైతుబంధు

ఇవ్వడం ద్వారా వాళ్లకు ఉన్న సొంత పట్టా భూములతోపాటు, గతంలో ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా ఇచ్చిన మూడు లక్షల పై చిలుకు ఎకరాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ఎనిమిది లక్షల పైచిలుకు రైతులకు రూ.305 కోట్లను రైతుబంధు కింద అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గిరి వికాసం– ఎక్కడో అడువులల్లో ఉండే బిడ్డలు, రైతులు వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను చదును చేసుకోలేరు, వాళ్లకు ఎవరూ సహాయం చేయరు కాబట్టి ప్రతి సంవత్సరం మనం గిరి వికాసం కింద బోర్లు వేయడం కానీ, III ఫేజ్ కరెంటు ఇవ్వడం, ఆ భూములను వ్యవసాయానికి యోగ్యంగా తయారు చేయడం ద్వారా అనేక మంది రైతులు లబ్ధిపొందుతున్నారు. ఇప్పటికే 56,613 ఎకరాల భూమికి సంబంధించి రూ.98,23,00,000 ఖర్చు చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో 19,600 రైతులకు సంబంధించి రూ.150 కోట్లలను ఈ పద్దులో పొందుపరుచుకోవడం జరిగింది. అలాగే గౌరవ సభ్యులు అందరికీ ఆందోళన ఉంది. శ్రీధర్‌బాబు గారు, భట్టి గారు మాట్లాడారు చాలా మంది సభ్యులు చాలా రోజుల నుంచి పోడు భూముల గురించి చెబుతున్నారు. భూములు ఇవ్వడంలేదని చెబుతున్నారు. ఈ రోజు పోడు రైతుల కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు సమగ్రంగా ఎక్కడా ఇబ్బంది లేకుండా ఎక్కువమందికి లబ్ధి చేయడం ఏ విధంగా అని, వాళ్లు తిరిగి అడవుల జోలికి పోకుండా చూడడం ఏ విధంగా అని సమగ్రంగా చర్చించడానికి గతంలో ఒక క్యాబినేట్ సబ్ కమిటి వేశారు. ఆ కమిటిలో వచ్చిన సూచనల మేరకు గ్రామాలల్లో ఫీల్డ్ లెవల్‌లో, డివిజన్లలో, జిల్లాలో సర్వేలు అన్నీ పూర్తి చేసుకున్నాము. ముఖ్యమంత్రిగారి చేతుల మీదగా త్వరలోనే ఆ చట్టానికి లోబడి అర్హులైన పేద గిరిజనులకు మా ఆదివాసి బిడ్డలకు త్వరలోనే పోడు సమస్యను అవకాశం ఉంటే ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా అవసరమైతే ఈ నెలలోనే పోడు పట్టాలను రైతులకు ఇవ్వబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ఈ రోజు హైదరాబాద్ నడిబొడ్డున ఉండే ఆదివాసీ బంజారా భవన్, సేవాలాల్ భవన్ తోపాటు ఈ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.50 కోట్లతో 32 ఆదివాసీ బంజారా భవన్‌లను మనం నిర్మాణం చేసుకున్నాము. ఇప్పుడు రూ.34.52 కోట్లతో మిగతా భవనాలను నిర్మాణంలో ఉన్నాయని చాలా మంది మంత్రులు, శాసనసభ్యులు మాకు కూడా కావాలని అడుగుతున్నారు, తప్పకుండా వాటిని కూడా పరిశీలిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గతంలో గిరిజనుల సంస్కృతి అంటే అందరికీ చిన్న చూపు ఉండేది. వాళ్ల సాంప్రదాయాలు అంటే కొంచెం ఎడమొహం, పెడమొహంగా చూసే వాళ్లు. కానీ గిరిజనులు కూడా ఈ సమాజంలో సగౌరవంగా ఉండే విధంగా గిరిజనుల సంస్కృతిని, సాంప్రదాయాలను, ఆత్మగౌరవంతో పండుగలను వాళ్లు చేసేకునే విధంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ సిద్ధించిన తర్వాత మాత్రమే మనము చేస్తున్నాము. ఎందుకంటే 285 ఏళ్ల క్రితం పుట్టిన సేవాలాల్ మా అందరికీ ఆదర్శప్రాయుడు, మాకు మార్గదర్శి. కానీ ఎవరూ ఆయనను గుర్తించలేదు, గతంలో స్వాతంత్ర్య పోరాటంలో గానీ, ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన కొమురం భీంను కూడా ఎవరూ గౌరవించలేదు. కెసిఆర్‌గారు మాత్రమే సేవాలాల్ పుట్టిన స్థలం జోడే ఘాట్‌ను రూ.25 కోట్లతో అభివృద్ధి చేయడం, వారి పేరున హైదరాబాద్‌లో భవన్ కట్టించడం, వారి జయంతిని, వర్ధంతిని అధికారికంగా చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. దానికి ప్రతి సంవత్సరం కోటి రూపాయలు నిధులు ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే సేవాలాల్ జయంతి ఈ నెల 15వ తారీఖున వస్తుంది. తప్పకుండా ఈసారి ఎక్కడెక్కడో నిర్వహించుకున్న ప్రతి ఒక్కరూ బంజారహిల్స్ నడిబొడ్డున ఉన్న బంజారా భవన్‌లో నిర్వహించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాము. సమ్మక్క-సారలమ్మ పుట్టినప్పటి నుండి స్వాతంత్ర్యం రాకముందు నుంచి అక్కడ వున్నట్లు ఆనవాళ్లు ఉన్నాయి. కానీ ఎవ్వరూ ఆ జాతరను ఇంత గొప్పగా, అధికారికంగా

నిర్వహించిన దాఖలాలు లేవు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రూ.354 కోట్లు, నాలుగు జాతరలకు వెచ్చించి, వచ్చే భక్తుల సౌకర్యాలు మెరుగుపరచడంగానీ, జాతర సమర్థవంతంగా నిర్వహించడంగానీ, అక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం చరిత్రలో ఇదే మొదటిసారి. అదేకాదు మొన్న 1,2,3,4 తారీఖులలో మినీ జాతరను కూడా నిర్వహించాము. దానికి కూడా రూ.3.10 కోట్లు వెచ్చించాము. గతంలో ఎప్పుడూ మినీ జాతరకు పైసా ఇవ్వలేదు. కానీ ఈ సంవత్సరం కూడా రూ.3.10 కోట్లు ఇచ్చాము. మళ్లీ 2024లో జాతర రాబోతుంది కాబట్టి దానికి కూడా ఇప్పుడు నిధులు కేటాయించుకున్నామంటే ఈ జాతి పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందనే దానికి ఇది ఒక ఉదాహరణ.

అదే కాదు గోండ్ల నాగోబా జాతరకు మొన్న మేము వెళ్లి వచ్చాము. దాదాపు రూ.10 కోట్లు నాగోబా దేవాలయం అభివృద్ధికి మేము ఇవ్వడం జరిగింది. కొమురం భీం, జంగుబాయి జాతరలను ఇంకా అనేక జాతరలను మనం అధికారికంగా నిర్వహిస్తున్నాము. జాతర నిర్వహణ కోసం రూ.3 కోట్లు ఈ బడ్జెట్‌లో పెట్టుకున్నామని తెలియజేస్తూ.. ఈ సభ నుంచి కేంద్ర ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మా ఆదివాసీ, గిరిజనుల పట్ల మీకు ప్రేమ ఉంటే మాకు ఏం నిధులు ఇవ్వవద్దు కానీ ఈ ప్రాంతంలో ఆదివాసీల జాతర, గిరిజన కుంభమేళా అయిన సమ్మక్క-సారలమ్మ జాతరను, జాతీయ జాతరగా గుర్తించాలని మరొకసారి ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్‌గారి నాయకత్వంలో ప్రతి పండుగను, ప్రతి గిరిజనుల అవసరాలను, ప్రతి గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మనం ముందుకు పోతున్న తరుణంలో 2017లో ఇక్కడి నుంచి గిరిజనుల రిజర్వేషన్ పెంచాలని తీర్మానం చేశాము. అయిదేళ్లుగా పక్కన పెట్టి ఉలుకు పలుకు లేకుండా మాట్లాడలేదు. కానీ ముఖ్యమంత్రిగారు గిరిజనులు నష్టపోతున్నారు, వారికి న్యాయం చేయాలని మొన్న నిర్ణయం తీసుకున్నారు. తద్వారా అనేకమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయి. మనం ఇక్కడ రిజర్వేషన్ పెంచుకున్నాము, ఈ సభ ద్వారా నేను ఇంకో విజ్ఞప్తి కూడా కేంద్ర ప్రభుత్వానికి చేస్తున్నాను. 71 జనాభా లెక్కల ఆధారంగా 50 ఏళ్ల క్రితం దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం దళితులకు 15 శాతం, గిరిజనులకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నది. 50 ఏళ్లు అయిపోయింది ఒకవైపు 50 ఏళ్లుగా ఒక్కసారి కూడా సమీక్షించలేదు. గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కావచ్చు, ఇప్పుడున్న భారతీయ జనతా పార్టీ కావచ్చు. నేను విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా సంవత్సరాలుగా అంటే ఆ రోజు 50 ఏళ్ల క్రితం 100 కోట్లు ఉన్న భారతదేశ జనాభా ఈ రోజు 140 కోట్లు అయింది. ఇంత జనాభా పెరిగితే మా జనాభా పెరగలేదా? మా జాతులు ఏమైనా గొడ్డు పోయాయా అని నేను ప్రశ్నిస్తున్నాను. మన రిజర్వేషన్ పెంచకపోవడం కాకుండా అనేక కులాలను ఈ జాబితాలో చేర్చారు. నాకు తెలిసి, నాకు అవగాహన ఉన్నంత మేరకు దాదాపు 200 కులాలను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చారు. చేర్చండి కానీ మా శాతం.. ఈ రోజు 2021 సెన్సెస్ వస్తోంది 50 ఏళ్లు అయిపోతుంది. 2001 జనాభా లెక్కల ప్రకారం, ఆ దామాషా ప్రకారం మాకు రావాల్సిన రిజర్వేషన్ పెంచండి. ఒక వైపు ఇన్నేళ్లుగా కేంద్రప్రభుత్వంలో మాకు రావాల్సిన ఉద్యోగ, విద్య అవకాశాలు రాకుండా పోయాయి, ఇంకోవైపు మీరు తీసుకువస్తున్న అనేక డొంకదారు కార్యక్రమాల వల్ల ఈ రోజు రైల్వేను ప్రైవేటీకరణ చేయడం, ఎల్ఐసీలాంటి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఉన్న ఉద్యోగాలు కూడా ఊడే అవకాశం ఉంది.

8.10 రా. ఇక్కడ సభలో భారతీయ జనతాపార్టీ నాయకులు మా సోదరులు గౌరవనీయులు ఈటల రాజేందర్‌గారు ఉన్నారు. వారు కూడా దళిత, గిరిజనుల గురించి ఆవేదనతో మాట్లాడుతారు. మేము వారిని అడుగుతున్నాము, వారి పార్లమెంటు సభ్యులు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దళిత, గిరిజనులకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్యాయం జరిగిందని దేశ వ్యాప్తంగా చర్చ

జరుగుతున్నది. కానీ న్యాయంగా రావాల్సిన వాటా కూడా రాకపోతే ఇది సరైనా విధానం కాదు కాబట్టి కేంద్రప్రభుత్వాన్ని నేను ఒక గిరిజన బిడ్డగా, గిరిజన, దళిత బిడ్డలందరి తరపున గిరిజనుల రిజర్వేషన్ పెంచాలని కోరుతున్నాను. విభజన చట్టంలో గతంలో పార్లమెంటు సాక్షిగా అనేక హామీలిచ్చారు, అది మన హక్కు. రెండు రాష్ట్రాలకు రెండు ట్రైబల్ విశ్వవిద్యాలయాలు ఇవ్వాలని తీర్మానం చేశారు. 2016-17లోనే మన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ట్రైబల్ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలని నివేదికలు ఇస్తే దాన్ని ఆరోజు సెంట్రల్ యూనివర్సిటీ నోడల్ ఏజెన్సీగా పరిశీలించి స్థలం ఇవ్వమని అడిగారు. మన రాష్ట్రప్రభుత్వం యూనివర్సిటీ ఏర్పాటు కోసం రెండు, మూడు జాగాలు చూపిస్తే ఒప్పుకోకుండా చివరగా 2018వ సంవత్సరంలో ములుగులోని గట్టమ్మ దగ్గర స్థలం వాళ్లు ఒప్పుకుంటే మూడు వందల యాభై నాలుగు ఎకరాల నాలుగు గుంటల స్థలాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ట్రైబల్ యూనివర్సిటీకి కేటాయించమని సెంట్రల్ యూనివర్సిటీకి అప్పజెప్పడం జరిగింది. జాగ అప్పజెప్పి మూడేళ్లు అవుతున్నది. ఎందుకు ఈ విషయాన్ని చెబుతున్నానంటే ఆ జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా నేనే ఉన్నాను. స్వయంగా ప్రతిపక్షసభ్యురాలు కూడా సభలో ఉన్నారు. వారు కూడా నాతో వచ్చారు. మేమిద్దరం అక్కడకు వెళ్లి ఆ స్థలాన్ని చూశాము. జాగ ఇచ్చి మూడేళ్లు అయింది. వాళ్లు అడిగినప్పుడే తాత్కాలికంగా యూనివర్సిటీ నడవడానికి కావాల్సిన విధంగా ఒక వైటిసి బిల్డింగ్ కానీ పక్కన ఉన్న బిల్డింగ్‌లన్నీ ఖాళీ చేసి వాళ్లకు అప్పజెప్పడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క ఎకరం భూమి ఇవ్వకున్నా, ఇప్పటివరకూ ఏమీ కట్టకున్నా అక్కడ యూనివర్సిటీని మొదలుపెట్టి రెండేళ్లయింది. మన బిడ్డలకు మనమేమో మన స్థాయిలో ఉండే అన్ని అవకాశాలు కల్పించి వృద్ధిలోకి రావాలని మనం కోరుకుంటుంటే మనకు రావాల్సిన హక్కు మన పిల్లలు ఉన్నత విద్యలు చదువకుండా వాటికి దూరమయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. మొన్నటికి మొన్న రెండు బడ్జెట్లల్లో ఒకసారి 40 కోట్ల రూపాయలు, మరోసారి 37కోట్ల రూపాయలు రెండు యూనివర్సిటీల పేర్లమీద కేటాయించిన మంత్రి స్వయంగా పార్లమెంటును తప్పుదోవపట్టించే విధంగా ఇటువంటి ప్రతిపాదనే లేదని అసత్యం మాట్లాడి కొంత ఆందోళనకు గురి చేశారు. ఇప్పటికైనా బిజేపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మా గౌరవ పార్లమెంటు సభ్యులు ఒకరు పెద్ద కేంద్ర మంత్రిగారు, మరొకరు రాష్ట్రానికే అధ్యక్షులు వారు గిరిజనుల దగ్గరకు వెళ్లి ఓట్లు వేయమని అడిగినా, ఏదైనా ఇది చేస్తున్నామని చెప్పే ముందు గిరిజనులకు కేంద్రంలో ఉన్న వారి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని కూడా ప్రశ్నించాలని,తప్పకుండా ట్రైబల్ యూనివర్సిటీ మీద కూడా మాట్లాడాలి. పార్లమెంటు ఇంకా జరుగుతున్నది. గత పార్లమెంటు సమావేశాల సమయంలో దీనిని సభలో ప్లేస్ చేశారు కానీ చర్చకు తీసుకోలేదు. ఈ పార్లమెంటు సమావేశాలలోనైనా చర్చకు తీసుకోవాలని సభాముఖంగా నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకోవైపు ఈ జాతిలో పుట్టి పెరిగిన బిడ్డ పార్లమెంటు సభ్యుడు అయితే ఈ జాతికి ఇంకా రావాల్సినవి ఏదైనా ఉంటే అవకాశాల కోసం అడగాలి. ఈ జాతిలో గిరిజనులుగా ఉన్న ఆదివాసీల నుంచి లంబాడీలను తీసివేయమని చెప్పి ప్రధానమంత్రి గారిని కలుస్తున్నారు.

మనం మన రాష్ట్రంలో రిజర్వేషన్‌ను పెంచుకుంటే దాని మీద ఆందోళన చేయమని పిలుపునిస్తున్నారు. ఒకవైపు కేంద్రం ఏమి ఇస్తుందో లేదో అని చూస్తున్న క్రమంలో మేము వస్తే వెంటనే ఇస్తామని చెప్పారు. మనం ఇచ్చిన తర్వాత ఒక పార్లమెంటు సభ్యుడు ప్రధాని దగ్గరకు వెళ్లి అందరిని కూడగట్టుకొని మాట్లాడుతున్నారు. ఇది ఆయన సొంత అభిప్రాయమా లేక భారతీయ జనతాపార్టీ అభిప్రాయమా అని నేను అడుగుతున్నాను. అందరం కలిసి 10శాతం రిజర్వేషన్ కోసమే ఇన్ని రోజులు కొట్లాడాము. ఒక జాతిని తీసివేయమని చెబుతున్నారు. అందరం వెనుకబడిన వాళ్లమే. తనకు స్పెషల్‌గా కావాలంటే ఇంకేమి చేయడం ద్వారా ఆదివాసి బిడ్డలు వృద్ధిలోకి వస్తారో చెప్పాల్సిన బాధ్యత ఉన్నది. ఒక పార్లమెంటు సభ్యునిగా ఆయన స్థాయి మరచి రకరకాల

కార్యక్రమాలు చేస్తున్నారు. నేను భారతీయ జనతాపార్టీ సభ్యులను అడుగుతున్నాను. వారి సొంత అభిప్రాయమైతే భారతీయ జనతాపార్టీ ఆయన మీద చర్య తీసుకోవాలి లేదంటే భారతీయ జనతాపార్టీ ఆలోచనగా తెలంగాణలో ఉండే గిరిజన బిడ్డలకు సమాధానం చెప్పాలని నేను అడుగుతున్నాను. ఒకవైపు మా దురదృష్టమేమంటే, ట్రైబల్ యూనివర్సిటీ ఉమ్మడి వరంగల్ జిల్లాకే అన్నారు కానీ అదీ రాలేదు. కోచ్ ఫ్యాక్టరీ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఖాజీపేటకు అన్నారు కానీ అదీ రాలేదు. బయ్యారం స్టీల్ ప్లాంటును మా జిల్లాకు ఇస్తామన్నారు. గతంలో రక్షణ స్టీల్స్, వైజాగ్ స్టీల్‌కు బయ్యారం ఉక్కును కట్టబెట్టారు. బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు, బయ్యారం ఉక్కు గిరిజనుల హక్కు అని అప్పుడు మేము పెద్దఎత్తున ఆందోళన చేశాము. గతంలో మా ఆందోళన ఇక్కడ ఎదురవుతున్న పరిస్థితిని చూసి విరమించుకున్నారు. కానీ ఇప్పుడేమో అక్కడే ఫ్యాక్టరీ పెట్టి ప్రాజెక్టు తీసుకురండి, మా గిరిజన బిడ్డలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయంటే అది పనికిరాదని చెబుతున్నారు. ఆరోజు పనికి వచ్చింది,ఈ రోజు ఎందుకు పనికిరాదు. ఇవన్నీ చేయకపోవడం ద్వారా ఎక్కువగా నష్టపోయేది మా గిరిజన బిడ్డలే. ఇది మా గిరిజనులకు జరుగుతున్న అన్యాయం కాబట్టి భారతీయ జనతాపార్టీ నాయకులు దీని గురించి మరొక్కసారి సమీక్షించి వారి ప్రభుత్వ పెద్దలకు, వారి పార్టీ పెద్దలకు ఈ రాష్ట్రంలో ఉండే గిరిజనుల తరఫున వాళ్లు మాట్లాడాలి లేకపోతే రాబోయే రోజుల్లో మాకు ఇబ్బందవుతుందనే విషయాన్ని చెప్పాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మరోవైపు నేడు ఉద్యోగ ప్రకటన వచ్చింది. అలాగే టీచర్ల ప్రమోషన్లు వస్తున్నాయి. వివిధ శాఖలల్లో ప్రమోషన్లు ముఖ్యమంత్రిగారి ఆశీర్వాదం వల్ల వస్తున్నాయి. గతంలో జి.ఓ.నెం.3 ద్వారా వచ్చిన మా గిరిజన బిడ్డలు ఉపాధ్యాయులు లేకపోతే వివిధ సంస్థలలో పని చేసేవాళ్లు ఈ జి.ఓ.నెం.3 కట్టివేయడం ద్వారా ఆందోళనకు గురవుతున్నారు. జి.ఓ.నెం.3ని పునఃసమీక్షించమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక రెవ్యూ పిటిషన్‌ను కూడా వేసింది. అంటే తప్పకుండా ఒకవైపు ఉద్యోగాలు పోతున్నాయి, వరోవైపు రిజర్వేషన్ పోతున్నది. మరొక్కసారి భారతీయ జనతాపార్టీ నాయకులు ఈ జి.ఓ.నెం.3 మీద పునఃసమీక్షించాలని మేము కూడా గౌరవ ముఖ్యమంత్రిగారికి చెబుతూ ఉన్నాము. వాళ్లు ఆందోళన చెందకుండా తప్పకుండా వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని నేను తెలియజేస్తున్నాను.

ఇవన్నీ రాకపోవడం ద్వారా అనేకమంది మా గిరిజన బిడ్డలు వాళ్ల ఉపాధి, ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారనేది మా ఆవేదన. చాలా చెప్పాలని ఉంది కానీ నాకు ఇచ్చిన సమయం అయిపోయింది. చివరగా ఇంకో విషయం ఉన్నది. దానిని ఐదు నిమిషాలలో ముగిస్తాను. మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. నేను ముందుగానే చెప్పినట్లు గిరిజనుల కోసం ఇంతగా పాటుపడుతున్న, వారి సంక్షేమ కోసం ఈ పాలన కాలం నిజంగా గిరిజనులకు స్వర్ణయుగం అనడంలో నాకు ఎలాంటి అతిశయోక్తి లేదని తెలియజేస్తున్నారు. గౌరవ శ్రీధర్‌బాబుగారు అడిగిన విషయం గురించి నేను చెప్పిన సమాధానంలో కవర్ అయిందని నేను భావిస్తున్నాను. పోడుకు సంబంధించి కూడా మాట్లాడారు. వారు సభలో లేరు. వారు మాడా ఆఫీసులను వారి దగ్గర నుంచి తీసివేశారని చెప్పారు. వారి జిల్లాకు కూడా నేనే ఇంఛార్జ్‌గా ఉన్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 33 జిల్లాలను చేసుకున్న తరువాత అన్ని జిల్లాలకు డిటిడబ్ల్యూఓలను ఏర్పాటు చేసుకున్నాము. అప్పటి నుంచి మాడాను ఇందులో మెర్జ్ చేశాము. వారి దగ్గర అవసరముంటే నేనే పరిశీలించి తప్పకుండా ఒక అధికారిని అక్కడ ఏర్పాటు చేస్తానని తెలియజేస్తున్నాను. ఎస్‌టి ఎస్‌డిఎఫ్‌లోని నిధులు పూర్తిగా ఖర్చు చేయడం లేదని సభ్యులు చెప్పడం జరిగింది. విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం మూలంగా సింహభాగం నిధులు వాటికే వెళుతాయి. కోవిడ్ సమయంలో దాదాపు రెండు సంవత్సరాలు పాఠశాలలు నడిచి, నడవక కొన్ని పనులు కాలేదు. మీ దృష్టికి ఒక చిన్న అంశాన్ని తీసుకొస్తాను. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన

సంక్షేమానికి కేటాయించిన మొత్తం బడ్జెట్ 76వేల298కోట్ల 68లక్షల రూపాయలు.

8.20 రా. అందులో ఖర్చు చేసింది రూ.51,444.08కోట్లు. నేను ఇందాకే చెప్పాను కొంత ఖర్చు చేయలేకపోయామని. అక్కడ గౌరవ సభ్యురాలు శ్రీమతి అనసూయ గారు ఉంటే బాగుండేది, కానీ వారి పార్టీ సభ్యులు శ్రీ శ్రీధర్ బాబు గారు కూడా లేరు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వాళ్లు కేటాయించిన నిధులు రూ.1,25,460కోట్లు కాగా, ఖర్చు చేసింది మాత్రం రూ.6,867కోట్లు మాత్రమే. అంటే కేటాయించుకున్న నిధుల్లో వారు ఖర్చు చేసింది కేవలం 5.47శాతం మాత్రమే. మేము కేటాయించుకున్న నిధులు పూర్తిగా ఖర్చు పెట్టాలని, ఎక్కడైనా మిగిలిపోతే తిరిగి క్యారీఫార్వర్డ్ చేయాలనేదే ముఖ్యమంత్రి గారి ఆలోచన. మాకంటే ఎక్కువ మనుషులుపెట్టివారు ఎప్పటికప్పుడు మా శాఖపై రెవ్యూ చేస్తూ ఉంటారు. అప్పుడు త్రీఫేజ్ విద్యుత్ లేక ఇబ్బంది పడుతున్నామంటే, దాదాపు రూ.321కోట్లు వెంటనే విడుదల చేయడం జరిగింది. బడ్జెట్‌లో చూపెట్టకున్నా, ఎన్నికల్లో వాగ్దానం ఇవ్వకున్నా నిధులను వెచ్చించడం జరుగుతోంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ డి. శ్రీధర్ బాబు గారు ఇప్పుడే వచ్చారు. వారు మాడా గురించి ప్రస్తావించారు. వారి ప్రాంతంలో ఐటిడిఏ కార్యాలయం కావాలంటే వారితో కూర్చొని మాట్లాడి ప్లేస్ ఏజెన్సీ నుండి పెడతాం. నిధులు ఖర్చు కాలేదన్న దానికి కారణం కూడా చెప్పాను. మేము ఏడేండ్లలో రూ.51,000కోట్లు ఖర్చు చేస్తే, వారి కాంగ్రెస్ పార్టీ హయాంలో ఖర్చు చేసింది కేవలం రూ.6,867కోట్లు మాత్రమే. ఎవరికి ఎవరిమీద ఎక్కువ ప్రేమ, చిత్తశుద్ధి ఉందో దీనిద్వారా అర్థం అవుతుంది. కాబట్టి, సభ్యులెవరైనా కట్‌మోషన్స్ ఇచ్చి ఉంటే వాటిని ఉపసంహరించుకొని ఈ పద్దును ఆమోదించాలని కోరుతున్నాను.

గిరిజనసంక్షేమం గురించి ఎంతగట్టిగా మాట్లాడామో, అంతకన్న గట్టిగా మహిళా సంక్షేమం గురించి మాట్లాడవచ్చు. గతంలో మహిళల ఇబ్బందులపై అనేకసార్లు ధర్నాలు చేయడం జరిగింది. మొన్న మునుగోడు ఎన్నికలప్పుడు నేను అక్కడికి వెళ్లడం జరిగింది. ఆ ప్రాంతంలోని తండాల్లో వారి ఇంటి ముందు ప్రతి మహిళా నళ్లా ద్వారా నీరు పట్టుకుంటుంది. అంటే, ఒకప్పుడు ఫ్లోరైడ్ సోకిన వారిని ప్రధానమంత్రి గారి టెబుల్ మీద పడుకోబెట్టినా చలనం లేకుండా మనసు రాకున్నప్పటికీ, ఈరోజు ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా మన రాష్ట్రం రికార్డుకు ఎక్కింది అంటే దానికి కారణం మహిళలకు మనం ఇచ్చే మిషన్ భగీరథ నీళ్లని చెప్పవచ్చు.

ఈ రాష్ట్రంలో 35,700 అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా బ్రహ్మాండంగా ముఖ్యమంత్రి గారు అమలు చేస్తున్న మహిళా సంక్షేమాన్ని మహిళల దగ్గరకు, పిల్లల దగ్గరికి, వృద్ధుల వద్దకు మేము తీసుకువెళ్తున్నామని చాలా గొప్పగా చెప్పవచ్చు. అందులో ముఖ్యంగా 31,711 ప్రధాన అంగన్‌వాడీలు ఉంటే 3,989 సెంటర్లు మినీ అంగన్‌వాడీలుగా ఉన్నాయి. అప్పటి అవసరాలు తీర్చడానికి ఈ 3,989 వాటిని మినీ అంగన్‌వాడీలుగా పెట్టుకోవడం జరిగింది. కానీ టీచర్ పని, ఆయా పనులు మేమే చేస్తున్నాం. ఈ మినీ అంగన్‌వాడీలను ప్రధాన అంగన్‌వాడీలుగా గుర్తించాలని వారు అడుగుతున్నారు. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారు సానుకూలత వ్యక్తం చేశారు. త్వరలో వాళ్లందరినీ కూడా ప్రధాన అంగన్ వాడీ టీచర్లుగా గుర్తించబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అంగన్‌వాడీ టీచర్లు ఒక తల్లి గర్భం దాల్చిన రోజు నుండి తాను ఏమి తినాలి, ఎలాంటి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆలోచించి ప్రవేశపెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా వైద్య సేవలని రోజూ ప్రొద్దున లేచినప్పటి నుండి వారి చుట్టూ తిరగడం, వారికి చేసిన పరీక్షల వివరాలన్ని కూడా అప్‌లోడ్ చేయడం ద్వారా తను ఒక ఉద్యోగిగా మారిపోయింది. తెలంగాణ రాకముందు అంగన్‌వాడీ వర్కర్లని సంబోధించేవారిమి. మన ముఖ్యమంత్రి గారే చొరవ తీసుకొని వర్కర్ అనే పదానికి పుల్‌స్టాప్ పెట్టి తెలిసి, తెలియని పేదరికం నుండి వచ్చే తల్లులకు ఒక తల్లి తరువాత తల్లిగా అన్ని సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లను టీచర్లుగా గుర్తించడం

జరిగింది. మన ప్రభుత్వం వచ్చాక అంగన్‌వాడీ టీచర్లకు మూడుసార్లు వేతనాలు పెంచడం జరిగింది. పెంచిన జీతాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 20 శాతమే. దేశ వ్యాప్తంగా ఐసిడిఎస్ సేవలకు 80 శాతం కేంద్రం వాటా ఉంటే, 20శాతం రాష్ట్రవాటా ఉంటుంది. కానీ, దురదృష్టం ఏమిటంటే మనం మూడుసార్లు జీతం పెంచుకున్నా కేంద్రం వారు ఒక్క రూపాయి కూడా పెంచలేదు.

ఆరోగ్య లక్ష్మి ద్వారా కడుపు నిండా భోజనం పెడతాం, గుడ్డు ఇస్తాం, పాలు ఇస్తాం. వాటికి కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచలేదు. నేను స్వయంగా మా అంగన్ వాడీ టీచర్లకు వేతనాలు పెంచాలని కేంద్ర మంత్రివర్యులను కోరగా అది మీ రాష్ట్రం ఇష్టం మేము అంగన్‌వాడీ టీచర్ల వేతనాలు పెంచమని చెప్పారు. తెలంగాణలో అంగన్ వాడీ టీచర్లకు అందిస్తున్న వేతనాలు దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే అధికంగా ఉన్నాయని తెలియజేస్తున్నాను. మన దగ్గర ఒక్కొక్కరికి రూ.13,650/- ఉంటే, రాజస్థాన్‌లో రూ.7,500/-, బిజెపి పరిపాలిస్తున్న మహారాష్ట్రలో రూ.8,325/-, ఉత్తర్‌ప్రదేశ్‌లో రూ.7,000/-. ఇలాంటివి చూస్తున్నప్పుడు మనకు బాధ అనిపిస్తుంటుంది. అక్కడక్కడకు పోయి మనవాళ్లను రెచ్చగొట్టి ధర్నాలు చేస్తారు కొందరు రాజకీయ నాయకులు. కానీ, వాళ్లకు అవకాశం ఉన్నచోట వారికి కూడా ఇచ్చి మన గురించి మాట్లాడితే బాగుంటుంది.

గర్భిణీలకు ఆరోగ్యలక్ష్మితోపాటు, పిల్లలకు బాలామృతం కూడా ఇస్తాం. బాలామృతం కోసం ఈమధ్యనే రూ.45కోట్లతో ఒక ఫ్యాక్టరీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అనాథలకు సంబంధించి సభ్యులు రఘునందన్ రావు గారు ఒక విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. ఈ అనాథలకు సంబంధించి మంత్రివర్యులు ఈశ్వరన్న కొంత సమాధానం చెప్పారు. అయినా నా బాధ్యతగా నేను కూడా చెబుతాను. ఈ రాష్ట్రంలో అనాథలు అనేవాళ్లు ఉండకూడదు, తల్లి, దండ్రులు లేని పిల్లలు ఎవరైనా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వమే తల్లీ, తండ్రీ అయి వారికి కావాల్సినవి అన్నీ కూడా నిర్వహించాలని, దానికి కావాల్సిన ఒక కార్యాచరణను చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. దానికోసం మేము ముందుకు పోతున్నాం. అలాగే సభ్యులు రఘునందన్ రావు గారు మాట్లాడుతూ, అనాథలకు ఇదే గతేనా అని అన్నారు.

అధ్యక్షా, మనం ఇక్కడ ఒక శిశు విహార్‌ని నిర్వహిస్తున్నాం. దానిని దేశ వ్యాప్తంగానే ఒక మోడల్ శిశు విహార్‌గా భారత ప్రభుత్వమే ఎంపిక చేసింది. ఇతర రాష్ట్రాల వారు వచ్చి దానిని చూసి పోతున్నారంటే, మన రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల, అనాథల పట్ల ఏవిధంగా పని చేస్తుంది అనే దానికి ఇదొక ఉదాహరణ. అలాగే షీటీమ్స్ దేశంలోనే ఆదర్శంగా ఉంది. మహిళలకు ఎవరికైనా ఇబ్బందులు వస్తే, సఖీ, భరోసా కేంద్రాలు మహిళలు పుట్టింటికి వచ్చినట్లుగా వారికి ఈ సఖీ, భరోసా కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి. మహిళలకు శిక్షణను ఇచ్చేందుకు మహిళా ప్రాంగణాలను బ్రహ్మాండంగా ముందుకు తీసుకుపోతున్నామని తెలియజేస్తున్నాను.

గతంలో అనేక రోజులుగా మాకు సూపర్‌వైజర్ల కొరత ఉండేది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే సమయంలో, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్న మొదటి శాఖ, మాశాఖ అని గర్వంగా తెలియజేస్తున్నాను. ఎప్పుడో తెలుగుదేశం పార్టీ హయాంలో 142 మందిని సూపర్ వైజర్లుగా నియమించుకుంటే, వారిని ఇప్పుడు రెగ్యులరైజ్ చేసుకోవడం జరిగింది. జెఎన్‌టియు యూనివర్సిటీ నుండి 426 మందిని ఎంపిక చేసుకొని మా సర్వీస్‌కి ఎక్కడా ఇబ్బంది, ఆటంకం లేకుండా నిర్వహిస్తున్నామని మీద్వారా సభ్యులకు మరియు రాష్ట్రప్రజలందరికీ తెలియజేస్తున్నాను. ఆరోగ్యలక్ష్మిలో ఎక్కడా కూడా గ్యాప్ లేకుండా గత సంవత్సరం రూ.278కోట్లు ఇస్తే, ఈ సంవత్సరం రూ.296కోట్లు ఇవ్వడం జరిగింది.

మనం పెట్టే ఆరోగ్యలక్ష్మికి అదనంగా కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ను అందజేస్తున్నాం. ఈ సంవత్సరం దానికోసం రూ.200కోట్లు కేటాయించుకోవడం జరిగింది. ఒక కెసిఆర్ కిట్ ఇచ్చినా, ఆరోగ్యలక్ష్మి ఇచ్చినా, ఒక ఆసరా పింఛన్ ఇచ్చినా, దేశంలో అద్భుతమైన పోలీస్ వ్యవస్థ

మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మహిళలకు కాపలా ఉన్నట్లుగా పీటీమ్స్ పనిచేస్తున్నాయని తెలియజేస్తున్నాను.

పోషణ లోపంతో ఉన్న Severe Acute Malnutrition (SAM) Moderate Acute Malnutrition(MAM) పిల్లలకు మూడు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అభివృద్ధి చేసుకున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా కూడా బాలామృతం+ గా పెట్టడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి సుమారు రూ.30కోట్లు అవుతుందని అంచనా వేసుకోవడం జరిగింది. దీనిని కూడా ఈ సంవత్సరం నుండే అమలు చేస్తామని తెలియజేస్తున్నాను. 11 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు కలిగిన కిషోర బాలికల కోసం ఒక పైలెట్ ప్రాజెక్టును మేము అందుబాటులోకి తీసుకువచ్చాం.

ఈరోజు ఒక ఆసరా పింఛన్ గానీ, ఒక ఒంటరి మహిళా పింఛన్ గానీ, బీడీ కార్మికులు కూడా మహిళలే, వారికి కూడా రూ.2,016/- పింఛన్ అందజేయడం జరుగుతోంది. భారతదేశంలో బీడీ కార్మికులకు పింఛన్ అందించే రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అని గర్వంగా తెలియజేస్తున్నాను.

8.30 రా. దివ్యాంగులకు రూ.3016/-లు పెన్షను ఇస్తూ, ఇప్పటికీ 5,10,000 మందికి మనం బాసటగా నిలబడ్డాము. దీనితోపాటూ కళ్యాణలక్ష్మి - ఎవరైనా అంగవైకల్యంతో ఉన్నవారు వేరే వారిని పెళ్ళి చేసుకుంటే వారికి లక్షానూటపదహార్లు కాకుండా రెండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయల వివాహ ప్రోత్సాహకాన్ని ఇస్తున్నాము. వాళ్ళు ఏదైనా వ్యాపారం చేసుకుంటామంటే బ్యాంకుతోని సంబంధం లేకుండా నేరుగా లక్ష రూపాయలు ఇస్తున్నాము. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు ఈ రాష్ట్రప్రభుత్వం వికలాంగులకు, వయోవృద్ధులకు, అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నది. కాబట్టి అధ్యక్షా, మా గౌరవ సభ్యులందరికీ నా సమాధానం దొరికిందని భావిస్తూ వారు ఇచ్చిన కట్‌మోషన్లను విత్‌డ్రా చేసుకుని నేను ప్రవేశ పెట్టిన గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి రూ.14388,06,84,000/-ల బడ్జెట్‌ను ఎలాంటి కట్ మోషన్ లేకుండా ఆమోదించాలని, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖకు సంబంధించి రూ.2059,75,49,000/-లను ఆమోదించాలని కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు అధ్యక్షా.

Mr. Panel Speaker :- Now clarifications. గౌరవ సభ్యురాలు అనసూయ గారు.

శ్రీమతి డి. అనసూయ(ములుగు) :- అధ్యక్షా, గిరిజన గ్రామాలలో సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా పోడు సమస్య. అసెంబ్లీకి వచ్చిన నాటి నుంచీ మేము ఆ విషయాన్ని ప్రశ్నిస్తూనే ఉంటున్నాము, మంత్రులతో పాటూ ముఖ్యమంత్రిగారితో సహా జవాబులు ఇస్తూనే ఉన్నాయి. కానీ ఆచరణలో మాత్రము ఇంత వరకూ ఏ చర్యలూ తీసుకోలేదు. దరఖాస్తులు, సర్వేల పేరుతో ఉన్న భూములన్నిటినీ లాక్కుంటున్నటువంటి పరిస్థితి ఉంది. ఆ భూములకు ఎప్పటినుంచి పట్టాలు ఇస్తారు, ఈ సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు? దీని విషయమై ఆదివాసులు, గిరిజనులు, దళిత మహాజనులు, ఫారెస్టు వారి మధ్య ఒక గొడవ అవుతుంది. కాబట్టి దీనికి వెంటనే పరిష్కారం చూపించాలని కోరుతున్నాను.

నేనేమీ అడగను. కేవలం ప్రశ్న రూపంలోనే అడుగుతాను. ప్రసంగాలు లేవు, స్క్రిప్టులు లేవు. కేవలం ప్రజల ఆవేదనను మాత్రమే మీ ముందు పెట్టదలచుకున్నాను. ఐ.టి.డి.ఎలకు గతంలో ప్రత్యేక నిధులు ఉండేవి. దానికింద 29 శాఖలు ఉండేవి. వారు స్వేచ్ఛగా ఆ శాఖలకు నిధులను కేటాయించుకునేవారు. గిరిజన ప్రాంతాలలో ఐ.టి.డి.ఏ అంటే మాకు కలెక్టర్లతో సమానం. ప్రస్తుతం వాళ్ళు సొంతంగా నిధులు కూడా కేటాయించుకోలేని పరిస్థితి ఉంది కాబట్టి ఐ.టి.డి.ఎలకు ప్రత్యేక ప్యాకేజీలు, ప్రత్యేక నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.

అదేవిధంగా ఎస్.సి., ఎస్.టి హాస్టళ్ళలో మెస్ చార్జీలు ధరల పెరుగుదలకు అనుగుణంగా మెస్ చార్జీలు కూడా పెంచాలని కోరుతున్నాము. దాదాపు 20 ఏళ్ళుగా హాస్టళ్ళలో పనిచేస్తున్న డైలీవేజ్ మరియు కాంటిన్‌జెంట్ వర్కర్లు వారిని పర్మినెంటు చేయాలని, జీతాలు పెంచాలని రెండునెలలుగా

ధర్నాలు, దీక్షలు చేసుకుంటూ రోడ్ల మీదకు వచ్చారు. ఆ సమస్య అక్కడే ఉంది. మా మంత్రిగారికి కూడా ఈ విషయం తెలుసు. కాబట్టి దయచేసి వారి సమస్యని కూడా ఎప్పటిలోగా పరిష్కరిస్తారో క్లారిఫికేషను ఇవ్వాలని కోరుతున్నాము.

ముఖ్యంగా మునుగోడు ఎలక్షన్ల సందర్భంగా ముఖ్యమంత్రి గారు గిరిజన బంధు ప్రస్తావన తీసుకువచ్చారు. కానీ ఈసారి బడ్జెట్‌లో అసలు ఆ ప్రస్తావనే లేదు. దానిమీద కూడా క్లారిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎస్.సి., ఎస్.టి ఉద్యోగులకు సంబంధించి గతంలో కూడా మేము అడిగాము, ఓపెన్ కేటగిరిలో ప్రమోషన్లు ఇవ్వకుండా అడిక్వసీ అనే పదం, జి.ఒ.నెం.2 ద్వారా వారికి ప్రమోషన్లు ఆపేశారు. ఆ జి.ఒ.నెం.2 ని రద్దు చేసి జి.ఒ.నెం.5 ని అమలు చేయాలని కోరుతున్నాము. మా మంత్రిగారు కూడా ఇందాక గుర్తు చేసిన విధంగా.. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం దాకా గిరిజన ప్రాంతంలో జి.ఒ.నెం.3 ద్వారా ఉద్యోగాలు పొందినటువంటి ఉద్యోగులకు, వారు ప్రమోషన్ దగ్గర కొచ్చేసరికి ఆ జి.ఒని రద్దు చేశారు. కాబట్టి ప్రమోషన్లు ఇవ్వకుండా జనరల్ కేటగిరిలో లేదా ఉన్న రిజర్వేషన్లోనే ఆ ప్రమోషన్లను సరిపెట్టాలని చూస్తున్నారు. కాబట్టి క్రింది స్థాయి అధికారులకు స్పష్టమైనటువంటి అదేశాలు ఇచ్చి ఒక జి.ఒ.నెం.3 ద్వారా ఒక మొక్కను పెట్టడం జరిగింది, ఆ మొక్క ఇంక ఎదగొద్దు, మీరొచ్చారు కానీ మీకు ప్రమోషన్లు లేవంటే ఇదెంతవరకు కరెక్టు సార్. కాబట్టి వెంటనే మా మంత్రిగారు జి.ఒ.నెం.3కి బదులు ఒక ఆర్డినెన్సు తీసుకొస్తారా? ఒక స్పెషల్ జి.ఒ తీసుకొస్తారా? దాన్ని పునరుద్ధరించుకునే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

అదేవిధంగా రోడ్లు - రోడ్లకు సంబంధించి నక్సల్స్ ఎఫెక్టెడ్ ఏరియాలలో చాలా రోడ్లు వేయడానికి రూ.100 కోట్ల వరకు నిధులను మా జిల్లాకు ఇచ్చారు. కానీ ఫారెస్టు అధికారులు రోడ్లను ముట్టనిస్తలేరు. నిధులు వచ్చి ఏం లాభం సార్? ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. కాబట్టి ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఫారెస్టు అధికారులతో ఇబ్బందిలేకుండా రోడ్లను పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

గిరివికాస బోర్లు - ఈ బోర్లు వేయడానికి నిధులను కేటాయించినా కానీ బోర్లు వేసే సమయానికి బోర్లను సీజ్ చేస్తున్నారు లేదా బోరు వేసిన దగ్గర కరెంటు కనెక్షను ఇవ్వడం లేదు. ఇదేంటని అడిగితే ఐ.టి.డి.ఎలలో నిధులు లేవు అంటున్నారు. ఐ.టి.డి.ఎలు ఇలాంటి సమస్యలను కూడా ఎదుర్కొంటున్నాయి కాబట్టి ఐ.టి.డి.ఎలకు నిధుల విషయంలో స్వేచ్ఛనివ్వాల్సిన అవసరం ఉంది. కొమరంభీం గారి పోరు జిల్లాలు, పోరు గ్రామాలు., ఆదిలాబాద్‌లో వారితో పోరాటంలో పాల్గొని ఆరోజు అక్కడ వున్నటువంటి 16 పోరు గ్రామాలను ముఖ్యమంత్రిగారు సందర్శించినపుడు, వారికి ఇళ్ళు, రోడ్లు కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటుచేస్తామని చెప్పారు. అవి అమలు కాలేదు. దయచేసి వాటిని కూడా పరిగణన లోనికి తీసుకుని నిధులు కేటాయించాలని కోరుతున్నాము. అదేవిధంగా నియోజకవర్గానికి 2000 ఇళ్ళు కట్టిస్తామన్నారు. 2014వ సంవత్సరంలో ఇళ్ళుకు స్థలాలను కేటాయించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఇళ్ళు నిర్మాణం జరగలేదు. ఎక్కడికక్కడ వారు నివసిస్తున్న ఇళ్ళు కూలిపోయి పేదలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు, అగ్రకులాలలో పేదవాళ్ళు పాలిథిన్ కవర్లనే ఇంటి కప్పుగా వేసుకుని ఉంటున్నారు. దయచేసి మాలాంటి వెనుకబడ్డ నియోజకవర్గాలకు, అత్యధికంగా వెనుకబడిన కులాలున్న నియోజకవర్గాలకు ఇండ్లు కేటాయించాలని ఈ సందర్భంగా కోరుతున్నాము సార్.

అదేవిధంగా ఐ.కెపి, మహిళా సంక్షేమానికి సంబంధించి - ఐకెపి ఉద్యోగులకు జీతాలు పెంపు, ఉద్యోగ భద్రత గురించి అడుగుతున్నారు. మేడం గారు దాని గురించి కూడా నిర్ణయం తీసుకోవాలని, అంగన్‌వాడీలకు రిటైర్మెంటు బెనిఫిట్లు కానీ, మిగతా ఉద్యోగులకున్న భద్రత కానీ వారికి లేదని వారు అడుగుతున్నారు. కాబట్టి వారి గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఇతర పూజారుల కిచ్చినట్టుగానే దళిత, గిరిజన, బహుజన పూజారులకు కూడా

గౌరవ వేతనం ఇవ్వాలని, గ్రామీణ దేవతల గుడులకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. నేను సుత్తి మాట్లాడలేదు, స్క్రిప్టు మాట్లాడలేదు. దీర్ఘకాలిక ఉపన్యాసం ఇవ్వలేదు.

శ్రీ ఎన్. భాస్కర్ రావు :- అధ్యక్షా, గ్రామ పంచాయితీ తండాలకు గ్రామ పంచాయితీ బిల్డింగులు ఇస్తామని మంత్రిగారు చెప్పారు. అవి ఎన్ఆర్ఈజిఎస్ ఫండ్స్ కాబట్టి, తొందరగా కట్టుకుంటే లాభం ఉంటుంది. కాబట్టి, తొందరగా ఆ బిల్డింగులకు శాంక్షను ఇస్తూ, నిధులను మంజూరు చేయాలని మనవి చేస్తున్నాము. సగం సగం ఇచ్చారు, సగం ఇవ్వలేదు. అవి కూడా త్వరలో ఇచ్చేయాలని కోరుతున్నాను. రెండవది తండాలకు కనెక్టివిటీ రోడ్లను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వర్షాకాలం రాకముందే ఆ పనులను ప్రారంభిస్తే రోడ్లను పూర్తిచేసుకునే అవకాశం ఉంటుంది. పోడుభూముల విషయంలో, మంత్రిగారు మరియు ముఖ్యమంత్రిగారు పోడుభూములకు పట్టాలు ఇస్తామని ఆలోచన చేసినా, ఫారెస్టు అధికారులు 2005 సంవత్సరం వరకే టార్గెట్‌గా పెట్టుకుని అప్పటివరకు ఉన్న భూములను శాటిలైట్‌లో చూసి, వాటినే నిర్ధారణ చేసి పట్టాలిస్తామంటున్నారు. ముఖ్యమంత్రిగారు పోడు భూములున్న రైతులకు పట్టాలు ఇస్తామంటున్నారు కాబట్టి ఫారెస్ట్ అధికారుల మాట వినకుండా మా పోడు రైతులందరికీ అందరికీ పట్టాలు ఇప్పించవలసిందిగా కొరుతున్నాను.

శ్రీ కె.పి.వివేకానంద్ :- అధ్యక్షా, ఇది వడ్డెర కులస్థుల సమస్య. గతంలో సంచార జాతులుగా పిలువబడే లంబాడి, ఎరుకల, యానాది, వడ్డెర కులస్థులు జీవనోపాధికోసం వలసలు వెళ్ళేవారు. అప్పట్లో ఈ కులాలు డీనోటిపైడ్ ట్రైబ్స్ క్రింద ఉండేవి. అయితే ఒక లిపి ఉన్న కారణంగా లంబాడి, ఎరుకల, యానాది కులాలను ఎస్.టి జాబితాలో, వడ్డెర కులస్థులను డీనోటిపైడ్ (ట్రైబ్స్ నుంచి తొలగించి బి.సిల జాబితాలో చేర్చారు. ఈ వడ్డెర కులస్థులను బి.సి జాబితా నుంచి తొలగించి ఎస్.టి జాబితాలో చేర్చాలనే డిమాండు వుంది. వడ్డెర కులస్థులు ముఖ్యమంత్రిగారిమీద చాల నమ్మకంతో, వారిని ఎస్.టి జాబితాలో చేర్చుతారనే ఆశతో ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం దీనిపై పరిశీలించి నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను అధ్యక్షా.

8.40 రా. శ్రీమతి సత్యవతి రాథోడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు సీతక్కగారు అడిగినట్లు పోడుభూముల గురించి ఇందాకే చెప్పాను. అన్నీ సిద్ధంగా ఉంచాము. గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీదగా వీలైనంత త్వరలో ఆ పోడు భూములను పంచబోతున్నాము. అలాగే గత 8 సంవత్సరాలుగా అన్ని ఐటిడిఎలకు ప్రాజెక్టు ఆఫీసర్లుగా సమర్థులైన ఐఎఎస్ అధికారులను నియమించి, సమర్థవంతంగా పర్యవేక్షణ చేస్తున్నది ఈ రాష్ట్ర ప్రభుత్వం. ఈ విషయం వారికి కూడా తెలుసు. ముగ్గురు పి.ఓ.లకు కలిపి ముప్పై కోట్ల రూపాయలు ఇస్తున్నాము. స్కీమ్స్‌కి ఇచ్చే డబ్బులకి అదనంగా ఒక్కొక్క పి.ఓ.కి 8 నుండి 10 కోట్ల రూపాయలు వారికి కేటాయించడం జరుగుతున్నది.

అలాగే విద్యార్థుల డైట్, మెస్ చార్జిల గురించి వారు అడిగారు. మేము కూడా మొన్ననే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం ఏర్పాటుచేసుకుని, ఒక నివేదికను కూడా తయారుచేసుకున్నాము.త్వరలోనే వారికి ఇచ్చే మొత్తాన్ని పెంచాలనుకుంటున్నాము. త్వరలోనే అది అమలులోకి వస్తుంది. మనమే పెంచాము, మనమే సన్నబియ్యం పెడుతున్నాము, మనమే నెలలో ఆరు రోజులు నాన్-వెజ్ భోజనం పెడుతున్నాం. గుడ్డు పెడుతున్నాము. అది కూడా వారికి తెలుసు. అలాగే వారు రోజువారీ వేతనం పొందే వర్కర్ల గురించి చెప్పారు. మనం కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే సిబ్బందిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తాము. డైలీ వేజెస్‌గాని ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేసే వారి విషయంలో కొంత ఇబ్బంది ఉంటుంది. వాళ్ల న్యాయబద్ధమైన డిమాండ్లను మేము ఒప్పుకున్నాము. వారు చెప్పిన జీ.ఓ. నెం.3 గురించి ఇందాకే మాట్లాడాను. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గౌరవ చీఫ్ సెక్రటరీగారికి కూడా మొన్న మేము చెప్పడం జరిగింది. ఆ ప్రమోషన్లు ఇచ్చే క్రమంలో ఏదైనా ఇబ్బంది ఉంటే దాన్ని తొలగించమని చెప్పడం జరిగింది.

ఎల్.డబ్ల్యు.కి సంబంధించి రోడ్లు, గిరి వికాసం క్రింద ఇచ్చిన బోర్ల గురించి నేనే ప్రత్యేకంగా జిల్లా నుండి ఒక లయాజన్ ఆఫీసర్ని పెట్టాము. ఈ సంవత్సరం రెండువేల గిరిజన ఆవాసాలకు రోడ్లు ఇచ్చాము. గిరిజనులంటే అడవికి దగ్గరగా ఉంటారు కాబట్టి, వారికి ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించడానికి మా శాఖ నుండి తప్పకుండా ఒక లయాజన్ ఆఫీసర్ని నియమించగలవని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ భాస్కరరావుగారు చెప్పినట్లు పోడు భూములను తీసుకునే ఆలోచన లేదు. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు ఇప్పటివరకు ఎవరి ఆధీనంలో ఆ భూములు ఉన్నాయో, ఎవరు అర్హులో వారికి న్యాయం చేసే ఆలోచనలో ఉన్నారు. మేము ఇప్పటికే చాలా రోడ్లు ఇచ్చాము. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే తప్పకుండా పరిశీలించి, ఇస్తామని తెలియజేస్తూ, గ్రామ పంచాయతీలకు రూ.300 కోట్లు వస్తే, రాష్ట్రప్రభుత్వం కూడా అంతే మొత్తాన్ని గ్రామ పంచాయతీలకు కేటాయించడం జరిగింది. ఆ జీ.ఓ. కూడా మీకు పంపిస్తాము. ఇది అబద్ధం కాదు, నిజంగా చెబుతున్నాను. రేపో, మాపో ఈ జీ.ఓ. మీ ఇంటికి పంపిస్తామని తెలియజేసుకుంటూ గౌరవ సభ్యులు వివేకానంద్గారు వడ్డెర కులానికి సంబంధించిన అంశాన్ని లేవనెత్తారు. ఎస్టీ కమిషన్ వారు కూడా ఈ విషయంలో తగు సూచనలు చేశారు. ముఖ్యమంత్రిగారి పరిశీలనలో ఈ అంశం ఉన్నది. కాబట్టి ఈ పద్దులను ఆమోదించాల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి రెండే సూచనలు. ఒకటి పోడు వ్యవసాయం. అది ఈ సంవత్సరమైనా పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నాము. శంకరపల్లి మండలంలో ఒక లంబాడా తండా ఉంది. గత అరవై, డెబ్భై సంవత్సరాలుగా అక్కడ ప్రజలు నివసిస్తున్నారు. అక్కడ మొత్తం ఆ తండాకు చెందిన భూమిని తీసుకోవాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు తెలిసింది. అందుకు సంబంధించిన పేపర్లు పంపిస్తున్నాను. దయచేసి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. వాళ్లకు వ్యవసాయం తప్ప, మరొకటి లేదు. అవి మొత్తం వ్యవసాయ భూములే. గౌరవ ముఖ్యమంత్రిగారు గిరిజనబంధు గురించి కూడా ఆలోచన చేస్తున్నారు కాబట్టి ఈ సంవత్సరం దానికి ఏమన్నా ప్రతిపాదన ఉందా, లేదా నిధులు కేటాయించారా, లేదా చెప్పమని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు, పెద్దలు ఈటల రాజేందర్గారు చెప్పినట్లు శంకర్పల్లికి చెందిన సమస్య ఉందన్నారు. మరి ఆ మండలం ఏ జిల్లాకు వస్తుందో నేను ఆ కలెక్టర్తో మాట్లాడతాను. ఆ వివరాలు నాకు అందజేస్తే, మా సెక్రటరీగారు కూడా ఇక్కడే ఉన్నారు. వెంటనే చర్యలు చేపడతామని, ఎవరికీ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తప్పకుండా తీసుకుంటాము. వారు గిరిజనబంధు గురించి కూడా చెప్పారు. సీతక్కగారు కూడా అడిగారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎవరూ అడగకుండానే సెప్టెంబర్ 17న ప్రకటన చేసి ఉన్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న అనేక పథకాలు ఎక్కడా హామీ ఇవ్వకపోయినా, వారు అమలు చేస్తున్నారు. గిరిజనుల అవసరాలు, వారి కష్టాలు ముఖ్యమంత్రిగారికి తెలుసు.నేను కూడా ఒక గిరిజన బిడ్డగా వారికి గిరిజనబంధు ఎంత త్వరగా వస్తే అంత మంచిదని, రావాలని కోరుకుంటున్నాను.

MR. SPEAKER :- Now I request Minister for B.C.Welfare to give reply to the Demands for Grants for Backward Classes Welfare and also the Demand for Civil Supplies.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్) :- చాలా సంతోషం అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రిగారు నాకు రెండు శాఖలిచ్చారు. ఒకటి–వెనుకబడిన కులాలకు సంబంధించిన సంక్షేమం, రెండవది పౌర సరఫరాల శాఖ. ఈ రెండు శాఖలు కూడా పేద, నిరుపేదలకు సంబంధించిన శాఖలే. పేదలు, నిరుపేదలు అన్ని రంగాలలో ముందుకు పోవాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం. ఈ శాఖల పద్దును ప్రవేశపెట్టే అవకాశం, అదృష్టం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు కాపాడిన ఆత్మగౌరవంగా భావిస్తున్నాము. దీనిలో మేము హాస్టళ్లు కట్టుకొని మా భావితరాలకు బంగారు బాటగా చేసుకుంటాము, ఇంత పెద్ద ఎత్తున మా వెనుకబడిన కులాలకు భూమి ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి మా కుల సంఘాల తరపున కృతజ్ఞతలు తెలయజేస్తున్నాను. 41 కుల సంఘాలకు సుమారు 95కోట్ల రూపాయలు కూడా కేటాయించారు. గౌరవ ముఖ్యమంత్రిగారిని అడిగాము అయ్యా మరి భూమి ఇచ్చారు కాని కట్టుకోవడానికి నిధులు లేవు అని చెప్పగా దానికి ముఖ్యమంత్రిగారు స్వయంగా నేనే కట్టిస్తాను అని చెప్పి ఒక ఎకరానికి కోటి రూపాయల చొప్పున మొత్తంగా 90 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది.

ముఖ్యంగా సాంఘిక అభివృద్ధి గురించి మాట్లాడతాను. ఇది చాలా ముఖ్యమైన విషయం నేను రెండు నిమిషాలు మాట్లాడతాను. నేను కూడా వెనుకబడిన కులాలకు చెందిన బిడ్డను , సాధారణంగా తొలుసూరి బిడ్డ పెరుగుతున్నప్పుడు తల్లికి ఆరాటం ఉంటుంది. నా బిడ్డను ఒక మంచి అయ్య చేతిలో పెట్టాలంటే ఇంట్లో ఒక రూపాయి ఉండదు ఒక ఎకరం భూమి మాత్రమే దున్నుకోవడానికి చేతిలో ఉంటది. తండ్రికి ఎక్కువ పట్టింపు ఉండదు, తల్లికి ఎక్కువ పట్టింపు ఉంటుంది ఆ తల్లి ఒక మంచి సంబంధం చూసి పెళ్లి కుదుర్చుకొని నా అన్న వారి దగ్గరికి పోతది ,నాబిడ్డ పెళ్లి ఉంది ఒక యాభై వేలు సర్దుబాటు చేయమని అడిగినా మిత్తికి ఇవ్వమని అడిగినా ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఆఖరికి ఉన్న ఆ ఒక్క ఎకరం భూమిని మూడు రూపాయల మిత్తికి కుదవ పెట్టి లక్ష రూపాయలు తీసుకొచ్చి బిడ్డ పెళ్లి చేసిన పరిస్థితులుండేవి. అప్పుకు అప్పు మిత్తికి మిత్తికి కట్టకుండా ఆ ఎకరం భూమిని అమ్మాల్సిన పరిస్థితులుండేవి. గతంలో తెలంగాణ ప్రభుత్వం రాకముందు ఆ భూమిని అమ్మే పరిస్థితిని తలచుకుంటే నాకు కళ్ల నుండి నీళ్లు వస్తున్నాయి. మన తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మన గౌరవ కేసిఆర్ గారు అమ్మా బాధపడకు తల్లీ పుట్టింది నీ కూతురైనా మన తెలంగాణ ఆడబిడ్డగా భానించి నీ బిడ్డ పెళ్లి ఒక మేనమామగా నేనే చేస్తా అనిచెప్పి "కళ్యాణలక్ష్మి" అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఆ పథకం ద్వారా ఒక లక్ష రూపాయలను ఇచ్చిన మన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారతదేశంలో ఇంత గొప్ప పథకం ఏ రాష్ట్రంలో కూడా లేదు. ఈ రోజు మా చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కు ఇస్తుంటే ఆ తల్లి కళ్లలో ఆనందభాష్పాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఆ చెక్కు తీసుకుంటూ ఆ తల్లీ ఆనందంగా నా అన్న వాళ్లు ఒక్కరూపాయి ఇవ్వలేదు కానీ ఒక మేనమామగా మన ముఖ్యమంత్రిగారు లక్ష రూపాయలు ఇచ్చినందుకు జీవితాంతం మా దీవెనార్థులు అని చెప్పడం జరిగింది. ఆతల్లి కళ్లలో ఆనందమే మా కేసిఆర్ గారు కోరుకున్నది కాబట్టి మాకు చాలా సంతృప్తిగా ఉంది. ఈ రోజు బడ్జెట్‌లో కేవలం బీసిలకే కళ్యాణలక్ష్మి పథకానికి రెండు వేల కోట్ల రూపాయలు కేటాయించారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కరోనా వచ్చి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా వేరే ఎందులోనైనా కోతలు పెట్టవచ్చు కళ్యాణలక్ష్మి పథకంలో కోతలు కోయవద్దని ఆడ బిడ్డలందరూ సంతోషంగా ఉండాలని మన ముఖ్యమంత్రిగారు కోరుకున్నందుకు మా బీసీ సంఘాలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ మా బీసీల దీవెనలు ఎల్లప్పుడూ కేసిఆర్ గారికి ఉండాలని కోరుకుంటున్నాను.

మరొక విషయం చెప్పాలి అధ్యక్ష , కార్పోరేషన్‌లు, ఎంబీసిలు ..... కొన్ని కులాలు వాస్తవంగా చెప్పుకోవద్దు వాటి గురించి వారు ఎంబీసిలు తక్కువగా ఉంటారు. కానీ వారికి గతంలో ఏ ప్రభుత్వం కూడా కులం సర్టిఫికేట్ ఇవ్వలేదు మేము బీసీలము అన్నా కానీ గుర్తించలేదు. కనీసం బీసీలుగా, ఎంబీసీలుగా నైనా గుర్తించమని అడిగినా గుర్తించలేదు. వారిని ఓసిలుగా పరిగణించడం వల్ల వారు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు దూరం అయ్యారు. కానీ మన ముఖ్యమంత్రిగారు 17 కులాలను బీసీలుగా పరిగణించి వారికి కుల సర్టిఫికేట్‌లు ఇవ్వడం వలన వారు వివిధ రంగాలలో మంచి, ఉద్యోగాలు, ఉపాధి పొందుతున్నారు. అందులో భాగంగా ఎంబీసిలో, బీసీలలో 17 కులాలను పరిగణించడం జరిగింది. ఇందులో కొన్ని కులాలు పేరు చెప్పుకోవడానికి కూడా నామోషీగా

ఈ రెండు శాఖలలో మొదటిది వెనుకబడిన కులాలకు సంబంధించినది. ఈరోజు ఆత్మగౌరవం, విద్యానికాసం, ఆర్థిక స్వావలంబన, మానవత్వం ఎనలేని పాత్ర పోషిస్తాయి. సామాజికతారతమ్యాలు లేని సమాజాన్ని కాంక్షిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు సాగుతుంది. ఇందుకోసం వెనుకబడిన వర్గాలు సర్వతోముఖాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో విద్యాసాధికారత, ఆర్థిక సాధికారత సాధించడమే ఈ తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ ప్రధాన కర్తవ్యం.

ఈరోజు వెనుకబడిన కులాలకు సంబంధించిన గ్రాంటు దేశంలో ఒక చరిత్ర. ఇందుకోసం మా బడ్జెట్‌లో బీసీలకు కేటాయించింది రూ.6 వేల 229 కోట్ల 20 లక్షల 72 వేల రూపాయలు. ఇంత పెద్ద ఎత్తున బడ్జెటు కేటాయించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ... ఒక్కసారి ఆలోచించండి అధ్యక్షా. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఈ వెనుకబడిన కులాలు అన్నీ కూడా వెనుకకు నెట్టివేయబడినాయి. ఏ రోజు కూడా వెనుకబడిన కులాలను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోదామని ఏ ప్రభుత్వాలు కూడా ఆలోచన చేయలేదు. ఈ వెనుకబడిన కులాలు అన్నిటిని కూడా వారివారి కుల వృత్తులకే పరిమితం చేశారు. ఈ కులాలు అన్నీ కూడా కుల వృత్తులకే పరిమితం కావాలి, మీకు విద్యను అందివ్వము అన్నట్లు బడ్జెట్‌లో ఏ రాష్ట్రప్రభుత్వం కూడా అవసరమైన నిధులు కేటాయించలేదు. ఈరోజు రూ.6,229 కోట్ల రూపాయల బడ్జెటు మేము బీసీ బిడ్డల పక్షాన పెడుతుంటే మాకెంతో గర్వంగా ఉంది. 1995వ సంవత్సరం నుండి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు, కాంగ్రెస్ కానివ్వండి, టిడిపి ప్రభుత్వం కానివ్వండి ఇంతవరకు బీసీలకు కేటాయించిన బడ్జెటు ఒకసారి చూసుకుంటే... చంద్రబాబు నాయుడుగారు 1995 నుండి 2004 వరకు వారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ 9 సంవత్సరాలలో రూ.120 కోట్ల నుండి 300 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. అంటే 19 సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలకు కేటాయించిన బడ్జెటు కేవలం రూ.18,472 కోట్లు. అంటే 19 సంవత్సరాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీల సంక్షేమానికి కేటాయించింది 18,472 కోట్లు. అందులో తెలంగాణకు కేటాయించుకుంది ఎంత అనుకుంటే రూ.8500 కోట్లు మాత్రమే.

8.50 రా. కాని ఒకసారి ఆలోచించండి అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2014-2015 సంవత్సరం నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో వెనుకబడిన కులాలను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో మొదటి సంవత్సరం రూ.1926కోట్లతో మొదలుపెడితే ఈ ఆర్థిక సంవత్సరం రూ.6,229కోట్లు కలిపి ఈ ఎనిమిదిన్నర సంవత్సరాలలో మొత్తం రూ.44,732కోట్లు వెనుకబడిన కులాలకోసం కేటాయించిన గొప్ప మహానుభావుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ఈ వెనుకబడిన కులాలకు సంబంధించి రెండు అంశాలున్నాయి. సివిల్ సప్లైలో చాలా మందికి procurement, PDS ఇవే తెలుసు. కాని దానివెనుక సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ఈ రాష్ట్రప్రజల యొక్కమన్ననలను పొందింది.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనుకకు నెట్టివేయబడింది. అందుకు బీసీ సంక్షేమానికి కేటాయించిన నిధులు పరిశీలిస్తే, 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత చరిత్రలో వెనుకబడిన వర్గాలమైన మేము ఆర్థిక స్వావలంబన కోసం ఎంతగా పెనుగులాడుతున్నామో అంతకన్న రెట్టింపుగా ఆత్మగౌరవం కోసం నిరీక్షిస్తున్నాం. ముఖ్యంగా మేము కేవలం కోరుకున్నది విద్య. 75 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం రాకముందు వెనుకబడిన కులాల్లో చాలా మంది విద్యకోసం ఆశపడ్డారు. కాని మీకు విద్య అందివ్వలేకపోతున్నామని ఆనాటి ప్రభుత్వాలు చెప్పడం జరిగింది. మాకు గురుకులాలు కావాలి, మేమందరం కుల వృత్తుల మీద ఆధారపడ్డాం, మా తాత, ముత్తాతలు సంపాదించిన ఆస్తులు లేవు, చదువుకోవాలంటే ఆర్థిక ఇబ్బందులున్నాయి, చదివించమని ప్రభుత్వాలకు చెప్పి ఎంతమంది మొత్తుకున్నా కూడా కేవలం 19 గురుకులాలను మాత్రమే బీసీల కోసం కేటాయిస్తామని చెప్పారు. సమాజంలో 52 నుంచి 56 శాతం బీసీ జనాభా

వివిధ కులవృత్తులు చేసుకునేది. ఆ జనాభాకు ఈ ప్రభుత్వాలు కేటాయించింది కేవలం 19 గురుకులాలు. ఆ 19 గురుకులాల్లో 7,500 మంది విద్యార్థులకు మాత్రమే వారు చదువు చెప్పారు. ఈ సమాజంలో 7,500 మంది కంటే ఎక్కువ బీసీలు లేరా అధ్యక్షా? అంతకంటే ఎక్కువ మందిని మేము గురుకులాల్లో చదువు చెప్పించలేమన్నారు. తద్వారా వాళ్లు విద్యకు దూరమైపోయారు. చదువుకోవాలని తపన ఉన్నా కాని చదివించే స్థోమత, అవకాశం ఆనాడు ప్రభుత్వాలు కల్పించలేదు. ఈ 19 గురుకులాల్లో కేవలం 7,500 మంది విద్యార్థులకు మాత్రమే చదువు చెప్పడం వల్ల మిగతా వారికి చదువు లేక ఇటు కులవృత్తులు కూడా అబ్బక చాలామంది విద్యకు దూరమైనారు. ఆనాడు మాకు విద్యను ప్రభుత్వాలు అందించలేకపోయాయి. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని రంగాల్లో ముందుకు రావాలని మెనుకబడిన కులాలన్ని ముందుకు సాగాలని, ప్రప్రథమంగా మహాత్మా జ్యోతిభాపూలే స్కూళ్లను గురుకులాలలో పరిచయం చేశారు.

స్వతంత్ర భారతదేశంలో ఏ రోజు విద్యకు నోచుకోనివారు తెలంగాణ రాష్ట్రం రాకముందు 19 గురుకులాలుంటే ఈరోజు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఒకేసారి 310 గురుకులాల్లో 1.68 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఎక్కడా లేని విధంగా స్కూళ్లతో పాటు ఆ స్కూళ్లను ఇంటర్మీడియెట్ వరకు తీసుకురావడం జరిగింది. గతంలో 10వ తరగతి వరకే చదివింపేది. 10వ తరగతి తర్వాత ఇంటర్మీడియెట్ చేయాలనుకుంటే ప్రైవేట్ కాలేజీలకు వెళ్లేవారు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ స్కూళ్లతోపాటు దాన్ని ఇంటర్మీడియెట్‌గా అప్‌గ్రేడ్ చేసుకొని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఈనాడు బీసీ గురుకులాలకు సంబంధించిన డిగ్రీ కాలేజీలను కూడా ఇవ్వడం జరిగింది. మొన్ననే వారు 16 డిగ్రీ కాలేజీలను ఇచ్చారు. అందులో బీసీలకు అగ్రికల్చర్ బిఎస్‌సికి సంబంధించి రెండు కాలేజీలు పెట్టడం జరిగింది. ఆ అగ్రికల్చర్ బిఎస్‌సిలలో ఈరోజు బీసీ బిడ్డలందరూ చదువుతూ ఉంటే మాకు నిజంగా ఆనందం కలుగుతుంది అధ్యక్షా. ఇవి దేశంలో ఎక్కడా లేవు ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే బీసీలకు సంబంధించిన గురుకుల డిగ్రీ కాలేజీలున్నాయి. వచ్చే అకాడమిక్ ఇయర్‌లో 1.81 లక్షల మంది బీసీ విద్యార్థులు చదువుతారు. ఈరోజు మా ముఖ్యమంత్రి గారు విత్తనాలు వేశారు. రేపు వీళ్లందరూ ఉన్నత వర్గాలకు ధీటుగా ఉన్నత చదువులు చదువుకొని, ఉన్నత పదవులను పొందుతారు. ఇదే మేము కోరుకున్నది. అందుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు 1.81లక్షల మంది విద్యార్థులకు ఈరోజు చదువును అందిస్తున్నారు. వీరందరికీ సన్నబియ్యంతో మెను ఇస్తున్నాము.

అలాగే సెలవు దినములలో ఆ పిల్లలందరూ ఇంటికి వెళ్లిన తర్వాత తండ్రి కూలి పని చేసుకొని ఇంటికి వచ్చిన తర్వాత తన బిడ్డ ఇంగ్లీషులో చదవడం చూసి సంతృప్తి పొందే పరిస్థితి వచ్చింది. తండ్రి అనుకుంటాడు, నేను చదివించలేక పోయిన, కాని ఈనాడు ప్రభుత్వమే చదివిస్తుంది అని గొప్పగా చెప్పకుంటున్నాడు. అందుకే ఈరోజు మెనుకబడిన కులాలకు విద్యనందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. చికెన్, మటన్‌తో అద్భుతమైన భోజనం అధ్యక్షా. ఒక పౌష్టిక ఆహారాన్ని కూడా ఈరోజు పిల్లలకు ఇస్తున్నాం. అని ఒకటే కాదు, స్కూల్ డ్రెస్‌లతోపాటు ప్రతీ ఒక్కటి అందిస్తున్నాం, కార్పొరేట్ స్కూళ్లు విద్యను ఎలా అందిస్తున్నాయో అలాగే ప్రభుత్వం కూడా అన్ని సౌకర్యాలతో అందిస్తోంది. దేశంలోనే ప్రప్రథమంగా ప్రతి స్కూళ్లలో డిజిటల్ క్లాస్‌లను కూడా ఈ రాష్ట్రంలో అందించడం జరుగుతోంది. అందుకే మా బిడ్డలకు చదువు చెప్పిస్తే వారు అన్ని రంగాల్లో ముందుకుపోతారు. అందుకే హాస్టళ్లో మెరికల్లాంటి 108 మంది విద్యార్థులకు ఒక వారం పాటు ఈరోజు ప్రపంచంలో ప్రతిష్టాత్మకమైన Harvard University faculty బృందంతో ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఈనాడు సూపర్ 100 స్కూళ్లలో గాని స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లో గాని ఇలా అన్ని రంగాలలో ఈ బీసీ బిడ్డలు వంచి అవకాశాలను సంపాదించుకుంటున్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో చదివించడం వల్ల ఈనాడు మా పిల్లలందరూ మల్టీ నేషనల్ కంపెనీలు, గూగుల్ లాంటి కంపెనీలలో పని చేస్తున్నారు.

అంతకు ముందు మన బీసీ గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు ఆల్ ఇండియా సర్వీసులైన IAS, IPS, IFS వంటి సర్వీసులతోపాటు సెంట్రల్ విభాగాలలో కూడా మంచి మంచి ఉద్యోగాలు సంపాదించుకున్నారు. అంటే అన్ని రంగాలలో ఈరోజు ఉన్నత వర్గాలతో ధీటుగా ఉన్నత పదవులు అలంకరిస్తున్నారని చెప్పడానికి మేము గర్వపడుతున్నాం. అలాగే క్రీడా రంగాల్లో కూడా ముందుకు పోతున్నారు. అంటే మాకు అవకాశాలిస్తే అద్భుతంగా ఫలితాలు రాణిస్తాం. ఈరోజు under 19 boxingలో కూడా ఈ గురుకులాల విద్యార్థులు రాణిస్తున్నారు. ఇప్పటివరకు 2150 ఉద్యోగులను MJP గురుకులాలలో నియమించడం జరిగింది. ఈ స్కూళ్లలో ఇంత మంచి విద్యను అందించడం జరుగుతోంది. కాబట్టి గతంలో విద్యకు దూరమైన ఈ వర్గాలు ఈనాడు విద్యలో ముందుకు పోతున్నాయి.

చిన్నప్పుడు మేము చూస్తూ ఉండేది, బీసీలలో ఎక్కువ శాతం కుల వృత్తుల మీద ఆధారపడేది. అప్పట్లో ఎక్కువగా పాలాల్లోనే పనిచేస్తుండే వారు. ఆ సమయంలో పై నుంచి గాలిమోటార్ పోతుంటే చూసి, ఎప్పుడైనా జీవితంలో తన కొడుకు ఆ గాలిమోటార్ ఎక్కుతాడ అనే ఆశ కూడా ఉండేది కాదు, అలాంటిది ఒక విదేశీ విద్య అంటే 'మహాత్మా జ్యోతిభాపూలే ఓవర్‌సీస్ విద్యానిధి' ఒకటి కొత్తగా పెట్టడం జరిగింది. ఇంటర్మీడియెట్, డిగ్రీ చదివిన తర్వాత బయట ప్రపంచంలో ఎక్కడ చదవాలనుకున్నా కూడా అందుకు ప్రభుత్వమే ఖర్చుపెట్టి ఈరోజు విదేశీ విద్యనందించడం జరుగుతోంది. ప్రతి సంవత్సరం 300 మంది వెనుకబడిన కులాలకు సంబంధించిన విద్యార్థులు ఈరోజు అమెరికా లాంటి దేశంలో చదువుతూ ఉంటే ఆ తండ్రి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి మన కేసీఆర్ గారు. ఈనాడు రూ.6,600కోట్లలో మహాత్మా జ్యోతిభాపూలే స్కూళ్లకుగాను రూ.880కోట్లు కేటాయించడం జరిగింది. అలాగే విదేశీ విద్యానిధి కోసం ఈసారి బడ్జెట్‌లో రూ.70.80కోట్లు ప్రతిపాదించడం జరిగింది. అలాగే బీసీల కోసం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లను అద్భుతంగా నడిపిస్తున్నాం.

అదేవిధంగా సన్నబియ్యంతో అద్భుతంగా హాస్టళ్లను ప్రభుత్వం నడిపిస్తోంది. ఇప్పటి వరకు 700 బీసీ హాస్టళ్లను బీసీ శాఖ ద్వారా రన్ చేయడం జరిగింది. సన్నబియ్యంతోపాటు పౌష్టికాహారంతో 61,220 మంది విద్యార్థులందరూ ఆ హాస్టళ్లో ఉండి చదువుకోవడం జరుగుతోంది. దానికిగాను కేవలం హాస్టల్స్ మెయిన్‌టెనెన్స్ కోసం ఈరోజు రూ.334 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. విద్యా రంగాన్ని ప్రోత్సహించడం కోసం బీసీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ అందించడం జరుగుతోంది. అందులో రెండు రకాలున్నాయి. ఒకటి – ఆ విద్యార్థులకు మెయిన్‌టెనెన్స్ ఫీజులు, రెండు – ఫీజు రీ-యింబర్స్‌మెంట్. వీటికోసం ఈసారి బడ్జెట్‌లో రూ.2,361కోట్లు కేటాయించడం జరిగింది. వీటిద్వారా 58,41,550 మంది విద్యార్థులు లబ్ధి పొందడం జరిగింది.

9.00 రా. అధ్యక్షా, మా కులాలకు సంబంధించి ఒక నీడ కావాలనే ఆలోచనతో నాగార్జున సాగర్ రూట్లో చివర్లో భూమి ఉంటది, అక్కడ మా కుల సంఘ భవనాన్ని కట్టుకుంటాము, ఒక 5 గుంటల భూమి కావాలని అడిగాను. దానికి గత ప్రభుత్వం వెనుకబడిన సంఘాలకు కుల సంఘ భవనం అవసరమా అని వెకిలిగా నవ్వారు తప్ప ఒక గుంట భూమి కూడా ఇవ్వలేదు. కాని గౌరవ ముఖ్యమంత్రిగారు మా వెనుకబడిన కులాలు అన్ని రంగాలలో ముందుండాలని చెప్పి మీ ఆత్మగౌరవాన్ని నేను కాపాడుతానని ముందుకు వచ్చి మా ఆత్మగౌరవం పెంపొందే విధంగా కోకాపేటలో మరియు ఉప్పల్ భగాయత్‌లో సుమారు ఎనభై ఏడున్నర ఎకరాల భూమిని 41 కుల సంఘాలకు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వాలు కనీసం నాగార్జున సాగర్ రూట్లో ఐదు గుంటల భూమి అడిగితే ఇవ్వలేదు. హెచ్ఎండీఏ ఆక్షన్ చేస్తే ఈ భూమి ఒక్క ఎకరం సుమారు 50 నుండి 60 కోట్లరూపాయల విలువ చేస్తుంది. ఈ మధ్య ఆ భూమిలో మా 13 కుల సంఘాలు భార్యపిల్లలతో వచ్చి భూమిపూజ చేసుకున్నాము, ఒక జాతరలాగా జరిగింది. కుల సంఘాలందరూ చాలా సంతోషంగా పాల్గొన్నారు ఇది మా

ఉండేవారు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు అటువంటి కులాల పేర్లు మార్చడం జరిగింది.

ఇక ఫెడరేషన్‌లు ముఖ్యంగా రజకులు, నాయి బ్రాహ్మణులు వారి కుల వృత్తి చేసుకునేటపుడు వారికి నెలకు రెండు మూడు వేల రూపాయలు కరెంటు బిల్లు వచ్చేది. వారు అది కట్టడానికి చాలా ఇబ్బంది పడేవారు. ఇటువంటి పరిస్థితులలో గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుత్తుచార్జీలలో 250 యూనిట్ల వరకు ఉచితకరెంటు ఇవ్వడం వలన రజకులు కానీ, నాయి బ్రాహ్మణులు కాని చాలా సంతోషం వ్యక్తంచేస్తున్నారు. వారికి నెలకు రెండు మూడు వేల రూపాయలు ఆదా అవుతున్నాయి. రాష్ట్రంలో రజక కో-అపరేటివ్ 4400 సొసైటీలకు గాను ఒక లక్ష పద్దెనిమిది మందికి ఇది బెనిఫిట్ అవుతుంది. సుమారు 63కోట్ల రూపాయలు ఈ రజక కో-అపరేటివ్‌కి కేటాయించడం జరిగింది. నాయి బ్రాహ్మణులలో కూడా 2025 సొసైటీలు దీని మీద ఆధారపడి ఉన్నాయి. 87 వేల సభ్యులకు 250 ఉచిత యూనిట్లకుగాను 38కోట్ల రూపాయలను ఈ రోజు బడ్జెట్‌లో ప్రవేశపెడుతున్నాము. కల్లుగీత కార్మికులకు కూడా నీరా పాలసీకి అమౌంట్ కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, చివరగా బతుకమ్మ పండుగ ... ఒకప్పుడు గత ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల ఆంటే ఉరిసిల్ల, మగ్గాలకే ఉరి పెట్టుకునే పరిస్థితులుండేవి. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు ఇచ్చే చీరలు మన నేతన్నలే నేయాలి అని వారికి ఆ బాధ్యత ఇవ్వడం వలన ఈరోజు నేతన్నల జీవితాలలో వెలుగు నిండింది. అందుకే ఈరోజు ఈ బడ్జెట్‌లో మన నేతన్నలకోసం 400 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని గర్వంగా చెపుతున్నాను. బిసి సంక్షేమం ఫెడరేషన్‌కు కూడా ఈసారి కొన్ని నిధులు పెట్టుకున్నాము బ్రహ్మాండంగా వాళ్ల ఫెడరేషన్ కూడా ముందుకు తీసుకువెళతాము. గణాంకాల కోసం ఈరోజు బిసి కమిషన్ ఏర్పాటు చేసుకున్నాము. ఇంకా మిగతా ఫెడరేషన్‌లకు వెనుకబడిన కులాలకు ఇంత గొప్పగా బడ్జెట్ పెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మీరు అనుమతిస్తే సివిల్ సప్లైస్ గురించి రెండు నిమిషాలు మాట్లాడుతాను. సివిల్‌సప్లైస్ గురించి చాలా మందికి తెలిసిందేమంటే ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ చేస్తాం, పిడిఎస్ బియ్యం ఇస్తాం అని చెబుతుంటారు. కానీ ఒకసారి మా సివిల్ సప్లైస్ గొప్పతనం చూస్తే..... కరోనా వల్ల ప్రపంచం అంతా లాక్‌డౌన్‌లో ఉంటే, భారతదేశం కూడా లాక్‌డౌన్‌లో ఉంటే, అందరూ ఇండ్లలో ఉంటే మా సివిల్ సప్లైస్ మాత్రం రోడ్డు మీద ఉంది. ప్రతిరోజు ఈ రాష్ట్రానికి రెండు లక్షల ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్‌లు అవసరం పడుతాయి. రెండు లక్షలు సరఫరా చేయాలంటే ఇక్కడ మూడు యూనిట్లు రన్ చేయాలి కానీ ఆ సమయంలో కార్మికులెవరు రాలేదు. లాక్‌డౌనే కారణంగా షాప్‌లు మూతబడ్డాయి కానీ నేను మా కమిషనర్‌లు మాట్లాడుకొని అన్ని యూనిట్లతో మాట్లాడి రోజుకు మూడు షిఫ్ట్‌లు రన్‌చేసి సిబ్బందిని ఏర్పాటు చేసి ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ప్రతిరోజు రెండు లక్షల సిలిండర్‌లు అందించాము. ఇక ఎడిబుల్ ఆయిల్, నిత్యావసర వస్తువులకు కూడా రేట్లు పెంచకుండా కంట్రోలు చేసింది సివిల్ సప్లైస్ మాత్రమే అని చెప్పగలను.

రెండవది ప్రొక్యూర్‌మెంట్ అంటే మొదటగా గుర్తు వచ్చేది బాన్సువాడ. మీ నియోజకవర్గం నుండి మొదలవుతుంది. మీరు మొదలు పెట్టాకనే ప్రొక్యూర్‌మెంట్ మొదలవుతుంది అధ్యక్షా. నేను రైతుబిడ్డను తెలంగాణ రాకముందు రైతు పంటను అమ్ముకోవాలంటే ఎక్కడో ఒక మధ్యవర్తి కొనుక్కొని పోవాలి. ఆరోజు డబ్బులు రావాలంటే ఇచ్చే వారు కాదు. ఇరవై రోజులు పట్టేది. ఒకవేళ డబ్బులు అదేరోజు కావాలంటే క్యాష్ కట్ చేసి ఇచ్చేవారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు కొనుగోలు కేంద్రాలు మూడు వేలు ఉండేవి. రైతు ఒక ట్రాక్టరు తీసుకొని తన పంటను అమ్ముకొనే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్కడ కూడా ఇబ్బంది రాకుండా ప్రతిఒక్క ఊరికి మూడు కొనుగోలు సెంటర్లు పెట్టి ప్రజల వద్దకు కొనుగోలు సెంటర్లు తీసుకువచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 7170 కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేశారు ప్రతి ఒక్క ఊరిలో ప్రొక్యూర్‌మెంట్ జరిగింది.

9.10 ప్రా. అధ్యక్షా, మొన్న తమరే ప్రారంభించారు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాము, రాష్ట్రంలో 13,00,000 మంది రైతులు తమ పంటను అమ్ముకున్నారు. ఎక్కడా ఒక చిన్న సంఘటన జరగకుండా సివిల్ సప్లై డిపార్టుమెంటు మొత్తం రైతులకు న్యాయం జరిగే విధంగా ఒకసారి పంటను అమ్మిన తర్వాత ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసిన ఘనత తెలంగాణ రాష్ట్రప్రభుత్వానిది. పక్కనే చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి, ఆ రాష్ట్రాలలో ప్రభుత్వం MSP పెట్టి మొత్తం పంటను కొనుగోలు చేయదు, క్యాపింగ్ పెడుతుంది. ఎందుకంటే మీ పంట ఎకరానికి 35 క్వింటాళ్లు వస్తుంది కదా.. 15 క్వింటాళ్లు మేము కొంటాము, 20 క్వింటాళ్లు ఎక్కడైనా అమ్ముకోమని అంటున్నారు, ఆ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో లేదు రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిన రాష్ట్రం భారతదేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, మన కెసిఆర్‌గారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్ష ధ్వానాలు)

సమైక్య పాలనలో సంవత్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాము, కానీ ఇప్పుడు అదే తెలంగాణ రాష్ట్రంలో భూమి పెరగలేదు, పంట మాత్రం బ్రహ్మాండంగా పెరిగింది. ఈ రోజు కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కడ, ఒకనాడు 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కడ. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంటున్నాము. భారతదేశంలోనే ఇది రెండవది పంజాబ్ తర్వాత, మనమే రెండవ స్థానంలో ఉన్నాము. 2022-23 వానాకాలం సీజన్‌లో 11,00,062 మంది రైతుల నుంచి 13,397 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేశాము, అన్నింటిలో మా సివిల్ సప్లై ముందు ఉంది. వచ్చేది యాసంగి కాలం, యాసంగి ఉష్ణోగ్రత వలన యాసంగి నూకలు వస్తాయి కదా.. మేము కొనమని చెప్పి ఇప్పటికే కేంద్రప్రభుత్వం బాగా ఇబ్బంది పెట్టింది. అయినా గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు నూక శాతం కూడా మనం భరిద్దామని ఒక గింజకూడా వేస్ట్ చేయకుండ మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారిది. ఇది ప్రొక్యూర్‌మెంట్

రెండవది పీడీఎస్ సిస్టమ్- దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చాము. ఎక్కడా పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకూడదు, ఇది పేదలకు సంబంధించినది కాబట్టి ఎక్కడా ఒక్క కిలో బియ్యం కూడా పక్కదారి పట్టకుండా ఈ రోజు తెలంగాణ సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చింది. ఓపీఎమ్ఎస్ సిస్టమ్ ద్వారా ఎక్కడా చిన్న ప్రాబ్లమ్ లేకుండా ప్రజలకు నాణ్యమైన, క్వాలిటీ వ్యవస్థను మనం అందిస్తున్నాము. ఉమ్మడి రాష్ట్రంలో సీలింగ్ పెట్టేవారు, కుటుంబంలో 10 మంది ఉన్నా 4 కిలోల బియ్యం ఇచ్చేవారు కానీ, గౌరవ ముఖ్యమంత్రి కడుపునిండా భోజనం పెట్టాలని చెప్పి 6 కిలోలు ఇచ్చుకుంటూ సీలింగ్ లేకుండా ఎంతమంది ఉంటే అంతమందికి ఇచ్చి కడుపు నింపేది, అంటే ఆత్మహత్యలు లేని తెలంగాణను మనం చూస్తున్నాము, ఇది ఒక గొప్ప.

చివరిగా ఒకటి రేషన్‌కార్డులు, తెలంగాణ రాష్ట్రం వేరుపడినప్పుడు కేంద్రప్రభుత్వం ఒక నిబంధన పెట్టింది. మీ రాష్ట్రంలో ఇంతకన్నా ఎక్కువమంది నిరుపేదలు లేరు, ఇంతకన్నా ఎక్కువ కార్డులను అనుమతించమని కేవలం 53 లక్షల రేషన్‌కార్డులను మాత్రమే అనుమతించింది. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో నిరుపేదలు ఉన్నారని మీరు ఇచ్చే కార్డుల కంటే ఎక్కువ నిరుపేదలు రాష్ట్రంలో ఉన్నారు కాబట్టి మీరు భరించకున్నా మేమే భరిస్తామని సుమారు 35 లక్షల కార్డులను తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చాము. కేంద్రం కోటి 91 లక్షల మందిని మాత్రమే పేదలుగా గుర్తించారు. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు మరో 80 లక్షల మందిని మొత్తంగా ఇప్పటికి రెండు కోట్ల 80 లక్షల మందిని పేదలుగా గుర్తించి కార్డులు అందజేశారు, వారికి 6 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. అద్భుతంగా 85 నుంచి 90 శాతం మంది ప్రజలు పీడీఎస్ బియ్యాన్ని తింటున్నారు. ఇంకా రెండే ఉన్నాయి.

పోర్టబుల్ - భారతదేశంలోనే విజయవంతంగా రేషన్ పోర్టబుల్ చేస్తున్న రాష్ట్రం తెలంగాణా రాష్ట్రం. మహబూబ్‌నగర్ వారు హైదరాబాద్‌లో ఉద్యోగం చేసుకుంటూ ఉంటే, లేదా కూలి పనులు చేసుకుంటూ ఉంటే వారు బియ్యం కోసం అక్కడికి పోకుండా ఇక్కడే బియ్యం తీసుకునే విధంగా మనం రేషన్ పోర్టబుల్‌ను సక్సెస్‌ఫుల్‌గా రేషన్ పోర్టబుల్ చేసేది కేవలం తెలంగాణ రాష్ట్రం. అలాగే ఒకే దేశం, ఒకే రేషన్ సక్సెస్‌ఫుల్‌గా భారతదేశం ఎక్కడ వ్యక్తి అయినా మన రాష్ట్రంలో రేషన్ తీసుకునే విధంగా ఒకే దేశం ఒకే రేషన్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపించేంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీని వలన ఆర్థిక భారం అయినాకూడా ఎక్కడా పేదవారు ఆకలితో అలమటించకుండా ఉండాలని ఇంత గొప్ప సంస్కరణలు తీసుకువచ్చిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అందుకే ఎన్ఫోర్స్‌మెంటు డిపార్టుమెంటు గానీ బియ్యం పక్కదారి పట్టకుండా కేసులు బుక్ చేస్తున్నాము. ఇలా ఒకటి, రెండు కాదు సివిల్ సప్లై డిపార్టుమెంటు ద్వారా ప్రజలకు అద్భుతమైన సేవలు అందిస్తున్నాము. సివిల్ సప్లై డిపార్టుమెంటు సుమారు రూ.1996,44,33,000 సొమ్మును గ్రాంటుగా పెట్టుకున్నాము. మేము మీ అందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాము, సివిల్ సప్లై డిపార్టుమెంటుగానీ, బీసీ పేదలకు సంబంధించినవి కాబట్టి ఏమన్నా కట్‌మోషన్స్ ఉంటే విత్‌డ్రా చేసుకొని ఈ యొక్క పద్దును ఆమోదించాలని గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్ష ధ్వానులు)

శ్రీ ఈటల రాజేందర్ :- రెండు, మూడు సూచనలు గౌరవ మంత్రిగారికి, సివిల్ సప్లైస్ డిపార్టుమెంటులో వారు ప్రొక్యూర్‌మెంటు గురించి చెబుతూ 25 లక్షల టన్నుల నుంచి కోటి టన్నులకుపైగా పెరిగిందని అన్నారు. ఆ రేషియోలో మిల్లింగ్ కెపాసిటీ తెలంగాణలో లేదు, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ పాత మిల్లులు, బౌట్ డేటెడ్ మిల్లులు, కెపాసిటీ లేని మిల్లులు అయిపోయాయి, నాణ్యమైన రైస్ కూడా రావడంలేదు. దీనిని క్లస్టర్‌లాగా గుర్తించి వాళ్లకు కొంత సపోర్ట్ చేస్తే లేటెస్ట్ టెక్నాలజీతో వస్తుంది, ఈ సమస్య తీరుతుందనే భావన చేశారు, అది ఏమన్నా ప్రతిపాదన ఉందా? ఉంటే ఏ ఏ జిల్లాల్లో పెడుతున్నారు?

రెండవది- బ్రహ్మాండంగా ప్రొక్యూర్‌మెంట్ అవుతుందని అని మీరు అన్నారు, మీ దగ్గర అవుతుండవచ్చు నేను కాదనడంలేదు. మీ దగ్గరలాగానే మొత్తం తెలంగాణలో రెండు కిలోల కన్నా ఎక్కువ లేకుండా ప్రొక్యూర్‌మెంట్ ఉండాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మేము కూడా చాలా జాగలల్లో తిరుగుతున్నాము, రైతులు ఎక్కువ నష్టపోయే ఆస్కారం ఉంది. మిల్లులకు పోయినప్పుడు ట్రాక్టర్ నిలబెట్టి అలా అయితేనే దించుకుంటాము లేకపోతే లేదనే భావన మంత్రిగారికి కూడా తెలుసు కాబట్టి దయచేసి దీని మీద ఒక పద్ధతి తేవాలని రెండవ సూచన.

మూడవది- దేశంలోనే ఎక్కువ టెక్నాలజీని ఉపయోగించి నడుస్తున్నది సివిల్ సప్లై, బియ్యం పంపిణీలో జరుగుతుందని మంత్రిగారు అన్నారు. పాపం డీలర్లకు చాలా రోజుల నుంచి డబ్బులు పెంచడంలేదు, కాబట్టి వాళ్లకు ఏమన్నా పెంచే ప్రతిపాదన ఉందా? డీలర్లకు వాళ్ల కమిషన్ పెంచే ఆస్కారం ఉందా వారికి పూర్తిగా తెలుసు గతంలోలాగ ఎట్లపడితే అట్ల బియ్యం అమ్ముకునే సిస్టమ్ లేదు.

బిసి వెల్ఫేర్‌లో సంచార జాతులు ఉంటాయి, తమరికి బాగా తెలుసు ఎక్కడ ఖాళీ జాగాలు ఉంటే ఆక్కడ గుడిసెలు వేసుకొని పిల్లులు, ఎలుకలు, పాములు పట్టుకొని బ్రతికే సంచార జాతులు ఉన్నాయి. ఈ సంచార జాతులు అత్యంత కడుబీదరికంలో బతికే వాళ్లు, ప్రభుత్వ పరమైన ఫలాలను నోచుకోలేని వాళ్లకు కనీసం రూ.50 వేలు చొప్పున.. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు బ్యాంకులతో సంబంధంలేకుండా రూ. 50 వేలు, లక్ష రూపాయలు 80 శాతం సబ్సిడీ స్కీమ్ ఉంది కాబట్టి అట్లాంటిది కనీసం ఈ ఫెడరేషన్‌లకు కార్పొరేషన్లకు డబ్బు ఇస్తలేమని విషయం మొన్ననే చెప్పినము కాబట్టి వాళ్ల కోసమైనా కనీసం ఎంతో కొంత అయినా రెండు వందల కోట్లో, మూడు వందల కోట్లో

ఇచ్చి ఆ కుటుంబాలను ఆదులకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరిగా ఆత్మగౌరవ భవనాల కోసం నిజంగానే బ్రహ్మాండమైన జాగాలు ఇచ్చాము, మంత్రిగారు చెప్పినట్లుగా కోటి రూపాయలకు బిల్డింగ్ అయితే కాదు తమరికి తెలుసు, ఇంతకుముందు గౌరవమంత్రిగారు బిల్డింగ్ యొక్క స్ట్రక్చర్, ఆంబియన్స్ చూపించారు కాబట్టి వాళ్లు కూడా గొప్పగా అలాంటి ఆంబియన్స్‌తో కూడిన బిల్డింగ్ కట్టుకోవాలంటే ఆ రాళ్లల్లో, గుట్టలల్లో కోటి రూపాయలతో సరిపోయే ఆస్కారం లేదు కాబట్టి మళ్లీ వాళ్లకు ఆ డబ్బుల బాధ లేకుండా ఉండడం కోసం పూర్తి స్థాయిలో ఆ డిజైన్లుకానీ, బిల్డింగ్ కట్టించే బాధ్యత తొందరగా చేయాలని కోరుకుంటున్నాము, 2018 కంటే ముందు ఇచ్చారు కాబట్టి దయచేసి ఈ రెండు గౌరవమంత్రిగారు కన్‌సిడర్ చేయాలని కోరుకుంటున్నాను.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر سیول سپلائیز سے یہ کہنا چاہتا ہوں کہ ایک سال پہلے عوام کو نئے راشن کارڈس دیے گئے تھے۔ اس کے بعد آن لائن کام اور انگوٹھے کی چھاپ نہ ہونے کی وجہ سے ایک مہینہ کا وقت بڑھایا گیا تھا۔ پھر اس کے بعد اس کو بند کر دیا گیا۔ آج بھی کئی ایسے غریب لوگ ہیں جن کو معلومات نہ ہونے کی وجہ سے وہ نہ آن لائن کام کرا سکے اور نہ اس سے استفادہ کر سکے۔ میں چاہتا ہوں کہ آپ اس آن لائن سائٹ کو پھر شروع کرائیں تاکہ آرگنیسر کی کارڈ یا راشن کارڈ کے ذریعہ ان کو سرکاری اسکیمات سے فائدہ حاصل کرنے کا موقع مل سکے۔ یہ بہت ضروری ہے۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ راشن کی دکانوں والوں کا انتقال ہونے یا کسی اور وجہ سے راشن کی کئی دکانوں کو بند کر دیا گیا ہے۔ ان کو چالان کرنے کے بعد یا ان کی جگہ کسی اور کو وہ دکانیں الاٹ کر کے ان دکانوں کو کھولنے کی ضرورت ہے۔ ایسے ہی لوگوں کے پاس راشن کارڈ اور آرگنیسر کی کارڈ نہ ہونے کی وجہ سے انہیں آسرا پنشن اور ویڈو پنشن وغیرہ اسکیمات کا فائدہ حاصل نہیں ہو رہا ہے۔ راشن کارڈس کو دوبارہ جاری کرنے کی ضرورت ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔

9.20 రా. శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు బి.సి.వెల్ఫేర్ మరియు సివిల్ సప్లైస్ మీద చెప్పిన అంశాలలో కొన్ని మీద్వారా వారిని రిక్వెస్టు చేయదల్చుకున్నాను. బి.సి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలకు సంబంధించి అట్లాగే ఇప్పుడున్నటువంటి బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలకు చాలా చోట్ల పక్కా భవనాలు లేనందున చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సంవత్సరం ఆ రెసిడెన్షియల్ పాఠశాలలన్నింటికి మీరేమైనా పక్కాభవనాలు నిర్మించి ఇబ్బంది లేకుండా చేయగలిగే పరిస్థితి ఉన్నదా, లేదా లేకుంటే తప్పనిసరిగా చేయాల్సిందిగా వారిని మీద్వారా కోరుతున్నాను .

అట్లాగే ఈ పాఠశాలలు, జూనియర్ కళాశాలల నుంచి వాళ్లకు కంటిన్యుయస్ ఎడ్యుకేషన్ కోసం డిగ్రీ కళాశాలల కోసం కొన్ని అగ్రికల్చరల్ కళాశాలలను కూడా అప్‌గ్రేడ్ చేశామని చెబుతున్నారు. ఈ సందర్భంగా నేను కూడా కోరేదేమంటే వీటి రిక్వెర్‌మెంటు ఎక్కువగా ఉన్నందున తప్పనిసరిగా పెంచాలి, అలాగే నా నియోజకవర్గంలో కూడా ఒక బి.సి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఇవ్వాలని కోరుతున్నాను. అగ్రికల్చర్ కళాశాల ఇస్తే కూడా మంచిదే కాబట్టి స్థానికంగా కావలసిన స్థలాన్ని కూడా సేకరించి వాళ్లకు అందించడానికి మేం సిద్ధంగా ఉన్నాము.

అట్లాగే, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. గతంలో బియ్యంతోబాటు 9 రకాల సరుకులను కూడా రేషన్ షాపుల ద్వారా ఇచ్చేవాళ్లం. ఇన్‌ఫ్లేషన్ విపరీతంగా పెరిగినందున ప్రజలకు ఈ సరుకులను అందుబాటులోకి తీసుకురావడం కోసం ఆలోచన చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చినట్లుగా ఇప్పుడు కూడా ఈ 9 రకాల సరుకులను ఇవ్వడానికి ప్రయత్నం చేయండి.

అట్లాగే ఇప్పుడు మొత్తం గ్లోబలైజేషన్ మోనోపలి కింద కార్పోరేట్ సెక్టార్లు వచ్చేసి కిరాణ షాపులు కూడా లేకుండా మొత్తం మాల్స్ మాదిరిగా పెట్టి వాళ్ల కంట్రోల్‌లోకి తీసుకొని మొత్తం వ్యవస్థనే వాళ్ల చేతుల్లోకి తీసుకుంటున్నారు. ఈ విధంగా మల్టీ నేషనల్ కంపెనీల చేతుల్లోకి పోతున్న ఈ పరిస్థితులలో ప్రతి గ్రామంలో ఫెయిర్ ప్రైస్ షాపులు ఉన్నందున సాధ్యమైనంత వరకు ఈ ఫెయిర్ ప్రైస్ షాపులనే లోకల్ సూపర్ మార్కెట్ బజార్లుగా మార్చడం కోసం ఆలోచన చేస్తే ఇన్‌ఫ్లేషన్‌ను కంట్రోల్ చేయడానికి అవకాశముంటుంది. రెగ్యులేటెడ్ కంట్రోల్ ప్రైస్‌తో ప్రజలకు సరుకులు అందించడానికి అవకాశముంటుంది కాబట్టి ప్రభుత్వం ఆ రకంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. కొత్తగా వివాహాలు చేసుకున్న వారు చాలా మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాబట్టి వాటిని కూడా కన్సిడర్ చేసి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద :- అధ్యక్షా, ఇది నాయీ బ్రాహ్మణులకు సంబంధించిన ప్రశ్న. నాయీ బ్రాహ్మణులే కాకుండా పెద్దఎత్తున ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పెట్టుబడిదారుల చేతుల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులు పెట్టడం మూలంగా చాలా సమస్యలు వస్తున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో రిలయన్స్ వాళ్లు కూడా ఈ సెలూన్ షాపులు పెడతామని వస్తే ఆరోజు పెద్దఎత్తున వారిని తరిమేయడం జరిగింది. అయితే ఈ యొక్కవృత్తిపైన ఆధారపడిన నాయీ బ్రాహ్మణులకు కేవలం నగరంలోనే కాకుండా పట్టణాలలో కూడా పెట్టుబడిదారులు పెద్దఎత్తున వెళ్లి సెలూన్ షాపులు పెట్టి వాళ్లను శాలరీ కింద పెట్టుకొని ట్రైనింగు ఇచ్చి పని చేయించుకుంటున్నారు. కాబట్టి ప్రత్యేకమైన జి.ఓ గాని మెమో గాని జారీ చేసినట్లైతే ఈ వృత్తిపైన ఆధారపడిన సోదరులకు న్యాయం చేసిన వాళ్లమవుతామ. అదే విధంగా వెూడ్రన్ సెలున్స్‌తోబాటు దోభీ ఘాట్లను కూడా అభివృద్ధి చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు సిద్ధంగా ఉన్నందున గౌరవ మంత్రివర్యులు ఆ దిశగా కూడా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ :- అధ్యక్షా, గౌరవసభ్యులు ఈటల రాజేందరన్న గారు మాట్లాడుతూ మిల్లింగ్ కెపాసిటీ పెంచే ఆలోచన ఉన్నదా అని అడిగారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉన్న మిల్లులే సగం మూతపడే పరిస్థితికి వచ్చాయి. ఎందుకంటే ఎక్కువ శాతం మిల్లులకు కావల్సింది ప్యాడీ కాబట్టి ప్యాడీ పంట గతంలో సరిగాలేనందున ఉన్న మిల్లులను మూసేసే పరిస్థితికి వచ్చింది కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్యాడీ పంట పెరిగినందున ఉన్న మిల్లులతోబాటు కొత్త మిల్లులను కూడా పెట్టే అవకాశమున్నది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇప్పటికే ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌ను ఏర్పాటు చేశారు. ఆ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌లో తక్కువ ధరకే భూమి, రాయితీలు ఇస్తామని చెప్పడంతో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 21 చోట్లలో లొకేషన్‌లను గుర్తించడం జరిగింది. ఇప్పటివరకు అందులో సుమారు 71 కంపెనీలు రైస్ మిల్లుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత 150 నుంచి 200 వరకు కొత్త రైస్ మిల్లులు అందుబాటులోకి వచ్చాయి. మా ప్రభుత్వం లక్ష్యం ఏమిటంటే ఎంత ప్రొక్యూర్‌మెంటు అయితున్నదో అంత మొత్తాన్ని వెంటనే మిల్లింగు చేయాలని ఆలోచన చేసి అందులో భాగంగానే రైస్ మిల్లులను పెంచి ఎంత మేరకు వీలైతే అంత మేరకు వాళ్లకు రాయితీలిచ్చి రైస్ మిల్లుల సంఖ్యను పెంచడం జరిగింది.

ఇప్పటికే జపాన్ దేశం నుంచి సటాకే కంపెనీ రైసు మిల్లులు వచ్చాయి. పది రైస్ మిల్లులు కలిసి ఒక గంటలో ఎంత ఉత్పత్తి చేస్తాయో సటాకే కంపెనీ రైసు మిల్లు ఒక్కటే అంత ఉత్పత్తి చేస్తుందని మాకు వివరించడంతోబాటు తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి తక్కువ ధరకు ఇస్తామని చెప్పడం జరిగింది. చాలామంది ఇప్పటికే సటాక రైసు మిల్లులను ఉపయోగిస్తున్నారు. అంటే పది రైస్ మిల్లుల ప్రొడక్షన్ ఒకటే కంపెనీ ద్వారా వచ్చే విధంగా మేం ప్రోత్సహిస్తాము. ఇప్పటికే గజ్వేల్, కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతాలలో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌లు అలాట్ చేసినందున అక్కడ భూసేకరణ కూడా పూర్తయింది, వాళ్లు కూడా మిల్లింగ్స్ కెపాసిటీ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు.

రెండవది గౌరవ సభ్యులు మాట్లాడుతూ మిల్లర్లందరూ రైతుల దగ్గర 2 కిలోల నుంచి 5 కిలోల వరకు కోత పెడుతున్నారని చెప్పారు. దీని గురించి నేను చాలాసార్లు చెప్పాను. రైతు కొనుగోలు కేంద్రం దాటి ఎక్కడికి వెళ్లొద్దు. రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చిన తరువాత ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ అని కేంద్రప్రభుత్వమే పెట్టింది. దానిని మెయింటెయిన్ చేసిన తరువాత ఆ కొనుగోలు కేంద్రంలో ఒక రసీదు ఇస్తారు, ఆ విధంగా ఇచ్చిన తరువాత ఆ రైతు

అక్కడి నుంచి రిటర్న్ వెళ్లిపోవాలి. ఇది రైస్ మిల్లుకు సంబంధం లేదు. ఒకవేళ రైస్ మిల్లు దగ్గర ఇబ్బంది అయితే మా అధికారుల దృష్టికి తీసుకొచ్చినట్లైతే తప్పనిసరిగా వారు యాక్షన్ తీసుకుంటారు. మొన్న 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 11 లక్షల 50వేల మంది రైతులు అమ్ముకుంటే మాకు ఒక్క రైతు కూడా ఫోన్ చేయలేదు. ఒకవేళ నిజంగా అలా జరిగితే మేం తప్పనిసరిగా యాక్షన్ తీసుకుంటాము. 11 లక్షల 50వేల మంది రైతులు ధాన్యాన్ని అమ్మినప్పుడు ఎక్కడైనా ఒకచోట ఇబ్బంది వస్తే వచ్చి ఉండవచ్చు, అటువంటి వాళ్లను మా ప్రభుత్వం ఉపేక్షించదు. 40 కిలోల బ్యాగు మీద కేవలం 650 గ్రాముల బస్తా బరువు తీస్తాం తప్ప ఒక్క గ్రాము కూడా ఎక్కువ తీసుకోము. కొన్ని ప్రాంతాలలో రైసు మిల్లులలో తప్పిదాలు జరిగినట్లు మా దృష్టికి వస్తే ఆ రైస్ మిల్లులను సీజ్ చేస్తామని కూడా మేం హెచ్చరించడం జరిగింది. ఇలాంటివి గతంలో జరగలేదు, ఇప్పుడు జరుగుతే కూడా ఈ ప్రభుత్వం ఊరుకోదు. మేం అల్టిమేట్‌గా రైతు శ్రేయస్సునే కోరుకుంటాము.

గౌరవ సభ్యులు డీలర్ల కమిషన్ గురించి కూడా చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత క్వింటాలుకు 70 రూపాయల వరకు ఇస్తున్నాం, ఇంక కూడా పెంచాలనే ఉద్దేశంతో సబ్ కమిటీ వేశాం కానీ డీలర్ల డిమాండు వేరే ఉన్నది. కొన్ని చోట్ల డీలర్లకు కూడా శాలరీవైజ్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము, దానిని సబ్ కమిటీ నిర్ణయిస్తుంది.

ఇక ఆత్మ గౌరవ భవనాల గురించి చెప్పారు. ప్రతి కులాన్ని వారి కులవృత్తి ప్రతిబింబించే విధంగా ఆత్మ గౌరవ భవనం నిర్మించుకోవాలని చెప్పడం జరిగింది. కొంత మంది వాళ్లు కట్టుకుంటామంటున్నారు మరి కొంతమంది ప్రభుత్వాన్నే కట్టించి ఇవ్వాలని అడుగుతున్నారు. మెజారిటీ కులాలవారు ప్రభుత్వాన్నే కట్టించి ఇవ్వమంటున్నారు. ప్రభుత్వం కూడా వారికి డిజైన్‌లు చూపించి వారు కోరుకున్న విధంగా ఆ కులం యొక్క ఆత్మ గౌరవం పెఎంపొందించే విధంగా భవనాలు కట్టిస్తాము.

సంచార జాతులకు గాని ఎంబిసిలకు గాని ఈసారి బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది కాబట్టి తప్పనిసరిగా వాళ్ల కులవృత్తులను కాపాడే విధంగా వారికి అన్ని రంగాలలో రుణాలు ఇచ్చాము. ఎంబిసిలను గుర్తించింది కూడా టీఆర్ఎస్ ప్రభుత్వమే కాబట్టి తప్పనిసరిగా వాళ్లకు సహాయ, సహకారాలు అందించడం జరుగుతుంది.

సభ్యులు కౌసర్ మోహియెద్దీన్ గారు కొత్త రేషన్ కార్డుల జారీ గురించి అడిగారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే ఒకటేసారి 6లక్షలా 4వేల 479 కార్డ్స్ అప్లై చేసుకుంటే ఇష్యూ చేయడం వలన 20 లక్షలా 70వేల మంది లబ్ధి పొందారు. మళ్లీ ఇంకా రేషన్ కార్డులు జారీ చేయాలని అడుగుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 35 లక్షల వరకు రేషన్ కార్డులను జారీ చేయడం జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వం కంటే చాలా ఎక్కువ. గతంలో వెబ్‌సైట్ ఓపెన్ చేసినప్పుడు చాలామంది అప్లై చేసుకున్నారు. ఇంక కూడా అప్లై చేసుకుంటే ప్రభుత్వం తప్పనిసరిగా పునరాలోచిస్తుంది.

భట్టి గారు మాట్లాడుతూ బి.సిలకు పక్కా భవనాలు కట్టిస్తారా అని అడిగారు. మొన్ననే నేను, గౌరవ మంత్రి కేటీఆర్ గారు కలిసి బి.సి పక్కా భవనానికి ప్రారంభోత్సవం చేశాము, ఈ భవనం కార్పోరేట్ స్థాయిలో చాలా అద్భుతంగా ఉన్నది. ఇప్పటికే మా ప్రభుత్వం వచ్చిన తరువాత 240 కోట్ల రూపాయలతో 22 అద్భుతమైన బి.సి భవనాలను నిర్మించాలని ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

9.30 రా. అధ్యక్షా, రాబోయే కాలంలో దశల వారీగా మంచి కార్పొరేట్ స్థాయిలో పక్కా భవనాలు నిర్మించుకొని మా బిసి బిడ్డలకు అందిస్తాం. డిగ్రీ కళాశాలల గురించి ప్రశ్నించడం జరిగింది. అధ్యక్షా, ఇప్పటికే రెండు మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. మరో 16 కళాశాలల ఏర్పాటుకు ముఖ్యమంత్రి గారు అంగీకరించడం జరిగింది. రాబోయే కాలంలో వీటి ఏర్పాటును కూడా పరిశీలించడం జరుగుతుంది. అధ్యక్షా, నిత్యావసర ధరల గురించి ప్రస్తావించడం జరిగింది. అధ్యక్షా, కరోనా

కాలంలో అందరు ఇండ్లల్లో ఉంటే మా పౌర సరఫరాల శాఖ అధికారులందరం కూడా బయట ఉండి పని చేయడం జరిగింది. ఏ, ఏ రాష్ట్రాల నుండి ఎన్నెన్ని సరకులు రావాలి, మనె ఎంత రావాలి, ఏమి చేయాలని ఆలోచించుకొని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చినటువంటి సరకులు బయట బ్లాక్ మార్కెట్‌కు వెళ్లకుండా, నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచడం జరిగింది. లాక్‌డౌన్‌లో behind the screen ఇవన్నీ పనులు చేయడం జరిగింది. ధరలు పెంచకుండా సామాన్య మానవునికి ధరలు అందుబాటులో ఉండేట్లుగా చేసింది పౌర సరఫరాల శాఖ.

సభ్యులు శ్రీ వివేకానంద గారు సెలూన్ల గురించి ప్రస్తావించారు. భారతదేశంలో ఎవరైనా, ఎక్కడైనా బ్రతకుచ్చని ప్రభుత్వం అంటుంది. కానీ, చాలామంది ఉత్తర ప్రదేశ్ నుండి గానీ, మధ్యప్రదేశ్ నుండి గానీ వచ్చి నాయి బ్రాహ్మణుల దుకాణాల్లో పని చేస్తున్నారు. కానీ, వారు నాయి బ్రాహ్మణులు కాదు. కొంతమంది వివిధ కులాల వారు ఉంటారు, వారు కూడా ఈ వృత్తిని చేసుకోవచ్చు. దానికి మన అభ్యంతరం ఏమీ లేదు. కానీ, మన ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇచ్చే రాయితీ కేవలం నాయి బ్రాహ్మణుల కులానికి మాత్రమే ఇస్తుంది.

MR. PANEL SPEAKER :- Now, I request the Minister for Excise and Prohibition, to give reply to the Demands for Grants pertaining to Excise Administration and the Demand for Grants pertaining to Sports and Youth Services and also the Demands for Grants pertaining to Tourism, Art and Culture.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్) :- అధ్యక్షా, గతంలో నిజాం ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ శాఖని ఆబ్కారీ శాఖగా పిలిచేవారు. ఆరోజు నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడేంతవరకు నిజాం ప్రభుత్వంలో కూడా అత్యధిక ఆదాయం ఇచ్చే శాఖలల్లో ఈ అబ్కారీ శాఖ ఒకటి. ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత కూడా కాలక్రమేణ ఈ శాఖ నుండి ఆదాయాన్ని ఎలా పొందాలనే ప్రయత్నం చేశారు తప్ప, ఈ శాఖకు సంబంధించిన సంక్షేమం గురించి ఎవరూ ఆలోచించలేదు. ముఖ్యంగా ఈ శాఖలో నీరా, కల్లు, బీరు, బ్రాండీ, విస్కీ లాంటివి తరువాతి క్రమంలో క్రమ, క్రమంగా వచ్చాయి. మొదటి నుండి ఈ శాఖ ఆదాయ వనరులపైన దృష్టి సారించారు గానీ, గీత కార్మికులు, గీత కార్మికుల సంక్షేమంపై దృష్టి పెట్టలేదు. దృష్టి పెట్టకపోగా రాను, రాను దుర్మార్గంగా కక్షకట్టి అనేక కేసులు, బైండోవర్లని చెప్పి, అనేకరకాలుగా వేధింపులు, భయభ్రాంతులకు గురి చేశారు. గీతకార్మికుల సంక్షేమం గురించి ఎట్లా, వారి ఆరోగ్యం గురించి ఎట్లా, అసలు ఈ వృత్తి ఎప్పుడు మొదలైంది, ఎలా వచ్చింది, ఈ వృత్తిలో ఉన్నటువంటి నైపుణ్యం ఏమిటీ, ఈ నీరాలో ఉన్నటువంటి లక్షణాలు ఏమిటనేది ఎవరు కూడా ఆలోచన, పరిశోధన చేయలేదు. మాకు తెలిసినంతవరకు మేము పురాణాల్లో చదివింది ఏమిటంటే, కౌండిన్య మహర్షి నుండి వచ్చినదని, వారు కొబ్బరి, తాటి, ఖర్జూర చెట్లు సృష్టించి దానినుండి తీసుకున్న పానీయమే ఆరోజు దేవతలు త్రాగినటువంటి సురా పానీయం ఇది అని చెప్పి చరిత్ర పురాణాల్లో ఉంది.

గతంలో మేము చిన్నగా ఉన్నప్పుడు కూడా చిన్నపిల్లలకి కూడా గ్రైప్ వాటర్‌లాగా త్రాగించేది. కిడ్నీల్లో రాళ్లు కరిగిపోవడానికి ఈ నీరా గానీ, కల్లు గానీ త్రాగించేది. అధ్యక్షా, ఇది అనేక రకాలైన ఔషధ గుణాలున్నటువంటి ప్రకృతి సిద్ధమైనటువంటిది. కానీ, ఇంత ప్రకృతి సిదమైనటువంటి ఆహార పదార్థాన్ని ఎట్లా ఉత్పత్తి చేయాలి? దీనిని ఎలా ప్రోత్సహించాలి, చెట్లు ఎలా నాటించాలి, కల్లు గీయడానికి నైపుణ్యాన్ని ఎలా నేర్పించాలనే ఆలోచన గతంలో ఎవరూ చేయలేదు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో దుర్మార్గమైన అంటరానితనం అనేడిది ఉండేది. అంటరానితనం ఎలా ఉండేది అంటే, రెండు గ్లాసుల విధానం అనేది ఉండేది. అంటరానితనంలో భాగంగా ఈ రెండు గ్లాసుల విధానం ఉన్నప్పటికీ, మనదగ్గర మాత్రం అలాంటిది లేకుండేది.

ఎవరు వచ్చినా కూడా ఒక కులం అనేడిది లేకుండా ఆ గ్రామంలో ఎవరు వచ్చినా కూడా అందరికీ ఒకేవిధంగా ఏర్పాటు చేసేవారు.

గతంలో ఇది చిన్న కుటీర పరిశ్రమ లాగా ఉండేది. వందల సంవత్సరాల క్రితం చదువులు లేనప్పుడు గానీ, పరిశ్రమలు లేనప్పుడు మా మాదిగ సోదరుడు తిత్తిద్వారా తోలును తయారు చేసేది. ఎద్దులబండి మా విశ్వ బ్రాహ్మణుడు తయారు చేసేది. మా కమ్మరి సోదరులు కత్తులు తయారు చేసేది. ఈత చెట్టుద్వారా తాళ్లు తయారు చేసేది. తాటిచెట్టు ద్వారా వచ్చే తాటాకులు ఇంటి పైకప్పుకు వాడుకునేది. బ్రహ్మంగారు వ్రాసినటువంటి కాలజ్ఞానానికి కూడా ఈ తాటిమట్టలు ఉపయోగపడేది. తాటి చెట్లను ఇంట్లోని దూలాలుగా ఉపయోగించుకునేది. మా ముదిరాజ్ సోదరులు చేపలు అమ్మేది. మా ఆరె కటిక సోదరులు మాంసాన్ని అమ్మేది. మా యాదవ సోదరులు గొర్రెలు అమ్మేది. ఇలా అనేక కులాలు వారి, వారి వృత్తులు చేసుకొంటూ బ్రతికేది. చివరికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వం ఈ వృత్తిని హైదరాబాద్‌లో నిషేధించింది. వ్యక్తుల మీద కక్షతో వృత్తినే కుమురుగు చేయాలని పూర్తిగా వృత్తిని నిషేధించిన పరిస్థితి అప్పటిది. వరదలు వచ్చి చెట్లు పడిపోతే చెట్లకు పరిహారం ఇచ్చారు గానీ, వృత్తిలో భాగంగా చనిపోతున్న గీత కార్మికులకు పరిహారం ఎలా చెల్లిద్దామని ఆలోచించలేదు.

కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మేము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా అన్ని కుల వృత్తులను గౌరవిస్తామని, పునరుద్ధరణ చేస్తామని, వ్యవసాయాన్ని బాగుచేస్తాం, ఈ వృత్తిని కూడా బాగు చేస్తాం, హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరిపిస్తామని తెలంగాణ ఉద్యమ సమయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఆయన చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే హైదరాబాద్‌లో కల్లు దుకాణాలను తెరిపించడం జరిగింది. దుకాణాలు తెరిపించడమే కాకుండా ఈ వృత్తి బ్రతకాలంటే ఎలా అని హరితహారంలో భాగం చేసి చెట్లను నాటించాలని, నాటిన చెట్లను బ్రతికించుకోవాలని ఇప్పటివరకు 4.26కోట్ల చెట్లను నాటించిన ఘనత ఈరోజు ఈ ప్రభుత్వానిది.

ఇలా తరతరాలుగా చెట్లు ఎక్కడం, దిగడం జరుగుతోంది. దిగుతున్నప్పడు కొంతమంది చనిపోవడం కూడా జరుగుతోందని చెప్పి, ఈ వృత్తిలో భాగంగా గాయపడినవారికి, అంగవైకల్యం పొందిన వారికి పింఛను కూడా అందిస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వమని మనని చేస్తున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ.200/- పింఛన్ అందించేవారు. అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దగ్గర, దగ్గర 16,000 గానీ, 17,000 మందికిగానీ పింఛన్ అందిస్తే, మన ప్రభుత్వం ఆ రూ.200/-లను రూ.2,000/-లుగా చేసుకొని దాదాపు 46,000 మంది గీత కార్మికులకు సంవత్సరానికి రూ.167కోట్ల పింఛన్ అందించడం జరుగుతోంది.

గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చారు. అతనికి అన్ని వర్గాల గురించి తెలుసు. ఈ నీరాలో ఉన్నటువంటి ఔషధ గుణాల గురించి తెలుసు గనుక ఒక నీరా పాలసీని తీసుకురావాలని ఆలోచించారు ఆయన. ఆ నీరా పాలసీని ఈ కుల వృత్తుల వారికే అందించాలని, ఆరోగ్యవంతమైన నీరాను అందించాలని ఒక ప్రత్యేకమైన జి.ఓ. ద్వారా ఈ నీరా పాలసీని తీసుకురావడం జరిగింది.

9.40 రా. నీరాలాంటి ఆరోగ్యకరమైన పానీయం ప్రజలందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఒక ప్రత్యేకమైన జి.ఒని తీసుకునచ్చి హైద్రాబాదు నడిబొడ్డున దాదాపు 12 కోట్ల రూపాయలతో ఒక నీరా కేఫ్‌ని ఏర్పాటు చేసింది. ఇలాంటి కేఫ్ భారతదేశం మొత్తంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది. ఒక సైంటిఫిక్ మెథడ్‌లో యాంత్రికంగా ఆ పానీయాన్ని శుద్ధి చేసి ప్రజలకు ఆరోగ్యమైన డ్రింకును అందుబాటులో ఉంచాము. ఈ చెట్టు ద్వారా వచ్చే ద్రవ పదార్థంలో ఉన్న లాభాలు గురించి గొప్పగా దేశమంతటా చాటిచెప్పిన ప్రభుత్వం టి.ఆర్.ఎస్ ప్రభుత్వం. ఉస్మానియా యూనివర్సిటీలో పి.హెచ్.డి చేసిన భీమ్లానాయక్ అనే సైంటిస్టు అమెరికాలో 14 సంవత్సరాలు కేన్సరు మీద

పరిశోధన చేసి, చివరగా ఆఫ్రికా నుంచి వచ్చిన కల్లుమీద పరిశోధన చేస్తే దానిలో కేన్సరు కారక క్రిములు చాలా ఉన్నాయని తెలిసింది. ఆయన 14 సంవత్సరాల పరిశోధనను ప్రక్కకు పెట్టి, నీరా ఆరునెలలు నిలువ ఉన్నా కూడా పాడవకుండా ఉండేటట్లు పరిశోధనలు చేశారు. నీరా లాంటి ఆరోగ్యమైనటువంటి డ్రింకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేట్లు నీరా కేఫ్‌ను అన్ని జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతుంది.

ప్రమాదవశాత్తూ ఈ వృత్తిలో చాలా మంది గీత కార్మికులు చనిపోతుంటారు. కాబట్టి ఈ వృత్తి మీద ఆధారపడే కుటుంబాలను ఆదుకోవడానికి ఆదాయ వనరులు ఎక్కువగా వచ్చే వైన్, బీరు షాపుల్లో గీత కార్మికులకు 15 శాతం రిజర్వేషన్ ఇచ్చింది టి.ఆర్.ఎస్ ప్రభుత్వం. గీత కార్మికులతోపాటూ ఎస్.సి., ఎస్.టి వర్గాలకు కూడా రిజర్వేషన్ ఇచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచింది ఈ ప్రభుత్వం. ఈ నీరా మీద చాలా మందికి కొన్ని అపోహలున్నాయి. నీరా అనగానే అదేదో ఆల్కహాలిక్ డ్రింక్‌లాగా, చీప్ డ్రింక్ మాదిరిగా చూస్తున్నారు. కొంతమందికి నీరా గురించి తెలిసినా కూడా కావాలని ప్రచారం చేస్తున్న సందర్భాలు కూడా మనం చూస్తున్నాము. తమిళనాడు రాష్ట్రంలో కోకోనట్ బోర్డ్ అని ఏర్పాటు చేసి కొబ్బరి చెట్ల ద్వారా నీరాను తయారు చేస్తున్నారు. కొబ్బరి చెట్టు, తాటి చెట్టు, ఈత చెట్టు, కర్జూర చెట్టు - ఈ నాలుగు చెట్ల ద్వారా నీరా వస్తుంది. కానీ ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క చెట్టు ద్వారా వస్తుంది. కేరళ, తమిళనాడులలో కొబ్బరిచెట్ల ద్వారా నీరాను తీస్తే ఇక్కడ తాటి చెట్లు, ఈత చెట్లు ద్వారా తీస్తారు. తమిళనాడులో కోకోనట్ బోర్డ్ ద్వారా నీరాను అమ్మితే కేరళలో కోకోనట్ ప్రొడ్యూసర్స్ సొసైటీ, కోకోనట్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ ఈ రెండు సంస్థల ద్వారా కల్లును తీసి, ప్రిజర్వేటివ్స్ జోడించి అది పాడవకుండా చేసి మార్కెటింగ్ చేస్తున్నారు. గతంలో తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సుదీర్ఘమైన సందేశాలను ప్రజలకు ఇచ్చారు. మీ యొక్కస్ఫూర్తితోనే నేను కూడా ఇప్పుడు కొంత మాట్లాడదలచుకున్నాను. మీరు అనుమతించాలని కోరుతున్నాను. మీరే మాకు ఆదర్శం.

ఈ ప్రాంతంలో తాటి చెట్టు నుంచి, ఈత చెట్టు నుంచి కల్లును తీస్తారు. మా ప్రభుత్వం ఈ కులస్థులను గౌరవించి వారికిచ్చే ఎక్స్‌గ్రేషియాను పెంచడమే కాకుండా వైన్ షాపులకు రిజర్వేషను ఇచ్చి, ఆ చెట్లను హరితహారంలో భాగం చేయడం జరిగింది. గౌరవ సభ్యులు గీత కార్మికులకు టి.వి.ఎస్‌లు మోపెడ్‌లను అందజేసే విషయం గురించి అడిగారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా వారికి సహాయం చేయాలనే ఆలోచన వుంది. త్వరలోనే దీనిపై ఆలోచన చేస్తాము. చెట్లను కొట్టేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా చట్టంలో మార్పులను తీసుకువచ్చాము. మొదటిసారి చెట్టు కొట్టిన వారికి మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటూ 1000 రూపాయల జరిమానా విధించడం. రెండవసారి కూడా చెట్టును కొడితే ఆరు నెలలు జైలు శిక్ష పడేవిధంగా చట్టంలో అనేక మార్పులు చేశారు. లంబాడీ తాండాలల్లో చాలా మంది గిరిజనులు గుడుంబా సేవించడం వల్ల చిన్న వయసులోనే కొంతమంది చనిపోతున్నారనే విషయం తెలిసి ముఖ్యమంత్రిగారు చలించిపోయారు. ఆ గిరిజన సోదరుల ప్రాణాలు కాపాడాలని గుడుంబాని నిషేధించి కోట్ల రూపాయల నిధులను వెచ్చించి వారికి పునరావాసం ఏర్పాటు చేశారు. గుడుంబా నియంత్రణలో మా ఎక్స్‌జ్ శాఖ వారు ఆయుధాలు లేకున్నా కూడా వారు ప్రాణాలకు తెగించి గుడుంబా సరఫరా చేస్తున్న వారిని కంట్రోల్ చేస్తూ, సముదాయిస్తూ, పునరావాసం కలిపిస్తూ దాన్ని నిషేధించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నారు. ఇదేకాకుండా గంజాయి నిర్మూలన - విశాఖపట్నం నుంచి హైద్రాబాదు వరకు, హైద్రాబాదు నగరం సెంటర్లో ఉంటుంది కనుక ఎవరు,ఎక్కడకి రవాణా చేయాలన్నా కానీ ఇక్కడ నుంచే వెళ్ళాల్సి ఉంటుంది. గంజాయిని ఏ మార్గాల గుండా సరఫరా చేస్తున్నా కానీ మా ఎక్సైజ్ అధికారులు వారిని పట్టుకుని, వారిని నియంత్రించి అనేకకేసులను కూడా పెట్టడం జరిగింది.

దాదాపు 619 కేసులు పెట్టి, 1087 మందినిఅరెస్టు చేయడం జరిగింది. 4556 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని దానిపై పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగింది. గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారి వృత్తిని కాపాడటంలో వారికి ఆర్థిక వనరులను కూడా సమకూర్చాలనే ఉద్దేశ్యంతో వారిని ముందుకు తీసుకుపోవడం జరుగుతుంది. గౌడ కులస్థులకు ఇస్తున్నటువంటి వైన్ షాపు రిజర్వేషన్‌ని ఇండివిడ్యువల్‌గా కాకుండా సొసైటీలకు కూడా ఇస్తే, ఆ సొసైటీలలో ఉండే సభ్యులందరూ కూడా లాభపడతారనే ఉద్దేశ్యంతో ఆ దిశగాకూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఏ రాష్ట్రంలో లేనటువంటి సంక్షేమం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుంది. వృత్తి కులస్థులపై ఒత్తిడి లేకుండా.. గతంలో బైండోవర్లు, కేసులు, రకరకాల వేధింపులు ఎవరికి కోపం వచ్చినా, ఏ రాజకీయ నాయకుడికి కోపం వచ్చినా వాళ్ళమీదనే ప్రతాపం చూపించడం వాళ్ళ ఖజానాను వీళ్లు కొల్లగొట్టడం వాళ్లను బానిసల్లాగా చూడడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుండేది. ఈరోజు ఈ ప్రభుత్వంలో అన్ని కులవృత్తుల వాళ్ళు వారి వారి వృత్తులను స్వేచ్ఛగా చేసుకుంటూ ఆత్మగౌరవంతో బ్రతికేటట్లు ఆ వృత్తిలో ఇంకా నైపుణ్యం తీసుకువచ్చి ప్రజలు గౌరవ ప్రధంగా ఉండేట్లు చేసి, తెలంగాణ ప్రభుత్వం ఈరోజు దేశానికే ఆదర్శంగా నిలిచింది.

రెండవది పర్యాటక శాఖకు సంబంధించింది అధ్యక్షా. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంతం అనేది ఒక గొప్ప చరిత్ర. ఈ ప్రాంతం అనేది అనేక దేవాలయాలు, సుందరమైన ప్రకృతి దృశ్యాలు, జలపాతాలు, అడవులు, మానవులు పుట్టినప్పటి నుంచీ మానవ జాతి ఇక్కడ సంచరించింది అని చెప్పడానికి అనేక అనవాళ్ళు ఈ ప్రాంతంలో ఉన్నాయి. కృష్ణా నదీ ప్రాంతంలో కావచ్చు, గోదావరి తీర ప్రాంతంలో కావచ్చు, క్రీస్తు శకం నుంచీ కూడా ఇక్కడ ఈ ప్రాంతానికి ఒక గొప్ప అద్భుతమైన చరిత్ర ఉంది.

9.50 రా. కాని ఇంత అద్భుతమైన చరిత్రను ఎవరూ గతంలో ప్రపంచానికి చాటి చెప్పలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతం యొక్క విశిష్టతను ఎక్కడా కూడా చూపించకుండా, అభివృద్ధి మీద దృష్టి పెట్టకుండా, తొక్కిపెట్టడం జరిగింది. ఎక్కడైనా విదేశీయులు ఒక దేశానికి పర్యటనకు వచ్చేటప్పుడు వరల్డ్ టూరిజం మ్యాప్ చూసుకుని వస్తుంటారు. వరల్డ్ హెరిటేజ్ మ్యాప్‌లో ఏ ప్రాంతాలు ఉన్నాయి, ఏ రాష్ట్రాలు ఉన్నాయి అనేది చూస్తారు. మన ప్రాంతం అందులో కనిపించాలంటే మనం బిడ్డింగ్‌లో పాల్గొని, అందులో వచ్చే విధంగా చూసుకోవలసి ఉంటుంది. ఇందుకొరకు ఎవరూ గతంలో ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ ప్రాంతం గురించి ప్రపంచానికి తెలియకుండా ఉండిపోయింది. ఎక్కువగా తెలవకపోవడం మూలాన ప్రపంచ పర్యాటకుల సంఖ్య చాలా తక్కువగా ఉండేది.

కాని మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, ముఖ్యమంత్రిగారు మొట్టమొదటి ప్రయత్నంలోనే 800 సంవత్సరాల క్రితం కట్టినటువంటి రామప్ప దేవాలయాన్ని World Heritage Mapలో వచ్చేటట్లు ప్రయత్నం చేయడం వలన, ఒకే అటెంప్ట్‌లో యునెస్కో గుర్తింపు రావడం మనకు గర్వకారణంగా మనం భావించాలి. ఎందుకంటే ఈ గుర్తింపు తెలంగాణ ఏర్పడిన తరువాత మాత్రమే మనకు లభించింది. అదే యాభై, అరవై సంవత్సరాల క్రితమే ఈ ప్రయత్నం చేసి ఉన్నట్లయితే అలాంటి రామప్ప టెంపుల్ లాంటి అనేక కట్టడాలు తెలంగాణలో ఒక ఇరవై వరకు ఉన్నాయి. అనేక మంది విదేశస్థులు తెలంగాణకు వచ్చి, వాళ్లు సందర్శించి వెళ్లి ఉండేవారు. దాని మూలాన ప్రజలకు ఎంప్లాయ్‌మెంట్ దొరికేది, ఈ ప్రాంతానికి గొప్ప ఖ్యాతి లభించేది, అనేక మంది ఇక్కడ స్థిరపడడానికి అవకాశం ఉండేది. అనేక రకాల ప్రయోజనాలు కలిగేవి. కాని ఎవరూ ఇందుకు ప్రయత్నం చేయలేదు. ప్రయత్నం చేయలేదు అనడానికి ఈ రామప్ప టెంపుల్ ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవలసి ఉంటుంది.

అదే విధంగా పోచంపల్లి విలేజ్ కూడా ఎప్పటినుండో ఉన్నది. దాదాపు 70 దేశాలు పోటిపడినప్పటికీ, మన తెలంగాణాకే మొట్టమొదటి విలేజ్‌గా WTO Award, Best Villageగా మనకు గుర్తింపు రావడం జరిగింది. అంటే

పోచంపల్లి లాంటి విలేజ్, ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానం దక్కించుకుందంటే, ఇంకా ఇలాంటివి మనకు చాలా ఉన్నాయి అధ్యక్షా. కుతుబ్ షాహి టూంబ్స్ కావచ్చు, చార్మినార్ కావచ్చు, గోల్కొండ ఫోర్ట్ లేదా వరంగల్ ఫోర్ట్ కావచ్చు, సమ్మక్క సారలమ్మ కావచ్చు, బుద్ధవనం కావచ్చు, లేదా సోమశిల కావచ్చు చరిత్ర కలిగిన అనేక కట్టడాలు మనకు ఉన్నాయి. కొత్తగా డెవలప్ చేయకపోగా, ఉన్నటువంటి వాటి ఖ్యాతి గురించి ఎవరికీ తెలియజేయలేదు. ఇందువల్ల తెలంగాణ ప్రాంతం చాలా నష్టపోయింది. ఎక్కడా కూడా ప్రచారం చేయలేదు. కాని నేడు ప్రపంచంలో ఎక్కడ World Tourism Meetings or Exhibitions జరిగినా కూడా, తెలంగాణా నుండి డెరైక్టుగా పార్టిసిపేట్ అయి, అక్కడ మనం ప్రదర్శన చేస్తున్నాము. ఇటీవల కాలంలో లండన్ మరియు స్పెయిన్‌లో ఇటువంటి కార్యక్రమాలు జరిగితే, ముఖ్యమంత్రిగారి అనుమతి తీసుకుని మా పర్యాటక శాఖ తరపున వెంటనే అందులో మేము పాల్గొన్నాము. అక్కడ మన తెలంగాణ ప్రాంతం గురించి చెబుతుంటే నిజంగా ఇంత గొప్పగా ఉందా, అరె మాకు ఇప్పటిదాకా తెలియదు అని వారు చెప్పడం జరిగింది.

ఆనాడు ఎక్కడా కూడా ఇండియాలోనే మన తెలంగాణ గురించి చెప్పలేదు. కాని ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా సరే, తెలంగాణ ఖ్యాతిని తెలియజెప్పాలని, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనతో, వారి సూచనలతో ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ముందుకు పోయి, అక్కడ ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతున్నది. ప్రపంచ పర్యాటకులు చాలామంది నేడు తెలంగాణ వైపు చూస్తున్నారు, ఆకర్షితులవుతున్నారు. భవిష్యత్తులో తెలంగాణ అనేది భారతదేశంలోనే ఒక పెద్ద టూరిజం హబ్‌గా మారడానికి అవకాశం ఉంది అధ్యక్షా.

తెలంగాణ ఏర్పడిన తరువాత అనేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతున్నది. అనేక ఫెస్టివల్స్ నిర్వహించడం, బుద్ధ జయంతి కావచ్చు, కైట్స్ ఫెస్టివల్ కావచ్చు, అనేక రకాలైన కార్యక్రమాలను చేస్తున్నాము. ఒక్కొక్క ప్రాంతానికి ఒక గొప్ప చరిత్ర ఉంది అధ్యక్షా. ఉదాహరణకు నల్గొండ తీసుకుంటే బుద్ధుడి తరువాత మరో బుద్ధుడు నాగార్జునుడు. ఈరోజు చైనాతో పాటు అనేక దేశాలు నాగార్జునుడి సూక్తులు, ఆయన ఉపదేశాలనే ఆచరిస్తున్నాయి. ఆయన మన నాగార్జునసాగర్‌లో 18 సంవత్సరాల పాటు ఉన్నాడు. ఆసియా ఖండంలోనే మొట్టమొదటి యూనివర్శిటీ అక్కడ ఉంది. కాని కాలక్రమేణ అక్కడ ప్రాజెక్టు కట్టడం మరియు అనేక కారణాల వల్ల, ఆ చరిత్రను బయటకు తీసుకురాలేదు. మనం తెలంగాణ తెచ్చుకున్న తరువాత గొప్ప బుద్ధవనాన్ని, ఆనాడు నామమాత్రంగా ప్రారంభిస్తే, నేడు ఆ ప్రాంతానికి గొప్ప విశిష్టత ఉందని చాటిచెప్పే విధంగా, ప్రపంచంలో ఉండే బౌద్ధులందరూ కూడా కచ్చితంగా ఇక్కడికి వస్తారు, మన తెలంగాణకు వస్తారు అని గౌరవ ముఖ్యమంత్రిగారు చెబుతూ, పూర్తి స్థాయిలో ఈ ప్రదేశాన్ని అభివృద్ధి చేయాలని మాకు ఆదేశాలివ్వడం జరిగింది. బుద్ధవనం ప్రాజెక్టు ఎంతో అద్భుతంగా రూపుదిద్దుకుంటున్నది.

(అందుకు సంబంధించిన నిర్మాణ పనులను ఫోటోల ద్వారా సభకు ప్రదర్శించి చూపారు)

వివిధ దేశాల్లో ఉండేటటువంటి బుద్ధుడికి సంబంధించిన విశేషాలను ఇక్కడ పొందుపరచడం జరిగింది అధ్యక్షా. ఇదంతా ఘనత కలిగిన చరిత్ర అధ్యక్షా. మన చరిత్ర మనకు తెలవకుండా పోయింది. భారతదేశంలో రెండవ పెద్ద జలపాతం ఇక్కడ ఉన్న విషయం కూడా చాలామందికి తెలియకుండా పోయింది. ఎందుకంటే ఎక్కడా కూడా పబ్లిసిటీ చేయలేదు. టూరిజం అంటేనే పబ్లిసిటీ. ముత్యాల ధార అని రెండవ పెద్ద జలపాతం మన తెలంగాణలో ఉంది. పర్యాటక శాఖ అంటే ఆయా ప్రాంతాలకు ఉన్న విశిష్టతను ప్రజలకు తెలియజెప్పాలి. ఒక్కొక్క దేవాలయ చరిత్ర ఏమిటి, బుద్ధుడి చరిత్ర ఏమిటి అనేది తెలిస్తేనే ఆ చరిత్రను బట్టి విదేశీయులు మన దగ్గరకు వస్తారు. అటువంటి ప్రయత్నం ఎవరూ చేయనందుకు మనం చాలా నష్టపోయాం.

తెలంగాణ వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక్కొక్కటిగా చేస్తూవచ్చారు. సోమశిల, సమ్మక్క-సారక్కల ప్రాంతం, గట్టమ్మ దగ్గర, ఈగల పెంట,

లక్నవరం ఇవన్ని కూడా తెలంగాణ వచ్చిన తరువాతనే అభివృద్ధి చెందుతున్నాయి. మన సభ్యులు గువ్వల బాలరాజు గారి కోరికమేరకు వారి ప్రాంతంలోని మన్ననూరు ఫారెస్టుని కూడా అభివృద్ధి చేయడం జరిగింది. మహబూబ్ నగర్‌లో 2090 ఎకరాల్లో KCR Urban Eco Park. ఇది భారతదేశంలోనే మొట్టమొదటిది.

గౌరవ సభ్యులు నోముల భగత్‌గారి కోరికమేరకు చాకలి గుట్ట ప్రాంతం గురించి కూడా డెవలప్ చేయడానికి పరిశోధన చేస్తున్నాము. తెలంగాణ వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారి ప్రోత్సాహం వలన, మనకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు రావడమే కాకుండా, పర్యాటకుల సంఖ్య కూడా చాలా పెరిగిపోతున్నది. ఇదే కాకుండా ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద దాదాపు రూ.750 కోట్లు గౌరవ ముఖ్యమంత్రిగారు కేటాయించడం జరిగింది. కాళేశ్వరం దేవాలయంతోపాటుగా అక్కడ ఉన్నటువంటి లక్ష్మి పంప్ హౌస్ కావచ్చు, అన్నారం వాటర్ కెనాల్ కావచ్చు, సుందిళ్ల బ్యారేజీ కావచ్చు, ఎల్లంపల్లి రిజర్వాయర్ ఆ పరిసర ప్రాంతాలన్నీ కూడా ఒక టూరిజం హబ్‌గా, international standards తో డెవలప్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారి ఆలోచన ఏమిటంటే దేశంలో పోటీ కాదు, ఇతర దేశాల్లో టూరిజం ఎలా డెవలప్‌మెంట్ జరిగిందో, మన దగ్గర కూడా ఆ రకంగా చేయాలనే విజన్ ఆయనకు ఉంది అధ్యక్షా. ప్రతిదీ అంతర్జాతీయ స్థాయిలో చేయాలన్నది ఆయన సంకల్పం. అందుకొరకే ఈరోజు రూ.750 కోట్లు కేటాయించడం జరిగింది. మిడ్ మానేర్ కావచ్చు,అప్పర్ మానేర్ కావచ్చు, మానేరు రివర్ ఫ్రంట్ కొరకు కూడా రూ.410 కోట్లు కేటాయించి, గౌరవ మంత్రివర్యులు గంగుల కమలాకర్‌గారి ఆలోచనతో ఇండియాలోనే biggest fountain అక్కడ ఏర్పాటుచేయడం జరుగుతున్నది.

10.00 గం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ చేయాలని, ఒక మంచి టూరిజం పాలసీని కూడా తీసుకురావాలని గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. అందుకు మా ప్రిన్సిపల్ సెక్రటరీ గారితోపాటు మా అధికారులందరూ కూడా దేశంలోనే అత్యున్నతమైన టూరిజం పాలసీని తయారు చేయాలని ఆలోచన చేస్తున్నారు.

అలాగే హైదరాబాద్‌లో కూడా హెరిటేజ్ సర్క్యూట్‌ని ఏర్పాటు చేసి ఇక్కడున్న కుతుబ్‌షాహి సమాధులు, రేమండ్స్ సమాధి, హయత్‌బక్షి సమాధులను అభివృద్ధి చేయడానికి అనేక కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతోంది. ఎకో టూరిజం సర్క్యూట్ క్రింద ట్రైబల్ సర్క్యూట్ పనులు కూడా కొనసాగుతున్నాయి. జోగులాంబ ఆలయం నుంచి మొదలుకొని యాదాద్రి ఆలయం వరకు అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఈ 300, 400 సంవత్సరాల కాలంలో యాదాద్రి ఆలయంలాగా కట్టడమనేది ఈ దేశంలో ఎక్కడా లేదు, మొట్టమొదటిది అని చరిత్ర చెబుతోంది. అన్ని వందల కోట్లతో ఈనాడు ఆలయాలను అభివృద్ధి చేయడంతోపాటు టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెరువులను కూడా ఎకో టూరిజంలాగా అభివృద్ధి చేసి, దాదాపు 200 ఎకరాల భూమిని ఆ టూరిజానికి కేటాయించి, హైదరాబాద్ దగ్గరలో ఉంది కాబట్టి ఇంకా బ్రహ్మాండంగా చేయాలని ప్రణాళికలు తయారు చేయడం జరుగుతోంది.

ములుగు జిల్లాలో కూడా అనేక రకాలుగా అభివృద్ధి చేయడం జరిగింది. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో కూడా ఇదివరకే కొన్ని ప్రణాళికలు తయారుచేశాం. ఆ భద్రాచలంతోపాటుగా అనేక ప్రాంతాలను కూడా అక్కడ అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఇవేగాకుండా డిచ్‌పల్లి రామాలయం, మన్యంకొండ దేవస్థానం, రాజరాజేశ్వరి దేవస్థానం, రామలింగేశ్వర దేవస్థానం, బల్కంపేట్, ఆమన్‌గల్ మండలంలోని మైసిగండి ఇలా అన్ని ప్రాంతాల్లోని ఆలయాలు అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నాం. అంతకుముందు సముద్రంలోనే బోటింగ్ ఉంటుందని, సముద్రం ఉంటేనే పడవలు ఉంటాయనే అపోహ ఉండేది. చేపల విషయంలో కూడా సముద్రంలోనే చేపలు

దొరుకుతాయి, ఇక్కడ ఉండమనే ఆలోచన ఉండేది. ఎప్పుడైతే ఇక్కడ చెరువుల పునరుద్ధరణ జరిగిందో చేపల వృత్తి పెరిగింది, ఎప్పుడైతే నీళ్లొచ్చాయో అక్కడ పడవలు, బోటింగ్ అనేది ఏర్పాటు చేసుకునే విధంగా అభివృద్ధి చేసుకున్నాం. దాదాపు 176 బోటింగ్‌లను మనం కొత్తగా ఏర్పాటు చేసుకొని, అన్ని ప్రాంతాలలో అంచెలంచెలుగా ఈ బోటింగ్ సౌకర్యం కల్పించి, ఆ ప్రాంతంలో టూరిజం ఏర్పాటు చేసి అందరు సంతోషంగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తున్నాం. ఈ విధంగా ఖమ్మం జిల్లా వైరాలలో కూడా ఏర్పాటు చేశాం. అలాగే కోయిల్‌సాగర్ రిజర్వాయర్, శ్రీరంగాపూర్ రిజర్వాయర్ వంటి కొన్ని ప్రాంతాలలో ఇంకా చేసేది ఉంది. ప్రైమరీగా కొన్ని చేశాం. పర్వతాలగండి, జగిత్యాలలోని కోటిలింగాల ప్రాజెక్టు, కరీంనగర్, భద్రాద్రి-కొత్తగూడెం, మహబూబ్‌నగర్, హనుమకొండ, కరీంనగర్, పెద్దచెరువు, సిరిసిల్ల, ఆసిఫాబాద్, సిద్ధిపేట్‌లోని కోమటి చెరువు, రంగనాయక్ సాగర్ ఇలా అనేక ప్రాంతాలలో బడ్జెట్ హోటళ్లు కట్టించడం జరిగింది. తమరు కూడా కోరడం జరిగింది. తమరి ప్రాంతంలో కూడా బోటింగ్, హరిత హోటల్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. బోటింగ్స్‌తోపాటు హరిత హోటళ్లు ఖచ్చితంగా వచ్చే సంవత్సరంలోగా పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఈరోజు తెలంగాణ ప్రాంతంలోని నిర్మల్ పట్టణంలో గౌరవ మంత్రిగారు అడిగితే మొన్ననే శాంక్షన్ చేయడం జరిగింది. అలాగే ఖమ్మం పట్టణంలో కూడా శాంక్షన్ చేశాం. ఎక్కడో దూర ప్రాంతాలకు వెళ్లి సమయాన్ని వృథా చేసుకోవడం కంటే టూరిజం అభివృద్ధి కావడానికి అవకాశాలు ఉన్న చోట అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నాం. మన దగ్గర ఇతర ప్రాంతాలకన్నా అద్భుతమైన టూరిజం డెస్టినేషన్స్ ఉన్నాయని మనం తయారు చేసుకుంటున్నాం.

ఇవేకాకుండా వారసత్వ కట్టడాలు కూడా అనేకంగా ఉన్నాయి. వాటిని కూడా మనం పునరుద్ధరణ చేసుకుంటున్నాం. పాలకుర్తిలోని బమ్మెరపోతన సమాధి ఉన్న దగ్గర కూడా అభివృద్ధి చేస్తున్నాం. కిలా షాపూర్‌లో కూడా సర్దార్ సర్వాయిపాపన్నకు సంబంధించి దాదాపు 33 కోటలను చేయించి, గోల్కొండను కోటగా చేసినట్లే, మహారాజు చరిత్ర యొక్క కట్టడాలను, ఆ ప్రాంతాలను కూడా పురావస్తు శాఖకు ఇచ్చి అవన్నీ కూడా భద్రపరచడం జరుగుతోంది. అదేవిధంగా ఖమ్మంలోని నేలకొండపల్లిలో కూడా అభివృద్ధి జరుగుతోంది. బౌద్ధక్షేత్రమైన చాడ గ్రామంలో కూడా తవ్వకాలు చేపడుతున్నాము. ఇవేగాకుండా మైనారిటీ వెల్ఫేర్ శాఖ నిధులతో మక్కామసీదు, చార్మినార్ లాంటి కట్టడాలను రూ.848 లక్షలతో అభివృద్ధి చేయడం జరుగుతోంది. చరిత్ర ఉన్న ఏ ప్రాంతాన్ని కూడా వదిలిపెట్టకుండా వరంగల్‌కోట నుంచి మొదలుపెడితే మహబూబ్‌నగర్ జిల్లాలోని కిల్లా ఘన్‌పూర్‌లో ఉన్న కట్టడం వరకు అన్నీ కూడా భద్రపరచడం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారి అనుమతితో మా దృష్టికి వచ్చిన అన్ని ప్రాంతాల కట్టడాలను అభివృద్ధి చేయడం జరుగుతోంది. తెలంగాణ ప్రాంతమనేది గొప్ప చరిత్ర ఉన్న ప్రాంతం. కొన్ని దేశాల్లో ఏముండదు, చిన్న కట్టడాన్ని చూపెట్టుకొని అదేదో పెద్ద చరిత్రగా భావిస్తారు. కాని ఇక్కడ ప్రతి గ్రామంలో ఎక్కడ తవ్వినా అక్కడ బుద్ధుని ప్రతిమలు దొరికేది మనం చూస్తున్నాం. ఎక్కడా తవ్వినా ఏదో శిలాఫలకం వస్తుంది, ఒక చరిత్ర అనేది ఇవ్వాళ కనిపిస్తోంది. ఇంత గొప్ప చరిత్ర ఉన్న ప్రాంతాన్ని కనుమరుగు చేయాలనే ప్రయత్నం చేశారు, కాని ఈరోజు అలాంటి వారే కనుమరుగై పోయారు. ఎప్పటికైనా నిజం నిజమే గనుక ఖచ్చితంగా ఈ ప్రాంతం యొక్క విశిష్టతను కాపాడుకుంటూ పోతాం.

భాషా సాంస్కృతిక శాఖ ద్వారా ఈరోజు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన 583 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా మొన్ననే జీతభత్యాలు కూడా పెంచి భవిష్యత్తులో ఇంకా వాళ్లకు కొన్ని అవకాశాలు ఇచ్చి, వారి ద్వారా ఈ ప్రాంతం యొక్క చరిత్రను, సాంప్రదాయాలను వాళ్ల పాటల రూపేణ దేశానికి, ప్రపంచానికి తెలిసే విధంగా ఎవరూ చేయని సాహసం గౌరవ ముఖ్యమంత్రి గారు చేయడం జరిగింది. అలాగే వృద్ధ కళాకారులకు కూడా ఈసారి బడ్జెట్‌లో రూ.11కోట్లను ప్రతిపాదించి ప్రతి ఒక్కరికి

రూ.3,016/-ల చొప్పున పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. సాహిత్య అకాడమి, సంగీత నాట్య అకాడమీలతోపాటు ఆ శాఖల సంస్కృతి సారధిని కూడా బలోపేతం చేసుకుంటూ రవీంద్రభారతి వేదికతోపాటు అనేక వేదికలలో ఎన్నో కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. వరంగల్‌లోని కాళోజి కళాక్షేత్రంతోపాటు అనేక జిల్లాల్లో కళాభారతులను నిర్మించుకుంటూ ప్రభుత్వం ఇవ్వాళ ముందుకుపోవడం జరుగుతోంది.

మన ప్రాచీన కళలు అనేవి అద్భుతమైన కళలు. సింధుయాగం, కాకతీయుల కాలం నాటి పేరిణి నృత్యం నుంచి మొదలుపెడితే ఒక్కొక్క జిల్లాలోని ఒక్కొక్క ప్రాంతంలో ఒకటి ఉంటుంది. కొమ్మకోయ, గుస్సాడి, ఉగ్గుడోలు, కోలాటం, శారదగాండ్రు, బైండ్లు, కోయబొమ్మలు, హరికథ, బుర్రకథ ఇలాంటి కళలను చీపుగా, సినిమాలల్లో ఒక జోకులాగ ఉపయోగపడేటట్లు ప్రయత్నం చేశారు తప్ప ఇంతగొప్ప చరిత్ర ఉంటుందని ఎవరూ ప్రయత్నం చేయలేదు అధ్యక్షా. కాని ముఖ్యమంత్రి గారు కూడా ఒక సాహితీవేత్త కాబట్టి అన్ని రంగాల్లో పరిజ్ఞానం ఉన్న వ్యక్తి గనుక ఈ యొక్క సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకుంటూ, దాశరథి కాళోజి, సురవరం ప్రతాపరెడ్డి, సర్దార్ సర్వాయిపాపన్న, కొమురంభీమ్, డా. సి.నారాయణరెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది వైతాళికుల యొక్క జయంతులు, వాళ్ల పేరు మీద అవార్డులు ప్రకటించుకుంటూ మనం ముందుకు పోవడం జరుగుతోంది.

10.10 రా. యువజన సర్వీసుల శాఖ ద్వారా యువజనులను ప్రోత్సహించడానికి వివేకానంద జన్మదినం సందర్భంగా అనేక రకాలుగా యువతకు స్ఫూర్తిని ఇచ్చేటట్లు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వారికి శిక్షణ ఇస్తూ, శిక్షణ నైపుణ్యాన్ని ఏర్పాటు చేస్తూ, శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కలిగేటట్లు చేస్తున్నాము. ఈ రోజు సెట్విన్ లాంటి సంస్థలను జిల్లాలకు కూడా విస్తరించుకుంటూ మా ప్రిన్సిపల్ సెక్రటరీ గారు, అధికారులు నిధులు తక్కువగా ఉన్నా.. ఉన్న వనరులతో ఎక్కువ పని చేయాలన్న ఆలోచనతో నిరుద్యోగ యువకులకు, జాబ్ మేళాలు ఏర్పాటు చేసి అనేక కంపెనీలతో మాట్లాడి, ఇప్పటివరకు 16 జాబ్ మేళాలు ఏర్పాటు చేశాము. ఆ జాబ్ మేళాలలో 66,407 మంది పాల్గొంటే, 21,494 మంది నిరుద్యోగులకు, మా ఎండీ, సెక్రటరీ గారి కృషితో ఉద్యోగ అవకాశాలు ఇచ్చేటట్లు చేయడం జరిగింది. జాబ్ మేళాలే కాకండా, సెట్విన్ లాంటి సంస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎల్‌బి నగర్ శాసనసభ్యులు సుధీర్‌రెడ్డిగారు వాళ్ల నియోజకవర్గంలో జాబ్ మేళా పెడతామని ప్రకటిస్తే ఈ రోజు వరకు 13,700 మంది అందులో నమోదు చేసుకోవడం జరిగింది. 109 కంపెనీలు 12వ తారీఖున జాబ్ మేళాలో పాల్గొంటున్నారు. ఖచ్చితంగా 10 వేల మందికి తక్కువ కాకుండా అదే రోజు వారికి నియామక పత్రాలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తాము. ఈ శాఖ ద్వారా మా అధికారులు నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వడం, ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం, ఎంప్లాయిమెంట్ కలిగించడం అనేది మినిమమ్ 16 వేల జీతం నుంచి 80 వేల జీతం వరకు కూడా మా అధికారుల కృషితో ఉద్యోగాలు ఇప్పించడం జరిగింది.

తెలంగాణ వచ్చిన తర్వాత ఇక్కడ ఉన్న కంపెనీలలో ఎక్కువ శాతం తెలంగాణ వాళ్లకే ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పి వారితో మాట్లాడి, తెలంగాణలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఐటీ శాఖ మంత్రిగారు, ఇండస్ట్రియల్ శాఖ మంత్రిగారి కృషితో అనేక కంపెనీలు హైదరాబాద్‌కు వస్తున్నాయి. వాటిలో ఇక్కడి వాళ్లకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని చెప్పి మాట్లాడి జాబ్ మేళాలు ఏర్పాటు చేసి వేలాది మందికి ఉద్యోగాలు కేటాయిస్తున్నాము. ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా అటెండ్ అయిన వారిని ఫాలో అప్ చేస్తూ వాళ్లకు నెక్స్ట్ టర్న్‌లో ఉద్యోగాలు వచ్చేటట్లు చేస్తున్నాము.

ఈ రోజు తెలంగాణలో మరో ముఖ్యమైన అంశం క్రీడలు. గతంలో క్రీడా మైదానాలు నామమాత్రంగా ఉండేని, క్రీడాకారులకు ప్రోత్సాహం లేకుండా ఉండే. ఆటలాడితే ఏమొస్తది ఉద్యోగమొస్తదా, ఆటలాడితే తిండి పెడతదా, చదువుకో అని చెప్పి పిల్లలను చదువుకోమని చెప్పేవారు. చదువుకుంటే ఉద్యోగం వస్తది, ఆటలాడితే కూడా ఉద్యోగం

వస్తుంది, ఆటలాడితే గుర్తింపు వస్తుంది. ఆటలాడితే ఇంటర్నేషనల్ లెవెల్లో మనకు అవార్డులు వస్తాయి, అనేక రకాలుగా మనం బాగుపడతామనే ఆలోచనస్తే తల్లిదండ్రులు కూడా క్రీడలను ప్రోత్సహిస్తారు. నామమాత్రమైన గ్రౌండ్లు, అక్కడో ఇక్కడో వచ్చినా ప్రోత్సాహం లేదు. ఈ రోజు అనేక చిన్న చిన్న దేశాలు కామన్ వెల్త్ గేమ్స్ అయినా, ఒలంపిక్ గేమ్స్ అయినా అనేక బంగారు పథకాలు, కాంస్య పథకాలు వస్తున్నాయి. కానీ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద జనాభా కలిగిన దేశం, రేపో మాపో ప్రపంచంలోనే నెం.1 దేశం అవుతుంది జనాభాలో. ఇంతపెద్ద భారతదేశంలో, ఇంత జనాభా కలిగిన దేశంలో ఎక్కడ గేమ్స్ అయినా మనకు ఒక్కటి వస్తే ఎంతో సంబరపడిపోతాము. అది గ్రహించిన గౌరవ ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా ఈ క్రీడలను ప్రోత్సహించాలంటే క్రీడా మైదానాలు మనం ఏర్పాటు చేయాలి, క్రీడాకారులను ప్రోత్సహించాలి, కోచ్లను ప్రోత్సహించాలనే ఆలోచనతో కొత్తగా ఏర్పడిన రాష్ట్రం గనుక ఎక్కువ దృష్టిసంక్షేమ పథకాల వైపు, నీళ్లవైపు , ఆరోగ్యం వైపు.

గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారు వచ్చిన తర్వాత అనేక మార్పులు తీసుకువచ్చి, ఎక్కువ నిధులు ఆరోగ్యం, చదువుపై పెట్టడం జరిగింది. భవిష్యత్తులో క్రీడలకు స్థానం ఇవ్వాలనే ఆలోచనతో ఇప్పుడిప్పుడే క్రీడల గురించి ముఖ్యమంత్రిగారి ఆలోచనతో వాటిపై దృష్టి పెట్టడం జరిగింది. దృష్టి పెట్టిన కొద్ది రోజులలోనే మొన్న కామన్వెల్త్గేమ్స్లో దేశంలోనే రెండవ స్థానాన్ని మనం గెలుచుకొని దేశం మొత్తం కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం తెలంగాణ వైపు ఆకర్షించే స్థాయికి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనతో తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక స్టేడియం ఇవ్వాలనే ఆలోచనతో ప్రతి నియోజకవర్గానికి స్టేడియం ఇచ్చి దాదాపు 46 స్టేడియాలను పూర్తి చేసి, మిగతా స్టేడియాలు కూడా అంచెలంచెలుగా ప్రారంభిస్తున్నాము. స్టేడియాలు కంప్లీట్ చేయడమే కాకుండా గ్రామీణ క్రీడాకారులను ఎట్లా ప్రోత్సహించాలి, గ్రామీణ క్రీడాకారులు పైకి రావాలంటే ఏం చేయాలనే ఆలోచనతో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. మొట్టమొదటగా వారి నియోజకవర్గంలో చూద్దామని ప్రయోగాత్మకంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఉంటే క్రీడా ప్రాంగణాలకు ఇచ్చి ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. మీ అనుమతితో, మీ ఆదేశాల ప్రకారం చేశాము, చాలా బాగుంది అంటే, రాష్ట్రం మొత్తం కూడా అన్ని గ్రామాలలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని క్రీడా మైదానాల గురించి గౌరవముఖ్యమంత్రిగారు అధికారులను ఆదేశిస్తే దాదాపు 19,472 గ్రామాలలో క్రీడా మైదానాల గురించి స్థలం మంజూరు చేయడం జరిగింది. ఈ రోజుకు 12,542 గ్రామాలలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేశాము. ఇది మామూలు విషయం కాదు. ప్రపంచంలో, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని గ్రామాలలో క్రీడా మైదానాలు ఎక్కడా కూడా లేవు. క్రీడా మైదానాలు ఏర్పాటు చేశాము, వీళ్లందరికీ ఒక కిట్ ఇవ్వాలని కిట్ ఇచ్చి, వాలీబాల్, ఫుట్బాల్, బ్యాడ్మింటన్ వాళ్లకు టీ-షర్ట్తోపాటుగా కిట్లు ఇవ్వాలని చెప్పి ముఖ్యమంత్రిగారు అధికారులను ఆదేశించడం జరిగింది. దానికి కూడా మేము కసరత్తు చేస్తున్నాము. త్వరలోనే క్రీడా మైదానాలకు సామాగ్రితోపాటుగా టీ-షర్టులు అన్నీ ఇచ్చి, క్రీడా మైదానాలను అభివృద్ధి చేసి అక్కడ ఉండే చాలా మంది పీఈటీలు రిటైర్ అయినా కూడా పని చేస్తున్నారు. వాళ్ల సహకారం తీసుకుని, యూత్సహకారం తీసుకొని, యువజన సర్వీసుల సహకారం తీసుకొని ప్రతి గ్రామంలో ఉత్సాహవంతులైన క్రీడాకారులను ప్రోత్సహించి దేశానికే పేరు తెచ్చే ఆలోచనతో ముందుకు పోతున్నాము, ఖచ్చితంగా అది సక్సెస్ అవుతుంది. చాలామంది క్రీడాకారులకు ప్రోత్సాహకాలు పెంచాము, ఉద్యోగ అవకాశాలలో 2% రిజర్వేషన్ ఇచ్చాము, 0.5% ఎడ్యుకేషన్లో అవకాశాలు కల్పించి, క్రీడలు ఆడిన వాళ్లకు నగదు ప్రోత్సాహం కూడా పెంచాము. వాళ్లందరికీ గతంలో ఒలింపిక్స్ విజేతలకు రూ.20 లక్షలు ఉంటే రూ.2 కోట్లు చేశాము, రజత పథకానికి రూ.16

లక్షలు ఉంటే కోటి రూపాయలు చేశాము. కాంస్య పథకానికి రూ.10 లక్షల ఉంటే యాభై లక్షల రూపాయల పారితోషికం ఏర్పాటు చేశాము. తెలంగాణ ఏర్పడిన తర్వాత రూ.25.35 కోట్లు క్రీడాకారులకు ప్రోత్సాహకాలుగా మంజూరు చేయడం జరిగింది. వాళ్లందరికీ అంతర్జాతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వాళ్లకి మనం ప్రోత్సాహం ఇచ్చినందుకు ఈ రోజు అంతర్జాతీయ స్థాయిలో 36 పథకాలు, జాతీయ స్థాయిలో 453 పథకాలు మనం సాధించడం జరిగింది.

కరీంనగర్, ఆదిలాబాద్, హైదరాబాద్‌లో ఉన్న స్పోర్ట్స్ స్కూళ్లలో క్రీడాకారులకు ఫుడ్, స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్ అవన్నీ ఏర్పాటు చేసినందుకు చాలా మంది పిల్లలు ఈ రోజు క్రీడల పట్ల అవగాహన పెరిగి, మక్కువ పెరిగి ప్రోత్సాహాన్ని చూసి అనేక మంది మాకు క్రీడా పాఠశాలలో అడ్మిషన్ కావాలని వందల సంఖ్యలో అడుగుతున్నారు అంటే తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఏ అంశంలో నైపుణ్యం ఉంటే వాళ్లకు అది చేయించాలి, క్రీడలు ప్రోత్సహిస్తే కూడా ఆ పిల్లలు బాగుపడతారు, మనకు కూడా లాభం ఉంటుంది, పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని ఆలోచనతో ప్రోత్సహించడం జరుగుతుంది.

MR.SPEAKER :- Please Conclude.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :- ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆమె రాగానే పిలిచి ప్రోత్సహించి రూ.2 కోట్ల నగదుతోపాటుగా హైదరాబాద్‌లో దాదాపు రూ.15 కోట్లు విలువైన భూమిని ఇస్తూ ఆమెకు DSP ఉద్యోగాన్ని ఇవ్వాలని ఆదేశించడం జరిగింది, అది ప్రాసెస్‌లో ఉంది. త్వరలోనే ఆమెకు ఆ ఉద్యోగం ఇవ్వడం జరుగుతుంది. ఆమెతో పాటుగా ఇషా సింగ్ కూడా షూటింగ్‌లో ప్రఖ్యాతి గాంచింది, మొన్న ఇద్దరు క్రికెటర్లు మంచి నైపుణ్యంతో పేరు తేవడం జరిగింది. తెలంగాణకు ఖ్యాతి తెచ్చిన వాళ్లు ఎవరైనా సరే వాళ్లను ఆదరించి, ప్రోత్సహించి, ఒక Inspiration వచ్చేలా చేయాలనే ఆలోచన ఉంది. అందుకే అనేక మంది క్రీడాకారులు హైదరాబాద్ నుంచి గతంలో చాలా మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో వచ్చినా మళ్లీ అంత పెద్ద ఎత్తున రాలేదు. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ విధానాల వలన, ప్రోత్సాహం వలన ముందుకు పోవడం జరుగుతుంది. ఖచ్చితంగా భవిష్యత్తులో మంచి క్రీడా పాలసీ ఉండాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. క్రీడా పాలసీలో గౌరవ కెటిఆర్‌గారు, సబితా ఇంద్రారెడ్డిగారు, ఎర్రబెల్లి దయాకర్ రావు గార్లతో మా అధ్యక్షతన ఒక మంత్రుల సబ్ కమిటీని వేయడం జరిగింది. దాంట్లో అర్జున అవార్డీలు, ఒలింపిక్ అవార్డీల, క్రీడాకారుల సలహాలు తీసుకొని రూపొందిస్తున్నాము. కోచ్‌లను కూడా భవిష్యత్తులో రిక్రూట్‌మెంట్ చేసుకోవాలనే ఆలోచన ఉంది. ఉన్న కోచ్‌లకు కూడా ప్రోత్సాహం ఇచ్చి, పూర్తి భద్రత ఇచ్చి, జీత భత్యాలు ఇవ్వాలని, ఎక్కడ అవార్డులు వచ్చినా క్రీడా కారులతోపాటు కోచ్‌లను కూడా పోత్సహించాలనే ఆలోచన ఉంది. గొప్ప క్రీడా పాలసీని కూడా రూపొందించాలని చెప్పి ఆలోచిస్తున్నాము, అదిచివరి దశలో ఉంది.

10.20 రా. దాని పట్ల మా ప్రిన్సిపల్ సెక్రటరీ గారు మరియు మా అధికారులందరూ క్రీడా పాలసీ కావచ్చు, టూరిజం పాలసీ కావచ్చు గొప్ప పాలసీలు ఉంటేనే ఈ రెండు తెలంగాణ రాష్ట్రానికి పేరు తెస్తాయని ఆలోచనతో ముందుకు పోతున్నారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీధర్ బాబుగారు గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా గురించి అడిగారు, అది ఆల్‌రెడీ పెంచాము, కచ్చితంగా భవిష్యత్తులో కూడా ఇంకా పెంచుతాము, గతంలో నామమాత్రంగా ఉండే వాటిని రూ.5లక్షలకు చేయడం జరిగింది. అదే విధంగా బెల్టు షాపుల గురించి కూడా వారు మాట్లాడడం జరిగింది. ప్రతి కిరాణ షాపును బెల్టు షాపు అనడం తప్పు, బెల్టు షాపులు ఎక్కడైతే ఉన్నాయో వాటిపైన నిఘా పెట్టి దాదాపు 17,926 కేసులు పెట్టి సుమారు 18,072 మందిని అరెస్ట్ చేశాము, 1,66,452 లీటర్ల అక్రమ మద్యాన్ని, 78,962 బీర్లను, 759 వాహనాలను పట్టుకున్నాము. అక్రమ మద్యం ఎక్కడైనా ఉందని మా దృష్టికి తీసుకొస్తే కచ్చితంగా మేము వాళ్ల మీద యాక్షన్ తీసుకుంటాము. గతంలో అక్రమ మద్యం తయారు

చేసుకొని అమ్ముకుని వారే ఆదాయం పొందేవారు, అవన్నీ అరికట్టి లీకేజ్‌ను అరెస్ట్ చేసినందుకు మన రాష్ట్రానికి ఆదాయం పెరిగింది తప్ప వేరేదేమీ లేదు, ఎక్కువగా ఇచ్చింది ఏమీ లేదు పక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే చాలా తక్కువ షాపులు ఇక్కడ ఉన్నాయి, అది ఒక అపోహ మాత్రమే, అక్రమ మద్యానికి సంబంధించిన సమాచారాన్ని గౌరవసభ్యులు మా దృష్టికి తీసుకువస్తే కచ్చితంగా 24 గంటల్లో వాళ్ల మీద యాక్షన్ తీసుకుంటాము.

గౌరవసభ్యులు రఘునందన్‌గారు మాట్లాడుతూ గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారి సూచన మేరకు ఆల్‌రెడీ మేము చాలా ప్రపోజల్స్ తయారు చేశాము. కాళేశ్వరం సర్క్యూట్ కింద రూ.750 కోట్లు ప్రతిపాదనలు ఉన్నాయి, మల్లన్నసాగర్ నుంచి మొదలుకొని అన్నీ తొందర్లోనే పూర్తి అవుతాయి. గౌరవ సభ్యులు మెతుకు ఆనంద్‌గారు అనంతగిరి టూరిజం గురించి అడిగారు. ఆల్‌రెడీ అక్కడ హోటల్ నిర్మించి, దానిని పునరుద్ధరణ చేశాము, భవిష్యత్తులో దానిని టెంపుల్ టూరిజంగా, హెల్త్ టూరిజంగా, వెల్‌నెస్ సెంటర్‌ను అక్కడ ఏర్పాటు చేయాలని ప్రపోజల్ ఉంది. బ్రహ్మాండమైన వెల్‌నెస్ సెంటర్‌ను అక్కడ ఏర్పాటు చేస్తాము. స్టేడియం గురించి కూడా ఆనంద్‌గారు అడిగారు. నియోజకవర్గానికి ఒక స్టేడియం అన్నాము గనుక, వికారాబాద్‌కు స్టేడియం ఇచ్చాం, వాటికి తొందర్లోనే టెండర్ పిలిచి ఆచరణలోకి తీసుకొస్తాము.

సభ్యులు రఘునందన్‌గారు ప్రతి కిరాణ షాపు బెల్టు షాపు అయింది అన్నారు, అది చాలా అవాస్తవం, ప్రతి షాపు ఎట్లా అవుతుంది? అవి ఉట్టి మాటలు. ఎక్కడైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి గ్యారంటీగా వాటిమీద యాక్షన్ తీసుకుంటాము. గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నలకు చాలా వరకు సమాధానాలు చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు జగ్గారెడ్డిగారు సంగారెడ్డి చెరువు గురించి అడిగారు, కచ్చితంగా మేము అధికారులను పంపిస్తాము, అది పెద్ద ప్రాజెక్టు గనుక గౌరవ ముఖ్యమంత్రిగారి అనుమతి తీసుకునే ప్రయత్నం చేస్తామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకొని డిమాండ్స్‌ను ఆమోదించాల్సిందిగా తమరి ద్వారా సభ్యులను కోరుకుంటున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు(అచ్చంపేట) :- ధన్యవాదాలు అధ్యక్షా, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గారు అద్భుతంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఎన్నో దశాబ్దాల నుండి ముఖ్యంగా హెచ్‌సీఏ విషయం నేను ప్రస్తావిస్తున్నాను. హెచ్‌సీఏ సమయం ముగిసినప్పటికీ అదే అసోసియేషన్ కొనసాగుతున్నది. దానికున్న బైలాస్, ఇతర కారణాలను సాకుగా చూపుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించకుండా హెచ్‌సీఏ అంటేనే కేవలం హైదరాబాద్ మాత్రమే అన్నట్లుగా వ్యవహారశైలి కొనసాగుతున్నది. ప్రధానంగా ఉప్పల్ స్టేడియం మొత్తం మన ప్రభుత్వం ఇచ్చిన స్థలం, ఆ స్టేడియంలో ఇంటర్నేషనల్ టోర్నమెంట్స్, మ్యాచులు నిర్వహిస్తుంటారు కానీ మంత్రులు, ఎమ్మెల్యేల పిల్లలను ప్రోత్సహించుకోవడానికి కనీసం పాసులు కూడా ఇవ్వడంలేదు. పాసుల విషయం కాదు నేను ప్రస్తావిస్తున్నది, హెచ్‌సీఏ బాధ్యతగా ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో స్టేడియాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నది. ప్రతి జిల్లాలో అసోసియేషన్ ఏర్పాటు చేయవలసిన అవసరం కూడా ఎంతైనా ఉన్నది. కొంతమంది చేతుల్లోనే క్లబ్స్ ఉన్న కారణంగా వారే రాజ్యమేలుతున్నారు, ఇది ఎట్టి పరిస్థితుల్లో క్రీడాకారులకు మంచిది కాదు. నాలుగు సంవత్సరాలలో లీజ్ పీరియడ్ ముగుస్తున్నది, దయచేసి ప్రభుత్వానికి, క్రీడా శాఖామంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే ఆ స్థలాన్ని ప్రభుత్వం తీసుకుంటేనే నిజమైన క్రీడా స్ఫూర్తిని, క్రీడాకారులను ప్రోత్సహించడానికి అవకాశం ఉంటుంది. హెచ్‌సీఏ క్రికెట్‌ను మాత్రమే అటానమస్ బోర్డు అని ప్రకటించిన విషయం మనందరికీ తెలుసు, అదొక కారణం చూయించి ఎవరినీ కలుగజేసుకోనివ్వకుండా, జస్టిస్ లోధా కమిటీ ఇచ్చిన సిపార్సును కూడా తుంగలో తొక్కుతూ ఈ రోజు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోబాటు అవినీతి కూడా పెరిగిపోతుంది. టాలెంట్, రూరల్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన క్రీడాకారులకు అవకాశాలు దక్కకుండా పోతున్నాయి.

మొత్తంగా హెచ్‌సీఏ ప్రమోట్ చేస్తున్న రంజీ ప్లేయర్స్ ఎవరైతే ఉన్నారో ఆడిన ఎనిమిది రంజీ మ్యాచ్‌లల్లో హెచ్‌సీఏ తరపున ఆడిన పిల్లలు ఓడిపోయారు, కారణం వాళ్లలో టాలెంట్ లేకపోవడం కాదు, ఒక్క మ్యాచ్‌లో ఎంతో మందిని మారుస్తున్నందున ఇబ్బందులు జరుగుతున్నాయి. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తేనే నిజమైన టాలెంట్, ఎఫీషియన్సీ బయటకు రావడానికి అవకాశం ఉంటుంది. తద్వారా భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం ఉంటుంది. ఒక గొప్ప పద్ధతిలో క్రికెటర్స్‌ను ప్రమోట్ చేయాలని ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని సొసైటీ యాక్ట్‌ను పరిగణనలోకి తీసుకొని ఎలక్షన్ జరగకుండా కోర్టుకు వెళ్లి ఆపుతున్నారు కాబట్టి ప్రభుత్వం కలుగజేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎలక్షన్ నిర్వహించినట్లైతేనే క్రికెటర్లను మనం ఎంకరేజ్ చేసిన వాళ్లం అవుతాము. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి ఆ దిశగా క్రీడాశాఖ మంత్రిగారు దృష్టి కేంద్రీకరించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ రోజు గెజిట్ విడుదలైంది. ముప్పైమూడు జిల్లాలకు ముప్పైమూడు అసోసియేషన్స్ రానట్లైతే క్లబ్స్ ఎవరి చేతిలో అయితే ఉన్నాయో వాళ్లకే ఓటు హక్కు ఉంటుంది, దాని వల్ల నష్టం జరుగుతుంది.

ఇంకొక ముఖ్యమైన విషయం గురించి ఎంత applause వస్తుందో రేపే గమనిస్తారు. గ్రామీణ క్రీడాకారులు చాలా ఆశతో ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని ఈ రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారు. క్రికెట్ క్రేజీ గేమ్ కాబట్టి ఈ క్రికెట్‌పైన ఆధారపడ్డటువంటి క్రీడాకారులు నిరుత్సాహానికి గురవకుండా అసోసియేషన్ల ఏర్పాటు, అసోసియేషన్ ఎన్నికలు జరగాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉన్నది. ప్రభుత్వం కలుగజేసుకోనంతవరకు ఈ రోజు వాళ్లకు ఉన్నటువంటి ఆలోచన అంతా క్రికెట్ ఒక అటానమస్ బోర్డు కాబట్టి ఎవరూ కలుగజేసుకోరు అనే బ్యాడ్ ఇంప్రెషన్ ఇవ్వడం తప్పు. కాబట్టి ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

10.30 రా. **శ్రీ హనుమంత్ షిండే (జుక్కల్)** :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు టూరిజం డెవలప్‌మెంటు గురించి చెబుతుంటే చాలా సంతోషమేసింది. నా నియోజకవర్గంలో టూరిజంకు అనువుగా ఉన్నటువంటి ఒక దేవాలయం పిట్లం మండలం చిన్న కొడంగల్‌లోని రామలింగేశ్వరస్వామి శివాలయం, అదే విధంగా జుక్కల్ మండలంలో కౌలాస్‌కోట, అదే విధంగా నిజాంసాగర్ మండలంలో నిజాంసాగర్ ప్రాజెక్టు ఉన్నది. కాబట్టి ఈ మూడు ప్రదేశాలను టూరిజం కింద అభివృద్ధి చేయడానికి పరిశీలించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ اکسائز منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ خاص طور سے شہر حیدرآباد ہو یا ریاست تلنگانہ کے دیگر اضلاع ہوں، آج گانجہ کی فروخت عام طور پر ہونے لگی ہے جس کی وجہ سے نوجوان نسل بگڑ رہی ہے۔ آج جو حالات پیش آ رہے ہیں، جیسے دن دہاڑے قتل کے واقعات ہو رہے ہیں، وہ گانجہ کی وجہ سے ہو رہے ہیں۔ دوسری بات یہ ہے کہ کئی وائن شاپس اور بارس ہیں جو مساجد، منادر اور اسکولس وغیرہ کے سامنے کھولے گئے ہیں۔ ان کو وہاں سے خالی کروا کر کسی دوسری جگہ الاٹ کرنے کی ضرورت ہے۔

صاحب! میں سیاحت کے تعلق سے یہ کہنا چاہتا ہوں کہ آج سے سال ڈیڑھ سال پہلے ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے جی ایچ ایم سی اور آغا خاں ٹرسٹ کے عہدیداروں کے ساتھ سات گنبد اور قلعہ گولکنڈہ کا دورہ کیا تھا۔ شہر حیدرآباد کے سیاحتی مراکز پر جو سیاح آتے ہیں وہ خصوصاً ہفتہ اور اتوار کو قلعہ گولکنڈہ وغیرہ کو دیکھنے بڑی تعداد میں آتے ہیں۔ ان سیاحوں کو ان مقامات پر کسی قسم کی کوئی سہولت نہیں ہے۔ سات گنبد کے سامنے سرکاری زمین ہے۔ اس زمین کو ترقی دیتے ہوئے وہاں پر سیاحوں کو سہولیات فراہم کرنے کی ضرورت ہے۔

صاحب! میں اسپورٹس کے تعلق سے یہ بتانا چاہتا ہوں کہ چاہے وہ ریاست تلنگانہ کے اضلاع ہوں یا شہر حیدرآباد ہو، ماضی میں سرکاری اسکولس اور کالجس میں اسپورٹس اتھارٹی کی جانب سے sports material دیا جاتا تھا جو کئی سالوں سے نہیں دیا جا رہا ہے۔ جی ایچ ایم سی کے علاقہ میں بڑے بڑے اسپورٹس گراؤنڈس اور کامپلکسس ہیں لیکن وہاں پر بھی اسپورٹس میٹریل موجود نہیں ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, గౌరవ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గారు కొన్ని అంశాలకు సంబంధించి సమాధానం చెప్పారు కానీ ఎక్సైజ్‌కు సంబంధించి బెల్ట్ షాపులను కంట్రోల్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న

మహిళలు అడుగుతున్నారు. దయచేసి వాటిని కంట్రోల్ చేసే వ్యవస్థను చేపట్టాల్సిందిగా కోరుతున్నాను. ఈ శాఖ పేరే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్. ప్రొహిబిషన్ చేస్తూనే కంట్రోల్ చేయలేరు కాబట్టి కంట్రోల్డ్‌గా నడపాలనేది అందరి ఉద్దేశమైనందున దానిని కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. అట్లాగే హైదరాబాదు నగరంలో కూడా ఆక్షన్ ద్వారా జరిగే షాపులు కాకుండా టానిక్ లాంటి షాపులు అంటే హైదరాబాదు నగరంలో పెద్ద, పెద్ద షాపులు ఆక్షన్‌కు సంబంధం లేకుండా దొడ్డిదారిలో ప్రత్యేకంగా అప్లికేషన్‌లను తీసుకొని కావలసిన వాళ్లకు ఆ పర్మిషన్‌లనిచ్చి వాటిని అడ్డగోలుగా ప్రోత్సహిస్తున్న పరిస్థితుల వలన కూడా మద్యం విచ్చలవిడిగా పారుతున్నది. దీనికి సంబంధించి కూడా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అట్లాగే ఇందాక మిత్రులు బాలరాజు గారు చెప్పినట్లుగా హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ మనకు తలవానికైనప్పటికీ ఈ మధ్య కాలంలో జరిగిన సంఘటనలు కొంచెం బాధ కలిగిస్తున్నాయి. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో కొత్త జిల్లాలు చాలా ఏర్పడ్డాయి కాబట్టి అన్ని జిల్లాలకు టీమ్స్, కమిటీలు ఏర్పడాలి, స్టేడియమ్స్ కావాలి. అది అటానమస్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలోనే ACB కేసు పెండింగు ఉన్నది. సిఐఎ2/టిఎస్/ హైదరాబాదు/ 2017, దీని గురించి ఈ రాష్ట్రప్రభుత్వం దగ్గర పెండింగులో ఉన్న కేసును టేకప్ చేసి సీరియస్‌గా ప్రోబ్ చేస్తే ఇప్పుడు వారు చెప్పిన సకల సమస్యలకు పరిష్కారం వాటిలోనే దొరుకుతుంది. పరిష్కారం దొరకకుండా ఫైలును ప్రభుత్వం దగ్గరే తొక్కి పెట్టుకొని ఉన్నారు కాబట్టి దానిని బయటకు తీసి బూజు దులిపి జరుగుతున్న అక్రమాలను బయటకు తీసి నియంత్రించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులందరికీ అవకాశాలు లభించే విధంగా ప్రోత్సహించాలని మేం కూడా మీద్వారా ఈ రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే టూరిజానికి సంబంధించి ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసుకోవడానికి తెలంగాణలో చాలా అవకాశాలున్నాయి. కడెం ప్రాజెక్టు నుంచి మొదలు పెడితే ఖమ్మం జిల్లాలోని కిన్నెరసాని ప్రాజెక్టు వరకు ఉన్నాయి. అలాగే మధ్యలో ఉండే రామగిరి ఖిల్లా పెద్దపల్లి జిల్లాలోని మంథని నియోజకవర్గంలో చాలా పెద్ద ఖిల్లా అయినందున దానిని ఎకో టూరిజం చేసుకోవడానికి అవకాశమున్నందున దయచేసి దానిమీద దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాను.

అట్లాగే మా దగ్గర కూడా జమలాపురంలోని టెంపుల్ వలన ఆ ప్రాంతాన్ని చిన్న తిరుపతిగా భావిస్తారు, కాబట్టి ఆ టెంపుల్‌ను సందర్శించడానికి చాలా మంది భక్తులు వస్తుంటారు. అందువల్ల ఆ టెంపుల్‌ను టూరిజం చేసుకోవడానికి ప్రభుత్వం దృష్టి సారించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ శానంపూడి సైదిరెడ్డి :- అధ్యక్షా, నా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం ఉన్నది. దీనికి పులిచింతల బ్యాక్ వాటర్ సౌకర్యం కూడా ఉన్నది. దీనిని టూరిజంగా అభివృద్ధి చేయడానికి మంచి అనువైన ప్రదేశం కాబట్టి దయచేసి అధికారులను పంపించి అధ్యయనం చేసి అభివృద్ధి చేయాలని కోరుతున్నాను

శ్రీ నోముల భగత్ :- అధ్యక్షా, గౌరవ మంత్రి కేటీఆర్ గారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు ఒక స్టేడియాన్ని ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఆ బుద్ధనానికి కూడా ఒక సైకిల్ ట్రాక్‌ను ప్రకటించేందుకు ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను. ఆచార్యుడు అలరాడిన నేల ఎంతో ఆధ్యాత్మికమైనటువంటిది కాబట్టి దాని మీద కొద్దిగా దృష్టి సారిస్తే కచ్చితంగా మంచి పర్యాటక క్షేత్రంగా మారుతుంది కాబట్టి ప్రత్యేక దృష్టి సారించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తూరుపు జయప్రకాష్ రెడ్డి :- అధ్యక్షా, సంగారెడ్డి మహబూబ్‌సాగర్ ఐఐటి పక్కన ఉన్నది. ఇది చాలా ముఖ్యమైనది కాబట్టి ఒకసారి ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు గారిని, శ్రీనివాస్‌గౌడ్ గారిని సంగారెడ్డి మహబూబ్‌సాగర్‌ను

విజిట్ చేసి ఆ చెరువును అభివృద్ధి చేస్తే చాలా బ్రహ్మాండంగా ఉండటమే కాకుండా మంచి టూరిజం స్పాట్‌గా తయారవుతుందని మీద్వారా వారికి కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు బాలరాజు గారు అడిగిన దాంట్లో వాస్తవం ఉన్నది. HCA ల్యాండు ప్రభుత్వానిది. ప్రభుత్వం కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ఎందుకు ఇచ్చిందంటే క్రికెట్‌ను ప్రోత్సహించాలి, క్రీడాకారులను తయారు చేయాలనే ఇవ్వడం జరిగింది గాని వాళ్లు దానిని ఉపయోగించుకోలేదు. ప్రతి జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించాలి, ఆటలను ఆడిపించాలి కానీ కొంత మిస్‌యూజ్ అయినందుకే దానిపైన అనేక కేసులైనాయి, తరువాత సుప్రీం కోర్టు ఒక కమిటీని కూడా వేయడం జరిగింది. ఆ కమిటీకి మేం రాతపూర్వకంగా లెటర్ రాయడమే కాకుండా మేం జిల్లా కలెక్టర్లకు కూడా లెటర్లు రాసి వారి అధ్యక్షతన కూడా కమిటీలు వేశాము. ప్రస్తుతానికి జిల్లా కలెక్టరునే ఆ కమిటీకి ఛైర్మన్‌గా పెట్టి స్పోర్ట్స్‌మెన్‌లను మెంబర్లుగా పెట్టి రాష్ట్రంలోని 33 జిల్లాలలో కమిటీలు వేసి సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన కమిటీకి కూడా మేం రాతపూర్వకంగా చెప్పిందేమంటే వీళ్లందరిని కూడా భాగస్వామ్యం చేసుకొని బలోపేతం చేయాలని కోరాము. కచ్చితంగా అది పరిశీలనలో ఉన్నది.

సభ్యులు హన్‌మంత్ షిండ్ గారు చెప్పినట్లుగా నిజాంసాగర్‌ను టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ACB కేసుకు సంబంధించి అధికారులతో మాట్లాడి సదరు సమాచారాన్ని గౌరవ సభ్యులు భట్టి గారికి అందజేస్తాము. మాకు వాళ్ల మీద ఎలాంటి ప్రేమ లేదు. పీరియడ్ కూడా పూర్తి కాబోతున్నది కాబట్టి అవసరమైతే ఆ భూమిని వెనక్కి తీసుకొని ప్రభుత్వం నుంచి నడపడానికి కూడా మేం వెనుకంజ వేయము, వాళ్లమీద మాకు మెహర్బానీ ఏం లేదు. క్రికెట్ మ్యాచ్ జరిగినప్పుడు కూడా కనీసం సభ్యులను, క్రీడాకారులను ప్రోత్సహించాలని కూడా వాళ్లకు లేదు. కాబట్టి దాని మీద పరిశోధించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం కఠినంగా ఉన్నది. తప్పులు చేసిన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టే ముచ్చటే ఉండదు. ఒకవేళ వాళ్లు వినకపోతే ఆ పీరియడ్ పూర్తయిన తరువాత వాపస్ తీసుకొని మేం నడిపిస్తాము. కచ్చితంగా ఉన్న కేసును కూడా మేం పరిశీలించి యాక్షన్ తీసుకునే విధంగా మా చర్యలు ఉంటాయి.

10.40 రా. గౌరవ సభ్యులు పిండే గారు చెప్పిన విషయమై అధికారులను అక్కడికి పంపించి దానిని కూడా పరిశీలించమని ఆదేశిస్తాను. సభ్యులు కౌసర్ మెహియొద్దిన్ గారు గంజాయి గురించి చెప్పారు. వాటిపై చాలా కేసులు పెట్టడం జరిగింది. ఎన్ని కేసులు పెట్టామనేది కూడా వివరంగా చెప్పడం జరిగింది. వారేదైనా ఖచ్చితంగా ఫలానా ప్రాంతమని చెబితే పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులతో రైడ్ చేయించి వెంటనే బాధ్యులపై కేసులు పెడతాం. అవసరమైతే వారిపై పి.డి. యాక్ట్ నమోదు చేసి జైళ్లకు పంపిస్తాం. అలాగే మజీద్ దగ్గర, దేవాలయాల వద్ద వైన్ షాపులు ఉన్నాయని అంటున్నారు. అది తప్పు, నార్మ్స్ ప్రకారమే వైన్ షాపులు ఇస్తారు. ప్రత్యేకంగా ఫలానా దుకాణానికి అనుమతిచ్చారని చెప్పండి, గ్యారంటీగా 24 గంటల్లో చర్యలు తీసుకొని సభ్యుడికి సమాచారం అందిస్తాం.

జిహెచ్ఎంసిలోని కొన్ని ప్రాంతాల్లో స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయాలని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ కింద మైదానాలకు అనుమతిలిస్తాం. మా మైదానం ఉన్న ప్రాంతాల్లో ఆడుకోవడానికి మెటీరియల్‌ను అంతా ప్రొవైడ్ చేస్తాం. కానీ, మామూలు ప్రాంతాల్లో జిహెచ్ఎంసివారు ఏర్పాటు చేస్తారు. కానీ, గౌరవ సభ్యులు ఏదైనా ప్రత్యేకమైన గ్రౌండ్ పేరు చెబితే ఆ గ్రౌండ్‌లో ఏమి తక్కువగా ఉందో అక్కడి అధికారులకు చెప్పి అక్కడ ప్రొవైడ్ చేయమని చెబుతాము. లేదూ, మా గ్రౌండ్ ఉంటే మేము కూడా ప్రొవైడ్ చేస్తాం. కుతుబ్‌షాహీ టూంబ్స్ దగ్గర మేము ఇప్పటికే చేస్తున్నాం. బ్యాక్‌సైడ్ నుండి రోడ్డు వేయడానికి కూడా ప్రతిపాదిస్తున్నాం. దానివల్ల గోల్కొండకు వెళ్లడానికి చాలా దగ్గర అవుతుంది. అదేవిధంగా సెవెన్ టూంబ్స్ దగ్గర ప్రభుత్వ భూమి ఉంది మేము వెరిఫై చేయడం జరిగింది. ఖచ్చితంగా అక్కడ అవసరం కూడా, అక్కడి భూమి మా ఆధీనంలోకి వస్తే

అక్కడ ఒక్క హరిత హోటల్ నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నాం.

అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ భట్టి విక్రమార్క గారు బెల్ట్ షాపుల గురించి అడిగారు, వారు ఏదైనా ప్రత్యేకంగా ఫలానా ప్రాంతంలో ఈ దుకాణం అని చెబితే, మేము చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే బెల్ట్ షాపుల పైన వేల కేసులు పెట్టాం. చాలావరకు నియంత్రించాం. తరువాత టానిక్ లాంటి దుకాణం అని అన్నారు. టానిక్ లాంటిది ఏమీ ఇవ్వలేదు. ఒక్కదానికే గతంలో అనుమతి ఇవ్వడం జరిగింది. మిగతా షాపులు మాములు లైసెన్స్ తీసుకొని, ఆ మామూలు లైసన్స్‌తో ఆ లెవల్‌లో పెట్టుకున్నారు. అది కూడా రెండు సంవత్సరాల వరకే అనుమతి ఉంటుంది. రెండు సంవత్సరాల తరువాత వేలంలో వస్తే పెట్టుకుంటాడు. లేదంటే ఎవరి దగ్గరనైనా తీసుకొని పెట్టుకుంటాడు తప్ప, ప్రభుత్వం శాశ్వతంగా లైసన్స్ ఇచ్చింది లేదు. బైలెన్ చెరువును అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేస్తున్నాం. హుజూర్‌నగర్‌లో పులిచింతల బ్యాక్ వాటర్ రిజర్వాయర్‌లో బోట్లు పెట్టడానికి అధికారులను పంపించి స్టడీ చేస్తాం. భగత్ గారు అడిగినటువంటి సైకిల్ ట్రాక్ అంశం పరిశీలనలో ఉంది. రామగిరి ఖిల్లాకు కూడా అధికారులను పంపిస్తాము, మహబూబ్‌సాగర్‌లో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతితో అక్కడ కూడా అభివృద్ధి చేస్తాం. సభ్యులు అడిగినటువంటి అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. దయచేసి కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని పద్దును ఆమోదించాల్సిందిగా మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, బిజెపి సభ్యులు వారు చెప్పాల్సింది అంతా చెప్పి, అడగాల్సినవి అన్నీ అడిగి కరెక్ట్‌గా మినిస్టర్స్ రిప్లై ఇచ్చే సమయంలో ఒక్క సభ్యుడు కూడా లేరు. బిజెపి పార్టీకి ప్రజాస్వామ్యం మీద, చట్టసభల మీద, ప్రజా సమస్యలపైన ఎంత గౌరవం ఉన్నదో దీని ద్వారా తెలిసిపోతుంది. ప్రజలు కూడా గమనించాలని తమరిద్వారా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER :- Reply by Hon'ble Ministers on Demands for Grants for the year 2023-24 is over. Now, voting on Demands for Grants.

The question is:

DEMAND NO. V - REVENUE, REGISTRATION AND RELIEF

1. To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Failure of the Government in solving the problems of Village Revenue Assistants (VRAs) in the State.

2. To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Failure of "DHARANI PORTAL" there by causing lot of problems in maintaing the Land Records.

3. To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Regarding non issue of tenancy Certificate and also implementation under Section 38-A.

4. To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Large amount of Lands worth thousands of crores of rupees are being grabed by the Ruling party (TRS) Leaders ex:Acres 10.00 Guntas is grabed by creating fake documents which is situtated at Shamshabad near Rajiv Gandhi International Airport. No action by the Government.

5. To Reduce the allotment of Rs. 2379,44,82,000/- for Revenue, Registration and Relief by. Rs. 100/-.

Large scale irregularities have been taken place in allotment of Bhoodan Lands in the State. Several prominent leaders of Ruling Party are involved. No action taken by Government.

DEMAND NO. XI - ROADS AND BUILDINGS

6. To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక జిల్లాలలో జిల్లా పరిపాలనా కేంద్రం నుండి మారుమూల గ్రామాలకు సరైనా రోడ్డు మార్గాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

7. To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

భద్రాచలం వద్ద గోదావరి నదిపై వంతెన నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతున్నందుకు నిరసనగా.

8. To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

రాష్ట్రంలోని పలు మండల గ్రామ రహదారులు అస్తవ్యస్తంగా తయారైనప్పటికి సరైన చర్యలను తీసుకొనందుకు నిరసనగా.

9. To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కారణంగా నిర్వాసితుల ప్రయోజనాల పరిరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

10. To reduce the allotment of Rs. 18606,41,76,000/- for Roads and Buildings by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాల కొరత ఉన్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXI - SOCIAL WELFARE

11. To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by Rs. 100/-.

State Government has failed in implementing the S.C. Sub-plan in the State.

12. To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by Rs. 100/-.

Government has announced to extend "Dalith Bandhu Scheme" to 1500 beneficiaries in each Constituency, but failed to provide even to 200 beneficiaries.

13. To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by Rs. 100/-.

Government has annonced to allot Acres 3.00 guntas Agriculture Lands to poor S.C's but failed in providing.

14. To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by Rs. 100/-.

Lakhs of people are eagerly waiting for allotment of Double Bed Room Houses. But Government has failed to allot Double Bed Room Houses to SC's.

15. To reduce the allotment of Rs. 34475,31,26,000/- for Social Welfare by Rs. 100/-.

Thousands of SC Students have not been provided with Fee Reimbursement there by the poor SC Students are facing lot of problems.

DEMAND NO. XXIV - MINORITY WELFARE

16. To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by Rs. 100/-.

ముస్లిం మైనారిటీలకు 12% శాతం రిజర్వేషన్ కల్పించనందుకు.

17. To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by Rs. 100/-.

ముస్లిం యువతకు స్వయం ఉపాధికి అవసరమైన నిధులను విడుదల చేయనందుకు.

18. To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by Rs. 100/-.

వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నందుకు.

19. To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by Rs. 100/-.

ఉర్దు భాష వ్యాప్తికై ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు.

20. To reduce the allotment of Rs. 2200,33,67,000/- for Minority Welfare by Rs. 100/-.

నిరుపేద ముస్లిం కుటుంబాల వారికి సొంత గృహాలను నిర్మించి ఇవ్వలేనందుకు.

DEMAND NO. XXII - TRIBAL WELFARE

21. To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక గిరిజన తండాలలో సరైన మౌలిక సదుపాయాలను కల్పించనందుకు.

22. To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by Rs. 100/-.

పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనుల హక్కులను పరిరక్షించ లేకపోతున్నందుకు.

23. To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by Rs. 100/-.

సమీకృత గిరిజన సంక్షేమ సంస్థ (ఐ.టి.డి.ఏ) యొక్క నిర్దేశిత లక్ష్యాలను సాధించలేకపోతున్నందుకు.

24. To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by Rs. 100/-.

ఆదివాసీల పోడు భూములకు పట్టాలు మంజూరు చేయడంలో విఫలం అయినందుకు.

25. To reduce the allotment of Rs. 14388,06,84,000/- for Tribal Welfare by Rs. 100/-.

రాష్ట్రంలోని గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో విఫలం అవుతున్నందుకు.

DEMAND NO. XXV - WOMEN, CHILD AND DISABLED WELFARE

26. To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

Day by day atrocities on women are increasing like rapes, domestic violence, eve teasing and others. Government is not able to take proper measures to curb these atrocities.

27. To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

Large number of children are forced to beg in various important circles in the city of Hyderabad. Government is not able to protect these innocent Children.

28. To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

There are thousands of people in the State with various type of disabilities. The concerned authorities are creating lot of problems while issuing the Disabled Certificates.

29.To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

Crores of rupees are pending to Abhaya Hastam which belongs to women groups. Government has failed to repay the said amount.

30. To reduce the allotment of Rs. 2059,75,49,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-.

Thousands of women are staying single in the State without having any sort of support. Government has failed to extend support and help these single women in State.

DEMAND NO. XXIII - BACKWARD CLASSES WELFARE

31. To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు మెస్ చార్జీలు పెంచే ప్రస్తావన లేనందుకు.

32. To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

B.C. కార్పొరేషన్ ద్వారా సబ్సిడి రుణాలకోసం చేసిన దరఖాస్తులను పరిష్కరించనందుకు.

33. To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

జనాభా నిష్పత్తి ప్రకారం B.C. ఫేడరేషన్లకు తగినన్ని నిధులు కేటాయించనందుకు.

34. To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

కాలేజి కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజులు రీయింబర్స్‌మెంట్ చేయనందుకు.

35. To reduce the allotment of Rs. 6229,20,72,000/- for Backward Classes Welfare by Rs. 100/-.

B.C.జనాభా నిష్పత్తి ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయింపు చేయనందుకు.

DEMAND NO. XXXVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

36. To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Failure of the Government in controlling the severe price hike in essential commodities in the State.

37. To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Previous Government has supplied 9 Commodities through Public Distribution System (Ration Shops). But Government has reduced to one item that is only Rice.

38. To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Government has assured to supply the Fine Rice (Sanna Biyyam) through Fair Price Shops But actually bad quality of rice is being supplied.

39. To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Rice which is supplied through Fair Price Shops is being re-cycled and also transported to other States illegally.

40. To reduce the allotment of Rs. 1996,44,33,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

Government is not able to supply the Ration Commodities to the Fair Price Shops in time there by causing lot of problems to the Consumers.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

41. To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల ప్రార్థనా మందిరాలు మరియు విద్యా సంస్థలకు సమీపంలోనే లిక్కర్ షాపులను ఏర్పాటు చేస్తున్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

42. To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపుల దందాలను నియత్రించ లేక పోతున్నందుకు నిరసనగా.

43. To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా లిక్కర్, సారాయి విక్రయాల సంఘటనలను నియత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

44. To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక పబ్‌లలో మైనర్లకు లిక్కర్ సరఫరా ఘటనలు జరుగుతున్నప్పటికి నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

45. To reduce the allotment of Rs. 482,78,32,000/- for Excise Administration by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో మద్యం దుకాణదారులు సమయ వేళలను పాటించనప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

46. To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

There are thousands of youth who are self traind in various sports. Due to lack of facilities and encouragement, these sports persons could not able to project themselves.

47. To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

Government has promised to construct Stadium in each Assembly Constituency. But til now the Government has not initiated the completion of the promise.

48. To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

Women sports persons are facing lot of sexual harassment from their Coaches. Government has failed to take necessary measures in this regard.

49. To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

Number of Indore and Outdoor Stadiums in the State are in most dilapidated conditions. There is no proper maintenance, thereby the youth are not able to practice their respective games.

50. To reduce the allotment of Rs. 235,66,48,000/- for Sports and Youth Services by Rs. 100/-.

The Selectors and Coaches are indulging in most corrupt practices in selection of the Sports persons to participate in the State level, National level games, thereby the real sports persons are loosing the chances.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

51. To reduce the allotment of Rs. 881,77,74,000/- for Toursim, Art and Culture by Rs. 100/-.

Hundreds of Guest Houses pertaining to Tourism Department in various Tourist sports are in most dilapidated conditions and are not properly maintained, thereby Tourists are facing lot of problems.

52. To reduce the allotment of Rs. 881,77,74,000/- for Toursim, Art and Culture by Rs. 100/-.

Thousands of wonderful toursist spots like old Temples, Water falls Forest areas, Hills are in various places in Telangana which are neglected by the Tourism Department. Though hundreds of crores Budget is allocated, Government failed to develop them into Tourist sports.

53. To reduce the allotment of Rs. 881,77,74,000/- for Toursim, Art and Culture by Rs. 100/-.

Tourism Department has provided a package tour to Tirumala and Srisailam. Similarly it has failed to extent the Tourism packages to other tourist Centers in the State.

54. To reduce the allotment of Rs. 881,77,74,000/- for Toursim, Art and Culture by Rs. 100/-.

Government of Telangana has failed in encouraging Artists in various fields.

The question is :

"That the Cut Motion Nos. 1 to 54 are before the House".

(PAUSE)

The motion was negatived and the cut Motions were lost.

I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs.2379,44,82,000/- under Demand No.V(5)-Revenue, Registration and Relief".

"That the Government be granted a sum not exceeding Rs.18606,41,76,000/- under Demand No.XI(11)-Roads and Buildings".

"That the Government be granted a sum not exceeding Rs.162,09,19,000/- under Demand No.I(1)-State Legislature".

"That the Government be granted a sum not exceeding Rs.34475,31,26,000/- under Demand No.XXI(21)-Social Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.2200,33,67,000/- under Demand No.XXIV(24)-Minority Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.14388,06,84,000/- under Demand No.XXII(22)-Tribal Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.2059,75,49,000/- under Demand No.XXV(25)-Women, Child and Disabled Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.6229,20,72,000/- under Demand No.XXIII(23)–Backward Classes Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.1996,44,33,000/- under Demand No.XXXVIII(38)–Civil Supplies Administration".

"That the Government be granted a sum not exceeding Rs.482,78,32,000/- under Demand No.VI(6) – Excise Administration".

"That the Government be granted a sum not exceeding Rs.235,66,48,000/- under Demand No.XV(15) – Sports and Youth Services".

"That the Government be granted a sum not exceeding Rs.881,77,74,000/- under Demand No.XXXVII(37)–Tourism, Art and Culture".

(PAUSE)

The Motion was adopted and the Demands were granted.

MR. SPEAKER :- The House is adjourned to meet again at 10.00 AM on Friday, the 10th day of February.

(The House then adjourned at 10.48 PM to meet again at 10.00 AM on Friday, the 10th day of February)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."